SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

వెంకమాంబ, తరిగొండ, 19th Cent.

శ్రీ వేంకటాచలమహాత్మ్యము

చెన్నపట్టణము, 1928

Record no. 122

Veṅkamāmba, Tarigoṇḍa, 19th Cent.

Śrī Vēṅkaṭācalamahatmyamu

Cennapaṭṭaṇamu, 1928

Record no. 122

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

వెంకమాంబ, తరిగొండ, 19th Cent.

శ్రీ వేంకటాచలమహత్మ్యము / తరిగొండ వెంకమాంబ. - చెన్నపట్టణము : అమెరికన్ డైమండు ముద్రాక్షరశాల, 1928.

4, 214 p. ;21 cm.

Record no. 122

Veṅkamāmba, Tarigoṇḍa, 19th Cent.

Śrī Vēṅkaṭācalamahatmyamu / Tarigoṇḍa Veṅkamāmba. - Cennapaṭṭaṇamu : Amerikan ḍaimaṇḍu Mudrākṣaraśāla, 1928.

4, 214 p. ;21 cm.

Record no. 122

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB   Date filming began:

శ్రీతరిగొండ [illegible] యసూ[illegible]కే.

కవితావిలాస

తరిగొంథ మాశ్వాసము.

భక్తురాలిచే నారాశ

శ్రీవేంకటాచలమాహాత్మ్యము.

5407

ఈగ్రంథము,

శ్రీవేంకటేశాష్టోత్తరశతనామస్తోత్రంబులతోడ జేర్చి

పండితపరిష్కృతము గావించి

వేల్యూరు

కుప్పుస్వామి మొదలారివారి

అమెరికన్ డైమండు ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

చెన్నపట్టణము.

1928.

హఠయోగప్ర
యోగవిద్య
శ్రీకృష్ణామృత
ప్రెంతురాజ
శ్రీసీతారామ
పదునారురా
సచ్చిదానంద బోధా
మను రాజహంస పరమ
హంససంవాదము 0.14.0
వేదాంతసారప్రశ్నోత్తరరత్నా
వళి యను గురుశిష్య సం
వాదము 1.0.0
వృద్ధశిష్యవివేకము 0.10.0
బ్రహ్మజ్ఞానచింతామణి యను
సుగుణాకరమహారాజుకథ 0.8.0
ఉపనిషత్సారరత్నావళి యను
శ్రీరామచంద్ర హనుమంత
సంవాదము 0.12.0
పరమాత్మలక్షణబోధిని 0.8.0
శుకబ్రహ్మకైవల్యము అను శ్రీ
శుకమహర్షి చరిత్రము 0.12.0
వేదాంతరహస్యదర్పణమను
జ్ఞానసుందరి వివేకసుంద
రికిం జెప్పిన నూతనవిచిత్ర
పతివ్రతలకథలు 0.10.0
బ్రహ్మవిద్యారహస్యము 0.2.0
ంజలయోగశాస్త్రము 1.0.0

రమ్య మను పుర
దీపిక 0.2.0
సుధాలహరి 0.8.0
రాజప్రకాశిక తాత్ప 0.4.0
హ్మోపనిషత్తు 0.1.0
శివిశ్వేశ్వరసంవాదము 1.0.0
పంచదశ ప్రకరణార్థ సార
సంగ్రహము 1.0.0
పరమార్థసారము 0.2.0
శ్రీమదుత్తర రామాయణము పద్య
కావ్యము దళసరి కాలికో 2.0.0
రాజయోగరత్నాకరము తాత్ప
ర్యం దళసరి కాలికో 2.0.0
భాస్కర రామాయణము, పద్య
కావ్యము దళసరి కాలికో 2.8.0
ఇంగ్లీషు తెనుగు భాషాబోధిని 0.8.0
పట్చక్రవర్తుల యింద్రజాలపు
కథలు 0.8.0
అనుభవవైద్యశాస్త్రము
8 భాగములు 4.0.0
4 భాగములు 2.0.0
నాల్గుభాషల ఒక్కబిలేరి 0.4.0
ఆరుభాషల ఒక్కబిలేరి 0.4.0
భగవద్గీత నోరి గురులింగశాస్త్రుల
వారి సటీకాతాత్పర్య
విశ్వరూపపటములతో 1.8.
అనుభవారోగ్యవైద్యశాస్త్ర 1.8.

ముద్దు అందుకో.,

చాకలపేట, మదరాసు

విషయసూచిక.

—

ప్రథమాశ్వాసము.

వేంకటాచలపురవర్ణనము. 3
షష్ఠ్యంతములు. 5
నైమిశారణ్యవర్ణనము. ,,
క్రీడాచలము గరుత్మంతుండు శేషగిరికి దెచ్చుట. 8
బ్రహ్మేంద్రాదికృత స్తోత్రము. 9
వేంకటాద్రినామములు. 13
హరి విటవేషధరుఁడగుట. 14
కుమారధారమహిమ. 18
హరి శంఖణరాజునకు బ్రసన్నుండగుట. 19
హరి ఆత్మారామునికిఁ బ్రసన్నుండగుట. 21
వేంకటాద్రి యుగభేదంబులఁ బ్రకాశించుట. 25
శ్రీరాములు వేంకటాద్రికి వచ్చుట, ,,
వైకుంఠగుహాప్రభావము. 28

ద్వితీయాశ్వాసము,

ఇంద్రాదులు సత్యలోకమునకు బోవుట. 33
బ్రహ్మేంద్రాదులు వేంకటాద్రికి వచ్చుట. 34
దశరథుండు వేంకటాద్రికి వచ్చుట. 35
వేంకటేశ్వరుండు బ్రహ్మాదులకుఁ బ్రత్యక్షమగుట. 38
శ్రీమన్నారాయణుని బ్రహ్మాదులు ప్రార్థించుట. 39
దశరథుండు స్తుతించుట. 42
బ్రహ్మోత్సవక్రమము. 45

తృతీయాశ్వాసము.

చక్రరాజవిజయము.
వైష్ణవధర్మము.

గోపీశ్వరాయనమః
పరంజ్యోతిషే.
వైకుంఠపతయే
అవ్యయాయ
సుధాతనవే
యాదవేంద్రాయ
నిత్యయౌవనరూపవతే
తుర్వేదాత్మకాయ
ష్ణవే। అచ్యుతాయ
క్మిణీప్రియాయ
రాపతయే
రాపతయే।నిర్మలాయ
దపూజితాయ
తుర్భుజాయ
క్రధరాయ
త్రిధామ్నే
త్రిగుణాశ్రయాయ
నిర్వికల్పాయ
నిష్కళంకాయ
నిరాతంకాయ
నిరంజనాయనమః
నిరాభాసాయనమః
నిత్యతృప్తాయ
నిర్గుణాయ
నిరుపద్రవాయ
గదాధరాయ
శార్‌ఙ్గపాణయే
నందకినే
శంఖధారకాయ

అనేకమూర్తయేనమః
అవ్యక్తాయనమః
కటిహస్తాయ
వరప్రదాయ
అనేకాత్మనే
దీనబంధవే
ఆర్తలోకభయప్రదాయ
ఆకాశరాజవరదాయ
యోగిహృత్పద్మ మంది
[illegible]
[illegible]యాయ
జగత్పాలాయ
పాపఘ్నాయనమః
భక్తవత్సలాయ
త్రివిక్రమాయ
శింశుమారాయ
జటామకుటశోభితాయ
శంఖ మధ్యోల్లసన్మం
జుళాయ
కింకిణ్యాఢ్యకరణ్డకాయ
నీలమేఘశ్యామతనవే
బిల్వపత్రార్చనప్రియా
జగద్వ్యాపినే
జగత్కర్త్రేనమః
జగత్సాక్షిణే
జగత్పతయేనమః
చింతితార్థప్రదాయ
జిష్ణవేనమః
దాశార్హాయ

దశరూపవతేనమః
దేవకీనందనాయ
శౌరయే నమః
హయగ్రీవాయ
జనార్దనాయ [illegible]తారేజ్యా
కన్యా[illegible]
తాంబరధరాయ
అనఘాయనమః
వనమాలినేనమః
పద్మనాభాయ (య
మృగయాసక్తమానసా
అశ్వారూఢాయ
ఖడ్గధారిణే
ధనార్జనసముత్సుకాయ
ఘనసారలసన్మధ్యక
స్తూరీతిలకోజ్జ్వలాయ
సచ్చిదానందరూపాయ
జగన్మఙ్గళదాయకాయ
యజ్ఞరూపాయ
యజ్ఞభోక్త్రేనమః
చిన్మయాయనమః
పరమేశ్వరాయనమః
పరమార్థప్రదాయ
శాంతాయనమః (మా
శ్రీమతేదోర్దండవిక్ర
మరాత్పరాయనమః
పరబ్రహ్మణే
శ్రీవిభవే నమః
జగదీశ్వరాయనమః

శ్రీవేంకటేశాష్టోత్తరశతనామావళి సమాప్తః.

శ్రీ ర స్తు.

శ్రీ శ్రీనివాసపరబ్రహ్మణేనమః.

శ్రీవేంకటాచలమాహాత్మ్యము

ప్రథమాశ్వాసము.

శ్లో॥ శ్రీకాంతాత్మ సరోజచండకిరణం శీతాంశుబింబాననమ్।
శ్రీకంఠాబ్జజ సన్నుతాంఘ్రికమలం చిన్మాత్ర మప్రాకృతిమ్।
లోకాతీతమనేక గోపయువతీ లోలంపరంసర్వగమ్।
సాకారం తరిగొండ శేషకుధరాధ్యక్షం భజేహంసదా॥

ఉ॥ క్షీరసముద్రమందునుతిశేషమతిన్ జనియించియూర్మితో। వారిజనాభుదివ్యతరవక్షమునందువసించిపూర్ణశ్రీం। గారవిలాసలీలలసుఖస్థితినొప్పుచుభక్తకోటికిన్ । గారవమొప్పగానెపుడుగల్గులనిచ్చుసిరిన్ భజించెదన్. శా॥ శ్రీవిఘ్నేశునిక్షేత్రపాలకునజున్ శ్రీశంకరున్ దుర్గనున్। దేవేంద్రాదులనాశ్రయింపుదునుజిత్తేసత్తగానాత్మలో। భావింపన్ గుతిజూపినట్టిగురుసుబ్రహ్మణ్యపాదాబ్జముల్ సేవింతున్పరవస్తుతత్త్వము సుదిన్ జింతింతునశ్రాంతమున్. శా॥ అక్షీణాక్షరపఙ్క్తిరీతిమునుమధ్యాహ్నంబునన్ నాకుబ్రత్యక్షంబైగురునాదిపూరుషునిబ్రత్యక్షంబుకావించిచి। తానక్షేబ్రహ్మమటంచుజూపుచుదదర్థంబుంగృపంజెప్పినన్। రక్షింపంబనిబూనుభారతిని గీర్వాణిన్ బ్రశంసించెదన్. చ॥ అలఘునభంబునుండివిమలాక్షరపంక్తులరీతివచ్చినే। నలనటజెందియున్నతతినాననమందువసించిజ్ఞానముం। గలుగగజేసిమానసవికాసములందొలగించిజిహ్వపై। నిలిచినటిందుశారదనునిత్యముసన్నుతిసేయుచుండెదన్. శా॥ పంకేజాసనుడాలకించిఘనసత్త్వాపీణ్యమున్ దెల్పుచున్। శంకాతంకములేకశాశ్వతులన్ సద్వీణవాయించియే। నాంకున్ వాస్యమునేయునొప్పుముఖమందాహ్లాదమున్ జూపుది। వ్యోంకారాకృతియైనభారతినిసేనుప్పొంగిసేవించెదన్. సీ॥ విప్రమాతృకలకువలిపట్లుతెల్లకల్వలుగంధమాక్తికమునొసంగి। రాజమాతృకలకుగహినిగావులుమృగమదసుమశోణాగ్రమణులొసంగి। వైశ్యమాతృకలకుబచ్చపట్టులుచంద్రమరకతంబులుబొంద

మహల్లలోనగి। శూద్రమాతృకలకచ్చుగనల్లగల్వలునగరుమొల్లలునీరహార
ములిడి। యాసవాల్నెయి తేనెయుపానవమును। బొనగనర్పించికృతులుచె
ప్పుదురుకవులు। నేనొకటిసేరదరిగొండనృహరికృపను। భక్తిమ్రొక్కెదమా
తృకాళక్తులకును. క॥ అలకాశినుండివెలువడి। వలనుగమాకొలకునందవర
పురమందే। నెలకొనికులదైవకమై। యలరుచునుమ్మలుచౌడమాంబనుగొలు
తుఁ. శా॥ నేవిజ్ఞానముమోసపోవుతఱితానేవచ్చినప్రేమతో। ధావళ్యాకృ
తిజూపిమించినవివాద్యచ్ఛేదముఁజేసిను। ద్భావంబందువసించిలెన్నయగు
శబ్దశ్రేణినిచ్చేహాయ। గ్రీవుఁనత్కారుణాపయోధిమదిలోగీర్తించెదఁనిత్య
ముఁ. శా॥ అంతర్యంబుననుంచినంతతమనంతాఖ్యుంబ్రశంసించెదఁ।
స్వాంతంబందుసుపర్ణుఁడైనవినతాసత్పుత్రుభావించెదఁ। సంతోషంబలరం
గనెల్లపుడువిష్వక్సేనునుసేవించెదఁ। భ్రాంతుల్దీరగబూర్వదేశికులసత్పాదా
బ్జముల్గొల్చెదఁ. శా॥ ధాత్రిందుష్టనిశాటులందునిమిసద్ధర్మంబురక్షించిశౌ।
ర్యాటోపంబుపశాంతిజేసిఫణిపర్యంకంబునఁనిద్రితుం। డైటెక్కొప్పగబవ్వ
ళించియునుసర్వాధారుడౌగావుతఁ। గూటస్థుండితడంచునెన్నుదుమదిఁ
గోవిందరాజాహ్వయుఁ. మ॥ అలఘుత్వంబునరావణాదిఖలదైత్యాళిఁ విదా
రించిస। ల్లలితఁసీతనుగూడియాత్మపురముల్లాసంబుతోఁజేరియు। జ్జ్వలప
ట్టంబునకర్హుఁడైనిలిచివిశ్వస్వామియైయొప్పుటఁ। గొలుతుఁసంతతమిష్ట
దైవమనుచుఁగోదండదీక్షాగురుఁ. శా॥ శృంగారాకృతితోడవచ్చిపదముల్
శృంగారసారంబుతో। దంగూఢంబుగజెప్పునీవనగ నట్టెజెప్పలేనన్నఁ।
ముంగోపంబునజూచిలేచియటనేమ్రొక్కంగమన్నించిత। చ్ఛృంగారోక్తు
లుతానెపల్కికొనునాశ్రీకృష్ణుసేవించెదఁ. ఉ॥ కోరినశ్రీనివాసునకుగొంక
కనైజనివాసమిచ్చియా। వీఁడాసంగినంతపదివేలనిత్యతృప్తిగనారగించుచుఁ।
గూర్గతలేకయోగివలెగుప్తతనుండువరాహదేవుడే। సారపరాత్మతత్త్వమనిస
న్నుతిసేయుచునుందుభృత్యుఁడై. మ॥ తిరమైశ్రీయలమేలుమంగయురమందే
నిల్చిదీపింపగా। బరమైశ్వర్యధురంధరుండగుచునాపాలఁగృపన్నిల్చినుం। ద
రదివ్యాకృతినప్పటప్పటికిమోదంబొప్పగాజూపిమ। ద్వరదుండైతగువేంకటా
చలపతిఁవర్ణింతునశ్రాంతముఁ. శా॥ శ్రీరమణీహృదీశ్వరునిచిన్మయమూ
ర్తినివిశ్వతోముఖుఁ। క్షీరసముద్రశాయినివశీకృతమాయునిదివ్యకాయు
నిఁ। సారతరార్థముల్దెలిపివత్కృపతోననుసేలుదేవుఁ। గూరిమితోభ
జింతుదరిగొండనృసింహునిదూరితాంహునిఁ. క॥ అలసూర్యాదినవగ్రహా
ములనుబ్రజాపతులయోగిముఖ్యులశ్రీమతం। బులనుద్ధరించుధన్యుల। దల

తుఁమోక్షాభిలాషదద్దయువేడ్కన్. సీ॥ ఆదికవీశ్వరుండైనవాల్మీకికి వ్యాస
మౌనికిగాళిదాసకవికి। నతిజేసివరలబ్ధమన్నమాచార్యున కాంధ్రభాషాకవి
తావ్యధ్యులగుచు। మొనయునన్నయకుదిక్కనసోమయాజికిబోతరాజునకును
నితులైన। కవులకుబండితాగ్రణులకుబౌరాణికులకుభక్తినిమ్రొక్కికొనుచు
నేను। వేంకటాచలమాహాత్మ్యవిభవములను। బద్యపంక్తినిరచియించిభక్తి
మెఱియ। శ్రీనివాసునిపాదరాజీవములకు। బొనగనర్పించెదఁముక్తిబొందు
కొఱకు. సీ॥ పండితాగ్రణులారప్రజలారయిపుడునా బాలభాషలనవ్వ్యపడ
కవినుడి। తల్లిదండ్రులుచిన్నపిల్లలపల్కులాహ్లాదంబుగావింతురావిధమున।
మీరునాతప్పొప్పులేరీతిగానైనగేలిచేయకచిత్తగింపవలయు। నాంధ్రగీర్వా
ణమహాకృతులుండగానిప్పుడీకృతివిననేలయనక। భక్ష్యములుమెక్కియావ
లబచ్చడియును। నంజుకొనినవిధంబుగానాప్రబంధ। మాలకింతురుగాకనునా
కచేత। నేనుజెప్పెదమీరువిన్నించివినుడు. శా॥ నారీతిందగవిన్నవించెదగృ
పన్నాతండ్రులారావినుం। డారాజీవదళాక్షునత్కారుణనాయందుండునైనఁ
మదిఁ। సారార్థంబులనేర్పరించుకొనిభాస్వద్భక్తియోగక్రమ। శ్రీరమ్యంబు
గనాంధ్రరీతినిబ్రకాశింపఁగృతిఁజెప్పెదఁ. సీ॥ నాచిన్ననాటనోనామాలు
నైననాచార్యులచెంతనేజదువలేదు। పరగఛందస్సులోబదిపద్యములనైన
నిక్కంబుగానేన్నేరలేదు। లలితకావ్యనాటకాలంకారశాస్త్రముల్ వీనులసై
ననేవినగలేదు। పూర్వేతిహాసవిస్ఫురితాంధ్రసత్కృతుల్శోధించివరుసగా
జూడలేదు। చేరితరిగొండపురనారసింహదేవు। డానతిచ్చినరీతిగానేనిమిత్త।
మాత్రమైపల్కుదునుస్వసామర్థ్యమిప్పు। డరసిచూచినగాసినాయందులే
దు. సీ॥ దారునిర్మితవీణనారూఢిబల్కించుగాయకపురుషునికరణిగాను। బు
రుషోత్తముఁడుదయాపూర్ణుఁడైనాజిహ్వ యందుదావసియించియరుదుగా
ను। బలికించుగావునభాగవతపురాణమమరనేద్విపదకావ్యంబుగను। ద్వాద
శస్కంధముల్తగజెప్పిహరికిసమర్పించిశ్రీవేంకటాద్రిమహిమ। మవనిపైరమ్య
పద్యకావ్యంబుజేసి। శ్రీనివాసునికేసమర్పింతునంటి। నీగతోయధిదాటబో
యినవిధమున। నాస్వతంత్రతకిలబుధుల్నవ్విపోరె. గీ॥ నవ్వినసునమ్మతం
బనినన్నుబ్రోచు। చున్నశ్రీవేంకటేశ్వరుడున్నతముగ। నిరవుకొనియున్నవేం

—() వేంకటాచలపురవర్ణనము. ()—

కటగిరిపురంబు। నిపుడునొకకొంతవర్ణింతునెట్టులనిన. సీ॥ ఘనగోపురము
లుప్రాకారమంటపములుతేరులునత్పుణ్యతీర్థములును। గమలాప్తకిరణ
సంకలితంబులైప్రకాశించుచుండెడిహేమశిఖరములును। బావనపరివారదేవ

తాలయములుమహిమనొప్పువిరక్తమఠవరములు। రంగదుత్తుంగమాతంగ తురంగములొక్కమరొప్పబహుసాధుగోగణములు। ముద్దుగాబల్కుశుకపిక ములునుసెల । కంఠములునుమరాళసంఘములుమఱియు । ఫలచయంబులు తులసికాదళసుమములు। క్రిక్కిఱిసియుండువేంకటగిరిపురమున. సీ॥ వేదశా స్త్రపురాణవిద్యాప్రసంగవివేకభాస్వరులైనవిప్రవరులు। మహనీయసత్యధర్మ పరాక్రమములచేభుజబలోన్నతులైనభూమిపతులు। రమణీయకృషియుగోర క్షవాణిజ్యమువరసంపదలుగల్గువైశ్యజనులు। బ్రాహ్మణసేవాప్రభావజ్ఞులై సుదాసులునై మెలంగెడిశూద్రజనులు । తేరువీధులునమితశృంగారవనము। లమలమందిరములుపంకజాకరములు । గల్గి మెలగగమర్త్యలోకంబునందు। గీర్తిచేనొప్పువేంకటగిరిపురమున. సీ ॥ ఘనభూవరాహదేవునకుదూర్పునశ్రీ నివాసునకీశానభాగమందు । స్ఫటికసుకాంతిసోపానమధ్యమునందు మరకత చ్ఛాయలమలకలొప్ప। బూర్ణమౌ శ్రీస్వామిపుష్కరణిజనాఘములహరిం పగమహాముఖ్యులైన । తీర్థవాసులుసర్వదేశాగతులకుసత్సంకల్పములుచెప్పి సకలదాన । ధర్మశాస్త్రవివేకవితానములను। జెప్పివిత్తమునపుడుపార్జించి హరికి । నర్పణముసేయవరతీర్థమాచరించి । యనిమిషులమాడ్కినతిశాంతు రాఢ్యులగుచు. క॥ ఆపుష్కరిణికిబడమట। భూపతియగుకిటికిదూరుపునవేది కపై । వ్యాపకజపతపములచే । దీపింతురుకొందఱచటద్విజులతిభక్తిన్. సీ॥ మాళవనేపాళమళయాళబంగాళచోళకొంకణసింధుశూరసేన। సౌవీరకుంత లశకకళింగకిరాతకోసలకేకయకురుసాళ్వ । ద్రవిడపుళిందవిదర్భమహారా ష్ట్రబర్బరాభీరాంధ్రపాండ్యమగధ। కాంభోజకొంకణకాశ్మీరముఖ్యదేశస్థు లువేంకటాచలముజేరి। పుష్కరిణిలోమునిగిలేచిభూవరాహ । దేవునీక్షించి వేంకటదేవుగాంచి। సకలవస్తువులర్పించిసంతసించి । యాడుచునుబాడుచుం డుదురనఘులగుచు క॥ జలరుహసుమఫలపరిమళ । ములుమృగమదసార భంబుమొగిధూపసర్వ। దులుపునుగ్గుతైలగంధము। లలరుచువాసించువేంక టాఖ్యపురమునన్. ఉ॥ అప్పురమందుదివ్యతరహాటకకుంభవిరాజమానమై। యొప్పువిమానమధ్యమునయుత్తమపూరుషుడైమహాత్ముడై । యొప్పులకుప్ప యైధరవమెహోన్నతుడైవెలుంగొందుచుండుమా । యప్పుడువేంకటేశ్వరుడ హర్నిశముం గమలాసమేతుడై. గీ ॥ అమ్మహాత్మునిచరితంబులాదిమునులు। సంస్కృతంబుగజెప్పిరాసరణినప్పహరి। తెలియజేసినయంతనేదెనుగుగాను।బ ద్యకావ్యంబురచియింతుభక్తిమెఱయ. క॥ హేమాచలాంతకునకువం। గ్రా మఖయుతకుశకఖలకారణునకు శ్రీ। భూమీవరాహస్వామికి॥ గామితఫలదా

—() షష్ఠ్యంతములు. ()—

యకునకుకరుణానిధికిన్. క॥ అక్షీణశౌర్యధైర్యా । ధ్యక్షహిరణ్యాక్షరాక్ష సాధిపవక్షో। విక్షోభకనఖశిఖా । దక్షునకతికోపవిభవతామ్రాక్షునకున్. క॥ హారహారక్షీరదశరద। పారదనారదవిభావిభవగాత్రునకున్। సూరిమిత్రో ద్భ్రష్టోద్ధుని। సారకృపన్ బ్రోచినట్టిశాంతాత్మునకున్. క ॥ చండతరశౌర్య గౌరవ। ఖండీభరదరికిభక్తకలుషజలరుహ। ఖండతరకిరికిశ్రీతరి । గొండనృ కేసరికినాదుగుఱికిన్హరికిన్. క॥ వేంకటగిరినాయకునకు। బంకజభవజనకు నకునుబరమాత్మునకున్। శంకరవరమిత్రునకుగ। లంకవిరహితునకుమహా లక్ష్మీపతికిన్. వ॥ అంకితంబుగా నాయొనర్పంబూనిన వేంకటాచలమహా త్మ్యంబునకు గథాక్రమంబెట్టిదనిన. సీ॥ జంబీరమందారసహకారమాలూ

—() నైమిశారణ్యవర్ణనము. ()—

రసాలరసాలహింతాలములును। వటబిల్వబదరికాశ్వత్థనందనకుందకురువకక్ర ముకతక్కోలములును । నారికేళార్జునసారంగబంధూకపారిజాతాశోకపాట లులును। గాదంబకాంచనకరవీరపున్నాగకోవిదారమధూకకుటజములును। మొదలుగాగలబహువృక్షములునులతలు। పూచికాచిఫలింపసంపూర్ణమగు చు। సర్వకాలంబులందువసంతఋతువు । రమ్యమైయున్ననైమిశారణ్యమం దు. క॥ సెలయేఱులుకమలాకర । ములుబహుకాసారబృందములుపూర్ణ ములై। కలకాలమునొకవిధముగ । బొలుపైప్రవహించునచటబుధసేవ్యము లై. వ ॥ అట్టి నైమిశారణ్యంబునందు శౌనకాదిమహామునులు సూతునివ లన సకలపురాణంబులువిని తదనంతరంబున నొక్క శుభదినంబునందు సూ తుంజూచి భూలోకంబున నూటయెనిమిది తిరుపతులుగల వందు స్వయం వ్యక్తంబులు శ్రీరంగంబును, శ్రీముష్ణంబును, తోతాద్రియు, సాలగ్రామం బును, నైమిశంబును, బదరికాశ్రమంబును, కాంచియు, వేంకటాచలంబు ను, ఈయెనిమిది స్వయంవ్యక్తంబులగుంగావున నిందులో విశేషించి సక లేష్టార్థసిద్ధిప్రదంబయిన స్థలంబెయ్యది దెల్పుమని మఱియు నిట్లనిరి. క॥ ఘ నముగసర్వారూపము । లనునారాయణుడుభూతలంబునభక్తా। వనుడై వి ఖ్యాతినిబొం। దినసత్కథమాకునీవుదెల్పుముసూతా. మ ॥ అనినన్సూతు డునవ్వి మేలుభళిమీరాసక్తితోబ్రశ్నచే। సినదీలోకహితంబుదీనవరలక్ష్మీ కాంతుడుప్పొంగిమి। మ్మనునన్నుగడతేర్పుగావునమహాముఖ్యంబుగాజె ప్పెదన్। వినుడీతాపసులారచిత్తములరన్వీనుల్వినోదింపగన్. క ॥ శ్రీవేద వ్యాసులకృప । చేనరునగడోచినవివచించెదవినుడా । దేవునిచరితములన్ని

యు। నావళమే తెల్పుమానినాయకులారా. వ॥ అయిన నాకుదోచినంత విని
పించెద నట్లన్న నెనిమిది స్వయంవ్యక్తంబులలో వేంకటాచలంబు ఐహి
కాముష్మిక ఫలదాయకంబగుంగావున నతిశయంబగుచుండు నీశ్వేతవరా
హకల్పంబునందు హరి శేషాద్రియందు బ్రవేశించిన పుణ్యవృత్తాంతంబు
ను వినుండని సూతుండిట్లనియె. సీ॥ నారాయణస్వామినాభికమలమందుము
నుచతురాస్యుండుజననమొందె। సృష్టికాలమునందశేషభూతప్రపంచంబు
నొప్పుగసృజనంబుజేసె। నున్నతుడై చతుర్యుగసహస్రంబునుజాగరణము
నవిశ్రమునుబ్రోచె। నప్పుడాదిత్యానలానిలాంబుదపంక్తులొప్పుగావార్ధుల
దప్పకుండె।మహిమమీఱజతుర్దశమనువులందు। వెలుగుచునువిష్ణుదేవుండు
విశ్వమెల్ల। బాలనముచేయగాబ్రహ్మపగలుజరిగె। బద్మజుడురాత్రిరాగానె
పవ్వళించె. సీ॥ ఆబ్రహ్మనిద్రించినట్టిరాత్రివేళభానుడుగ్రకరాళిప్రబలజేసె।
కాలానలజ్వాలకణములగ్రక్కగాస్థావరజంగమచయములడగె। బ్రళయవా
తూలమంబరమావరించుచువిసవిసనమితమైవిసరసాగె। సంవర్తకాదిదుస్సర
మేఘబృందంబుమిన్నుఘూర్ణిలనార్చెమెఱవులెసగ। ద్విరదకుంభనిభంబు
లైదీర్ఘగతుల। వర్షధారలుగురిసెనివ్వసుధనీటి। బరువునకునోర్వలేకలోపలికి
గ్రుంగె।నపుడుహైరణ్యలోచనుడార్భటించి. వ॥ ధరణీతలంబును రసాతలం
బునకుంగొనిచని యందు బహుకాలంబు క్రీడించుచుండె నంత బ్రహ్మదే
వుండు క్రమ్మఱ మేల్కాంచిన సమయంబున హరి పునఃసృష్టి సేయింప
నుద్యుక్తుండై శ్వేతవరాహ రూపంబు ధరియించి మహాజలంబులోనం జొర
బడి పాతాళంబునకుంబోయి ధరణిం బైకెత్తుసమయంబున హిరణ్యాక్షుం
డడ్డంబువచ్చి యుద్ధసన్నద్ధుండైన నతనితో ఘోరయుద్ధంబుచేసి నిజదంష్ట్రా
గ్రంబున వానిశిరంబు వ్రయ్యలుసేయ దద్రక్తంబునంగలసిన బ్రళయజలం
బు రక్తతోయంబుకరణిం గనిపించినంజూచి జనలోకవాసులు వెఱగంది
నిజయోగదృష్టింజూచి హరిక్రోడాకారుండైచేసిన కృత్యంబు తెలిసి తత్ప్ర
భావంబును వినుతించుచున్నసమయంబున శ్వేతవరాహస్వామి నిజదంష్ట్రా
గ్రంబున భూమింగుచ్చి పైకెత్తి దెచ్చినంజూచి దేవేంద్రాదులు వరాహ
స్వామికి బ్రణామంబు లాచరించి భేరీమృదంగాది వాద్యంబుల మొఱయిం
చి కుసుమ వృష్టిగురియించి యనేక ప్రకారంబులవినుతించి యిట్లనిరి. గీ॥
హరివరాహరూపయసురనుఖండించి। హెచ్చియిటకుధరనుదెచ్చినట్టి। నీవె
ధరణినమరనిలుపుమీనీటిపై। ననగయజ్ఞఘోణివార్షమనగ. వ॥ నిజఖురంబు
ల మహాజలంబునడచి చదరంబుచేసి యానీటిపై భూమిని గుదురుగానిలిపి

జనలోకవాసులైన దేవేంద్రాదుల నాదరించి యథాప్రకారంబుగా మీ
మీస్థానంబుల నుండుండని నియమించి బ్రహ్మను మేల్కొల్పి పూర్వప్రకా
రంబుగ సృష్టిం జేయుమని యాజ్ఞాపించి వీడ్కొనితలంగి సన్నిహితుండై
మ్రొక్కుచున్న పక్షీంద్రుంజూచి యిట్లనియె. క॥ ధారుణినేటుగ మునిగిన।
గారణమునదానినెత్తుకార్యమునకై। ఘోరాకారముదాల్చితి। నారూప
ముజూచిలక్ష్మివగచె ఖగేంద్రా. క॥ నారూపంబీభూమికి। గౌరవముగదోచిన
న్నుగామించెను నే। నీరమణిని మోహించితి। నారామామణికినొప్పనవిహ
గేంద్రా. క॥ ఈకిటిశరీరముమతి। యీకరణింబెనుగునటలునివిశ్రుతాత్ముల్।
ప్రాకటదంష్ట్రాయుగమీ। భీకరతనుజూచిలక్ష్మిబెదరు ఖగేంద్రా. క॥ ఆవై
కుంఠపురంబున। కేవిధమునవత్తులక్ష్మియొకనక్కముగా। నీవెవ్వడనుచునడి
గిన। శ్రీవిష్ణుడననుచుజెప్పసిగ్గగుగరుడా. క॥ కావుననచటికినేరా। నేవిధము
ననైనధాత్రినెడబాయకనిం। దేవసియించెదననవిని। యావిహగేంద్రుండు
మ్రొక్కిహరికిట్లనియెన్. మ॥ దేవాధారుణినుద్ధరించుటకు బోత్రిత్వంబుచే
కొంచిర। క్షోణీరుగ్భరిమార్చియద్భుతముగాక్షోణీతలంబెత్తుమీ। ప్రావీ
ణ్యంబిపుడాదిదేవతమహాభక్తిన్ బ్రశంసించునం। దేవెంచేయుదుసందియం
బువలదోదేవోత్తమా మ్రొక్కెదన్. క॥ మీకనపాయినివైతగి। యాకమ
లాదేవివత్తునుండుండునుమీ। సూకరరూపముజూపిన। నాకాంతకువెఱవుదో
పదయ్యమహాత్మా. గీ॥ మీరుసర్వజ్ఞమూర్తులుమీకుదెలియు। కున్నదేనా
కుదోపకివిన్నపంబు। జేసితినినింక దేవరచిత్తమునకు। నమ్మకంబైనయదిలో
కసమ్మతంబు. వ॥ అని గరుడుండు పునఃపునః ప్రణామంబులం జేసినంజూచి
కరుణించి హరి యిట్లనియె. సీ॥ అనఘఖగేంద్ర నేనచటికిప్పుడురామధరణి
పైవసియించిదానవులను। మర్దించిసుజనులమన్నింతునికనీవుభోరునవైకుంఠ
పురముజేరి। వనధిజకడచనివార్తలొప్పుగజెప్పిక్రీడాచలముకొనిగెంటకిటుకు। ర
మ్ము హోమ్మనఖగరాజుహరికిమ్రొక్కివైకుంఠపురమార్గముఖత వోండె। నపుడ
కిటిరూపవిష్ణుడీమవనిదిరిగి। తానువసియింపదగినసుస్థానమరసి। చూడుచు
నువచ్చివచ్చియెచ్చోటనిల్వ।సమ్మతము లేకయప్పుడాచక్రధరుడు. వ॥ గాత
మీవధికి దక్షిణంబుగా నఱువదియోజనంబుల దూర్పు క్షీరసముద్రంబున
కు బశ్చిమంబుగా నైదుయోజనంబులును దక్షిణంబుగానుండు సువర్ణము
ఖరికి నుత్తరంబుగానుండు దివ్యస్థలంబునీక్షించి గరుడాగమనంబున కెదురు
చూచుచుండెనంత. సీ॥ గరుడుండువైకుంఠపురిజేరిశ్రీరమా దేవికిమ్రొక్కి
ప్రార్థించితల్లికి। నోతల్లిహరివరాహాగ్రరూపముదాల్చిహైరణ్యనేత్రునిహ

తుని జేసి । యలరసాతలమునందంతట గ్రుంకిన ధర దంష్ట్రాగ్రమున యథాస్థానమునకు। దెచ్చి చక్కగ నుంచి యచ్చట నిల్వ సంకల్పించినాడటుగాన నటకు। మునసి క్రీడాచలంబు దెమ్మనుచు నన్ను। బరువగా వచ్చినాడ నీపర్వతంబు। నెత్తుకొని పోవుటకు సెలవిమ్ము నాగ । సాగరజ యిట్టులనియె నాశ్చర్యముగను. చ ॥

—() క్రీడాచలము గరుత్మంతుండు శేషగిరికి దెచ్చుట. ()—

హరి కిటిరూపవైభవమునద్భుతమొప్పగ నేనుజూచెదఱ । నరగునదోడి తెమ్మని నజాగిలి మ్రొక్కి ఖగేంద్రుడిట్లనెఱ । గరుణనురమ్మటంచు బహుగా వినుతించుచు నేను బిల్చినఱ । ధరణి నివీడి రానని యెదానవహంతగజేంద్రగామినీ. గీ॥ సూకరోగ్రమూర్తి మాకు జూపిన మీరు। వెఱతురంచు బల్కె విష్ణువంచు। నిహగనాయకుండు విన్నవించిన నవ్వి। లక్ష్మి యిట్టులనెను లక్షణముగ. గీ ॥ నేను దనకు నెపుడు నిత్యానపాయని । నగుచునుండు టెఱిగియద్భుతముగ । క్రొత్త మాటలన్న క్రోడవిగ్రహుమాయ। వింతదోచె మదికి విహగనాథ. క ॥ తానే రూపము దాల్చిన। నేనా రూపము ధరించి నిశ్చలమతినై। పూని యురంబున నుండుదు। నానడవడి నేమ క్రొత్తయయ్యె ఖగేంద్రా. క॥ తానిచటికి రాకుండిన। నేనచ్చటికైన వచ్చి నిజముగ గిటియై । యానందించు మహాత్ముని । మానితవత్సమునను దుమహిని ఖగేంద్రా. సీ ॥ పాఠీనమై తాను ప్రళయాబ్ధిపై నీదునప్పుడు తనవక్షమందె యుంటి । కూర్మరూపము దాల్చికొని యబ్ధిలో మునిగినప్పుడే మనకతనయందె యుంటి । సంగుప్తమాత్రుడై యాకుపై శయనించినప్పుడు నే దనయందె యుంటి। జంద్రచంద్రికలకెచ్చటవేఱు లేకయున్నటువలె నేదనయందె యుంటి। నిప్పుడెడబాసి యుందు నేయెంతకైన । నిచటపరివారములతోడ నటఱికేను। వచ్చి యాక్రోడవిగ్రహు వక్షమందె । నిలిచియుండెద భయమేమి నిన్నులాత్మ. క ॥ వేడుకలలర భూదేవికి। క్రోడాకారంబు దాల్చి కులికెడి హరికిఱ। క్రీడాచలమొప్పినదిది। యాడకె కొనిపోవుటొప్పునయ్యా ఖగేంద్రా. సీ॥ అనిపల్కి పరివారమును దాను నిజకళల్వానర వైకుంఠమందుంచి యొక్క కళతోడ గ్రీడానగంబుపై కెక్కి రందఱుతోడ సిరియాజ్ఞ దప్పక పుడు । గరుడుడా క్రీడాద్రి నరుదుగా బెకలించికొని శిరంబున నిడికొని రయమున । ధరణికి దిగివచ్చు తఱి నిబుష్పల శాఖలుయ్యాలలటువలె దూగగాను । గనకగిరి మీద నీలాద్రి గదసియున్న। కరణి హేమాంగుడనగు గరుడు శిరము। నందు గ్రీడాద్రి యొప్పి మహాద్భుతముగ। గగనదిగ్భాగములు దివ్యకళల నెనసె. సీ ॥ చందనజంబీర చంపకవకుళాదిఫలపుష్పకులతలతో బ్రబలుదాని। గనకమహారత్న కాంతుల చేమించికనిపించు నమితశృంగములదాని । గలకంఠశుకనీలకంఠమరాళాదివిహగ

కూజితములవెలయుదాని । కమలనీలోత్పలప్రముఖపుష్పోజ్జ్వల రమణీయ పద్మాకరములదాని । లాలితములైన సిద్ధస్థలములదాని । నమితముక్తులకావట్టయినదాని । సిరిని శిల్లను భరియించి చెలగుదాని । గాంచి శ్వేతవరాహ విగ్రహుడు నవ్వె. క॥ అచ్చెరువుగ నాచెంతకు। వచ్చెను సిరి వచ్చె నిల్లు వచ్చెను గిరియుఱ। వచ్చెను బరివారము నా। కిచ్చట నంసారమింక హెచ్చెనటంచుఱ. వ॥ వరాహస్వామి సంతసించుచున్న సమయంబున గరుడుండు వచ్చి యామహాస్వామి చూపిన దివ్యస్థలంబునందు గ్రీడాచలంబునుంచి దండప్రణామంబు చేసిన సంతసించి వరాహస్వామి యుప్పర్వతంబెక్కి యాక్రీడాచలంబునందున్న స్వామిపుష్కరిణికి బశ్చిమంబున నిలిచియున్న సమయంబున బ్రహ్మరుద్రేంద్ర సురదిక్పాలక మునియోగి గరుడగంధర్వాది మహాత్ములు వచ్చి శ్వేతవరాహస్వామిని వీక్షించి సకల నిగమార్థ గుంభితోక్తుల బహుప్రకారంబుల యానంద బాష్పధారాకలిత నేత్రులై సాష్టాంగ దండప్రణామంబులాచరించి జయజయశబ్దంబులుం జేసి ముకుళిత కరకమలులై మఱియు

—() బ్రహ్మేంద్రాదికృతస్తోత్రము. ()—

నిట్లనిరి. దండకము॥ శ్రీమన్మహాశ్వేత సత్క్రోడరూపాయ నిర్లేపబోధప్రదీపా ప్రతాపోజ్జ్వలా శ్రీవభూపాహిరణ్యాక్షకాదిత్యదేహా త్రిదంభోళిధారా సురారాధారా ధాత్రీతలోద్ధార భర్మాద్రిధీరా జగత్పూర్వ చిత్సారభూతా భవాంభోధిపోతా సుమోక్షప్రదాతా గుణాతీత వేదార్థనిర్ణేత పూతాత్మధాతా మహాపంచభూత ప్రభూత ప్రపంచాకరా శ్రీకరా సుప్రసన్నాత్మవై మమ్ము రక్షించుమీశా రమాధీశ నీసత్ప్రభావంబులెన్నన్ సహస్రాననుండైన దానోపునే మాకు శక్యంబె నీయుగ్రదంష్ట్రాకరాళాస్యముల్ నినటల్ వేడి చూడ్కుల్ మహాభీకరాకారముం జూడ మాకేయసాధ్యంబుగాదోచ లోకంబులో మానవవ్రాతముల్ చూచి భీతిల్లరే తంద్రిమున్నుద్ధరింపన్ సదా సౌమ్యరూపంబు వే తాల్చి శ్రీభూమినీళాసమేతుండవై దేవతిర్యజ్ఞనుష్యాఖ్య జీవాళులం బ్రోచుచున్ సర్వనిత్యోత్సవంబుల్ మహోత్కృష్టబ్రుందంబులర్పింపగా దివ్యలీలాప్రభావంబులం జూపుచున్ మీరు క్రీడాచలంబందు వేంచేసి యుండుం డహో పూర్ణకామా గుణస్తోమ దేవోత్తమా దేవతాసార్వభౌమా శరీగొండధామా నృసింహాహ్వరాంహో వరాహావతారా నమస్తే నమస్తే నమస్తే నమః. మ॥ అనివారెల్ల బహుప్రకారముల వేదాంతోక్తులం బ్రస్తుతింప నమోదించి వరాహదేవుడు దయాసింధుండు బ్రహ్మాదులన్ । గని రుద్రాబ్జజముఖ్యులార వికృతాకారంబు నేదాల్చితి । తుష్టని

ఖండించితిభూమిని త్రితి మహాతోయంబులఁ దాచితిఁ. క॥ మీమీనుస్థాన
ములఁ। దామోదముతోడ జేరియుండఁ బూర్వం। బేమాడ్కి మెలఁగుచుండు
డు। రామేరలు నప్పళుండు సమలాత్మ్నకులై. శా॥ భూమ్యాదుల్మనుజ్ఞనప్ప
కసదా పూర్వస్థితిఁ నిల్చునే। సౌమ్యత్వంబున సాగరాత్మజను వక్షస్థానమం
దుంచెదఁ। రమ్యాకారమునొందిభూజనములఁ రక్షించియెల్లప్పుడుఁ। గా
మ్యార్థంబులనిచ్చి వారిభవదుఃఖంబుల్ నివారించెదఁ. ఆ॥ అనుచు వారికి
ట్టులానతిచ్చి వరాహ। దేవుడప్పుడు సౌమ్యదేహుఁడగుచు। వరకృపారసంబు
వారిపైఁ జిలికించి। శాంతచిత్తుడై ప్రశస్తముగను॥ సీ॥ క్రీడాచలముమీఁద గంట
కున్నట్టి శ్రీస్వామిపుష్కరిణికి బశ్చిమముగ। భవ్యపుష్కరిణి వాయువ్యకోణస
మీపమందుఁ జిత్రవిచిత్ర హర్మ్యములును। దివ్యనీల స్తంభసవ్యహాటక కుంభ
మకరతోరణముఖ మంటపములు। భానుకోటిప్రభాపరిహాసకరరత్నగోపుర
ప్రాకారకుడ్యములును। గలిగియుప్రాకృతానిత్యకాంతికలిత। మహితమా
యావిగూఢవిమానమందు। మెఱయు శ్రీభూమినీళాసమేతుఁడగుచు। శ్వేతశక
టినిల్చియొప్పె నీమూతలమున. వ॥ ఇట్లొప్పుచున్న వరాహస్వామినిం జూచి బ్ర
హ్మరుద్రాదులానందమగ్నులై యనిమిషదృష్టుల వీక్షించుచున్న సమ
యంబున వరాహదేవుండు విమానంబుతోడ నంతర్ధానంబు నొందె నప్పుడు
బ్రహ్మాదులు జయజయశబ్దంబులు చేసి వరాహస్వామి తిరోహితుండైన ది
క్కునకు మ్రొక్కి తత్ప్రభావంబుల నొప్పఁగడుచు దమతమ నివాసంబులకుం జ
నిరంత శ్రీభూనీళాదేవులును బరివారంబులును హరికి దండప్రణామంబులా
చరించినం జూచి సంతసించి హరి సిరితోనిట్లనియె. క॥ సిరినీవు నన్నుఁ గనుగొ
ని। వెఱచెదవని రమ్మనుటకు వెఱచితినివ్వై। కరుణను నీళను దోడ్కొని। వరివా
రముతోడ వచ్చువని మేలయ్యెఁ. వ॥ అనిన విని సిరి యిట్లనియె. తే॥ స్వామినిను
బాసి యెంతైన క్షణము నోర్వ। జాలనటుగాన వచ్చితి జగతికిపుడు। తప్పునైరించి
మమ్మానందఱను బ్రోవు। మనిన నవ్వుచు సిరికిట్టులనియె విభుడు. క॥ భూమిం
గలయగ వెదకిన। నిమహితస్థలము దారకెనిచ్చ బనిల్చుఁ। నామదికిష్టంబయ్యె
ను। గోమలి మనకిప్పుడిది వికుంఠంబయ్యెఁ. సీ॥ ఈఫలద్రుమములు సప్రసూ
నలతాళులీ పుణ్యతీర్థములీ ద్వీపలతలు। మున్యాశ్రమంబులు మోక్షస్థలంబులు ధ
న్యంబులైన భూధరణగములు। జూడజూడగ నాకు వేడుకజనియించెగాన నిల్చితి
నిందుమీనవయన। భూలోకవాసులఁ బ్రోవగాఁ దగు కార్యమున్నది గనుక నిం
దుండవలెను। నాకు నమ్మతము గురీతి సికుమదికి నమ్మతంబైన నిల్తు నిచ్చ పటంచు। న
డుగగా విని సిరి దరహాసితవదన। యగుచు నాథునిఁ జూచి యిట్లనియె నపుడు. గీ॥

మీరు సర్వజ్ఞులటుగాన మీరు నిల్వ। దన్నచోట నెనిల్చెద నుండఱమును। చిం
తమాకేల దేవ మీచిత్తమింక। ననిన లక్ష్మి నదనవక్షమందుఁ జేర్చి. చ॥ అపు
డు వరాహవిగ్రహుఁడనంతకళాపరిపూర్ణుఁడై మహా। నిపుణత మీఱగా సిరిని
నీళను ధారుణి నాదరించుచుఁ। విపులపరాక్రమక్రమవివేకవిచక్షణులైన పార్ష
దుల్। కపటములేక కొల్వగ నఖండసుఖస్థితినొందెనిద్ధరఁ॥ తే॥ అనిన దావ
ముల్ ఇట్లనిరయ్యనూత। స్వామిపుష్కరిణీ ప్రభావంబు మాకు। దెలుపవే యన్న
నూతుఁడా దివ్యమునుల। గాంచి యిట్లని పల్కెనుత్కంఠ మెఱయ. సీ॥ మును
లార వైకుంఠమునను౦డు క్రీడానగంబుపైస్వామిపుష్కరిణి యుండి। వరగన
ప్రాకృతపరిమళోదకమై మహాపూర్ణమై యుండునచట సిరిని। భూనీళలను గూ
డి పురుషోత్తముఁడు జలక్రీడలాడుచునుండు వేడుకలర। క్రీడాచలముతోడ నీద
కుదిగివచ్చి విరజానమానమై ధరణి వెలసి। హరికి నమ్మతమగుచు గంగాదినదుల।
కన్నిటికి మాతృదేవతై యఖలజనుల। పావములను హరింపుచు దావనుడచి। యి
ష్టకామ్యార్థములనుదానిచ్చుచుండు. వ॥ ఇట్టి స్వామిపుష్కరిణీతీర్థదర్శనపా
నంబులచేతనే స్త్రీశూద్రజనంబునైన నగడ తేర్చుగావున విశేషించి స్నానసం
ధ్యాది నిత్యనైమిత్తిక సకల కర్మాచరణులైన బ్రాహ్మణోత్తముల పుణ్యంబిం
తంతని చెప్పుట శక్యంబగుచుండు నది యునుంగాక పుష్కరిణీస్నానంబును
నేకాదశీవ్రతంబును సద్గురుపాదసేవనంబును గల్గుట యత్యంతదుర్లభంబ
గుచుండు సకల స్థావరజంగమంబులందు మానుషజన్మంబును బుష్కరిణీ
స్నానంబును వేంకటాద్రియందు జీవించుచుండుటయు మిక్కిలి యతిశ
యంబులగుచుండు గావున వేంకటాద్రిమాహాత్మ్యంబును బుష్కరిణీప్రభా
వంబును జెప్ప శక్యంబుగాదు గనుక సంక్షేపంబుగా జెప్పితి నింకనొక్కయితి
హాసంబు సెప్పెద వినుండని సూతుండిట్లనియె. సీ॥ మునులార కాసురుండ
నువానిసేనానియదిమి చంపిన బ్రహ్మహత్యచేత। బీడితుఁడై నిజపితృవాక్యమం
గీకరించి గ్రక్కున నిర్గమించి మునసి। యావేంకటాద్రికై యభిముఖుఁడై వచ్చు
నప్పుడతని బ్రహ్మహత్య జడిసి। యాకుమారు విడిచి యార్చిచెచ్చెర దగ్గిపోయె
నంతట తనపుత్రుండలరి। వేంకటాద్రికి వచ్చివేవేగ స్వామిపుష్కరిణిలో నగ్రుం
కితెప్పునవరాహ। దేవు వీక్షించి చాల బ్రార్థించి మ్రొక్కి। యపుడు కృతకృ
త్యుఁడయ్యె వడానసుండు. ఉ॥ కావున వేంకటాచలమఘంబుల కెల్లభయంక
రంబునై। పావనమైను వర్ణమణిభాస్వరమై ధరణీసురాళికిఁ। జీవనమై తపోవన
వశీకరమై యజరుద్రశక్రసం। సేవితమైన నమ్మలకు శ్రీకరమై పొగడొందు సిద్ధ
రఁ. క॥ కళ్యాణగుణాఢ్యుల। ధరణీధరమందునుండు దప్పక యొప్పుడుఁ।

మరియుం గొన్ని వచించిన । బరమార్థం బొకఁడు వినుఁడ పండితులారా. క॥ ఘనమై
ప్రాకృతజనముల । కనులకు బాషాణపఙ్క్తిగాఁ గనిపించున్ । అనువుగఁ బుణ్యా
త్ములకును । గనకగిరీంద్రంబు రీతిగాఁ గనిపించున్. వ॥ అట్టి వేంకటాచలంబున నుం
దుండి వరాహస్వామి జనులకు దృశ్యాదృశ్యుండగుచు వర్తించు నప్పర్వతం
బు భవతారకంబగుచుండు నిందులకు సందియంబు లేదు సత్యం బన్న సూతుం
జూచి శౌనకుం డిట్లనియె. ఆ॥ ఆవరాహదేవుఁ డాపర్వతేంద్రమం । దుండి యే
మి సేయుచుండె నవని । కేమియిచ్చె వినుటకిష్టంబు పుట్టె మా । కావిధంబు దె
ల్పుమయ్య సూత. క॥ అనవిని సూతుం డిట్లనె । ననఘుండు వరాహదేవుఁ డాగిరి
మీఁదన్ । ఘనతరముగ వసియించుచు । దనకాంతామణులతోడఁ దద్దయు వే
డ్కన్. సీ॥ వనవృక్షలతలచేత నభ్రకాశించుచు నిరవయి తగు పొదరిండ్లయం
దు । నీలకాంతులచేత జాలఁ గొప్పుచునుండు నలలితసాను దేశంబులందు । బరిమ
ళపుష్పములై ప్రవాలుచుండఁగ జెల్లునై తగు వర్ణశాలలందు । గనకమందిర
ములకైవడి దీపించు రమణీయ గిరిగహ్వరములయందు । మెప్పుగాఁ బ్రవాలు పుష్ప
శిఖుల్ప్వలందు । వన్నెకెక్కిన సెలయేటి దిన్నెలందు । గాంతలను గూడి చక్రియే
కాంతమందు । గ్రీడ సల్పుచునుండు నాడాడ వెలఁగి. చ॥ పరఁగ నధర్మవాదులకు
పాటి జనంబుల నిగ్రహించుచున్ । వరుసఁగ ధర్మచిత్తుల ననువర్ధిల జేయుచు నుం
డు నెప్పుడా । హరికివి నైజసద్గుణములైనవిగావున నప్పుడప్పుడున్ । ధరనవతార
ముల్ దలఁచు దాల్చుచునుండు సుధర్మకర్తయై. సీ॥ మాటిమాటికి నిజబ్రహ్మకు
రాత్రియైనప్పుడతడు నిద్రింపగా నఖిలగురుడు । తానందు మేల్కొని తనకుక్షిలో
విశ్వము నుదాచికొని యుండి వనజభవుడు । నిద్రమేల్కొన గాను నిఖిలకారణ
కార్యయుక్తసృష్టి నివానికొప్పగించు । రమణతో మీనవరాహాదిరూపంబు
లటువంటి కాలంబులందు దాల్చు । దుష్టనిగ్రహమొనరించు శిష్టజనుల । రక్షణ
ము సేయు నొక్క వరాహకల్ప । ముందు జక్రికి మ్రొక్కి పద్మాసనుండు । వినయ
ముప్పొంగ నట్లని విన్నవించె. ఉ॥ శ్వేతవరాహరూపనను జేకొని విన్నపమాల
కించియా । భూతలమందు శేషగిరి పూజితమైతగు సందు మీరు వి । ఖ్యాతిగ నిల్చి
యున్న మిము గాంచి తరింతురు మర్త్యులందఱో । తాతయటంచు బల్కఁగ విధా
తను జూచి ప్రసన్నచిత్తుడై. ఆ॥ చక్రి యిట్టులనియె జలజసంభవ నీవు । కోరినట్ల
నేను క్రోడరూప । ధరుడనగుచు శేషధరణీధరమునందు । నిలిచియుందునని యె
ననరుతోడ. తే॥ అనిన విని మ్రొక్కి చనియె బద్మాసనుండు । శ్వేతకిటియాని మి
త్తంబుచేత శేష । శిఖరియందు నివాసంబుఁ జేసి జనుల । రక్షణము చేయుచుండు
బరాతుతేక । ఆ॥ అవిఘంటమందునాదిత్యమండల । మందునగ...

సించు । నంతకంబె ముఖ్యమని వేంకటాద్రి పైఁ । జక్రధరుఁడు నిల్చె నచ్చుతముగ.
సీ॥ అనిన దాపసులిట్టులనిరి శేషాద్రి క్రీడాద్రి వేంకటగిరియనంగ మూఁడు । నామ
ధేయంబు లేమేమి కారణములచేఁ గల్గెనవి యవి చెప్పుమనిన । విని సూతుఁ డిట్ల
నె మునులార యీమూఁడభిధానంబులే కావు పూని చూడ । ధరణి కెన్నొ కనిమిత్త
మున నొక్కొక్క పేరు చెల్లుచుండును శేషశిఖరికెపుడుఁ । గాన నాయాయి వృత్తాం
తగౌరవములఁ । జూచి భావించి నామదిఁ దోచినంత । విశదముగఁ జెప్పెద మీ
రు వినుఁడటంచు । సూతుఁ డిట్లని పల్కె సంప్రీతి మీఱ. క । చింతించిన యర్థ

—() వేంకటాద్రి నామములు. ()—

ములిపు । డెంతని లేదనక జనులకిచ్చుచునుండున్ । సంతోషముగానిందున । చిం
తామణియను పేరు శ్రీగిరికొప్పెన్. క॥ జ్ఞానంబిందుకఁ గల్గిన । మానవులందుం
డి రేని మతి సుజ్ఞానం । బానాట వృద్ధిఁ బొందును । దానన్ జ్ఞానాద్రియనఁగ ధర
పైనొప్పున్. క॥ అర్థముఖములగు కోర్కుల । సార్థకములు చేసి జనుల సంరక్షిం
పన్ । దీర్ఘము నొందుచుండుట నది । తీర్థాచలమను పేరదీపితమయ్యెన్. క॥ నిష్కా
మతపోధనులకుఁ । బుష్కలముగ స్నానపానపూజలొనర్పం । బుష్కరిణులుగ
లవందునఁ । బుష్కరశైలంబనంగ భూమిన్ వెలసెన్. క॥ మును వృషభాసురు
డనియెడి । యనిమిషకంటకుఁడు దానియందుండి తపం । బొనరించిన కారణము
న । నన వృషభాద్రి పేరననిస్త్వలసెన్ క॥ అనిమిషులు ముదంబునఁ గనుఁ । గొ
నఁగ దకిటద్గిరిని ఏ తకుంభములుంచున్ । గనుక మహాశోభితమై । కనకాచలమను
డు పేర ఘనతనమయ్యెన్. క॥ నారాయణుఁడను విప్రుం । డారూఢిగఁ దపము సే
సి హరి మెప్పించెన్ । ధారుణిఁ దత్కారణమున । నారయ నారాయణాద్రియన
ఘనమయ్యెన్. క॥ ఆవైకుంఠపురంబున । బావనమై యుండు దానిఁ బక్షీంద్రు
డు తేఁ । గా వచ్చిన కారణమున । శ్రీవైకుంఠాద్రియనఁ బ్రసిద్ధంబయ్యెన్. క॥
నరసింహుండాదితి । సుతునరునిగ ఖండించియచట నాప్రహ్లాదుం । గరుణను
బ్రోచిన కతమున । నరసింహగిరీంద్రము నాశినామముగఁ గల్గెన్ తే॥ అంజనాదేవి
తపము ముందచట జేసి । పొనగ హనుమంతుఁడనువర పుత్రుఁ గాంచె । నవుడు దే
వతలెల్ల సహాయులగుచు । నాగిరికి నంజనాద్రి పేరమరనిడిరి క॥ మును పువరా
హాసఖుహాము । లసితము వతిరించుచోట నాహరి కిటియై । యనువుగ నిల్చిన
కతమున । నన ఘనవరాహాద్రి పేరనా నగమొప్పెన్. క॥ మును నీలుండను పేరిటి ।
వనచరుఁడా శైలమున నివాసము చేసెన్ । గనుక నీలగిరీంద్రం । బనగా విఖ్యాతిఁ
బొందెనదిధరమీఁదన్. క । శ్రీకినివాసంబై భూ । లోకములో మానవులు వి
లోకింపమహా । శ్రీకరమై హరియుండఁగ । ప్రాకటముగ శ్రీనివాసపర్వతమ

య్యెన్. క॥ శ్రీనిసురంబుననిడికొని। శ్రీనారాయణుడు వ్రజకుసిరులిచ్చుచు
నం। దానందించుచునుండఁగ। నానందాచలమనంగనగ్గిరియొప్పెన్. క॥ శ్రీ
నతియానరగిరిపై। వానంబయియుండివిపులవైభవమునఁగన్। భాసిల్లుచునుం
డగనది। శ్రీనగ్గిరియునఁగనొప్పుఁ క్షితిపైనవుడున్. క॥ పోడిమిగాసిరిమొదల
గు। చేడియలనుగూడియచట శ్రీహరివేడ్కన్। క్రీడించుచునుండుటనది। క్రీ
డాచలమనఁగధరనుగీర్తిఁ గాంచెన్. క॥ గురుతరవైకుంఠంబున। నిరవుగను
న్నట్టిదానిఁ బ్రభూస్థలికిన్। గరటామంతుడుదెచ్చుట। నరుడుగనదిగారుడాద్రి
యనవిలసిల్లెన్. క॥ శేషాకృతితోడమరీవి। శేషత్వమునొందినర్వశేషునిదన
పై। భూషణముగనిడికొనుటను। శేషాచలమనగభూప్రసిద్ధంబయ్యెన్. గీ॥
అధికధర్మములకువాటపట్టయిధర్మ। సిద్ధిప్రజలుగలుగఁజేయుచుండు। నందు
చేవృషాద్రియనునామధేయంబు। దానికొప్పుచుండుధరణిమీద. ఆ॥ అమర
గావకారమమృతబీజముకట। ములునుసంపదర్థములు వెలుంగు। నట్టిమూడు
గూడియమృతసంపదలిచ్చు। నందుచేతవేంకటాద్రియయ్యెన్. వ॥ ఇవ్విధం
బున బర్వతంబునకు గల్పభేదంబులచేత ననేక నామంబులు గలుగుచుండు
నప్పర్వత మాహాత్మ్యంబింతియని వచింప సురగురు చతుర్ముఖ షడాస్య స
హస్రముఖులకైన శక్యంబుగాకుండు శ్రీమన్నారాయణుం డట్టిపర్వతాగ్రం
బున వసించియుండి యందొకకాలంబున దద్గిరికి నుత్తరభాగంబునందు ర
మాసమేతుండై వనగిరిశృంగంబులందు వినోదంబుగా విహరించుచున్న స
మయంబున. సీ॥ భార్యలతోడఁ దాపసులొకకొందఱు శ్రీవేంకటాద్రిని జేరవచ్చి
కందమూలఫలాదికములును బహుపుష్పములు తీర్థములు చూచి మురిసియచ
ట। నిల్వనంకల్పించి నిలయముల్గల్పించి యర్మిలినుండి మహాధ్వరంబు। జేయు
చుండఁగఁ జూచి సిరినివీక్షించి హరి యిట్టులనియె నోయబ్ధికన్య। జనులుగనరాని
యీమహాస్థలమునందు। జేరిమునులధ్వరంబుజేసెడువిధంబు। చూడుమిచ్చ
టననిదయఁజూపిమరల। నిట్టులనియెననంతోమమినుమడెంప. సీ॥ నతిచూడు
మనియజ్ఞశాలసదశ్యాలలవిగొక యిటుచూడుమగ్నిశాల। నఖియహవిర్భాగ

—() హరివిటవేషధరుడగుట. ()—

శాలపత్నీశాలయుజమానశాలలల్లనిగిచూడు। మదిమహానసగృహంబనియజ్ఞ
పాత్రముల్ప్రోక్షుమయూపస్తంభసజ్జ్వలవియె। వారుబుత్విక్కులు వీరువధ్వ
ర్యులుసోమయాజితడదిసోముదమ్మ। చక్కఁగాజూడుమీమహాశ్రౌతకర్మ। చ
యములెల్లనునాయందె జనసమందెఁ। గానవనస్వరూపుండనై ననాఁకు।
బ్రీతిగాయజ్ఞములుబుధుల్సేతురిట్లు. గీ॥ వీరికర్మనిష్ఠ వేడుకగాఁజూడ। వలయు

నిపుడుయజ్ఞవాటమునకు। బోయివారుసేయుపూర్యవహాయాగ। నరణిజూచు
టొప్పునిందువదన. ఉ॥ కావునవేశ్యచందమునఁగైకొనుమీవుహాయలెల్లలం
గగా। నేవిటకానికై వడిసినిక్కుచుసొక్కుచువచ్చియచ్చటం। బావకగుండ
మందువవభక్తినిబ్రాహ్మణులుంచినప్పుడే। నావవనారగించెదబుధావళిమె
చ్చగనీవుచూడఁగన్. సీ॥ అనవినిసిరిమందహాసాస్యయైకామ రూపిణియైకు
ల్కుచూపులెనఁగ। బంగరుందురుకావిపావడపైజవ్వాజిలుగుబంగరుపూలచీర
మెఱయ। ముత్యముల్మకరముల్ముద్దుముద్దుగఁగూర్చి రంగుమించినపట్టురవి
కవెలుఁగ। కుచభారమునవడంకుచునుండుమధ్యమందురు మేఖలాబంధమొ
ప్పమరాఁ। గనులగాటుకగంధలేపనమున। నుదుటఁగస్తూరితిలకంబనూననీన।
కుటిలకుంతలములుముద్దుగుల్కఁగవిడి। బొమ్మవడినొప్పెఁ బుడుసంపూర్ణకళ
ల। సీ॥ బటువుముత్యములపాపటబొట్టురాగిడిజడబిళ్లలును గుచ్చుపులడరివెలుఁగ
బంగారుకడియముల్పచ్చలచేకట్లు రతినంపువంకీల్కరములనమర। మగరాల
కమ్మలుపగడాలపేరులు చెవులనునఖినుజెన్నుమిగుల। ప్రేళులనూర్మికల్వే
త్వేలు తెలిగులవిడువనికాంతిచే వెలుగుచుండ। హంసచెక్కిననత్తుముత్యము
లుగదల। జిలుతగజ్జెలమొలనూలుచిందుద్రొక్క। గాళ్ళజిలుగజ్జెలందియ
ల్కవసిమొరయ। శ్రీవనితవిశ్వమోహినీదేవియయ్యె. క॥ శ్రీకొమ్మలుమె
ఱుపులన్నియు। నొక్కెడగుమిగూడినిల్చియున్నవిధముగా। గ్రిక్కిఱిసియద్భు
తంబుగ। మిక్కుటమైయుండెలక్ష్మిమేనినుగాంతుల్. క॥ వరనరసిజముఖను
జేకొని। సురుచిరముగదళుకుబెళుకుజూపులతోనా। హరినివిలోకింపగహరి।చి
ఱునగవునసిరినిజూచిచెలువమమీరన్. సీ॥ ఆకామినీమణి కనురూపముగ
జక్రిచక్కనిమనుజవేషంబుదాల్చె। నదిమొట్లననినసీలాంబుదవర్ణుండునాజాను
బాహుడాహ్లాదముఖుడు। నీలకుంతలయుక్తబాలేందుఫాలుండుకంబుకంఠుం
డుమంగళకరుండు। నీరజాక్షుండు గంభీరవక్షుడు సింహమధ్యుండు మన్మథుస
న్మథుండు। లలితసౌందర్యవిలసితోల్లాసశీలి। మందహాసితాధరుడునుకుమా
రుడగుచు। గలికిచూపులలోనశృంగారరసము। పొనగికుల్కఁగహరిజారపురు
షుడయ్యె. సీ॥ కనకపుష్పములనొప్పినగుమ్ముబాగా రాణింపగల్కితురాయి
మెఱయ। దావకట్టినపూలదండలుభుజముపైవ్రాలియుచుమెఱయుచునూడి
యాడ। జల్వచేసినపైడివరిగంచుదోవతిచుంగులొప్పమేనిసొగనుజూప। బరి
మళగంధలేపనయుక్తవక్షమందాణిముత్యంబులహారమెఱయ। ముత్యముల
గొంపులనునిలముల నుగూడి। కాంతులనుమించుపోగులుకర్ణములను। మెఱ
యుచునుదూలియాడగాశ్శీరశాలు। వమరవలెవాటువేసియొయ్యారమెసగ

సీ॥ విలసితభ్రూలతావిక్షేపణంబులానిమిషపతిధనుస్సు నుజయింప। నుదుటి
గంధపుచుక్క కనసీలాభ్రమందాంచయుపూర్ణశశాంకునొగిహసింప। దం
తాళికాంతికాంతగవజ్రములసజ్జీదీధితులనుమించిధిక్కరింప। గర్పూర
తాంబూలకలితాధరముబింబఫలరక్తినునుజూచి రిహసింప। మజ్జియువాసా
గ్రమునవొప్పువరాక్తికమున। కిరుగడలనీలకాంతుల నెనసిసాగను। గానుపింప
గదగుమీనకట్టుమెఱయ। జెక్కుటద్దములనుగాంతిపిక్కటిల్ల. సీ॥ మేఘంబు
పైవెల్గుమెఱుపుతీగలవలెదగినబంగరుబన్నిదములు మెఱయు। తూరికాయు
ధంబుసిస్తుగవామహస్తంబుతో బట్టిధవళసత్త్యయజమును। నుంగరంబుల
కాంతులుప్పొంగుకుడిచేతలో లీలగాబట్టియూచికొనుచు। శరణాగతత్రాణ
బిరుదంబులనదగునందియల్పాదంబులందు మొరయ। ముసిసిబిటవేషధరుడై
సహాయులుగ। జెలగివిటత్తేపలెనుండుసిరిసిగూడి। పాదుకలమెట్టికొ
నుచునాప్రబలయజ్ఞ। వాటముసుజూచువేట్కతో వచ్చుచుండె సీ॥ ఆహరి
నీక్షించియాగాధ్యులగువిప్రులితడెవ్వరోయనునిట్టులనిరి। వనితామణినిగూ
డివచ్చుచుండెడివాడుమహిమనొప్పువసంతమాధవుడో। నలుడొజయంతు
డో నలకూబరుండోను రేంద్రుడోచంద్రుడోయీశ్వరుండో। యీమహాటవి
కిప్పుడేలవచ్చిరోవీరికాంతులుగగనదిగ్భాగములను। జాలగప్పెనువిప్రుడో
క్షత్రియుండో। విప్రకగులకుయజ్ఞోపవీతచిహ్న। మమరియున్నదిక్షత్రియుం
డగుటకడు। చేతనాయుధమున్నదిసిస్తుజూడ। వి...నికై వడినున్నాడువేశ్య
తోడ. ఆ॥ అనుచువారలందఱచ్ఛుతంబుగజూడ। వచ్చిశౌరియజ్ఞవాటమం
దు। జేరిద్విజులనడుమసిరితోడగూర్చుండి। విడెముసేయుచుండెవేడుకలర.
క॥ అప్పుడువానితనువుంం। దొప్పినకస్తూరిగంధముర్వీసురుల। గప్పుచు
వాసింపగవా। రప్పద్మదళాక్షుజూచియుసిరిరీతిగ. సీ॥ ఓమహారాజనీయా
కేమిపేరేమియేవసితలపంద్రుడిచటికే। వచ్చితివిప్పుడీవనమందునవనము
ల్చేయుచుండెదమునీచిత్తమందు। మాయందదయయుంచిమాముఖంబులకు
సహాయుడవై యనువేళ। చోరవధయుమృగస్తోమంబుచే వేధదప్పించుమా
వంటితాపసులకు। వనుమతీశ్వరులేకావలయునెసీ। ధర్మపద్ధతిదప్పకధ్వ
రమునిచట। నిపుసేయించుమాచేతనిర్మలాత్మ। యనినజిరునవ్వునవ్వియిట్ల
నియెజక్రి। సీ॥ రాజనుగానుధరామరుండనుగానుకడకునైశ్యుడనుశూద్రుడ
నుగాను। బలిదండ్రులునులేరుధనమునాకొక్కనివాసంబులేదుసర్వస్థలములు।
సర్వరూపకుడనైచరియించుచుండుదునగుణుండనామవర్ణాశ్రమములు। లేవ
నివల్కగానావిప్రులిట్లనిరయ్యమీవాక్యులక్షమిపుడు। మాకుదోపదునీదెం

తమచ్చికలర। నిపుడుగూర్చున్నలలితాంగిరొవ్వతెనిన। మందహాసితాస్యు
డగుచున్నమాధవుండు। పలికెనిట్లనివారితో బ్రౌఢిమెఱయ. ఆ॥ నాకునేనెకా
నినాకెవ్వరునులేరు। వొంటిగాచనగుచునుండజూచి। వనమునందుబుట్టివచ్చి
మోహినివలె। నన్నుబట్టెనీజనాదియుత. క॥ మచ్చికనిపుడిరువురమును।
ముచ్చటగాగలసియుండిమునులగుమీరిం। దచ్చుగనుండుటగనుగొనివచ్చి
తిమిటుమిమ్ముజూడవరగుణులారా సీ॥ ఇచ్చోటమీరందఱేమేమిచేసినం
గితముల్పొడెడిరీతులేమి। యౌదుంబరపుశాఖలమరగాజేపట్టివేశ్వేఱసురల
నుబిల్చుటేమి। యీయగ్నికుండమేమీదారుపాత్రలేమీపశుహింసయేమి
న్నిమీకు। మనకుజెప్పుమటన్ననాకర్మనిష్ఠులిట్లనిరివహాయాగమాచరింప। న
మయమిదిగానవేదోక్తశాస్త్రవిహిత। మగువహాయాగమొనరించియువల
మీరు। వమ్మనడిగినకల్లనమ్మతముగాగ। జెప్పెదమువిందుగాకమాయ
ప్పయనుచు. తే॥ అపుడుసమ్మతిజేసియాగాధ్యులందు। హరినిగూర్చివహా
యాగమాచరించు। సమయమునశంఖచక్రచిహ్నములసచట। నందరకుజూపి
వపనందిహరిగ్రహించె. చ॥ హరివపమాత్మనచ్యుతుడనంతుడునిర్జరులెల్ల
జూడగా। గరములనందిమూవవను గ్రక్కునముక్కగసంయమీశ్వరుల్।వరు
నగనందుజిత్తరువుగ్రాసినబొమ్మలరీతిభక్తిచే। బరవశులై రమేశుడగుపద్మ
దళాక్షునిజూచుచుండగా. వ॥ అప్పుడానారాయణుండు శ్రీవత్సలాంఛనాం
చిత విశాలవక్షుండును సకలదివ్య రత్నాభరణభూషితుండును సహస్రకో
టి మార్తాండప్రభాభాసమానగాత్రుండును వహపరిమళ మిళితాధరుం
డునునగుచు గరుణాకటాక్షవీక్షణుడై మునులంజూచి యధికతృప్తింజెందితి
ననిపలికి రమాసహితుండై తిరోధానంబునొందెనంత నవ్విప్రులు నంతసిం
చి హరిప్రత్యక్షంబుగా వహాగ్రహణంబుచేసినందున గృతార్థులమైతిమి జ
న్మంబులు సార్థకంబులయ్యెననిసంతసించి యజ్ఞంబునసుగ్రంబుగావించి య
వభృథస్నానంబులుచేసి కృతార్థులైరనిపలికి శౌనకాదులంజూచి సూతుం
డు మఱియునిట్లనియె. మ॥ మనుజాబాలిమునీంద్రుడీకథమహాముఖ్యంబు
గానాకుజె। ప్పెనునేనాయదిమీకుజెప్పితినిసంప్రీతిగ రమేశుండుచే। సినదిం
కొక్కవిశేషసత్కథధరజ్జత్రేతాహానంబుగ। వినుడాచందమటంచునూ
తుడనియెన్ వేవేగమోదంబునన్. వ॥ యజ్ఞంబున వహాగ్రహణంబుచేసిబ్రా
హ్మణోత్తముల రక్షించినయనంతరంబున శ్రీమన్నారాయణుండు సుందర
సుకుమారశరీరుండై గిరికినుత్తరభాగమునందే విహరించుచున్నసమయంబు
నందొక్కనాడు. సీ॥ దేశాంతరాగతద్విజుడువృద్ధశిరస్కుడనుబలక్షీణుండు

—() కుమారధారమహిమ. ()—

నాత్మసుతుని। గౌండిన్యుఁడనువానిఁగానక యందందుఁ దా వెదకుచువచ్చి దారిత
ప్పి। ఘనవేంకటాద్రిమార్గంబులో జేరి మహారణ్యమునఁ జొచ్చి యార్తిఁ బొంది।
యాకలిదప్పిఁగొండై నేలఁబడు వేళ దనసుతు జేరఁగానితల్లడించి। యేరకౌండిన్య
డెందుఁ బోయితివటంచు। బహువిధంబులుగ దుఃఖపడుచుఁ బలుక । దీనరక్ష
కుఁడగు నాదిదేవుఁడతని। కెదురుగా వచ్చి కరుణతో నిట్టులనియె. తే॥ వృద్ధవిప్ర
వర్యా మహావిపినభూమి। కేల వచ్చితివనిలో నింకఁ గొన్ని । దినములుండెద
వో లేక దేహమిపుడె । విడిచిపోయెదవో దెల్పు విశదముగను. క ॥ అనవిని వి
ప్రుండిట్లనె। ననఘ శరీరంబుమీఁద నాశక్తియు లే। దనిమిషుల ఋణము దీర్పఁగ।
వనుఁబెట్టను సందియంబు జనియించెననె. క॥ ఆవార్తలు విని మాధవు। డా
విప్రునికరముఁబట్టి యచ్చట గలయా। పావనతీర్థము జేర్చిన । నావసుధామరు
డుస్నానమచ్చట జేసె. వ॥ ఇట్లు స్నానముచేసిన శతవృద్ధ బ్రాహ్మణుం
డు పదియాఱేండ్ల బాలకుమారుఁడై షోడశకళాపరిపూర్ణుండై నిలిచియున్న
సమయమున హరి సహస్రాక్షుండును సహస్రపాదుండును సహస్రశీర్షుం
డును సహస్రబాహుండునునై యక్కుమారునకు బ్రత్యక్షంబైనం జూచి
గగనంబుననుండి దేవేంద్రాదులు దేవదుందుభులు మొరయించి హరిశీ
ర్షంబున కుసుమవర్షంబులు గురియించి పొగడి రప్పుడు విశ్వరూపుండై సహరి
యవ్విప్రునిం జూచి నీకు ధనసమృద్ధియగు నింక దేవఋణంబు దీర్పుటకు నా
శ్రమంబునకుం జని యాగంబు సేయుమని యానతిచ్చి యంతర్ధానంబునొం
దె నవ్విప్రుండును నిజాశ్రమంబునకరిగె నివ్విధంబున వృద్ధబ్రాహ్మణుం
డీతీరంబునందు స్నానంబుచేసి బాలకుమారుండయ్యెం గావున నీధారాతీర్థం
బు కుమారధారయనఁగా బ్రసిద్ధంబగుఁగాక యీతీర్థంబున త్రిమాసంబులు
జితేంద్రియుండై త్రికాలస్నానంబులాచరించినవాఁడు వజ్రకాయుండై ముది
మిలేక సుఖించుఁగాక యని నిర్ణయించి దేవతలు చనిరి. ఈకథ జాబాలిముని
శ్రేష్ఠుండే నాకుఁ జెప్పెనని సూతుండు శౌనకాదులం జూచి మరియు నిట్లనియె.
సీ॥ వాల్మీకి నాకు పూర్వంబునం దొకయితిహాసంబుఁ జెప్పె నెట్లనిన వినుఁడు । చం
ద్రవంశజుఁడైన శంఖణుఁడను రాజు కాలవశంబున బేలయగుచు । దనశత్రువుల
తోడఁ దానేలు రాజ్యంబు నడబాసిపోయి రామేశ్వరంబు। జేరియచ్చట రామ
సేతువందు మునింగివచ్చి యామీఁద సువర్ణముఖరి । యందుఁ గ్రుంకి తదుత్తర
మందు జాల। రమ్యతరమైన పద్మసరస్సుచెంత । జేరి స్నానముచేసి తత్తీరమం
దు। నిలిచి తాదనలో నిట్టులఁదలఁచెనపుడు. చ॥ కటకటశత్రువుల్గినిసికయ్యము

చేసి మదీయరాజ్యముం। దటువలె నాక్రమించిరి పుడన్నము వస్త్రముఁ గల్గు బెట్టు
నే । నటువలె నోర్తుఁ గష్టమునకీశ్వరుఁ డీగతిఁ జేసె నింక మీ । దటిగతి యేనుటం
చుబరితాపముచే విపులార్తిఁ బొందుచున్. వ॥ ఇట్లనేకవిధంబుల శోకాకులిత
మానసుండై కించిదున్మీలితాక్షుండై నిదురించినట్లు పరవశుండైయున్న సమ
యంబున నశరీరవాణి యిట్లనియె. తే॥ నిర్మలాత్మక మదియందు నీవు ధైర్య
ముండుచింతింపకిచటికి నుత్తరముగ । క్రోశదూరాన వేంకటకుధరవరము। వె
లుగుచున్నది యటకు వేవేగఁ బొమ్ము. వ॥ అప్పర్వతంబు మహాపన్నులకు గామ
ధేనువు చందమున శోకార్తులకు గల్పవృక్షంబుకైవడి జింతితార్థంబులిచ్చుచు
జింతామణియనుపేరిట బ్రకాశమానంబై యున్నది నిర్హేతుకజాయమాన క
టాక్షవీక్షణుండై సకలజనార్తి నివారకుండైన శ్రీయఃపతి యచ్చట వసి
యించియుండు నందు శ్రీస్వామి పుష్కరిణి సకలాఘనివారిణియై యిష్టకా
మ్యార్థఫలదాయినియై శుద్ధోదకపూరితంబై యుండు దత్పశ్చిమతటంబున
వాల్మీకభూధరంబుండు నందునిల్చి త్రిసంధ్యంబునందు బుష్కరిణియందు
గ్రుంకులిడ షణ్మాసంబులు విజితేంద్రియుండవై నిష్ఠాగరిష్ఠుండవై శంఖచక్రగ
దాధరుండయిన శ్రీవేంకటేశ్వరునిభావించి షోడశోపచారపూజలు సమర్పిం
చుచుండుమంత శ్రీస్వామి ప్రసన్నుండై నిన్ను రాజ్యాభిషిక్తుం జేయు నని పలి
కిన యశరీరివాక్కులు విని సంతసించి ప్రసన్నమనస్కుండయి లేచివచ్చి వేంక
టాచలారోహణంబుచేసి చందనాగరుపున్నాగబీజపూరముఖ్యఫలవృక్షముల
శాశోభితంబును జమరీకస్తూరిమృగప్రముఖమృగావాసంబును శుకకలకంఠ
మయూర రాజహంసవిహారకూజితకలితంబును నయనానందకరంబునైన వేం
కటాద్రిదర్శనంబుచేసి తన్మధ్యంబున దివ్యపరిమళోదకపూర్ణంబును శోణకమ
లనీలోత్పలపరివృతంబును మత్స్యకచ్ఛపప్రముఖ జలచర సంకులంబైన
స్వామిపుష్కరిణి దర్శనంబుచేసి తత్తీర్థమందు సంకల్పపూర్వకంబుగా త్రి
కాలస్నానంబులాచరించుచు శ్రీవేంకటేశ్వరస్వామి యవయవధ్యానంబు సే
యుచు షణ్మాసంబులు పూజించుచున్న యనంతరంబున. సీ॥ హారకుండలకిరీ
టాదిభూషణధర్మచేలకాంతుల బ్రకాశించువాఁడు। తులసికాదళపరిమళపుష్ప

—() హరి శంఖణరాజునకు బ్రసన్నుండగుట. ()—

హారవిరాజితసూక్ష్మోదరంబువాఁడు । తిలకాంకనిటలప్రదేశమందునటించు
కమనీయకుటిలాలకములవాఁడు । శ్రీవత్సకౌస్తుభచిహ్నముల్గలవాఁడు కరుణ
నొప్పిన గొప్పకనులవాఁడు। శంఖచక్రగదాబ్జహస్తములవాఁడు। సురమునీంద
ద్రనుతిసంచివరగువాఁడు। నిరుగడలభూమినీళలనొప్పువాఁడు । దీనపాలన

మొనరింపదివ్యపురుషాడు. వ॥ అప్పు డనేకసహస్రకోటి సూర్యప్రకాశసదృశది
వ్యవిమాన మధ్యప్రదేశమందుండి స్వామిపుష్కరిణీమధ్యంబుననిలిచి శం
ఖణమహారాజునకు బ్రత్యక్షంబైనసమయంబున బ్రహ్మరుద్రేంద్రప్రముఖు
లువచ్చి భేరీమృదంగాది మంగళవాద్యంబులు మొరయించి పుష్పవృష్టిగు
రియించి నృత్తగీతంబులుగావించి నిగమాంతసూక్తుల వినుతించుచుండిర
ప్పుడు శంఖణమహారాజు సాష్టాంగదండప్రణామంబులాచరించి యిట్లనియె॥
సీ॥ దేవదేవమహాత్మ్య దీనరక్షకజగన్నాయకకరుణతో నన్నుజూడు। మునుపు
మాపూర్వులకొనరమీరిచ్చినపృథ్వీశాత్రవులకొప్పించివచ్చి । యతిదీనదశ
నొందినట్టినాకిప్పుడుప్రత్యక్షమైతివివరమహాపురుష। నాశత్రువుల ద్రుంచి నారా
జ్యమిప్పించుమనినశంఖణునకిట్లనియెచక్రి । చింతవిడువుమురాజనినీవు జేరి।వ
ట్టభద్రుండవై యుండుభార్యతోడ । ననుచు జలజగంభీరోక్తినానతిచ్చి। హ
గిరిరోధానమొందెనత్యద్భుతముగ. తే॥ అప్పుడాబ్రహ్మముఖ్యులుహరినిబొ
గడి। స్వామిపుష్కరిణీస్నానసత్ఫలంబు। హెచ్చియితనికిస్వామిత్వమిచ్చె నను
చు।జనిరివారందఱునునిజస్థానములకు. ఆ॥ శంఖణుండునపుడుస్వామిపుష్క
రిణికి। మ్రొక్కిశైలమునకుమ్రొక్కిహరికి। మ్రొక్కిభార్యతోడముదముతో
గిరిడిగ్గి। పోవుచుండనతనిభూమియందు క॥ విమలుండగుశంఖణురిపు। లమి
తాశనురాజ్యమేలజనోత్సన్యబిరో। ధములెనగబోరిమడిసి। క్రమముగనమ్మ
హికిరాజుగావలెననుచు౯. వ॥ తద్దేశవాసులు శంఖణమహారాజును వెదకు
చు గోదావరీతీరంబు జేరిరంత నమ్మార్గంబున శంఖణుండువచ్చి తత్తీరంబు
నందున్న నిజదేశవాసులఁ గాంచి శత్రునాశనప్రకారంబు విచారించుకొని
కాంభోజదేశంబునకుబోయి శ్రీవేంకటేశ్వరప్రసాదంబున బూర్వప్రకారం
బుగా బట్టభద్రుండై నిజరాజ్యపరిపాలనంబుసేయుచుండె నదియునుంగాక
నింకొక్కయితిహాస వృత్తాంతంబుగలదదివినుండని శౌనకాదులతో సూ
తుండు మఱియునిట్లనియె సీ॥ మధ్యరాష్ట్రమున నాత్మారాముడ నెడుస
ద్బ్రాహ్మణుండొకండుండెనెండు। దేవభూసురపూజలే వేళ జేయుచు విహి
తధర్మజ్ఞుడై వెలయుచుండె। యటమీద బ్రారబ్ధకాలవశంబునానా
టనమసినంత। దాసర్ధహీనుడై దారిద్ర్యమునవేమితపకనాత్మలో దుఃఖప
డుచు। నిల్లువెల్వడి శ్రీవేంకటేశుడున్న। సర్వతీర్థశ్రేష్ఠమునకధోభాగమందు। ధ
న్యమైయున్నకపిలతీర్థంబుచెంత। జేరిస్నానముచేసితీరమందు. క॥ కపిలే
శ్వరనదియందు। దపుడాస్నిగ్ధసిష్టరుండైయుటలేచిమహా। విపినములోపలజొర
బడి। చపలతనొకమార్గమందుశైలంబెక్కె౯. వ॥ తన్మార్గంబునందున్న కపిల

—() హరి ఆత్మారామునికి బ్రసన్నుండగుట ()—

తీర్థప్రముఖ సప్తదశతీర్థములయందు స్నానంబుచేసి నిర్మలచిత్తుండై పర్వ
తారోహణంబుచేయుచుండి తన్మార్గసమీపంబుననుండు గుహామధ్యంబు
న ధ్యానయోగనిరతుండై యున్న సనత్కుమారు సన్నిధానంబుచేరి సాష్టాం
గదండప్రణామంబులాచరించి నిలిచి ముకుళితహస్తుండై వినుతించి యిట్లని
యె. క॥ తాపసవర్యమహాత్మక । పాపాత్ముండైన ననన్నుబట్టుకృపతోడం।
జేపట్టిప్రోవవలయును। నీపాదములకుమ్రొక్కినాకునిర్మలహృదయా. క॥ దారిద్ర్య
ముచేతనునం। సారంబునువిడిచివచ్చినరగుననిన్ను। జేరితినాకష్టపరశ్ । వా
రించినుఖంబునియవలయుమహాత్మా మ॥ అనినందాపసవర్యుడిట్లనియెనొకా
యాసమింకేల చేసినపాపంబుసశించు కాలము దేవచ్చె౯ బాపమేమంటివా। వి
నుజన్మాంతరమందు మాధవుని సేవింపన్ వివేకంబులే। కనులోభంబున దాన
కంటకుడవై గర్వంబుతో నిక్కుచు౯. గీ॥ దానమిచ్చువారిదానంబుగొనువా
రి। ననునరించియొకరినుండొకరి। గసరుపుట్టునట్టికల్లమాటలుసీవు।చెప్పిదా
నహానిచేసినావు. క॥ ఆచారవిహీనుడవై। యేచోటను నైనగుడిచి హెచ్చుగుజ
నుల౯। జూచి విహసించుచుంటివి। దాచితివర్థంబునీవుదానములీక౯. క॥ ఆ
పాపచయంబిపుడా। కాపిలతీర్థమునగ్రుంకగా నశౌలంగె౯ । శ్రీపద్మాలయ
కృపచే। కీడ్పట్లనుగావలయున దెల్లంటిరి౯ క॥ వ్యూహామహాలక్ష్మిసదా। శ్రీ
హరివక్షస్థలమునజెరభూషణమై। మహాత్మ్యముతో నెలకొని। బాహుళ్యము
తోడనసిరులభక్తులకిచ్చు౯. సీ॥ ఆవ్యూహలక్ష్మివృత్తాంతంబువినుదయాలో
లతరంగాక్షిలోకమాత। పూర్ణచంద్రనిభాస్యపురుషోత్తమప్రియ పద్మాల
యవిమలపద్మపాణి। వ్యూహభేదములచేనొనరుమహాలక్ష్మియనగీర్తియనజ
యయనగనొప్పు। గారుణ్యదివ్యమంగళవిగ్రహాయైమహాదీనరక్షిణియగు
చునుండు। వినుమునాయాసముగభక్తవిశతిసేయు। పాపచయమునడంచినం
పదలనిచ్చు। నామహాదేవిమంత్రమేనాప్తముగను। జెప్పెదనునీవుసద్భక్తిచే
జపించు. వ॥ అనిపల్కి యంగన్యాసకరన్యాసపూర్వకంబుగా లక్ష్మీమంత్రం
బుపదేశించి ధ్యానప్రకారంబు సాంగంబుగాజెప్పి వేంకటాచలంబునకరుగు
ము శ్రీనివాసుండు నీకు బ్రసన్నుండై నీయిష్టార్థంబులనిచ్చుంబొమ్మనియా
నతిచ్చి సనత్కుమారుడంతర్ధానంబునొందె నంత నాత్మారామాభిధానుం
డుభయమభ్రాంతచిత్తుండై పులకితశరీరుండై యానందబాష్పధారాకలితనే
త్రుడై తద్గురుధ్యానంబుసేసి లక్ష్మీమంత్ర జపంబారంభించి జపించుచు
నాకాశగంగభూమికి దిగివచ్చుచందంబున విరజానదికెవడి బరమపావనంబు

లైన తీర్థంబులు శైలాగ్రమందుండి ప్రవహించుచు ధరణికి దిగివచ్చుచు
న్నంజూచి సంతసించుచు గృతస్నానుండై పర్వతారోహణంబు జేసి స్వామి
పుష్కరిణియందు గ్రుంకులిడి జపశీలుండై హరినిధ్యానంబు సేయుచున్న
సమయంబున. సీ॥ ప్రాకారపఙ్క్తులుబహుమంటపంబులువివిధసత్కల్యాణ
వేదికలును। ఘనతరతప్తకాంచననిర్మితంబులైకొమరుమించుననేకగోపురము
లు। నమరేంద్రనిలయసౌధాట్టాలకంబులునవసమాప్తికములచప్పరములు।
భానుకోటిప్రభాభాసమానసురత్నసహితంబులగుసభాస్తంభములును।గలిగి
గంధర్వనగరసంకాశమగుచు। విధిశివేంద్రాదిసిద్ధసేవితమునగుచు। గీతనర్తన
నవాద్యసంకీర్ణమగుచు। నమరునొకదివ్యసుధామధ్యంబునందు.సీ॥ కుండ
లాంగదరత్నకోటీరకౌస్తుభముఖభూషణములంగములువెలుంగ। రమణీయ
కనకాంబరంబుచుంగులుజాఱబరిమళగంధలేపనముమెఱయ। నీలకాంతుల
నొప్పునిటలాలకంబులుఫాలమిళిందాదివగిదివెలుగ। సురమునందరుడుగా
వ్యూహలక్ష్మిమెలంగశతకోటిమన్మథసదృశుడగుచు। నవుడుభూనీళలియుగడ
లంపజెలగ। బుంటరీకాక్షుడిందున్నభూసురునకు। దయనుబ్రత్యక్షమయ్యె
నత్తఱివిప్రు। డలరిసాష్టాంగదండంబులాచరించి వ॥ ఇట్లుదండప్రణామం
బుచేసి వినుతింప నేమియుదోపక గద్గదకంఠుండైనిలిచి యనిమిషదృష్టి
నీక్షించుచున్న యాత్మారామునిజూచి నిర్హేతుకజాయమాన కటాక్షవీక్ష
ణుడై హరి యిట్లనియె. తే॥ నీకుభయమేలవ్యూహలక్ష్మికటాక్ష। మిపు
డునీయందుబొందినదింకమీద। నాయురారోగ్యమైశ్వర్యమమరనీకు। గల్గువి
జ్ఞాననిష్ఠయుగలుగువిప్ర. సీ॥ అనిపల్కిమాధవుండాబ్రాహ్మణునకప్పుడభ
యంబొసంగిబ్రహ్మాదిసురులు। తనునుతింపగదిరోధానంబునొందెనయ్యవని
సురుండుభయంబునొంది। యావార్తలివుడానతిచ్చినజగధీశుడిందుండెనింత
లోనె మజనెనో। తలచిచూచిననిదిదబ్బరోనిక్కమోకలగంటినోయనుకళవ
ళమున। గొంతసేపున్నవవలసద్గురునికృపను। హరివరములిచ్చునదినిక్కమను
చుదలచి। సమ్మిగిరిదిగ్గితనమందిరంబుజేరి। సిరులనొప్పుచుదానములొసయు
చుండె. క॥ ఈకథ యును బూర్వము వా। ల్మీకిమునీశ్వరుడుచాలమెచ్చుదలి
ర్పక। నాకొనరగజెప్పినదే। మీకిటుసెప్పితినిసంయమిప్రభులారా. చ॥ అని
నవరాహవర్వతమహత్త్వముచక్కగనీవు దెల్పగా। వినుము ముద ముందేజిత్తమిక
వేడుకమీఱవికుంఠపర్వతం। బనవిలసిల్లునద్గిరిమహత్త్వముజెప్పుముటంచుమహా
నుల। త్యనఘులునూతుజూచివిపులాళనుబల్కిరటంచుగ్రమ్మఱన్. సీ॥ ధీరా
త్మపదియేడుతీర్థంబులాశైలమందుండునంటివింకామహిమల। వేత్వేఱగరున

పకుమనవినినంతసించి। భూసురుడుమేలుకొనిలేచిబుద్ధియందు. తే॥ తలచెని
ట్లనిశ్రీరమాధవుడుస్వప్న। మందుజెప్పినగతిబుష్కరాద్రిజేరి। యచటితీర్థం
బులనుగ్రుంకియఖిలసిద్ధు। లేనుబొందెదననినిశ్చయించివచ్చి. వ॥ కపిలతీర్థం
బుమొదలుకొనిసప్తదశతీర్థంబులయందు విధిప్రకారంబుల స్నానంబులుచేసి
సకలసిద్ధులంబొందెదనని చెప్పి క్రమ్మఱనూతుండిట్లనియె తే॥ అరయగామూ
డుకోట్లునొక్కర్థకోటి। తీర్థములుగల్గియుండుసత్రిభువనముల। యందుశ్రీవేం
కటాద్రిపైనఖిలతీర్థ। ములుగలిగియుండుగావునముఖ్యమయ్యె. వ॥ ఇట్టివేం
కటాద్రికి బ్రదక్షిణంబాచరించి భూప్రదక్షిణంబుచేసినవారికి గల్గునంత
పుణ్యఫలంబుసిద్ధించు నింకనొక్కవిశేషంబుగల దదియెట్లన్న హాలాయు
ధుం డావేంకటాద్రి శిఖరదర్శనంబుచేసి సకలతీర్థయాత్రా ఫలంబునుం బొం
దెనని వినియుంటి నదియునుంగాక ధర్మరాజాదిపాండుసుతు లరణ్యవాసం
బుసేయ నరుగునప్పుడు వారితో శ్రీకృష్ణుం డాప్తంబుగానిట్లనియె. సీ॥ పాం
డవాత్మజులారప్రబలులయ్యునుమీరుకర్మవశంబునగహనములను। వసియిం
చుకాలంబువచ్చెగదా మంచికెట్లయినజయముమీకిత్తునేను । చింతింపవలవ
దుశ్రీవేంకటాద్రికిజిరభక్తితోబోయిక్షేత్రపాల। పాలితమైనట్టిపరమపావనతీర్థ
సాన్నిధ్యమునవిల్చిస్నానపాన। జపములొనరించుచుండుడుసకలపాప। హారణ
మైపోవునటుమీదనరులనెలువ। వచ్చుననికృష్ణుడుపదేశమిచ్చిపనుప। నప్పు
డాపాండవులువేంకటాద్రిజేరి. ఆ॥ క్షేత్రపాలుడున్నసిద్ధస్థలమునందు। నిలిచి
స్నానపానసిష్టలచట। నలువుచుండనొక్కసంవత్సరముచనె। నంతవేంకటేశు
డాదరమున. సీ॥ పాండవాగ్రజునిస్వప్నమునందుబ్రత్యక్షమైమహారాజమీ
రరులనెల్ల। నమయించియలఘురాజ్యమునేలుపొండనియానతిచ్చినశమనా
త్మజుండు । బ్రొక్కిగ్రక్కునలేచిముదమందిభీమార్జునాదులకాస్వప్నమవు
డుసెప్పి। తడయకభార్యతోదమ్ములతో వేంకటాద్రిచెచ్చెరదిగ్గియడవులందు।
వాసములుచేసియటుతిరివచ్చినపుడు। శత్రువులగెల్చిజయమొందిసామజాఖ్య।
నగరమునబట్టభద్రుడైసందనుతుని। ననుసరించుచునుండెధర్మాత్మజుండు చ॥
చ॥ గుఱుతుగబాండునందనులుగొన్నిదినంబులుభక్తియుక్తులై । తిరిమిడి
నందునిల్చినకతంబునబాండవతీర్థమనంచునె। త్తతినరులెన్నుచుండుదురుదా
నిమహాత్వముక్షేత్రపాలకుం। డెఱుగుమునీంద్రచంద్రపరులెవ్వరెఱుంగరికే
మిసెప్పెదర్. వ॥ అదియునుంగాక స్వామిపుష్కరిణికి బూర్వదిగ్భాగంబు
న జరాహారంబును పాపఘ్నంబును రసాయనంబునను మూడుతీర్థంబులును
హరివసింపదగిన వైకుంఠపర్వత గహ్వరంబును అష్టలోహ ఘంటంబులు

ను గలిగియుండు నింతయు స్వామిపుష్కరిణికి ద్వావింశతి శరపాతదూరం
బున మాయాతిరోహితశక్తి యిన్నిటినావరించించియుండుంగావున దత్తీ
ర్థాదులు బుధులకై నగన వశక్యంబులగుచుండునట్టి మహిమ నొప్పుచున్న
వేంకటాచలంబందు గుంటులు నంధులు మూకులు బధిరులు గొడ్రాండ్రు
ధనహీనులునైనవారు శ్రద్ధాగరిష్ఠులై హరియందుభరన్యాసంబుచేసినిన్నం
కయుగై నమ్మియున్నవారికి దదుపద్రవంబులు నివారితంబులై సుఖంబుగ
లుగు నదియునుంగాక తత్పర్వతంబునకు యుగభేదంబులచేత నొక్కొక్క

—() వేంకటాద్రి యుగభేదంబుల ప్రకాశించుట. ()—

విశేషంబుకలుగుచుండునదియెట్లనిన. సీ॥ ఆవేంకటాద్రిమహాద్భుతంబుగనొ
క్కతఱిశ్రీనివాసునికరణివెలుగు। నొకవేళగనకాద్రియొప్పనజావట్టునొకవే
శజ్ఞానసంయుక్తమగుచు। గనిపించునొకవేళఘనమణిరూపమైకనిపించుభూష
ణశ్రమముగాను। గనిపించునొకవేళగలికాలమునయందుమఖాపాణగిరిరీతిబ్రబరు
దోచు। నందుచేవేంకటాద్రిమహాత్వమెఱిగి। చెప్పలేడింతయనియాదిశేషు
డైన। విబుధజనములుచెప్పగావినినయంత। చెప్పితినిగానినేనంతచెప్పలేను.
క॥ అనియిటునూతుడుపలుకగ। వినిశౌనకముఖ్యులనిరివెంకటగిరిన। ద్ఘనతర
మహిమములెంతగ। వినినంబరితృప్తిలేదువీనులకనఘా. క॥ కావునపెద్దలు
దెల్పిన। శ్రీవేంకటగిరిమహావిచిత్రమహిమలన్। భావింపగవరుసగని। వేశ
ద్యగతెప్పుమూతవిమలఖ్యాతా. గీ॥ అనినజైమినిమునుచెప్పినట్టిరామ। చరి
తమిపుడేనుజెప్పెదసావధాన। మతినివినుడయ్యమకలనమ్మునివరుల। గాంచి
సూతుడుపల్కెనుత్కంఠమెఱయ. సీ॥ దనుజారిపూర్వంబుదశరథాత్మజుడన
జనియించిగాధేయుజన్నముమర। గాచిశంకరకార్ముకంబుఖండించిజానకిచే
బట్టిజామదగ్న్యు। బలమార్చిసాకేతపట్టణంబునుజేరిజనకాజ్ఞగైకొనిచనియ
రణ్య। వాసంబుచేయరావణుఁడనుదనుజుండులలనుసీతనుదనలంకకెలమి। బట్టి
కొనిపోవరామభూపాలకుండు। రావణునిద్రుంచుకొఱకుసుగ్రీవులోడ। నాం
జనేయాదికపులతోనపుడువేంక। టాద్రిచెంతనెలంకకునరుగుచుండ. గీ॥ అం
జనాదేవి శ్రీవేంకటాద్రిమీద। నుండిరాముడువహుకపితండములను। గూడివ

—() శ్రీరాములు వేంకటాద్రికి వచ్చుట ()—

చ్చుటగనిపైడికొండడిగ్గి। మొనసియెదురుగజనిరాఘవునకుమ్రొక్కి. కాఘు
నుడగురాముడువిష్ణుం। డనిమనమునవిశ్చయించియతిశయభక్తి। వినుతులు
సేయుచువచ్చుట। ఇనలేనిముదంబుమీఱనిట్లనివల్కెన్. ఉ॥ రామసుకీర్తికా
మబహురాక్షసయూథవిరామసద్గుణ। సోమదినేంద్రవంశమునతో [illegible]

మురళీధరాన్వయభీమ। శ్రీమహిత ప్రభావమును శేషుడు సన్నుతి సేయలేడు నే। నేమిను తింపనేర్తు జగదీశ్వర ముక్కిదనన్ను గావవే. సీ॥ ఈ వేంకటాద్రిపై నేను వర్తింపుదు గావున నాయందు గరుణనుంచి। వేంకటాద్రికి మీరు విచ్చేయుడనవిని శ్రీరాముడిట్లనె వీరకపుల। తోడ శీఘ్రంబె నదూరప్రయాణంబు కలిగియున్నది కార్యఘటనమైన। వెనుక నీవనినట్లు వేంకటాద్రికి వత్తుమనగ దేవరదర్శనార్థము చట। గాచియున్నారు మునివరుల్ జ్ఞానవారి। జూడరావలెననుచు నాచేడె పలుక। సమయమున నాంజనేయుడు సత్పటికి వచ్చి। వినయము నమ్రమొక్కి యిట్లని విన్నవించె. గీ॥ దేవ మాతల్లి యంజనాదేవి మనవి। చేసినది మీరు మన్నించి చిత్తగింపవలయు మేలన్న గపులెల్ల నలసినారు। గనుక శ్రీవేంకటాద్రికి జనుటయొప్పు. సీ॥ శ్రీజయనాశ్రమసిద్ధస్థలమున నందు ఫలసుమవృక్షముల్ గలిగియుండు। గంధమాదాదుల ఘనపుణ్యతీర్థంబులుండు గనుక నేడ చట నిల్చి। యవలబోదగు నంజనాద్రి దూరము గాదు సునప్రయాణమునకు మార్గమదియె। చటుగాన మాతల్లి యుండు సత్కృపనుంచి యటకు రావలెనిపుడనగ రాఘు। చంద్రుడజ్ఞాప్తసుతుని లక్ష్మణుని జూచి। మందహాసితాస్యుడయి హనుమంతుడచట। వింటిరే యున్నవారు భూవిభుని జూచి। దేవ శ్రీవేంకటాద్రికి బోవవచ్చు. క॥ అనియిట్లు మనవి చేయగ। ఇనిరాముడు సమ్మతించి వేడుకగాన। య్యనిలతనూజుని నెనరున। గనుగొని యిట్లని మెజాల గారవమొప్పన్. ఉ॥ మారుతపుత్త్ర నీమనవి మా మదికిష్టమయెయ్యనిప్పుడా। నారత రాంజనాఖ్యవం శైలను మార్గమునం దెపో దమా। దారిని వానరావళికి దప్పక చూపుమటంచు బల్కిన। వీరుడు సమ్మతించి కపివీరుల బిల్చి ముదంబు మీఱగన్. ఆ॥ వేంకటాద్రిమార్గ మంకితముగ జూపి। హరిసమూహవిభుని యనుమతమున। రామలక్ష్మణులను రహిమీఱ భుజములం। దుంచికొని బలంబు వెంచి నడచి ఆ॥ నిక్కి వేంకటాద్రి కెక్కు మార్గమునందు। వరమునీంద్రులెదురు వచ్చి నిలిచి। బహువిధముల రామభద్రుని వినుతించి। యిట్టులనిరి మోదమినుమడింప. ఉ॥ రాఘవ నృపాల ఘోరతర రావణ శౌర్యవిశాల భవ్యమ। శ్రామసురార్య యోగిజన తాపసపాల కృపాలవాల శ్రీ। భూమిసుతాశ్యాలోల పరిపూర్ణ సుకీర్తివిశాల వానర। స్తోమముతోడ వచ్చు మిము జూచి కృతార్థులమైతి మిద్ధరన్. సీ॥ చిరకాలమున నుండి శ్రీవేంకటాద్రిపై దపము నర్పగ నావిధాత వచ్చి। రామసౌమిత్రులీరద్య వేంకటశైలమునకు వచ్చెదరు నమ్మదమలర। వారు వచ్చెదుదాక వదలకిచ్చట నుండి పచ్చిన వ్వాడు మీరు వారి నచట। సంతోషమున జూచిన సత్యలోకమునకు రండు మీరనిన కారణము చేత। నెదురు జూచుచు నుండి మేమిచటనిమ్ము। గాంచితిమి మాతపంబులిక్కడ ఫలించె। నిం

తయేచాలు సెలవిమ్ము యిపుడు బ్రహ్మ। యున్నలోకము జేరదమో మహాత్మ॥ మ॥ అనినన్ రాము నృపాలకుండు పరమాహ్లాదంబుతో వారలన్। గని మోదా తపసవర్యులార మిము నీకాంతార మధ్యంబునం। దొనరంగంటిమి నంతనంబొదవె మీరుత్సాహము పొంగగా। జనుడజ్జో ప్రవృత్తుమన్న చోటికనుచున్ సంప్రీతితో బల్కగన్. క॥ ఆమానులు ముదమొందుచు। రాముని చే సెలవునంది రయమున నపుడే। తామరసోద్భవు లోకము। నామోద మమీఱ జేరిరనఘాత్ము కులై. వ॥ తదనంతరంబున రామచంద్రుండు తత్పర్వతోత్తర మార్గంబున బర్వతారోహణంబు సేయుచుండి తన్మధ్యంబున యతుకాలవ మోతుంబుచేసి వచ్చి కందమూల ఫలభరితంబైన యంజనాశ్రమమునందు నాకాశగంగ సమీపమున గపిసమూహములతోడ రామలక్ష్మణులు నిలిచి తత్తీర్థంబున స్నానసంధ్యాదికృత్యంబులు నెరవేర్చిరి అంజనాదేవి ఫలపుష్పంబులు సమర్పించి పూజింపగా రామలక్ష్మణులు సంతుష్టులై యంజనాదేవి నాదరించి వీడ్కొని తదనంతరంబున సుగ్రీవాంగద నలనీల జాంబవత్ప్రముఖ కపిశ్రేష్ఠ పరివృతులై స్వామిపుష్కరిణికి వచ్చి జయప్రదసంకల్ప పూర్వకంబుగా స్నానంబుచేసి ఫలపుష్పభరితంబైన తత్తీరశృంగారవనమునందు సుఖాసీనులై తత్పర్వతంబున వసియించియుండి దర్శనార్థంబుగా వచ్చిన మునుల కనేక ఫలదానంబులు చేసి పుష్కరిణికి నైరుతిభాగంబున నీకపులు నిర్మాణించిన పర్ణశాలలయందు నిలిచియున్న సమయంబున నాంజనేయుండును ననేకమధుర ఫల కందమూలాదులు తేనె పెరలు తెచ్చి సమర్పించిన బరివారంబులతోడ రామలక్ష్మణులారగించి పరిపూర్ణులై యయోధ్యాపురంబునందున్న చందంబున సంతసించుచున్న సమయంబున. సీ॥ హనుమదాంజనేయుండు కపిసమూహము నెల్ల బిలిచి యిట్లని మెసంప్రీతి మెఱయ। వ నరులార యీపావనపర్వతములందు జాతజంబూ ఫలవ్రాతములును। బనసపండ్లును ద్రాక్షపండ్లును బదరికాఫలములు నారటిపండ్లు పాలపండ్లు। మొదలైన బహుఫలంబులు మిక్కుటానందమున విహరింపుడీ వనములందు। ననిన విని కపిబృందంబులపుడు చెలగి। ఫలమహీరుహముల కెగబాకి యార్చి। కావలసినట్టి పండ్లెల్ల గఱచి మిక్కి। పేటులెగబాకి బలు తేనె పెరలు దించి. వ॥ అప్పుడా కపివరులుప్పొంగి తేనెపెరల జించి ప్రోవులు జేసి యాకుప్పలు పంచికొని సబ్బురపాటున జప్పరించుచు నొండొరుల తోపుచు ముక్కుచిట్లించుచు బ్రక్కలు గోకుచు జెవులు బొంగించుచు నొకరితో నొకరు కఱచుచు నొక్కరి చెవులనొక్కరు చప్పరించుచు బండ్లు కిటించి కన్నులు బికిరించి కికురింతలిడుచు గొందకొండకు లంఘించుచు నిట్లనేక ప్ర

కారంబుల బర్వతాకారులైనకపులు నిజజాతికుచేష్టలుచేయుచునుండి యం
దత్తొకదిక్కు గుంపులైకూర్చుండి యొకరినిజూచి యొక్కరిట్లనిరి. క॥ బహు
పర్వతములుచూచితి! మహామహాపర్వతేంద్రమత్యద్భుతమిా! మహిమము
లింతింతనిధర! నహినాథునికైన బొగడనలవియెతలపగ. క ॥ రామునికృపచే
నిచ్చటి! కామోదముతోడవచ్చియఖిలఫలంబుల్! కామించిభుజించితిమిపు!
జేమేలొనరింపవచ్చునినకులపతికిగ. సీ ॥ శ్రీరాఘవునకపకారంబుచేయురావ
ణునివాలములతోనణగజుట్టి! పట్టితెచ్చికరామభద్రునిముందఱబడవైతుమ
నిమించిపలుకువారు । లవణాబ్ధిలోనాత్రికూటాద్రితోనాలంకదెత్తుమింద
నెడువారు । వక్త్రకంధరుడింకబాతాళమందున్ననీడ్చితెత్తుమటంచునెగరు
వారు! గగనమందున్నజంద్రభాస్కరులతోడ । వసురనిటుపట్టితేవచ్చునని
డువారు! నుబ్బితబ్బిబ్బులై నగుచుండువారు! కూరిమినిరామజయమునేకోరు
వారు. వ॥ ఇవ్విధంబున నంజఱుపలువిధంబులు బలుకుచు లేచి విహరించు
చుండి స్వామిపుష్కరిణికి నీశానభాగంబునం దొక్కగిరిగహ్వరంబు నీక్షిం
చి గజగవయ గవాక్షగంధమాదన మైందద్వివిధ ప్రముఖులైనవార ల
య్యంధకారబిలంబు జొరబడి కిచకుట్టుకొనుచు బరిగిబరిగిపోవుచుండి యం
దొక్క దివ్యజ్యోతినీక్షించి తత్సమీపంబునకరుగుచున్న సమయంబున. సీ॥
ఆగుహాలోన ప్రకాశకనవరత్నగోపురప్రాకారకుడ్యతతులు । వజ్రకవాటము
లై వైడూర్యమాణిక్యమరకతమౌక్తికమంటపములు! ప్రాసాదముల్చిత్రభవన
సమూహముల్పచ్చతోరణములుహెచ్చుమీఱియు! హేమరథంబులుసామజా
శ్వంబులువిహరింపదగుశతవిధులనొప్పు! విమలగానంబులునువ్నృత్తవివిధవా
ద్య! తతులుఘోషింపసౌందర్యవతులుమెలగ । వరచతుర్భుజులునుగదాధ
రులు శంఖ! చక్రపాణులునచటనేసంచరింప. తే ॥ అనురియప్రాకృతంబైన
హాప్రకాశ! మహిమచేనొప్పునప్పురమధ్యమందు! గాంచనాద్రినిభంబైప్ర

—() వైకుంఠ గుహా ప్రభావము. ()—

కాశయుతము! భానుసంకాశమైనవిమానమందు. సీ॥ నీలాభ్రగాత్రుండునీ
రజనేత్రుండునాజానుబాహుండునచ్యుతుండు । గనకాంబరుండునత్కంబు
కంఠుడునల్లలితనదూషణాలంకృతుండు । శంఖచక్రగదాబ్జసహితహస్తుండు
మహాత్ముండుపూర్ణచంద్రాననుండు! సురుచిరసుందరసుకుమారదేహుండు
విమలనకారుణ్యవీక్షణుండు! ననుచుభునభోగిభోగపర్యంకమందు । వాసి
మీఱగగూర్చుండివామపదము! ముడిచికొనికుడిపాదంబువుడమిమీఁదనిం
పుగాజాచియుండలక్ష్మీశ్వరుండు. క॥ కరములురెండాఫణిపై! కరపుగను

దికొనిలక్ష్మియెదపై వెలుగగ! ధరణియునీళయుభక్తిని । నిరుగడలవసించి
వేడ్కనెనయగమిగులగ. వ॥ ఇవ్విధంబున సుఖాసీనుండై యున్న పరమపు
రుషునికి గరుడసుందరీమణులు శ్వేతచ్ఛత్రంబులు వటచామరంబులుపీవ సం
దండుగుంపులుగూడి శంఖచక్రగదాపాణులును శ్వేతాంబరశ్వేతపుష్పమా
లికాలంకృతులై పరివేష్టించికొలువ కోటిసూర్యప్రకాశుండై కొలువున్నపర
మపురుషుని సంతోషమగ్నులైచూచుచున్న కపులనీక్షించి యందొకవేత్ర
హస్తుండు తెఱుమవచ్చిన భీతిల్లి మార్గంబునుగానక యందందు బ్రాకులా
డుచు గికురించుచున్న కపులంజూచికరుణాయత్తచిత్తుండై యావేత్రహస్తుం
డు మార్గంబుజూప నక్కపులామార్గమున నివలవచ్చి యాశ్చర్యంబునొం
ది తమలోదాము వితర్కించి యిట్లనిరి. సీ॥ శ్రీరామచంద్రునికలగిగెల్వగ
లేకరావణుండుగుహాంతరాళమందు! జేరిరాక్షసమాయలీరీతిగాజూపెననితో
చుచున్నదిందనెడువారు! లావక్త్రకంఠుమాయలుగావుభావింపహరిమాయ
గావలెననెడువారు । నీశంకయముదీరనీమాటుగుహాలోనికరిగిక్రమ్మఱజూత
మనెడువారు! మనముమాత్రమెపోరాదుమర్కటముల! నన్నిటినిగూడిపోవ
చ్చుననెడివారు! నపుడుకలగంటిమిదిదబ్బలనెడువారు । నన్నృతమేలగునిక్క
మయనెడువారు. వ॥ ఈప్రకారంబుల నందఱన్నివిధంబుల సంశయించుచు
నాగుహ మరలఝాడబోయిన గనబడకుండె నంతటవిస్మయంబొందుచు గపి
సమూహంబులచెంతజేరి యావృత్తాంతంబుచెప్పిన గపులందఱుంబర్వెగగు
హలువెదకి హరినిగనిన గుహానుగానకవచ్చి రామచంద్రునకు దండప్రణా
మంబులుజేసి గుహావృత్తాంతంబువిన్నవించిన రామచంద్రుండు చిఱునవ్వ
నవ్వెయిట్లనియె. సీ॥ దేవర్షిరాజనదీమూలములుపరీక్షించినిర్ణయముగాజెప్ప
రాదు । మహిమాఢ్యుడై నరమామనోహరుడింపుజరియించురీతిదబ్బరనరా
దు!హరిగిరిమహిమముల్వారికితెలియునుగాని దేవతలకునైన దెలియబోదు! వేం
కటాచలమందువివిధమహిమలుండుమించిపరీక్షింపమీకుతగదు! మంచిదైన
నుగొదువేఱుమాధవుండు! కరుణతోమీకుబొడసూపెగానమీరు! ధన్యులై
తిరిపొందనిదయునుబల్కి! యలరిరాఘవుడాదినంబచటనుండె. క ॥ మఱునా
డాశైలముదిగి! హరిబలములగూడిరాముడతిశూరుండై । త్వరగాజనిలవణాబ్ధి
ని! గిరులిడిబంధించిమించికీర్తిజెలంగగ. చ॥ కపులునుదమ్ముడుంగొలువగా
నటలంకకుబోయియచ్చటగ ।విపులబలంబుతోసమరవీరులనెల్లవధించిధీరతం
గుపితుసిగుంభకర్ణునిలగూల్చిరావణుతోడబోరియా! చపలునిద్రుంచెరాఘ
వుడునర్వమునుల్సురలున్నుతింపగగ. సీ ॥ సీతనచ్చటబరీక్షించిరాముండుశే

పటివిభీషణుభక్తిమెచ్చి । యతనికిలంకలోన సురబట్టముగట్టిజానకిలక్ష్మణాన
హితుఁడగుచు। వానరసమితితోనరపుష్పకము నెక్కిరమ్యసాకేతపురంబుఁజేరి।
భరతశత్రుఘ్నులుభక్తితోఁగొలువఁగాబట్టాభిషిక్తుఁడైప్రజలనెల్ల। నుచితకరుణ
నుబాలించుచుండెననిన। మానిపుంగవులనిరిట్లుమర్కటమును । పోయిగుహ
యుందుఁజూచినపురుషుఁడెవఁడు । తెలుపుమనినసూతుఁడిట్లనిపలికెనపుడు. శా॥
వైకుంఠంబెడఁబాసి శేషగిరిపై వర్తించునారాయణుం । డాకాలంబుననాగు
హాంతరమునన్ దా వానరశ్రేణికిన్। జోకంజూపనిజస్వరూపముకపుల్స్వేచ్ఛం
బుగాచూచిరిభూ। లోకంబందువచింపగానెటిగిరీలోకంబులోమర్త్యులున్. వ॥
ఇవ్విధమున గిరిగహ్వరంబునందుండి హరి హరిసమూహమునకు వైకుంఠం
బుచూపినందున నాగుహ వైకుంఠగుహయన ప్రసిద్ధంబయ్యెనందునిత్యము
క్తులుసేవింప శ్రీభూనీళాసమేతుండై చక్రధరుండుగావున ద వైకుంఠాద్రి
జగత్ప్రఖ్యాతంబై యుండునట్టి వైకుంఠగుహాప్రభావంబును వినినవారికి గలి
దోషంబంటక పుత్రపౌత్రాభివృద్ధిగలిగి మహదైశ్వర్యసంపన్నులై మో
క్షప్రాప్తులగుదురనినవిని శౌనకాదులు సూతుంజూచియిట్లనిరి. క॥ పంకజ
లోచనదనుజభ। యంకరమగుణాభిరామయవ్యయధామా । శంకరమిత్రశు
భాకర। వేంకటగిరిరమణమానివినుతవితరణా. మాలినీ॥ కలశజలధిబాలాకాం
తశృంగారలీలా। సలలితగుణజాలానామసద్గానలోలా। ఖలదనుజవిఫాలాకా
లకర్మాదిమూలా। విలసితగుణశీలా వేంకటాఖ్యాద్రిపాలా॥

గద్య॥ ఇది శ్రీతరిగొండ లక్ష్మీనృసింహ కరుణాకటాక్ష కలితకవితా
విలాస వసిష్ఠగోత్రపవిత్ర కృష్ణయామాత్యతనూభవ వేంకమాంబా ప్రణీ
తంబైన శ్రీవేంకటాచలమాహాత్మ్యంబను వరాహపురాణంబునందు వేంక
టగిరిపురవర్ణంబును, నైమిశారణ్యవర్ణనంబును, శౌనకాదిమహామునులప్రశ్న
యు, బ్రహ్మాదిసప్రళయప్రకారంబున హరి శ్వేతవరాహంబై హిరణ్యాక్షుని
సంహరించి రసాతలగతమైనభూమిని యథాస్థానంబునందుంచుటయు, వరా
హస్వామి యనుమతంబున శ్రీభూమినీళలతోడ వైకుంఠమందున్న క్రీడాచ
లంబును గరుడుండుకొనివచ్చి భూలోకమందునిల్పుటయు, వరాహస్వామి
తత్పర్వతారోహణంబుచేసి యుందుండుటయు, బ్రహ్మేంద్రాదులువచ్చియా
స్వామికిమ్రొక్కి వినుతించుటయు, వరాహస్వామి శేషాద్రియందువిహరిం
చుటయు, పుష్కరిణీమహాత్మ్యంబును, వేంకటాద్రికినొక్కొక్కనిమిత్తంబు
నొక్కొక్కనామంబుగలుగుటయు, వరాహస్వామి క్రీడానగరంబునకును త్త
రదిగ్భాగంబున విహరించుచుండి శ్రీపతియగ్రజానును విటవేషధరుఁడయి

మునులయజ్ఞశాలలయందుప్రవేశించి వపాగ్రహణంబుచేయుటయు, దేశాం
తరగతుండయిన వృద్ధబ్రాహ్మణుని హరికుమారధారయందు స్నానంబుచే
యించి బాలకుమారునిగా జేసిపంపుటయు, శంఖణమహారాజునకు శ్రీనివా
సుండు పుష్కరిణియందు ప్రత్యక్షంబయిరక్షించుటయు, నాత్మారాముండ
ను బ్రాహ్మణునకు హరిప్రసన్నుండై భాగ్యంబునిచ్చుటయు, గపిలలింగ క
పిలతీర్థోద్భవంబులు, దక్షపిలతీర్థాది సప్తదశదీర్ఘప్రభావంబులును, తీర్థ
యాత్రవోవువిప్రునకు స్వప్నమందు హరిప్రసన్నుండై పుష్కరాద్రియం
దుగల తీర్థంబులఁజూపుటయు, ధర్మరాజాదు లొక్కసంవత్సరము వెంకటా
ద్రియందొక్క పుణ్యతీర్థంబునాశ్రయించియుండుటయు, యుగభేదములచే
త వేంకటాద్రిప్రకాశించు చిహ్నములును, రావణసంహారణార్థంబుగానరుగు
నప్పుడు రామచంద్రుండొక్కదినము వెంకటాద్రియందువసియించియుండు
టయు, వైకుంఠగుహయందు గపులకు బరమపురుషుండు ప్రత్యక్షంబగుట
యు ననుకథలంగల ప్రథమాశ్వాసము.

సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీవేంకటాచలమహాత్మ్యము - ద్వితీయాశ్వాసము.

క॥ వ్యాసమునీశ్వరహృదయని। వాసచిదుల్లాసదుగ్ధవారిధిశయనా। వా
సవవందితపదయుగ। భాసురతరిగొండనృహరిభవదురితారీ. గీ॥ విశ్వచర్యలె
ల్లవిశదంబుగానీవు। తెలిపినావుమాకు దెలుపగలవు। గానవిష్ణుకథలుక్రమము మొ
ప్పగామాకు దెలుపుసూతవిమలధీసమేత. క॥ మాయావియగుచువిష్ణుం ।
డాయాస్థలములవసించియతిభక్తులకున్। నాయకముగ గనిపించుచు। నాయెడగ
నిపింపకుండునంటివిసూతా. సీ॥ అంజనాద్రిసమానుడయిన శ్రీస్వామినం దె
వ్వరునిల్పినారిరవుచేసి । యెవ్వరుప్రార్థింపనీశ్వరుడచ్చోటనిలుకడ గానిల్చెని
త్యుడగుచు। నారీతిదెల్పుసీవనిమునులడుగ గానాసూతు డనియెనావ్యాసమూ
ని। చెప్పినకథమీకుజెప్పెద నెట్లన్నసనకాదియోగులశాపమంటి । జయుడు
విజయుండుదితియందుజననమొందె। కనకలోచనుడను హేమకశిపుడనగ। ధ
రణిపై బుట్టిసాధుబాధలనొనర్చు। నరగగిటియైసిహిరణ్యలోచనునిద్రుంచి. గీ॥
అపుడుహిరణ్యకశిపుడాగ్రహోదగ్రుఁడై। సాధుభక్తతతికిబాధఁజేసె । నందున

నృసింహుండై చక్రియాదైత్యు। కడుపుజించిదంష్ట్రాగ్రార్యమునగ. సీ॥ పరమ భక్తుడైనప్రహ్లాదురక్షించెనటులెగికనకాక్షుడాహిరణ్య । కశిపుడునటుకొంత కాలంబునకుగుంభకర్ణరావణులనగాజనించి। రామచంద్రునిచేతభూమిపైబ డుదాకబాధించుచుండిరిసాధువులను । గావునశక్రాదిదేవతల్మునులునారా వణునిదుర్గణాళిహరికి। మనవిచేసెదమనిపోయిఘనసుధాబ్ధి । తీరమునుజేరిప లికిరోదేవదేవ। రావణునిబాధతప్పించినీవుమమ్ము । బాలనముసేయవలయు నోపరమపురుష. వ॥ అని యివ్విధంబున క్షీరాబ్ధికి నుత్తరభాగంబుననిలిచి దేవేంద్రాదిదేవతలును మహామునులును ననేకప్రకారంబుల వేదాంతగుం భితోక్తుల వినుతించి మఱియునిట్లనిరి. ఉ॥ దేవసుధాబ్ధివాసబహుదీనదయా పరచిత్తగింపవె। రావణనామధేయుడొకరాక్షసుడద్భుతపాపకర్ముడై। భూవ లయంబునందుగృతిపుణ్యులనేలుచునుండువానినీ। వెవధియింపగావలయువే ఱొకడెక్కడలేదుమాధవా. క॥ అనియిటువలెబహువిధముల । వినుతించిన బలుకకున్నవిష్ణోహోయియం । చనుధ్వనిసేయుచుబిలువగ । ననఘుండగువిష్ణు ధూతయంబరవీధిన్. గీ॥ వచ్చియిట్టులనియెవనజాక్షుడిందులే। డవనిమీ దబర్వతాగ్రమందు। మెలగుచుండునటకుమీరేగుడిచ్చోట। గలకలంబుసే యవలదుపొండు. క॥ అనివాడువలికిపోయిన । వినిమానులునురలుదేవవిభు డాశ్చర్యం । బునుబొందుచునందుండక । చనిచనిశోధించిరిలఘుశైలములె ల్లన్. వ॥ ఇట్లుశోధించి గిరులయందు హరినికానక వైకుంఠమునందుండున ని నిశ్చయించి యావైకుంఠమార్గంబుపట్టి పోవుచున్నసమయంబున. సీ॥ శరదభ్రశుభ్రభాస్వరశరీరమునందు శ్వేతప్రకాశవిభూతిమెఱయ । ధవళసం పూర్ణచంద్రకళంకమునందగునట్లు వ్యావత్కృష్ణాజినంబువెలుగ । సురుచిరా రుణజటాజూటంబుశిరమునదపనబింబంబుచందమునదోప । ననిశంబునారా యణాష్టాక్షరినిదగబలికింపదగువీణెపట్టిభుజము । మీదవహించిశ్రీహరిమె చ్చునట్టి । వీణెమీటుచుగానధురీణుడైన । నారదుడురాగచూచియానంద మొంది। యింద్రుడమరసమేతుడై యిట్టులనియె. క॥ ఓనారదత్రిభువనముల। మానకచరియింపునీవుమర్మంబులునీ। ధ్యానమునకుగనిపించును।గానమహా త్మ్యుడవునీవుఘనమునిచంద్రా. సీ॥ శ్రీశైలభూములజేరిరావణుడతిసాధుజను లఁజూచిబాధపఱుచు । గావునవానినేగతినైనశ్రీరమావరుడెనిర్జింపగావల యుగనుక। విష్ణుదేవునిమేమువెదకుచుక్షీరాబ్ధిజేరిమొంతనినుతించినమమాకు। బ్రత్యుత్తరమేగాకపలుకులేపలుకకనావిష్ణుడుండగానంతలోన । జదలదానిల్చి యొకశంఖచక్రధరుడు। హరియిచటలేడుభూలోకమందువిపుల । భూధరము

మీదనున్నాడుపొండటంచు। జెప్పిపోయెనువాడందుచేరినాము. క॥ అక్క టనావాక్కులువిని। వచ్చితిమందఱుమేమువసుధగిరుల్ । పొచ్చగ వెదకితిమీహరి। యిచ్చటబొడచూపకున్ననీమార్గమునన్. క॥ కనుగొం టిమాదేవుం। గనుపమవైకుంఠపురమునందుండునెగా । పునరావృత్తి రహితము। వెనుకించెదమచటవారికివిబుధమునీంద్రా. క॥ అనవిననారదుడదని యెనరమ్యవైకుంఠమునందువిష్ణుదే । వునిగనిరోసినేనుబహులోకాలకు జను నొక్కపార్శ్వదుం। డనియువైకుంఠమువిడిచియాహరిభూతలమందుఁ దలన్మోరి నోనరగనొక్కదుర్గమునందునుబొమ్మనసద్భుతంబుగన్. క॥ కావునవచ టికిమీరిక। బోవలసినదేమిదక్షిపుత్రునికడకే। పోవుదమాజలజోద్భవు। డిది వరంబడిగివత్తమిందరమనుచున్. గీ॥ దేవమానివరులుదేవేంద్రసురముని

—() ఇంద్రాదులు సత్యలోకమునకు బోవుట. ()—

ముఖులుసత్యలోకమునకుబోయి। ఘనచతుర్ముఖములుగరచతుష్టయమును। గలిగియొప్పుచున్నకమలభవుని. సీ॥ కాంచిరచ్చటదవ్రతనకాథదేవాంగనలో కవందితుండష్టలోచనుండు । మహనీయకుండకమండలుహస్తుండుబాలభాను ప్రభాభాసితుండు।నళినయుదివ్యపద్మాసనాసీనుండువరమహాతపసజనపరివృతుం డు। నిర్మలసత్కర్మనిష్ఠాగరిష్ఠుండుపరమామృతధ్యానపరవశుండు । నగుచు నామ్నాయధర్మశాస్త్రాదులందు। వింతవింతగమూర్తిభవించుమలగ। జేరి సావిత్రిగాయత్రిభారతియును। గొలువగాగొల్వునందున్నజలజభవుడు. గీ॥ దేవతలనుమునులభావించిచూడగా। నంతవారునజునిచెంతజేరి । ప్రాంజలు లై సమ్ములనుముకుళించినిలువగా। వారిజాదిపలికెనజభవుడు. క॥ ఎక్కడి వచ్చితిరందఱు। నిక్కడకూర్చుండుడనుచునంతోషముగన్। జక్కగదమును న్నింపగ। నక్కడగూర్చుండవార్లకజుడిట్లనియెన్. గీ॥ అందఱిమోములుకల మేయనుచునజాను। పలుకవారిట్లులసిరిమీలలితకరుణ। వలనమోల్లగుకల మోవటకుంధరను।జాలబుట్టినదిప్పుడొక్కసంకటంబు. వ॥ అదియెట్లున్ననురాక్ష ప్రవరుడై రాక్షసులు శ్రీశైలప్రాంతభూములందుజేరి జనులనుమమ్మునసే కప్రకారంబుల బాధించుచుండుదురెట్లనిన. క॥ మనుజులగబలింపుచుమాఱ నిశముబహుపాపకర్ములై గర్వముతో। డనుమదమెంతయుమెఱయగ । మునుల నుబాధింతురిపుడుమహాత్మకులై, వ॥ ఇవ్విధంబున రాక్షసులచేతసర్వసా ధుబాధ గావించుచున్న రావణుండు నశింపక లోకంబులకు శుభంబుగలు గదనిపలికియునిట్లనిరి. క॥ పాపాత్ముడగువానికి గావమువెట్టునటమముకాం తాత్ములమై। యూరక ద్వారకరుద్రులవలె। శ్రీపతియోగాసుపరిచెగాదు

ధుర్గా. సీ॥ వరసుధాంబుధియందు వైకుంఠపురమందు త్రిభువనంబుల మేము తి
రిగి వెదకి। వచ్చితిమందెందు వాసుదేవుడు లేడు కావున మేము మీకడకు వచ్చి। శ
రణుబొందితిమి శ్రీహరి వసింపుచునుండు చోటు మీరే మాకు జూపవలయు। సర్వ
జ్ఞులగు మీరు చక్రివిహారంబు లెఱిగియుందురు మాకెఱుగరాదు। చెనగి తపము
లవిష్ణుముఖ్యు సేసి మాకు। నమితరోషము బుట్టించునట్టి దనుజు। నడపదగు శక్తి
యుక్తులావా కిగలుగు। నంపు చేనింత వెదకె వమరవారుని. క॥ అనివారంద
ఱుపలుకగ। వనజజుడిట్లని యెనిపుడు వాడెవ్వరిచే। తనుజావడు కాలము వచ్చి
నయపుడాకనరుదు వాని శిరముల ద్రుంచుర్గా. క॥ దేవతలాదిగ నెవ్వరి। చేవ
ధ్యుడుగాక యెపుడు జీవించుటకై। రావణుడుగ్ర తపంబును। గావించెను వాని
గెల్వగాడెవ్వరికిర్గా. సీ॥ దానికుపాయంబు నేను జెప్పెద మీకు శ్రీవేంకటాద్రి
పై జేరియున్న। హరిని శరణు బొందుడతడు మీయార్తి నివారింపదలచి రావణుని
గొట్టుటకు। మనుజరూపంబునైనను దాల్చి వాని ఖండించి మిమ్ము ల్లరక్షించు మీరు।
చింతింపవలవదా శ్రీవేంకటాద్రికి మీ వెంట నే వత్తు మీరు నేను। శ్రీనగంబునకే
గి దక్షిణముగాను। బోయి పద్నాల్గు పుణ్యాభూధరంబు। నందు వెదకి మహా
త్ముడైనట్టి హరికి। మ్రొక్కి రాదగుపని మహాముఖ్యమిపుడు. తే॥ శ్రీవనితతో
దగూడి మాయావి యగుచు। ఖగమృగాదులయందుండి గహనములను। జాలవే
డుకతో గ్రీడనల్పుచుండు। నిందుచే నందు బోడచూపు డీశ్వరుండు. వ॥ అంబు
జనింకనొక్క విశేషంబుగల దదియెట్లన్నను దశరథుండు పుత్రార్థియై స్వా
మిపుష్కరిణీ తటంబునందు దపంబు సేయుచుండు నప్పుడా దశరథునకు హరి
ప్రత్యక్షంబగునందాక నప్పర్వతంబునందు నిరీక్షించుచుండుద మప్పుట నా
రాజునకు బ్రసన్నుండైన హరికి మ్రొక్కి ప్రార్థింపుదమని దేవతలకు హంస్యం
బుచెప్పి బ్రహ్మ వేంకటాద్రికి నుత్తరభాగంబుననుండి హరిని వెదకుచు గిరి
ప్రదక్షిణంబుచేసి తదనంతరంబున. సీ॥ సంతానమందారచంపకవకుళ విఖ్యా
త ద్రుమవృతమైనదాని। దిక్కులను స్వాదుపక్కటిల్లగ జేయు ఫలపుష్పవితతి
చే బ్రబలుదాని। శుకపిక ప్రముఖపక్షులు వినోదములుగాను పొంగి పలుకగా
నొప్పుదాని। ఘనగండభేరుండ కంఠీరవాది మహామృగధ్వనుల మిన్నందుదా
ని। గరుడగంధర్వ యక్షకిన్నరగణంబు। లమరకుల గాడి సానుదేశముల దాని।
వటులు కపులాకరములు నానాముఖముల। నతిశయంబగు విస్తీర్ణమైన గిరిని.

—() బ్రహ్మేంద్రాదులు వేంకటాద్రికి వచ్చుట ()—

వ॥ కనుగొని బ్రహ్మముఖ్యులతి కౌతుకమొప్పగ నాగిరీంద్రమును। దానరగజేరి
యందుండు మహాపుణ్యతీర్థములందు గ్రుంకుచుర్గా। వనఫలపుష్పముల్గొనుచు

వారిజనాభుని పూజసేయుచుర్గా। మునిశిత భక్తి నచ్యుతుని జూచుటకెప్పటనిల్పి
రందఱుర్గా. వ॥ ఇట్లునిల్చి స్వామిపుష్కరిణీ ప్రముఖ పుణ్యతీర్థంబుల నాశ్ర

—() దశరథుండు వెంకటాద్రికి వచ్చుట. ()—

యించి తపంబులు సేయుచుండిరంత. సీ॥ దశరథుడటు మీద దనకు బుత్రులు
లేకపరితాపమున నిజగురుని జేరి। మ్రొక్కి యిట్లని యెనో మునినాథ మీవంటి
గురువులుండగ నాకు గొడుకులేల। కలుగరు నేనేమి కర్మంబు చేసితిననిన వశిష్ఠు
డిట్లనియె రాజ। ఘనపుణ్య యపరాని కలువ కర్మము కొంతగలదు వందనసుతు
లలుగరైరి। గానగర్మంబునడప వేంకటనగమున। కరిగి పుష్కరిణీస్నానములు
దినంబు। సేయుచును దత్తటమున వసించి తపము। నీవునల్పము పాపంబు పోవు
నపల. క॥ ఘనవంశోద్ధారకులగు। తనయులు పుట్టెదరు నీకు దావత్రయము। ల
నువేంకటగిరికిప్పుడె। మనమలవిగనైన మగుట మంచిది భూప. మ॥ అనఘా
వేంకటనామధేయగిరియందంభోదిజాయుక్తుడై। వనజాక్షుండు మహావినోదము
లుగావర్తించుచున్నాడు గా। పునసిపావమడంచి నీకు వరపుత్రోత్పత్తిగావించు
నిం। కనుమానింపకుమన్న రాజువర మాహ్లాదంబుతో నిట్లనర్గా. క॥ ఆవేంక
టగిరి యెక్కడ। బావనమై యుండునటకు బయనపులగ్నం। బీవేళ సెర్పతింపు
డు। పోవలె నచ్చటికి మౌనిపుంగవ యనగర్గా. సీ॥ అపుడు వశిష్ఠుడిట్లనియె గంగా
నదికిటు దక్షిణంబుగా నా సువర్ణ। ముఖరికి నుత్తరంబుగ నొక్క క్రోశదూరము
గగంగకు దక్షిణముగ ద్వికశత। యోజనదూరమందుండు వేంకటగిరి యందు గం
గానదికతిశయంబు। లగుపుణ్యతీర్థంబులమితమై ప్రవహించుచున్నిటి కతిశయ
మగుచు స్వామి। పుష్కరిణి యొప్పావదిదివ్యపుష్పలతలు। మధురఫలవృక్షము
లు మహామహిమపమరి। సర్వకాలంబులందు వసంతఋతువు। లీలగా గాచి
పూచి ఫలించునచట. సీ॥ మేరువమానమై తేరు శృంగారించినట్టు వరెశ్రీవేంక
టాద్రి యొప్పు। రమణీయమగు చైత్రరథము చందంబుగా గన్నులపండువై గాను
పించు। కిన్నరగంధర్వ గీర్వాణభామినీ గానన్నృత్తములందు గలిగియుండు। ఘ
నకులాచలములగాంచిన పుచ్చ హేమశిఖరాళిచే బ్రకాశించుచుండు। బాళ్ళ
తులు చూడ పాషాణపర్వతంబు। కరణిగన్పించు నా శైలగౌరవంబు। శేషుడై
నను వర్ణించి చెప్పగలడె। కన్య మునాకు దశరథ వెంకటాద్రి బయన। మీవేళ జే
యవలయుని దిశుభలగ్న మూవనుమతిక. వ॥ యనిన విని పత్తిరథుడు పుత్రా
ర్థియగుచు నాగురునితోడ శ్రీగంగకరిగియచట, దశరథుండు వంశాభి
వృద్ధి సంకల్పపూర్వకంబుగా గంగాస్నానంబు చేసి జపతపంబులును షోడశ
మహాదానంబులును జేసి యందు గ్రుంకుచు వచ్చి వచ్చి యుత్తుంగశృంగనగ

తంబై ఫలపుష్పభరితంబై చైత్రరథసదృశంబై యొప్పుచున్న వనవాటికావలం
బునాలోకించి తద్గిరిగహ్వరసానుదేశప్రముఖ సిద్ధస్థలంబుల నీక్షించుచువ
చ్చి తదనంతరంబున, సీ॥ పద్మనీలోత్పలప్రముఖాంబుజశ్రేణులందు ఝుంకా
రములిడుతేటులు । వనజనాళంబులు మునుముకొనాళంబుల కుంభంబులందంటి
తూలియాడ । మత్స్యకచ్ఛపముఖ్యమహానీయజలచరబృందంబులీదుచునంద
డింపగ। దళ్లాంగలుమధులుభావస్వరములై కనుపింపఁబూర్ణ మాశ్రీసాధ్వమిపుష్క
రిణిని। యాది కరధుఁదప్పుతు చోద్యమంది । త్రిముకృత తీరములనుండుము
నివరులను। గాంధిచవ భక్తిలోఁగరతములములను । లలితుఁడై మోద్భుతా
ప్రోత్పులవిలిచియుండె. తే॥ ఇట్లుగిలిచి దశరథుండుచూచె పద్మపుష్కరిణీతీరంబు
నం దనేక దివ్యఫలపుష్పవృక్షభరితంబులైన శృంగారవనంబులందును దనే
క్షణికాదులను సిద్ధాసన సింహాసన భద్రాసన గోముఖాసన స్వస్తికాసనప్ర
ముఖాసనాసీనులై రేచకపూరక కుంభకయుక్త ప్రాణాయామంబులు సేయు
వారును ఆధారస్వాధిష్ఠాన మణిపూరకానాహతవిశుద్ధాజ్ఞా చక్రంబులయం
దున్న పద్మాకారద్వారంబుల నవలోకించుచు తత్తదధిష్ఠానదేవతలనజపావిధా
నంబుగా నర్పించుచు నాడీశోధనంబుచేసి క్రమక్రమంబుగా మడాధారంబు
నుత్తరించి సుషుమ్నా నాడీమార్గంబున నూర్ధ్వముఖంబుగా గమనించి స
హస్రార కమలాంతర్గత సుధాబిందుపానానుభవంబునఁ బరవశులైచొక్కు
చుండువారును హృదయకమల కర్ణికామధ్యంబున నంగుష్ఠమాత్రుండై ప్ర
కాశించుచున్న పరమపురుషునిధ్యానించి తదనుభవంబున నానందించువా
రును సాంఖ్య తారకామనస్కయోగాభ్యాస పరవశులై యంతర్లక్ష్యమధ్య
లక్ష్యబహిర్లక్షణంబులుసేయువారును శ్రోత్రనేత్రనాసాపుట నిరోధంబుచేసి
యాత్మప్రత్యక్షప్రకాశంబు వీక్షించుచు దశవిధనాదంబులాలకించువారును
అతిరహస్యంబులైన యురగంటిమాపున స్వరూపధ్యానంబు సేయువారును
సమయములొన శిరంబువంచి యూర్ధ్వదృష్టి గగనమాత్రంబు నిల్పువారును
భూమధ్యమునుటనుంచి యోగమాత్రంబై శోషించి కేవలాత్ములు భావం
బుసేయువారును స్థూల సూక్ష్మగ్రంబును దదుపరి సూక్ష్మసూక్ష్మగ్రంబు దా
కనట్టుగా నానుభవము ద దేకనిష్ఠచే లంబికా యోగాభ్యాసంబుచేయువారు
ను యుద్విసంబున ధ్యానమున్నఖకాంభవి రాధాయంత్రభేదరి ముద్రాభ్యా
ససమర్థులై యోగానుష్ఠానపరులైనవారును నేకపాదస్థులై నవిల్పమండలమ
ధ్యవర్తియైన నారాయణవిగ్రహంబు నవలోకించువారును పంచాగ్ని మ
ధ్యంబున [illegible]నుండి మహాఘోరతపంబు సేయువారును నృసింహ[illegible]

త్రంబును రామతారకంబును గోపాలమంత్రంబును వరాహమంత్రంబును
వాసుదేవద్వాదశాక్షరంబును నారాయణాష్టాక్షరంబును శుద్ధప్రణవమం
త్రంబును నిత్యాదినస్త్రకోటి మహామంత్రంబుల న్యాసధ్యాన పూర్వకంబు
లుగా నేకాగ్రచిత్తంబున జపంబులు సేయువారును శ్రీమన్నారాయణ విగ్ర
హంబును భావించుచు షోడశోపచార పూజలు సమర్పించుచు నారాయ
ణమంత్ర పారాయణులైనవారును వ్యాఘ్ర కృష్ణాజిన వల్కలాంబరులై
శాకాంబుపర్ణకందమూల ఫలాహారులునై యిట్లనేకవిధంబుల గర్మజ్ఞాన
భక్తి వైరాగ్యజపతపహోమాది సకలసత్కర్మనిష్ఠులైయున్న మహాముని
జనులమధ్యంబునందు. సీ॥ అలఘుచతుర్బాహువులు చతుర్ముఖములు గని
మించి కన్నులు వనలనదృశ । తనువుదీపింప గాఢధ్యానయోగసుస్థిమూని పద్మా
సనాసీనుఁడగుచు । ననువుననారాయణాష్టాక్షరీ జపకలితుఁడై నాశికాగ్రము
పదృష్టి । హత్తించిస్ఫటికసదక్షమాలిక చేత బట్టిచిత్తమునిగబట్టిచక్ర । పా
ణిపదములయందుంచి పరమభక్తి । చేభరన్యాసయోగసంసిద్ధుఁడగుచు ।
వనజసంభవుడుండగాఁగనివసిష్ఠ । సంయమీంద్రుడు చాలనాశ్చర్యమొందె.
ఉ॥ ఆమునులందఱచ్చట మహాద్భుతనిష్ఠ సుందరీతులఁగాంచి । దామరసోద్భవుం
డుపరతత్త్వవివేకవిచారశీలుఁడై । యామధుసూదనుఁ హృదయమందుఁగనుం
గొనినిశ్చలత్వమ్ముఁగన్ । భూమిపుడాత్మనద్భుతము బొందుచు జూడవసిష్ఠుడిట్ల
నెఁ. తే॥ దశరథేశ్వర యీమహాతాపసులను । జూడిపద్మజుండి చట నక్క
తపంబు । సేయుచున్నాఁడుగావున శ్రీశుడింక । సమరివీరికి బ్రత్యక్షమగుట
నిజము. తే॥ ధన్యుఁడగుసర్వలోకపితామహుండు । భక్తిమెఱయనిపాతదీపం
బువలెను । దానుజలియుంపకున్నాఁడుగాన నజుని । మెచ్చిప్రత్యక్షమగును
లక్ష్మివిభుండు. ఉ॥ కావునదివ్యపుష్కరిణికామఫలప్రదయుంచునమ్మిమా ।
భూవరనివతిత్వరగఁబుష్కరిణీ జలమందుఁ గ్రుంకిస । త్సావకభక్తినిష్ఠనుజపం
బొనరింపుమటన్న నవ్విధా । శ్రీవిభుఁడిట్లనెఁ బరమదేశికరబ్జజమీవుసెప్పవే.
సీ॥ అనిన శ్రీవేంకటేశాష్టాక్షరీమంత్రమావసిష్ఠుండు పుత్రార్థియైన । దశర
థేశ్వరునకు దయనుపదేశంబుసేయగా నృపతివసిష్ఠమునిని । బూజించిసూ
ర్యుండిపుత్రార్థియై మహాకష్టుఁడై జపమందుఁజేయుచుండె । నవ్వుసుశుచి
భూతుఁడై వసిష్ఠుడు తపముఁదిక్కుగావించుచుండెనంత । మిన్నుఘూర్ణిల్లగా
నవమేఘబృంద । మురిమినట్లు మహాధ్వని యొకటిపొడమె । నాధ్వనికిధ్యానపర
వశులైన బ్రహ్మ । దేవముఖ్యులు కన్నులందెఱచిరపుడు. తే॥ దశరథుండు
దేవిగాంగంధర్వముఖ్యు । లైనమునులకుమునులను నలరిత్రిముక్కుఁ । నప్పుడు

ంశాభివృద్ధినీకగుచటంచు। నంకజాతాజుడీవించిరద్భుతముగ. క॥ ఆకాశం
బునఁబొడమిన। భీకరగభనంబుచెవుల భేదించినదం। దీకాలమభ్రఘోషం।
బేకరణినిబుట్టఁదగిన హేతువదేమో. క॥ అనియందఱు గగనదిశం। గనుగొ
నుచుండగననేక కనకాప్తులుగా। డినయట్టులనతిదేజము। గనిపించెను
దానిఁజూడఘనతరమగుచున్, క॥ జ్వలనగ్రహనక్షత్రము। లలఘుతటిల్లతల
నేకులకుఁజంద్రులతోఁ। గలసినగతినమితద్యుతి। విలసితముగ నభమునిండె
విస్మయకరమై. క॥ ఎక్కడఁజూచినకాంతులు। క్రిక్కిఱిసినఁజూడలేకగీర్వా
ణముఖుల్। తక్కఁగకన్నులుమూసిరి। యెక్కడనేమాచుచుండిన జూడతిథ
క్కిగ. సీ॥ అప్పుడుగోటిసహస్రమార్తాండ ప్రభానిభంబైనవిమానమందు।
బొనగననేక గోపురములనేకంబులైన ప్రాకారముల్హార్మ్యములును। లలి
తంబులైన నీలస్తంభములు బహువటు వజ్రవద్వారబంధములును। భర్మక
పాటముల్బాహ్యసురవిద్రుమమంటపంబులు దీర్ఘమందిరములు। కాంచనోన్నత
గోపురకలశములును। భూరిమరకతములనొప్పుతోరణములు। ఘనతరధ్వజ
ములునపతాకలునుమెఱయు। బంచవర్ణద్యుతులనొప్పుపట్టణమున. తే॥ పుష్ప
మాలికకహారముభూరికళశ। జాలములనంటిగాలికిందూలియాడఁ। గలికి
చిల్కలుశిఖికలకంఠములును। గులికిపలుకుచునందందుఁగుసిమెలఁగ. వ॥

—() వేంకటేశ్వరుఁడు బ్రహ్మాదులకుఁ బ్రత్యక్షమగుట. ()—

ఇవ్విధంబున నొప్పుచున్నపట్టణమధ్యంబున సభామంటపంబును దన్మధ్యం
బున సహస్ర మణిస్తంభయుక్తంబైన క్రీడామంటపంబు ప్రకాశించెఁదన్మంట
పచతుర్ద్వారంబులయందు ద్వారపాలకులు నిలిచియుండు రప్పురంబునందు
రంగత్తురంగరమాతంగతురంగ సంఘంబులుమెలంగు రాజవీధులను నవ
యౌవనాలంకృతసుందరీ జన సమూహంబులునుమెలంగు చుండుదురీ ప్ర
కారంబున ననేకచిత్రవిచిత్ర కలితంబైన దివ్యవిమానంబువీక్షించియగస్త్య
వసిష్ఠ ప్రముఖులయిన మహాఋషులవీక్షించి బ్రహ్మయిట్లనియె. చ॥ ముని
వరులారమజ్జనకముఖ్య విమానలసత్ప్రకాశమా। దినకరచంద్రపావకుల
దీధితులన్ హసియించుచున్ మహా। ఘనతరమై నభోదిశనుగప్పుచున్నది
చూతమంచున। య్యనిమిషతాపసోత్తముల నంతఁ బిల్చి ప్రమోదచిత్తుఁ
డై. సీ॥ అంబరమార్గమందరిగి విమానపూర్వద్వారమునఁజొచ్చి వనజభవుఁ
డు। పోవుచుండగఁజూచి పురుహూత ముఖసురసంయముల్దశరథచక్రవర్తి।
యుఁజుడుపోయిన మార్గమందావిమానంబునందు ప్రవేశించియచటవిష్ణు।
నంతకాంతరములందరుడుగాకవదకుచుభయభక్తులైనఁగనాబ్రహ్మముఖులు।

వాసుదేవుని వీక్షించు వాంఛమించ। మనములుప్పొంగ నాస్థానమంటప
ముల। లోఁబ్రవేశించిరప్పుడాలోకకర్తయైన నారాయణుండు దయాళుఁ
డగుచు. వ॥ క్రీడామంటప మధ్యంబున నవరత్నఖచితంబైన పద్మపీఠంబు
నందుఁబ్రాకృత ప్రకాశుండై. సీ॥ మకుటకౌస్తుభరత్న మకరకుండలములు
ఘనమేఖలాంగద కంకణములు। వరలనమాలికావైజయంతులుదీప్తినమరు
గ్రైవేయకహారములును। కలితదక్షిణకరకములంబు పావనచరణంబులర్చిం
పఁ దెరువుచూప। వామహస్తాంబుజము కటిసీమనొప్పఁ। దక్కినటువంటి
రెండుహస్తములశంఖ। చక్రయుగళి ప్రకాశింపకాంతిమెఱఁగ। సర్వతో
ముఖుఁడైదయాసాంద్రుఁడగుచు. క॥ హరిముదమొందుచునుండిన। తటినా
హరివక్షమందు దగుభూషణమైసిరివెలుగగనిరుగడలను। ధరణియునీళయువ
సించితద్దయుమెఱయఁగ, సీ॥ నీలమేఘమునందునిలిచినక్రొక్కాఱుమెఱుపు
రీతినిసిరియురమునందు। కుడిభాగమునసీళయెడమభాగంబునభూదేవిబహు
రత్నభూషణములు। బంగరంచుకనుంబావస్త్రములుదాల్చికుటిలాలకం
బులునిటలములను। వీలగాజాలమిళిందపఙ్క్తులవలెజిలియింపగనూత్రతిల
కములును। గనులగాటుకగంధలేపనములమర। వరకిరీటంబులనువిరివరులు
గదల। జంద్రబింబనిభాస్యలాచక్రధరుని। గొలచిమెలగుచుసంతోషకలితు
లయిరి. వ॥ ఇవ్విధంబుననతికోమల తులసీదళచ్ఛాయ దేహకాంతినొప్పుచు
దక్షిణహస్తంబున నీలోత్పలంబుపూనియున్నభూదేవియు విద్యుల్లతాసమా
నయై ప్రకాశించికరంబుల శుభ్రకమలంబులబట్టియున్నశ్రీదేవియు గమల
కర్ణికాసన్నిభయైదీపించి వామకరంబున శోణాంబుజంబుధరియించియున్న
నీళాదేవియు హరినొఱసిమురియుచుండగా దక్షిణపంబునఛత్రచామరం
బులు పట్టిసుందరీమణులుకొలచియున్న సమయంబున శ్రీనివాసుండుగరుణా
కటాక్షవీక్షణుండై బ్రహ్మేంద్రాదులకు బ్రత్యక్షంబయ్యెనప్పుడు కమలగ
ర్భాగస్త్యవసిష్ఠాదిమహామునులును సనకసనందనాదిమహాయోగులునునిం
ద్రాదిదేవతలును శ్రీమన్నారాయణునకుసాష్టాంగదండప్రణామంబులుజయ
జయశబ్దంబులునుజేసి పులకాంకితశరీరులును గద్గదకంఠులును సంతోషబా
ష్పధారాపూరితాక్షులు నై కరంబులుముకుళించియిట్లనిరి॥ దండకము॥ శ్రీ
మత్పరాకాశ శేషాచలాధీశమంగాముఖోల్లాసమహాసింహ వ్యాప్త్యాన సంపూ

—() శ్రీమన్నారాయణుని బ్రహ్మాదులుప్రార్థించుట. ()—

ర్ణశృంగారసద్భక్తమందారమాధుర్యవాగ్వైభవామాయా గుణాతీతసాక్షి
స్వర్ణైక సన్నోతసంధాతశ్రీభూమినీళాసమేతాంబుజాక్షా పాతకనాశకా

చక్రోదరాపన్నకంఠీరవా పావనారామ రామా మహాసీరహస్తా యశోదార్భకాబుద్ధశిల్పప్రభావోజ్జ్వలాకార కాలాంబుదాభప్రకాశాద్భుతానందలీలావతారా నిరాకార వేదాంతసారాబ్ధి గంభీర హేమాద్రిధీరా వికారాకరాపార సంసారదూరాదిదాకార కారుణ్యపూరాగమాగణ్య పుణ్యామగుణ్యావదాక్షిణ్య హైరణ్యనేత్రాదిదైత్యేశ్వరారణ్య దావానలజ్వాల దేవేంద్ర ముఖ్యామరశ్రేణి పారానుశీలా సువర్ణాభచేలా రమాలోల విశ్వాదిమూలా మహాయోగి జాలాత్మకంజాతరోలంబ బింబాధరా కంబుకంఠా నిరాలంబ గోవింద నందాత్మజా గోపబృందావనా దివ్యబృందావనావాస కందర్ప సౌందర్య మందస్మితాబ్జోపమానాననానంద కందా ముకుందా గదాశంఖచక్రాద్యనేకాయుధా ఘోరనక్రాంతకాదీనశుండాలసంరక్షకాఖండ భండప్రతాపాల సత్కుండలాలంకృతాజాండ భాండోదరానంత శాంతవ్యయాపాఘనిర్లేపనిర్వాణ మార్గప్రదీపారణోద్ధామలోకాభిరామా ఘనశ్యామసంపూర్ణ కామా మహాశత్రుభీమా జగత్క్రూరభీమా మునిస్తోమ దేవోత్తమా దేవతాసార్వభౌమా నదా మిమ్ము సేవించుమం ముల్లగక్షింపు మీ కాత్యగొండధామా నృసింహా నమస్తే నమస్తే నమః॥ వ॥ అనియివ్విధంబున వినుతించి మ్రొక్కుచున్న బ్రహ్మాదులం గరుణించి చూచి హరి మేఘగంభీర భాషణంబున నిట్లనియె. ఆ॥ వనజగర్భ నీవు వచ్చిన పనియేమి। వేలుపులును నీవు బ్రహ్మదేవుడలరి। సురల వినుతి చేసి మధుసూదనుని జూచి। యిట్టులనియె మోదమును ముడింప. సీ॥ దేవదేవపరాత్పర దీనరక్షక విన్నవించెదము నవధరించి వినవె। యా విశ్రవఃపుత్రుడైన రావణుడు మహాఘోరతపము మున్నాచరించి। సురయక్షకిన్నర గరుడగంధర్వ ప్రముఖులచే మడియని ముఖ్యవరము। లడిగె లేదన కూర కావరంబులు వానికిచ్చితి వందున హెచ్చి వాడు। లంకలోనుండి బాహుబలమున హెచ్చి। భటులబురికొల్పి శ్రీగిరిప్రాంతదేశ। ములజరించు మహాసాధువులకు హింస। సేయుచున్నాడు వాడు పటించి పోడు. ఆ॥ నరములడుగువేళ వాడు మానవుని చే। మడియకుండ వరము నడుగలేదు। గాన వానికంతకాలంబు వచ్చిన। తఱిని వాని ద్రుంచు నరుడటంచు. క॥ సరసిజగర్భుడు పల్కిన। హరి దరహాసితాస్యుడగుచు నప్పుడగస్త్యుర్। గరుణను జూచి మహాముని। వరనీవిపుడిచటి కేలవచ్చితివనగ॥. ఉ॥ అప్పుడగస్త్యమహానిగమలాత్ముని సన్నుతిచేసియిట్లనెన్। ముప్పిరిగొన్న గర్వమున మూర్ఖ దశాస్యుడు మర్త్యకోటులన్। దెప్పున ద్రుంచుగా సజనదీనదశన్ గనలేక శత్కృతిమం। బిప్పుడు మీకు జెప్పదగు హేతువుగల్గగ వచ్చితి శ్రీవరా. ఆ॥ వత్సకంఠు ద్రుంచి ప్రజలను రక్షించి। మమ్ము గా

పుమనుచు మహానివరుడు। విన్నవింపగాను వినిన వివ్వనకాది। యోగివరుల జూచి శ్రీగురుండు. ఆ॥ ఆదియోగులగుచు నానందమున నుండు। వారు మీరు నిటకు వచ్చినట్టి। హేతువేమి తెల్పు డిపుడ నన్న సనకాది। యోగులిట్టులనిరి యోమహాత్మా. క॥ అంతర్యజ్ఞానాత్ములసం। తతమును జూచుచున్న నదివ్యగ్రహముల్। వింతగగర్వాత్ములగను। భ్రాంతిని వచ్చితిమి మేము పరమపదేశా. చ॥ అనిసనకాది యోగివరులాత్మ రహస్యవిచారలక్షణం। బొసగిన యోగమార్గరతి హెచ్చిన సూక్తుల విన్నవింపగా। వినిముదమొంది నవ్వుచును విష్ణుడు జిష్ణుని జూచి నీవు వచ్చిన పనియేమి మాకిపుడ చెప్పుమటన్న సురేంద్రుడిట్లనెన్. సీ॥ యజ్ఞేశ యజ్ఞాంగ యజ్ఞభావన యజ్ఞకర్మఫలప్రద నిర్మలాత్మ। మాధవ మాపితామహుడు నగస్త్యుండు మనవి చేసినరీతి నవిశమవని। యందు రావణుడు దురాత్ముడై మము బాధించు శ్రీనగప్రాంతములను। మునిమనుష్యాదుల మూర్ఖుడై వేధించు వారిని మర్దింప నవ్వాడు లేడు। దేవరయుమున వాని మర్దించినకల। జనుల మానుల మమ్ము రక్షణము సేయు। శక్తియుక్తులు మీయందు జాలగలవు। గాన మేముల్ల దుగ్ధసాగరమునందు. ఆ॥ మిమ్ము వెదకి వెదకి మీరందు లేకున్న। విపినగిరులయందు వెదకి మూడు। లోకములవికుంఠ లోకంబునందును। నరసి వెదకి వెదకి నేటికిచట. క॥ మీపాదంబులు గంటిమి। తాపము చల్లారె భూరి దయదలకొత్తన్। బాపాత్మకుడు రావణు। నీవట్లనడంచి మమ్ము నేలు ముకుందా. సీ॥ క్షీరసాగరమును శ్రీవికుంఠమునెడ వాసి మీరీ శేషపర్వతమున। వసియించి యుండి యెవ్వరికంగనిపింప కిచ్చటనే యుండు హేతువేమి। యిందె మీరుండగా నీ లోకవాసుల మించి రావణు గాచించుటేమి। దుష్టుల మర్ధించి శిష్టుల రక్షించు మహనీయసత్కీర్తి మఱచుటేమి। పరమపూరుష మమ్ము నెప్పటివిధమున। బాలనము సేయు బనిబూని వత్సకంఠు। నడపవేయని మ్రొక్కగా నంబుజాక్షు। డబ్జజాదుల జూచి యిట్లనియె నగుచు. చ॥ జలజజముఖ్యులార మిము సత్కృపమీఱగ నేన ప్రోచెదన్। ఖలుడగు రావణాసురుని గాలము రాగని నేన ద్రుంచెదన్। చెలగుచు నబ్ధిదాటి దశశీర్షుడు క్రమ్మఱ నిందు వచ్చినన్। వాలగనడంచి నేనదర దోలెద నమ్మదినుండుడందఱున్. చ॥ అనిహరిపల్కుచున్నతఱి నానిటలాక్షుడు వచ్చి విష్ణుదే। వునివినుతించి యిట్లనియె భూరికృపాబ్ధి వికుంఠపట్టణం। బునువిడనాడి వచ్చి ఫణిభూధరమందు వసించియుండియున్। మనుజులకష్టదుర్దశల మాన్పక శేరగ డాగియుందురే. సీ॥ మర్త్యలోకమునకు మనుజాళులవేద దప్పింపశేషభూధరమునందు। నిలి

చిభూప్రజలకునీవు ప్రత్యక్షమై యున్న రాక్షసులు రాకుందురటకు। వారలా
కుండిన ధీరాత్ములై మానవులు నిన్ను సేవించుచుందురిచట। బావగ నీగిరి
భూలోకవైకుంఠ మగుచుండునిదు బాయ కనిశమేను। నిలుతు భూలోకమం
దిక నేనునిల్వ। దగినస్థానమొకటి సిద్ధముగను దెల్పు। మిరవురముభూమియం
దుండమింక ననగ। నిందిరాధీశ్వరుడు నవ్వియిట్టులనియె ఉ॥ ఓపరమేశ నీవిచట
నుండుటనమ్మతమయ్యెనాకు నీ। వీవటువర్వతేంద్రమున క్రిందదిశ వసియిం
చియుండుమీ। ప్రాపున జేసి భూప్రజలు భక్తిని గొందురు నిన్ను గొల్తురీ। వీవని
సేయుమన్న గిరికేశుడు నమ్మతి వాందెనయ్యెడన్. క॥ హరివారలిభూతలము
న। నిరవుగనుండుటకు నజసురేంద్రాదిమునుల్। పరమానందముతేగ కెం।
దిరిదశరథుజూచి వాసుదేవుడు వల్కెన్. ఆ॥ దశరథేశ నీవు తావములనుగూడి।
యిటకు వచ్చినట్టి హేతువేమి। దెలుపుమని భక్తి దీపింపగాగాన। శేశ్వరుండు
శ్రీరమేశుజూచి. వ॥ కరకమలంబులు ముకుళించి యనేక ప్రకారంబుల వినుతిం
చెంది యిట్లనియె. తే॥ విశ్వకారణ విశ్వాత్మ విష్ణుదేవ। నంతకానందవిగ్రహ
చక్రపాణి। మిమ్ముజూడగమదినంది మీకటాక్ష। మిపుడుగామించివచ్చితి
నిందరేశ. ఆ॥ ఎవరికాలికుబద్మ కేంద్రముఖ్యులు తపం। బెపుడు చేతురవరి
యిష్టనూక్తు। లెపుడు వినదలంతు రవరిప్రత్యక్షంబు। కోరుచుందురట్టి గురుడ
వీవు. గీ॥ విష్ణుదేవనకల వినుతసంహారణకా। రణపురత్రయంబు నణచినట్టి।
సాధనంబెమీకు సాధనంబగుమీవ్ర। భావములుగదరమె బ్రహ్మకైన. ఆ॥
సృష్టికరకల్ల శ్రీస్వామినీదుసిం। హాజ్ఞమీఅవెఅచి యనవరతము। వారవారి
వనుల వారుచేయుదురునీ। కంటెనధికులేచట గలరుకలవ. గీ॥ నాశరహితమై
యనాదిప్రకాశమై। బట్టబయలనుండు వరమపదము। మీనివానమయ్యె।

దశరథుడు స్తుతించుట.

గానమీనర్వోన్న। తత్వమెంటిగిపొగడ దరమె నాకు. సీ॥ దేవదేవపరాత్మధీనుడ
వైయుక్కమనవిచేసెదనుసమ్మతిని వినుడు। మీరిచ్చినటువంటి భూరిభాగ్యంబు
లుగలిగియున్నవి వంశగౌరవంబు। నిలువగాదగుపుత్రికలు లేరుగావున జింతబుట్టి
వదినాచిత్తమందు। బుత్రహీనునకు సత్పుణ్యలోకములు లేవను వేదపూరుషుం
డందువలన। దావహిందుచువచ్చి నేమీపదములు। నమ్మి సేవించితినిగాన నమ్మ
తముగ। నత్యధర్మపరాక్రమ శక్తిమతులు। గలుగుపుత్రులనొసగవే కమల
నాభ. క॥ అనిదశరథుండిటుపలుకగ। వినిమననమునవంతసించి విష్ణుండపుడి। ట్లని
యునుజన్మాంతరమున। ఘనపాపము చేసినావు గావున నీకున్. తే॥ పుత్రకులుగల్గ
ర రథాభావయనిక। వినిమనంబునలజ్జించి వేగదైర్య। కలితుడై వ జ్త్రరథుడు

దక్కకుమరల। నిందిరాధీశ్వరుని జూచి యిట్టులనియె. సీ॥ నారాయణ
ఖ్యాత నాపూర్వజన్మమందేను జేసిన పాపమెంతయున్న। నబ్జాపుడుదయించి
నపుడంధకారంబు నశించునటువలె నాయఘంబు। మిము జూచినప్పుడే నశిసి
పోయినదినా కింకపావంబులేదిట్లనవా। నిపుడునాకవ్వులనిరీతి నన్నుక పుత్రుల
నిచ్చినక బుణ్యగతిని। మీరె పొందింప వలయునో నీరజాక్ష। యనిభరన్యా
నమవ్వాడా హరిపదంబు। లందుజేర్చిమహోదీను డగుచునిలిచి। యున్నదశ
రథుజూచి వద్మోదరుండు. వ॥ అప్పుడు నిర్హేతుకజాయమానకటాక్షవీక్షణామృ
తబిందుబృందంబు లానృపతియందు జిలికియిట్లనియె. సీ॥ దశరథేశ్వర నీకు
దావత్రయంబింక బనిలేదు నేననీపాపములను। హరియించి నిన్నుగృతార్థుని
గాజేసి బాహుబలాఢ్యులై ప్రబలిధరను। నానయూపులునైన నలుగురుకొడు
కుల నీకిచ్చెదసునమ్ము నీపురంబు। జేరియచ్చట నీవు శ్రీఘ్రంబుగాబుత్ర కా
మేష్టిగావింపు క్రమముగాను। నన్ను నీవునుతించిన నాల్గుశ్లోక। ములకునే
నంతసించితి ముఖ్యవరము। లిచ్చితిక బొమ్ము నీభూమికి నకులేశ। యనినవిని
వ జ్త్రరథుడు శ్రీహరికి ప్రమొక్కి. వ॥ అనేకవిధంబుల వినుతించి మరల
సల్వపుగ్గికొని బ్రహ్మాదులకు ప్రొక్కి దీవనలంది నిజగురు సిష్ట సహితుండై
యయోధ్యాపురంబు జేరి పుత్రకామేష్టి ప్రయత్నంబు సేయుచుండెనంత. ఆ॥
జలజగర్భనీవు. నత్యలోకము బాసి। యిచటనుండనింక నుచితముగున। నేను
గొంతకాలమీనగమందుండు। నీవు సేరుమింక నీపురమున. క॥ అనిపలికినహరి
పలుకులు। వినికమలజుడేమి యనకవిన్నదవముతో। దనతలలువంచియుండిన।
గనినహరియిట్టులనియె గౌరవమొప్పన్. గీ॥ కొడుకనీవుమదినికోరినకోరిక।
లిచ్చెదను శిరంబులెత్తి యడుగు। మనినబ్రహ్మదేవుడా హరిపాదపద్మ।
ములకు ప్రొక్కి లేచిపలికెనిట్లు. సీ॥ జనకమీరిప్పుడీ శైలాగ్రమున నట్లు
నిలిచియున్నారట్లనే జనులకు। గనిపించుచుండెద గల్పాంతపర్యంతమది
తొలయనిన నీయవనిమీద। జనియించు మనుజులనిత్య శౌచాదారముల
వీడిచెడుదురు కలియుగమున। నటుగాన యముడు మహానారకములందు బడ
గూల్చి తిట్టుచుబాధబెట్టి। యువలవిడిచిన దుఃఖమగ్నాత్ములగుచు। బుట్టి
గిట్టుచునుందురీభూతలమున। వారిగడతేర్ప నిచటనెవ్వరును లేరు। శ్రీ
మహాస్వామి మీరె రక్షింపవలెను. సీ॥ కలియుగంబునయందు గలిగెడి మను
జులల్పాయువు సహితులు దురాగ్రహులును। గఠినులు లోభులు కాముకు
ల్వంచకుల్క్రోధులు జడమత్కృతిసతంబును। ఖరదనా సక్తులు పరసతీరతు
లునిర్భాగ్యులు గర్వులు పాపమతులు। సాధుద్రోహులు మాత్సర్యసంగ

లితులుజారులుచోరులుసకలపాప। కర్మలుచేసిపడిపోయి కష్టదశలబొందు
దురు గానవారిని బ్రోచుకొఱకు। మీరు వెంకటగిరియందె మెలగుచుండి।
వారి నెల్లను రక్షింపవలయుదండ్రి. చ॥ అనవిని విష్ణుడిట్లనియె నారకుమార
మదీయమానసం। బునగలయర్థమీవుబహుముఖ్యముగా వినిపించితందుచే।
ఘనతరమైన భూతదయగలిగినవాడ వటంచుమెచ్చితిన్। జనహితకారియైన
ఫణిశైలమునం దెవసింతు బద్మజా. గీ॥ సకలతీర్థములకు స్వామివియైనట్టి।
పుష్కరిణి వైకుంఠపురము నుండి। వచ్చియీనగమున వసియించి యుం
డగా। బాపముట్లబొందు బ్రజలనింక. సీ॥ ఆవికుంఠంబు నం స్వామిపుష్కరిణ్యాఖ్య
చేదీపించునత్పుణ్య తీరములకు। నదియునుగాక గంగాది తీర్థములకు స్వామి
యైయీశేష శైలమందు। ఘనముగా నుండు పుష్కరిణిలో భక్తితో స్నాన
ముల్ చేసినజనులకెల్ల। సకలపాపంబులు సకలరోగంబులు నమసిపోవును
గల్గుసంపదలును। భూమిలోపల వారలకామితార్థ। ములనునేనిత్తుజింతింప
వలదునీవు। సంతసించుచునుండు మోజలజగర్భ। యనినజక్రినిజూచి యిట్లని
యెనజుడు. క॥ దనుజులు భూలోకంబున। వసదుర్గము లందుడాగివచ్చి చల
ముచే। మనుజుల బాధింపుదురటు। గనుక నుదద్వేధమాన్పగావలెనీశా॥ తే॥
అనినవినిచక్రమును జూచియంబుజాక్షు। డనియెగుము దాదివీరుల నమర
గూడి। వివిధసాధనములతోడ వేగబోయి। రాక్షసుల ద్రుంపుమోచక్ర
రాజయిప్పుడె. సీ॥ ఆనవినియాచక్రముపజ్ఞాక్షునకుమ్రొక్కికుముదాదివీరులగూ
డివెడలి। ప్రళయకాలాభీలభానుబింబమురీతి సరభసంబుగ బోయి సకలదుర్గ।
దిగ్దేశములనుండు దేవకంటకులపై గవిసిపోరాడి యాగ్రహము మెంచి।
యారాక్షసుల ద్రుంచియఖిల దేశంబులు కుదురించి వేగముకుందుచెంత।
నిజబలంబులతో వచ్చినిలిచి మ్రొక్క। స్వామిరావణబలముల సంహరించి।
తిమి ప్రోవుమనవినివానుదేవు। డప్పుడుచక్రముచేపట్టి యజునిజూచి. ఆ॥
అజుడనీవుచెప్పి నటువలెజక్రంబు। చపలదానవులను సంహరించె। జనుల
కొఱకు నీవుజాలినొందకు మింక। బొమ్మటన్న నజుడుపోకయుండె. వ॥
ఇట్లున్నవిరించినిజూచి హరిమఱియు నిట్లనియె. క॥ వనజజనే బొమ్మనినను।
ననరునజాజాల విపుడు నీమదిలోగో। రినకోరికయేమనినను। వినిపద్మజు
డిట్లులనియె వినయము తోడన్. సీ॥ దేవమీరును మాదేవి నావిన్నప
మాలకింపవలెన దెట్లనినవినుడు। వెంకటగిరిమీద విఖ్యాతినుండ మీ
కున్నత మైనరథోత్సవంబు। జేయింపవలెనదిచిత్తగింపుడటంచు విన్నవించిన
మహావిష్ణుడలరి। సిరితోడనప్పుడుంచినబ్రహ్మనంతోడ భరితుడై ముని

వరుల్ మరులు దాను। నదిమొదలుగా బ్రయత్నంబులచటజేసి। విశ్వకర్మను
రావించి వివిధచిత్ర। పురమునిచ్చట నిర్మింపుభూధరంబు। చుట్టుపట్లనురది
యింపుపట్టణములు. చ॥ అనవినివిశ్వకర్మవిపులాద్భుత చిత్రవిచిత్రరీతులన్।
శనుపుగడ త్త హేమపుటభేదనముల్ రచియించిసమ్మతిన్। ఘనతరమేరు
తుల్యముగ గాంచనరత్నరథంబుదీర్చియి। చ్చినగనిపద్మజుండు నిజచిత్తము
నందుముదంబు నొందుచున్. క॥ ఘనుడగు విఖనసుడనుముని। గనుగొని
పై ఖానసప్రకారమునూతం। బులకనుకూలతగలిగిన। మునిశితలగ్నంబు
వెదకిచూడుమునీంద్రా. సీ॥ అనిబ్రహ్మపల్కగా నావిఖనసుడిట్టులని యుగ
న్యారాశియందు సూర్యు। డమరబ్రవేశించినట్టి మానమునజిత్రాఖ్య నక్ష

బ్రహ్మోత్సవ క్రమము.

త్రంబునందుశాస్త్ర। మభిమతంబుగసద్ధ్వజా రోహణముచేసి యుత్తరాషా
ఢరథోత్సవంబు। గావించిశ్రవణ నక్షత్రమందె తీర్థవారిజేయింపగా వలయు
ననుచు। విఖనసుడువల్కవిని బ్రహ్మవేగలేచి। తక్కకవుడుత్సవ ప్రయ
త్నంబుచేసి। సకల దేశాధిపతులనుత్సవము జూడ। బిలువనంపించె జారుల
బ్రీతి నరయ. వ॥ అప్పుడుచారులు వోయివారి మహోత్సవప్రయత్నంబులు
వినిపించిన వారుసంతసించి ద్రవిడకర్ణాటకురు కుకుర కేకయకోసల గర్భర
మహారాష్ట్ర మగధమాళవ శూరసేన సుధేష్ణచోళనేపాళ మళయాళ
పాండ్యబంగాళ పాంచాల కొంకణవిదర్భ టెంకణసౌరాష్ట్ర సౌవీరకేకిరా
తయుగంధరాంధ్ర విదేహమత్స్యపులింద చేదిత్రిగర్త సింహసింధులాట
ఘోటకాంభోజగాశ్మీరాది దేశాధీశ్వరులు తీవ్రగతులరథగజతురంగాందోళి
కాదివాహనంబులెక్కిసకుటుంబులై వచ్చుమార్గంబుల యందనేక జనంబు
లన్నసత్ర నీరాగారంబులును జలువచప్పరంబులు నిర్మించి యన్నో
దకవస్త్రభూషణ ఛత్రచామర పాత్ర పాదు కావాహనాది దానంబులు
చేయగా గ్రహించి సంతసించుచు బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్ర జనంబు
లందనేకులైన భక్తులు గోవిందేతి నామంబులు గడెంచుచు వేంకటాచలా
రోహణంబుచేసి యనేకంబులయిన విడుదులయందు నిలిచితదనంతరంబున
బుష్కరిణియందు స్నానంబుచేసి శ్రీవరాహస్వామి సేవించి మ్రొక్కి కాను
కలుసమర్పించి శ్రీనివాస దర్శనంబుచేసి యనేకవస్త్రభూషణ ధనరాసులు
సమర్పించి మ్రొక్కిసేవించుచుండ నంతనజుండు విష్వక్సేనునిబిలిచి యిట్ల
నియె. క॥ వినుసేనాధిపమజ్జన। కునకు మహోత్సవములచట గొనసాగింపం।
బనులన్నియు సమకూర్పను। జనపాండల మొక్కయనగ సంతసమొప్పన్.

సీ॥ అప్పుడు సేనాపతియారికజనకు ద్రొక్కియందల మెక్కి సానందుడగుచు
తనపరివారములనుగూడి తిరువీధులందు జరించుచు నందఱికిని। దగువనుల్ని
యనిమిచిధాత చెంతకువచ్చి యంజలిగావించి యచటకేయ। దగువనుశ్రే
ష్ఠుండవ దానాధ్యుడై యుండె। నాఖిలనుడు దానంతమీద। నమరమ్మృత్స్నం
గ్రహంబు పుణ్యాహవాచ। నంబుగావించి వరకీతావంబులమరు। పాలికలున
వధాన్యములుప్పరగగూర్చి। యొప్పనాగమవిహిత మంత్రోక్తముగను. వ॥
మూర్తయం ధంకురార్పణంబును నైవేద్యాదికృతంబుల నాలవేర్చి యమ్మ
ఱునా డుదయంబున బుణ్యాహవాచన వాస్తుహోమగరుడ ప్రతిష్ఠా
గరుడహోమ భేరీతాళతాళన కంకణధారణాపూర్వక బహుమానాదికృ
త్యంబులొనరించి మఱియును. సీ॥ హరికి భూమికినీళ కబ్ధికన్యకునూత
నాంబరాభరణంబు లర్పణములు। శేసిశృంగారము ల్సేసిహాటకరత్నదీధితు
లొప్పిన తిరుచయందు। వేంచేపుసేయించి వివిధమంగళ వాద్యములుభూన
భోంతరములనునిండ। ప్రోయుచు నుండగా ముందఱ దిగ్బలితగజల్లు
చుండగాధ్వజపటంబు। ప్రబలచక్రము సేనాధిపతియునడువ। మునులు
సనకాదియోగులు మునసిపొగడ। ఛత్రచామరములుబూనిసకల దేవతతి
గొల్వంగనిటు తిరువీధులందు. సీ॥ అఖిలనైభవములు నానందనిలయంబు
ప్రదక్షిణముగా వలినభవుడు। శ్రీహరి వేంచేపు చేయించుకొనిరాగ
విఖనసుడట శాస్త్రవిహితసరణి। దన్ప్రపోసికచిత్తను ధ్వజారోహణంబొన
రించియారాత్రి ఘనతరముగ। బొవగనావాహనముచేసి పూర్తమైన। దీక్ష
మెఱయగనగ్ని ప్రతిష్ఠచేసి। సకలదైవత్య పారమాత్మికములనగ। దగిన
హోమమునొనరించి తక్షణమున. సీ॥ వాహనసత్ర వరదినవారాదినిత్య
హోమంబులన్నియును నడిపి। దిగ్బలితోగూడ దివ్యచక్రంబును వేంచేపు
సేయించి వేడుకలరి। దఱుచుగా భేరీమృదంగాదిశుభవాద్యముల ఘోషణ
ములు దిఙ్ముఖములందు। ప్రోయగా నాబ్రహ్మముఖ్యరథము వెంట నతి
శయ శేషవాహనముమీద। శ్రీనివాసునినుంచి విభూషములకు। బూర్వరీతి
ప్రదక్షిణంబుగ ననేక। సేవకులతోడ వేంచేపుచేసియజుడు। హరినిస్వస్థాన
మున జేర్చె నంతమీద. వ॥ ఇట్లువనకలశ పాలికారాధన నైవేద్యహోమ
చక్రబలిప్రముఖనిత్య కృత్యంబులు దినదినంబులు జరపేర్చుచు నలఘుశేష
వాహనోత్సవంబై మఱునాడు దయంబునందు లఘుశేషవాహనోత్సవం
బును నారాత్రి హంసవాహనోత్సవంబును మూడవదినంబు దయంబున
సింహవాహనోత్సవంబును నారాత్రిముత్యపుపందిరివాహ నోత్సవంబును

నాలవదినంబు దయంబున సర్వభూపాలోత్సవంబును నారాత్రికల్పవృక్షోత్స
వంబును నైదవదినంబు దయంబున మోహిని వేషధరుడైనహరికి సాం
దోళికోత్సవంబును నారాత్రి గరుడోత్సవంబును నాఱవదినము దయ
మందు హనుమద్వాహనోత్సవంబును నాసాయంకాలము వసంతోత్సవా
నంతరమైరావతోత్సవంబును నేడవదినోదయమందు సూర్యప్రభోత్సవంబు
ను నారాత్రిచంద్రప్రభోత్సవంబును నెనిమిదవదినంబుదయంబున షోడశ
మహాదానాదివిహితకృత్యంబుల నడిపించి మఱియును. సీ॥ ఘనతరోన్నత
మగు గగనకాద్రితుల్యమై రంగునిగ్గులనొప్పు రథమునందు। నలవుగా శ్రీ
భూమినీళలతోగూడ హరినుంచి బ్రహ్మాదులలఘురథము। సాగించుచుండ
గానకలదిక్పాలకుల్ గరుడ గంధర్వకిన్నరగణములు। సిద్ధవిద్యాధరుల్
సేవింప వేదదుందుభులు ప్రోయగమహాద్భుతముగాను। పారిజాతసుమవ
ర్షంబులాబ్రహ్మరథముపై నరంభాదులట జల్లిపాడియాడి। కనులపండువగా
జూడగాధరిత్రి యందుగల మానవులు వెంకటాద్రిమీద. సీ॥ ధీరయతులో
హానుదేవుని విజ్ఞానసురుచిర భక్తులజూడగాను। నుపనిషత్తులు చెప్పచో
ప్పార్తులా హరింజతన్ప్వరూపముగ లక్షింపగాను। దత్త్వవాదులనుభేదశ్రుతి
సారమీ దేవతోత్తముడని తెలియగాను। మునసిదేవాంతంబు లొనరంగ
జదువువైష్ణవులు మాధవభక్తినలుపగాను। జెలగిహరికీర్తనలుకవుల్ చెప్ప
గాను। బండితులువిని శ్లాఘించుచుండగాను। బ్రాహ్మణస్త్రీలుపాటలుపాడ
హరికి। నయ్యముననే మంగళారతు లియ్యగాను. సీ॥ వరమాగధవరులుం
[illegible] ఖాడుచు నుహ్వాంగియాడుచు నుండగాను। గరములుద్రిష్పిభోగ
స్త్రీలుమురి[illegible]తలుగా నృత్యములసలుపగాను। ప్రేమతోగా వందిమాగధ
సూతబృందము ల్పురుషోత్తమఖ్యాత పొగడగాను। శిరములగలుకమువిచ్చ
శారదఉభక్తులొక్కడ ప్రేంకుల్లాసిక్కగాను। మునసిరొందఱు గోవింద
యనుచుభక్తి పరవశ్యమువంది పలుకగాను। రథముపై దళములనురాగ
యుక్తినతులు। మేడలపై నుండిచల్లగాను. వ॥ ఇట్లనేకు లనేకప్రకారంబు
లుగా వినోదించుచు వినుతించుచు భక్తిసల్పుచుండగా గనకకమలసుగంధ
పుష్పముక్తికహారంబులతోడ దులదూగుచు మెరుసిహాసంబైన తేరా
నందనిలయంబునకు బ్రదక్షిణంబుగావచ్చి యథాస్థానంబునందు నిలిచనంత
శ్రీవెంకటేశ్వరుండు శ్రీభూమి నీళానమేతంబుగారథంబుదిగ్గి బ్రహ్మరుద్రా
దులతోడ గళ్యాణమంటపంబునందు బ్రవేశించి నిత్యహోమాది కృత్య
ములనాచరించి సకలదేవ గణములచేత బూజితుడై ధ్వజారోహణంబు

మొదలుగాఁగొని యారగించిన ప్రకారంబుగా ఘృతసూపాన్న ముద్గాన్నతి
లాన్నశాల్యన్న మరీచాన్నమాషాన్న గోధూమాన్నములును బులిహోగిర
ముగుడాన్న పరమాన్నదధ్యన్నములునతిరసంబులు వడలుమనోహరంబులు
మొదలయిన వివిధభక్ష్యంబులును సమర్పించిన నారగించి తృప్తుండయ్యె
బ్రహ్మాదులును నారగించి పరితృప్తిఁబొంది శ్రీనివాసునినుచ్చైః శ్రవంబు
నందుంచి విమానప్రదక్షిణంబు సేయించి కల్యాణమంటపంబునందు వేంచే
పుసేయించి యథాస్థానమందుంచి పూర్ణాభిషేకంబుచేసి క్రమ్మఱచక్రత్తా
ళ్వారునుహరి శ్రీభూమినీళలను దిరుచయందు విమాన ప్రదక్షిణంబుగా
స్వామిపుష్కరణీతీరంబున వేంచేపుసేయించి కొనివచ్చి వరాహస్వామి
ముందఱి మంటపంబులోనునిచి పంచామృతస్నపనంబును దిరుమంజనం
బును చక్రస్థాపన నైవేద్య క్రమంబులును నాచరించి బ్రహ్మాదులవభృథస్నా
నంబులు చేసిరప్పుడు వారలంజూచి శ్రీనివాసుండు చేయెత్తియిట్లనియె. సీ॥
బ్రహ్మరుద్రాదిదిక్పాలకులందఱు నామాటవినుఁడు నిర్ణయముగాను । శ్రవ
ణంబునందు నాచక్రంబుతోఁగూడ స్వామిపుష్కరిణిలో స్నానములను। సల్పు
వారలుపూర్వజన్మంబులనుచేయు పాపంబులనుబాసి భాగ్యవంతు । లై యి
హపరములయందు సుఖంతురు నావల్కునిజముగా నమ్ముఁడనిన । శంక
రుండుపద్మజుం డిదిసత్యమనుచు । బల్కిరటుమీఁద సకలవైభవము లెసఁగ।
శ్రీనివాసుడు కోవెలజెందియచట । బొసగు కల్యాణమంటపంబున వసించె.
వ॥ మఱియువిఖనస ప్రముఖులు ప్రమాణయాగ నిత్యహోమాదికృత్యంబు
లొనరించి పత్నీసమేతముగా హరిని విమానప్రదక్షిణంబు సేయించి
క్రమ్మఱ నిజస్థానంబునందుంచి బ్రహ్మాదిదిగ్దేవతాబలియు నుద్వాసనంబును
ధ్వజావరోహణంబును నంకురాతతా రోపణంబును సంపూర్ణహోమం
బును గలశోద్వాసనంబును శ్రీస్వామియందు బ్రధానకలశావాహనంబును
గావించిరప్పుడు శ్రీనివాసుండు విఖనసునకు బహుమానంబుచేసి కనక
రత్నస్థగితంబైన సభామంటపంబునందు శ్రీభూనీళా సమేతంబుగా సకలది
వ్యభూషణ కనకాంబరపరిమళ గంధపుష్పమాలికాలంకృతుండై బ్రహ్మరు
ద్రేంద్రమునియోగీశ్వర ప్రముఖులును సకలదేశాధీశ్వరులయిన రాజులును
బరివేష్టించికొలువసకల వైభవంబులంగీకరించుచు గరదీపికానహస్రంబులు
ప్రకాశింప హేమసింహాసనాసీనుండై కొలువుండె బ్రహ్మనుజూచి సంతసించి
యిట్లనియె. క॥ కమలజనీసంకల్పము। క్రమముగ ఫలియించె మానకలితుఁడ
వైతివి । ఘనహితముగనీయుత్సవ । మమరగ బ్రహ్మోత్సవాఖ్య సవరిం

వెలయున్. చ॥ స్థిరమతితోడ నీవిచటఁ జేసిన దివ్యరథోత్సవంబు భా। స్వరమ
గుభక్తి నిచ్చటికి వచ్చుచుఁజూచుచు నుండువారుదు । స్తరభవఘోర వారి
ధిని దాటి సుఖింతురువారి నెల్లనే । కరుణను బ్రోచుచుందునిది గట్టిగ నమ్ము
విధాతనీమదిన్. శా॥ నారూపంబుమనంబునన్ దలఁపుచున్ నాకీర్తి నల్లా
డుచున్ । వేరేచింతలులేక నామొదమహావిశ్వాసమున్ నిల్పుచున్ । శ్రీర
మ్యంబగుభక్తి పెంచినను సర్చించెద విధానంబుచే । నారాధింపఁదగుపూజ
సేయుజనులందాసక్తి నేనుండెదన్. సీ॥ వారియాపదల నివారింతుభక్తి
తో వారికి గోరినవరములిత్తు । ధనరత్నవస్తువాహన ధాన్యసంతానములనిత్తు
నదిగాక మోక్షమిత్తు । నామీఁదసద్భక్తి నాటించు జనులకుదోడునీడై యిల్లు
తుదను జేతుఁ । సెంతనమ్మినవారి కంతఫలమిత్తునమ్మ జాలనివారి నమ్మఁజే
అతు। నీస్థలంబునభక్తితో నెవ్వరయిన । నన్నవస్త్రగృహపాత్ర లార్య
జనుల । కొనరగా దానములు సేయుచున్నధన్యు । లనుభవింతురుభాగ్యంబు
లవనియందు. వ॥ అనిపల్కి రుద్రేంద్రాదులజూచి మఱియు నిట్లనియె. సీ॥
అమరకన్యారాశి కబ్జమిత్రుడువచ్చి నప్పుడిట్లుత్సవంబాచరింప । వలయు
మీరందఱువచ్చి వేడుకగాను బ్రతివత్సరంబును భక్తిమెఱయ । నీమహో
త్సవమందఱిచ్చట నడిపించుచుండుఁడీ యిచటనుందునింక । వనిరాజులనుబిల్చి
యవనీశులార భూరేడావికొకమాటు నీడఁజేరి । ధరణిపై మీకు గల్గినద్ర
వ్యమందు । నాలుగవపాలుగొని తెచ్చి నాకునిచ్చి । భూరిసామ్రాజ్యముల
మీరుపొందుచుండు । డనుచుహరిభూమిపతుల కిట్లానతిచ్చె. సీ॥ మఱినిట్టు
లసియె నిర్మలపుణ్యకర్మములెల్లయు సల్పుఁడటంచు విప్రులకును । మఱువ
కల్లపుడు బ్రాహ్మణకుటుంబముల సంరక్షింపుడని మహారాజులకును । ద్వి
జలననుసరించి విహితవాణిజ్యముల్ వసుధసల్పుడటంచు వైశ్యులకును।
విప్రులనెల్ల సేవించుచు దాసులై సుఖియింపుడనుచును శూద్రులకును।
నియమములుచేసియందఱు నిరతులచట । వరునిగాబుష్పతులసికా వనము
లమర । నిర్మితములుచేయుఁడీ నిఖిలధర్మ । శరణులనుదప్పకుండుఁడీ శాంతు
లగుచు వ॥ అనియిట్లుచాతుర్వర్ణ్యంబులవారికి దగిన సకలధర్మంబులనుపదే
శించి వస్త్రభూషణచందన తాంబూలంబులు సన్నిధియందు బహుమా
నంబుగానిప్పించి మీమీస్థలంబులుచేరి మగిడిమదీయోత్సవంబునకు రావ
లయునని నియమించినవారందరును హరికిబ్రణమిల్లి తదాజ్ఞాధారులై వేంకటా
చలంబుడిగ్గి తమతమదేశంబుల జేరిరంత హరివిరించి ప్రముఖులజూచి మఱి
యునిట్లనియె. సీ॥ బ్రహ్మాదులారనావల్కు కాలకింపుడీ యీ వెంకటాద్రియందె

స్వర్గసు। ధరణీసురలకన్నదానంబుచేసిన నేదృప్తిబొందిమన్నింతువారి। వతిగాక సకలవిద్యాదానములు సేయువారును మఱివారివంశజులును। వారివంశజులును వారివంశజులు బుణ్యలోకంబులను బొందగలరు। మొనసిబృందావనముదీర్చి ముఖ్యమైన। తులసియందుంచి తద్దళంబులనునాకు। భక్తితోనర్పణముసేయుప్రజలకెల్ల। స్వర్గసామ్రాజ్యమిత్తు నిశ్చయముగాను. వ॥ ఈప్రకారంబుగా నొక్కతులసిదళంబునకు ఫలంబద్భుతదివ్యపురంబులు స్వర్గభోగంబనుభవించిన యనంతరంబున వారికి మత్పదంబిత్తుగావున నీవెంకటాద్రియందు సకలదివ్య పుష్పవనంబులనిర్మించి తత్పుష్పంబులనుభక్తిపూర్వకంబుగా నాకర్పించుచు నహంకారవిముక్తులై యుపశాంతులైనవారికిమోక్షంబు నిత్తునదియునుంగాక ప్రత్యహంబును భక్తిపూర్వకంబుగా షడ్రసోపేతాన్నంబు యథోచితంబుగా నాకునర్పించిన సకలలోకంబులు తృప్తిబొందునని యిట్లనేకప్రకారంబుల గర్మజ్ఞానభక్తిధర్మమాహాత్మ్యంబులు బ్రహ్మాదులకానతిచ్చి బ్రహ్మకిట్లనియె. సీ॥ జలజసంభవ నీవు సత్యలోకము వాసినా కొఱకిచట నివాసమ్మున నిలిచి। బ్రహ్మోత్సవాఖ్యచే బ్రబలుమహోత్సవమిచట జేయించితి విందువలన। వనధిజాభూనీళలును నేను సంతోషభరితులమైతి మీఘణిగమున। నిలిచియుండెదమింక నీకువరంబు లేమిత్తుమన్నను భారతీశుఁడనియె। జనకననుమున్న మన్నించినవరంబు। లిచ్చియున్నారునాకిప్పు డేమికోదువ। యికగిరోధానమొందక నిచటనెపుడు। నిలిచియుండుడి నన్ను మన్నించి తండ్రి. క॥ నరకంబులబడనియ్యక। నరులనుమీరిచటరక్షణము చేసినదే। వరమింతకన్న వేఱొక। వరమేలనునాకు భక్తవరదముకుందా. సీ॥ అనవినిహరియిట్టులనియె నీమాటసమ్మతము నాకింకనుమతముగలదు। వినుమదినాయందు విశ్వసించుచుభక్తి నల్పుచునున్నట్టిసాధువులను। బాధించువారు మద్భావహీనమానులై నను నిగ్రహింతునిర్ణయముగాను। నన్నువ్వారేమియున్నను నేనుసహియింతు భక్తజనులనన్నదాళలేను। జయుడువిజయుండు సనకాదిసంయములకు। మించిచేసినయపకృతికొంచమైన। గొప్పదైవారలను నేలగూల్చినట్టి। పరణిసేసన్నమాటకుసాక్షిగాదె. ఉ॥ భాగవతాపచార మతిపాపముగావున నట్టిద్రోహముల్। లోగకచేయువానియమలోకముతో బడద్రోతువాని నే। నేగతిబ్రోతునింకమరియున్నియఘంబులజేసివచ్చినీ। వేగతియంచునన్నిచట వేడనదీనునిబ్రోతుబమ్మజా. క॥ పరభక్తులనిందించిన। నరులనుగురుదూషకులనువమ్మినవారిన్। కొలిచినవాపాత్ములను। నరకంబులద్రోతుగాని నావదమియ్యన్. సీ॥ అతి

యదంభదర్పాద్యభిమాన దురాచారఘోరదురాగ్రహముల। సమసరించినమర్త్యులాసురాంశజులుగావు నసురాంశజులై సజ్జనులనెల్ల। బాధింతురటువంటిపాపకర్ములనేను శిక్షింపనగుపనిసిద్ధమిలను। దుష్టులమర్దించిదుర్బలులయినట్టిశిష్టులనెల్లరక్షించుకొఱకు। నేను శేషాచలమునందు నిలిచియుందు। సత్యలోకమునకు బోయి సకలసృష్టి। నీవుగావించుచుండుము నిన్ను నేను। బ్రోచుచుండెదనిక లేచి పొమ్ము బ్రహ్మ. వ॥ అనిబ్రహ్మకానతిచ్చియింద్రునితో నిట్లనియె. ఉ॥ పాకవిరోధినీవు సురసత్తముల నెల్లనుగూడి వేడుకన్। నాకముజేరియచ్చటఘనంబగు బాహుబలంబు బెంచిము। ల్లోకములేలుదైత్యులకులోగి చలింపకుమింకమీదటన్। నీకుజయంబునిచ్చెదను నెమ్మదినుండు సురాదినాయకా. ఆ॥ అనుచువిష్ణు దేవుడనిమిషపతికిట్టు। లానతిచ్చినయ్యమలరశివుని। గాంచిమందహాస కలిరామ్యుడై స్నేహ। మెసయుభావమెసగనిట్టులనియె. శా॥ గౌరీనాయకనామహోత్సవములంగల్పించు మీరందఱిం। దారూఢంబుగ జేరిచూచితిరి నేనానందముంబొందిరిన్। నీరాప్యాద్రికినీవుపోయియచటన్ నీభక్తబృందంబులన్। ధారాళంబుగబ్రోచుచుండు మతిసద్ధర్మస్థితిన్ శంకరా. సీ॥ వైకుంఠముకంటె వరసుధాంబుధికంటె లలిదివాకర మండలములకంటె। ధన్యమైనట్టి శ్వేతద్వీపముకంటె శేషాచలంబువిశేషముగుచు। వాసిగాభూలోకవైకుంఠ మనసొప్పుచున్నది గనుక నేనుండునిందు। సచటికిదూర్పున నచ్చియున్న సువర్ణ ముఖరితీరంబున మొనసినీవు। నొనరభూలోకకైలాస మనగనొప్పు। చున్నపుణ్యస్థలంబు నందుండుమనుచు। జెప్పియప్పుడగస్త్యునీక్షించియిట్టు। లనియె శేషాచలేశ్వరుడాదరమున. తే॥ పరమపావనకుంభ సంభవమహాత్మ। నీకుసమ్మతమగుచోటనిమ్మమెఱయ। జిరతరంబుగదపమొప్ప జేయుమనుచు। జెప్పినసకాదిమునుల లక్షించిపలికె. తే॥ యోగివరులార మీరు విరాగసుహితు। సరసిజ్ఞానామృతము గ్రోలియెపుడుదృప్తి। నొందియిచ్ఛావిహారులై యుండుడనుచు। సన్మతంబుగబల్కె యాచక్రధరుడు. వ॥ అపుడుబ్రహ్మేంద్రరుద్రకుంభ సంభవసనకాదులకివ్విధంబుననానతిచ్చి శ్రీభూనీళాసమేతంబుగానంతర్విమానంబునందు బ్రవేశించినంత బ్రహ్మ [illegible] న వాహనంబెక్కి సత్యలోకంబు జేర నింద్రుడైరావతంబెక్కి స్వర్గంబునకరిగ రుద్రుండునందివాహనంబెక్కి శేషగిరిదక్షిణంబుగా గపిలతీర్థమార్గంబుననరిగి కైలాసంబుచేర సగస్త్యప్రముఖులై సమునులును సనకాదియోగులును స్వామిపుష్కరిణీకి నుత్తరభాగంబునందుండు పాపవినాశ [illegible]

పుణ్యతీర్థంబులందు గ్రుంకుచు పాపవినాశనోత్తర భాగంబునందు గొందఱు మునులు తపంబు సేయుచుండిరి అందుఁ గొందఱు మఱియు పుణ్యతీర్థంబులా శ్రయించి తపంబులొనరించుచుండిరి బ్రహ్మోత్సవక్రమంబగు నీబ్రహ్మోత్సవప్రకారంబు వ్రాసినచదివినవినినవారలకు నాయురారోగ్యైశ్వర్యాభివృద్ధికలుగునని చెప్పి సూతుంజూచి శౌనకాదులిట్లనిరి. క॥ సుందరవిగ్రహ ఘనతర । మందరగిరిధర సమస్తమానిహృదబ్జా । నందకర వేంకటాచల మందిరసురరాజవినుత మాయాతీతా. మాలిని॥ సురుచిరగుణవిహారా శుభ్రకీర్తిప్రచారా । వనజలధిగభీరా దానవారిప్రహారా । దురితచయవిదారా దుఃఖసంసారదూరా । గురుతరగిరిధీరా క్రూరగర్వాపహారా.

గద్యము.

ఇది శ్రీతరిగొండనృసింహ కరుణాకటాక్షకలితకవితా విచిత్రకృష్ణయామాత్యతనూభవ వెంకమాంబాప్రణీతంబైన శ్రీవేంకటాచల మహాత్మ్యంబను వరాహపురాణంబునందు దేవేంద్రాదులు క్షీరాబ్ధిప్రముఖస్థలములయందు హరిని వెదకుటయు దదనంతరంబున నారదప్రేరితులయి బ్రహ్మలోకంబున కరుగుటయు బ్రహ్మతోడ దేవేంద్రాదులు హరిని వెదకుటకు వేంకటాచలారోహణంబు సేయుటయు దశరథుండు వశిష్ఠయుక్తుండై వేంకటాద్రికి వచ్చుటయు పుష్కరిణీతీరంబున బ్రహ్మాదులు తపంబు సేయుటయు శ్రీవేంకటేశ్వరుండు విమానంబుతో బ్రహ్మాదులకు బ్రసన్నుండగుటయు స్వామిని బ్రహ్మాదులు వినుతించుటయు బ్రహ్మాదులకు హరి ప్రసన్నుండై భాషించుటయు దశరథుండు హరిని స్తోత్రంబు సేయుటయు శ్రీనివాసుండు దశరథునకు వరమిచ్చి యయోధ్యకు బనుపుటయు బ్రహ్మోత్సవ ప్రకారంబును కథలుంగల,

ద్వితీయాశ్వాసము - సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీవేంకటాచలమాహాత్మ్యము - తృతీయాశ్వాసము.

(చక్రరాజవిజయము.)

శ్రీకరనిర్జరమానివ । శీకరసద్భక్తబృంద చిత్తవిహారా । రాకేందువదన శుభకర ప్రాకటతరిగొండనృహరి పాపవిదారీ. సీ॥ ఓనూతమేము బ్రహ్మాద్యుపక్రమము సత్యాశ్చర్యముగ వింటిమిపుడు విష్ణు । చక్రంబు బహుచోర

సంఘంబులను నిగ్రహించనంటివి వారి నెట్లు ద్రుంచె । నారీతివివవేడుకై నది తెల్పు నీవనిన సూతుండు సంయములజూచి । మునులార వినుడియా ఘనచక్రమాహాత్మ్య మెఱిగిచెప్పుటకు నేనెంతవాడ । నైన జెప్పెదనొకకొంత యనుచు బల్కె । మరలనిట్లన చక్రంబు మాధవాజ్ఞ । దానుశిరసావహించి సంతసముతోడ । సరిగి ఘనరాజవేషంబు నపుడు దాల్చె. సీ॥ పటిమమీఱి సహస్రబాహుండై మకుటాద్రి రత్నభూషణములు రక్తవర్ణ । చేలంబులను దాల్చి కాలాగ్నిసదృశుడై దంష్ట్రాకరాళవక్త్రంబు మెఱయ । విపులరథంబెక్కి వివిధసాధనముల ధరియించి వెడలి గంధర్వగణముల । లఘుముద్గర పట్టసాద్యాయుధములు గైకొని తనవెంటను గూడి నడువ । కుముదుడను వాడు జ్వాలాముఖుండు సకల । సైన్యపంక్తులనడిపింప సామజాశ్వ । వారములతోడ ఘనరణభేరి మొఱయ । నిఖిలవాద్యరవంబులు నింగికెగయ. వ॥ ఇట్లనేకవైభవంబుల సంగరోన్ముఖుండై చక్రరాజశేఖరుండు శేషాచలంబు మొదలుకొని పూర్వసముద్ర పర్వతంబున నప్పర్వతంబుల నాక్రమించుకొని సకలసాధుల బాధించుచున్న చోరసమూహంబుల వెదకివెదకి కుటుంబములతోడ సంహరించి దేశబాధనివారించిన చక్రరాజ సాన్నిధ్యంబునకు వచ్చి తద్దేశవాసులైన సాధుజనులు వినుతించి యిట్లనిరి. తే॥ ఓమహారాజ యీభూమి కొక్కప్రభువు । లేనికతమున బహుసాధుమానవులను । జాలవేధించు చోరులజంపి నీవు । బ్రోచితివి మమ్ము నెల్లనో పుణ్యపురుష. క॥ ఎక్కడనుండియొ యిచటికి । మక్కువతో వచ్చి నీవు మాజీవనముల్ । దక్కించిన పుణ్యాత్ముడ । విక్కడనే నిల్చియుండు మెపుడు మహాత్మా. సీ॥ అనిపల్కు సుజనుల నాదరించుచు చక్రరాజు తద్భూమికి రాజునొకని వెదకి పట్టముగట్టి విప్రులు మొదలయిన మంచివారలను రక్షించుమనుచు । వానికి నియమించి శ్రీనివాసాద్రికి మనుజులు రాదగు మార్గములను । దగ నేరుపఱచి యాదారులయందు ధర్మాత్ములనుంచి మహాద్భుతముగ । సచట జయభేరి వేయించి యపుడు వెడలి । కరులు హయములు రథములు కాల్బలములు । మొనసి కొల్వగ వాద్యము ల్మ్రోయుచుండ । శౌర్యకార్య ధురీణుడై చక్రరాజు. సీ॥ సంతోషభరితుడై సరభసంబుగ మించి వివిధదుర్మార్గుల వెదకికొనుచు । బటిమ నాగ్నేయ దిగ్భాగంబునకు వచ్చి చోరుల వినరణభేరి సచట । మొరయించుచును మున్ను మూర్ఖులై విప్రుల బాధించుచున్నట్టి పాపమతుల । పైదాడి వెడలి యార్పులు సేయుగవారు వైశ్యాంకజులు గాన ధైర్యమొనగ । నాయుధంబులు పూని ఘోరాట్టహాస । కలితులయి నిల్చి

వించినంగరముసేయ । బూనిరుభయబలంబు లుప్పొంగియార్వ । ఘోరు
చుండిరియప్పుడద్భుతముగాను. క॥ జ్వాలాముఖకుముదాదులు। నాలోనవ
శాకియట్ట హాసముతోడన్ । గాలాంతకసన్నిభులై । యాలంబొనరించి
త్రుంచి రనురాంశజులన్. క॥ తక్కినయాదనుజాంశజు । లక్కడబడియున్న
శవములటుద్రొక్కుచుబో । నిక్కుచు జనిగంధర్వుల । గక్కనముననగొట్టి
రమితగదలఘుటకుశై. క॥ అప్పుడు గంధర్వజను। లుప్పరశస్త్రాస్త్రములను
ధరియించిచలం । బుప్పొంగరిపుబలముల । నొప్పుచుబడగూల్చి రధిక
రోషోద్ధతులై. వ॥ అప్పుడు హతశేషులయిన చోరులుతమదొరలకు దమ
బలంబులు పడినక్రమంబు జెప్పిన చోరప్రభువులు స్థలదుర్గ వనదుర్గంబుల
యందుండి త్రిపురంబులందున్న రాక్షసబలంబుక్రై వడి ననేక మాయలబ
న్నుచు విడివడియార్చుచు గరవాలశూలముద్గరబిండివాల పరశుపట్టసశర
చాపపరిఘాద్యనేక సాధనంబులుగొనివచ్చి గంధర్వబలంబులపై గవిసిన
గంధర్వులు నొక్కుమ్మడిజోరప్రభు సంఘములనెదిరించి నడచి యధికచి
త్రవిచిత్రంబుగా ఘోరయుద్ధంబు సేయుచుండిరప్పుడు భేరీప్రముఖరణవా
ద్యఘోషణంబులును గంధేభఘీంకారంబులును దురంగ హేషారవంబు
లును రథనేమిభీకరశబ్దంబులును దుములంబై దిక్కులువిక్కటిల్ల నప్పుడు
బయుబలంబులయందు నొండొరులశూలంబున గ్రుచ్చియు. ఖడ్గంబులనతి
కియుగదలనడచియు ముసలంబులనెత్తి నడినెత్తులదరగొట్టియు నివ్విధంబు
నపోరుచున్న ధరణీతలంబున రక్తంబుప్రవహించుచుండె నప్పుడుచోరనా
యకులువిజృంభించి గంధర్వులందఱు నానమయంబున జ్వాలాముఖుండగు
చక్రరాజేంద్రునకు నావృత్తాంతంబు చెప్పినవిని యతండు రోషభీషణాకా
రుండై త్రిపురాంతకుండైన కాలరుద్రునికైవడి నాగ్రహావగ్రుండై యే
నూఱుచేతుల నేనూఱు కార్ముకంబులుపూని తక్కిన యేనూఱుకరంబుల
జండకాండంబులు గ్రహించి ప్రత్యాలీఢపాదుండైనిలిచి దనుర్జ్యాఘోష
ణంబులుచేసి శత్రుసమూహంబులమీద ననేక ఘోరబాణవర్షంబులుగు
రియించినసలిగిదుయునిగియు నష్టంబులనయిపడినబలంబులవిడిచి చోరనా
యకులు మొనసనిల్వక పాఱిపోయి తమ తమ దుర్గస్థలంబులందుడాగిరంత.
ఆ॥ చలముపీకడకవుడు చక్రరాజేంద్రుడా। గ్నేయనామధేయసాయకంబు।
వింటగూర్చి వేగ విమతజనంబుపై । విడువదచ్చరంబు విపినములను. క॥
విడివడికాలిచిమునుతద । బడిడాగినవీరచోర వీరపఙ్క్తుల నెల్లన్ । వడయాక
బన్నముసేసిన రుద్రమియనన్యేశితత బొగలుచునుండెన్. వ॥ ఇవ్విధంబున

నిర్బీజంబుగా శత్రునాశంబుచేసి యమితవృష్టిగురియించి భూమిని శీతలత్వం
బునొందించి దర్మాఢ్యత్యుండనువాని నంపహిక రాజునుగాజేసి ధర్మస్థితి
బ్రజలబాలింపుమని నియమించి తదనంతరంబున. సీ॥ చతురంగబలములు
సందడించుచు గొల్వధీరుడై దక్షిణదిశకుమరలి । వనదుర్గములయందువరు
నగావదకుచు జిక్కనచోరుల మొక్కపఱిచి । వచ్చుచునుండగా నచ్చట
నుండిన సజ్జనులనెల్ల నాచక్రరాజు । నీక్షించితమపాలి యీశ్వరుండీతిడను
ధను రక్షింపవచ్చెననుచు । వారుముదమందుచుండగా ఘోరదలచి । లేచి
యపుడంకవంక పుళిందులనడు । వారుముగ్గుర బిడాలుడన్ వాడొకండు ।
చాలుకుండనియెడువాడు సరభసమున. వ॥ నానావిధంబులైనగదా కుంత
ముసలముద్గర శరచాపఖడ్గప్రముఖ సాధనంబులుగొని యనేకచోరబలంబు
లతోడ జక్రరాజున కెదురునడుచుచు దమలోదామిట్లనిరి సీ॥ ఈరీతిగామన
కెదిరించినిలిచిన యరులనేనేత్రుంతుననియెనొకడు । గంధేభములదురంగ
సమూహముల నెల్ల నవనిపై నేగూల్తు ననియెనొకడు । గములుగావచ్చిన
కాల్బలంబులనెల్ల మొనసినే నేత్రుంతుననియెనొకడు । ప్రబలరథం బెక్కి
ప్రభువుచందమున వచ్చినవాని మడియింతు ననియెనొకడు । కరులహయము
మితిలేనికాల్బలముల । రథముపైనుండి నిక్కడిరాజుతోడ । నిపుడునేనొ
క్కడన సమయింతుననుచు। మూఢుడై చాలుకుడుమించి మొనసపలికె. వ॥
ఇట్లుపంచమహాపాతకులైనయుంగవంగపుళింద బీడాలచాలుకులనియెడి దై
త్యాంశసంభవులు ప్రచండోదండబలంబున జక్రరాజుబలంబున కెదురునడి
చినజూచి హుంకరించి స్ఫులింగాక్షుండును బలాఢ్యక్షుండును జ్వాలాకే
శుండును గాలాంతకుండును రణఘ్నుండును జక్రరాజాను మతంబునగర
వాలశూలముద్గరభిండివాల కాండకోదండ ప్రముఖాయుధంబులు పూనిని
జబలంబుల బరబలంబులపై బురికొల్పుచునంత ప్రముఖులైన పంచమహా
పాతకులంజూచి యిట్లనియె. సీ॥ పాపాత్ములార పద్రాబ్రహ్మణోత్తములను
జెరిచియాచారము ల్బాపిచివారి । జీవనంబులనెల్లజెఱిచి యజ్ఞంబులుచెరిచి
ధర్మమునిట్లచెరిచినట్టి । మీకంతకాలంబె మెండొడ్డివచ్చె నింకెక్కడడా
గెదరిపుడుమింము । ఖండించిమీమేని కండలుకంక గృధ్రములకుసకలభూ
తంబులకును । బొసగనాహారములనిచ్చి భూసురులను । మేమురక్షింతుమిక
మీద మీబలంబు । సాగదెదిరించిరంమని శౌర్యమునగ । బలికివిడివడి
యుటవారిపై నగవిసి. వ॥ అతిభీషణాకారులై యస్త్రశస్త్రంబులనొప్పించిన
దలంగిపోక నంకవంకాది రాక్షసాంశసంభవులు ముసల గదాద్యాయుధం

బులుగొని స్ఫులింగాదులమీఁదబడి యతిఘోరయుద్ధంబుచేసిరందు స్ఫులింగాక్షుండంకుడను బరిమార్చె బలాఢ్యక్షుండు వంకుడను వానిం ద్రుంచె జ్వాలాకేశుండు పుళిందుడనువానివధించె గాలాంతకుండు బిడాలుండనెడి శూరుని ఖండించె రణఘ్నుండు చాలకుండను శాత్రవుని సంహరించెనివ్విధంబున దెగివడిన యంకాదుల బలంబులు విఱిగి పారి వనదుర్గంబులం డాఁగెనంత వారిభటులార్భటించుచు గ్రమ్మఱజక్ర రాజబలంబులపైఁ గవిసిన జక్రరాజానుమతంబున హయశిరుండు తదల్పంబులపై నర్ధచంద్రబాణప్రయోగంబుచేసి యాదటి నిరిండేసి ఖండంబులుగావించెనపుడు హతశేషులు వెఱచి మఱచిపోయి గుహారణ్యంబుల డాగిజూచినం జూచి చక్రరాజేంద్రుడు చిత్రబాణప్రయోగంబుచేసిన తద్బాణంబు గిరివనదుర్గస్థలంబుల డాగియున్నరిపుబలంబు జేసివచ్చెనంత దక్షిణభూమి నిష్కంటకంబయ్యెనప్పుడు దేవతలు చక్రరాజుశీర్షంబున గుసుమవర్షంబులై గురియించి యనేకప్రకారంబుల వినుతించియిట్లనిరి. సీ॥ చక్రరాజోత్తమ సకలపాపాత్ముల సమయించియిచ్చటసాధువులను। రక్షించితివి నీపరాక్రమంబింతని శేషాహిరాయైనను జెప్పగలడె। పరగశేషాద్రికి బశ్చిమోత్తరములజోరులు క్రూరులున్నారు నీవు। వారినిఖండించి వసుధామరాదిసజ్జనుల రక్షింపుమో చక్రరాజ। యనుచు బ్రార్థించి దేవతలనిరి నిట్లు। చక్రమచ్చోట శత్రుశేషమునునిలువ। కంత మొందింపగాజూచి సంతసించి। బ్రాహ్మణులువచ్చి యాచక్రరాజుగాంచి. సీ॥ వినుతించిపలికిరో విమలాత్మయీదేశమందు ధర్మాత్ముఁడైనట్టిరాజు। గలుగనికతనదుష్కర్ములై చోరులుబాధించుచుండిరి బ్రాహ్మణులను। నీవుమాపాలిటిదేవుడవైవచ్చి సకలపాపాత్ముల సంహరించి। మమ్ము రక్షించితిమ్మహిని బాలింపగా దగినట్టిరాజు నిద్దరను నిలుపు। మనుచువారెల్ల బ్రార్థింపనపుడుచక్ర। రాజుతద్ధారుణికిదగు రాజునొకని। నిలిపిధర్మంబుదప్పక నీవుజనుల। పాలనముసేయుమని చెప్పి బ్రాహ్మణులను. తే॥ గాంచియిట్లనె మీరుసత్కర్మనిష్ఠు। లగుచుసవనములొనరింపుడయ్యయనుచు। జెప్పగావారలందఱాశీర్వదించి। వీడుకొల్పగ నారాజవీరుడపుడు. వ॥ దక్షిణప్రాంత గహనంబుల మధ్యంబులయందు వేంకటాద్రికి జనులువచ్చుటకు మార్గంబులేర్పఱిచి యామార్గంబులందు సుజనులైనవారిని బాలింపుమని యచటిరాజునకు నియమించి తదనంతరంబున. సీ॥ అందుండిసకలసైన్యావళులగూడి జయభేరివేయించి దినంతసించి। పయనమై నైరృతిప్రాంతదేశములందు గదలిపోవుచును దుర్గస్థలముల। శోధించిశోధించి చోరుల

నెల్లనుబాధించిచంపుచుబశ్చిమమున। కరిగినుహోన్నతుండై నిజగంధర్వబలములతోనందు నిలిచినకదన। భేరివేయించి యప్పుడభేద్యవిపుల। విపిన దుర్గస్థలంబుల వెదకివెదకి। చోరులనుద్రుంపగా జోరశూరులలరి। చెదరి తమదొరకుఁ జెప్పగ వాని చెంతజేరి. క॥ మ్రొక్కుచునిట్లనిరధిపా। యొక్కఁడనుం డిరయుదళంబు లీప్రాంతములన్। గ్రిక్కిరిసి చోరవరులను। దక్కక ఖండించె వనగదట్టోష్టుండై. సీ॥ శివునిగూర్చి తపంబు జేసితానవరిచేఁ గూలనివరము గైకొనినవాడు। బహుచోరులనుగూడి పర్వతాగ్రములందు జేరి సాధు హింసించువాడు। బలమదోపేతుఁడై బాటసరులఁగొట్టి యమితవిత్తముగూర్చినట్టివాడు। కాలకింకరులనగా దగినకిరాతబలములచేబట్టి ప్రబలువాడు। వనములందు రిపుఘ్నుడనెడువాడుగన్న। కొడుకు వనకర్త యనువాడు క్రోధమునగ। నిక్కిపొంగుచు నక్షౌహిణీబలంబు। గూడవిడిపవచ్చి యాక్రోశమునగ. క॥ పలుకులుగొమ్ములు తుడుములు। బలముగ వాయించికొనుచు బఱివీరులసై। సులుకక పడిపోరుండని। సెలవియ్యగదబ్బలములు చెదరకగుమిరై. వ॥ తలంగగగదాకుంతల ముసలాద్యాయుధంబులుగొని చక్రరాజబలంబున కెదురునడచె నప్పుడనేక సాధనంబులుగొని చక్రరాజభటులు వనకర్తదళంబులపైఁ గవిసి యతిఘోరయుద్ధంబుచేసి యక్షౌహిణీకిరాతబలంబునతిత్వరితంబుగా సంహరించిరంత రక్తంబువెల్లివిరిసి యేఱులై పాఱుచున్నం జూచి వనకర్త క్రోధరక్తాక్షుండై నిజసేనాధిపతియైన జ్వాలాహితుండనువాని నీక్షించియిట్లనియె. సీ॥ అనహాయశూరులైనట్టి యక్షౌహిణీభటులనుజంపిరి పరభటులు। కావుననీవేగి కరవాలశూలాది సాధనంబులబారిజంపుమనుచు। దవదారమైన కానసకర్త చెప్పగానపుడు జ్వాలాహితుడాయుధముల। గైకొనియుష్ట్రికగట్టిన రథమెక్కి సరభసుడై వచ్చి చక్రరాజ। బలముపైబడగా బడబాముఖాఖ్యు। జూచి యాచక్రరాజు హాశూరవర్య। రయమునసునీవు పోయికిరాతవిభుని। దళపతినిగొట్టిగూల్పు మిద్ధరణియందు. క॥ సరిగానినీచజనముల। సరిగానెంచికొనిపోరహవ్యముగాదీ। పరగిమహాత్వరితముగా। బోరిగొనుమీ పాపమతుల బుణ్యాచరిత్రా. క॥ అనిచక్రరాజుపలుకగ। వినియొకబడబాముఖుండు విపులాయుధముల్। గొనియాజ్వాలాహితా। ఖ్యునిరథమునువిఱిచి వానిగూల్చు ధరిత్రిన్. ఆ॥ అపుడెవిష్ణుచక్రమను నామధేయంబు। గల్గుచక్రమెత్తు గహనకర్త। యనెడువానిమీద కనుపగానాచక్ర। మతనిశిరముదఱిగి యతనిగూల్చె. వ॥ ఇవ్విధంబున బడబానలంబు సముద్రోదకంబును ద్రావినచం

దంబుగ గాననకర్ణసముద్యంబును జక్రరాజశస్త్రసంఘాతంబునంహ
రించె దద్భూమినిష్కంటకంబై ప్రకాశించెనప్పుడు చక్రరాజేంద్రుడరణం
కంటకవృక్షంబులనరికించి సకలభక్తజనంబులు శేషాచలంబునకు వచ్చుటకు
దగిన మార్గంబుల నేర్పరించి తన్మార్గప్రాంతంబుల బుణ్యాత్ములయిన
జనంబులనునిచి తజ్జనంబుల బాలింపదగినరాజునకు బట్టంబుగట్టి ధర్మపరి
పాలనంబుసేయుమని నియమించి తదనంతరంబున. సీ॥ చక్రరాజేంద్రుడు
జయభేరి వేయించి చతురంగబలములు జతనుగొలువ। ధీరుడై వాయవ్య
దిశనుండు చోరుల నమయించుచునువచ్చి శౌర్యమెసగ। గంకణరాక్షస
గాఢాంధకారంబుగట్టమైనట్టి యుత్తరపుదిశకు। నప్పుడేమరలి సహస్రార్క
కిరణములకరణి దీర్ఘసహస్రకరములమరు। చుండ రెండవచండమార్తాం
డుడనగ। నొప్పుచును వేంకటాద్రికి నుత్తరముగ। నుండుకొండలనడుమ మ
హోగ్రుడగుచు। వరభసంబుగనిల్చె నాచక్రరాజు. వ॥ అప్పుడాచక్రరాజునీ
క్షించిభీతినొందికొండలురాక్షసులుతమదొరయయినభేరుండుని చెంతజేరియి
ట్లనిరి. సీ॥ చండప్రతాపభేయుండప్రభుస్వామి వినుమద్భుతంబుగా వీరుడొక
డు। చతురంగబలములజతగూడియున్నాడు కాలాగ్నిరుద్రులబోలినాడు।
ఖ్యాతిగానొకవేయుచేతులు గలవాడు ఘనరక్త చేతముల్ గట్టినాడు। హార
కిరీటకేయూరముల్ ధరియించి యొక్కున తేరుపై నెక్కినాడు। మించిభానుని
గతిబ్రకాశించినాడు। నాడుభయదాంగుడగుచునున్నాడటంచు। జెప్పగావిని
భేరుండుడప్పుడటకు। రక్కసులతోడజనిమహారౌద్రమెసగ. క॥ ఆచక్రరా
జనుగొని। యాచోటికిదాన రాజనుటెండుం। డేచినకింకలుమించిని।
శాచరులజూచివలికె శౌర్యోద్ధతులై. శా॥ ఓరక్షోవరులార చూచితిరె వీడు
త్స్వాతియైమించిన। న్నారూఢాహవమందు గెల్పుటకునేడా సన్నుడైవచ్చి
నా। డీరాజుం బరిమార్చి రావణున కేనిష్టంబుగావించినా। భేరుండాఖ్యను
ధారుణీతలమున్ జెంపొందగాజేసెదన్. వ॥ అనిప్రతాపంబులువలికినిజచ
తురంగబలంబులచక్రరాజు చతురంగబలములపై బురికొల్పెనప్పుడు చక్ర
రాజబలంబులు ఘోరంబుగరణభేరి వేయించి యట్టహాసంబునట్టిట్టుచెదర
కముట్టిపడుచు గొట్టవచ్చిన భేరుండబలంబుపైగవిసి తొడిబడకవిడివడికదువ
డిగయ్యంబుజేయుచు కరవాలశూలకుంతముసల భిండివాలపరశుతోమరప
ట్టిసపరిఘాద్యనేకదివ్యాయుధపాణులై యొండొరులనఱుకుచు బాయుచుడా
యుచుదఱుముచునుఱుముచు హుంకరించుచు బింకంబులుపలుకుచుగొట్టు
చుదిట్టుచు బెదవులుగఱచుచు మీనంబులువడివెలుచుగొలుగీటింపుచుజం

డ్లుగొఱుకుచు కన్నులు బిక్కరించుచుగొక్కరించుచు దిక్కరించుచుగక్కసిం
చుచునొండొరులసగ్గించుచుదగ్గించుచునార్భటించుచు గిలారింపుచునిట్లనేక
ప్రకారంబుల దక్షిణోత్తరసముద్రంబులభంగి బొంగిపొరిమీరితొడలుమెద
లునగరంబులునురంబులునుసరంబులుశిరంబులును నడుములు దెగిపడినవా
రును మొఱపెట్టువారునుబొరలువారును ప్రాణంబులువిడిచినవారును విడవ
జాలకయేడ్చు వారునుగలిగి రణక్షోణిపూచినమోదుగు చందంబున దోచు
చుండెనప్పుడురక్తప్రవాహంబువెల్లివిరిసి భోరనిపాఱుచుండెనందు దెగిపడి
నకరంబులుమీనంబులుపదంబులుగర్కటంబులుమిగిలిపడినతలపుఱ్ఱెలుకమ
ఠంబులుచెదరిపడినచర్మఖండంబులు శైకంబులుకూలిన గజతురంగంబులు
దీవులుభగ్నంబులైపడినచామరంబులుజలపక్షులు శ్వేతచ్ఛత్రంబులుడిండీర
ఖండంబులుతునిగిపడిరక్తంబులో దేలుచున్న శిరోజాలంబులు శైవాలంబులు
గాగనొప్పుచున్నరక్త ప్రవాహంబునుగాక గృధ్రాదిఖగంబులావరించియు
న్నజూచి యనేకభూతభేతాళపిశాచరంబులు చక్రరాజుచేసిన సమారాధనం
బునకురంజు రండనియొండొరులంబురికొల్పుకొనిపోయితద్రణభూమినీక్షించి
సంతసించిదమలోదామిట్లనిరి. సీ॥ చక్రరాజేంద్రుడిందిరక్రియంబునసమా
రాధనమొనరించెరారో యనుచు। బిల్చుచుగండలుం బ్రేవులుమొదటితో
భుజియించుచుండెడిభూతములును। పలుమాఱురక్తంబుతెలపుఱ్ఱెలనుముం
చిహాంచినానముసేయు భూతములను। గడువులునివురుచుగఱ్ఱున ద్రేవుచు
బొరలియాడుచునుండుభూతములును। గలిగిరణభూమియద్భుతక్రమముగా
ను। విపులమైయుండు నప్పుడువిష్ణుచక్ర। రాజుభేరుండుజూచి యాగ్రహము
జేసె। నప్పుడాగ్రహోదగ్రుడనఘుడుమించి. వ॥ క్రమ్మఱయుద్ధసన్నద్ధుం
డై యెదిరించిహతశేషబలంబుతో వచ్చినంజూచి చక్రరాజేంద్రుడు గను
బొమలుముడివెట్టి కన్నుల విస్ఫులింగంబులుచెదర భేరుండునిజూచి హుంక
రించె నప్పుడాహుంకారధ్వనికి ధరణికంపించెనా సమయంబున. సీ॥ ఆకా
శమగలెదిగంతముల్ గ్రుంగెను ఘనశైలములు గడగడవడంకె। భువనయం
త్రములగతుల్ దప్పె ఘోరాకారులైన దైత్యులగుండె లదరసాగె। బ్రహ్మాం
డభాండంబు వగిలినయట్లుండె విపరీతవాయువుల్ విసరసాగె। నప్పుడు చ
క్రమహారాజు పావకుడనుదానిబుట్టించి యరులపైకి। బంపెదత్పావకుడు
శత్రుబలముమీద। నతిరయంబున వహ్నిసహస్రమేసె। నపుడు మేను
లుమండుచును నసురవరులు। తాముతమలోన పోరాడిధరనుబడిరి. గీ॥ చ
క్రరాజావిధముజూచి జాలినొంది। యిది యధర్మముగను కనిపీకమును।

మించనియ్యకయు సంహరించుమనిన । పావకుడు దానిమరలించి ప్రజ్వలిం
చెయ. క॥ దనుజులపైపెంపొందక । మునువిడువగ నదియువారి ముక్కుల
చెవులన్ । మునుకొని తత్తిగినరోమము । పెనగొనభేరుండుడవుడు భీకరవృ
త్తిన్. సీ॥ పావకుండను వానిపై బడవచ్చిన నప్పావకుడు మారుతాస్త్ర
మేసె । మూడుయోజనముల మొనయుదేహముతోడ నమరవైరుండు న
య్యనిలశరము । గొనిపోయి వెంకటకుధరంబుచుట్టు ముమ్మారుగా ద్రిప్పిం
చిమహినివేసె । గుల్ఫియున్నటువంటి కూష్మాండమనపైబడిన కైవడిరా
క్షసుడును[illegible]గి । పోయెనాచక్ర మాబలంబులను ద్రుంచి । పైచనట దేవతలు
పుష్పవర్షములను । చక్రరాజశిరంబుపై జాలనించి । వచ్చియాచక్రరాజు
నుమెచ్చియనిరి. గీ॥ చక్రరాజనీవు సకలదుర్మార్గుల । సంహరించిసాధుజ
నులనెల్ల । బ్రోచినందువలన బురుషోత్తమస్వామి । సంతసించె నింకశాంతి
బొందు. వ॥ మహాత్మా నీప్రభావంబుపొగడ బ్రహ్మాదులకుశక్యంబుగాదు
కావున దుష్టులనిగ్రహించి శిష్టసంరక్షణంబు చేసితివింక గదన సన్నాహం
బుజాలించి శాంతిబొంది శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధానంబున కరుగుమ
నిచెప్పి దేవతలుచనిరంత చక్రరాజయుద్ధంబునబడిన చతురంగ బలంబుల
నిజయోగ ప్రభావంబున గ్రమ్మఱజీవితులంజేసి కరుణాకటాక్ష వీక్షణామృ
తబిందు సందోహంబుల వారియందు జింతించిన వారు శాంతిబొంది పూ
ర్వప్రకారంబున జక్రరాజునను వర్ణించి కొలిచియుండిరప్పుడుత్తరదిగ్భా
గంబునందు శ్రీవేంకటాద్రికి భక్తులురాదగినమార్గంబులేర్పరించి తన్మా
ర్గంబులయందు బుణ్యాత్ములైన జనుల నిలిపి వారల సంరక్షించుటకు సం
దొక్కని రాజుచేసి శ్రీవేంకటాద్రికివచ్చు భక్తజనుల నాదరించుచుండు
మని నియమించి యీశానదిగ్భాగంబునజిక్కి చెదరియున్నచోరులనిర్జిం
చియున్నదిక్కులయందు నిష్కంటకంబులజేసి దేశంబుల శాంతి బొందించి
క్రమ్మఱ సకలంబులతోడ శ్రీవేంకటాద్రికివచ్చి స్వస్వరూపంబున నంతర్వి
మానంబులో బ్రవేసించి హరిదక్షిణకరంబునందు నిలిచియుండె నిట్లు దేశం
బులు సురక్షితంబులైననుక స్వామికి మహోత్సవంబులు సాగుచుండెన
నిచెప్పిన సూతుంజూచి క్రమ్మఱ శౌనకాదు లిట్లనిరి. సీ॥ శ్రీనివాసస్వామి
చిత్రచారిత్రము ల్సంలలితకర్ణరసాయనములు । గనుక మేమెంత విన్నను
దృప్తిలేదు శ్రీవేంకటేశ్వరుడిట్ల వెలసిసేవ । గిరిమీదనుండియే క్రియలం
దునడిపించె నెవ్వరెవ్వరికి నేమేమియొసగె । తెలియగా కృతయుగత్రేతా
యుగ ద్వాపరముల యందంతటనే క్రమముగాదె । తెలగి వర్తించుచుం

డును కలియుగమున । నేవిధంబులనుండు నాయీశ్వరుండు । నల్పుచుండి
నచరితము ల్సమ్మతముగ । దెలుపవే సూతసత్పూతధీసమేత. మత్తకోకిల॥
అనిముదంబున శౌనకాది మహామహర్షీశ్వరు లందఱున్ । వనజనేత్రుచరి
త్రముల్వినువాంఛతోడనుబ్రశ్నచే । సినవినీతుడు సూతుడిట్లను శ్రీరమేశు
దలంచుచున్ । వినుడుసంయములార చెప్పెద వేంకటేశవినోదముల్. పం
చచామరము॥ వరావరస్వరూపుడైన పంకజాక్షుడాద్యుడై । యరాతివీరు
లన్వధించి యద్భుతక్రమంబుగాన్ । సురేంద్రవరాని ముఖ్యులెల్ల జోద్య
మందిచూడగాన్ । ధరామరాదిభక్తులన్ ముదంబుమీఱబ్రోచుచున్.
ఉ॥ భూతలమందునిల్చి పరిపూర్ణుడు తానగుచుండియున్ జన । ప్రాత
ముచూడ శేషగిరి వారుడ సంగగజంబులందు ప్ర । ఖ్యాతినిబొంది భక్త
జనులందఱుగొల్వగ వారికెల్ల స । ప్రీతివరంబులిచ్చి బహుదిట్టుగనుండుర
మాసమేతుడై. సీ॥ ఆవెంకటేశ్వరు డయుదుగాగలి యుగంబున ఘనవరా
నము ద్రనుధరించి । యచట సర్వావిగ్రహంబు కైవడిగాను గర్మనేత్రము
లకు గానవచ్చు । భక్తులతోనైన బ్రత్యక్షమును మాటలాడడు స్వప్నం
బులందుడగిన । మాటలొప్పగ జెప్పు[illegible]తి [illegible]దేశనువేళ కవ్వలజానుగు
మాయావియగుచు । మానవులకెల్ల దనయందుమరులుగలుగ । జేసివారల
విత్తమార్జించుకొఱకు । వారికొక భీతిబుట్టించి వారిచేత । యాకలొప్పిం
చికొని వారిబ్రోచునవల. క॥ మోహముగోరుచు దేవా । పేదనుమదికోరి
విడిచిపెట్టుచుదనునే । వీక్షించుభక్తజనులకు । సాక్షాత్కారముగ జూపు
నస్వగ్రహమ్మున్. సీ॥ వైకుంఠమునసుండి వచ్చియున్నవిమాన మెక్కనగా
వారికొక్కవేళ । దగజూపునప్పు డంతర్ధానమొందించు నానంద నిలయం
బునందునిలిచి । మొనసియున్నటువలె జనులకుగనుపించునంతర్విమానంబు
నందేయుండు । నావిమానము దేవతావళులకుజూపు దీపించునరులకు జూ
పకుండు । కాసగమనుజులచే బాహ్యపూజలందు । గుప్తముగ దేవపూజ
గైకొనుచునుండు । నర్థులుతను జేరికోరినవరములిచ్చి । మహిమముల జూపు
చుండు రమావిభుండు. గీ॥ అల్పదానమైన నధికంబుగాజూచి । స్వల్పపూ
జనైన సంతసించి । పుణ్యమోక్షముల[illegible]ందించుభక్తుల । నెన్నవశమె
వేంకటేశమహిమ. క॥ ఘనవేంకటగిరి [illegible]హాం । బును దలపుచువచ్చి
ప్రొక్కుపుణ్యాత్ములకున్ । మనముల[illegible]గ గనిపించుచు । నెనసినదయతో
డవరములిచ్చుచు నుండున్. సీ॥ అప్రాకృతుండు దానైప్రాకృతిసిరీతి దేశ
ప్రజలవెంట దిరిగితిరిగి । తనమీద మోహంబు జనియింపగాజేసి ప్రేమ

జూపుచు వారిబిలిచిపిలిచి । నభయభయంబులతోడ వాఁగొండలిప్పుడు వీఁ
పొమ్ములు ముదుపులు దెమ్మటంచు । బలుకుచు వారివెంబడినంటి ముల్లె
లుదెప్పించుకొను చనుధీరుఁడగుచు । వారప్పుడువచ్చిసకలోత్సవములు వెంక
టాద్రిమీఁదను జడిపింతు రాధ్యులగుచు । నవుడు వారినిమెచ్చి భాగ్యంబు
లిచ్చి । మరల బంచుచునుండు నమ్మహాగురుఁడు. తే॥ అట్టి యుత్సవకా
లంబులందు సకల । నిర్జరులువచ్చి పుష్కరిణీజలమున । స్నానములుచేసి
వేంకటేశ్వరునఖిల । పుష్పములబూజసేతు రద్భుతముగాను. ఆ॥ సారది
భక్ష్యభోజ్య చోష్యలేహ్యాదులంబు । లర్పణంబుసేయ నేర్పుమీఱ । నా
రగించునవ క నను గనిపింప । నిత్యాదాక్రమంబు నీశ్వరుండు. తే॥ మాని
తంబగు మాయావిధానమునందు । దాను నిజరూపమునమండిధరనుగృతక ।
కాంచనానందనిలయ మందంచితముగ । ఘనశిలావిగ్రహమురీతిగానుపించు.
సీ॥ స్వల్పదానమునకె సంతుష్టుఁడయి వారి కాయురారోగ్య భాగ్యాది
వివిధ । వరములనిచ్చుచు వారిసరక్షించు నతి నీచజాతివారైనగాని । భక్తి
తో శరణనిపర్వతంబునుజూచి నిలిచి మ్రొక్కినమన్నించిబ్రోచు । కర్మా
ధికారులుగాని రౌజాషి ద్విజశూద్రులకును భక్తి సుస్థిరముగ । వేంకటేశుని
చరణారవిందయుగళి । యందు విస్తారముగ బట్టుసందువలన । మాధభ
క్తుల గలియుగమున విశేష । కరుణతో బ్రోచుచుండు వేంకటవిభుండు.
క॥ సాధువు కలియుగమిలపయి । సాధువులంగనలుశూద్రజనతతిగనుకన్ ।
బోధమసంబున దానికి । మాధవుడొడగూర్చి బ్రోచుమచ్చికమీఱన్. క॥
కావున గలియుగమున యం । దీవిధమునైన వెంకటేశ్వరుచెంతన్ । భూ
వలయమున జనింపను । దేవతలెరుదురు సుధీయుతులగుచున్. వ॥ కృ
తత్రేతాద్వాపర బులయందు బెక్కువేలయేండ్లు తిపంబులు చేసనవారి
బ్రసన్నుండగుట దుర్లభంబుగాన గలియుగంబున ముహూర్తమాత్రంబు
నిశ్చలుండయి ధ్యానించిన శ్రీస్వామి సులభంబుగా బ్రసన్నుండగుచుండు
నటుగనుక గలియుగంబు త్తమంబని ద్వీపాంతరముల నుండు వారును న
కలదేశవాసులును గలియుగంబున బ్రకాశమానుండయిన దేవుండు లేడు
పుష్కరిణీతీర్థ సమానంబయిన తీర్థంబులేదది సత్యంబు కృతయుగాది
మూడుయుగంబుల వెంకటాద్రి కనకమయంబుగానుండి గలియుగంబున
శిలామయంబుగా జనులకు గనుపించుచుండు దద్గిరియందు వసించియున్న
శ్రీనివాసస్వామి లీలావినోదవిహారంబుల నంతంబులై యుండుం గావున
మీకు సంక్షేపంబుగా జెప్పితి నట్టివెంకటాద్రియందు నిలిచి యాచార్యన

మాశ్రయంబు గలిగి విష్ణుభక్తులైన వైష్ణవులఁజూచి వైమానికులు సంత
సించుచుండుదు రన్యమతస్థులయినను శ్రీవేంకటేశ్వరునియందు భక్తినల్పు
చుండు దురట్టివారును గృతార్థులగుదురు కలియుగంబునందు జనులతి
శయ విత్తార్జనపరులై యనేకదుర్గుణంబుల నాశ్రయింతురుగాని వారిని
నిశ్చలులై యేకాగ్రచిత్తంబున ధ్యానింపజాలరు ధ్యానించిరేని శ్రీనివా
సుండు ముక్తి కరతలామలకంబుగా జూపుచుండు నంతటికి వైష్ణవధర్మం
బుత్తమంబని చెప్పిన సూతుంజూచి శౌనకాదు లిట్లనిరి ఉ॥ ఖ్యాతిగ శ్రీని
వాసుడతిగౌరవమొప్పగ వేంకటాద్రిపై । భూతలవాసులన్ గృపనుబ్రో

(వైష్ణవధర్మములు.)

చిన సత్కథవింటిమిందుచే । మాతరము ల్ఫలించినవి మంచిదివైష్ణవధర్మ
మంటివో । సూతతదీయ ధర్మములజొప్పడజెప్పుము నమ్మతంబుగన్. మ॥
అనినన్ సూతుడునమస్కరించి మునివర్యాళిన్ విలోకించి యి । ట్లనియెన్
ధాత్రినికుద్ధఘోణి ఘనదంష్ట్రాగ్రంబుతో నెత్తితె । చ్చినమీఁదన్ ధర
ణీసమేతుఁడగుచున్ శేషాద్రియందుండఁగా । నానరందట్టికటిమాచి భూమి
యపు డత్యుత్సాహముప్పొంగగన్. తే॥ ఇట్టులనియెను గిటిరూపయూ
శ్వరేశ । నిర్మలములైన వైష్ణవధర్మములను । జెప్పుమన్నను భూమినీక్షించి
యజ్ఞ । పోత్రియిట్లనిపల్కె సంపూర్ణదయను. సీ॥ వైష్ణవధర్మము ల్వేరు
వగానన్నియు జెప్పవేనిపుడు సంక్షేపముగను । జెప్పెదనట్లన్న శ్రీవైష్ణవా
చార ధర్మంబులలిగోవ్యతరములరయ । విశ్వాసహృదయులై వినినవారికి
బర గతులుసిద్ధించు నిష్కర్షగాను । గురుడెధర్మంబు సద్గురుడె పరమగతి ।
గురుడాత్మయని నమ్మినవారి । భూరిదురితమునశియించి పోవుగనుక ।
నేవిధమునను గురుమర్మమెఱిగి । భక్తినలుపగాదగువారు వైష్ణవులటంచు ।
జెప్పదగియుండు లోకప్రసిద్ధిగాను. తే॥ ఎన్నిపాపము లొనరించి యున్న
గాని । సద్గురునిజేరి శరణన్నసమయమందె । భూరిదురితము నశియించిపో
వుగురుని । శిష్యుడే పాపమూవల జేయరాదు. వ॥ అదెట్లనిన గురుకటా
క్షంబులేకయున్నప్పుడు తెలియకచేసిన పాపంబులను గురుండు పరిహారం
బుచేయనేర్పు నాచార్యానుగ్రహంబు గలిగినవెనుక దెలిసితెలిసి చేసిన
పాపంబుల గురుండు నిగ్రహింపలేదుగావున తత్పాపంబులు గురునిబొందు
నని తెలిసి బుద్ధిమంతులైనవారు పాపభీతులై యుండవలయు సాక్షాద్విష్ణు
డగురుండని తెలియవలయు మనుష్యమాత్రుండని చూచిరేని సుత్తమగతి
సిద్ధింపనేరదు సంసారసముద్రంబులో దిగబడిపోవుచున్న సమయంబున సు

త్రమశాస్త్రధర్మంబను హస్తంబునబట్టి వాసిలేవనత్తి మోక్షమార్గంబనే
తీరంబుననిలిపి తనకుపకారంబుచేసిన గురునికి దాను బాపంబుసేయకుండు
టయు ప్రత్యుపకారంబగుచుండు నాచార్యు లెట్టివారనిన జెప్పెదవినుమని
వరాహస్వామి భూదేవినించి మఱియునిట్లనియె. సీ॥ న్యాయమార్గము
నందె నడవడిగలవారలెలమి ధర్మాధర్మమెఱుగువారు। పుణ్యసత్కర్మ త
పోనిష్ఠులగువార లతిశాంతహృదయు లౌనట్టివారు। మదియందహంకార
మమకారదంభ దర్పాదిదుర్గుణముల నడచువారు। ప్రారబ్ధ కలితాఘ
ఘోర సంసారదావానల కీలలకళుకువారు। నవని నిందాస్తుతులకు మా
నావమానములకు దగ్గక హెచ్చక భూతదయయు। ముఖ్యగుణమును
హృద్భావమునుబరోప। కారమును గల్గుగురువులే ఘనులటంద్రు. సీ॥ అ
ట్టియాచార్యులకనుగుణులగుశిష్యు లెట్టివారనిన నీవింకవినుము। విశ్వాస
మునుభక్తివినయంబుశాంతియుగమనీయనుగుణముగలుగువారు। సకలమం
త్రాంతర సాధనాంతరములయందు బరాఙ్ముఖులైనవారు। సర్వకాలంబు
లాచార్యులపాదంబు లందుంచి నిశ్చలులైనవారు। ననిశమును బాపభీతు
లయినట్టివారు। గురుశిష్యులేహరియని నమ్మికొనినవార। మాయలనువీడికు
శ్రూషసేయువారు। ధరను సచ్ఛిష్యులను చెప్పదగినవారు. వ॥ ఎవ్వరేని
యుముముక్షులయినవారి కజ్ఞానంబను సంసారబీజంబు నశింపవలెనది నశిం
చినను అహంకార మమకారాదులు విడువవు అవి వీడినను దేహాభిమా
నంబువదలదు అదివదలినను స్వస్వరూపజ్ఞానంబుపుట్టదు అదిపుట్టినను అ
యిశ్వర్యభోగాపేక్ష మానదు అదిమానినను అర్థకామాది రాగద్వేషాదు
లువీడవు అవివీడినను పారతంత్ర్యప్రకారంబు గలుగనేరదు అదికలిగినను
శ్రీవైష్ణవత్వంబుచేకూఱదు అదిచేకూఱినను సాత్త్వికపరిగ్రహుండు గాడు
సాత్త్విక పరిగ్రహుండైనను భాగవతపరిగ్రహుండు గాడు భాగవతపరిగ్ర
హుండైనను అనన్యార్హ ప్రయోజకుండుగా డనన్యార్థ ప్రయోజకుడై
నను అనన్యార్హ శేషభూతుడుగాడు అనన్యార్హ శేషభూతుడైనను అ
నన్యార్హ శరణుండుకాడు అనన్యార్హ శరణుండయినను అధికారపురు
షుండుగాడు అధికారపురుషుండయినను సత్పాత్రుడరి కధికారియగును. సీ॥
అట్టిశిష్యుల కాచార్యులుపదేశమిచ్చి రక్షించురీతెట్టులనిన। శ్రీవైష్ణవా
చార చిహ్నానుకరణంబుగా నుపదేశించి కరుణబెంచి। యష్టాక్షరీమంత్ర
మతిశయంబంత కన్నను మంత్రమెందు లేదనుచుజెప్పి। నారాయణుడె మ
హోన్నతుడతని నియమించినట్టి దేవుండు లేడనుచు బలికి। పట్టుగాద్వయ

చరమప్రపత్తిభక్తినిష్ఠలనుజెప్పి హరినిధ్యానించువిధము। జెప్పి యుప్పుభర
న్యాసచిత్సుఖంబు। నందుబొందింతు రాచార్యులైనవారు॥ సీ॥ చక్ర
గానాచార్యసంశ్రయణంబైనవెనుక గామాదుల విడిచిపెట్టి। తలపులో
నెపుడహంకారమమతలులేక విజనస్థలములందు విమలులగుచు। మిత
భోజనంబును మిత సుషుప్తియుమిత సంభాషణంబు లాచార్యభక్తి। య
తిశాంతము పరిగ్రహంబు నారాయణ విగ్రహధ్యాన వివేకగుణము। ల
భ్యసింపంగమానసం బమలమగుచు। నిలుచుహరి యందెమదియిట్లునిల
చెనేని। యున్నతంబగు విష్ణుసాయుజ్యపదవి। నొందుదురు వైష్ణవ శ్రే
ష్ఠులుర్వియందు॥ తే॥ వేంకటేశుడనగునాకు వేడ్క మీఱ। వివిధపరి
చర్య లొనరించి విశ్వసించి। చెలగియాచార్యశుశ్రూషచే యునట్టి। ని
ర్మల శ్రద్ధవైష్ణవధర్మమతివ॥ సీ॥ వరగురువుల గన్నశస్త్రభూషణముల బ్రీతి
నెట్టింప నర్చించువారు। నాసక్తితో దదీయారాధనంబులు దంచితంబు
గ నడిపించువారు। దేశికశ్రీపాద తీర్థప్రసాదముల్ హెచ్చుగా నెంచిగ్ర
హించువారు। పట్టయిన శేషత్వపారతంత్ర్యంబు జీవాత్మధర్మములనియల
రువారు। తగనితామస రాజసద్వయమునడచి। యొనరసాత్త్వికనిష్ఠులై
యుంతువారు। శాంతియును భూతదయయును సత్యవాక్య। ములును
గలవారు వైష్ణవుల్గొనరచూడ॥ వ॥ అనిన విని భూదేవి వైష్ణవధర్మంబున
కు సంతసించి జ్ఞానభక్తివైరాగ్యంబులు గలవారు కర్మంబు లనేక్రమం
బున నాచరింపవలయు ననినవరాహ స్వామియిట్లనియె॥ సీ॥ భూసురవి
జ్ఞాన భక్తివైరాగ్యము ల్గలిగన వారునుగర్మములను। విడువగాదగదదివే
దోక్తమార్గంబు గానసల్పందగు కర్మములను। స్నానసంధ్యా దులుశ్రవ
ణముల్నిజశక్తి కొలది సల్పందగు కోర్కి విడిచి। హరికర్పితంబని యాచ
రించిన జాలసంతుష్టుడగునదె సత్ఫలంబు। గనుకవిప్రులు వేదమార్గక్రమ
మున। జన్నములు చేసి రేనియీశ్వరుడుమెచ్చి। యిష్టఫలముల దావా
రికిచ్చుచుండు। నందుచేయజ్ఞములు చేతురార్యులెల్ల॥ వ॥ ఇవ్విధంబున
మదాజ్ఞాధారులై నిష్కామసత్కర్మంబు నాచరింప వలయు నట్లాచరింపక
మదాజ్ఞోల్లంఘనంబు చేసినవారు దోషయుక్తు లగుదురు గావున సద్బ్రా
హ్మణులు యజనాది షట్కర్మంబులు నాచరింపుచు రందు గొందఱు
బ్రహ్మచారి గృహస్థ వానప్రస్థ ధర్మంబు లాచరించి తత్వజ్ఞులై సన్యసించి
కర్మముక్తులైన ప్రణవోచ్చారణంబు సేయుచు నివ్విధంబున సన్యాసవిధి
గొన్నియబ్దంబు లాచరించి పూర్ణజ్ఞానోదయంబైన పిమ్మట విధివత్తుగా
దండ కమండలువులు విడిచి యవధూతాశ్రమం బంగీకరించి శీతోష్ణ
సుఖదుఃఖాది ద్వంద్వాతీతుండై సచ్చిదానంద నిత్యపరిపూర్ణ బ్రహ్మోను

సంధానంబు జేయుచుండ నలయు నట్లచేసిన వారు బ్రహ్మ సాయుజ్యంబు
నొందుదురని చెప్పి వరాహస్వామి మఱియు నిట్లనియె॥ సీ॥ వెలది బ్రహ్మంబు
రెండువిధములై యుండు బరాపరములనం బ్రబలునందు। బరమక్షరంబవర

జీవబ్రహ్మ ప్రశంస.

మక్షరంబీక్షరంబు జీవుండక్షరంబు విమల। కూటస్థుడనబడు బొటింప బరమా
త్ముడతడె పరమేశ్వరుండతడె గురుడు। పురుషోత్తముడు సర్వపూర్ణుడా బ్రహ్మాంశ
జుండనదగిన జీవుండవిద్య। నట్టి పరిమితిలేని దేహంబులందు। జొచ్చి వెడలుచు
బహుమోహశోక వార్ధు। లందుమునుగుచు దేలుచునహము బెంచి। భూరి
కర్మములొనరించి పుట్టుగిట్టు॥ వ॥ అట్టిజీవుం డవిద్యోపాధిచేత బిన్నుండగు
ననేక దేహంబు లెత్తుచుండునందుగొన్ని దేహంబులందుండి మిక్కిలి పాప
కర్మంబు చేసియధోగతులం బడుచుండు మిక్కిలి నిష్కామపుణ్య కర్మంబులు
చేసయూర్ధ్వగతిబొందు బుణ్యపాపమిశ్రకర్మంబులు చేసి సుఖదుఃఖంబులను
భవించుచు మర్త్యలోకంబున బుట్టుచు గిట్టుచునుండునందు గొందఱు కా
మభోగాసక్తులై మరియును॥ ఉ॥ కామముచే గ్రతుప్రముఖ కర్మములొప్పగ
నాచరించి సు। త్రామపురాదిలోకముల దక్క కచేరి సుఖంబులొందియం। దేమ
ఱియున్న బుణ్యతతు లెప్పుడు నాశము నొందునప్పుడే। భూమిని బుట్టి క్రమ్మఱి
నుఖోవృచు వచ్చుచునుందు రెప్పుడున్॥ వ॥ అందుగొందఱు యోగాభ్యాసని
ష్ఠులై సత్పదంబు నొందుదురనినవిని భూదేవియిట్లనియె॥ తే॥ ఘనతరము
లయిన యోగప్రకారములను। దేవ సత్కృపతో నాకు దెలుపవలయు। ననుచు
బ్రార్థింప ముదమంది యావరాహ। దేవుడిట్లనె నా భూమిదేవికపుడు॥

అష్టాంగయోగము.

వ. యోగమార్గక్రమం బెట్లనిన గురూపదేశక్రమంబుగా యమనియమా
సన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యానధారణ సమాధులనియెడి యష్టాం
గయోగింబులభ్యసింపవలయునందు యమం బెట్టిదనిన॥ సీ॥ జగతియహిం
సయు సత్యమస్తేయంబు బ్రహ్మచర్యంబార్జవంబు క్షమయు। నతిశయధృతి
మితాహారముల్ శౌచంబు నీపదియమముల వెంటననిన। సకలజీవులకు క్లే
శంబుపుట్టింపకున్నట్టి చందమహింస యనగబరగు। నవనినందఱికిష్టుడై ద
బ్బరాడకున్నట్టిచందము సత్యమన్నధనము। కోరిమాయల బన్నిగైకొన
దలంప। కుండుట స్తేయ మనబడునొరులసతుల। మాతృభావనగా జూచు
మతము బ్రహ్మ। చర్యమన నొప్పుచుండునో సరసిజాక్షి॥ గీ॥ సాధదయభూ
తమైత్రియార్జవమనంగ। నకుటిలత్వమగుక్షమయనగనొప్పు। ధృతియ
నగధైర్యమనదగు మితపుభుక్తి। యనగమితభోజనము శౌచమనగశుద్ధి॥
వ॥ యమంబీపదివిధంబులం జెప్పందగు నింక నియమంబు లెయ్యవియనిన

యోగశాస్త్రరతియు సత్పాత్రదానంబును సంతోషంబును లజ్జయు వ్రతం
బును మతియును ఆస్తిక్యంబును నీశ్వరార్చనంబును దపంబును జపంబన
నొప్పు నీదశవిధంబులయిన నియమంబులందు వాదాస్పద శాస్త్రంబులు
దరపోషణార్థంబని నిరసించి మోక్షప్రద శాస్త్రంబు లభ్యసించుట యోగ
శాస్త్ర రతియగు దనకు బ్రాప్తంబైన ధనంబు గురుద్విజాదులకు సమ
ర్పించుచుండుట పాత్రదానంబగు లాభాలాభ శుభాశుభ సంయోగవి
యోగమానావమాన స్తుతినిందాదుల మోదఖేదంబులు లేకయుండుటె
సంతోషంబగును సుజనసాంగత్యంబువల్ల దనదుర్గుణంబుల దాదలచి తన్ను
దానిందించుకొని దుర్గుణంబుల మాని సుగుణంబు లభ్యసించుటె లజ్జయగు
దాసంకల్పించి సేయు మోక్షసాధనంబు విడువక యాచరించుటె వ్రతంబగు
దాజేయు యోగంబునకు రోగదారిద్ర్యసంశయ శాస్త్రవాద రసవాద
దుర్జనసహవాసాది విఘ్నంబులు వచ్చినను జలింపకుండుటె బుద్ధియగు మత
భేద పురాణేతిహాసాది సద్గ్రంథంబులను శ్రద్ధతో జూచి సారార్థ గ్రహ
ణంబు సేయుటయె యాస్తిక్యంబగు నతితేజోమయంబైన యీశ్వరస్వ
రూపంబును గురుముఖంబుగా నెఱిగి హృత్కమలమందు మనంబున ధ్యా
నించి పూజించుటె యీశ్వరార్చనంబగు గురువాక్యంబు సత్యంబుగా న
మ్మి చెప్పిన నియమంబు తప్పక కష్టంబున కోర్చినపుడె తపంబగు జపాజపం
బులయందు దనకు గురుం డుపదేశించిన మంత్రంబు నిశ్చలుండై విడువక
జపించుట జపంబగు నీపదియు నియమంబులగు నిట్టియమనియమంబు లిరు
వదియు సంతశ్శుద్ధి ప్రదంబులగుంగావున వీనినభ్యసించి యంతశ్శుద్ధినొంది
కీటాదిజంతువులు మెదలకుండునట్టి నిజనస్థలంబునందు జేలాజిన కుశోత్త
రంబుగా నాసనసుఖంబు నిర్మించి యందునాసనంబు లభ్యాసంబు సేయువల
యు నవ్విధం బెటన్నను॥ సీ॥ పద్మాక్షి వినుమెనుబది నాల్గులక్షలైనట్టి యా
సనములం దతిశయములు। నలువొప్ప నెనుబది నాల్గాసనంబులం దధికంబు
లష్టాదశాసనంబు। లటువంటియష్టాదశాసనంబులలోన నతిశయించినవి
సిద్ధాసనంబు। భద్రాసనంబును బద్మాసనంబును సింహాసనంబునా జెప్ప
దగిన। నాలుగాసనములయందు జాలమేటి। యనగనొప్పుచునుండు సిద్ధాం
సనంబు। పొలతియష్టాదశాసనంబుల విధములు। వినుము వేర్వేఱ జెప్పెద
విశదముగను॥ వ॥ స్వస్తికాసన గోముఖాసన వీరాసన కూర్మాసన కుక్కు
టాసనోత్తాన కూర్మాసన ధనురాసన మత్స్యేంద్రాసన పశ్చిమస్థానా
సన మయూరాసన సిద్ధాసన భద్రాసన పద్మాసన మతాంతర పద్మాసన
సింహాసన శవాసనంబులను నీయష్టాదశాసనంబులందు స్వస్తికాసనం
బెట్లన్నను॥ తే॥ తరుణివిను జానుజంఘికాంతరములందు। బదములొది

కిలగానుంచి పదిలపఱిచి । యున్నదిస్వస్తికాసనం బౌనరుగోము । ఖాసనం
బెటులన్న బద్మాక్షివినుము॥ వ॥ ఎడమకాలిమడమ కుడిపీఁపుప్రక్క గుడి
కాలిమడమ యెడమపీఁపుప్రక్కగా మోకాటిమీద మోకాలుకదియనుంచి
కూర్చున్న నిదిగోముఖాసనంబగు నొకపాదము తొడక్రింద నొకపాదము
తొడమీదనునిచి కూర్చున్ననిది వీరాసనంబగు నాధారమున కుభయ
పార్శ్వముల రెండుకాళ్ల మడిమెలుకదియ హత్తించి చక్కగా గూర్చున్న
నది కూర్మాసనంబగు బద్మాసనంబుగాను మోకాళ్ళ మడమల సందుల
జేతులనుదూర్చి హస్తములనేలనూని పద్మాసనంబు పైకెగసినట్లుండుట
కుక్కుటాసనంబగు నిట్లు కుక్కుటాసనస్థుడై యుండి రెండుచేతులను మె
డను బట్టుకొనికూర్మమువలె వెలికలబడియున్నను దానకూర్మాసనంబగు
బాదాంగుష్ఠముల రెంటిని రెండుచేతులధనురాకృతిగావీపువెనుకగా జెవుల
కుసరిగాబట్టి యుండుట ధనురాసనంబగు నెడమతొడమొదట గుడిపాద
ముపెట్టికొని పెడమరలబడియున్న దీనివల్లను జఠరాగ్ని ప్రకాశించి కుక్షి
రోగమునశించును అభ్యాసమువల్ల గుండలినిమేలుకొల్పును బురుషునకు
దండస్థిరత్వంబుకలుగునిది మత్స్యేంద్రాసనంబగు - భూమినానునట్టుగా
రెండుకాళ్లు చక్కగాసాచి నడుమువంచి మోకాళ్ళమీద లలాటం
బుంచి రెండుచేతులు సాచి రెండుకాళ్ళ ప్రేళ్లురుండుచేతుల బట్టియున్న
దీనివల్ల వాయువు పశ్చిమ మార్గముగా నడుచును జఠరాగ్ని వుట్టికడుపు
పల్చనై రోగములు నశించును ఇదే పశ్చిమతాణు వాసనం బగు హస్త
ములు రెండు నేలనూని మోచేతులు రెండు నాభి యిరు ప్రక్కలనుంచి
ముఖము మీదికెత్తి రెండుకాళ్లుసాచి నెమలితోక బైకెత్తికొని యున్న
దీనివల్ల నుదరగుల్మాది రోగములు నశించి జఠరాగ్ని ప్రకాశించి విష
మునైన జీర్ణముచేయు నిదిమయూరాసనంబగు - నెడమకాలిమడమమూ
లాధారమందును గుడికాలిమడమ లింగస్థానమందునుంచి యేకాగ్రచిత్త
ముగా శిరోగ్రీవాభుజంబుల జక్కగానునిచి నడుమునిక్కించి భ్రూమధ్యా
వలోకనంబు సేయుచున్న దీనివల్ల మోక్షద్వార కవాటభేదంవబగునిది సి
ద్ధాసనంబగు లింగస్థానోపరి యెడమ మడమునునిచి దానిపై గుడిమడమ
నునిచిననిదియె మతాంతరసిద్ధాసనంబగు నిదియెవజ్రాసనంబు నిదె
ముక్తాసనంబు నిదెగుప్తాసనంబగు మడమలు రెండునండాథఃప్రదేశ లింగ
పార్శ్వములనుంచి రెండుపార్శ్వములు రెండుచేతులబట్టి కదలకుండిన దీని
వల్లవిషములు సమస్తవ్యాధులు హరించును నిది భద్రాసనంబిదె గోరక్షా
సనంబగు నెడమతొడమీద గుడిపాదము కుడితొడమీద నెడమపాదము
నునిచి వెన్నుగుండగుడిచేత నెడమతొడమీదనున్న కుడిపాదముబొటన

ప్రేలినిబట్టియటువలెనే వెన్నుగుండ నెడమచేత గుడితొడమీదనున్న యె
డమపాదము బొటనప్రేలినిబట్టి హృదయమందు జుబుకంబునునిచి నాసి
కాగ్రంబు చూచున్న దీనివల్లవ్యాధులు నశించును నిది పద్మాసనంబగు
నెడమతొడనడుమ గుడిపాదము వెలికలనునిచి కుడితొడనడుమ నెడమ
పాదము వెలికలనునిచి హస్తములు రెండును రెండుతొడలమీద వెలి
కలగానునిచి నాసాగ్రమందు లక్ష్యంబునునిచి దంతమూలమున నాలుక
హత్తించి వక్షమందు జిబుకంబునుంచి మెల్లనివాయువును నిలిపియున్నదీ
నివల్లసర్వవ్యాధులు నాశనమౌ నిదిమాతాంతర పద్మాసనం బిదెముక్త
పద్మాసనంబగు హస్తములు రెండుహత్తించి చిత్తమందుధ్యానంబు సేయు
చు నపానవాయువు నూర్ధ్వముగానడుపగా గుండలీశక్తియుక్తమై నిలిపిన
ప్రాణవాయువునువిడువగా నతిశయమైనజ్ఞాన బోధకలుగును దీనివల్లనా
డీ ద్వారములందు వాయువునిల్చును ఈవిధమునసే మరణమునొందినము
క్తులగుదురిది పద్ధపద్మాసనంబగు లింగాండోభయ పార్శ్వములయందు
నెడమకాలిమడమ దక్షిణపార్శ్వము కుడికాలిమడమ యెడమపార్శ్వము
న నునిచిచేతులు గుండుమోకాళ్ళ మీదుగాసాచివికసింపబడిన ప్రేళ్లుగా
నునిచియున్న దీనివల్లమూలోద్యాణ జాలందర బంధత్రయాను సంధా
నంబుకలుగు నిదిశ్లేషమైన సింహాసనంబగు భూమియందు శవమువలె వెలి
కలగా కాళ్ళురెండు బొటనప్రేళ్లుసరిగా గూర్చున్నట్లుగా సాచికొనిహస్త
ములురెండు పక్షమందుగదయనుంచి పండుకొనియున్నదీనివల్ల సమస్తాస
నములు వేసియున్నబడలికతీరు నిదిచిత్తవిశ్రాంతి సాధనమైయుండు నిదిశ
వాసనంబగు నీక్రమంబుగా నాసనాభ్యాసంబులు జేసిన నాడులువశీకృతం
బులై దేహంబునకు జనలఘుత్వంబులు గలిగి సర్వరోగహారంబగు శరీరం
వశవర్తియగుంగావున దీనిసాధించిన యనంతరంబున ప్రాణాయామంబును
సేయవలయు నదెట్లన్నను ప్రాణవాయువు నుద్దేశించుచంద్రనాడిచేత హ
రించి యథాశక్తిగానిలిపి తీరుగా సూర్యనాడిచేత మెల్లగా యుదరమును
బూరించి శాస్త్రప్రకారంబుగా గుంభకమునుధరించి తీరుగా చంద్ర
నాడిచేతను విడువవలెన్ను ఏమార్గమున విడుచునో యామార్గమునసే పూ
రించిధరింపలెను మొదటిమార్గమునకంటె రెండవమార్గమున త్వరపడక
మెల్లనేవిడువవలెను ఇడయందు బూరించికుంభించి పింగళనాడినివిడిచి తి
రుగాపింగళనాడిని బూరించి కుంభించి యిడయందువిడువవలెనుఈక్రమం
బుగాసూర్య చంద్రనాడులచేత వాయువును ఎంతయుక్తమోఅంతవిడిచి
యెంతయుక్తమో అంతనిండించి యెంతయుక్తమో అంతనిలుపవలెను
ఈక్రమంబునజేయు రేచకపూరకకుంభత్రయంబు లొక్కప్రాణాయామం

బగు నుదయమధ్యాహ్న సాయంకాలార్ధరాత్రముల కాలమున కిరువదిచొప్పున కుంభకములు మెల్లమెల్లనే యెనుబదిదనుక దినమున నభ్యసింపవలెను ప్రాణనిరోధ మగుచుండగాను జెమటపుట్టినట్టాయెనా గనిష్ఠంబగు వడకు పుట్టినట్టాయెనా మధ్యంబగు మాటిమాటికి పద్మాసనం బెగసినట్లాయెనా యుత్తమంబగు నిట్టి యభ్యాసంబున బుట్టిన చెమట మర్ధనంబు చేయగా దనువునకు ధృఢత్వంబుపుట్టు ఈ ప్రాణాయామము చేతను మూడు నెలలు మీదట నాడిశుద్ధిగలుగును ఇది ప్రాణాయామంబగు నింక ప్రత్యాహారం బెట్లన్నను॥ సీ॥ శ్రీగురుబోధ విశేషతగలబుద్ధిచే మానసమును సుస్థిరము జేసి। ధూమదియందింద్రియావాప్తులడగింప నందొప్పగానిల్పు ననిలగతుల్ను। కమఠమంగములను గలవనియ్యకకుక్షి యందుదాచినరీతి నఖిలవిషయ। కరణానిలముల జక్కగబట్టినిల్పగా నదియె ప్రత్యాహారమనగ బరగు। దాన దేహంబు సుస్థిరత్వంబునొందు। దీపితంబుగ నేకాగ్రదృష్టి నిలుచు। దీనిసాధించియట మీద ధ్యానయోగ। మెలమిసాధింప వలెనది యెట్టులనిన॥ తే॥ రోషదుర్భావవైకల్య దోషములను। గపటవంచనములవీడి గర్వమడచి। సద్గురూక్తులు వినుచును శాంతుడగుచు। నెపుడుకరువలి నూని సర్వేంద్రియముల॥ చ॥ అపుడుపసంహరించి గుబుడానతియిచ్చి నలక్ష్యముద్రలం। దుపముగ మానసంబునిడి యొండొకచింతయు లేకచిత్తము। జపలతబొందనియ్యకను షడ్విదసంజ్ఞలనూనిలోనదా। నెపుడుజలింపకున్న నుతికింపొనరించెడి ధ్యానయోగమై॥ వ॥ ఇది ధ్యానయోగంబగు నింక ధారణాయోగంబుల జెప్పెద నెట్లనిన జరణాది జానుపర్యంతంబు పృథ్వీతత్వంబగు దదధిదైవతంబైన బ్రహ్మసులకారయుక్తంబైన వాయుధారణాభ్యాసంబున ధ్యానింప బృథ్వీజయంబుం గలుగు జాన్వాదినాభిపర్యంతంబు జలతత్త్వంబగు దదధిదైవతంబై విష్ణునివికారయుక్తంబైనవాయుధారణాభ్యాసంబున ధ్యానింపం సలిలజయంబుగలుగు నాభ్యాది కంఠపర్యంతంబగ్నితత్త్వంబగుదధిదైవతంబైన రుద్రునివర్ణ యుక్తంబైనవాయుధారణాహాస్యంబున ధ్యానింప నగ్నిజయంబు గలుగు గంఠాది భ్రూమధ్యపర్యంతంబు వాయుతత్త్వంబగుదదధిదైవతంబైనమహేశ్వరుని యకారయుక్తంబయి వాయుధారణాభ్యాసంబున ధ్యానింప బవనజయంబు గలుగు భ్రూమధ్యాధి బ్రహ్మరంధ్రపర్యంతంబాకాశతత్త్వంబగుదదధిదైవతంబయిన బిందుమయగగన శరీరుండైన సదాశివుని ఆకారయుక్తంబయిన ప్రాణపవన ధారణాన్యాసంబున ధ్యానింపదన్మయత్వంబును గగనజయంబును గలుగు నిట్లు ధారుణియు వారుణియు నాగ్నియు మారుతియు వ్యోమియునన బంచధారణాభ్యాసంబున బంచభూతజయంబుగ

లుగు నివ్విధంబున॥ తే॥ ధ్యానమభ్యాసమొనరింప దలగకవుడు। మానసమునిల్పుమదినూని మతియునిల్పు। బుద్ధినిలచిన నానందపూర్తిగలుగు నదియె ధారణ యంద్రదు యోగాఖ్యులవని॥ వ॥ ఇది ధారణా యోగంబగు నింక సమాధి యెట్లనన్ను ఆసన జయంబునను గుంభసిద్ధచేతను నిర్మలంబయిన జ్ఞానభానుప్రకాశంబు చేత మాయాంధకారంబునడంచి ప్రకాశించుమానసంబు నాత్మాకాశంబు నందుగూర్చి తన్మయత్వంబునొంది శాంతవర్తనుండైన సంయోగవియోగ సుఖదుఃఖంబు మఱువ బ్రహ్మపద ప్రాప్తివలన నిశ్చలానందభరితంబైన స్వానుభవబోధయే సమాధియగు నియ్యష్టాంగయోగాభ్యాసంబు జేయువారికి నీసమాధియే ఫలితార్థంబగునట్టివారు బ్రహ్మపదంబునొందిరి నివిస్తారాష్టాంగయోగంబులగు నింక మంత్రలయహఠరాజయోగంబులు గలవనిన వరాహస్వామికి మ్రొక్కి భూదేవియిట్లనియె॥ గీ॥ దేవయష్టాంగయోగము తెలియవింటి। రమ్యతర మంత్రలయహఠరాజయోగ। ములను నామీద దయయుంచి తెలుపుమనిన। శ్వేతకిటి భూమిదేవి నీక్షించి పలికె॥ వ॥ ఇంక మంత్రయోగవిధానంబు జెప్పెద నెట్లనిన॥

మంత్రయోగము.

సీ॥ పూనివిసర్జన స్థానంబునందుండు నాధార కమలంబునందు వశష। లనునాలుగైన రేకులయందు దీపించు విఘ్నేశుడచ్చట వెలుగుచుండు। దానికినంగుళద్వయముపై నుత్పత్తికైన స్వాధిష్ఠాన మందుబవమ। అలకావల నుండు నదియాఱుదళములందజుడుండు నుత్పత్తికాఖ్యుడగుచు। మెఱసి యష్టాంగుళములకు మీదడాది। పాంతవర్ణావళినిగూడి పదిదళముల। నొప్పుమణి పూరకము నాభినుండు విష్ణు। డచటదాస్థితికర్తయై యమరుచుండు॥ సీ॥ పదియంగుళములకు పైహృదయస్థానమం దనాహతపద్మమమరుగాడి। ఠాంతవర్ణంబులుండగ బదిరెండైనదళములచే నొప్పు దానియందు। నధికుడై లయకర్తయైన రుద్రుండు నావలబదియును రెండంగుళముల। పై విశుద్ధంబుండు భావింప గంఠంబు నందున నాల్గు పదాఱుదళము। లందు వెలుగు సదాశివుండచటనుండు। దానిమీదట నాజ్ఞాభిధానచక్ర। మునహాకారక్ష కారంబులోన నునచట। నున్నతంబుగ బరమాత్మయొప్పుచుండు॥ సీ॥ అటదానిపైన సహస్రారకమలంబు శీర్షంబునందు భాసిల్లుచుండు। నదియమృతస్థానమగు దేహవృక్షంబునకు మూలమైయగు రునకునివాస। మగునిడాపింగళం దేకవింశతి సాహస్రారములు మఱిపట్టతంబు। లైనస్వాసములు ప్రాణాపానకలితంబులై హంసలై యజపాఖ్యనొందు। నట్టి శ్వాసలు గణపతి కారునూఱు। జలజసంభవ విష్ణురుద్రులకు సంఖ్య। దప్పకా జేసి వేలు సదాశివునకు। నొగిపరాత్మకు గురున కొ

కొక్కవేయి॥ వ॥ ఈక్రమంబుగా సప్తకమలంబులందు హంసలు చొక్కుచున్నప్పటి కాలక్రమం బెట్లన్నను॥ సీ॥ ఆధారమునహంస లాఱునూరర్పితం బగువేళ నొకటియఱైన గడియ। పదినాడులునగుబరగ స్వాధి

లయయోగము.

ష్ఠానమం దారువేలైన హంసలొనర। నర్పితంబగువేళ నగును షోడశఘటి కలునర్ధఘటికవిగడయలుబది। క్రమముగా మణిపూరకమున కాఱువేలై నహంసలర్పిత మగునపుడుగడియు। నాఱునరగడియవిగడియలునుబదియు। నగునవాహతమున హంసలాఱు వేలు। నర్పితంబగుతఱి బదియాఱువరలు। గడియలొక పదియైలవి గడియలగును॥ సీ॥ ప్రకటవిశుద్ధంబునకు వేయుహంసలు నర్పితంబగువేళ నగును రెండు। గడియలునగమైనగడియ పదాఱు విగడియలు హంసలక్కడికి నాల్గు। నాగ్నియందు సహస్రహంసలర్పితమగునపుడు రెండరగడియలువిగడియ। లునుబదాఱునుహంసలు నునాలుగగు సహస్రారంబు నందుసహస్రహంస। లర్పణముగాగ రెండునరైన గడియ। లలవిగడియలు పదియాఱుహంసలొక్క। నాలుగగుచుండు నీరీతిననుదినంబు। జరుగునరువదిగడియలై జనులకెల్ల॥ వ॥ ఇవ్విధంబునను దయోద్యదయ పర్యంతము నడుచుచున్న నిరువదియొక్క వేయిన్నాఱు హంసలు నిజమయినంజగు నిట్టి యజపాగాయత్రి మహామంత్రంబు గురుముఖంబుగా నెఱిగి యరుణోదయంబున శుచియై పద్మాసనాసీనుండై కూర్చుండి నాసాగ్రావలో కనుండైన సప్తకమలాది దేవతలకు న్యాసధ్యాన పూర్వకంబుగా నర్పణంబు సేయుచుండుట మంత్రయోగంబగు నింకలయయోగం బెట్లన్నను విజనస్థలంబుల భద్రాసనాసీనుండై కూర్చుండిదిగువనాసికాగ్రమునుజూచుచుబైనమున్నది సాధించుచు బైనాసికాగ్రంబుజూచుచు దిగువమున్నది సాధించుచు రెండుతర్జనుల చేత రెండుకర్ణద్వారంబులును రెండనామికలతో రెండునాసికాద్వారములును బంధించి శిరంబువంచియేకాగ్రమనస్కుడై తెలివితో నూర్ధ్వంబుగాజూడ నది రాదాయంత్రంబును ముద్రయగు దన్ముద్రాభ్యాసంబు చేయుచున్న బ్రహ్మరంధ్రంబునందు ప్రణవనాదంబుదశవిధంబుగా మ్రోయుచుండునది యెట్లన్నను మొదటజినీగలియు రెండవది తరంగఘోషంబుమూడవదిఘంటారవంబు నాల్గవదివేణునాదంబు నైదవదివీణాస్వనంబు ఆఱవదిభేరిధ్వని యేడవదితాళధ్వని యెనిమిదవదిశంఖారవంబు తొమ్మిదవది మృదంగశబ్దంబు పదివదిప్రణవనాదంబు మేఘనాదంబు కరణివినంబడు నిట్లు క్రమక్రమంబుగా నాదానుసందానంబు సేయునందు నవనాదంబులు లయించి దశమంబైన మేఘ నాదంబున శ్రవణసహితంబుగా మనంబునునిచి

నిశ్వాస్యపారంబుగా నిలిపి బాహ్యంబునుఱచునేని యమ్మానసంబుతోడ బవనంబందులీనంబగు నిదినాదలీలానందకరంబైన లయయోగంబగు నింక హఠయోగం బెట్టిదనిన రాజపరిపాలితంబైన సుభిక్షరాజ్యమందుహఠయోగమంటపంబునిర్మించి యందుండి యభ్యాసంబు సేయవలయు నదెట్లన్నను సుగంధపుష్ప ఫలభరితంబైన వనమధ్యంబు గాలిచొరకుండ సూక్ష్మద్వారయుక్తంబైన మంటపంబునిర్మించి దినదినంబును గోమయంబున శుద్ధిసేయించుచు నందువసించి యతిశయించిన యుప్పు పులుసు కారమును జేదువగరు వస్తువులను నవతలదిలతైలములును నజాదిమాంసమత్స్య మీనంబులును రేగుపండ్లును మిక్కిలి పసరాకు కూరలను దధితక్రకుళుత్థములును శర్కర మొదలయిన సాత్వికాహారంబులును గ్రహింపవలయు దాభుజింపదగిన యన్నంబు నాల్గుపాళ్లుచేసి యొకపాలువిడిచిమూడుపాళ్లీశ్వరప్రీతిగా భుజించుచు ద్రిఫలంబు లౌషధంబుగా గ్రహించుచు ప్రాతస్నానోపవాస వ్రతస్త్రీసాంగత్యాది దేహప్రయాసంబులు విడిచి యనలార్కదింతంబులైన కాకలంబడక శీతవాతంబులందుండక యోగ షట్కర్మంబు లాచరింపవలయు నది యెయ్యవి యనిన ధౌతికర్మ వస్తికర్మ నీలికర్మ త్రాటకకర్మ నహౌళీకర్మ కపాలభాతి కర్మంబులన నాఱుగలవందు ధౌతి కర్మం బెట్లన్నను॥ తే॥ వినుముమృదు వస్త్రమొకనాల్గు వ్రేళ్ల వెళుపు। పొసగబది యైదుచేతుల పొడవుగలిగి। నట్టివస్త్రంబు తేటనీళ్లందు దడిపి। మెల్లమెల్లగ లోనికి మ్రింగవలయు॥ సీ॥ అటుమ్రింగి యావలనతి వేగమునదీసి యటుమీదవింశతి హస్తసంఖ్య। గలవస్త్రమును మెల్లగా ద్రిగమింగుచు దీయుచునుండగా దీపనంబు। గలుగవపానమ్ముగంత నాళముగుండ- వెడలింపబైత్యంబువెడలిపోవు। నదియభ్యసింపగా నక్షిరోగములు కాసశ్వాసముఖరోగ చయములడగు। గురుముఖంబుగ గానిమర్మమరథధౌతి। గజకరణి యననొప్పునీ కర్మమొనర। నభస్యింపగ వాయువులన్నితనకు। వశములైనిల్చు సందునో వారిజాక్షి॥ వ॥ ఇక వస్తికర్మం బెట్లన్నను నాభిపర్యంతముగా నీళ్లయందు జొచ్చి అధోద్వారమందు క్రోవియుంచి కుక్కుటాసనస్థుండై గూర్చుండి యపానవాయువుచేతను జలమును మీఁదికినెగయజేర్చి తిరుగనధోద్వారముపనాజలమునువిడిచుచున్న దినశూలలు గడ్డలుమహోదరాలు వాతపిత్తశ్లేష్మముల వల్లబుట్టిన సమస్త వ్యాధులును బోవును సప్తధాతు చక్షురాదింద్రియాంతః కరణప్రసన్నతయు శాంతియు క్షుత్తునుంగలిగి సర్వదోషభయములను బోగొట్టునిది వస్తికర్మంబగు నింక నీతికర్మం బెట్లన్నను జానెడుపొడుపుసూత్రము మలినములేని నేతిలోనదడిపి ముక్కుగోళములచే బీ

ల్చి నోటవెడలదియ్యగా దీనగఫశోధనమై దివ్యదృష్టియుగలుగు నిది నీతి కర్మంబగు నింక త్రాటకకర్మంబెట్టిదనిన గదలని చూపుచేత సూక్ష్మమైన గండిని యేకాగ్రచిత్తముగలవాడై కన్నీరుపొడమిన దనుకజూడగా దీన నేత్ర రోగములుపోవు నిదిబంగారు పెట్టెవలె గోప్యము చేయదగినది యిది త్రాటక కర్మంబగునింక నహులీకర్మం బెట్టిదనిన దీవ్రమైన వేగమునగడు పునుగుడి యెడమగా ద్రిప్పగాదీన కడుపులో మందాగ్నివిడిచి దీపనంబు గలిగి పాచనాదులుగలిగి ఆనంద మిడిసమస్తరోగ దోషములను బోగొట్టును హఠయోగమునకు శ్రేష్ఠమైయుండును దీనహులికర్మంబగునింక గపాలభాతికర్మం బెట్టిదనినలోహకారకుడుకొలిమితిత్తులూదినట్ల రేచకపూరకంబులు చేయగాదీనగఫదోషమునుపోవునిదిక పాలభాతికర్మంబగు నీక్రమంబు గాధౌతివస్తినీతిత్రాటకనహులిక పాలభాతియనుషట్కర్మంబులు క్రమంబుగానభ్యసింప రోగరహితంబులై నాడులు నశవృత్తులగుచుండునప్పుడు సిద్ధాసనాసీనుండై కూర్చుండి రేచకపూరక కుంభకయుక్తంబైన ప్రాణాయామపూర్వకంబుగాషణ్ముఖీముద్రాభ్యాసంబు చేయుచుండుసదితదనంతరంబు నసుషుమ్నానాడికిగారణమైనమూలాధార బ్రహ్మరంధ్రంబుగలదుఆరంధ్రమేతత్త్వమనియుంద్రిపింగళానాడులు ముఖమనియు జెప్ప దత్కారణంబుచే నమృతంబుస్రవించు నయ్యమృతంబు స్రవించిపోవుటచే మనుష్యశరీరమునకు మృత్యువు గలుగును దదమృతము నిల్పుటకై మడిమచేత యోనిస్థానంబును లెస్సగానొత్తిపట్టి గుదమునూర్ధ్వముగానెగయనొత్తి యపానవాయువును మీదికాకర్షించి బలాత్కారంబుననూర్ధ్వంబుగా నాకుంభనంబుసేయ నదిమూలబంధంబగు దీనిచేత ప్రాణాపాన వాయువులును నాదబిందువులును నైక్యమై యోగసిద్ధి ప్రదంబగు నపానవాయువు మీదికెగసియగ్నియందు బొందుచుండగా నప్పుడగ్నిజ్వాల వాయువుతో గూడి పొడవుగావృద్ధిబొందు నప్పుడగ్నిపురుషా వాయువులు ప్రాణవాయువును బొందు నివ్విధంబున దేహమందు బుట్టినయగ్ని మిక్కిలి ప్రజ్వరిల్ల నందు నిద్రించిన కుండలీశక్తితపింపబడి మేల్కొనికట్టెచేత గొట్టబడిన భుజంగస్త్రీవలెనిశ్వాసంబుపుచ్చి చక్కగా సుషుమ్నాద్వారము ప్రవేశించి శాంతమై బ్రహ్మనాడి నడుమబొందుగనుక దదభ్యాసంబు జేయుచున్న మూలశక్తియాకుంచితంబగు మధ్యశక్తిమేల్కొను నూర్ధ్వశక్తిపాతంబును నొదవుపవనుండు మధ్యమార్గంబుసంజననోపు నదియును గాక మూలంబా కుంచితంబై నాభినొత్తినది యొడ్యాణబంధంబగు గంఠంబు సంకుచితంబై చుబుకంబు ఱొమ్మునొత్తిన నదిజాలంధరబంధంబగు మూలంబాకుంచితంబైనప్పు డపానవాయువెగయునంతలో హృదయమందున్న ప్రాణంబుదిగి

నాభియందపానునిం గలయునప్పుడు కుంచితంబైన నాభిని వెనుక నొత్తిన ప్రాణాపానంబులు కలసివెన్నంటి పోవునంతలో గంఠనికుంచనం బడచిన యమ్మారుతమందద్ధంబైన కుండలింబడనూకి మధ్యబిలంబునం జారబడిచిస్మయత్వంబునొందు నప్పు డంతరానాళంబు నిశ్శబ్దంబగు గంఠముద్రవనంబు దాగినిల్పగా సర్వపరిపూర్ణ పరిభావన సిద్ధించు నీప్రకారంబుగా నాకుంచిత కంఠ నిరోధంబొదవినప్పు డమృతంబగ్నిలో బడక స్వానుభూతికి లోనువై ప్రాణిని నిశ్చలానందంబు నొందించు నదియునుం గాక॥ సీ॥ వరయోగియగువాడు వజ్రాసనమునుండి నయమొప్పగా వామనాడిచేత। నాలోనగుంభించినట్టి మారుతమును మెల్లనె విడిచి యామీదమరల। దక్షిణనాడిచే తనువెలుపలి వాయువును మెల్ల నేలోనికొనరదీసి। యప్పుడు కేశ నఖాగ్రపర్యంతంబు నరికట్టి కుంభకంబచటజేసి।వామనాడిని విడువ నవ్వలగపాల। శోధనంబగు శ్రమవాత బాధలడగు। గొమ్మయిది సూర్యభేదనకుంభకంబు। కోరివినుమింక నుజ్ఝాయికుంభకంబు॥ సీ॥ తగనోరుబంధించి తనముక్కు గోవుల నుంచివాయువునుబూరించి కంఠ। మునధ్వనిబుట్టించి మొనసిహృదబ్జంబుదాక లోనికిదీసితనువునందు। బ్రాణునిగుంభించి పరగ నిడానాడిచేతను విడువగాశ్లేష్మహరము। సనుజఠరాగ్ని మహావృద్ధియగుధాతు గతరోగములునేడు గ్రమముగాను। నడచు చుండిన గూర్చుండి యనుదినంబు। గోప్యముగనిట్టి యుజ్ఝాయికుంభకంబు। క్రమముగా జేయదగును సీత్కారమనెడి। కుంభకంబేను జెప్పెద గొమ్మవినుము॥ తే॥ వసితనాసాపుటములచే వ్యావరింప। బడినసీత్కారమనెడు కుంభకము ముఖము। నందుజేయగనిద్రయు నాకలియును। దెలియకుండును స్వచ్ఛంధదేహుడగుచు॥ వ॥ అదియెట్లనిన నాడిక చేతనుచెక్కిళ్ల చేతను వాయువును సదాపానముసేయగా నతడాఱునెలలకు సకలరోగరహితుడై యోగినీ చక్రసమానశక్తిగలవాడై రెండవవామదేవుం డనదగియుండునిది సీత్కారకుంభకంబగు నింకసీతళియనుకుంభకంబు జెప్పెదనెట్లన్నను॥ తే॥ యోగిరసనంబుచేత వాయువునుమెల్ల। గానుబూరించిపూర్వ ప్రకారముగను। గుంభకముజేసి నాసికాగోళమునను। విడువబహురోగబాధలు వీడిపోవు॥ వ॥ ఇదిసీతళకుంభకంబు నింకభస్త్రికా కుంభకంబ జెప్పెదనెట్లనిన పద్మాసనాసీనుండై యుదరగ్రీవంబుచక్కగానిలిపి నోరులెస్సగా మూసి ప్రాణవాయువును ముక్కుచేత వ్యాపింపిజేసి వేగవిడిచి బ్రహ్మరంధ్ర పర్యంతంబు వ్యాపించిన మేఘధ్వనితోగూడ గూడి వాయువును హృదయ పద్మపర్యంతమించుకించుక నిండించివిడిచితిరుగా నాప్రకారంబుగానె పూరించివిడిచి మఱియునారీతినెపూరించుచు రేచించుచుగ్రమ్మఱ గొలిమితిత్తు లూదినట్లు

చించి పూరించుచు దేహమందున్న వాయువును బుద్ధిచేత జలింపచేయు
చుండగా నెప్పుడైన బడలికపుట్టిన గాలిచేతగడుపునిండిన సూర్యనాడిచేత
వాయువును విడువగా బడలికదీరును గడుపును జులుకనగు నప్పుడంగుష్ఠా
నామికలచే ముక్కు బిగబట్టి వాయువునుగుంభించి యిడానాడిని విడిచినవా
తపిత్తశ్లేష్మములు నశింపగా జఠరాగ్ని ప్రకాశించుచు సకల నాడి మలవి
మోచనంబగు బ్రహ్మవిష్ణురుద్రగ్రంధులు ఛేదింపబడునిదిసుఖప్రదంబైనభ
స్త్రికాకుంభకంబింక భ్రమరికాకుంభకంబుజెప్పెద నెట్లంటేని॥క॥ పురుష
మిళిందధ్వనివలె।మఱిమఱిపూరించి భృంగియానందముతో। నరుదుగ జేసి
ననాదము।కరణిని రేచింపవలయు గ్రమముగ నెపుడున్॥క॥ యీరీతినభ్యసిం
చిన। వారలకానందమూర్ఛవరచిత్తమునం। దారూఢిగజనియించును। గౌ
రవమగునిదియె భ్రమరికాకుంభకమా॥ వ॥ ఇంకమూర్ఛాకుంభకంబుజెప్పె
దనెట్లన్నను॥ తే॥ రహినిభూరించిజాలంధరంబునొనర। బట్టియునితర సద్బో
ధవుట్టిలోన। నిలిచిజీవునిజొక్కించి నించుచుండు। నది మనోమూర్ఛయను
కుంభకాఖ్యనొందు॥ వ॥ ఇంకగేవల కుంభకంబు జెప్పెదనెట్లన్నను రేచక
పూరక కుంభకంబులు విడిచి స్వభావంబుగా మారుతీ దారణంబు జేసి
నిజ బోధానంద మగ్నుడై చొక్కియున్నదే కేవలకుంభకంబగు నిట్టికుం
భకం బభ్యసించు సిద్ధుడైన వానికి ద్రిలోకంబులందు దుర్లభంబైన కా
ర్యంబులేదు సర్వస్వతంత్రుండై యుండు నిట్టి హఠయోగంబు యమని
య మాసన ప్రాణాయామాద్యష్టాంగయోగ త్రిబంధాష్ట కుంభకము
ద్రాది సాధనంబులచేత నీయోగంబు ద్వాదశాబ్దంబు లభ్యసింప సిద్ధియ
గు నదియెట్లంటేని ప్రథమాబ్దంబునందు రోగ రహితుండగు ద్వితీయా
బ్దంబున గవిత్వంబు జెప్పు దృతీయాబ్దంబున విషజయుండగు జతుర్థాబ్దం
బున క్షుత్తృష్ణానిద్రాలస్యంబుల జయించు బంచమాబ్దంబున వాక్సిద్ధి
నొందు షష్ఠాబ్దంబున ఖడ్గాభేద్యుండగు సప్తమాబ్దంబునభూమి సంటకుం
డు నష్టమాబ్దంబున నణిమాద్యష్టయిశ్వర్య సంపన్నుడగు నవమాబ్దంబు
ననభోగమనుండగు దశమాబ్దంబున మనోవేగుండగు నేకాదశాబ్దంబున
విశ్వవశత్వంబు గలవాడగు ద్వాదశాబ్దంబున సాక్షాదీశత్వంబు నొందు
నిక హఠయోగంబు జెప్పెద నదిసూక్ష్మాష్టాంగయోగ పూర్వకం
బుగా నభ్యసింప వలయు నెట్లనిన॥ సీ॥ ఆహారనిద్రాదు లాశేంద్రియ
వ్యాప్తులడచి శాంతత నొందనదియమంబు। నిశ్చల గురుభక్తి నిస్సంశయ
ము సుయోగానురక్తి తృప్తి యేకాంతవాస। పరతయు వైరాగ్య భావం
బు కరుణ నిగ్రహమును నియమంబు సహజ సుఖము। నొనగు నాసనము
నందుండుట నిస్పృహత్వంబు నొందుటయు నాత్మను మనంబు। నది

మికుదిరించి నిల్పుటే యాసనంబు। ప్రకట రేచక పూరకుంభకసమేత।
మైన శ్వాసలలోన బ్రయత్నముగను। గుదుర జేసిన యదిరుద్ధకుంభకము
గు॥ వ॥ ప్రాణుని స్థిరంబుగా నిలిపి ప్రపంచం బనిత్యంబని తలంచుటే ప్రా
ణాయామంబగు నంతర్ముఖంబైన నిర్మల చిత్తంబున జైతన్యజాలంబుల
నడచుటయు బహుప్రకారంబులై జనియించు మనోవికారంబుల నేర్ప
రించి ద్వికార గ్రాసనంబుచేసి మనంబును నిర్వ్యాపారంబుగా నిలుపుటే
ప్రత్యాహారంబగు స్వస్వరూపాను సంధాను భావంబుచే ద్వితీయతార
హితాత్మాను భవంబున సర్వ ప్రపంచంబు నాత్మగా నెఱింగి సకల భూత
దయాసమత్వంబున నిత్యతృప్తిం జెంది యుండుట ధ్యానంబగు నంత
ర్బాహ్య ప్రకాశం బేకంబుగా స్వతేజోమయంబుగా బరతత్వంబు నుద్దే
శించి తదీయధారణంబు జేయుచు జిత్తంబును జునిగి పోనీక నిలుపుటే
ధారణంబగు దద్ధారణాభ్యాసంబునం జిత్తంబేకాగ్రంబగు నప్పుడు జీవా
త్మ పరమాత్మయందు జలశర్కరన్యాయంబుగా గలిసి యఖండబోధనె
దుటే సమాధియగు నిట్టిసూక్ష్మాష్టాంగంబుల బ్రకాశించు నారాజయో
గంబునకు లక్షణంబుసంక్షేపంబుగా జెప్పెదనెట్లన్నను హంసాక్షర సిద్ధా
సన కేవల కుంభకనాదములను నీనాల్గింటివలన రాజయోగంబు బొప్పునం
దు సాంఖ్యతారకామనస్కములన ద్రివిధములుండు నందు సాఖ్యంబెట్టి
దనిన॥ సీ॥ పంచతన్మాత్రలు పంచభూతంబులు పంచీకృతంబులై ప్రబలు
చున్న। సకలేంద్రియంబులు సర్వవిషయ జాలములు గుణత్రయకామ
ముఖవికార।ములుగాను ధనువులు మూడునుగా నవస్థలుగాను దగన
న్ను దలచి యెఱుగు। నటువంటి యెఱుక నే నని నిశ్చయించి విక్షేపావర
ణములు జిదిమివైచి। తాను దనలోనె తనుదాను దలచితలచి। యన్నిటికి
మీద శేషించి యచలవృత్తి। నుండు టది సాంఖ్యయోగమై యొప్పు
చుండు। గురుముఖంబున నీయోగ మరయవలయు॥ వ॥ ఇవ్విధమున
సాంఖ్య బెఱింగి తారకం బభ్యసింపవలయు నదెట్లన్నను॥ క॥ అరగ
న్నులతో నైనను। మురనలరగ రెండు కనుల మూసియు నైనన్। బర
మాత్మను లోచూపున। గురిగా నీక్షింప వచ్చు గురుభక్తుండై॥ తే॥
చంద్ర సూర్యాంతరములందు సహజముగను। వెలుగుతారకములయం
దు విమలబిందు। సమర గూర్పగ నదితారకాఖ్యయోగ। మైప్రకాశిం
చు లక్ష్యత్రయంబు నగుచు॥ వ॥ అదిబాహ్య మధ్యాంత ర్లక్ష్యమువలన
నొప్పునందు బాహ్యలక్ష్యం బెట్లన్న బహిర్నాసికాగ్రావలోకనంబు మ
నోమారుతంబులం గూడి స్థిరంబుగా నిల్పునందు జతురంగుళ ప్రమాణ
మున నైల్యమును షడంగుళప్రమాణమున ధూమ్రమును నష్టాంగుళ ప్ర

మాణమున రక్తముసు దశాంగుళ ప్రమాణంబున దనరంగ ప్రభయును
ద్వాదశాంగుళ ప్రమాణమున పీతప్రకాశమునగు నీ యయిదు పంచ
భూత వర్ణంబులై యెదుటం దోచునప్పుడుడపాంగ దృష్టుల వెనుకగూర్చి
శీర్షము మీదికి జొనుపుచు నిశ్చలచిత్తుండై చూడనందు జంద్ర ప్రభ
గానవచ్చు నదియునుంగాక॥ తే॥ కర్ణనాసాపుటాక్షి మార్గముల వ్రేళ్ల।
నమర బీడించి చిత్తంబు నచటనిల్పి। బ్రణవ నాదంబు వినవచ్చు
బ్రకటదీప। కళలునవరత్న కాంతుల గానవచ్చు॥ వ॥ ఇది యాత్మప్రత్య
య ప్రకాశంబైన బహిర్లక్ష్యంబగు నింకమధ్యలక్ష్యవిధం బెట్లన్నను॥గీ॥
కంటిపాపల రెంటినిగదలనీక। మానసములోన భ్రూయుగ మధ్యమందు।
జొనిపి తన్మధ్యమున నుండు సూక్ష్మబిలము। లోబ్రవేశించి చూడనాలోన
నప్పుడు॥ క॥ మెఱపులు నక్షత్రంబులు తరణిశశిప్రభలుభూత తతివర్ణము
లు। న్గరువలినెనయుచు లోపల। బరిపరి విధములుగ మెఱయు భావము
లోనన్॥ వ॥ మఱియునిరవధికంబగు నాకాశమును గాండాధ కారంబైన
మహాకాశమును గాలాగ్ని నిభంబైనపరాకాశంబును నధికప్రకాశంబై
న తత్త్వాకాశమును గోటి భాను సంకాశంబైన సూర్యాకాశంబును
నగు నియ్యాకాశ పంచకంబు నవలోకించు నతండు తన్మయుండై నిర
వకాశ సన్నిభుండగు నిది మధ్య లక్ష్యంబగు నింక నంతర్లక్ష్యం బెట్ల
న్నను॥ క॥ ఆపావకచంద్రార్క। వ్యాపకమై పంచభూత వర్ణకలితమై।
యాపోజ్యోతి రసంబిల। రూపాశ్రయ మగుచునుండు రూఢప్రజ్ఞన్॥ క॥
చక్షుర్మధ్యం బునబర। మాక్షరహైరణ్యసచ్చిదమృతాంకురముల్। సా
క్షిగ బాహ్యాంతరముల। నీక్షించుచు నిత్యసుఖము నెనయుచునుండున్॥
క॥ ఆయమృతాంకు రయుగళము। నాయకమైస్ఫటికరుచుల నైల్యంబు
గను। చ్ఛాయలనెనయుచుబరర। స్థాయునినెలవగుచు జీవతారకమ
య్యెన్॥ వ॥ నీరహస్యంబు సద్గురూప దేశక్రమంబుగా నెఱిగిబాహ్యాంత
రములకు నడిమి శృంగాటకంబునం దాకారదీపితరగ్రనీ వారశూకాణు
వగున గుణపంచకంబు నీక్షించుట తారకాంతర్లక్ష్యంబగు నదియునుం.
గాక సరస్వతీ నాడిచంద్ర ప్రభానిభంబై మూలకందంబునందుండి దీ
ర్ఘాస్థి మధ్యంబున బిసతంతుకైవడి విద్యుత్కోటి సంకాశంబయి బ్రహ్మ
రంధ్ర పర్యంతంబు వ్యాపించి యూర్ధ్వగామినియై సర్వసిద్ధిప్రదయగు ద
త్స్వరూపంబు నాత్మయందు భావించుచు పాలోర్ధ్వ కోట్లాటమండలం
బున స్వస్వరూపమందు లక్ష్యంబుంచి చూచుటె పరమాంతర్లక్ష్యంబ
గు నివ్విధంబున॥మ॥అనిశంబున్ భవతారకాఖ్య వరయోగాభ్యాసమున్
చేయగా। మనమున్ మారుత మంతరంగ సుఖమర్మజ్ఞత్వమున్ బొందు

నందను కూలంబగు నంతరాత్మ పరమాత్మానందమున్ బొందునిం। కొన
రంగానమనస్కయోగ విధము న్నుత్సాహినై చెప్పెదన్॥ సీ॥ ఆయా
శ్రమములగు నలహంస మార్గంబులకు గుడియెడమల లలితనీల। కాం
తులదగును దగజ్యోతులందు భాస్వరతర దర్పణ చ్ఛాయలమర। వెలు
గగా దన్మధ్యములయందుసూక్ష్మాతి సూక్ష్మంబులైనట్టి సుషిరములను।
మానసంబున నిల్పి నూని యంతర్లక్ష్యమును బాహ్యదృష్టి నిమ్ములఘ
టించు। నదియె ఘనశాంభవీముద్ర యగుచునుండు। రెండుజాముల దను
కగూర్చుండిదీని। నభ్యసింపగ మానసం బవనిగతుల। నిలుచు నేకాగ్ర
భావము నిలుచునపుడు॥ సీ॥ వినుకులబలుకులన్ వివిధ చిత్రమునైన తల
పుల దనయందె నిలిపికొనుచు। నటపరమాత్మయం దంతరాత్మను గూ
ర్చి తానందె లీనమై తగనివాత। దీపంబుకైవడి దేజరిల్లుచు నిస్తరంగాబ్ధి
వలెనంతరంగమందు। గనడొకరూపంబు వినడొక శబ్దంబు మొనసినఖేచ
రీముద్రనంటి। యచలితానంద రసమగ్నుడగుచుజొక్కి। పరమునో
న్మనియున్నవ్య వస్థనొంది। చలనరహితా మనస్కంబ జాడ్యనిద్ర।యోగ
నిద్రయు నారాజ యోగిపొందు॥ వ॥ ఇట్టిరాజయోగికి జాగ్రత్స్వప్నసు
షుప్తితుర్య తుర్యాతీతలంబులను బంచావస్థలుంగలవి యెయ్యవి యనిన
జతుర్వింశతి తత్త్వాత్మకంబైన దేహంబు తాగానని పంచవింశకుడైన దే
హితానని దెలిసినదిజాగర్తగు మనంబు నింద్రియ బృందంబుతోడనాత్మ
యందు బొందించి ధ్యానింపగా నమ్మనంబు సర్వవిషయ వాసనాసంగర
హితమై బాహ్యాంతరంబుల మెలంగు కేవల బహిర్ముఖంబుగాక తన్ను
దాను దరుచుచుండుటె స్వప్నంబగు నిదియభ్యసించుచున్న మనంబు
బాహ్యమందు విస్తరిల్లకసుస్థిరంబై మాయాజాలంబనిత్యబనిసత్యవస్తువం
దుబొందుచున్నప్పుడు బహిర్జ్ఞప్తినచ్చిన నదెప్పు ననంతర్ముఖంబై జగం
బనిత్యంబుగా నాత్మ సత్యంబుగా నెఱింగి నిత్యబోధనొంది యుండుటే
సుషుప్తియగు జీవేశ్వరభావంబులనొందు నాత్మయందు నిలిచినమనంబు
బాహ్యభావనారహితంబై పరంబును భావించును భావించి నిట్లు పురు
షపురుషోత్తము భావంబునలన నుభయాత్మకంబయిన చైతన్యంబునం
బొందియమ్మనంబు విషయ వాసనావిముఖంబయిన సర్వేంద్రియవ్యాప్తు
లతోడ దేహాభిమానంబువిడిచి విరక్తిమార్గంబున సంసారబంధ విము
క్తమై యాత్మానుభవామృత పానంబునంజొక్కి తన్మయంబయి స్వతం
త్రతబాసి యాత్మ పరతంత్రంబగుచుండు నంతజీవుండు స్వతంత్రుండై
యీశ్వరాధీనుడగుచుండగా నీశ్వరభావంబు సత్యంబగు నప్పుడు సర్వ
మయుండైన పరమేశ్వరునియందు మనంబు పరవశంబగు చుండునప్పు డా

త్మయెందాక మనోదృశ్యంబగు నందాక మనోన్మని యగు నప్పుడు ద్రష్టృదృశ్యంబులు లేక తానుతానై ధ్యానపరహితంబయి చిన్మాత్రంబైన యెఱుక తానే సత్తామాత్రంబగుచుండు నప్పుడు మనంబు కనదు లేదనరాకుండు నది యున్మన్యవస్థయైన తుర్యంబగునది స్వారాట్టను బరమపదంబగుచుండు నందు సహజంబుగా మానసంబు సకలేంద్రియ ప్రాణానిలంబుతోడ లీనంబగు నిదియ మనస్కంబయిన తుర్యాతీతంబగుచుండు కలదు లేదనరానిదై ఘటాకాశంబు మహాకాశంబునం బొందిన శ్లోకంబయి దేశకాల కార్యకర్తృ కారణగురుత్వ లఘుత్వాద్యవస్థలు తోపకుండు నది సహజామనస్కంబగు బట్టువిడుపు లేనిదై చెప్పజూపరాక సహజభావంబయి యున్నది యజాడ్య నిద్రయగు గడగడరాని నిస్తరంగసముద్రంబు తెఱంగున నాద్యంతరహితంబయిన నభంబుకరణి నింతింతనరాక నంతట నిండి మలయజమందు గంధంబును వృక్షంబునం ననలంబును నిక్షుదండంబునందు మాధుర్యంబును క్షీరంబునందు ఘృతంబును దిలలందు దైలంబు నెట్లుండు నట్లు చరాచర ప్రపంచంబునందు బరమాత్మ పరిపూర్ణంబయి యిదమిదమనరాకుండుటది యోగనిద్రయగు నిదియంత సాధకున కనుభవంబుగాదదియనుభవించిన యోగికి ననుభవైకవేద్యంబగుం గాని వాక్కున జెప్పగూడదవి యెట్లంటేని॥ శా॥ బ్రహ్మంబవ్వయవస్తువౌన నెడి శాస్త్రంబెప్పుడుర్ బల్కుచు౯। బ్రహ్మోహమ్మను నంతమాత్రమున నే బ్రహ్మంబుగా నేర్చునే। బ్రహ్మంబైన గురుస్వరూపమును దిర్ భావించి భావించి తా౯। బ్రహ్మంబైనటువంటి కాలమున నే బ్రహ్మంబనం గూడునే॥ వ॥ ఇట్లవాఙ్మానస గోచరంబయిన బ్రహ్మానుభవంబె రాజయోగంబగు ముందుచెప్పిన మంత్రలయాది యోగంబుల యనుభవక్రమం బెట్లంటేని॥ సీ॥ మంత్రయోగంబుచే మారుతసంచార దేహమర్మంబుల దెలియవచ్చు। లయముచే దనలోని లలిత ప్రణవనాద సూత్రంబు మదిసూని చొక్కవచ్చు। హఠముచే జరను రోగాళిని మృత్యువు౯ గెడించి ధీరుడై గెలువవచ్చు। సాంఖ్యయోగంబుచే సకలేంద్రియ వ్యాప్తులరయుచు దన్ను దానరయవచ్చు। దారకముచే తదనువులో దాను వెలుగు। చున్న రీతిని గనవచ్చు నుచితమైన రాజయోగంబుచే పరబ్రహ్మమందు। బొందియుండగవచ్చు సంపూర్ణడగుచు॥ సీ॥ విను మంత్రయోగి కన్నను గొప్పలయయోగి లయయోగి కధికుడు లాసియైన। హఠయోగియగుచుండు హఠయోగికన్నను సరసమానుసుడై నసాంఖ్యయోగి। యధికుడౌ వానికన్నను దారకాయోగి యధికుడగుచు నుండు నతనికన్న। సాంఖ్యతారకమున సంగ్రహించుకొని వైరాగ్యభావన నొప్పు రాజయోగి। యుత్తమోత్తముడని చెప్పనొప్పునతని। కన్నగొప్పైన యోగి

లేడవనిమీద। నతడు సంసారమందున్న నడవినున్న। సకలనిర్లేపుడగుచుండు శాంతుడగుచు॥ వ॥ అట్టి రాజయోగి లక్షణంబులు మఱియు నెట్లంటేని॥ సీ॥ తనుకాంతియును బురుత్వంబు వాఙ్మాధుర్యమును మితిభాషణంబులును భూత। దయ వివేకమును శాంతము మితాహారంబు మానసస్థైర్యంబు మైత్రిగుణము। గలవాడు రాజయోగసునిష్ఠుడంబరమధ్యస్థకలశంబు మాడ్కి లోన। వెలి నెందునంటక వెలుగు నంబుధిమధ్య గతకలశము రీతిగా నులోను। వెలసి బరిపూర్ణుడై నిండి వెలుగుచుండు। వాడునొకవేళ సంసారి వలె నటించు। నొనరనొకవేళ వైరాగ్యమొందుచుండు। వాని యనుభవమెఱుగ రెవ్వరు ధరణి॥

క॥ ధర్మాధర్మములొల్లక। కర్మాసక్తుండుగాక కామానసక౯। నిర్మలభావుండగుచును। మర్మజ్ఞత నతడు మెలగు మనుజులలోన౯॥ క॥ ప్రాజ్ఞుండై దేహముతో। నజ్ఞానులయందు మెలగునందున నాయో। గజ్ఞుని మది తెలియక నే। యజ్ఞానులు నింద జేతురాగతిగను క౯॥ తే॥ దూషణము జేయువారికి దొల్లియతడు। జేసియుండిన పాపము జెందుచుండు। భూషణము జేయువారికి బుణ్యఫలము। నెపుడు పొందగ నిర్లేపుడగు మనతడు॥ సీ॥ పెద్దవన్న నహంచు బెంచి హెచ్చడు చిన్నవని నదగ్గడు భాగ్య మతిశయముగ। గలిగిన నుప్పొంగి గర్వింప డొకవేళ దనకు లేవడియైన దగ్గిపోడు। ప్రారబ్ధమనుభవింపక తీరదని యసహ్యముగ దుఃఖసుఖంబు లనుభవించు। నబ్జపత్రంబులో నంటని జలబిందువట్ల సంసారమం దంటకుండు। జగతిగల బంధమూలంబు తెగినదాని। వచ్చి కొన్నాళ్లు నిలిచిన పగిది దేహ। మూలమగు గారణావిద్య మొదలు తెగిన। నాయువున్న వచ్చియున్న నాళ్లంగముండు॥ చ॥ అటువలె గారణంబు తెగినప్పటికైనను గార్యజాలవి। స్ఫుటతనుయుగ్మముండు బంపూర్ణ చిదాత్ముని వకారి గాక తకుద్ఘటముల నాశ్రయించి గుణకర్మములం దెపుడంటి యుండక౯। నటలని రోసియెన్నటికి సాక్షిగనుండు సుఖస్వరూపమై॥ సీ॥ అలబుద్ధియును జిత్త మాయహంకృతి మానసంబును బుత్విగ్గణంబు కాగ। బ్రణవవర్ణంబు యూపస్తంభమును గాగ ఘ్రాణాదశేంద్రియపంక్తియుచట। బశుసమూహముగాగ బాసురానాహత నాదంబు విహిత మంత్రంబుగాగ। బాసగదత్పశువుల బోధాగ్నిలో వేల్చి జ్ఞానామృతము సోమపానముగను। ద్రావిచొక్కుచు మోక్షకాంతానమేతు। డగుచు వేదాంతసూత్రంబు లనెడి కర్ణ। తుండలంబులు వెలుగ త్రికూటమార్గ। మందు సా[illegible]త ప్రముఖమిత్రులలరి కొలువ॥ సీ॥ ప్రకటితాచారముల్బంధకమ్ములుగాగ దశశమాదులు సుచత్రములుగాగ

ప్రాణపంచకము నేర్పడిగాడిగాగ ననూనహృద్వచసంబు నొగయుగాగ ।
వరకర్ణ నేత్రములాశ్వహానంబులుగాగ రహివివేకంబు సారథియుగాగ । ద
గునిష్క్రియత్వమే త్యాగధ్వజముగాగ బ్రబలయోగ రథంబుపైన నెక్కి ।
పోయినడిమి సరస్వతింబొందిగంగ యమునయును నిల్చునాల్గుమార్గము
లనడుమ । నవభృథస్నానమొనరించి యాత్మసోమ।యాజియననొప్పుచుం
డునీయవనిమీాద॥ ఉ॥ ఇంతటయోగపూరుషుడు హెచ్చుదుతగ్గడు సంతతం
బునే। శాంతమునన్వసించు దనయందుబరాత్మనుజూచుచుండున। ద్యాభ్రిం
తులుతన్నుదిట్టినను బక్కున వారినిదానుదిట్టడే। శాంతుడు రాజయోగిఘ
నసద్గురుడంచు వచింపగాదగుర్॥ సీ॥ అటువంటి దేశికుండిటువంటి యో
గంబునింతింత శిష్యునకియ్య రాదు। శిక్షించికాంతిపరీక్షించి తనశిక్షకొ
ప్పిన వారికే చెప్పవలయు। దనశిక్ష కొప్పని తామసాత్మునకు దత్వంబు
జెప్పిన వాడునంబుడగుచు । వేషభాషలచేత విఱ్ఱవీగుటకావాడు తత్త్వ
జ్ఞుండుగాడుగనుక । దొలుతనే శిష్యుడగువాని దుర్గుణముల। జూచితిట్టుచు
గొట్టుచుసుగుణములను । జెప్పగావలె దనశిక్షకొప్పకున్న । నూరకయు
శాంతిబొంది తా.నుండవలెను॥ తే॥ అంతియేకాని దుర్గుణుండైనవాని
దాబరీక్షింపశిక్షింపదలచెనేని।వానిదుర్మార్గములు తనమానసమున। నిలిచి
కోపముబుట్టించు నిక్కముగను॥ క॥ కోపంబెవ్వరికైనను । దాపముబు
ట్టించుగనుక దామసశిష్యుర్। జేపట్టదగదుపట్టిన । దాపత్రయ హేతు
వగును దన శాంతిచెడుర్॥ క॥ దుర్గుణముల విడువక ష। డ్వర్గంబునుగూడి
నట్టి వాడతిశయదు। ర్మార్గుండగు వైరాగ్యము। భర్గుడు సెప్పినను వాడు
వట్టుగవినునే॥ వ॥ ఇంక సచ్ఛిష్యుడెవ్వడనిన సాదన చతుష్టయసంప
న్నుడై వంచనలే కమరచోర క్రూరగుణంబులు విడిచి పరమశాంతి
గలవాడై మోక్షాసక్తుడై గురుసేవచేసి తద్గురువనుగ్ర హంబునకు
బాత్రుడైనవాడు దేహాభిమానంబు విడిచి ప్రణవ పూర్వకంబుగా
వేంకటేశాను స్మరణంబు జేయుచు నిజయోగ ఫలంబున సుషు
మ్నా ద్వారంబు బేధించికొని యర్చిరాది మార్గంబునంజని పరంబునం
జెందునట్టియోగాభ్యాసంబు జేయలేకున్న నత్యంత గురుభక్తిగలవాడై
తత్కటాక్షంబున భక్తిజ్ఞానవైరాగ్యంబునభ్యసించియు పశాంతిబొంది
జ్ఞానని యహంకరింపక యుండవలయు నదెట్లన్నను॥ క॥ జ్ఞానాహంకా
రంబే । మానవులను జెఱుచుగాన మతిమంతులుతత్ । జ్ఞానాహంకారం
బులును । మానుచును శాంతులగుట మంచిదిగాదే॥ క॥ ఉపశాంతి లేని
మనుజుల। జపతపములు యోగవిధులు సవనాదులిలన్। గపటములై చెడు
గావున । నుపశాంతియ పరమధర్మ ముత్తములకు॥ తా॥ జ్ఞానభక్తివైరా

గ్యయోగంబులకు ననేక విఘ్నంబులు గలుగుచుండు తద్విఘ్న నివారం
బగుట కొక్క యుపాయంబుగలుగు నెట్లన్నను వేంకటాద్రియందు నన
కసనందనతీర్థం బతిగోప్యంబయి యుండు నరులకు దెలియరాకుండు ద
త్సమీపమందు బాపవినాశని తీర్థతీరంబు సిద్ధస్థలంబయియుండు మార్గ
శీర్ష ద్వాదశీదినం బరుణోదయకాలంబున స్వామి పుష్కరణీ స్నానంబు
సేయుచు త్రయోదశీదినంబుమొదలుకొని సనకసనందన తీర్థంబున గ్రుం
కుచు బునఃపునర్వేంకటేశ్వర దర్శనంబుచేయుచు శ్రీమదష్టాక్షరీ మంత్ర
జపంబుసేయుచు యోగాభ్యాసంబు జేయుచున్న విఘ్నంబులు నశించు
యోగంబులు సిద్ధించు బాపవినాశన తీర్థ సమీపంబున నతిగుప్తంబైన
కాయరసాయనం బను పుణ్యతీర్థంబు గలదు తత్తీర్థంబు పానంబుజేసిన దే
హంబు దివ్యంబగు బరీక్ష త తీర్థపానంబున దేహంబు సిద్ధి నహించునటు
వలె దృఢకాయుండైనవానికిశ్రీ వేంకటేశ్వరునికైంకర్యంబు జేయుటె పురు
షార్థంబగునట్టికైంకర్యంబుశక్తివంచకుండై చేయకుండినస్వామిద్రోహియ
నందగుంగావున సదా శ్రీవేంకటేశ్వరకైంకర్యమే సేయుచుండవలయునని
వరాహస్వామి భూదేవికుపదేసించిన క్రమంబు వ్యాసమునీంద్రుండు తెలిసి
తదుపదేశక్రమంబునాకానతిచ్చె నావృత్తాంతంబు మీకుంజెప్పితిననినసూ
తుంజూచి శౌనకాదులిట్లనిరి॥ ఉ॥ సూతమహానుభావ పరిశుద్ధములై తగు
యోగమర్మముల్। ఖ్యాతిగభూమిదేవికి నఖండకృపన్ గిటిసెప్పగామహా।
ప్రీతినిబాదరాయణుడు పెంపువహించి గ్రహించినట్టివా । గ్వ్రాతమునీకు
జెప్పుటను వాసిగజెప్పితినీవుమాకహో॥ సీ॥ సంతోషమయ్యె వేదాంత
వేద్యుండైన వేంకటేశార్చనావిభవములను । మాకు దెల్పుమటన్న మది

శ్రీవేంకటేశ్వరాష్టోత్తర ప్రభావము.

సంతసించియా సూతు డిట్లనియెసంప్రీతి మెఱయ । ననఘాత్మలార మీర
డిగిన విధముగా ఘనుడైన సేషుని గపిలగురుడు । ముదముతో నడుగని
మ్మొగ శేషుడనెనిట్లు మునినాథ వినుమది ముఖ్యముగను । గురుతరంబు
హరిప్రీతికరముపరమ । గోపనీయమనుమది తాశపాపహారము। రమ్యమష్టోత్తర
శతంబు రమ్యఫలద । మగుచు దీపించునది యెట్లు నని నవినుడి॥ గీ॥ స్వర్ణ
దిని బుట్టినట్టి సువర్ణకమల।జలమునుగొని దెచ్చి వెంకటేశ్వగుని బ్రహ్మ। దేవు
డష్టోత్తర శతంబునై వెలుంగు। నామముల బూజజేసి సానందుడగుచు॥
తే॥ ప్ర్యాఖచే సర్వలోకపితామహుండు । సకల కామ్యార్థముల నంది
సంతసించె । నట్టియష్టోత్తర శతంబునైననామ । ములబఠించుట కెవ్వరైన
ముందుగాను॥ వ॥ ప్రణవ పూర్వకంబుగా శ్రీవేంకటేశాష్టాక్షరీ మహా
మంత్రంబు న్యాసయుక్తంబుగా జపంబు జేసి హరికి సమర్పించి తదనంత

రంబున ధ్యానావాహనార్ఘ్య పాద్యాచమన స్నాన వస్త్ర యజ్ఞోపవీత
గంధాక్షతంబులు సమర్పించి వెంకటేశాష్టాక్షరీమంత్రంబు జపించి శ్రీవేం
కటేశాయనమ యని యష్టోత్తర శతనామంబుల నుచ్చరించుచు పాదాది
శీర్షపర్యంతంబుగా సర్వాంగార్చనంబు జేసి ధూపదీపనైవేద్య తాంబూ
ల సువర్ణ పుష్పకర్పూర నీరాంజన మంత్రపుష్ప ప్రదక్షిణ నమస్కా
రంబులు సమర్పించుచు నదేక ధ్యాన నిష్ఠుడైన భక్తునకు శ్రీ వేంకటేశ్వ
రుండు ప్రసన్నుండై యైహికాముష్మిక ఫలంబులనిచ్చు నీయష్టోత్తరశతం
బతిగోప్యంబగు శ్రద్ధాభక్తులుగలవాడై గురువిశ్వాసంబుగలిగితద్గురుముఖం
బుగాదెలిసిపఠించినవాడు కృతార్థు డగునంచు జెప్పెనని సూతుండుశౌన
కాదులతోమఱియునిట్లనియె॥ చ॥ కపిలమునీశ్వరుండడుగగా మునుశేషుడు
సమ్మతించిని। స్ఫుటముగానుదత్క్రమముకర్దమపుత్రునకొప్పజెప్పెనా।
కపరిమితప్రభావుడగు నాకపిలుం డుపదేశమిచ్చె మీ । కిపుడెఱిగించితిన్
వరమునీశ్వరులార తదీయగోప్యమున్ ॥ క॥ ఈయష్టోత్తర శతమును । బా
యనిసద్భక్తితోడ బారాయణమున్ । జేయుమహాసాత్వికులకు। నాయహిగిరి

నైమిశారణ్యమునులు వేంకటాద్రికివచ్చుట.

వాసుడిచ్చునవ్యయపదమున్॥ చ॥ అనవినిశౌనకాదులు మహాద్భుతమందు
చువేంకటేశ్వరుం। గనుగొననిశ్చయించుచునఖండతరంగభక్తిచేత నేమనుట
కుదోపకున్నవిధమిప్పుడుసూతుడుసూచియిట్లనెన్ । మునివరులారమీకిపుడు
ముచ్చటగానికనేమిసెప్పుదున్॥ తే॥ తెలుపుడన సూతుజూచి యాదివ్యము
నులు।పలికిరిట్లని వేంకటపర్వతంబు।చూడవలెననిమాకుబల్వేడుకాత్మ।లం
దుజనియించెశ్రీవేంకటాద్రిమహిమ॥ క॥ వినిమాశ్రవణంబులుతృ। ప్తినిబొం
దెను నేత్రములకు బ్రేమఘనంబై।జనియించెను వేంకటగిరి। కనుగొనివచ్చెద
మునూతకరుణోపేతా॥ మ॥ అనియమ్మౌనులు వల్క సూతుడు మునీంద్రా
ళిన్ విలోకించియి। ట్లనియెన్ దాపసులార మీరచటకింకాలస్యమున్ జేయ
కం। జనియావేంకటశైల శృంగమును నాశ్చర్యంబుగాజూచియం। దొన
రన్ శేషగిరీశ్వరుం గనుడిపొండుత్సాహముప్పొంగగన్॥ మ॥ అనియాసూ
తుడు వేంకటాద్రి విభవం బాశ్రీనివాసోన్నతం। బునుసామిత్వమునొందు
తీర్థమహిమంబున్ భూవరాహాఖ్యనొం। దిననారాయణుచిహ్నముల్మఱి
యు దద్దివ్యప్రభావంబులన్ । వినిపింపన్విని సంయముల్వెలగి యవ్వేళం
బ్రయాణంబులై॥ సీ॥ గౌతమజాబాలి శక్యపాంగిరస శ్రీవత్సకౌత్సమైత్రే
యపులహ। కణ్వగార్గేయ మృకండుభరద్వాజ కౌశిక దేవలక్రతుపులస్త్య।
ముఖులై నట్టిసన్మునులంద ఱానైమిశారణ్యమును వీడియపుడుగంగ। సా
న్నిధ్యమునజేరి స్నానంబులొనరించి యటిజనిగౌతమియందుగృష్ణ। వేణి

యందును గ్రుంకియావిమలమార్గ। మందుగలపుణ్యతీర్థంబులందుగ్రుంకు।
లిడుచుసద్భక్తితో వేంకటేశుజూచు। వాంఛతోవచ్చియమ్ముని వరులునెల్ల॥
వ॥ శ్రీవేంకటాద్రికి ప్రదక్షిణంబుగా గపిలతీర్థంబునకువచ్చి తత్ప్రముఖం
బులయందు గ్రుంకులిడుచు వేంకటాచలారోహణంబుచేసి మేరుగిరిసమా
నంబులై సువర్ణప్రభలనొప్పుచున్న శృంగసమూహంబులను నవరత్నకాం
తిసంగతంబులైన సానుదేశంబులను ఫలపుష్పభరితంబులైన పుణ్యవృక్షస
మూహంబుల నుగంగాసమానంబులైన యనేకపుణ్యతీర్థంబులను శుకపిక
కలకంఠ మరాళమయూర ప్రముఖవిహంగ సమూహంబులను సింహవ్యా
ఘ్రవరాహప్రముఖ మృగగణంబును గరుడగంధర్వ యక్షకిన్నర సమూ
హంబులను వినోదంబుగాజూచుచు నందుగల పుణ్యతీర్థంబులయందుస్నా
నంబులుసేయుచుసామగానంబులొనరించుచువచ్చియప్రాకృతజలపూరితం
బును గనకకమలకల్హారపరివృతంబునైన స్వామి పుష్కరిణినిదర్శనంబుచే
సి సభామంటపంబునందునిలచిశ్రీవేంకటేశ్వర దర్శనంబుచేసిమ్రొక్కుచు
బులకాంకురితశరీరులై యానందబాష్ప ధారాపరిపూరితనేత్రులై గద్గద
కంఠులై వేదవేదాంతగుంభితోక్తుల ననేకప్రకారంబులుగావినుతించితద
నంతరంబున॥ సీ॥ శ్రీనివాసునిజూచి యానందపరవశులైజడల్జిరాడ నా
డియాడి। యిదమిద్ధ మననేరకెనలేని ముదముతో నిందిరేశ్వరుచెంత నెగిరి
యెగిరి। భగవదావేశసంభరితాత్ములై నిల్చిచక్కగాజందులుద్రొక్కిత్రొ
క్కి। ఘనపదక్రమజటాకలిత సర్వంబుల సకలవేదంబులు చదివిచదివి। ని
లిచి నిష్ఠాగరిష్ఠులై నిరుపమానుడైనశ్రీస్వామిసౌందర్య మాసషేత। గను
లపండువుగాజూచి మనములచట।మగ్నములుచేసి భక్తినమ్మౌనివరులు॥ క॥
అష్టోత్తరశతనామము। లిష్టముగానుచ్చరించి హేమాబ్జములన్ । సృష్టిస్థితి
కారణునా। శిష్టులుపూజించిపురుషుడు చిత్తములలరన్॥ సీ॥ అప్పుడుకోటి
సూర్యప్రకాశాంగుండు నాజానుబాహుండునచ్యుతుండు।పరిపూర్ణచంద్ర
బింబసమానవదనుండు మందస్మితాస్యుండు మాధవుండు। సలలితమకర
కుండలయుక్తకర్ణుండు మణికిరీటోజ్జ్వల మస్తకుండు। శ్రీవత్సలాంఛనాం
చితదివ్యవక్షుండు లలితపీతాంబరాలంకృతుండు। శంఖచక్రధరుండు నద
బ్జపత్ర। లోచనుండు పరాత్ముండు లోకకర్త। యైననారాయణుండు ద
యాళుడగుచు। మౌనులనుజూచిపలికె సమ్మతముగాను॥ చ॥ మునివరులార
మీరిటకు ముచ్చటగానను జూడవచ్చినం। దునబహుభక్తిపూర్ణులనితో
చెనుమీకువరంబులేమియి। త్తునుదగదెల్పుడందఱును దూరమువచ్చితిరం
చుబల్కగా। వినిఘన తాపసోత్తములు వేంకటనాథుని జూచిమ్రొక్కు
చున్॥ సీ॥ పలికిరిట్లని పరబ్రహ్మస్వరూప వాఙ్మానసాతీతుడవైననీవు।

వైకుంఠమునుండి వచ్చి వేంకటగిరి యందున్ననిన్నుమే మనిశమాత్మ । లం
దుజూచుచునుందు మాదివ్యమంగళవిగ్రహుండవు శ్రీ వేంకటాద్రి । యందు
జూచితిమిచర్మ చక్షులతో నింతె చాలుమాకు వరంబులేలనింక । కరుణతో
మాకు మోక్షమార్గమునుజూపు । వలసినదేకాని మఱివేఱెవరమునొల్ల ।
మనిననారాయణుడు దరహసితవదను । డగుచుమౌనుల జూచియిట్లనియె
మగిడి ॥ మ ॥ మునులారాబరిపూర్ణ కాములు మహాముఖ్యుల్ జగత్పావను
ల్ । గనుకన్ మీరువరంబు లొల్లమనినిష్కామత్వముం బొందినం । దువసం
తోషము బొందితిన్ బరమశాంతుల్ మీకుగానూర్ధ్వముల్ । పనిలేదా
త్మల మద్గుణానుభవమే పాటింపుడశ్రాంతమున్ ॥ క ॥ మీమనములు నే
దెలియుట । కై మేలు వరంబులడుగు డంటినిమీని । ష్కామత్వము
గంటినిమీ । కీమీదటమత్పదంబు నిచ్చెదప్రీతిన్ ॥ క ॥ ఘనతరకామ్యార్థ
ములను । మనుజులకొసగుచును విపులమహిమాఢ్యుడనై । యనుపమమగు
బ్రహ్మోత్సవ । మొనరగనంగీకరించుచుండెద నిచటన్ ॥ సీ ॥ మొనసికన్యా
మాసమునమహోత్సవమిందు మాకజుడొనరించినాడుగనుక । వానినంక
ల్పంబువరుసగా నేవృద్ధిబొందింపదలచి యీభూప్రజలను । గొండకురప్పించి
కోరువరములిచ్చి యఖిలభోగంబు లిందనుభవింతు । నిట్టిబాలీల బట్టు
గాథలపుచు భజనచేయుచునుండు భక్తజనులు । దూరముగనున్న దగ్గ
ఱ జేరియున్న । వారికిష్టార్థములనిచ్చి వారివాడ । నగుచు రక్షించుచుం
దు దేహాంతములను । బుణ్యగతిని వారికో పుణ్యులార । క ॥ అనిహరి పలి
కిన పలుకులు । విని ముదమందుచును మౌనివిభులటం వారిన్ । వి
నుతించుచు బంచాబ్దము । లొనరగ శేషాద్రిమీదనుండిరి వేడ్కన్ ॥ క ॥
అటుపిమ్మట మౌనుల వేం । కటగిరి నాయకుడుసూచి కరుణనుమీరి ।
చ్చటనుండ నేలనాశ్రమ । మిటమీదట జేరుడో మునీశ్వరులారా ॥ సీ ॥ అని
యప్పుడాసతిచ్చిన వేంకటేశ్వరునకు శ్రీభూనీళలకును మ్రొక్కి । వీడిపో
వుటకు గాళ్ళాడకహరి మోములోచనోత్సవముగా జూచిచూచి । యానంద
బాష్పంబు లక్షుల వెడలగా నిగమాంతసూక్తుల బొగడిపొగడి । తనియకా
స్వామిసుందర రూపమునుజిత్త నీరజాతములందు నిలిపినిలిపి । తన్మయత్వం
బు నొందియాతపసులప్పు । డాయనంతునివిశ్వమోహనుని బాయ । జాల
కుండిరి యందఱు జాలిచాల । నొందగా నిట్టులనియె బద్మోదరుండు ॥
తే ॥ పరమమునులార నిర్గుణబ్రహ్మమైన । నేనుసగుణవిలాసమున్మానవులకు ।
జూపి రక్షింపం దలంచి యిచ్చోట నిలచి । యుండినట్లుండు నంతట నిండి
యుండు ॥ ఉ ॥ కావునమద్విమానగమిలగల్గదుపూర్వవివేకికింతటన్ । నావిమల
స్వరూపమును నాటగజూపుచు నుండుగాసన । ధ్యానవచేత వాడునను

గట్టిగనంతట జూచుచుండు మీ । రావిధమున్ గ్రహించిచనుడక్కడనిక్కడ
నేనయుండుదున్ ॥ తే ॥ పుణ్యతమమైన నైమిశారణ్యభూమి । కరుగుడనిమౌని
వర్యుల కానతిచ్చి । మౌనముద్రను ధరియించి శ్రీనివాసు । డప్పుడర్చా
కృతినినిల్చెనద్భుతముగ ॥ తే ॥ అప్పుడందు శిలావిగ్రహంబుకరణి । నమరి
యుండిన శ్రీవేంకటాద్రివిభుని జూచిముని । నాయకులుచాలజోద్యమంది ।
పూర్ణభావనచే హరిబొగడిరపుడు ॥ శ్లోకములు ॥ సరోజపత్రలోచనంను సా
ధులోకపాలనం । చరాచరాత్మక ప్రపంచసాక్షి భూతమవ్యయం । పురా
రిపద్మజామరేంద్రపూజితాంఘ్రిపంకజం । స్మరామి వేంకటేశ్వరంచసాగ
రాత్మజేశ్వరం ॥ ౧ ॥ పురాణపూరుషంనమ స్తపుణ్యకర్మరక్షణం । మురాసురా
దిదానవేంద్రమూర్ధజాలశిక్షణం । ధరాధరోద్ధరం ప్రశాంతతాపసాత్మవీక్ష
ణం । స్మరామి వేంకటేశ్వరం । చసాగరాత్మజేశ్వరం ॥ ౨ ॥ శరాసనాదిశస్త్రబృం
దసాధనంశుభాకరం । ఖరాఖ్యరాక్షసేంద్రగర్వ కాననోగ్రపావకం । నరాధి
నాథవందితం నగాత్మజాత్మసన్నుతం । స్మరామి వేంకటేశ్వరంచ సాగ
రాత్మజేశ్వరం ॥ 3 ॥ సురారిశౌర్యనిగ్రహం । ధరామరామశోషణం । సు
ధాతరంగభాషణం । స్మరామి వేంకటేశ్వరం చసాగరాత్మజేశ్వరం ॥ ౪ ॥
అనియివ్విధంబున వినుతించి హరికిబునః పునః ప్రమాణంబులుచేసి వెంక
టాద్రిడిగ్గికపిలతీర్థమార్గంబునకరిగి ప్రదక్షిణంబుగానరిగి నైమిశారణ్యం
బుజేరియచ్చట సూతుంజూచి యిట్లనిరి ॥ క ॥ సూతానీ కరుణనువి । ఖ్యా
తిగ శ్రీవేంకటాద్రి కరిగితి మచటన్ । ప్రీతిని నీవెఱిగించిన । రీతులమే
మెల్లదగ్గిరినిగంటిమయా ॥ శా ॥ ఓహో నీయకలంకవాక్కులకు మాకుత్సా
హమ్మున్ బుట్టెనీ । మాహాత్మ్యం బధికంబు చూడ నిలసామాన్యుండవే
సూతమా । తోహెచ్చైతగినట్టి చిత్రములు సంతోషంబుగా జెప్పిన ।
ట్లాహైరణ్య గిరీంద్ర మందుగల వైనం బెట్లు గన్గొంటివో ॥ సీ ॥ భర్మాద్రి
కరణి నప్పర్వతంబున్నది చైత్రరథము రీతినద్వనంబు । గనుపించు చున్న

మునులు నైమిశారణ్యమునకు జనిసూతునుతించుట.

ది ఖగమృగాదులు జాతివైరముల్విడిచి యవ్వనమునందు । జరియించు
చున్నవి స్వామిపుష్కరణి సంపూర్ణమై యున్నది భూవరాహ । దేవుడాప
డమట దీపించుచున్నాడు తద్దక్షిణంబున దప్తహేమ । కుంభములనొప్పు
చుండెడిగోపురములు । మణులచేనొప్పు ప్రాకార మంటపములు । నమరి
యున్నవి తన్మధ్యమందుదివ్య । కాంతినొప్పు విమానంబుగంటిమయ్య ॥
శా ॥ మేమాదివ్యవిమానమధ్యమువలక్ష్మీకాంతునీక్షించితి । తానాఘూర్ణ్యం
బవనిల్చి మ్రొక్కితరినాశ్చర్యంబుగానంతలో । నేమా మేము శరీరముల్మ
రచియుండింతె నలక్షింపకా । స్వామింజూచుచునాడ యుండితిమిమాసంతో

ముప్పొంగఁగ॥ క॥ అటువలెనాడితిమాపి। మ్మటహరినర్చించితిమి స
ంధానమునం। గుటిలత లేకనుశ్రీవేం। కటపతిమాట్లాడె జలదగంభీరము
గా॥ క॥ ఆమధురోక్తులువినుచును। మేముచ్చట నుండ మాకుమిత్రునిరీ
తిగా। నైమిశమునకరుదెండని। యామాధవు డానతిచ్చియర్చాకృతియై॥
॥మౌనముద్రనుధరియించి మగిడిమాట। లాడకుండిన జక్రిమాహాత్మ్య
ముచట। జూచియాగిరిడిగ్గియిచ్చోటికిపుడు। వచ్చితిమి మేమునద్గుణ వ్రాత
పూత॥ క॥ నీవెరిఁగించినచిహ్నము। లా వేంకటగిరినిగంటి మహాహోయవినీ।
బావమునకుగనిపించెనో। నీవేచూచితివొ సూతనిఖిలఖ్యాతా॥ సీ॥ అనినతావ
స్తోత్తములంచటుప్రీతితో నడుగగాసూతు డిట్లనియెనపుడు। ముసలారమా
నవ్య మునికటాక్షము గల్గినది మొదల్గాసకలార్థములును। దోచునామదికి
నాదొడ్డతనముగాదు బాదరాయణుని ప్రభావమింత। గావునను గొప్ప
గాజూడబని లేదుమీరుధన్యాత్ములిమ్మైయినినన్నుగరుణమీరగ నడిగినకత
ననేను। జిత్తమందిటు భావించిచెప్పినాడ। నంతియేకాని శ్రీవేంకటాద్రియం
దు। జూచిచెప్పితిననిమీకుదోచవలదు॥ గీ॥ తారశీకరసికతావితానముల
ను। గణుతిసేయగవచ్చు వేంకటగిరీంద్ర। నాయకునిలీలలన్నినిర్ణయముగా
ను। శేషుడైననులెక్కించిచెప్పగలడె॥ క॥ శ్రీకర వేంకటనాథుని। ప్రాక
టచరితములుకొన్ని భవహరములుగా। నాకుఁదోచినరీతిని। మీకుఁ
జెప్పితిసంయమిప్రభులారా॥ సీ॥ ఈకథవ్రాయువా రదిచదివెడువారువిశ్వా
సయుక్తులై వినెడివారు। నాయురారోగ్య భాగ్యములననుభవించి పు
త్రపౌత్రాదులగుదురు భూతలమున। గమలాప్తచంద్రనక్షత్రంబులున్నంతకాల
మీకృతిశుభకరముగాను। దరిగొండహరియైనయురగాద్రిపతికృప భూలో
కమునవృద్ధిబొందియుండు భూవరాహప్రభువునకుసత్పుణ్యనిధికి। లక్ష్మీకినిమ
ఱిభూనీళలకునుహరికి। శేషగిరికినిదరిగొండశ్రీనృహరికి। మంగళముగల్గవల
యునోమహామునులార॥ క॥ అనిసూతుడునద్భక్తిని। మనమలరగ వేంకటాద్రిమా
హాత్మ్యంబుఁ। వినుటకుగోరినశౌనక। మునివరులకుజెప్పెనధిక మోదము
మీఱఁ॥ క॥ శ్రీవిభ్రాజితచరితమ। హావిభవోన్నతజగత్త్రయ ప్రఖ్యాతా।
శ్రీవేంకటగిరినాయక। పావనతరిగొండనృహరి భవదురితహారీ॥ మాలిని॥
సరసిజదళనేత్రా సన్మునిస్తోత్రపాత్రా। సురవనవర చైత్రా శోకవల్లీలవి
త్రా। సురుచిర[illegible]త్రా సూరిచిత్తాబ్జమిత్రా। దరహసితసువక్త్రా ధారుణీ
[illegible]కళత్రా॥

గద్య.

ఇది శ్రీతరిగొండ [illegible]సింహ కరుణాకటాక్ష కలిత కవిత్వ విచిత్రక
[illegible] వేంగమాంబా ప్రణీతంబైన శ్రీవేంకటాచ

మాహాత్మ్యంబను వరాహపురాణంబునందు జక్రరాజదిగ్విజయంబును
శ్రీవైష్ణవధర్మప్రశంసయు విహితసత్కర్మప్రకారంబును యమనియమా
దియోగాభ్యాసక్రమంబును శ్రీవేంకటేశాష్టోత్తర శతనామ ప్రభావం
బును నైమిశారణ్యవాసులైన మహామునులు వేంకటాద్రికి వచ్చుటయు
శ్రీవేంకటేశ్వరుండామునులకు ప్రత్యక్షంబై భాషించుటయు నమ్ముని
లు వేంకటేశ్వరదర్శనంబు జేసి తదాజ్ఞాధారులై క్రమ్మఱ నైమిశారణ్యం
బు జేరుటయు నందుసూతుంగనుంగొని వినుతించుటయు మునిసహితంబుగా
సూతుండు శ్రీవేంకటేశ్వరస్వామివారికి మంగళశాసనంబు జేయుటయు
నను కథలంగల.

తృతీయాశ్వాసము - సంపూర్ణము

శ్రీరస్తు.

శ్రీవేంకటాచలమాహాత్మ్యము - చతుర్థాశ్వాసము.

భవిష్యోత్తర పురాణము.

శా॥ శ్రీనారాయణమాత్మ మూలమనఘం శ్రీవత్సవక్షస్థలం। నా
నాస్థావరజంగమాత్మక జగన్నాథం ప్రధానాశ్రయం। ధ్యానధ్యేయమ
చింత్యమవ్యయపరంధర్మ స్వరూపంసుపూ। ర్ణానందం తరిగొండ శేషవసు
ధరాద్యక్షం భజేహంసదా॥ ఉ॥ శ్రీరమణీ మనోహరుని శేషశయానుని
సర్వశాశ్వతుసం। హారునిధీరుఁ। నఖశిఖాహతరాక్షస వక్షునిఁ సహా। ప్రార
సరోజహాసుని బదానతదైత్యకుమారపాలకుఁ। గోరిభజింతు నేను
దరిగొండ నృసింహుని శోషితాంహునిఁ॥ చ॥ కలశపయోనిధింబొడ
[illegible]కల్పన్నల్ల వంటలకాటపట్టునై। జలరుహనాభవక్షమున సాంద్రవిలాస
మునన్వసించు యు। జ్జ్వలతరశుభ్రతోయది నివాసతటిల్లత మాడ్కి
యానిరిఁ! వెలయుదలంతు మోక్షపదవీపరిణాహమతిఁ మదాత్మలోఁ॥
చ॥ విలసితహార్తికప్రభల వెల్లుసితోత్పల దూళి కాన[illegible]జ్జ్వ
చు నాథునిలసత్క నకధ్యుతులీను మేనితో। న[illegible]
కౌమాలిక భాతియుండుమే। త్వాలదుక నాది[illegible]నిలతమేయు! గొల్చెద
[illegible]॥ శా॥ సర్వేష్టంబగు మద్గువం[illegible]లిచి భావ్య[illegible]
[illegible]। నిర్వాణప్రదుడై వినాయకుని వా[illegible] నిల్పుచున్

గీర్వాణాంధ్ర కవీంద్రులఁ దలఁచి యత్యున్నతాత్మ బోధోల్లస । త్పూర్వాచార్యుల పాదపంకజములం బూజింతు వాక్సిద్ధికై ॥ క॥ పంకజహిత శశినేత్రక । లంకరహిత మోక్షదక్ష లక్ష్మీరమణా । శంకరవిధి సన్నుతపద । పంకజ తరిగొండనృహరి పాపవిదారీ ॥ సీ॥ అని యిష్టదేవత నాత్మాబ్జమందు భావించి సేవించి శ్రీవేంకటాద్రి । మాహాత్మ్యమందు వరాహ పురాణంబు ముప్పది యధ్యాయములను దొలుత । మొనసి మూడాశ్వాసములు చేసి యావరాహస్వామి కర్పించి యంతమీఁద । రహి నీభవిష్యోత్తరపురాణమున శ్రీనివాసవిలాసము ల్వసుధమీఁద । బ్రజకు దెలియుటకై పద్య పరిపాటి గాను । నే నురచియింతు దరిగొండనృహరికరుణ । నీపుడు మీరాకథాక్రమం బెట్టులనిన । వినుఁడి నాయందు దయయుంచి విబుధులార ॥ ఉ॥ శ్రీకరమై మిశాటవినిశిష్టముఁ దల్పరమాద్భుతంబుగా । బ్రాకటభక్తి మీరఁగ వరాహపురాణము విన్నమీఁదను । శ్లోకుని సూతుఁ డే మరల జూచుచు వేంకటశైలమిద్ధరన్ - జోకగ నే యుగంబున ను శోభితమై పొగడందు జెప్పవే ॥ వ॥ అనిన విని సూతుం డిట్లనియె మీరు నన్నడిగిన ప్రకారంబుగా జనకుండు శతానందు నడిగిన నతనికతడు చెప్పిన పూర్వేతిహాసంబు జెప్పెద ననిమఱియు నిట్లనియె ॥ సీ॥ వినరయ్య మునులార విశ్వాస మొప్పగా ఘనతర త్రేతాయుగంబునందు । జనకుడు నిర్మలస్వాంతుడై శాంతుడై యిల మిథిలాపురం బేలుచుండి । తన తమ్ముడగు కుశధ్వజుఁ డనియెడివాని సుతులకు దా గన్న సుతులకొప్పు । పతులను దనలోన భావించి వెదకుచు దొరకునే తగిన బంధుత్వమిలను । నలువురగు కన్యలకు నరనాథసుతులు । నలువు రొకరయింట యున్నను నతిముదమున । వారికీ బాలికల నియ్యవచ్చు ననుచు । జింత జేయుచునుండగా నంతలోన ॥

క॥ చనుదెంచె శతానందుం । డనుసంయమివిభుడు మోదమలరగ నపుడా । జనకుండమ్మునిఁ గనుఁగొని । వినయంబున లేచి మ్రొక్కి విశ్వాసముతోన్ ॥ గీ॥ అచట నమ్ముని కర్ఘ్యపాద్యాది విధుల । బూజగావించ నమ్మునిపుంగవుండు । నజకు గూర్చుంట నియమించి సంతసించి । చెలగి నృపుచింత భావించి పలికె నిట్టు ॥ తే॥ మానవాధీశ సీతకు మాండవికిని । నూర్మిళకు శ్రుతకీర్తికి నొగి వివాహ । యత్నములు సేయవలయు నింక తిరయమున । వెలదు[illegible]లన్ వెదకవయ్య ॥ సీ॥ అని ముని పల్కగా విని మిథిలేశ్వరుం[illegible] నట్టి [illegible] నపుడు । సంయమీశ్వర నేను సవనంబు గావింప భూమి ద్రవ్వింప న[illegible]ముగా ను । ధరలో జనించెగదా సీతలో[illegible] మాతయుటంచు నాము[illegible]దోచి । యున్నది యిపుడట్టి యుర్వీతనూజకు పవ్రునకు దగు [illegible]కైన । సీతచిహ్నము లన్ని లక్షించిచూచి

శ్రీరమాదేవి యంశ బ్రసిద్ధమిట్టి । సతికి హరి యంశగలవాడె పతిశయమున । గావలయునట్టి పురుషుండు గలడె ధరను ॥ క॥ హరిపూర్ణాంశుండై ధర । నరపతి జనియించియున్న నామందిరమం । దిరవుగ నుండెడి శ్రీశం । కరచాపము ద్రుంచు ముజ్జగంబు లెరుగగన్ ॥ చ॥ హరియతడంచు నెంచదగు నంచు బరీక్షకునై ముదంబుతో । సరవిని మీఱ లెల్ల విన శంకర కార్ముక మద్భుతంబుగా । విఱిచిన శక్తిమంతులకు వేడ్క సుభూమిజ నిత్తునంచు నే । నరుదుగ బల్కితిన్ ధరను నట్టి మహాత్ముడు పుట్టియుండునే ॥ సీ॥ అనగా శతానందు డాజనకుని జూచి పలికె నిట్లని మహీపాల వినుము । భూమిజకనువైన పూరుషశ్రేష్ఠుండు పుట్టినాడే చింత బొందవలదు । గరమొప్పుచున్న నల్వురుకన్యలకు దగి యొకరాజు కొమరులీ యుర్విమీఁద । నలువురున్నారు నిర్ణయముగా వారు నీ బాలికామణుల జేపట్టుకొండురు । వేంకటాచల మహిమలన్ వినుము కోర్కె । లన్ని నీకు ఫలించు బ్రహ్మాదులైన । దిక్పతులు నెల్ల వేంకటాద్రిప్రభావ । మమలులై విని కృతకృత్యులైరి భూప ॥ వ॥ కావున నచంచల భక్తిపూర్వకంబుగా వేంకటాద్రి ప్రభావకథ వినినవారి పాపరోగ దారిద్ర్యాది దుఃఖంబులు నశించు సకల శుభంబులు సిద్ధించు నప్పర్వతంబు కృతయుగంబున వృషభాద్రియన బ్రసిద్ధంబై యుండు త్రేతాయుగంబున నంజనాచలంబన విఖ్యాతిం బొందు ద్వాపరయుగంబున శేషశైలంబన నొప్పుచుండు గలియుగంబున వేంకటగిరి యనందగి యుండునని నయాశైలంబునకు నిప్పుడు చెప్పిన నామంబు లెట్లు గలైనని నృపాలుం డడిగిన శతానందుం డిట్లనియె ॥ సీ॥ వృషభాసురుండను వీరుడా కొండపై జేరి మానుల హింస జేయుచుండె । నట్టి బాధలు వరాహస్వామితో జెప్పవలెనంచు వాకిళ్ళవచ్చి మ్రొక్కి । ప్రార్థించి పలికిరో పరమాత్మ యీశైలమున వృషభాసురుం డనెడువాడు । పాపాత్ముడై మమ్ము బాధించుచున్నాడు గావున మీరు శీఘ్రముగ వాని । సంహరింపు డటంచును శరణు బొంది । నట్టి తాపసులను గాంచి యనియె నిట్లు । నిర్భయంబుగ మీరిందు నిలిచియుండు । డసురు నిక బట్టి శిక్షింతు నార్యులార ॥ క॥ అనికిటివారినపుడు వీ । డ్కొనగా మును లరిగి శైలగుహలందు భయం । బును విడిచి తపంబులు గావించ । నఘుని హరి దలచుచుండి రచలాత్మకులై ॥ తే॥ దేవరిపుడు తుంబురు తీర్థమందు । మూడు కాలములను స్నానములను జేసి । చిత్తము[illegible]గ నృసింహ మంత్ర । జపము జేసి నృహరి పూజ సల్పుచుండె ॥ వ॥ తత్స్వాంతంబున నిజశీర్షంబు ఖడ్గంబుతో ఖండించి[illegible] హరి కర్పించుచుండగా నాస్వామికరుణవలన దెగిన దానవశీర్షంబు [illegible] గంతమైనం బడకుచుండు నివేదంబున బంచసహస్రాబ్దంబులు చే[illegible]పూజ మెచ్చి వరాహస్వామి

కరాళ నృసింహరూపంబున వానికి బ్రసన్నుండైనం జూచి వృషభాసు
రుండు నమస్కరించి కేశవానంద గోవింద శ్రీనివాసాదినామంబులఁ గీర్తిం
చుచు ననేకవిధంబుల వినుతించుచున్న నక్తంచరుం జూచి నారసింహుం
డిట్లనియె॥ క॥ వినుదానవ నీమతమును। గని మెచ్చితి వరము వేఁడు కావలసిన
గా। విని వృషభాసురుఁడపుడా। మనుజమృగేశ్వరుని జూచి మందతననియెన్॥
సీ॥ పరమాత్మ నాకంబు బ్రహ్మలోకము మోక్షమైన నేనొల్ల ఘోరాజిభి
క్ష। నడిసెత నీవు దశావతారము లెత్తినప్పటి బలము నీ విప్పుడిడట। ఒ
క్కఁడ వేఱొక్క చక్కఁగా నాతోడ సమరంబు సేయు మో స్వామి యనిన। వి
ని వాని యవివేకమునకు నవ్వుచు విష్ణుఁడనెనిట్లు కదనభిక్ష యిడితి నీవు। గా
గని యిచ్చెదనన్న దానవుండు। నట్టహాసంబు జేయుచు నార్భటించి। సిద్ధముగ
వచ్చి యుద్ధసన్నద్ధుడైన। గర్జనము జేసి వానిపై గవిసె నృహరి॥ వ॥ ఇవ్విధంబున
వృషభాసురుండును విష్ణుదేవుండును సింగంబుల భంగిఁ పొంగి నింగి కెగురుచు నే
లనిల్చుచు గాలాంతకోపమానులై యొండొరులం డాయుచు బాయుచు
గదాకుంతముసలముద్గర శూల భిండివాలాది వివిధాయుధంబులఁ గొని కరికరి
హరిహరి గిరిగిరి పోరిపోరి బోరిబోరసి పెరసి పోరుకరణి ననేకప్రకారంబున వెడి
విద్యుదుడుమిగుడగ గవడంక్షనడుగులిడుచు వడిజెడక బడలక కడు వడి జలంబుల ద
డబడక పిడుగులు పడు వడువున దొడరి పెద్దబొబ్బలు వెట్టుచు నొక్కరొక్కరిని
వెక్కిరించుచు గొక్కరించుచు దిక్కరించుచు గక్కనంబులనిక్కి హుంకా
రంబులు సేయుచును నహంకారంబులం బెంచుచు డీకొని తాకులాడు
చు గేకలు వేయుచు లోకభీకరంబుగా నుఱుముచు దఱుముచు గండ
శిలలు చెండువడి తండోపతండంబులై బెడబెడ బొరలివచ్చి కొండుబండల
పైబడి రెండై నీఖండంబులగుచుండగా గొండకొండకుం జంగున నెగిరి లం
ఘించుచు నిట్లనేకవిధంబుల బహుకాలంబు భండనంబు సేయుచుండె (వం
దవసానసమయంబున మలఁగుదీపంబు మిక్కిలి వెలుగుఁజూపినచందంబున
వృషభాసురాంగబలంబు ప్రచండోద్దండంబై నిండి నరకంఠీరవుని మించి
కబళించుకై వడిం గానవచ్చినం గని [illegible] సురలు నభోమార్గమునం దుండి
నరహరివిజయంబును గోరుచుండి రప్పుడప్పరమపూరుషుం డుపాంగి కొ
ప్పరించుచున్న రక్కసుని గనుంగొని యొప్పుచు చెప్పిన గరుడవాహనా
రూఢుండై సహస్రాయుధంబులు ధరించి వానిపై బడి పట్టికొట్టవచ్చినం జూ
చి దానవుండు మిట్టిపడి పట్టువదలక పట్టుబుజనుచు నఖండలాది నిర్జ
ర భ్రాంతికరంబైన తనమాయాబలంబున ఖగరాజవాహనుండు సహ
స్రభుజుండు సహస్రాయుధధరుండై సత్త్వ [illegible] విష్ణురూపధారిని నిర్మించి న
రసింహునిపై బురికొల్పె నప్పుడమ్మాయావిష్ణురూపంబు మహావిష్ణు

నెదిరించి పోరవచ్చినం గాంచి చక్రి యదిరాక్షసమాయగా నెఱింగి నిజమా
యం బెంచి దనుజమాయానిర్మితవిష్ణురూపంబును మాయంబుసేసి నవ్వ
చు నిట్లనియె॥ సీ॥ చపలరాక్షస నన్ను సరిజేసి కొని పోరవలసి పోరితి నింతవా
ఱ నీవు। ననుగూర్చి జపము మున్నాచరించుటను జంపజాలక దయనింతగాల
మిట్లు। గడపుచునుంటి నింక సహింప నదియేల యనిన మాయావిష్ణువును
సృజించి పురిగొల్పితివి వానిపొడ విల్ల జెడిపోయె నెక్కడ డాగెదవింక మీఁద।
జూడునా సాహసంబైన నేడునకల। శత్రుభీకరమైన నాచక్రవహ్ని। కిచ
టనీ శీర్షమాహుతి నియ్యకున్న। నుర్విపై నేను నారసింహుఁడను గాను॥ తే॥
అని ప్రతిజ్ఞ జేసి చక్రము మందికొసిన। జూచి వృషభాసురుడు పరిశుద్ధమైన।
భక్తితో నారసింహుని పాదయుగళి। ముందుబడి శరణాగతుండై నుతించి॥ వ॥
ప్రణమ్రుండై యిట్లనియె దేవా నీచక్రప్రభావం బింతంతని చెప్ప బ్రహ్మాదులకు
శక్యంబుగాదట కీర్తి యంబరీషాదిరాజులకు విజయంబు లిచ్చునట యది
యుంగాక భవచ్చక్రహతపులైనవారలకు బునర్జన్మంబు రాదట కావున నిట్టి
చక్రంబుచే దెగి ముక్తిబొందెద నిప్పర్వతంబునకు నా నామధేయంబిడుం
డని ప్రార్థింపగా నాస్వామి సమ్మతించి వాని మెచ్చి యాలింగనంబిచ్చి మో
క్షంబొసంగి యిప్పర్వతంబు కృతయుగంబున వృషభాద్రియనుపేర బ్రకా
శించుంగాక యని పలికె నప్పుడాస్వామి శీర్షంబున దేవతలు పుష్పవర్షంబు
లు గురియించి వినుతించి నాకసంబునకరిగి రంత గుహాంతరంబులందున్న ము
నులు వచ్చి సన్నుతింపగా మీరు నిర్భయంబుగా నిందుండుడని యానతిచ్చి య
ద్దేవుండు తిరోధానంబునొంది భూదేవీసహితుండై యిచ్ఛావిహారియై యుం
డెనని చెప్పిన శతానందుం జూచి జనకుం డిట్లనియె॥ సీ॥ మునినాథ వృషభాద్రి
యనుదాని కంజనాచలమను పేరెట్లు గలిగె ననగ। నాశతానందుఁ డి
ట్లనియె గేసరియను వనచరోత్తము భార్య తనకు సుతులు। గలుగకుండగ
మతంగ ఋషీశ్వరుని జేరి మ్రొక్కి యిట్లనియె నో మునివరేణ్య। పుత్రహీను
లకెందు బుణ్యగతులు గల్గ వను వేదపూరుషుండందువలన। వరకుమారుడు
నాకు గావలయు నందు। కేటు తపము జేతు మీరానతీయుడనుచు। నంజ
నాదేవి ప్రార్థించి యడుగగాను। వినికరుణ నతడప్పుడా వెలదికనియె॥ తే॥
పాలతి యిచ్చటి పంపకు పూర్వముగను। జనగ నేబదియైదు యోజనములం
త। మార్గమందు నృసింహాశ్రమస్థలంబు। గలదు దానికి యామ్యదిగ్భాగమం
దు॥ వ॥ ప్రకాశించుచున్న నారాయణాది ప్రదేశంబులందు బరమపావని
యై యొప్పుచున్న స్వామి పుష్కరిణికి నుత్తరంబుగా క్రోశమాత్రదూరం
బున నాకాశగంగాప్రవాహంబున్న దిన్నీవందు జేరి త్రికాలస్నానంబు లా
చరించుచు ద్వాదశాబ్దంబులు తపంబు జేయుచుండు మంతనుతుం డుదయిం

యుద్ధంబు మీకారక చేసినఁ గకవికనొందిలోకములు మనవు। గాననీకొక యుక్తినేను జెప్పెద శేష వినుమది యెట్లన్న గనకనగము। నందుబుట్టిన పరవేంకటాద్రి చుట్టు । చుట్టుకొని ఫణములఁ బిగఁబట్టియుదుము। చుండు వాయుపుత్రునా పైఁడికొండి నెగర। మీటగాదొడ్డవాడె సమీరుఁడనుచు॥ గీ॥ పలికె పవన నీవా పన్నగేంద్రుఁడు చుట్టి । పట్టియున్న గిరిని బట్టి పైకి। నెగరమీటగాన హెచ్చునీ పటుమీట। లేక యున్న హెచ్చు లేదు నీకు॥ వ॥ అని విష్ణుం డానతిచ్చిన విని మహాప్రసాదం బని ప్రమోక్కి పవన శేషులిద్దఱుం జని వేంకటాద్రిఁ జేరి రందు బన్నగేంద్రుఁ డప్పర్వతంబు చుట్టును జుట్టుకొని సహస్రఫణంబులన దుమం బిగం బట్టియుండె నంత వాయుదేవుండు నిజశక్తి పెంచి యగ్గిరిపై వీచుచుండె నివ్విధంబున॥ క॥ శోడిబడక నిలుదు మెఱయుచు। విడివడి వగవగదు శైలవితతులపుడు బల్। గడగడ వడకుచునంతట బెడబెడ బొరలాడ జూచి భీతాత్మకులై॥ క॥ అప్పుడు బ్రహ్మేంద్రాదులు। దప్పక గుమిగూడి మారుతను చేరంగటికిం। దప్పుటపుగులిదుచుఁ జని। తెప్పున నిట్లనిరి చాలదిగులుం బడుచుఁ॥ సీ॥ ఓ వాయుదేవ నీవుత్పాత హేతువై విసరుచుండుటకిది వేళగాదు। చాలించు గల్పాంతసమయమందిటు సేయవలయు నిప్పుడు వీవవలదు నిలుపు। మది వారు ప్రార్థింప ననిలుఁడా గోషంబు విడువక మఱిమఱి విసరఁ జూచె । పవనునితో మస్వభావంబుగని చని శేషాహి చెంగట జేరి వినుతి। జేసి యిట్లని పలికిరో భానురాత్మ। నీబలం బెక్కువైనది నీరజాతు। డెఱుఁగు గౌరీ మనోహరుం డెఱుఁగు మేము నెఱుఁగుదుము నీ ప్రభావంబు నెన్న దరమె॥ వ॥ అని బహువిధంబులఁ బ్రార్థించిన శేషుండు పట్టిన పట్టు విడువకుండినఁ జూచి బ్రహ్మేంద్రాదులు మఱియు నిట్లనిరి॥ క॥ వినుమో భుజగకులాధిప । కినిసి మహాశక్తి హేమగిరివరతనయుఁ। ఘనముగ బిగఁబట్టిన నిన్ను నిలుదుగ దలింపవో పడయ్యా మహాత్మా॥ క॥ అనిలుఁ డనీ కోడడనీ। వనిలున కోడవు జగమ్ములదరిన శింపవి । బనివచ్చు ఱ కాపాడనీ। ఘనరోషమున నడచి పరులఁగావు మహీంద్రా॥ చ॥ ఆరుజులు [illegible] లంచు విదనాడుము సాత్త్వికమూర్తివైన విష్ణునిపదమాశ్రయించి [illegible] ర్ధుడవై బలివి నీకు క్రోధమే। [illegible] నిజశుద్ధసాత్త్విక బలంబున నీవుబలంబున [illegible] షునఫణామౌ త్రిక్రమారునకు గాలికి గెల్పు నొసంగ మేల్మగుణ॥ వ॥ అనియనేక ప్రకారంబులఁ బ్రార్థింపగా శేషుండు కరణార్ద్రచిత్తుండై లోకరక్షణంబు జే యుటకై యొకఫణంబెత్తె నప్పుడప్పవనుండు పొంగి తెప్పున ప్రాణంబు [illegible] దూన ప్రవేశించిన బలంబు కొలది వీగుచు [illegible] నంగుష్ఠంబు కొండ [illegible] చ్చియౌ త్రిపై కెగరమీటు నప్పుడు వేంకటాద్రి గాలపటంబు [illegible] గంగానదికి దక్షిణంబుగా ద్వికోశ యోజన దూరంబున [illegible] యోజనముల దూరంబున సువర్ణముఖీ । [illegible]

సార్ధక్రోశ దూరంబున నొప్పుపుణ్య కాననంబునందుఁ దన్ను జుట్టియున్న శేషునితోడం బడియె నివ్విధంబున శేషునోడించితినని సంతసించుచు బవనుండుని జేచ్చ జనియె జగంబులు కుదిరియుండె నంత శేషాహి తానోడుటకు జింతించుచుండఁగా బ్రహ్మేంద్రాదులువచ్చి శేషు నాదరించి రందు బ్రహ్మ యిట్లనియె॥ సీ॥ విను శేష మారుతంబున నోడితినటంచు జింతింపవలదు నీచిత్తమందు । వేంకటగిరిని నీవంకితంబుగఁ గూడి యువనిపై నుండు నీయందుఁ జక్రపాణి వసించిని న్నేలించునని పల్కి విని ఫణీంద్రుండు చాలవిన్నఁగు చు। బలికెనిట్లని నేను పవనునితో బంతమాడియోడుటను నాయందుఁ దప్పు । గలిగె గర్వంబడంగెనా గర్వమింత । సేసెనిక నేలనా యందు శ్రీధరుండు। నిలుచుననిపల్కి చాలగన్నీరునింప । జూచి శేషునితో దమ్మిచూలి పలికె॥ క॥ వినుఫణివర నీపై నా। వనజదళాక్షుండు కృపనువచ్చి వసింపం । బనినే వెదకెద నికని। మ్మనమున జింతింపవలదు మరుదళనేంద్రా॥ మ॥ హరి నీయందు వసించి యుండడని నీకాచింతనం బేలమర్ । దరచక్రాయుధుడిందు రాదగు ప్రయత్నం బేనుగావించెదఁ । గిరిరూపంబుననుండు మోడితినినా ఖేదంబు వర్జింపుమ । కరుణాత్ముఁ మదిలో దలంచుచును సౌఖ్యం బొందునాగాధిపా॥ క॥ హరినిచటికి రప్పించుట । కరయఁగనే బూటకాపునైతి నటంచున్ । సరసిజగర్భుడు శేషుని। శిరములపై నివిరి నమ్మజెప్పె గరుణతోన్॥ వ॥ అప్పుడా శేషునికి నివ్విధంబుగా నభయంబిచ్చి వీడ్కొని యింద్రాదుల నిజస్థానంబులకు బంపి విరించి సత్యలోకంబు జేరె నంత శేషుండు సాగిలబడి వైకుంఠపతికి సాష్టాంగ దండప్రణామంబు జేయుచు బర్యంకాకారంబు నొందెనప్పర్వత ప్రమాణంబు జెప్పెద నెట్లన్న దశయోజన విస్తీర్ణంబై ముప్పది యోజనంబులనిడివి గలిగి యుండునట్టి శేషాఖ్యనొందిన మహాగిరి ఫణాప్రదేశంబు వేంకటాద్రియు మధ్యప్రదేశంబహోబిలంబును బుచ్చ ప్రదేశంబు శ్రీశైలంబగుచుండఁగా సర్వక్షేత్ర సర్వతీర్థమయంబగుచు సకలఫలద్రుమ పుష్పలతా శోభితంబైన నానావిచిత్రధాతు ప్రకాశంబగుచుండు నయ్యద్రియందు సురబృందంబులు తరుబృందంబులై ఋషిసమూహంబులు మృగసమూహంబులై పితృగణంబులు ఖగగణంబులై యక్షకిన్నరులు పాషాణంబులై యుండఁగా శేషునకు వరంబిచ్చి పోయిన పరమేష్ఠి శేషాద్రియందు వేంచేసి యుండుడని వరాహస్వామిని ప్రార్థింపఁగా నద్దేవుండు వైకుంఠపురమందున్న క్రీడాద్రి గరుడుని చేత దెప్పించి శేషాద్రియందుంచి తానందు వసియించియుండఁగా నాస్వామికి బూర్వభాగమందున్న శ్రీస్వామిపుష్కరిణి గంగాదిపుణ్య తీర్థంబులకు జన్మస్థానంబై మకరమత్స్య కచ్ఛపాది జలచరావాసంబై కమలకుముదాది పుష్పశోభితంబై సరోవరంబని చెప్పనొప్పుచుం

దునప్పుష్కరిణియందు గ్రుంకులిడి జనులుపాపరహితులయ్యెద రదియునుం గాకధనుర్మాసంబునశుద్ధద్వాదశీదినంబరుణోదయంబు మొదలుకొనియారు గడియలపర్యంతంబుగంగాదినదులాపుణ్యపుష్కరణి యందుగలసియుండు నట్టిపుణ్యకాలంబునందాతీర్థంబులో శ్రద్ధాపూర్వకంబుగా స్నానంబుల చేసి నవారుమోక్షార్హులయ్యెదరదియునుంగాకత తీర్థతీరంబున శ్రాద్ధంబులుచేసిన వారిపితృదేవతలమృతపానంబుజేసినంత తృప్తింబొందిస్వర్గంబున నృత్తంబులు చేయుచున్నదు రదియునుంగాక నారాయణుండను బ్రాహ్మణుం డాతీరంబున గ్రుంకు లిడుచుండి హరిదివ్యధామంబున నొప్పెం దె నిది శేషాద్రిప్రభావంబింక వేంకటాద్రి ప్రభావం బెట్లంటేని ॥సీ॥ చెప్పెదవినవయ్య శ్రీకాళహస్తిలో జూడ బురందర సోమయాజి। తనయుఁ డై నట్టి మాధవ నామధేయుండు తనకర్మవశమునందనకుభార్య। యగుచంద్ర రేఖను జగలు రతికి బిల్వనయ్యింతి బ్రీతితోనకట పెద్ద। లింటనుండగ బగలీరతితగదంచు బహువిధంబుల జెప్పినట్టువడక। తలగిపోవుచునుండగాదాళజాల।కతడుప్రార్థింపగాబతియాజ్ఞ మీఱి। దగనిధర్మం బెఱింగియు ధవునిమోము। జాలితో జూచి పల్కెనాచంద్ర రేఖ॥ వ॥ దేవతార్చనాగ్ని హోత్రాదిసత్క్రియలాచరించు సమయంబున దివాక్రీడ కూడునేయని యనేక విధంబుల నదిజెప్పినవినక బలాత్కారంబు జేయుపతిని జూచి సతిమీరు సమిత్కుశతులరై పుష్పార్థముగా నదీతీరవనంబునం దుండుఁడు నేనచ్చటి కుదకంబు దెచ్చుటకై కలశంబుగొని వచ్చెదనచ్చట మీసంకల్ప పూర్తియగుంగాక యని సమ్మతిపఱిచిపంపగా నతండరిగి సువర్ణముఖరినదీ తీరంబునందున్న పుష్పవనంబుజేరె నచ్చటికంతకమున్నగా వచ్చిస్వర్ణభూషణ శ్వేతాంబరాలంకృతయై యొక్కకాలు ముడిచికొనియొక్కకాలిబొటనవ్రేలునేల గ్రుచ్చి యెత్తుచు మోకాలిమీద జుబుకంబునుంచుకొని దీర్ఘనీల కుంతలంబులు మెఱయగా గూర్చుండి యున్న పద్మినీజాతి చండాలస్త్రీనిజూచి యవ్విప్రుండు మోహించె యట్టి సమయంబున దనభార్య వచ్చినంగాంచి నీగుణ పరీక్షకై రమ్మంటినంతియే కానిదినా క్రీడకూడునే నొప్పదు సేయుని చెప్పి దాని నంపించి యాచండాలస్త్రీ సమీపమునకు బోవుచుండగా బ్రాహ్మణుం జూచిలేచి మ్రొక్కి యతిదూరంబుగా బోవుచున్నవాడునుదాని వెంబడించిపోవుచుండగా నాభూసురుం గాంచి యదివెఱచియిట్లనియె॥ సీ॥ ధరణీసురేంద్ర నేడవ్వగా జనుచున్న నీవంటి కిటురానునీతిగాదు। నన్నెవ్వరిని యెంచినావు నేనెఱుగ జండాలి నంచు వచింపజాలి నొంది। యామహీసురు డిట్టులనియె నీవె రేమి చెప్పవెయనగనాచేడవాని। గసినన్నుగుంతల యనిపిల్తురిట్లనీవడుగుచు నను జేరకవల బొమ్ము। నీవు

నా దగ్గరకురాకు నీచజాతి। దాననని పోవుచుండగా దానుదాని। విడిచి పోలేక మఱి మఱి వెంటనంటి। భ్రాంతితో నిట్టులనియెనా బ్రాహ్మణుండు॥ తే॥ భామనీవంటి సుందరి బ్రహ్మదేవు। డంత్యజాతినిబుట్టించి యడవి యందు। గాచి నటువంటి వెన్నెల కరణిజేసె। నిందుకావిధినే మందు నిందువదన॥ క॥ లవణాబ్ధిజ రత్నములను। దివిజులు శిరముల ధరించుతెఱగునననేని। న్నవనిని వరియించెద నని। వివరించి భయంబు విడిచి విప్రుండనగ॥ చ॥ వినియది భీతినొందుచు వివేకముతో ద్విజుమోముజూచి

చండాలస్త్రీ బ్రాహ్మణ సంవాదము.

యిట్లనియెను జారకాంతను మహావిష సర్పమునంటియెవ్వరై। ననుగడతేఱినారె నినునమ్మిన భార్యను వీడినన్నుబొం। దిననిహాముష్మి బరంబు చెడుధీరతతో జను బ్రాహ్మణోత్తమా॥ వ॥ మహాత్మా స్త్రీపురుషజాతి ద్వయంబును నిర్మాణంబు జేసి నాలుగు జాతులు నిశ్చయించి యేజాతి పురుషుడాజాతిస్త్రీని బాణిగ్రహణంబుజేసి స్వభార్యయందు సంతానంబు వడసి పరస్త్రీ సంగము నపేక్షింపక యుండవలయునవి ధర్మశాస్త్రంబులు బోధించుచుండగా నీవట్టి ధర్మంబులు దెలిసియును జండాలస్త్రీ సంగమంబున కొప్పవచ్చునే బ్రాహ్మణుండవై పుట్టి గర్భాదానాదిషోడశ కర్మంబుల నాచరించ నర్హుండవై యుండి నీవు నన్నంటుట దగదదియెట్లన్న నీదేహంబు వేదపూతంబైనది నీశ్రోత్రనేత్ర నాసాపుట జిహ్వాపాణి పాదంబులు పుణ్యకథా శ్రవణ భగవద్దర్శన హరిపాదార్పిత తులసీ పుష్పాఘ్రాణ వేదాధ్యయన దాన తీర్థయాత్రాది సత్క్రియలచేత బవిత్రములైనవి మదీయ శ్రోత్ర పంచేంద్రియంబులు దుష్కథా శ్రవణాది దుష్క్రియలచేత నపవిత్రంబులయినవి కావున నాదేహ సమాగమంబు నీవు గోరవలదని కోకిల స్వరంబుతో ధర్మశాస్త్రవివేక ప్రకారంబులుగా బలుకుచున్న కుంతలను జూచి తాళజాలక నవ్విప్రుండు దానిం గదియంబోవగా బాప భీతిచే నదిరోదనంబు సేయుచు దిగ్దేవతాదుల నుద్దేశించి యీబ్రాహ్మణుండు పాపజాతినైన నన్నుబొంది కులహీనుండై నరకంబులో బడనుద్యుక్తుం డగుచున్నాడు నావలన దోషంబులేదు మీరంద ఱిందుకు సాక్షులని తలగి పోవుచుండగా నెఱిగి దాని సమీపంబున నిలిచి యాద్విజుఁ డిట్లనియె॥ తే॥ భామ వెఱువకవిను నాతపంబుచాల। నేడుఫలియించెనటుగాన నిన్నుజూడ। గలిగె నందున మన్నించి కామసుఖము। నియ్యవే యన్ననది భీతి నిట్టులనియె॥ చ॥ కటకట బ్రాహ్మణోత్తముడ కామసుఖంబును గోరితేని సం। కటపడనేల నీగృహము గ్రక్కున జేరి స్వకీయ భార్యనే।నటుముద మొప్పగూడుమనుసంటిన దోషముగానవిపున।న్నాటువ

లె నంటగోరితి విదేమి యపభ్రమ పుట్టెనిచ్చటన్ ॥ క॥ చండాల స్త్రీ నెన
యుట । వండిత నీ కేలతగును బ్రాహ్మణ కులమున్ । బెండువడ జేయనే
టికి । టుండుము నన్నంట రాకుమీ హా విప్రా॥ క॥ అనియది వెనుకకు
జనగా । గనివిప్రుడు కులముమించి కామాంధత్వం । బొనరగ దట్టంబగు
చును । గనులను నెగడట్టదాని గదియంబోవన్ ॥ వ॥ అప్పుడా కుంతల యు
తనిజూచి నీజననీ జనక గురుదైవంబుల తోడె నన్నంటరాకు మనుచుండ
గా వాడువినక దాని బట్టికలసె నంత నదియతనిజూచి విప్రా నీవు కులభ్ర
ష్టుండవైతివింక యజ్ఞోపవీత పరిత్యాగంబు చేసి చండాల జాత్యాహారుం
డవై సన్నుగూడియుండుమనిన వాడందుల కొప్పి కృష్ణవేణీ తీరంబున జేరి
ద్వాదశాబ్దంబులు కామోపభోగంబులనుభవించెనంతగుంతలమృతిబొంద
గామాధవుండుదుఃఖాక్రాంతుండై యొంటిగాదిరుగుచుండితనమనంబునని
ట్లనివితర్కించె॥సీ॥ గురుతరంబగు బ్రహ్మకులమునందుజనించికోరిచండాలి
నిగూడిఘోర । పాపంబు జేసితి బతితపావనుడైన శ్రీహరినన్ను రక్షింపవల
యు। ననుచుబశ్చాత్తాపములబొందుతఱిభక్తులయిన రాజులు వేంకటాద్రి
యాత్ర । పోవుచుండగ వారితోవాడుసనివారుభక్షించియుండదందు బొఱవై
చినట్టియెంగిలదినుచు దేహాభిమాన।దంభములవీడికపిలతీర్థమునకరిగి । గగ
నగంగోయనగ శేషనగమునుండి । క్షితినిదుమికెడిజలమునీక్షించి మ్రొక్కె॥
వ॥అప్పుడాపుణ్యక్షేత్రంబునందా రాజులు క్షౌరంబు సేయించికొనునప్పుడు
తానునుక్షౌరంబు జేయించికొనివారుపిండ ప్రధానంబులు సేయుచుండగా
జూచి తానును మృత్తికతో బిండ ప్రదానంబు జేసినవానిపితృదేవతలామృ
త్పిండంబులచే దృప్తిబొందిరనినవిని జనకుండిట్లనియె॥ క॥ చండాలాంగన
వెనయుచు। నుండిన కులహీనుడూర్తకుండుకటా విప్రుండనబరుగునె బెట్టి
న। పిండలంబులుగొనిరె వానిపితృదేవతలున్ ॥క॥అనగశతానందుండిట్లనె
జనకా కపిలతీర్థమందు మొదటనే। మునిగినపుణ్యముచేగ్రై । కొనిరాపింత
ములవారు కొంకకనచటన్ ॥ సీ॥ ఆపుణ్యమటులుండెనదిగాక మఱియొక్క
మహిమజెప్పెద వాడుమఱుదినంబు । వరుసతో వేంకటగిరి యెక్కుచున్న
దత్పర్వత స్పర్శచే బ్రాహ్మణుండు। చేసిన పాపంబుశిథిలమై వడకుచు వా
నియందుండ కవాంతమయ్యె । నప్పుడాఘోర పాపారణ్యమును వేంకటా
ద్రిప్రభావసుండగ్నియగుచు । గాల్చుచుండగ గగనదిగ్భాగములను। బొగ
లుమంటలు నెగసెనప్పుడుజయుండు।వామదేవాదులీక్షించివచ్చిదివిజమా
ర్గమునసుండి యాశ్చర్యమగ్నులగుచు॥ ఉ॥అప్పుడు వేంకటాచలమహామహి
మంబునవాగ్నిరూపమై । తప్పకవిప్రుపాపమునుదగ్ధముజేసె నటంచుమూ
దమున్ । గొప్పగ నెంచి శీర్షమునగొల్లగ బుష్పవాన నించియుం। దొప్పగ

జూచుచుండి రజాదుర్వికిదాదిగివచ్చి నవ్వుచున్ ॥ ఉ॥ వానిశిరంబు మూ
ర్కొనగవాడు కృతార్థుడనైతినంచునం । దానలినోద్భవున్ బొగడియంజ
లిజేసి భయంబుమీఱగా।దీనతనొందియిట్లనియె దేవవివేకము లేక పాప
మున్। నేనలనాడుచేసి యతినీచుడనైతి నికేమిచెప్ప వే॥ తే॥ అనుచువా
ర్తాతిబొంది యిట్లడుగనజుడు। పలుకునిట్లని విప్రనీపాపమెల్ల। భస్మమైపో
యెసంశయపడకుమింక । వేంకటాద్రికినీవె వేవేగబోయి॥ సీ॥ స్వామిపు
ష్కరిణిలో స్నానంబుజేసి యాభూవరాహ స్వామిపూజసల్పి। మ్రొక్కినీ
వీదేహమును విసర్జింపుము తదనంతరమున భూతలమునందు। ధన్యతబొం
దవదాహిత్రవంశ్యజుండగు వీరుని సుతుడై జనించి।నట్టిసుధర్మునకాత్మసం
భుడవై వసు ధననారాయణవనపురమున।నిలిచిహరిభక్తినెదనుంచినిర్మలత
ను। దొండమండల దేసమఖండధర్మ । మార్గమున నేలుచుండురమావిభుం
డు। పెండ్లియాడును నీసుతన్ ప్రేమమెఱయ॥ తే॥ లక్ష్మియంశమధరలో
నలక్షణాంగి।యైనసుతనీకు గల్గుశ్రీహరికిదాని।బ్రీతితోనిచ్చిముదమున బెం
డ్లిజేసి । యవలవైకుంఠ పురి జేరుమనుచునపుడు॥ వ॥ బ్రహ్మమాధవునకి
వ్విధమున వరంబులిచ్చి వానివీడ్కొల్పి యాపర్వతంబునకు వేంకటాఖ్య
సార్థకంబయ్యెనని సంతోషించెనంత నాబ్రహ్మరుద్రాదులు నిజస్థానంబు
ల కరిగిరనిచెప్పగావిని వేంకటాఖ్యక్షర త్రయార్థంబుజెప్పుమనిన జన
కుంజూచి శతానందుండిట్లనియె॥ క॥ నిను వేమమ్మను పాపేందన। మునుగ
టయుగ ళాక్షరాగ్నిముఖ్యంబై కా। ల్చెనుగావున వేంకటగిరి । యను పేరా
యద్రికొప్పెనవనీనాథా॥సీ॥ మొనసి ప్రాతఃకాలమున లేచి వేంకటాద్రి స్మ
రణము జేయుధీరులవని । గ్రమముగా నూఱుగంగా స్నానములుమఱి సేతు
యాత్రలు వేయిచేసినంత । పుణ్యఫలంబులన్ బొందిసుఖింతురీ కథమద్గు
రుండగు గౌతముండు। నాకుజెప్పినరీతినీకుజెప్పితి నిదివినినవారికి శుభవిత
తులొదవు। వసుధనిహపరసుఖములు వలసినట్టె । వారలీకథవినవలె వాం
ఛచేత। ననిశతానందముని చెప్పెనందువలన । జనకుడా వేంకటాద్రికిజనద
లంచి॥ వ। హిత మంత్రిప్రముఖులదోడ్కొని శతానందునితోడ వేంక
టాద్రికి వచ్చిస్వామిపుష్కరిణిలో గ్రుంకులిడుచు భూవరాహ శ్రీనివాస
స్వాముల సాన్నిధ్యంబున గొన్నిదినంబులు వసియించి క్రమ్మఱమిథిలాపు
రంబుజేరి నివ్విధంబున వేంకటాద్రిదర్శనంబు జేసినపుణ్యంబుచే నటరా
మచంద్రుండు శంకరధనుర్భంగంజేసి సీతనుబరిగ్రహించెనంత సౌమిత్రి
యూర్మిళను భరతుండుమాండవిని శత్రుఘ్నుండు శ్రుతకీర్తినిబరిగ్రహిం
చిరప్పుడు వేంకటాద్రిమహాత్మ్యంబు విన్నందునగోర్కె ఫలించెనని జన
కుండు సంతసించుచుండె శతానందుండు తపోవనంబునకరిగెనని చెప్పిన

సూతులంజూచి శౌనకాదులిట్లనిరి॥ క॥ కమలాసను సురథోత్సవ । మమర
గ శ్రీవేంకటాద్రి యందాహరికి । విమలుండై చేసెగదా । కమలాక్షుండచ
టనెంతకాలంబుండెన్॥ క॥ అనవినియాసూతుం । డిట్లనియెను శ్రీవేంకటా
ద్రియందాఢ్యుండై । వనజాక్షుడు కలియుగమణ । గినదనుకన్ విపుల శే
షగిరిపై వేడ్కన్ ॥సీ॥ ప్రాకృతజనులలోపలమెలంగుచుభూమియందున్న శ్రీ
వేంకటాద్రివిభుడు । పరగన ప్రాకృత ప్రబలచేదీపించి మహిరాబ్జకాంతుల
మెచ్చకుండు । బహురత్నగోపుర ప్రాకారసౌధములొప్పినయు చతుర్ద్వార
ములునుగలిగి । మహనీయమరకత మణితోరణములచే గొమరొప్పుచున్న
వైకుంఠపురము । దలచియచ్చటినిత్యముక్తులనుదాను । జూడగోరుచు శే
షాద్రిశుభ్రశ్రీఘోణి । నొప్పుగానేలుమని చెప్పియొప్పగించి । మంచియా
మానిగూఢవిమానమెక్కి॥ వ॥ శ్రీభూనిళాసమేతుండై హరివైకుంఠపురం
బు జేరియందున్న నిత్యముక్తులజూచి యాదరించి యప్రాకృతమణిమయాం
తఃపురంబులో శేషతల్పంబునందు వసియించియుండెనంత శేషాద్రియం
దున్న వరాహస్వామి విశ్వకర్మనిర్మితపట్టణం బంతర్ధానంబు నొందించియి
చ్ఛావిహారంబుగా వర్తించుచుండె పిమ్మటవృషభాసురునితో యుద్ధంబు జే
యంజనియెనివ్విధంబునగొన్ని యబ్దంబులు జరిగినవెనుక నొక్కనాడునా
రదుండు వేంకటాద్రికివచ్చి శ్రీనివాసుడు వైకుంఠంబు జేరిన వృత్తాంతం
బెఱింగిసత్యలోకంబునకుంబోయి బ్రహ్మదేవునికి నమస్కరించియిట్లనియె॥
తే॥ తండ్రివిను చక్రి శేషభూధరము శుభ్ర । ఘోణ కొప్పించి తానువైకుం
ఠపురము । జేరెననగా నజుండతిచింతనొంది । యేమియును దోపకతని
తోనిట్టులనియె॥ క॥ వినునారద భూలోకం । బున శేషాచలమునందుబురు
షోత్తముడుం । డినకాలముననదద్భా । జనులతిపుణ్యాత్ములైరి సాత్వికులగు
చున్॥ సీ॥ ఆస్వామివైకుంఠమందు గ్రమ్మఱజేరినందుచే శ్రీవేంకటాద్రి
మీద । నేనుసంకల్పించి నెనరుతోగావించి నట్టిరథోత్సవం బావరాహ ।
దేవుడొక్కడు సమర్థింప నాడా శ్రీనివాసు డుండుండగా వలయుగనుక । వ
సుదేవ దశరథవర తేజములదిం త్రిణీ వృక్షముగదీర్చి నిలుపుచు నట । న
రగ దేవకికళను గౌసల్యకళను । బుట్టగాదీర్చి యుంతునా పుట్టలోని । శ్రీనివా
సుడు వేగజేరేయుపాయ । మీవుగావింపుమెట్లైన దేవమౌని॥ క॥ వనజా
క్షుండాగిరిజే । రినపిమ్మటిహరికినాటి రీతినిదిరుగా । నొనరరథోత్సవము
చ్చట । జనహితముగ నేనుజేతు శాశ్వతగతులన్॥ సీ॥ క్షితిమీదనిప్పుడు
శ్రీనివాసుడు లేనికతనమానవులు దుష్కర్ములగుచు । గలిమాయనొంది
సత్కర్మముల శ్రద్ధతోజేయ లేరికమీద శేషగిరికి । మరల శ్రీహరి వచ్చి

మనుజులనెల్లరక్షింప నుపాయంబు జేయకున్న । జనులపాపంబుల శ
మముండుగని నారకములందు దోయించు గానభూత । దయమనంబున
నుంచి మాధవుడు శేష । పర్వతము జేరు నట్టియుపాయమీవు । సేయుమ
నవిని సురముని శ్రేష్ఠుడలరి । యజునిపాదంబులకు మ్రొక్కియాదరము
న॥ సీ॥ శరదభ్ర శుభ్రలసత్కాంతి నిజదేహమందు రప్పింపగా నరుణవ
ర్ణ । కలితజటాజూటకళలుప్పతిల్లగా లలిబూర్ణచంద్ర కళంకమనగ ।
నొనరుకృష్ణాజిన మురుకటి యందొప్ప మధ్యభాగమునందు మౌంజివెలు
గ । మెఱుపుదీగెను దానుమెచ్చక నురమందువగినబంగారు జన్నిదము
మెఱయ । నారదుడు లేచియప్పుడా నళినభవుని । యనుమతిని జాహ్న
వీతీరమందు జేరి । క్రతువులచ్చటనొనరించు కశ్యపాది । సంయములనెల్ల
నీక్షించి సాదరముగ॥ తే॥ వీణమీటుచు గానధురీణుడైన । వరమునీంద్రుం
డుఘనయజ్ఞ వాటమునకు । రాగకశ్యపముఖులు నారదునిజూచి । విహిత
రీతిని బూజించివినుతిజేసి॥ క॥ తనతోవారిట్లనిరో । యనిమముని నీవువచ్చి
నందునమాకున్ । ఘనతరసంతోషంబొంద । వెనుగదయన నారదుండు
వేడుకననియెన్॥ గీ॥ మౌనివరులార మీరెల్లమఖములిచట । లలిని గావించి
యజ్ఞఫలంబులెవరి । కర్పితంబులు గావింతురావిధంబు । దెలుపుడన్నమును
లునందియమునొంది॥ వ॥ అప్పుడా భృగుమునీంద్రునితోడ దమలోతా
మువిత్కరించుచు యజ్ఞ ఫలభోక్తయైన దేవుని నేర్పరించి చెప్పుటకుదో
కప యూరకుండిన నారదుండు వారలం జూచి॥ సీ॥ మౌని తాపస
తురీ మంత్రార్థము వీణముందుబల్కించి సానందుడగుచు । పలికెనిట్లని
ప్రజాతులార మీరుసత్క్రతువులు చేసిలోకములయందు । విలసితముగ
బ్రజావృద్ధి జేసితిరి మేలయ్యె మోక్షప్రదుడైన దేవు । డజుడొహరుండో వి
చారించిము క్తిప్రదంబైనయట్టియామూర్తియందు । సవనఫలములనర్పించి
సంతసింపు । డనుచుహితమొప్ప జెప్పివీడ్కొనె విపంచి । తంత్రులనుమీటు
చునుబరతత్త్వమాత్మ । యందుజూచుచు నిచ్ఛావిహారియగుచు॥ వ॥ అమ్ము
నీంద్రుడు త్రిలోకసంచారంబు జేయుచుండెనజుండు శేషాద్రియందువల్మీక
తింత్రిణీవృక్షంబుల నిర్మాణంబుసేసియుంచె దదనంతరంబ॥ వ॥ ఘను
డై నారదుడన్నవాక్యములనాకర్ణించి భావించియ । మ్మునులెల్లన్ గుమి
గూడి తామతమలో మూర్తి త్రయంబందుముం । చినమోక్షప్రదుడైనవే
ల్పునుబరీక్షించే యుపాయంబులె । ట్లనియోచించి భృగుండు నేర్పుగన
నింకా మూర్తిచంధంబులన్॥ వ॥ అనినిశ్చయించి త్రిమూర్తులయందు ము
క్తిప్రదంబైన మూర్తిని విచారించికొని రమ్మని భృగుమునీశ్వరునంపగా
నప్పు డమ్ముని సత్యలోకంబునకుంబోయి తపోజనపరివృతుండై కొలువు

న్న బ్రహ్మ నీక్షించి మ్రొక్కి యాబ్రహ్మ కూర్చుండుమనకమున్న కూర్చుండినఁజూచి యమ్మునిమనంబున గోపంబు వొడమె నప్పుడా కోపంబు నడంచికొని విధాత మాట్లాడకుండినంజూచి యీబ్రహ్మ రజోగుణస్వరూపం బిట్టిది యిట్టి రజోగుణప్రధానుండైనవాఁడు మోక్షప్రదుండుగాఁడు గావున నితనికి భూలోకంబునం దాలయంబు లేకుండునని నిశ్చయించి యాభృగుమునీంద్రుండు దిగ్గున లేచి కైలాసంబునకుం బోయి పార్వతీసమేతుండై క్రీడించుచున్న శివునిముందర నిలిచినం గని పార్వతి లజ్జించె నప్పుడా శివుండు గని యీతఁ డిట్టిరహస్యస్థలంబున కిమ్ముని రావచ్చునా యని క్రోధరక్తాక్షుండై చూచుచు మాట్లాడకున్న త్ర్యంబకు నీక్షించి యీరుద్రుని తమోగుణస్వరూపం బిట్టిది యిట్టి తమోగుణప్రధానుండైనవాఁడు ముక్తిప్రదుండుగాఁ డీతనికి శరీరపూజ లేక లింగపూజ యగుంగాక యని నిశ్చయించి యందుండి వైకుంఠంబున కరిగి యమ్మునీంద్రుఁడు శేషతల్పంబునందు రమాసమేతుండై శయనించియున్న శ్రీనివాసుని వక్షఃస్థలంబునందు నిజపదం బెత్తి తన్నె నప్పుడా హరి దిగ్గున లేచి యమ్మునికి బ్రణామంబు జేసి యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి కూర్చుండి తన్నుదన్నిన యమ్ముని పాదంబు తనతొడపై నిడికొని యొత్తుచు మందస్మితవదనుండై యాభృగు నీక్షించి యిట్లనియె॥ సీ॥ వరమునీశ్వర మీరు వచ్చుట తెలియక యూరకె పవళించియుంటిగనుక। నపచారినైతి నా యందు మీ రలుగనుక యుఱుకృప నామీఁద నుంపవలయు। నాయుపచారంబునకుఁ దగు శిక్షకై యెఱిఁగి తన్నితిరి నాకిష్టమయ్యె। గఠినమైనట్టి వక్షమునందు దన్ని మీపదమెంత నొచ్చెనో యెదనుదాఁకి। యిందులకు నేమిసేయుద నిప్పదంబు। కోమలంబైన చిగురుటాకునకు మించి। యధిక మృదువైనకతన మీ రెదనుదన్ని। నప్పుడురమునకింతైన నొప్పి లేదు॥ క॥ వనజము దాఁకిన చందం। బున మీపదఘాత మెదను భూషణమయ్యెన్। ఘనమగు కఠినోరస్స్థల। మెనయఁగ దాఁకిన పదాబ్జ మెట్లుండెనొకో॥ వ॥ అని పలికి యమ్మునీంద్రుని పాదప్రక్షాళనంబు చేసి తత్తీర్థంబు శిరంబున వహించి మఱియు నిట్లనియె॥ క॥ వరపుత్రతీర్థరేణువు। లిరవుగ శిరమున ధరింతు నీనాటికి మీ। చరణంబు రమున సోఁకఁగ। ధరణీసురవర్య నేఁడు ధన్యుఁడనైతిన్॥ చ॥ అని హరి పల్కఁగా భృగుమహాముని సంతసమంది మానసం। బున భయభక్తులుం బొదమ భోగిశయానుని మోముఁజూచి యం। జలి దలవాంచి యిట్లనియె శాశ్వత సద్గుణమూర్తి వీవుగా। వేనను బ్రోచితిందు నిఖిలోన్నతి నిన్ను నుతింప శక్యమే॥ వ॥ అని వినుతించి హరిని వీడ్కొనిచని గంగానదీతటంబున గ్రతువు లొనరించుచున్న కశ్యపాదిమునివరుల చెంతఁ జేరి యజరుద్రుల రజస్తమోగుణస్వరూపంబులను హరిశుద్ధసత్త్వగుణస్వరూపంబును దాను బరీక్షించి

వచ్చిన వృత్తాంతంబు లమ్మునులకు వినిపింపఁగా వారు సంతసించి నారాయణుండొక్కఁడె మోక్షప్రదుండని నిశ్చయించి సకలక్రతుపుణ్యఫలంబులా స్వామికి సమర్పించి విష్ణుధ్యానంబు సేయుచుండి రంత॥ సీ॥ వనజాక్షు నా భృగుముని దన్న నప్పుడా హరివక్షమందుండి నట్టిలక్ష్మి। తన్ను పాదమునం దుదన్ని న భృగునిపై నలుక రెట్టింపఁగా హరికి మ్రొక్కి। పలికె లిట్లని వరబ్రహ్మస్వరూపుఁడ వని నమ్మి నీవక్షమందు నిలచి। యిరవుగా నుంటి నేఁడీ పరపురుషుఁడైనట్టువంటి ముని దన్నె నద్భుతముగ। నతఁడు దన్నుట సంతోషమయ్యె నీకు। నాకు గోపము పుట్టియున్నది మునీంద్రు। నేమి నేననఁగా మదికింపుగాదు। గానఁ దపమాచరించెద కమలనాభ॥ క॥ మానసమున మీపదములు। ధ్యానింపుచు నచటనైన దపమొనరింపన్। జ్ఞానము సాక్షి పుడోసగుము। నేనీ పదమందె నిలుతు నిర్మలమతినై॥ క॥ అనుచును మానసతిరోషం। బున శిరమర వాంచి పల్కె బురుషోత్తముఁడా। వనజాతనయను గనుంగొని। మనమలరఁగ నిట్టులనియె మచ్చికమీరన్॥ క॥ సిరినీ వా ముని దన్నుట। కరమరగాఁ జూడ వలవ దమ్ముని పాదం। బురమున సోఁకుచు బహుశుభ। కరమగు నీ వలుగవలదు కమలదళాక్షీ॥ చ॥ అనవిని లక్ష్మి యిట్లనియె నాత్మలకాత్మవు విశ్వకారణుం। డని నిను బూజసేయకిపు డక్కట యీడకు వచ్చి తన్నెన। మ్మునికిక నేమిగల్గు నతి మూర్ఖుఁడు వాని తలంపనింక నా। మనమున కింపుగాదు బహుమానము జేసితి నీవు కేశవా॥ సీ॥ తనతండ్రియైనవిధాత నీకుసుతుండు। తానా విధాతకు దనయుఁడయ్యె। దనకుఁ బితామహుండని యెంచి పిన్నపెద్దంతరముఁ జూడక దరదన్నె। నదియటులుండ నిమ్మది గాక పరమాత్ముఁ డవని నిన్ను దెలియలేకజ్ఞుఁడయ్యె। నటువంటి ముని పాదమిటు నీయురంబుపై సోఁకినం దటదని చ్చోట నిలువ। దగదు నిన్నెట్టనైన జిత్తంబునందు। నిలిపి పూజింపుచుండుమే నీతి నాకు। సెలవొసంగుము జగదీశ చిత్ప్రకాశ। యనుచు సిరి పల్క హరి యిట్టు లనియె నగుచు॥ సీ॥ సుదతి విరించి నా సుతుఁడా భృగుఁడు పౌత్రుఁ। డట్టి బిడ్డకు బిడ్డఁడైనవాఁడు। తన్నిన నెఱుఁగదు పిన్నవాఁడని నేను గూర్మిఁద లంపక ఱొట్టఁదగునె। కడుపులోపల బిడ్డ కాలఁ దన్నినటంచు దల్లి క్రమ్మఱ వారి దన్న వశమె। జీవకోటులను గుక్షిని నుంచుకొని నసేనట్టిదోషముల సహింపకున్న। నెవరు సైరించి ప్రోచెదరిదియుగాక। బ్రహ్మపుత్రుఁడతండు సద్బ్రాహ్మణుండు। తాపసోత్తముఁడదిగాక తత్త్వవేది। నిజముగా భక్తి నాయందుఁ దెలిపినాఁడు॥ ఉ॥ భక్తుఁడు నాకతిప్రియుఁడు భక్తుని కేను బ్రియుండ గాన నా। భక్తుఁడు వన్నదన్నుటకు భావ్యుఁడుగాఁడని నిందసేతురే। ముక్తుడ [illegible] మూర్ఖుఁడుగాఁడుగాన భేదోక్తులు మాని శాంతము నందుము నా యురమందు భామినీ॥ క॥ అనివిష్ణుం డనుటకు సిరి। కను [illegible]

గవగెంపెనగగోప కలితాననయై । మనమున నసహ్యపడుచును । దనపతి
కిట్లనియె వినుము తామరసాక్షా॥ క॥ పరపురుష పదస్పర్శం । బరుదుగ ని
టపోకుచోట హరి నేనికనం । దొరయక యుండితినైనను । వరపాతివ్రత్య
ధర్మ వరలక చెడదే॥ సీ॥ ఇక నేల నాకు నీకెడబాటుగల్పించు వారివంశజులై
న వారలెల్ల। ననిమిషారులకాప్తులై నిర్జరాహితు లగుచుండవలయు బ్రా
హ్మణులు గతిని । దారపుత్రాదుల దాముభోషించుట కొఱకు యాచకులు
నయ్యెదరుగాక। నిత్యకర్మములగొన్నిటి వీడి నీచుల బొందుగా నాశ్రయిం
పుదురుగాక । పేదలై బొర గడుపుల బెంచి సకల । విద్యలమ్ముచు ధరను
జీవింతురెన్న । ననుచు విప్రులకీరీతి నాదిలక్ష్మి । పరగ శాపములిచ్చి యా
హరిని జూచి॥ సీ॥ తన్నినవిప్రుని దండింపకంపితి వటుగానపీఠికి వాడను
చునెంచి। జులుకదనంబుగా జూచి నిన్నెందైన గొల్లవాడైనను గొట్టగలడు।
ధరనాడు వారైన దట్టించి నీమీద నవ్వుచు తాళ్లతో రువ్వగలరు । విను
మ్లేచ్ఛులీరీతి విని సడ్డసేయక నింతినిన్నిల నాక్రమించగలరు। తొలుతబుట్టిన
నీశాంతితుదకు నన్ను । నిన్ను నెడబాపె నెందైన నిన్ను జిత్తమందు బూజిం
చుచుండె దనంతెగాని । నీయురంబుననే నెట్లు నిల్తునధిప॥ సీ॥ అనిపల్కి
కిలికించితా పాదపద్మయై దానమితాననయగుచు లక్ష్మి ।నిజపదాంగుష్ఠంబు
నేలవ్రాయుచు జింతనెనయుచుండగ చూచి నెనరుదాచి। కారణమ్మూహించి
క్రమ్మఱ మాటాడకున్న విష్ణుని జూచి యుదధికన్య। హరి తనుమన్నింపక ఱమఱ
జేసినాడీ జాలిమాలనాకేలయింక।యనితలంపుచు వైరాగ్యమగ్గలింప। గమల
నాభుని హృదయపంకజమునందు । జక్కగా నుంచికొని మ్రొక్కుచు నిరయ
మున। రమ్యతరమైన కొల్లాపురంబు జేరె॥ క॥ ఆకొల్లాపురవాసులు। శ్రీకమ
లాదేవినచట జిరతరభక్తిన్ । బ్రాకటముగ బూజింపగ। జోకతోనందుండె
లక్ష్మి సుస్థిరమతియై॥ వ॥ ఈక్రమంబుగా లక్ష్మీనారాయణులకు బొడమిన
ప్రేమకలహంబను వ్యాజంబున లక్ష్మి కొల్లాపురంబు జేరెనని చెప్పిన విని
శౌనకుండు పశ్చాత్తాపంబునొంది సూతుంజూచి యిట్లనియె॥ శా॥ శ్రీనా
రాయణు డీప్రకారముగ సాక్షీరాబ్ధిజన్ బాసి యా । భూనీళాసతులందు
మోహమతి సంపూర్ణంబుగా నుంచి యం । దానందించుచునుండెనో సిరిని
నిత్యం బొప్ప భావించుచున్ । దీనత్వంబును బొందుచున్ వగచెనో ధీరా
త్ముండై యుండునో॥ క॥ అని యాశౌనకుడడుగగ । వినిసూతుండిట్టులనియె
విష్ణుడు సిరిపై । నెనరు మనంబున బెనగొన। దనలోనిటుదలచె విరహతాపము
మీఱన్॥ సీ॥ ఆ దేవముని వేంకటాద్రిపై నేలేని తప్పువిరించితో జెప్పనేల ।
యజుడు నారదునంప నతడు మానుల చెంత జేరి సూలప్రశ్న చేయనేల ।
తత్పరీక్షకు భృగు తాపసేంద్రుడు వచ్చి ధైర్యంబుతో నన్ను దన్ననేల । యది

చూచి నాకు నిత్యానపాయినియైన బామ నన్నిపుడెడబాయనేల। కటకటా
యేమిసేతు నీకర్మగతికి । గాలమెంతటి వారైన గడవలేరు । పద్మమందిర
నన్నెడబాయుకొఱకు । గలిగెనద్భుతముగ నెన్ని కారణములు॥ తే॥ మంచి
దిదియొకకొదువగ నెంచనేల । చంద్రబింబమునందున్న చంద్రికవలె ।
విమలయై లక్ష్మి నాయందె వెలుగుగాని । పగను ననువీడదెందు సౌభాగ్య
లక్ష్మి॥ క॥ సిరిహృదయములోనే నెపు। డిరవుగ వసియించియుండి యిందిర
నమరన్ । మరలన్ నా హృదయముపై । దిరముగనుంచికొని ప్రోతు త్రిజ
గములొప్పన్॥ సీ॥ తోయధికన్యకా స్థూలదేహం బిప్పు డెందున్నగాని నా
యందుసూక్ష్మ। తనువొప్పుచున్నది దానిచేజింత లేదైన లోకవిడంబనార్థ
ముగను। మొనయు సర్వజ్ఞత్వము నుదాచి శ్రీరమావనితను వెదుకగావలయు
నిపుడు । నేనూరకుండిన నిర్దయుండని కొంద ఱందరుగాన నెయ్యమున జేరి ।
కొలువరని పార్షదులకు వైకుంఠపురము । నొప్పుగా రక్షణము సేయుచుండు
డనుచు । జెప్పి భూనీళలకు వారినొప్పగించి । మరలనిట్లని తలచె సమ్మాధ
వుండు॥ వ॥ ఇవ్విధంబున గొంతకాలము జరిగినపిమ్మట సమ్మహాలక్ష్మిని
మధ్వాక్షంబునం దుంచికొందునని నిశ్చయించి భూనీళలంజూచి బుజ్జగించి
రమాదేవిని వెదకిచూచి క్రమ్మఱనిచ్చటికి దోడ్కొనివత్తునని వారితో జెప్పి
సమ్మతపఱచి వైకుంఠంబు విడిచి మరల వేంకటాద్రికి వచ్చెనని చెప్పిన సూ
తుంజూచి శౌనకాదులిట్లనిరి॥ క॥ శ్రీవనితామణి నరయుచు। శ్రీవైకుంఠం
బు విడిచి క్షితిపైనుండెన్। శ్రీవేంకటగిరి జేరిన । శ్రీవిష్ణుండంతనేమి సేయు
చునుండెన్॥ సీ॥ అనిమునులడుగగా నాసూతుడిట్లవినుడాదివిష్ణుండు వేంక
టాద్రి । జేరియచ్చటనుండు శ్రీవరాహస్వామికిని బుష్కరిణికి దక్షిణమున।
విలసిల్లు తింత్రిణీవృక్షమూలమునందు మేయుచునున్న వల్మీకవివర । మందు
ప్రవేశించి యయుతవత్సరములం దెవరికి గనిపింపకిరవుగాను। బుట్టలో వెల్గు
చుండగా భూతలమున । దప్ప కిరువదియెనిమిదో ద్వాపరాంత । ముందు
గలియుగ ముదయించె నపుడు చోళ । రాజు భువినేలుచుండె ధర్మంబు
మెరయ॥ వ॥ అట్టి కాలంబులందు పర్జన్యుడు కాలవర్షంబు గురియించు
చుండు భూమి సకలసస్యంబుల బండించుచుండు గోవులు బహుక్షీరంబుల
చ్చుచుండు బతివ్రతలైన స్త్రీలును సత్యవ్రతులైన పురుషులును మాతాపితృ
భక్తిం గల పుత్రులను గలుగుచుండుదు రట్టి కలియుగాది కాలంబునందు
గొల్లాపురంబు చేరియున్న లక్ష్మి శ్రీహరి వైకుంఠంబు విడిచి శేషాచలంబు
మీద దింత్రిణీవృక్షమూలస్థవల్మీకంబునందు వసియించియుండుచందంబు
భావించి తెలిసి జాలినొందుచు దనమనంబున నిట్లని వితర్కించె॥ క॥ నాకొఱ
కంబుజనాభుడు । వైకుంఠము విడిచిపోయి వల్మీకములో । నేకాకియగుచు

నందపు । డాకొనినాదేమి సేతు నకటాయనుచుఁ॥ క॥ చింతించుచు నేనా
హరి। చెంతఁ జేరినను నన్ను జేకొనునని నఁ। బంతమువిడువందగదని। సాధ్వీ
తంబుననిశ్చయించి జాలివిడువకఁ॥ తే॥ వేగగొల్లాపురంబును విడిచిగొల్ల।
పాలతికై వడినొంటిగాబోయిచోళ। రాజసతియున్న మణిమందిరంబు చెంత।
జేరి హరికిక నెటుతృప్తి జేతుననుచు॥ వ॥ మనంబున దలంచుచున్న సమయం
బున మహాలక్ష్మిభావం బజుడు తెలిసి రుద్రుం దోడ్కొనివచ్చుచు యచ్చట
ధేనురూపంబు ధరియించె నది యెట్లన్నను॥ సీ॥ కపిలవర్ణంబుతో గరము
ప్పొదేహంబు మంగళకరమైన శృంగయుగము। కాటుకకనులు సింగారింపు
చెవులును నల్లనై మెఱసెడి నాసికయును । గురుతరకంఠంబు గోపురంబు
దరంబు తగుదీర్ఘవాలంబు తళుకుచూపు । ద్విరదతుండములట్ల దీపించు
తొడలును బూర్ణకుంభాభమై పొసగుపొదుగు । బటువులైనట్టి కదళికా
ఫలములట్ల । నునుపుగా నొప్పు నాల్గుచన్నులునుగలిగి । క్షీరవారిధిలో
బుట్టి చెలగునట్టి । కామధేనువువలె లక్ష్మికడచునిల్చె॥ తే॥ వామదేవుడు
నటుదానివత్సమగుచు । ధవళ రూపంబు మెఱయ నాతల్లి చెంత । పాలు
ద్రావుచు నెగురుచు బాల్యలీల । లరుదుగా జూపగాజూచి యాదిలక్ష్మి॥
చ॥ కమల జశంభు లీక్రమముగా హరికిష్టము జేయకోర్కెతో । నమ
లిన ధేనువత్సకములైన విధంబుమనంబు లోపలఁ । గ్రమముగనందుదా
నెఱిగి గ్రక్కునరెంటిని దోలితెచ్చి పెం । పమరగదూడ నావునటనమ్మెద
నంచువ చించుచుండగఁ॥ క॥ వినిచోళనృపాలునిసతి । తనబిడ్డకు బాలు
దాను ద్రావించుటకా । వనితకు గోరినవిత్తం । బనుపమమతినిచ్చి కొని
యెనావుఁ దూడఁ॥ వ॥ ఇట్టుకొని మున్నూత మకుండిన ద్విసహస్రధేను
గణంబులలో దోల చోళునకొప్పగించెనంత మహాలక్ష్మి యిప్పుడీయజ
హరుల్ ధేనువత్సరూపంబులం ధరియించి వల్మీకవాసియైన వాసుదేవుని
పోషించెద రింకనాకుజింత లేదీస్వామియెందైన సుఖించుచుండునే నాతు
నతోషంబననితలంచి క్రమ్మఱిగొల్లాపురంబున కరిగెనంత బ్రహ్మాన్వయా
నంబైన ధేనువు దినదినంబును॥ క॥ గోవులలో మేయుచజని । శ్రీవేంకట
శైల మెక్కిక్షీరంబునుదా । నావాల్మీకములోపలి । శ్రీవిష్ణున కర్పణం
బు చేయుచునుండెఁ॥ క॥ హరియాక్షీరము గ్రోలుచు। బరమానందంబు
నొంది బ్రహ్మనురుద్రుఁ । మురియుచు మెచ్చుచునుండిన।తరిజోళనృపా
లు భార్యతనయులకొఱకై ॥ తే॥ మున్నుతాగొన్న దూడతో మొదవునప
డు।సదనమునకొప్ప దెప్పించి సాధ్వి గోవు।గాంచిమేనల్ల నివురుచుదాన
దాని । పిండిబోయిన బాలు లేకుండగాను॥ గీ॥ తానుదనమదిలోనిట్లనుచలకె
నావు।పొదుగు భావించి చూచిన బూర్ణకలశ । మట్లనుఱయుచు నుం

యుండద్భుతముగ । బాలు లేకున్నదిది యేమి పాపమనుచు॥ వ॥ ఇవ్విధం
బున జింతించి యాదివ్యధేను వందులత్యంబునుంచి కొన్నిదినంబులు పరీ
క్షించిపిండబోయిన బాలు లేకుండెనందున దద్గోపాలకునిపిలిపించి యిట్లని
యె॥ సీ॥ గోపాలయిపుడింత గొప్పావు పొదుగులో బాలు లేకుండెడి పాప
మేమి । నీవతణ్యములోన త్రావినావనవిని గొల్లడిట్లనియెనీ గోవుపాలు।
నేద్రావలేదుదూడే త్రావెగాబోలు ననగ మాయింటనున్నట్టి దూడ ।
ద్రావునేనీవింత దబ్బరాడితివంచు నయ్యింతికోపింప నదిరివాడు । పలికె
నయ్యావు పొదుగంది పట్టిత్రావె। నేమొనేనొక్క కర్మంబునెఱుగననగ।
నేమహీపతిసతి వానివిఱిచికట్టి । వేసికొట్టించి యావేళవెడలనంపె॥ తే॥
అపుడు వాడేడ్చుచునుజని యావుగముల। వెంట దాబోయియాగోవువెం
టనంటి । పోవగానది ఫణిరాజ భూధరంబు । మీదికేగ బాఱిపోయి వ
ల్మీకమందు॥ గీ॥ పొదుగుదిగ జారవిడచి యాపుట్టధేను । వందుక్షీర
మునిండంప నవ్విధంబు। గోపకుడు చూచితనచేతి గొడ్డలెత్తి।గోవునడిన
త్తిపై మించికొట్టబోయె॥ఉ॥ అప్పుడువిష్ణుదేవుడహహాసురధేనువునాకునిత్య
ముఁ ।దప్పకదుగ్ధమిచ్చిననుదల్లివిధంబునబ్రోచెనట్టిగో। నిప్పుడుగొల్ల చేమ
డియుఱట్టుసహింపగవచ్చునంచుదా। దెప్పున నైజమస్తకము ధేనువుశీర్షము
మీదనిల్పఁగఁ॥ సీ॥ గొల్లవాడెత్తినగొడ్డలిహరిమస్తకంబులో జొరగరక్తం
బువెడలి। తక్కకప్పుడు సప్తతాళవృక్ష ప్రమాణంబున నూర్ధ్వముఖంబు
గాను।బొంగుచుదిగజాఱిభూమిపై బడజూచిగోపకుండదరుచుగూలిమడిసె।
నదిజూచిగోవు శేషాద్రిచెచ్చెరడిగ్గితనచోళభూపతిసభకుబోయి । నేలబొర
లుచునఱచికన్నీరునింప । ధేనువునుగాంచి యారాజదిగులునొందె। నప్పు
డా మొదవందుండ కరుగదాని । జాడనేచారులను బంపె జనవిభుండు॥ వ॥
అప్పుడాచారులమ్మొదవువెంటనంటిపోవ నాగోవు వేంకటాద్రికివచ్చి వల్మీ
కంబుదగ్గరనిల్చె నంతలో జారులాదిగిపోయి పుట్టలోనుండి రక్తంబెగురు
టయు గోవందునిల్చుటయు గోపాలకుండు పడియుండుటయుంజూచిభీతిల్లి
చోళరాజును జేరంబోయి తద్వృత్తాంతంబు విన్నవింపగా విని దిగ్గునలేచి
యారాజు పల్లకిలో గూర్చుండి పరివారంబుతోడ వేంకటాద్రిమీదికివచ్చి
యందునడిచినవిపరీతంబునకు వెఱగుపడి తనమంత్రులంజూచి యీవాల్మీ
కంబునం దిట్టిరక్తంబు వెడలుటకు గోపకుండుబడుటకు గోవుకన్నీరునించు
చుండుటకు హేతువేమని వితర్కించుచున్న సమయంబున॥ సీ॥ వనజదళా
క్షుడావల్మీకమందుండి యపుడతిరక్తసిక్తాంగుడగుచు । గన్నీరువెడలగద్గద
కంఠుడై శంఖచక్రములేచేపట్టిసరభసముగ। లేచియారాజునుజూచియిట్లనిప
లికెనోరిపాపాత్మనేనాధిగివుట్ట। లోదాగియుండగానేడుమీగోపాలుడీపకు

వచ్చినాకెపుడుపాలు। నెనరుతో నిచ్చు సురగవి నెత్తిమీద। గొట్టిచంపెదనని
పొంచిగొడ్డలెత్తి క్రూరుడై నాశిరంబుపై గొట్టినాడు । ఘోరపాపముచే
వాడుగూలినాడు॥ సీ॥ వినురాజ దిక్కెక్కడయు లేక తల్లిదండ్రులు లేక నాలు
బిడ్డలును లేక । బంధువులును లేక బలుపేదవాడనై పరదేశినై వచ్చి ఫణిన
గంబు । పై నుండుపుట్టలోపల జేరియుండగా దల్లిచందమున నీధర్మసురభి।
క్షీరంబులిచ్చి రక్షించుచునుండగా నీపశుపాలుండు నేడుదీని। బదటమున
జంపవచ్చినపాపఫలము । వాడనుభవించెవాడునీవాడుగనుక । దోడరినను
గొట్టినటువంటిదోషఫలము । నీవనుభవింపుమిట్లన్న నీచదశను॥ తే॥ పొంది
ధరను బిశాచమై పొమ్మటంచు । శాపమిచ్చినవినిమరి దాపమొంది । తాము
హూర్తంబు మూర్ఛిల్లి ధరణిమీద। వ్రాలియటమూర్ఛదెలిసి భూవరుడు
లేచి॥ వ॥ అందు లీలామానుషవిగ్రహుండై నిలిచియున్నహరికి సాష్టాంగ
దండప్రణామంబులాచరించి ముకుళితకరకమలుండై గద్గదస్వరంబున గన్నీ
రునించుచు నాస్వామినిజూచి యిట్లనియె॥ చ॥ కటకట దేవనే నెఱిగి కష్టము
నీకొనరింపలేదు దు । ర్ఘటమగు శాపమిచ్చినను గష్టములో బడవేసితీవు నే ।
నెటువలె నోర్చియుందు జగదీశ్వర నాయెడ బ్రేమ నుంచి వి। స్ఫుటతరమైన
శాపమిక బోవను పాయము నీవ సేయవే॥ చ॥ అనినృపుడార్తుడై వలుక నబ్జజ
నాభుడు వాసిజూచి బల్ । నెనరు నిట్లనెన్ నృపతి నీయెడ నేరము లేనిరీతి నే
నొనరనెఱుంగకన్ భ్రమసి యూరకశాపము నీకొసంగితిన్ । దనరగనాడు
వాక్యమిక దప్పదుగావున నేమిసేయుదున్॥ చ॥ భుజగగిరీంద్ర మందొదిగి
పుట్లమఱుంగున డాగియున్ననన్। గజబిజిజేసి కాలగతిగష్టము నాకొనరించె
సందుచే। నిజము నెఱుంగలేక యతినీచుడవై సుజనుండవైనన్। గుజనుని
గాదలంచి యతిఘోరపు శాపము నీకొసంగితిన్॥ సీ॥ వసుధ నీశాపంబు
వారింపగాలేను విపులవాత్సల్యంబు విడువలేను । గాననీపై నుండు కరుణ
మహాదుఃఖకరమయ్యె బైశాచగతినిబొంద। లేక నావలననే నీకుదుఃఖము
గల్గె నిరువురకును ఖేదమేకమయ్యె । గలియుగమున్నంత కాలమీశాపంబు
ననుభవించుచునుండు మవనిమీద । నరసుడాకాశరాజను జనవిభుండు ।
దనకుసుతయైనపద్మావతిని ముదమున । బ్రేమమీఱగ నాకిచ్చి పెండ్లిసేయు।
నపుడుమకుటము నాశీర్షమందు నిలుపు॥ వ॥ అట్టి కిరీటం బెట్టెదనిన నూరు
బారువులకనకంబుతో దీర్చితులలేని జీవమణులు హత్తించియుండు బ్రతిశుక్ర
వారంబును దప్పింపక మ్మకుటం బాఱుగడియలు శిరంబునన్ ధరింతు నప్పు
డుమదీయాత్ములందానందబాష్పంబులు ధరియించు నయ్యాఱుగడియలు
నీవు సుఖయింపుచుండుదువుగాక యనియానతిచ్చినవిని చోళరాజు శాపగ్ర
స్తుండై చనియె నంత హరిపుట్టలో బ్రవేశించి శిరస్స్ఫోట నాయాసంబునను

సహింపంజాలక బృహస్పతిని మనంబున స్మరియింపగా నాగురుండును వల్మీకంబు
కడకువచ్చిన [illegible] దీనవదనుండై హీనస్వరంబుతో దనకందు నడిచిన
వృత్తాంతంబంతయుం జెప్పి హరి మఱియు నిట్లనియె॥ సీ॥ ఓదేవదేశిక సాద
రంబుగ వినుకాలకర్మములును గ్రహగతులును। గూడినందున గోపకుడు
నడినెత్తిపై గొడ్డలినెత్తిగొట్టెగనుక। నొప్పిమెండై నది తెప్పునసౌష
ధంబిప్పుడేభావించిచెప్పుమనిన । సురగురుండదివిని శోకాకులస్వాంతుడగు
చు నిట్లనియె మహాత్మ నీకు । గాలమును గర్మమును గ్రహగతులుగలవె ।
నీమహిమమనుష్యులెఱుంగరు నీకె తెలియు । నైన నమంచిదినన్ను మందడిగితీవు ।
గాన జెప్పెద నౌకమందు కమలనాభ॥ తే॥ పట్టుగావినుజిల్లేడుపత్రియొత్తి।
పాలలోనద్దినెత్తిపైపట్టిరాయ । నందిడిన నొప్పి శాంతమౌననుచు జెప్పి।
హరికిబ్రణమిల్లి సురగురుండరిగెనంత॥ సీ॥ హరిగురుడెఱింగించినట్టిమందా
గాయమందు బెట్టుచునుండెననగనవ్వి। శౌనకాదులుచాల జాలినొందుచు
సూతునీక్షించి వెఱగంది యిట్లులనిరి। ఘనరోమహర్షణమునిపుత్ర తింత్రిణి
భూజవృత్తాంతంబు పుట్టువిధము । మొదలైనవృత్తాంతములు చెప్పుమీకథ
వినవేడుకైనదివిశ్వమెల్ల। లలిని బుట్టించు రక్షించు లయమొనర్చు । నట్టి
సర్వజ్ఞులకులేని యాపదెల్ల । గలిగె నిదివిన్నమదివెన్నకరణిగరగు । చున్న
దదిదేటగాజెప్పుమోమహాత్మ॥ క॥ అనివారడుగగ సూతుడు । వినియిట్లని
వల్కెనాది విష్ణుచరితముల్। ఘనరస గూఢార్థంబులు। గనుకన్ వివరించి
చెప్పగావశమగునే॥ వ॥ అయిన నాకు దోచినంత జెప్పెద నెట్లన్నను దశ
రథుండును గౌసల్యయు దేహవిముక్తులగు కాలంబునం దారామచంద్రుని
యం దత్యంతమోహంబునుంచికొని చనిన కారణంబున బద్మసంభవుండు
భావించి తదృణానుబంధానుసారంబుగా రామకృష్ణ రూపంబులకు గార
ణంబైన హరి కిరవుగానుండుటకై దశరథు తేజంబు తింత్రిణీ వృక్షంబుగా
గౌసల్యాదేవి తేజంబును వల్మీకంబుగా వేంకటాద్రియందు నిర్మించె దత్క్రి
యంబుగా వసుదేవదేవకులును దేహముక్తికాలంబుల శ్రీకృష్ణస్వామియందు
బుత్రవ్యామోహంబునుంచికొని చనిన ఋణానుబంధంబుల నెఱిగి దశరథ
స్వరూపంబైన తింత్రిణీ తరువందు వసుదేవుని తేజంబును గౌసల్యాస్వరూ
పంబైన వల్మీకంబునందు దేవకీదేవి తేజంబు నిలిపె నందు నారామకృష్ణా
భిధానకలితుండై నవిష్ణుడాకాలంబున మాతృగర్భంబునందున్న శిశువుకరణి
బదివేలవత్సరంబులా పుట్టలో వసియించియుండెగావున దశరథుండె తింత్రిణీ
వృక్షంబు కౌసల్యయే వల్మీకంబు లక్ష్మణుండే శేషపర్వతం బయోధ్యా
పురంబే తద్గ్రామవనపుణ్యకాననంబు సరయూనదియే స్వామిపుష్కరిణి
రామచంద్రుండె వల్మీకవాసియైన శ్రీనివాసుడగుచుండు [illegible]రంబున

వసుదేవుండె తింత్రిణీవృక్షంబు దేవకీదేవియే వల్మీకంబు బలభద్రుండె పన్న
గాచలంబు మథురాపురంబె వేంకటనగరంబు యమునానదియే శ్రీస్వామి
పుష్కరిణి యాదవులె మృగంబులు గోపికలె ఖగంబులు కృష్ణుండె వల్మీక
వాసియైన వేంకటేశ్వరుం డగుచుండగా మఱియు శ్రీవైకుంఠంబు నిగమ
మయంబైన శేషాచలంబు విరజానదియు సువర్ణముఖరి నారాయణుండే
లీలామానుషవిగ్రహుండైన శ్రీనివాసుండుగాగ నచ్చట నేకముల్బ్రహ్మ
లనేకఖగంబులై యనేకముల్రుద్రు లనేకమృగంబులై సనకసనందనాదు
లువనచరోత్తములై వర్తించుచుండగా బరమపురుషుండైన వేంకటేశ్వరుం
డందువిచిత్రలీలావినోదంబుల గ్రీడించుచున్నదియు దనకుశరీరబాధగలిగినట్టు
మాయగా నటించినాఁడింతియే కాని యా మహానుభావున కాబాధ లేదు
మీరు నెమ్మదిగా వినుం డా స్వామిదర్శనంబు జేయ నిశ్చయించినవారు సకల
సత్కర్మసిద్ధులం బొందుదురని చెప్పి సూతుండు మఱియు నిట్లనియె॥ శా॥
వైకుంఠంబు నువీడి శేషగిరిపై వల్మీకగర్భంబులో। శ్రీకాంతుండు వసించి జేసిన
మహాచిత్రంబులం వింటిరిం। కాకంజాతుఁడు మర్త్యుడై నరులతో నాట్లాడిన
ట్లిప్పుడుఁ। జోకల్ తాకికుడై ఘటించినకథల్ చోద్యంబుగా దెల్పెదఁ॥ మ॥
విబుధానిర్ఝరదేశకుండు హరికిఁ వేనొప్పివారింపఁ జె। ప్పినపాల్గాదియు దెచ్చి
గాయముపయిఁ బెట్టె హితుండొక్కఁడై । నను లేకుండగ నేమి సేతునని
శ్రీనారయణుండార్తుడై। తనమందప్పుడు దానె దెచ్చుటకు బ్రాతఃకాలమం
దొక్కఁడే॥ సీ॥ అరుగునప్పుడు వరాహస్వామి వృషభాసురునితోడ బోరాడి
డునిమివైచి । యవల భూదేవితో నఖిలపర్వతగుహా సానుశృంగములందు
సంచరించి । బహువత్సరములకు బన్నగాద్రిదలంచి మరలవచ్చుచున్న
మార్గమందు। నరుని చందమున శ్రీహరినిల్చియుండగా గనిననరుడని యసుర
క్కసుడొకండు। హెచ్చితనతోడ బోరాడవచ్చెననుచు। నటలురుఘళింపించి
యట్టహాసంబుచేసి। దిగ్గజంబుల చెవులు భేదించుకరణి। ఘుర్ఘురారావమొ
నరించెఘోరముగను॥ క॥ ఆరభసంబున కళుకుచు । నారాయణదేవుడుతి
కినదుయొకపాదలో।భోరునడాగినగనియా। దారినిగిరిదేవుడరిగిదర్పముమీ
ఱఁ॥ క॥ ఘోరాకారుండగుచును। గోరలుగీటించికొనుచు కొబ్బునబొద
లో। దూఱినఘోణింగనియపు। దూరకెరొయొకమూలవిష్ణు డొదుగుచునుం
డెఁ॥ వ॥ ఇట్లొదుగుచు గన్నీరునించుచుండగా నతనదీనదశం జూచిదనుజుండు
గాఢు దనుజాంతకుండని తెలిసి నిష్కారణంబుగా నతనియందు గ్రోధించితి
నని మనంబునగరగ వరాహస్వామి తానును బాష్పపూరితలోచనుండై
యుండున్న లీలామానుషవిగ్రహుని చెంతజేరి మాదకుమని యిట్లనియె॥
సీ॥ వైకుంఠ మందుబాసి వచ్చి నగతిపై సిరియురంబున లేని భిక్షము

మి। మానవాకృతి నిందుబూనియుండెడి దేమి తలమీద గాయంబు తగులు
టేమి । యుడిచినబలముతో నొదుగుచుంటదేమి కన్నుల బాష్పముల్
గారుటేమి । నేఱొప్పినప్పుడు నిల్చిపల్కకనాకు లోఁగినట్టడవిలో దాగుటే
మి । వింతగాదోచుచున్నదీ విధము నాకు । దెలుపు నిక్కముగా నంచుగలక
నొందీ। యదుగనఱలేక దీనాస్యుడగుచునతడు। కిటివిభునిజూచిపల్కె లక్ష్మీ
విభుండు॥ సీ॥ విను ఘోణిరూప నావృత్తాంతమంతయు సిరినురస్థలినుంచి
శ్రీవైకుంఠ । మందునే నుండగా నద్భుతంబుగ వచ్చి భృగుడుదా నాఱొమ్ము
నగిఁ తన్నె। నాయురమందుండినట్టిరమాదేవి పరపూరుషునిపదం బోరయు
చోట । నిలిచియుండనటంచు నలుకతో గొల్లాపురంబున కరిగి వైరాగ్య
మొందె । గాన సంసారసౌఖ్యంబు నేఁబురోసి । నీకడకువచ్చి విపులవల్మీక
మందు। గుదిరియుండగ నిందొక్క గొల్లవాడు। గొడ్డటను నడునెత్తిపై గొ
ట్టినాడు॥ క॥ ఆగాయము మానెడికొఱ । కాగీప్పతిమందు సెప్పెనయ్యా
పథమే । నీగిరిమీదఁ వెదుకుచు । వేగమెనినుగంటినిచట విమలశరీరా॥
క॥ తలగాయమునొప్పింపగ। బలుహీనుడనైతిగానబలవంతుడవై। చెలగు
చునను రొప్పిననే । నలుకుచు బొదజేరిడాగియుంటి మహాత్మా॥ ఆ॥ కరు
ణమీఱ నీవు కలసిమాట్లాడితి । వందువలన డెందమందు బూర్వ । మున్న
చింతదీఱె నన్ను నీవానిగా । జెంతనుంచుకొనుము శ్రీవరాహ॥ ఆవైకుంఠ
మునొల్లక। నీవే నేననుచు జాల నెనరెనయగనీ। దాపుననుండితి నెక్కడ ।
నీవుంటివిచూడలేదు నేనిందనుచుఁ॥ సీ॥ హరియపుడడుగగా నావరా
హస్వామి పలికెనిట్లనుచు నీపర్వతమున। వృషభాసురుడు చేరివిడి వడిశ్యా
మాక ధాన్యమెందుండిన దాగ్రహించి। కొనిపోవు గనుకనా క్రూరాసు
రునితోడ బహుదినంబులు ఘోరబండనంబు। జేయుచునుంటి నమ్మాయరాక్ష
సుండెందుజిక్కకనేయుండిచిక్కగనుక। వానిశిక్షించియిచటికివచ్చినిన్ను ।
నేనుజూచితి నన్నునునీవునిపుడు।గాంచితివినీకు నాకుసఖ్యంబు గలిగె । నిం
డుచేమోద మొదవెనో యిందిరేశ॥ ఆ॥ అనివరాహ దేవుడాప్తుడై పల్క
గా। వినిముదంబునొందివిష్ణుడనియె। నవనిగలిగియుగాంత మందాక గిటిదేవ।
సేవసింపజోటునీవుచూపు॥ సీ॥ అనిచక్రిపలుకగా వినివరాహస్వామి యిది
యేమి యనిసంశయించి పలికె। హరివిను పేదలకాశ బెట్టగరాదు వలనొ
ప్పగా బలవంతులకును। దావియ్యరాదైన ద్రవ్యమిచ్చితివేని కొలిచినూ
అడుగుల కుతిలమిచట । నీకిత్తుననిపల్క నాకంజలోచనుం డిట్లనెలక్ష్మీ
వన్నె నసియున్న । ధనమునీకిత్తునిపుడు శ్రీతరుణియలిగి। గొల్లపురమును జేరె
నుగూర్మిలేక।పుడమిఁ గొనుటకుగూకలవడిగ దెత్తు। బ్రజలయాచింతినియుం
డు బత్తుకవలయు॥ చ॥ అనిహరిపల్కగావిని మహామహుడైన వరాహ దే

వుడి। నిట్లనియెన దేటిమాటలిపుడర్థమొనంగక భూమినియ్యన। న్ననుగిటిజూ
చిమాధవుడు నవ్వుచుని ట్లనియె ధరాతలం। బొనరగనీ యధీనమగుచు
న్నది కొంచెము నాకొసంగవే॥ సీ॥ ఎంతయునిచ్చిననంతలో నేనుండిజీవ
నోపాయంబు జేయుకొఅకు। బంచామృతస్నానమంచితంబుగ దినదినము
సేయింతుతీర్థములయందు।మునిగిముందుగనీకు మ్రొక్కికొన్కలొసంగిజన
నియామంతునుజనుల కెల్ల। నదియుగాకను దొలుత నీకన్నమిచ్చి। యవ
లనేను భుజించెదననినసమ్మ। తించికిటిదేవుడా వాసువు వేడచట। గుదురనూ
అడుగుల భూమి కొలిచియొసగె॥ వ॥ ఇవ్విధంబున వరాహస్వామి హరి
నాదరించి శేషాద్రియందునిలిపె నప్పుడయ్యురుపురిశీర్షంబులందా దేవతలు
పుష్పవర్షంబులు గురియించి యనేక ప్రకారంబుల వినుతించి రప్పుడు
కిటిదేవుండు తన చెంత బాకరాణియై యున్న వకుళమాలికె నవ్వాసు
దేవుని చెంతనుంచి యన్నపానౌషధాది సర్వోపచారంబులు సేయుచుండు
మనినియమించెనప్పుడా వకుళమాలికహరికి శ్యామాకాన్నంబును దేనెయు
భోజనంబుగావించుచుగాయంబున కౌషధంబిడుచునవ్విధంబునబోషింపు
చున్నంతనంతసించిమున్ను ధేనువత్సరూపంబుల ధరించిపుట్టులో నున్నచక్రికి
బాలిచ్చి తృప్తిబొందింపుచున్న బ్రహ్మరుద్రు లంతర్ధానంబునొందినిజస్థా
నంబులం జేరి రంత శ్రీనివాసుండా గిరియందు సకల వినోదంబులు సేయు
చు భక్తహీనులకు మోహకుండై పరమభక్తులకు సకలసిద్ధిప్రదుండై
రాక్షసులకు భయంకరుండై దేవతలకు వినోదంబు జూపుచు శిరస్ఫోట
నాయాస విముక్తుండై దివ్య సౌందర్యలీలా మానుష విగ్రహుండై తల్లి
చెంత ముద్దులు చూపుబాలకునివిధంబున వకుళమాలిక చెంత నటింపు
చుండెనని చెప్పినవిని శౌనకాదులుసూతుంజూచి యిట్లనిరి॥ సీ॥ వకుళమా
లిక యొక్క వరచరిత్రంబు మాకెఱిగింపు మనసూతు డిట్లులనియె। శ్రీయ
శోదాదేవి చిన్నికృష్ణునియందు బుత్రవాత్సల్యంబు పొనగనుంచి। కాల
గతిని జెందగా దద్రుణాను బంధమును భావించి విధాతవకుళ। మాలికయ
నెడి నామము నిచ్చి పుట్టించి భూవరాహస్వామి పొంతనిలిపె। నప్పుడా
కిటి దేవుడా యతివనొనర। జక్రధరుచెంత నిలుపగా జననికరణి। నాద
రించుచుదెచ్చి తానౌషధంబు। బెట్టి తలగాయమును మాన్పె ప్రేమమీఱ
ఆ॥ ఉ॥ శ్రీరమణీ విభుండచల శేషగిరీంద్రమను మీదనిల్చివి। స్వైరముగా
వినోదముల సల్పుచు నొప్పుచునుండి పూర్ణశృం। గారవి శేష లీలలసుఖ
స్థితి నొప్పిన రాజకన్యనం। దారసి పెండ్లియాడె సురలందఱు మెచ్చగు
నంచు బల్కగా॥ సీ॥ వినిమానులా సూతునొనరంగ నీక్షించి పలికిరి
ట్లని రమాపతికి దగిన।కన్యాకామణి యెందుగలిగె దానికి తల్లిదండ్రులు

న్నలు దమ్ములెవరు। నీవావిధములన్ని సావధానంబుగా జెప్పుమిప్పుడు
విచ్చి కనటంచు। నడుగగా సూతుడిట్లనె నిర్వ దెనిమిదో ద్వాపరాంత
మున భూతలమునందు। వెలయు కలియాదియం దొప్పవిక్రమార్క।ము
ఖ్యరాజులు జనియించి ముదముమీఱ। భూమినొనరగ బాలించి పోయి
స్వర్గ। లోకమున జేరి రొనర భూలోక మణులు॥ వ॥ తదనంతరంబున జం
ద్రకుల పాండవ దౌహిత్ర వంశంబునందు సువీరుండనురాజు దయించిభూ
మనిబాలించుచుండి సుధర్ముండను పుత్రుంగాంచి కొంత కాలంబున కత
నికి బట్టంబుగట్టి సద్గతింబొందె నంత సుధర్ముండు భూమి పాలించుచుండె
నట్టికాలంబున మున్ను వేంకటాద్రికి వచ్చి పాపవిముక్తుండయి బ్రహ్మచే
త వరంబుల వడిసిన మాధవ నామధేయ బ్రాహ్మణుండు తత్పూర్వ తారో
హణంబుచేసి స్వామి పుష్కరిణిలో గ్రుంకులిడుచు వరాహస్వామి సాన్ని
ధ్యంబున తపంబుజేసి యచ్చట శరీరంబు విడిచి సుధర్మరాజుకు జ్యేష్ఠపు
త్రుండై పుట్టియాకాశరాజన ప్రసిద్ధుడై యుండె బూర్వం బామాధ వా
ఖ్య విప్రుని భార్యయైన చంద్రరేఖ పతిస్మరణంబు జేయుచు దద్దేహంబు
విడిచి క్రమ్మఱ జనించి ధరణీ దేవియనుపేర నొప్పుచుండగా సుధర్ముడా
కాశరాజునకా ధరణీ దేవిని వివాహంబు జేసెనని చెప్పి సూతుండు మఱి
యునిట్లనియె॥ సీ॥ తక్కకన వలను ధర్మరా జొక్కనాడడవి లోపల వేట
లాడి బడలి। యచ్చట నొకపంక జాకరంబున కేగి సుకుమార నాగకన్య
కనుజూచి। మోహించి బహువిధములదాని ప్రార్థింప నదియొడం బడక
యిట్లనియెరాజ।నీవుమానవుడవు నేనాగకన్యక నొదు గానదాంపత్య మేక
రణి నమరు। బొమ్ము నీత్రోవ నని పల్కి పోవదాని। వీడజాలక మఱి
మఱి వెంటనంటి। చాలవేడగనాకన్య జాలినొంది। యవలఖో లేక నీకొ
వ్వడనగ నృపతి॥ క॥ తనకులమును గోత్రముపే। రునుదా బ్రభువగుట
యును నిరూఢిగ దెలుపగ। వినియానాగకులాంగన। మనుజేశ్వరుమో
ముజూచి మఱియిట్లనియె॥ సీ॥ భూనాథనునీవు పొందిన బుత్రకుండుర
గలోకంబు నందుది తుడగుచు। దనతండ్రి యెవ్వడన్నను వానికప్పు డే
మనిచెప్ప వలయు నోజనవరేణ్య। యనగ సుధర్ము డిట్లనియె నీకుసుతుం
డు గలిగి నప్పుడగిన కాలమందు।నాపేరు చెప్పినిర్ణయముగా బంపింపుమే
నర్ధ రాజ్యంబిచ్చియతని బ్రోతు।ననుచు దనముద్దుటుంగర మూనవాలు।గా
ముదంబున నానాగకన్యచేతి। కిచ్చి యానందమున దానినెనసిచొక్కి।
పొమ్మునీవని యటరాజు పురముజేరె॥ తే॥ పట్టుగా నాగకన్య గర్భము
ధరించి। నాగ లోకంబునకు బోయినను ఫణీంద్రు। డావిధముదాను
దెలిసి హేమనక శార। ణంబుభావించి మదిసంతసంబు నొందె॥ క॥ ఆకన్య

క కంధరుడగ । శ్రీకరుడగు చక్రవర్తి చిహ్నంబులతో । బ్రాకట శుభల
గ్నంబున । జోకగ భుజగంబులలర సుతుడుదయించెన్ ॥ తే॥ పూటపూ
టకు దగువృద్ధి బొందిబాలు । డమ్మ మాతండ్రి యెవ్వ డటంచు నడుగ ।
నాగకన్యక వినిలోన నగుచు దనయు । నెత్తి ముద్దాడి లాలించి యిట్టులని
యె॥ తే॥ తనయ నీజనకుండును ధర్మరాజు । ధారుణీ తలమునఁ బ్రసిద్ధంబు
గాను । పాలనము సేయునటకు నిర్భయుడవగుచు । బోవలసి యున్నసు
ఖముగా బొమ్ము పుత్ర ॥ ఉ॥ అచ్చట సర్వరాజ్యము మహా ముద మొప్ప
గ నాథు నండునీ । కిచ్చును ధర్మపద్ధతిగ నేలుమునన్ను దలంపు చుండు
మిం । కిచ్చట గార్యమేమియట కేగిసుఖంబున నుండుమంచు బా । ల్నచ్చిక
మీఱ జెప్పి చనుమార్గము తేటగ జూపె సమ్మతిన్ ॥ వ॥ అప్పుడబ్బాల
కుండు మాతామహుండైన నాగరాజు మొదలుగాగల భుజంగంబులకు
మ్రొక్కి దీవనలంది తనతల్లికి దండప్రణామంబు జేసి వీడ్కొని పాతాళబి
లమార్గంబున వచ్చుచుండగా నతనిజననిపుత్రవాత్సల్యంబు చేతనబ్బాలకుం
దోడ్కొని వచ్చి భూమిపై జేర్చి మున్ను సుధర్మరాజు తన చేతికిచ్చియున్న ము
ద్దుటుంగరంబక్కుమారుని చేతికిచ్చిన నతండు ప్రేలందొడగి తల్లికిబునఃపున
ప్రణామంబులు చేసిన నదిదీర్ఘాయుష్మంతుడవై హరిభక్తుడవై చక్రవర్తివై
వృద్ధిబొందమని దీవించి శిరంబునివిరి చెక్కిలి ముద్దుగొని వీడ్కొల్పి తా
నుజాలి నొందుచు బాతాళలోకంబున కరిగె బాలకుండు నారాయణవన
పురంబు జేరి సుధర్మరాజ సమీపంబునకు బోయి మ్రొక్కగా నయ్యర్భ
కంజూచి నృపాలుం డిట్లనియె॥ సీ॥ ముద్దుబాలక నాకు మ్రొక్కి నిల్చితివి
వెవడవు తలిదండ్రు లెవ్వరనుచు । నడుగగా డింభకుండళుకింత లేకయో
రనాథ నాతల్లి నాగకన్య । తండ్రి సుధర్మ భూవరుడని నిష్కర్షగా జెప్పి
ముద్దుటుంగరము జూపె । నాముద్రికనుజూచి యతడు మంత్రిపురోహి
తాప్తజన బంధుమిత్రాదులకును । నందనునిజూపి ముదమున నాగకన్య ।
నెనసియుంగర మిచ్చి వచ్చినవిధంబు । లన్నియును దెల్పి తనపుత్రు నాద
రించి । ప్రేమతో దొండమానుడన్ పేరుబెట్టె॥ వ॥ తదనంతరం బాతొండ
మానునకు నుపనయనవివాహంబులు చేసి యప్పుత్రుల నిరువురంజూచి
సంతసించుచుండి కొంతకాలంబున కాకాశరాజునకు బట్టంబుగట్టి తొండ
మానుని యువరాజు జేసి సుధర్మభూపాలుండు ముక్తిబొందె నంత గగన
నృపాలుండును దొండమానుండును ఘనోన్నదరులై యుండియు సోదరుల
చందంబున నత్యంతమైత్రిగలవారై నారాయణపరాయణులై సుజ్ఞాన
యుక్తులరై యుండి రందు జ్యేష్ఠుండగు నాకాశరాజు తనకు సంతతిలేక
[illegible] తికినమేను రించి యిట్లనియె॥ సీ॥ సద్గుణ

వరనాథునంతానలాభంబు గలుగకుండుటకేమికర్మములను । జేసితి నారీతి
జెప్పుడన్నను మహీపతికిట్టులనియె గీష్పతిముదమున । నీవుపాపము లెన్ని
గావించియుండిన బరిహారమగుట కుపాయమొకటి । జెప్పెద నెట్లన్న స్థిర
భక్తితో బుత్రకామేష్టిగావింపు క్రమముగాను । సుతులుపుట్టెదరని చాల
హితము మీఱ । బలుకగావిని మ్రొక్కి భూపాలుడచట । జెలగి యజ్ఞ
ప్రయత్నముల్చేసి కనక । హలముతో భూమిదున్నించె నాథ్యుడగుచు॥
చ॥ అటువలె భూమిదున్నగ సహస్రదళంబులు గల్గియొప్పు వి । స్ఫుటతర
పద్మమందు బొడసూపినజూచి నృపాలకుండు నే । డిటువలె నబ్జమీధరణి
నెట్లుజనించె నటంచుజూడ ద । త్పుటతరకంజమధ్యమున బాలికగన్పడె
నద్భుతంబుగన్ ॥ ఉ॥ అప్పుడు దానిజూచి నృపుడార్యుల నెల్లనుబిల్చి భక్తి
తో । నొప్పుగ బద్మమధ్యమున నుండెడి కన్యను వారికేర్పడన్ । దప్పక
చూపుచుండగ ముదంబున నందశరీరి యిట్లనెన్ । మెప్పుగ దీని బెంపు మిక
మేలుఘటించును నీకుభూవరా॥ చ॥ అనియశరీరివల్కగ మహాద్భుతమంది
నృపాలకుండు మో । ల్లసకమలస్థకన్యకను లాలనజేయుచు గారవించుచున్ ।
జని తనమందిరంబునకు సంతసమొప్పగ జేరి భార్యకం । దొనరగ బిడ్డనిచ్చి
బహుళోత్సవము ల్నడిపించి యిట్లనెన్ ॥ గీ॥ వినుమయోనిజయైనట్టి తనయ
నిపుడు । నీకుదేవుడు దయనిచ్చె నెనరుగాను । సంతసించుచు బోషింపు
చంద్రవదన । యనిన ముదమొంది బెంచె నయ్యతివసుతను॥ క॥ తద్దయు
నాతలిదండ్రులు । ముద్దుగదగబెంచుచున్న మురిపములారన్ । ముద్దులు
నూపుచు జలిబిలి । సుద్దులుచెప్పుచును వేడ్కజూపుచునుండెన్ ॥ సీ॥ ఆ
కన్య తనయింటికరుదుగావచ్చిన ఘనలక్షణమున నాకాశరాజు । భార్య
గర్భముదాల్చె నార్యులెల్లనుమెచ్చ నైదవనెల శుభావహముగ । సీమంత
మారాజు సేయించె నటమీద బొలుపొందినవమాస పూర్తిగలిగె । దశమ
మాసంబున ధరణిగన్యారాశి యందు ప్రవేశించి నపుడు శుక్ల । పక్ష దశ
మియు రోహిణి ప్రకటశుక్ర । వారమునుగూడి నటువంటి వరదినంబు ।
నాటిసంధ్యను గగన భూనాయకునకు । నందనుడు పుట్టె లోకులానంద
మొంద॥ వ॥ అప్పు డారాజేంద్రుండు సంతోషమగ్నుడై స్నానంబు జేసి
యనేక బ్రాహ్మణులకు నవధాన్యంబులను ధనంబును సహస్రధేనువులును
బదివేలతురంగంబులను ఛత్రచామరాది సకలవస్తువులను శాస్త్రప్రకా
రంబుగా దానంబు జేసి నిజగురుపూజ గావించి తదనంతరంబున సుతునకు
వసుదానుండను నామంబిడి సుతకు బద్మావతియను పేరు బెట్టి యనేకసహస్ర
బ్రాహ్మణ భోజనంబు జేయించి పుత్రుని పుత్రికను గారవించి పోషించు
చుండగా దినదిన ప్రవర్ధమానులై క్షీరసాగర రాజమందిరమధ్యంబున

లక్ష్మియుజంద్రుండును ప్రకాశించుచందంబున నాకాశరాజగృహాముగ్ర్యం
బున బద్మావతియును వసుధానుండుచు వెలుంగుచుండె నంత నానృపాల
కుండు కొన్నియబ్దంబు లయ్యెరుపురకు సకల విద్యాభ్యాసంబు జేయిం
చుచు గుమారున కుపనయనంబు జేసి పద్మావతికి దగిన విభుండు కల్గునే
యని చింతించుచు గురునకు నమస్కరించి యిట్లనియె॥ సీ॥ పుణ్యాత్మ గురు
చంద్రపుత్రకామేష్టి మీయనుమతితో జేతుననుచు నేను। వసుధదున్నింప
నవ్వసుమతిలో బద్మమరుదుగాబుట్టె నయ్యబ్జమందు। బాలికదొరకగా
బద్మావతీ నామధేయంబు నిడితిని దీపితముగ। నటువంటి భామిని కనురూపు
డై నట్టి పురుషుండు దొరకునే భూతలమున। ననుచు నారాజుచింతింప
నపుడు గురుడు। పలికెట్లని నృపతిని షట్టికిలను। దగిన పురుషుడె కల్గు
సిద్ధంబుగాను। సంతసించుచునుండుమో జనవరేణ్య॥ మ॥ అనియాదేశికు
డానతిచ్చినదె యందారాజు పద్మావతిన్। గని సంతోషనిమగ్నుడై మురి
యుచున్ గారాముగా బెంచుచున్। ఘనదివ్యాంబర భూషణావళులు శృం
గారించి ముద్దిచ్చియ। త్తనయన్ సూనుని జూచిచూచి మదిలోదానెప్పు
డుప్పొంగుచున్॥ క॥ తనుబుణ్యాత్ముడనుచు ను। మనుజులు గొని యాడ
నతడు మహిధర్మముగా। మనమలరగ నేలుచునిజ। వనితామణితోడ సౌఖ్య
వనధిన్ దేలెన్॥ సీ॥ అపుడుపద్మావతి నానందముగ బెండ్లి యాడెదనని వెం
కటాద్రివిభుడు। భావించుచుండగా బద్మావతికి నవయౌవన కాలంబు నవ
తరించె। నంతలోపలనువసంతకాలమువచ్చె శృంగారవనములు చిగురులెత్తె।
గోరకంబులతోడ గుసుమములు వికసించె దగినశిలాట బృందములువోడమె।
నంతలోనెఫలింప గానచటనచట। గుములుగాగూడి కోవెలల్ గూయ
సాగె। నతిశయించుచునళులు ఝుంకృతులొనర్చె। గలికిచిలుకలునుప్పొం
గిపలుకసాగె॥ సీ॥ చిగురుటాకులుమెక్కి చెలరేగుపికములు మేలుపూదేనియ
లోగ్రోలునళులు। పరిపక్వఫలముల గొఱకుశుకము లబ్జనాళము లెక్కుమరా
ళములును। సందడింపగను నానందకరంబులై వలనొప్పు శృంగారవనముల
న్ని। మెఱియబద్మావతి మేడపై నుండియా సుమవనంబుల నెల్ల జూచిచూచి।
వనవిహారము తా జేయవలయుననుచు। జెలులతో ముచ్చటాడి మచ్చికలు చే
సి। మేడదిగివచ్చి తల్లిసమీప మందు। జేరియిట్లని పలికెనా చిగురుబోడి॥
తే॥ జననిశృంగార వనములాశ్చర్యముగను। గనకసౌధంబుమీదికి గాను
పించె। గాన జెలులును నేనునక్కడికిబోయి। దెచ్చెదముమీకు బువ్వులు లె
చ్చుగాను॥ చ॥ అనవిని తల్లియిట్లనియె నమ్మనుమంబులకీవుపోయిననా। గ
నిజను లెల్లనవ్వెదరుగాన వనంబులకేగనిన్నుబంం। వను చెలికత్తెల న్బనుప
భాసుర పుష్పములింటికిప్పుడే। ఘనముగ దెచ్చియిచ్చెదరు కానిపుటన్న

జలంబు సేయుచున్॥ క॥ రంతులు సేయుచు బాలిక। గంతులు వేయుచు
భుజింపక యపానువుపై। జింతించుచు బవళింపగ। నంతటదననుతను బిలిచి
యాదరమొప్పన్॥ వ॥ అక్కుందరదనముందస్మితవదనారవిందయై యా
సుందరిని బుజ్జగించి యిట్లనియె॥

సీ॥ వనమునకీవుపోవలదన్న నలిగితివై నమంచిది లెమ్మయనుచు లేపి।
చెలులను బ్రాహ్మణ స్త్రీలనుబిలిపించి తోలగనీయక సుతతోడు గూర్చి।
చక్కనిపల్లెముల్ సకలవస్తువులును జెలుల కందిచ్చి యందలములోన। దః సు
తనుంచి మోదంబుతో నంపగ నయ్యెంతివన మునకరిగి యచట। రమ్యతర
మైన కమలాకరంబుచెంత। నందలముడిగ్గి తాను నందందుదిరిగె। విరులుగో
సెదనని చాలవేడ్కనొందె। వనవిహారము జేసెనవ్వారిగాను॥ వ॥ అవ్విధం
బెట్లన్నను॥ సీ॥ చెలగిపువ్వులు గోసి చెలులపై బడనేసి కిలకిల నవ్వునాకీర
వాణి। మాటిమాటికిగోసి మధురఫలంబులు చెలులకందిచ్చు నాచిగురు
బోడి। లాలించి బేలించి నీలకంఠములతో మేలంబులాడు నా నీలవేణి। రా
యంచగమివలె నాయెడ నటియించి సారెకు సోలు నాజలజపాణి। కోరికో
వెలలట్లుదాగూజితంబు। జేసిజొక్కుచు బలుమాఱు చిలుకగములు। సరణి
బల్కుచు భృంగినీచయమురీతి। గానమొనరించు నందందుమీననయన॥
క॥ మొల్లలుపొన్నలుపొగడలు। మల్లెలుసంపంగివిరులు మందారములున్।
గొల్లలుగా గోయుచునం। దుల్లాసము మీఱరాసు లుర్విన్నించున్॥ క॥ ఒ
య్యారంబున నడచుచు। గయ్యాళించుచును పుష్పఘనతరలతలన్। జ
య్యనవొప్పూపు మురియుచు। నుయ్యాలలు చెలులతోడనూగుచు నుం
డున్॥ క॥ వింతగ మోదుగు పూల। వసంతము జేయించి చెలుల జతగూ
ర్చుచు। బల్లంతపుచిమ్మన గ్రోవుల। బంతంబున జిమ్మిచిమ్మి పకపకనవ్వున్॥
క॥ మెప్పుగ ధరపై రాలిన। పుప్పొడి దెప్పించి మించిపొలతుల మీదన్। గు
ప్పుచు రొప్పుచు ముద్దులు। సెప్పుచు కమలాకరంబు జేరుచు వేడ్కన్॥ తే॥ చెల
గుచును విప్రవనితలతో జెలులతోడ। వేడుకలు మీఱగా జల క్రీడలాడి।
తీరముల జేరి యందఱి చేరబిలిచి। చేరలూడ్పించెనట మీద జెలియలెల్ల॥ సీ॥
తరుణికిమృదుల వస్త్రంబుతో దడియొత్తి పట్టుపావడ మొలకట్టె నొకతె।
చలువైన వలిపెంపు సరిగె పువ్వులచీరె పట్టుపావడమీద జుట్టె నొకతె। మొ
లపూలువడ్డాణము సదనుమధ్య మందంచితంబుగను బంధించె నొకతె। బర్మ
నమ్మేళమై సరగువట్టంచు చందురు కావిరవికడా దొడిగె నొకతె। భాసుర
ములై వసూనాభరణములను। మొనసిసర్వాంగములనుంచి మురిసె
నొకతె। కుప్ప కేశియు ముగలి రేకులును గూర్చి। పూవరులు చుట్టుమను
జడవేసె నొకతె॥ సీ॥ తిలకంబు నుదుటిపై దిద్దివాల్గన్నులదీరు గాగాటుకదీ

ర్చె నొకతె। పరిమళ గన్ధమాలికా మణి మేననానంద కరముగా నలదె
నొకతె। దిక్కులవాన నల్చిక్కటిల్లగముల్లెవిరుల వీవనలతో వీనరె నొకతె।
గద్దెపై నపుడున్న కన్యముందరదేట నిలువుటద్దము దెచ్చి నిలిపె నొకతె।
సఖియకిటువలెసర్వోప చారములను । జెలులు జేయగ బ్రాహ్మణ స్త్రీలకెల్ల।
బసపుకుంకుమవిరి సరుల్ఫలములొసగి। మొనయుభక్తినినర్పించి మ్రొక్క
కన్య॥ వ॥ అప్పుడా సువాసినులా పద్మావతిని దీవించిన పంచభక్ష్య పరమా
న్నంబులందఱికి భుజియింపబెట్టించి తానును భుజించి లేవకరంబులు గడిగి
కొనివచ్చి యా విలాసవతి శృంగారవనమధ్యంబున జెలులునిర్మించియున్నవి
రులపానుపుమీదగూర్చుండియందఱికివిడియంబులిప్పించి తానువిడియం

పద్మావతితో నారదుండు భాషించుట.

బు జేయుచున్నసమయంబున॥ క॥ ఆవనమునకద్భుతముగ। దేవమునీంద్రుండు
రాగదిగులొందిచెలుల్। నీవెవ్వడనగమునివరు। డావెలదులకిట్టులనియె సాదర
మొప్పగ॥ క॥ వరుడనుగానీనృపతికి। గురుడను నేననగ లేచిగురుతరభక్తిగ। సర
గునబద్మావతియా। స్తరణమునికిచ్చి మ్రొక్కదాపసుడంతగ॥ తే॥ వనజలో
చననీకువివాహసిద్ధి। వేగగల్గునటంచుదీవింపరాజ। కన్యకామణిసంతోషకలి
తయగుచు। వొదిగిసిగ్గునమాట్లాడకున్న జూచి॥ సీ॥ అమ్మనివల్కెనోయమ్మనా
మీదనీకభయమువలదురమ్మనుచుబిలిచి। కూర్చుండనియమించికుస్తరించుచు
హస్తమందిమ్మనంగనయ్యబ్జవదన। పలికెనిట్లనిమునిప్రవరమాతండ్రినీవై చూ
డుమనుచు నాహస్తమనుచు। జేసాచిచూపగా జిఱునవ్వునగుచు నత్తనసి
యాకొమ్మహస్తంబుబట్టి । తరుణికిట్లనిపలికె నీకరమునందు । ఘనసులక్ష
ణవిమల రేఖలుజనించి । యున్నవిది తేటగావినుగన్నతల్లి । చెప్పబూనెదన
నిముని శ్రేష్ఠుడనియె॥ తే॥ స్వస్తికముపద్మముచుఛత్రచామరములు। యువ
కులిశరేఖలాదిగానఖిలశుభద । రేఖలున్నవిచూడుమీరీతులనుచు । జెప్పి
వేత్త్వా అనతికిమచ్చికనుజూపి॥ తే॥ మరలనిట్లనెగిసలయమార్దవంబు। గలి
గియుండెడి నీవామకరమునందు। గాంతినొప్పుచుఘనసుమాంగల్యరేఖ।
మెఱయుచున్నది చూడుమా దీని నయన॥ క॥ ఈ రేఖాబలమున శ్రీ। నా
రాయణ దేవుడింక నాయకుడగు నీ। కోరిక ఫలియించును నీ। పారమవ
లెనంతనమువ నలరముపుత్రీ॥ సీ॥ అనుచు బద్మావతి కమ్మౌని సర్వాంగ
సౌందర్యకలితలక్షణములన్ని। గుఱుతుగా జెప్పివీడ్కొనిచనె నాదినం బంబు
జాక్షుడు వేంకటాద్రిమీద। నుదయకాలంబునం దొనరగా భుజియించిక
డువేడ్కబసిడిచల్లడముదొడిగి। కొనలందు ముత్యాలకుచ్చులొప్పినదట్టి
ముద్దుగుల్కగనడుమున బిగించి। కురులు సవరించి విరులతో గొండెగట్టి।
మేలుచందురు గావి రుమాలుజుట్టి । సలిగెకమ్ముల శుభ్రవస్త్రంబు వల్లె।

వాటుగా వేసిభూషణావళులు దాల్చి॥ క॥ తిరుమణి తిరుచూర్ణము తగ ।
మెఱయలలాటమున దీర్చి మెచ్చగుగందం। బురమున నలది యెపుడుబం।
గరుజన్నిదమలుత వెలుగగా ముదమొప్పగ॥ సీ॥ కనక మయ మైన సు
న్నపుకాయవక్క । లాకులునుబట్టువస్త్రమం దమరగట్టి । కక్షమందుంచి
కోదండకాండములను । జూచి చేపట్టె నంతలో జోద్యముగను॥ సీ॥ దై

శ్రీనివాసుడు మృగవేటలాడుట.

వయోగంబున దనసమీపంబున గురుతర జవనాశ్వమొకటి వచ్చి । నిలి
చినదానిపై నీరజాక్షుం డెక్కిచని వనగిరులందు సంచరించి । సారంగభ
ల్లూక చమరీశరభసింహ శార్దూల ఖగమృగ సంఘములను । వేటాడు
చుండెనావేళ నందొక మదకరిశౌరి నెదురించె గహన మందు । హరి
యపుడుదాని సమయింప నరుగ గజము।పర్వతము డిగ్గినుఱుక వెంబడి నిజ
క్రి । తఱుమగానది యీజనార్దంబు వోయి । చెలగి పద్మావతీ దేవి
మెలగువనము॥ గీ॥ చెంగటను చేరి ఘీంకృతి చేయ జూచి । చెలగి పద్మా
వతీదేవి చెంతనున్న । చెలులుభీతిల్లి చెట్లచాటులనుడాగి । పరగ నొండొ
రులను బిల్చిపలికిరిట్లు॥ సీ॥ అతివలారాచూడు డద్భుతంబుగనేడి యేనుగు
వచ్చె నింకెటులమ్మ । కన్నులు దెఱచి చక్కగదాని జూడకతలలునేలకు
వంచి తలగరమ్మ । నడుమపద్మావతి నిడికొంచుజుట్టును నెరసితలంగక నిలు
వరమ్మ । మనకెట్టులైన సమ్మతమె పద్మావతి మెలవుగారక్షింప వలయునమ్మ।
యనుచుజూచుచు నుండగానంత లోన । ఘనతరంబైన గుఱ్ఱంబుగాన
వచ్చె । దురగమును జూడు దానిపై బురుషుడొకడు । నెదుట నిల్చెను
సతులెల్ల బెదరిజూడ॥

వ॥ అంత నద్దంతి తనుదఱుమవచ్చిన హరినిజూచి మఱియెఱుక
వెరవు దోపక తిరిగి కరంబుపై కెత్తిదండ ప్రణామంబుగా వించినం జూచి
కరుణించి యాచక్రితఱుమక నిలచెనంత॥ క॥ హరితను మన్నింపగనా ।
కరివరుడటుపోయి విపుల గహనంబులలో। జొరబడె నంతట నిచ్చట। సర
సిజనాభుం డుపొదల చాటునడాగె॥ వ॥ అంత నవ్వనంబు నందుండి
చూచుచున్న కాంతలా దంతిని హయంబును దత్తురగారూఢుండైన
పురుషునిం గానక నెఱుగుపడి తమలోడా మిట్లనిరి॥ సీ॥ అక్కలారా
చూడ నిక్కడ గజతురంగములు పూరుషుడుండె గానమిపుడు । మాయ
గానున్నదిమహిమ యేమను వారమది పట్టికల్లపొమ్మనెడువారు। భ్రాంతి
భాంతితి మంచుపకపక నగువారుకలగంటి పోయని పలుకువారు। సొలసి
నిద్దురలేక కలదాకలనువారు నహహా యిదాచిత్రమే యనెడువారు । నంద
అన్నివిధంబున ననగనవ్వి । చెలగి పద్మావతీదేవి చెలులబిలిచి । యొకట

నప్పటివలెనె గూర్చుండి జోడు । చేడెలను గూడి చదరంగ మాడుచుండె॥ సీ॥ శృంగారవనినిట్లు చెలులతో చదరంగ మాడుపద్మావతి నద్భుతముగ । గాంచిత భ్రూపరేఖా విలాసములన్ని పొదల మాటునజూచి పొసగజక్రి । తనమదిలో దానె తలచె నిట్లనుచు నీతరళ లోచన చక్కదనముచూడ । రతికన్నవిమల భారతికన్న మఱియు బార్వతికన్న శ్రీరమావనితకన్న । నతిశయించిన యందంపు సతిగదాయి । దెట్లునను జూచి మోహించు నిపుడటంచు । దలచి యాయింతి యవయవములను జాల। బొందుగా జూచి మదిలోన బొగడెనిట్లు॥ సీ॥ పాదజంఘోరు పుల్పల్లవ కాహళపత కరంబుల భంగపరచిమించు । గటిమధ్యకుచయుగ్మ గౌరవంబులుచక్ర మృగ కంతుకంబులనోగి హరించు । హస్తకంఠమనోహరాననంబులు కంజకంబు సోములను దక్కగ జయించు । భాసురాధరదంత నాసికంబులు బింబఫలకుంద తిలపుష్పములహసించు । నింత చక్కని లలితాంగి నెచటమున్ను । చూడలేదీవనంబులో జూచినాడ । నిట్టి సుందరినజుడు తా నెట్లుదీర్చె । ననుచు మెచ్చుచు మఱియు నిట్లని తలంచె॥ సీ॥ కర్ణనేత్రభ్రూయుగములు శ్రీకారాబ్జ పత్రకందర్ప చాపముల గెల్చు । గాంతిసౌరభ నీలకుంతలంబును హేమపాటలజంభర ప్రభలనడచు । గమనభాషణ నిరీక్షణములు కలహంస కలకంఠ మదనాస్త్రములనదల్చు । కాంతిసుస్మితగాన సరణిలీలా కౌముదీవీణలను జాల ధిక్కరించు । నహహ యీకాంతరూపంబు నవనిమీద । హాటకము మెత్తగాదంచి యమృతరసము । బోసిమెదిచి మహాద్భుతతంబుగ నజుండు। నేను మెచ్చుటకై దీర్చి నిలిపెనేమొ॥ క॥ అటుగాకుండిన నిజముగ । నిటువంటి శరీరకాంతు లింతులకిలలో । నెటుకల్గును గల్గవు వి । స్ఫుటతపమిది చేసియున్న పుణ్యముచేతన్॥ సీ॥ కమలాసనుడు నవ్యకాంతిపుంజంబుతో నతులిత సౌందర్యవతిని దీర్చి । కమలమందిడగ నాకాశరాజునకిది నాకో అకై చిక్కినదినిజముగ । గావున దీనిశీఘ్రంబుగానె బెండ్లియాడెదనని మోహమగ్గలింప । నంత బద్మావతిచెంతకు మెల్లగాబోవుచు నందందు బూలుగోసి । పొలతి నీకిటుతలబ్రాలు పోతుననెడి । సైగగా బుష్పములు వెదచల్లికొనుచు । సంతసించుచు నాచానచెంత జేర । నపుడు భీతిల్లి యాలేమహరినిజూచి॥ తే॥ పసిడిచెరగులరవసెల్ల పైనవేగ । బొదువుగా గప్పికొని పూలపొదమఱుగున । నిలిచి యళుకుచు బెళుకుచు జెలులజూచి। చిలుకవలె ముద్దుగుల్కుచు బలికెనిట్లు॥ చ॥ అరమఱలేక రాజసుతులాడుచు నుండెడి చోటికిగటా । బరపురుషుండు రాదగదు భామినులార భయంబునొంది తాం । దరపడనేల రావలదు దవ్వుగ బొమ్మనుడంచు

మించి యు। త్తరుణివచింపగానపుడు ధైర్యముతో హరిగాంచిరొప్పుచున్॥ క॥ ఆపద్మావతికడ్డం । బాపాలతులునిలిచి హరికి నగపడకుండన్ । వ్యాపింపుచు జలముననా । శ్రీపతి నీక్షించిచాల చిడిముడిపడుచున్॥ సీ॥ పలికిరిట్లని రాచపట్టి యిందుండగా బరుడనీకింతైన భయములేక । వచ్చితివిప్పుడావలబొమ్ము పొమ్మని తఱుమవచ్చిన జక్రధరుడు నవ్వి । మీనలోచనలార మీరాజకన్యను వలచినేమాటాడ వచ్చినాడ । మీకేల నీమాటలాడక బొండన్న నళికి పద్మావతి చెలులనెల్ల । బిలిచి చుట్టమువలె మీకు బెదరుచూపి । పలుకుచున్నాడు శబరు డీపాపమేమి । వీనిబంధువులెవ్వరో వీడెవండో । వీనికులగోత్రములు మీరు విశదముగను॥ గీ॥ నడుగుడనిరాజసుతపల్క నపుడుచెలులు । చక్రధరుదిక్కుదిరిగి యోశబరనీకు । దల్లిదండ్రులు నెవరుగోత్రంబుకులము । జెప్పుమని వారలడుగగా శ్రీధరుండు॥ ఉ॥ వారినిజూచి యిట్లనియె వారిజలోచనలార యిచ్చటన్ । గూరిమిమీఱ నాకులము గోత్రముచాలుగ నింకజెప్పెదన్ । సారెకు రొప్పకీ నృపుని చక్కనిబిడ్డకు నాకుసఖ్యమున్ । మీరు ఘటింపజేయుడిక మీకుబ్రియంబులు నేనుజేసెదన్॥ సీ॥ అనిచక్రి మరలనిట్లనె మాకులంబిల శీతాంశుకులము వసిష్ఠగోత్ర । మగుతండ్రి వసుదేవుడాదేవకియెతల్లియగు హాలపాణి మాయన్నగారు । లలితురాలైనచెల్లెలుసుభద్రాదేవి పావనుండైన గాండీవి మఱది । ధర్మరాజాదులు తగుబంధుజనులన్న తెఱవలునగుచు నీదేహమెల్ల । నలుపిదేమన్న విష్ణుండు నవ్విపలికె । గృష్ణపక్షము నడిరేయి గినిసితాడి। నపుడుపుట్టితిగనుక దేహంబు నీల। మయ్యెనందున నను గృష్ణుడనిరి బుధులు॥ క॥ నాకులగోత్రము లిప్పుడు । మీకెఱిగించితిని గనుక మెండొడ్డక మీ । రీకన్యకులముగోత్రము । నాకొనరగ చెప్పుడనగ నగిచెలులెల్లన్॥ తే॥ అనిరి చంద్రకులస్థుండు నత్రిగోత్ర । జనితుడాకాశరాజను జనవిభునకు । బుత్రికామణియైపుట్టి భూతలమున । బెరిగి పద్మావతీసంజ్ఞ బరగెననిరి॥ తే॥ నీటుమీరగ దనచిన్ననాటనుండి । యొనర మాతోడ నాటాడుచుండుమాకు । సకలవస్తువు లిప్పించు సఖ్యమొసగ । నెపుడు నీసతికృపను మమ్మేలుచుండు॥ చ॥ అనవిని విష్ణుడిట్లనియె నంబుజలోచనలార మిమ్ము నె । ల్లను గృపనేలుచున్నను విలాసిని సఖ్యముగోరి వచ్చితిన్ । ఘనముగ నన్నుగూడుమని గట్టిగ మీదొరపట్టి కిప్పుడే । మనమలరంగజెప్పు డనుమానముసేయకు డంచు బల్కగన్॥ క॥ వినిపద్మావతి రోషం । బున జెలుల న్బిలిచి కోపమున దిట్టుచునా । వనజాక్షుని గనుగొని యి । ట్లనియె నిషాదేంద్రదూర మరుగుము వేగన్॥ సీ॥ అనిన విష్ణుం డిట్టులనియెనో లలితాంగి నిష్ఠురం బేలనే నీకునాకు । మార్గవంబుగ

మించి మాటలాడుము నేను జెలగికన్యాపేక్ష గలిగి యుటకు । వచ్చితి నను నీవు వరియించుటకు దగు పాత్రుడనేగాని బరుడగాను । బాత్రదానము సేయ ప్రభువున కిహపర సౌఖ్యముల్గలుగు నీజనకుడౌనట । నేను నినుగాంచి నప్పుడే నిన్నునాకు । సమ్మతిగ దాన మీదగు చంద్రవంశ । సంభవుడ నన్యుడనియెడి సంశయంబు । వీడినను గూడుమనగ నవ్వొలది పలికె॥ క॥ నీవునిషాదుడవయ్యును । పావిరి ఘనచంద్రకులము వాడ ననుచునట । గావలసి పలికినావిపు । డావల బొమ్మెదుటనుండ కలిమహాత్మా॥ సీ॥ తగవెఱుంగక తప్పుదారిసుద్దులుసెప్ప కరుగుమాతండ్రి నీ వనినమాట । విన్నను సంకిళ్లు వేయించు గొట్టించు నంతకుమున్నె నీవరుగు మనిన । హరియిట్టులనియె నాయందధర్మంబేమి నే బ్రహ్మచారిని నీవు కన్య । వటుగాన నినువివాహము జేసికొన ధర్మమేకాని యిదియధర్మంబు గాదు । నీవు నాయందు దయనుంచి నిష్ఠురముగ । బలుకకిప్పుడె కన్ను జేపట్టుమనిన । గనుబొమ ల్ముడిబెట్టుచు గన్నులెఱ్ఱ । జేసి యాభామ చక్రి నీక్షించిపలికె॥ క॥ ఓరి నిషాధుడ నీ పీ । క్రూరపు మాటంటి వైన గొట్టింపకపో । నూరక నీ త్రోవన్ జను। మారడి బడనేలయన్న హరియి ట్లనియెన్॥ క॥ చుట్టపు దానవటంచును । గుట్టుగ నేనిన్ను వేడికొని నం దునటన్ । గొట్టింపకు మన్యులచే। గొట్టిన ననునీవె పట్టికొట్టుము తరుణీ॥ సీ॥ అని చక్రి పలుకగా నతివ యిట్లనియె నీవీలీల మోదుగు పూలు వేసి । పలుమాఱు నాకుగోపంబు బుట్టించెద విక జీవితేచ్ఛ లేదేమొ నీకు। ఛీపొమ్మనగ హరి చిఱునవ్వునగుచు నిట్లనె జనించినవారు జచ్చుట నిజము గనుకజంకేమినిన్ గలసినపిమ్మట జగతినుండినమేలే చనినమేలె। రమణినా కందుకై విచారంబుగలదె। వినుముతలచినపనిగ్గాయైన వెచుక నీవు। పట్టికొట్టినది ట్టినభయము లేదు। నీవిపుడు వేగ దయజూడు నీరజాక్షి॥ వ॥ అనినవిని పద్మా వతియిట్లనియె॥ క॥ నాకడనిటు ప్రేలుటనా। కాశనృపాలుండెఱుగ నంతటని న్నీ। లోకములో మననీడిపు। డాకష్టంబేల దూరమరుగుర కుమతీ॥ వ॥ అనినవిని హరి యిట్లనియె॥ సీ॥ పుట్టినవారెల్ల బోవుటనిజమైన నెఱుగుదు నేనునిన్నె ట్టులైన। విడువనుమీతండ్రి విమలధర్మాత్ముండు గానన్ బాధింపడై నగా ని। భయము లేదై నను బాధించు సేనియు నెట్లయిన నతేఁడునిన్నిచ్చినాకు। బెం డ్లిసేయునటంచు బ్రీతితో బలుకనవ్వనిత యిట్లనెకంచి వరదరాజు। వెలయు కావేటిరంగడు వేంకటాద్రి। నాయకుండుండగానీకు నన్ను దాన। మీదుమా తండ్రిని కేలయిట్టి భ్రాంతి। పోనిషాదుడనీ బాల్య బుద్ధివిడిచి॥ వ॥ అనినవినిచ క్రియిట్లనియె॥ క॥ పోపొమ్మని మొగమోటం। బీవట్లనునీకులేక హెచ్చుగ నాపై। గోపము జేసితివిఁకనిను। జేపట్టకవిడిచిపోను శీతాంశుముఖీ॥ క॥ అన

గాపద్మావతియి। ట్లనెదలిదండ్రులను విడిచియకటా నీవి । ట్లనుచురాగ భాజ నుడవై। చననేలనిషాదపోరజాలింబడకన్॥ వ॥ అనినవిని శౌరి యిట్లనియె॥ చ॥ వినుసతి నీవువాకిటు వివేకముసెప్పితి వెంతజెప్పినన్। వనజభవుండు నానుదుట వ్రాసినవ్రాతఫలంబుదప్పునే। నినువరియించిపిమ్మటను నేనెటువో యనగాని క్షేమమే। గనుకనిజంబుగాను నినుగౌగిటఁ జేర్పకపోను మానినీ॥ వ॥ అనిపల్కి యంచునకువచ్చినం జూచి పద్మావతి యాగ్రహించి కన్ను

పద్మావతి హరిమీద ఱాళ్లుఱువ్వించుట.

లెఱ్ఱజేసిధిక్కరించియటుముఖంబై చని చెలులంబిలిచి దుర్మార్గుండై నయీ నిషాదునిమీద ఱాళ్లు విసరి వేయుఁడని సెలవిచ్చె నప్పు డప్పొలతులుపొంగి తెప్పుతెప్పున ఱాళ్లందికొని సూటితప్పనీక తురగారూఢుండైన హరిమీద గుప్పలుకుప్పలుగా శిలావృష్టిగురియించి ఱొప్పుచున్న నప్పద్మాక్షుండు త ప్పపని వచ్చెనని యుఱుకు చున్న నబ్బోటులు వేయుఱాళ్లపోటులు నాట ఘోటకంబు దాటిపోనేరక నేలంబడియె నంత శ్రీకాంతుండు హయంబువి డిచి విభ్రాంతుండై చింతించుచు రివ్వురివ్వునవచ్చు ఱాళ్ల వేటులుతప్పించు కొనుచు దలవిరియబోసికొని దిశలంజూచుచు నిలువనేరక పరుగెత్తుచు ను త్తరాభిముఖుండై వేంకటాచలంబున కెగబ్రాకిపోయి తనకు నివాసంబై న వల్మీకంబులో బ్రవేశించి వకుళమాలికనిర్మించిన విరులపానుపు మీద బ్రళయకాలంబున మహాజలంబుపై వటపత్రంబుమీదబవ్వళించిన పరమ పురుషుని చందంబున శయనించియుండె నంతనిక్కడ వనమధ్యంబునందు న్న చెలులంజూచి పద్మావతి యిట్లనియె॥ సీ॥ చెలులారమాతల్లి చెప్పినమా టనేవినక నేడీవనంబునకువచ్చి । యనుభవించితిగష్టమమ్మమ్మ నేజెల్ల నీవు ప్పవనములకింకరాను। జాలునిచ్చోటను శబరుడాడినమాట లిప్పుడమ్మకు మీరు సెప్పవలదు । చెప్పినమనకెల్ల సిగ్గుపాట్లగునంచు బలికి యందలమె క్కి చెలులతోడ । గుసుమఫలముల బట్టించికొని రయమున । బోయిమేటి మందిరముజేరి పువులుపండ్లు । తల్లికందిచ్చి యంతతామల్లెపూల। పాన్పు పై జాలనలయుచు బవ్వళించె॥ వ॥ అనిచెప్పిన హరిచర్యలువినినవ్వి తదనం తరంబున హరియేమి ప్రయత్నంబు జేసెనని శౌనకాదులడిగిన సూతుండి ట్లనియె॥ చ॥ మునివరులారమీకిపుడు ముచ్చటమీరగ నేనుజెప్పెదన్। వి నుడుపరాత్పరుండు హరివిష్ణుడుమర్త్యునిరీతిగాముకుం। డనదగి మోహతా పము ననారట మొందుచు బవ్వళించియే। మనగముసుంగు వెట్టికొని యా ర్తునికై పడిజంతజేయుచున్। తే॥ వేడినిట్టూర్పువిడుచుచు విమలపాన్పు। పైనబొరలుచు విరహునివగిదినున్న। వకుళమాలిక యచటికివచ్చి హరిని। గాంచియిట్లనిపల్కె సత్కరుణ మెఱయ॥ శా॥ అన్నా వేంకటలెమ్ము లెమ్మిపు

డునీవాకొంటి వాలస్యమే । మద్నంబుగ బరమాన్నభక్ష్యమును నర్పింప
నేదెచ్చితిగ । జెన్నొందగ భుజియించు నీవనగనా శ్రీస్వామి మాట్లాడ
కగ । గన్నీరూరక నించుచుండగ రమాకాంతుగ విలోకించుచుగ ॥ సీ॥ వికల
త్వమును బొందివకుళమాలికెయిట్టు లనియెనాతండ్రినీవార్తి భొందిత కను
లనీరిటునింపగాకారణం బేమి యీరోదనమునకు హేతువేమి । పగలునిద్ర
రవోవదగదనియునునీకు తెలిసియునిపుడునిద్రించు టేమి। విపులధైర్యస్థైర్య
వితరణంబులనిందుబోపిడిదీనతబొందు టేమి। లేచికూర్చుండినాదిక్కుజెన్ను
జూచి । నీమనంబున గలచింత నిశ్చయముగ। జెప్పుమనిబుజ్జగింపగా శ్రీధ
రుండు । మాఱువల్కకబున బెట్టుచూరకుండె॥ వ॥ ఇవ్విధంబునమారుమా
టాడకయున్న హరినిజూచి వకుళమాలికభీతిల్లి మఱియు నిట్లనియె॥ చ॥ అ
డవికి వేటబోయి విపులాద్భుత ఘోరమృగాళినచ్చటగ । బొడగనిభీతినొంది
తివా భూతముసోకెనో లేక తాళ్లపై । వడిచెడజాఱి మ్రొగ్గితివొ వాగులలో బ
డిలేచివచ్చితో । కొడుకనిజంబు జెప్పుమిక గొబ్బున నొక్కచికిత్సచేసెదగ ॥
సీ॥ పడిలేచినదియేని బుద్ధియైనను మేన బొసగదైలము వేసి పిసుకవలయు। జ
ట్రాతిమీద గ్రచ్చఱజాఱి మ్రొగ్గిన బొందుగా వేనీళ్లు పోయవలయు । నది
గాకభూతమెందైన సోకినభూతి తెప్పునబట్టిమంత్రింపవలయు । మృగభీతి
హృదయమం దాగిసోకినబైన నెట్టననడిపీపు దట్టవలయు । నిట్టినాల్గుచికి
త్సలం దేచికిత్స । జేతునది నీవునిజముగా జెప్పుకొన్న । దెలియగానది మన
ములో దిగులుదీరు । నున్నదున్నట్లు చెప్పుమగ గన్నతండ్రి॥ తే॥ అనుచు
నాపాదశీర్ష పర్యంతమప్పు । డొనరనివురుచు జెమటతో నుష్ణమైన ।
దేహమందున్న బలుతాళ్ల దెబ్బ కదుము । లంటిచూచి మహాభీతి నతివ
పలికె॥ సీ॥ ఓతండ్రీ నీమేన నుష్ణపుస్వేదంబు పొంగుచు నీరీతిబుట్టు టేమి।
మృదుశరీరమునందు మెండుగాతాళ్ళ దెబ్బలు నాటియున్న దీపాపమేమి।
ధీరుండ వయ్యును దీనదశను బొంది నీవిట్లుకన్నీరు నించు టేమి । కలిగిన
రీతి నిక్కముగ దెల్పుమటన్న మాటాడవిపుడింత మౌనమేమి । యనుచు
గప్పిన వస్త్రంబున వలదీసి । యొప్పుగాలేవనెత్తి కూర్చుండబెట్టి । వేగ
గదుములదాదోమి వేఱువస్త్ర । మొకటిపైగప్పి చందనంబాడలనలది॥
క॥ చల్లనిజలముల గన్నులు । మెల్లగదానిమిరి నిమిరిమేకొల్పుచుమే ।
ల్కొన్నల్లలు గ్రుచ్చిన మృదుతర । పల్లవముల విసరి విసరి బడలికదీర్చెగ ॥
క॥ హరికిటు బడలిక దీరిన । తఱివకుళాదేవిచాల దయదళుకొత్తగ ।
బరమాన్నము భుజియింపుము । వరసుతయని పిలువశిరము వాంచివలు
కకగ ॥ క॥ పంకజలోచనుడుండగ। నంకటపడివకుళ చాలజాలిని బల్కెగ ।

సంకటపనము జేసెదవిటు । వేంకటనీ మదిని దేమొ వింతజనించెగ ॥ మ॥
వనియా భామిని వెండియుగ బలికెనీ వాకాన యందేడనై । ననుసౌం
దర్యవిలాస విభ్రమకలాన్వై పుణ్యముల్గల్గుకాం । తనుమోహంబునజూచి
వచ్చితివొ చిత్తంబందుదద్రూపమే । ఘనమైనిల్చెనొ నీయురస్థలము
దగ గామాస్త్రము ల్నాటెనో॥ సీ॥ నాతండ్రి నీవుగన్నదికిన్నరాంగ
నో గీర్వాణకాంతయో గిరులయందు । గమనించు చెంచితో గంధర్వ
కాంత యౌవన దేవతయొ లేకవగలగుల్కు । నూర్వశియో మేనకో సర్వ
గుణములం దగినరంభోతిలోత్తమఘృతాచో । పూనియీపది మందిలో
నెవ్వరినిజూచి నీవువచ్చితివయ్య నిక్కముగను । జెప్పుమని పల్కదలవంచి
శ్రీధరుండు । పలుకకూరకకనుల బాష్పంబులొల్క । జేటువడుచున్న
చక్రినీక్షించి వకుళ । మాలికాదేవిభీతిల్లి మరలననియె॥ తే॥ మోహినీ
భూతమేమైన ముందునిలిచి । కనుల బొడకట్టిపోయెనో గహన మందు ।
గామినీభూతమెందైన గదసినిన్ను । బట్టెనో తెల్పు కొడుకనిబద్ధిగాను॥
క॥ అటుగా కుండిననాతో । నిటువలె మాట్లాడకుండ నీవిధమునసం।
కటపడ వెన్నడు దీనికి। గటకటనీ కేచికిత్స గావింతునయా॥ క॥ ఒకమాట
నాకుజెప్పక। వికలాత్ముడ వగుచుఘన వివేకముగాబ। ల్కకనీవుండగనా
మది। గకవిక బొందినది నాకుగతి యేమింకగ॥ సీ॥ మానివై నీవిటు మాట
లాడకయున్న నిక్కడమనకుది క్కెవ్వరింక । నావరాహస్వామి కైననీవృ
త్తాంత మెఱుగజెప్పక దీరదింకమీద । నంతరట్టేలనా కాస్తంబుగానీ మది
నిగలిగినచింత దెలుపుమపుడు । నానావిధంబుల నేనువిచారించి నీచింత
తీర్చెద నిశ్చయముగ । నన్నునఱమఱగా జూడకన్న నీవు । బ్రతికియుం
డిన నేనిందు బ్రతుకగలను । లేకయుండిన దేహంబు నాకువలదు। నేను
నీవున్నచోటనే నిలిచియుందు॥ సీ॥ కన్యకాదీక్ష నిష్కర్షగా బూనినేగురు
నిష్ఠనుండగా బరమగురుడు । పుణ్యాత్మనీవంటి పుత్రరత్నంబును గనకపెం
చగనిచ్చె ననుచునిన్ను । నెఱనమ్మియుండగా నేడునీవిచొప్పట శోకించు
విధమేను జూడలేను । నామీదదయయుంచి నీమదిగలగోర్కె జెప్పుతీర్తు
మాట దప్పననుచు । చేతిలో జెయ్యివెట్టి మచ్చికనుశిరము । నిమిరియాచ
క్రధరుని కన్నీరుదుడిచి । తానుకన్నీరు నింపనత్తరుణిమేను । మదినిభా
వించ కరుణించి మాధవుండు॥ చ॥ కనుగవ మెల్లగా దెఱచి కామవికార
ము మానసంబులో । బెనగొననిట్లనెగ జనని ప్రేమను నీవడుగంగ జెప్పె
దగ । వినుమొక వారణేంద్రమటవిగ బొడసూపగ దానివెంబడిగ । జన
గిరిదూరగా నెదుటబల్లనిపుష్పవనంబుగన్పడెగ ॥ క॥ ఆవనమందొకసుంద
రి। లావణ్య విలాసకలితలక్షణవతియై । భావజుబాణముకైవడి । గావి

ద్యుల్లతికరీతిగన్పడె నెదురఁ॥ సీ॥ ఆకాంతపాదంబు లమలపల్లవములు
జంఘికల్వాణులుల్ సఖియతొడలు। కదలికాస్తంభము ల్కటిసైకతంబు
మధ్యముగగనంబు హస్తములుశోణ। కమలము ల్నాభుగు నాగారుచీమల
బారుకలికికుచములు బంగారుగిండ్లు। గళముశంకంబు చక్కని చెక్కు
లద్దము ల్తేనైనకెమ్మోవి తేనెబావి। దంతములు మొల్లమొగ్గలు తళుకు
చెవులు। శ్రీలునాసి కతిలపుష్ప మాలతాంగి। కనులు బలుగండు మీన
ముల్కన్బొమలు। కళలచేసాగసైన సింగాణివిండ్లు॥ తే॥ చంద్రబిం
బన మానంబునతి ముఖంబు। మెఱపుతుమ్మెద్ద తెక్కలమ్మెలతకురులు।
జననియా కామినీమణిచక్కదనము। జెప్పలేడజుడైననే జెప్పగలనె॥చ॥త
లపునిజంబుగాను వినుదానికి నాకుబ్రియాను బంధమిం। కెలమినిగ్గలేనేని
పతినేలుచునుండెద లేకపోయినఁ। నిలువసహింపదిందు జననీతలగా
యముమాన్పి నట్టిని। న్నిలనడబాసి పోవుటకు హేతువుగల్గు నటంచు
నాత్మలో॥ శా॥ నేచింతించెద నంతసంబొద వనానీరేజ పత్రేక్షణఁ। వే
చేపట్టకతాళ లేనిపుడు నీవేదాని శీఘ్రంబుగా। నాచెంతం గృపమీఱ
జేర్చుమెపుడా నందించుచుఁ దానితో। నీచోటఁ దగనిల్చి యుండె
దమఱిం కేచ్చోటికిఁ బోవకఁ॥ చ॥ అని హరి పల్కగా వకుళ హాటక
చేలుని మోముజూచి యి। ట్లనియె గుమారనీవుగనినట్టి లతాంగికులమ్ము
గోత్రముఁ। వినవలె దల్లిదండ్రుల వివేకము దానివివేక మొప్పగా।
గనవలెబెండ్లి యాడదగుకన్యకయైన వరింపగాదగుఁ॥ గీ॥ దానిపేరేమి
యున్నసుస్థానమేది। చెప్పుమేర్పడ నేబెండ్లిసేతుననుచు। వకుళమాలిక
బల్కనవ్వాసుదేవు। డిట్లులనియె మహామోహమినుమడింప॥ సీ॥ జనని
తత్కులము నిశ్చయముగావిను సుధాకరునికులస్థుడాకాశరాజు। తనకు
సంతతిలేక ఘనపుత్రకామేష్టి దనరగావింప నిద్ధరణినొనర। దున్నింప
నవనిలోదోయజం బుదయించె నాతోజయంబునం గామ్యగాత్రి। గనిపిం
పగాదెచ్చి గగనాధిపుడు పెంచె ధరనుబద్మావతిదానిపేరు। పరగదానికి
నాకు దాంపత్యమజుడు। నిశ్చయముచేసియుండె నానేనుబ్రతుక। గలను
లేకున్ననిచ్చోట పెనువగలనె। వనితవై కుంఠపురిజేర వలయు గాక॥
వ॥ అంబా వినుమక్కన్యకామణి లక్ష్మీసమాన యగుం గావున జన్మాం
తరపుణ్య పరిపాకియయిన పురుషునికే లభించు గాని తక్కినవారికి లభిం
పదు అదియేమా మత్పూర్వపరిపాక కాలంబున నక్కన్యక నీక్షించి
సంభాషింప గలిగె నట్టిసుందరిని జూచి విడిచివచ్చితిని నింక నాకనొండ
కంబు లాశింపందగదిది సత్యంబు పద్మావతి నాయందు విరోధించి
నామీఁద శిలలబురిగొల్పి శిలావృష్టి గురియించె నట్టిరాళ్ళ దెబ్బలకు

నిర్వహింపక కురంగంబుకైవడి యప్పుడు నేను తెప్పున పరువెత్తివచ్చి
యీపర్వతంబుజేరి పునర్జీవితుండనైతి నజుండిట్టి సౌందర్యవతిని బుట్టించి
కట్టడిబుద్ధిచ్చి నాకింతకష్టంబుబెట్టె మత్పాపంబింతకులోచేసెదదనుసారం
బుగా బ్రహ్మమున్నక్కాంతకును నాకప్పుడ ఘటనంబుచేసె గావున
నిప్పుడు నీవు నాకు సహాయంబుజేసి యక్కన్యక నాకులభ్యయగు నుపా
యంబు జేసితివేని మజ్జననీజనక సహోదరాదిధవులును మద్భక్తులైన
ప్రహ్లాద నారదాది పరమ భాగవతోత్తములును నీవ యని నిశ్చయించెద
ననేక గోభూహిరణ్యాది సప్తదానంబులు జేసిన వారి కెంత పుణ్యంబు
గలుగు నంతపుణ్యంబు మాంగల్యధారణంబు జేయించిన వారికి సిద్ధిం
చుం గావున నీవు నాచేత బద్మావతికి మాంగల్య ధారణంబు జేయింపు
మని మఱియు నిట్లనియె॥ గీ॥ తగిన శుభలగ్నమున నాకు దానికీవు। పెం
డ్లిసేయించినప్పటి ప్రీతినాకు। గలుగదే లోకమందైన గనుక వేగ। నా
వివాహము జేయింపు నీవటంచు॥ మ॥ హరి వేడ్కఁ వచియింప నవ్వకుళ
నెయ్యంబొప్పగా బుత్రకా। పరమాశ్చర్యముగా ధరాతలములో బద్మం
బునం దట్టిసుం। దరి పుట్టందగు హేతు వేమిపుడు మోదంబొప్పగా నాకు
నీ। వరలేకఁ దగజెప్పుమన్న విని పద్మాక్షుండు తా నిట్లనెఁ॥ సీ॥ పోలు
పొందిన తల్లి పూర్వకాలంబున ఘనతర త్రేతాయుగంబునందు। దశ
రథేశ్వరునకు దనయుండనై పుట్టి గాధేయుసవనంబు గాచిశివుని। చాపంబు

రామకథ హరివకుళకు జెప్పుట.

ఖండించి జనకాత్మజను బెండ్లియాడి సాకేతాఖ్య మగుపురమును। జేరి
మజ్జనకాజ్ఞ శిరసావహించి సీతను లక్ష్మణుని దోడుకొని వనముల। కరిగి
యుండంగనొక్క మాయామృగంబు। నరుగ జానకి జూచి నెయ్యమున
దాని। దెమ్మనుచు నన్ను లక్ష్మణదేవునంపె। నపుడు రావణుడను దైత్యు
డటకువచ్చి॥ సీ॥ ధరణిజనెత్తి రథంబుపై నిడికొని జనగ రామా యని
జనకపుత్రి। విలపింప నెవరందు విడిపింపలేకున్న నపుడు హావిర్భుకుం డతని
గడకు। జేరి దశగ్రీవ సీతగాదీకాంత మఱియెవ్వరనిన సన్మతిని వినుము।
చెప్పెద రాముడా సీతనునాచెంత జేర్చివిప్రాంగనఁ సీతవలెనె। జేసియుం
దుంచి చనెయె నీస్నేహమేను। గోరిచెప్పితి నిటువంటి గుట్టటంచు। శాంత
ముగ జెప్పి సీతవేషంబు వేద। వతికిగల్పించి తెచ్చి రావణున కిచ్చె॥ క॥
ఆమూఢుం డగు రావణు। డామైథిలి నచట విడిచి యా వేదవతిఁ। గామిం
చితోడుకొని చని। యేమఱక నశోకవనిని హితముగ నుంచెఁ॥ క॥
రామాయని జేరొక్కనుచును। దామైథిలి రీతి నచట దల్లడపడుచుఁ।
నేమము విడువక యుంచుక। యామహాత్ముని చెఱను నిల్చి యడలుచునుం

డేఁ॥ క॥ అనలుఁడు తనపతి చెంగట । నొనరఁగ జనకజను డాఁచియుండఁగ
నేనా । యనిమిష వైరిని దునుముట । కనిమిషపతి సుతుని ద్రుంచి యు
ద్భాప్తుసుతుఁడు॥ సీ॥ చేపట్టి క్షీరాబ్ధి జెచ్చెరబంధించి కదసిరావణకుంభ
కర్ణముఖ్యు । లగు రాక్షసుల ద్రుంచి యందఱుమెచ్చుట కై యందు జెర
నుండినట్టి సతిని । గాంచి నీవగ్నిలోఁ బ్రవేశించి వచ్చినగానినిన్ను జేకొ
ననటంచు। బల్కితి నయ్యింతి పావకముఖమందు సురుచిరభక్తితోఁ జొచ్చి
యుండె । నప్పుడిద్దరు సీతలై యగ్నియందు। నిలిచియుండఁగ జనకజ నేను
బిలిచి । చేడెనీవలెనీచెంత జేరియున్న । కమలలోచన యెవతె నిక్కముగ
దెల్పు॥ సీ॥ అనవిని సీతయిట్లనె దశాస్యుఁడు నన్ను దెచ్చునప్పుడు నేను
దిగులువొంది । వరగనిఁ బేర్కొని మొఱవెట్టగా విని యనలుఁడు తన
చెంత నప్పుడున్న । వేదవతిని దెచ్చి విబుధాహితున కిచ్చి నను దనలోఁ
డాచికొనియె వేద। వతిలంక జేరి రావణునిచే హింసల బడియె నాకొఱకు
సౌభాగ్యవతియు। నిన్నుగోరి తపము నెఱియొనర్చినకన్నె। గనుక నీభావమందు
సత్కరుణనుంచి । ప్రేమమీరఁగనిద్దాని బెండ్లియాడు । మనఁగ నేనందు
కొప్పుకిట్లంటినపుడు॥ గీ॥ పడఁతి విను మేక పత్నీవ్రతుఁడను గనుక । నిపుడు
నే బెండ్లియాడనీ యిందుముఖిని । రఘుణ నొప్పఁగ దేహాంతరమున దీని ।
వేడుకలరఁగ నే బెండ్లి యాడవలెను॥ వ॥ అదెప్పుడన్నను నిరువదెనిమి
దవ ద్వాపరాంతకలియుగమం దనేకభక్తసంరక్షణార్థంబుగా వేంకటా
ద్రియం దవతరింతు నప్పుడీకన్యకను బెండ్లియాడెద నంతపర్యంతంబు
బ్రహ్మలోకంబునం దీకాంత వసియించి యుండవలయు బిమ్మట నేను వెంక
టాద్రియం దుదయించి నప్పుడీభామ భూమియం దుద్భవించు నప్పుడేనుబ
రిగ్రహించెద॥ క॥ అనిపలికితి నీగోప్యం । బనిమిషులకు నీకు దెలియునది
యును గాకఁ । జనకజకును వేదవతికి । ననువొందఁగ దెలియ నీరహ
స్యము జననీ। సీ॥ పరులెందు వినని యీపరమరహస్యంబు నీకు జెప్పితి
నేడు నెనరుమీఱ । మదినుంచు మటుమీఁద మహిమమీఱఁగ నేను వహ్ని
యం దా వేదవతినినిలిపి । ఓరతరకరుణ నాసీతను మెచ్చి చేపట్టి విభీషణు
పట్టముచట । గట్టిసౌమిత్రితోఁ గపులతో సాకేతపట్టణంబును జేరి ప్రజల
నెల్ల । బాలనము జేయుచుండ నక్కాల మట్ల । జరిగె నటమీఁద నేని
ద్వాపరమునందు । మొనసి వసుదేవునకు గృష్ణుఁడవ జనించి । యుంటి
వల్మీకమందీవ నుదయమైతె॥ గీ॥ అనుచు వకుళకు బూర్వవృత్తాంత
మట్లు । శౌరి వినిపింప నయ్యింతి సంతసించి । వేదవతి పూర్వవృత్తాంత
మాదరముగఁ । జెప్పుమన విని పల్కెనా శ్రీధరుండు॥ సీ॥ వినువకుళా దే
వినపూర్వకథ నీకు వినుపింతు నెట్లన్న విప్రకన్య । యుగు వేదవతినను

మగనిగా గామించి తపము జేయఁగజూచి దనుజవిభుఁడు । తాఁ దానిగామిం
పగా దేహమందాశవిడిచి యాలలితాంగి విశ్రవసుని । తనయునిగాంచి
సిద్ధంబుగా హరిచేత నినునేనె చంపింతునని ప్రతిజ్ఞ । బలికియనలంబులోఁ
జొరబడఁగ దాని । బావకుఁడు దాచికొనియుండె పంక్తిముఖుఁడు । సీతఁగొని
పోవు నప్పుడా చెలిని వేగ । సీతకన్నను సుందరస్త్రీని జేసి॥ సీ॥ తా వేగఁగొని
వచ్చి దనుజాధిపతికిచ్చి పొమ్మని మాయగా భూమిసుతను । నాదరంబెసఁగ
స్వాహాదేవికడనుంచె నా వేదవతిలంక కరిగి పంక్తి । వదనుని నా చేతనైపు
గా జంపించి తనపంతమీడేర్చికొనిరయమున । వహ్నియందుండిన వసు
మతీసుతను నాకడ జేర్చి బ్రహ్మలోకమునకరిగి । ఘనతపము జేయుచును
గొంతకాలముండి । యవల బద్మములోఁ జొచ్చి యవనిలోనె । చేరి యా
కాశనృపతికి జిక్కెనాకు। మరులుపుట్టించినను దానుమాఱచెనబల॥ మ॥ అని
యమ్మాధవుఁడా ప్తతఁ తనదువృత్తాంతంబు పద్మావతీ । జననంబుఁ విని
పింప నావకుళ శ్రీస్వామిఁ విలోకించి యి । ట్లనెనో దేవ మహానుభావ
మును నేనజ్ఞానినై మానవుం । డని బాలుండనియుంటి నెమ్మినిను బ్రహ్మాం
బంచు సేవింపకఁ॥ శా॥ నీవే బ్రహ్మనుగన్నతండ్రివి మహా నిర్వాణ
సంధాతనీ। వేవిష్ణుండవు రామచంద్రుఁడవు నీవేకృష్ణదేవుండవీ । వేవేదా
ద్యనుపర్వతోముఖుఁడవీవే కర్తవుఁ భోక్తవీ । వేవిశ్వంబు వరాహదేవుఁడ
వు నీవే శేషశైలాధిపా॥ క॥ తోయజలోచన మదినీ । మాయనుగనలేక
నాకుమారుఁడననుచుఁ । నీయందు బ్రేమనుంచితి। నాయీశుడవనుచు దెలి
యనైతి మహాత్మా॥ సీ॥ అన విని విష్ణుఁడిట్లనియె నిచ్చట నీవె తలఁగాయ
మును మాన్పితల్లి వలెను । బోషింప నీబుణంబును దీర్చుకొట్లకో యని
నేనుజంతలింతు ననుచు వకుళ । మాలికపై విష్ణుమాయ తెప్పున గప్పిపుత్ర
వాత్సల్యసద్బుద్ధినిచ్చి । మరలనిట్లనియె నమ్మా వివాహమున్నాకు జేయ
మీవనుచు మచ్చికలు జేసి । తక్కకిప్పుడ పెండ్లి పెత్తనము జేయ । బోయి
రమ్మనిపలుకనా పొలతిహరిని । గాంచి పుత్రక యిప్పుడా కన్యయున్న। దివ్య
పురమెట్టి దారీతి దెలుపవయ్య॥ తే॥ అనగ హరి యిట్టులనియె నీయద్రిది
గువ । బోసఁగ నమరావతీపురంబోయనంగ । నున్నతంబై ప్రకాశించు
నొక్కనగర । మట్టిపురివిభవము వినుమెట్టిదనిన॥ సీ॥ వేదవేదాంగ ప్రవీ
ణులై వేదాంతవేత్తలై వెలసినవిప్రవరులు । ప్రజలబాహాశౌర్యపటి
మాహతారాతిపంక్తులై మెలగు భూపాలమణులు । మణికాంచనోజ్జ్వల
మందిరాంగణనటద్వనజమందిరులైన వైశ్యఘనులు । ఘనధరాసుర
పాద కంజాతసేవైక శుభధురంధరులైన శూద్రజనులు । గలిగివిలసిల్లు
గోపురకలితలలిత । రత్నకాంతిపరిభ్రాంతి రాజహంస । పథనిరోధకసాల

విభ్రాజమాన । మై ప్రకాశించు నారాయణాఖ్యపురము॥ ఉ॥ అప్పుర
మేలుమేలుగ మహాఘనుడై గగనక్షితీశ్వరుం।డెప్పుడు ధార్మికుండిలనభీష్ట
సుఖప్రదుడంచు సజ్జనుల్ । మెప్పుగనెన్నుచుండగను మీరిన భక్తిని
భుక్తిముక్తులం । దొప్పినవాడటంచు బుధులున్నతి సన్నుతి జేయుచుండ
గా॥ సీ॥ సప్తాంగముల వెలిసవరించియాత్మ యందష్టాంగసరణిపై నాస
జెంచి । బైటిశాత్రవకోటిపటిమంబు నిర్జించి యంతర్విరోధుల నణగ
నొంచి । బాహ్యపుణ్యనదీప్రభావంబునీక్షించి యాంతరనదులపై నాత్మ
నుంచి । వెలుపలిచక్రముల్ వేడ్కతో బాలించి సారిదిలోచక్రముల్ చూ
డనెంచి । దీనజనఘనమానసాధీనవిష్ణు । చరణకంజాతసంజాతసారమదు
క।రాయమానమనస్కుడై రహినిభువిని। నెమ్మదిగనేలు నాకాశనృపవరుం
డు॥ తే॥ తొండమానుండు పరమభక్తుండుముద్దు । తమ్ముడగు పుత్రకుడు
వసుధానుడనెడు । బాలకుడు ధరణిదేవికి భార్యపుత్రి । సరసమానసపద్మ
సంజాతయనుచు॥ చ॥ అగగనక్షితీశ్వరుమహావిభవోన్నతిచక్రిదెల్పగా ।
విని వకుళాఖ్యభామసరవిన్ గిరిడిగ్గుట కెద్దిమార్గమో । వనజదళాక్షుడె
ల్పుమనివైపుగనందడుగంగమాధవుం। డానరగనిట్లనెన్ జననియొప్పగజె
ప్పెదనాలకింపవే॥ వ॥ మాతాయిమ్మార్గంబున బర్వతంబుడిగ్గి యచ్చట
బావనప్రదంబై ప్రవహించుచున్నపుణ్యతీర్థంబునందుగ్రుంకులిడితత్సమీ
పంబున గపిలమునిచేతబూజలందుచున్న శివలింగంబునీక్షించి మ్రొక్కి
శ్రీనివాసునకు శీఘ్రంబుగా వివాహంబు చేయుమని యాశివునిం బ్రార్థిం
చి యవ్వలంబోయి శుకాశ్రమంబుజేరి యిందున్న శుకయోగీంద్రునకు
నమస్కరించి యగస్త్యాశ్రమంబుజేరి యమ్మునికి వందనంబు జేసి యగ
స్త్యనిర్మితంబైన శివాలయంబునకుబోయి శివునకు దండంబుసమర్పించి
యందున్న స్త్రీజనంబు ననుసరించి తన్మార్గంబున నారాయణపురంబుజేరి
తద్రాజపత్నిసమీపంబున కరిగి నాకు బద్మావతి యనుకూల యగునట్లు
మాట్లాడుమనిన విని వకుళమాలిక యిట్లనియె॥ సీ॥ వినుదేవవారునీవృత్తాం
తమడిగిన బొసగనేనేమిసెప్పుదునటంచు। వకుళమాలికబల్క వాను దేవుం
డిట్టులనియె నోయమ్మవారడిగిరేని । వరచంద్రకులులైన వసుదేవదేవకుల్
ధరణిపై నాతల్లిదండ్రులనుము । బలభద్రుడన్న సుభద్రసోదరియను
గోత్రమెన్న వసిష్ఠగోత్రమనుము । సరస నక్షత్రమేమన్న శ్రవణమనుము ।
లలిత యౌవన సౌందర్య కలితుడనుము । మానఘనుడను భవవిహీనుం
డననుము । భువిని బద్మావతికి దగుపురుషుడనుము! వ॥ అని చెప్పి పోయి

వకుళ నారాయణపురంబున కరుగుట.

రమ్మనె నప్పుడు దేవమాయానిర్మితతురంగం బాహరిసన్నిధిం జేర నంత

వకుళమాలిక సంతసించి హరియాజ్ఞాధారిణియై తత్తురంగారోహణంబు
జేసి గిరిడిగ్గి శ్రీనివాసు డాజ్ఞాపించినప్రకారంబుగా నందున్న పుణ్యతీర్థం
బున గ్రుంకి కపిలేశ్వరు బ్రార్థించి మ్రొక్కిపోయి శుకునకు నగస్త్యునకు
మ్రొక్కి యగస్త్యనిర్మితశివాలయంబుచేరి శివునకుమ్రొక్కి కూర్చుండి
యుండి తద్దేవాలయంబులో నిలిచియున్న కన్యకాజనంబులం దొక్క
కన్యకం బిలిచి యిట్లనియె॥ క॥ చెలినీవెవ్వరిదానవు । చెలువొప్పగ జెప్పు
మనిన జింతించుచునా । మెలతుకదాపకయపుడా । కలకంఠినిజూచి మెల్ల
గానిట్లనియెన్॥ సీ॥ ఆకాశరాజుగన్నట్టి పద్మావతి చెలికత్తెననగ మచ్చికను
వకుళ । మాలికదాని గ్రమ్మఱజూచి నీమోము చిన్నబోయినదేమి సెప్పు
మనగ । నాభామవలికెనిట్లమ్మనీతోనెట్లు సెప్పుదుననగ నా చెలినిజూచి ।
వకుళయిట్లనియె దాపక నీమదినిగల్గు చింతమెల్లగ నాకు జెప్పుమనగ ।
నదియు మెల్లనవల్కెనోయమ్మ నిన్న । వనవిహారంబు గావింప వాంఛ
నొంది । మనుజపతి సుతమమ్ము దోడ్కొని వనమున । కరుదుగావచ్చె
నందు మేమందఱమును॥ సీ॥ ఆట్లాడుచుండగా నంతలో నటకొక్క శబ
రుండువచ్చె నాశ్చర్యముగను । వాడెట్టివాడన్న వనదాభవర్ణుండు లలిత
సద్భూషణా లంకృతుండు । నాజానుబాహుండు నబ్జపత్రాక్షుండు
పర్వేందువదనుండు భాసురుండు । గంభీరవక్షుండు ఘనకంబుకంఠుండు
మహనీయమన్మథమన్మథుండు । ఘనతరంబైన వరఘోటకంబుమీద ।
నెక్కిశరచాపధరుడై యహీనశౌర్య।కలితుడై వచ్చి మారాజకన్యచెంత ।
జేరి యేమేమొమాటలు చెప్పుచుండె॥ వ॥ అప్పుడాశబరునిమీద నక్కన్య
కామణి కోపించి శిలలబువ్వింప నతండెక్కిన తురంగంబు నేలం బడియె
నతం డుత్తరాభిముఖుండై చనియె నంత బద్మావతి నిజమందిరంబు జేరె
నక్కిరాతవిభుని దృష్టి దాకెంగాబోలు నక్కన్యకామణికి మహాతాప
జ్వరంబువచ్చె నందున బద్మావతిమాట్లాడక తపించుచున్నం జూచి తండ్రి
యైన గగనాధిపుండును దల్లియైన ధరణీదేవియును సుతను దొడలపై నిడు
కొని బహుప్రకారంబుల ఖేదపడుచు దజ్జ్వరతాపనివారణంబు జేయుటకై
బృహస్పతిని రావింపగా నమ్మహాత్ముడు వచ్చినంజూచి లేచి యర్ఘ్యపాద్యాది
విధులం బూజించి కనకాసనాసీనుం జేసి యాబృహస్పతి కా పద్మావతిం
జూపి కన్నీరునించుచు నానృపాలుం డిట్లనియె॥ సీ॥ దేశికపద్మావతికి మహా
తాపజ్వరంబురాగా బిడ్డరాత్రినిదుర । శోక తాపంబుచే బొరలుచునుండె
మీరిదిమాన్ప నౌషధంబీయవలయు । ననవిని గురుడిట్లు లనెనోనృపాల
యీబాలామణికి ప్రాణభయము లేదు । చింతింపవలదు చెచ్చెరరుద్రునికి
నభిషేకంబు విప్రులచేత నిపుడె । నీవుచేయింపుమనిపల్క భూవిభుండు ।

బ్రాహ్మణుల నిచ్చటికిఁబంపి ఫలసుమములు। మొదలుగాఁగలవస్తువు ల్వాదిత ముగను। మొనసి మాచేతనంపించె ముదితనీవు॥ క॥ ఎక్కడనుండీప్రొద్దున। నిక్కడికేవనినిమిత్తమే తెంచితివా। నిక్కము నుఁ జెప్పుమన విని। మక్కువతో నిట్లువకుళమాలికవల్కెన్॥ సీ॥ వినుమోలతాంగినే వేంకటేశ్వరు దాసి నొకపనిగల్లగా నుదయమందె। పైనమైవచ్చితి బట్టణంబికఁ జేరి యంతఃపురంబున కరిగియచట। నాధరణీదేవికా ప్తవాక్యము జెప్పవచ్చితి ననగ నవ్వనితపలికె। నభవునకభిషేక మగునంత కిచ్చోట నిలిచియుండుదు వేని నేనునిన్ను। దోడుకొనిపోదు నన వానితోడుకొంటు। వకుళ యచ్చటనుండె నవ్వేలఫణీంద్ర। శైలపతియప్పడతిమీఁది బాళిచేత। దీను డయ్యును మదినిఁజింతించుచుండె॥ వ॥ అనిచెప్పిన సూతుంజూచి శౌనకాదులు మఱియు నిట్లనిరి॥ క॥ సోమదివాకరలోచన। దామోదర శంఖచక్రధరభవహరను। ధాత్రామోద్ధర సద్గుణవర। శ్రీమద్వేంకటగిరీంద్ర జితదనుజేంద్రా॥ మాలిని॥ సురుచిరగుణధామా శుభ్రసత్కీర్తికామా। మురదనుజవిరామా మోక్షకల్యాణసీమా। గురుతరశుభనామా ఘోరదేవారిభీమా। ద్విరదకుముదసోమా దేవతాసార్వభౌమా॥

గద్య॥ ఇది శ్రీతరిగొండలక్ష్మీనృసింహ కరుణాకటాక్షకలిత కవితావిలాస వసిష్ఠ గోత్రపవిత్ర కృష్ణయామాత్యతనూభవ వేంగమాంబా ప్రణీతంబైన శ్రీవేంకటాచలమాహాత్మ్యంబను భవిష్యోత్తరపురాణంబునం దిష్టదేవతాప్రార్థనంబును, శౌనకాదుల ప్రశ్నయు, జనకశతానంద సంభాషణంబును, శేషమారుత సంవాదంబును, శేషాద్రిప్రమాణభావంబును, మాధవాఖ్యవిప్రునికథయును, వేంకటేశ్వరుండు క్రమ్మఱ వైకుంఠంబు జేరుటయు, జేరిన చందంబు నారదుండజునకు జెప్పుటయు, నారదుండు త్రిమూర్తిపరీక్ష జేయించుటయు, భృగుండు త్రిమూర్తి పరీక్షజేయుచుండుటయు, హరితోలక్ష్మి ప్రేమకలహంబు జేసి కొల్లాపురంబు చేరుటయు, హరివైకుంఠంబు విడిచిక్రమ్మఱ శేషాద్రియందు వల్మీకంబులో జేరియుండుటయు, బ్రహ్మరుద్రులు ధేనువత్సకంబులై వచ్చి వల్మీకగర్భమందున్నహరిని దృష్టిబొందింపుచుండుటయు, చోళరాజుఅంగనగోపకుని దండించుటయు, హరిశిరంబున గోపకుండు గొడ్డంటనేయుటయు, చోళరాజునకు జక్రి శాపంబిచ్చి పంపించుటయు, గీష్పతి హరి కౌషధంబు జెప్పుటయు, శౌనకాదుల పశ్చాత్తాపంబును, వల్మీకతింత్రిణీవృక్ష పర్వత ప్రభావంబులును, వరాహ శ్రీనివాస సంవాదంబును, కిటి హరికి స్థలంబిచ్చుటయు, వకుళమాలికా వృత్తాంతంబును, నాకాశరాజు వృత్తాంతంబును, బద్మావతి భూమియం దుదయించుటయు, వసంతఋతువర్ణనంబును, పద్మావతి

వనవిహారంబును, పద్మావతితో నారదుండు భాషించి పోవుటయు, శ్రీనివాసుండు వేటలాడుటయు గిరిడిగి హరికరినీక్షించుటయు, వనమధ్యంబున బద్మావతినిజూచి హరివర్ణించుటయు బద్మావతిచెలులతో హరి తన వృత్తాంతంబు జెప్పుటయు, హరిపద్మావతితో శృంగారోక్తులుగా సంభాషించుటయు, పద్మావతికలహించి చెలులచేత హరిమీఁద ఱాళ్లురువ్వించుటయు, జక్రిపరువువాఱి శేషాద్రి జేరి వల్మీకంబులో జొచ్చుటయు, బద్మావతినిజగృహంబునకరుగుటయు, హరి విరహతాపంబు నొందుటయు, వకుళతో హరి విచారంబు సెప్పుటయు, రామకథ హరివకుళకు జెప్పుటయు, వేదవతీవృత్తాంతంబు వకుళకు స్వామి వినిపించుటయు, నారాయణపురవర్ణనంబును, వకుళనారాయణపురంబునకు బోవుటయు, వకుళపద్మావతిచెలితో సంభాషించుటయు నను కథలం గల చతుర్థాశ్వాసము - సంపూర్ణము.

శ్రీవేంకటాచలమాహాత్మ్యము - పంచమాశ్వాసము.

విశ్వాతీత గుణాకర। విశ్వోద్ధర విష్ణుదేవ వేదవిహారా। విశ్వేశ్వర సురపూజిత। శాశ్వతతరిగొండనృహరి జనహితకారీ॥ ఆ॥ సూతవకుళ దంద శూకాద్రిదిగిపోయి। నపుడు విష్ణుదేవు డద్రిమీఁద। నుండియేప్రయత్నమొనర జేయుచునుండె। చెప్పుమనగసూతు డప్పుడనియె॥ తే॥ వినుడు మునులార హరిచేయువింతలన్ని। చెప్పెదనుమీకదెట్లన్న శ్రీధరుండు। వేంకటాచలమందుండి వేడ్కగాను। దానుతనమదిలో నిట్లుదలచెనపుడు॥ సీ॥ వకుళనునేనా వివాహప్రయత్నంబు జేయనంపితివారి జేరియచట। నెళవుగామాట్లాడ నేర్చునో నేరదో పురుషులవచులౌను బాలతిచేత। బడుచుగల్గినవారు పట్టుగానామూల మెఱుగరుగనుక నాకియ్యమనుచు। బొమ్మన్నసటుమీఁద బోగూడదచటికి మొదటిసంధానమే కుదురవలయు। నను చుయోచించి సర్వజ్ఞుడయ్యునరుని। కరణిచింతించియవల శీఘ్రముగలేచి। యప్పడతిజూడఁగోరి మోహంబుచేత। దాళజాలకయొకవిచిత్రంబుజేసె॥ ఉ॥ అవ్విధమెట్టులన్న వినుడబ్జదళాక్షుఁడు జీర్ణవస్త్రముల్। నివ్వటిలంగగట్టికొని నేరుపుగానొకపాత్రకుప్పసం। బవ్వలనొప్పగాదొడిగి యవ్విధంబు సనొంగిలేచుచున్। నవ్వుచుగొండడిగ్గి తననాగముల్లోకుల కెల్ల చూపుచున్॥ సీ॥ దంతంపుసొమ్ములు తగుబండిగురిగింజ దండతోప్పగ మెడనిండ మెఱయ। నీరజోద్భవునేడు నెలలబాలునిజేసి యాదరించుచు బ్రక్కనంటిగట్టి। సంకుటుంగరములు సొంకంబుగాబెట్టి దగచేతనొక్క బెత్తంబునట్టి। మునికొనినవధాన్యములునించియొకబుట్ట శిరమునందిడికొని శీఘ్రముగను। బోయినారాయణాఖ్య సత్పురముజేరి। చెలగియాయూరి యమ్మలక్కలను జూచి। యెఱుకయెఱుకోయనుచు నెలుగెత్తిపలుక। వినిపురస్త్రీలుదాని

బల్వింతగాను॥ తే॥ మురిపమున జూచిపలకిరో ముసలిదాన । గద్దెజెప్పుము
మాకు నిక్కముగననుచు। బలుకగానంతలో రాచచెలులువచ్చి। యెఱుక
తనుజూచి వేడ్కగానిట్టులనిరి॥ క॥ దిట్టముగా నోయెఱుకత । నెట్టనమా
కోర్కె జెప్పనేర్చితివైనన్ । బట్టుపటావళులిచ్చెద । మెట్టిది నీ యెఱుక
జెప్పు మెఱిగెదమనగన్॥ క॥ యెఱుకతయిట్లనియెనునా । యెఱుకయజీవ
నము జనుల కెల్లనెపుడునా । యెఱుకయ శుభదముశాశ్వత । మెఱుకయ
సకలప్రపంచ మెఱుకే నేనున్॥ సీ॥ విమదునాయెఱుకెట్టి దనియంటి రేని
యీ పంచభూతములఁ బుట్టించు నెఱుక । సరసజాగ్రత్తకు స్వప్నంబునకు
దుద మొదలు తానై మూట గుదురు నెఱుక । దండిగా బ్రహ్మాండభాండతండ
ములందు నిండికుండలినంటి యుండు నెఱుక। మొనసియాపోజ్యోతి నెనసి
తాదనలోనె నిలిచియానందించి వెలుగు నెఱుక। యిట్టియెఱుకెవ్వ రెఱుగ
రాయెఱుకనిజము । యెఱుక నేర్చినవారి కాయెఱుక నేను। జెప్పెదనుకాన
మీకు నేజెప్పెదనిన । జెలులువిని ధరణీదేవిచెంతకరిగి॥ తే॥ పలికిరిట్లని
తల్లియీపట్టణమున కొనర నెఱుకలసానివచ్చినదిదాని । నిటకురప్పించి
సుతకష్టమేవిధమున । దీరునో తద్రహస్యంబు తెలియనడుగు॥ మ॥ అని
యాకాంతలువల్క రాజసతి నెయ్యంబొప్పగా దానిదో। డ్కొనిరాబొం
డని పల్కగానరిగి యాకొమ్మన్ విలోకించిర। మ్మనుచున్ గొప్పగ నెంచి
వారుపరమాహ్లాదంబుతో నందుబి । ల్చినవేరాకయ బిడ్డడేడ్చె ననుచున్
జేదట్టిలాలించుచున్॥ ఉ॥ ఆకురవంజియిట్లనియె నాదకురమ్మని పిల్వవచ్చి
నా। రాకొనినాదుబిడ్డడిపు డమ్మలనక్కల నేడసైననే । జోకగజేరివార
లకు సోదె నిజంబుగ జెప్పకుండినన్ । నాకడుపెట్ల నిండునని నవ్వుచు
బల్కుచు మూల్గియిట్లనున్॥ సీ॥ భాగ్యవంతులు వారు బలుపేదరాలనే
నటుగాన నెటువత్తు నటకు నిపుడు। నాబొక్కి నోరును నరసిన వెండ్రుకల్
గొప్పకడుపు పెద్దదొప్పచెవులు । గూనివీపునుబండి గురిగింజదండలు
దంతంపుసొమ్ములు వింతగాను । గనుగొని మణుల బంగారుసొమ్ములు పెట్టి
యున్నవారందు నవ్వుదురు గనుక । నాకుసిగ్గగు నారాచనగరికేను ।
వచ్చుటకు గార్యమేమిరావలెనెపేద । తెఱవలైనట్టివారికే నెఱుకజెప్పి।
పొట్టసాకుచునుండెద భూమిమీద॥ తే॥ అనిన వారిట్టులనిరి మాయమ్మ
కెఱుక । నిజముగా నీవుచెప్పిన నీకురత్న। భూషణములిచ్చి బంగారు పుట్ట
మిచ్చి । పొమ్మనును నీక విప్పింప బూటమేము॥ మ॥ అనివారాసతి కాన్త
లై పలికి నెయ్యంబొప్పగా దానదో । డ్కొని యంతఃపురమందు జేర్చి
రచటన్ కూర్మిన్ ధరాకాంత దా । నని బంగారపుపీటపై నునిచి మన్నిం
పంగ నీక్షించియు । ట్లనె నా సోదెలసాని నవ్వుచు మహాహ్లాదంబు దీపింప

గన్॥ తే॥ వనిత నీవుభాగ్యవతివి నేబలుపేద । దానగావ నాకు దనయు
నకును । బాలుబువ్వ పెట్టి మేలైనవిడెముచే । తిచ్చియడుగు మెఱుక మె
చ్చుగాను॥ క॥ అప్పుడు క్షీరాన్నంబును । తెప్పునబిడ్డనికుదాను దినిలేచి
ముఖం । బొప్పగ ధరణీదేవిని । గప్పురవిడె మిమ్మటంచు గ్రక్కున నడి
గెన్॥ సీ॥ ఆయెఱుకలసాని కాధరణీదేవి విడెమిచ్చి పలికెనో వెలదిమీది ।
దేదేశమిలను మీయిండ్లెడనుండు మీ యూరుపేరేమి మాయూరికేల।
వచ్చితివనగ నవ్వనితను జూచి సోదెలసానినవ్వుచు బలికెనిట్లు । తరళాక్షి
మావంటి యెఱుకవారలకిండ్లు వాకిళ్లుగలవె యీవసుధమీద । గుడిసె
లాడాడగావించి కొన్నిదినము। లుండిపోయెడివారల కూరుదేశ। మేలమీ
యూరిదయితల కెఱుకచెప్ప । వలసివచ్చితినిచటికో వారిజాక్షి॥ సీ॥ ఎఱుక
వారలకెల్ల గుఱికట్టుగానిల్వ నొక్కచోటున్నది నిక్కముగను । నదియేడ
నన్ననాల్గారును బదియును బంద్రెండు పదారును రెండునైన । శృంగపఙ్క్తుల
చేత నింగి కెగురుచునుండు నాలుకొండలకు మీదైనకొండ। వేయుశృంగ
ములొప్పు వీక్షింపదగుకొండ మూడేరులనుగూడి మొనయుకొండ ।
నాల్గుస్రోవలకును నట్టనడిమికొండ । పాము తనలోననుండగా బ్రబలు
కొండ । కదుపలిని దనలోనిల్పి మెఱయుకొండ। తొంటిమాపెద్దలున్నట్టి
దొడ్డకొండ॥ క॥ ఆకొండమీదనిక్కము । మాకాపురమెపుడు సెలగ
మఱిజీవికకై । లోకుల కెఱుకలుసెప్పుచు । జోకగ బ్రతుకుదుమునీవు
సోదెలడుగుమీ॥ క॥ చెప్పెదము తెందుము త్తెము । లిప్పుడు దెప్పించు
మనుచు నెఱుకతతనతో । నొప్పగ బల్కగనాసతి । యప్పుడు ముత్య
ముల దెచ్చి యచ్చటనుంచెన్॥ తే॥ పసిడిచేటలోని పండ్లుమాణిక్యములా ।
గద్దెపాలతియూచికరముసాచి । ముత్యములనుబిసికి మూడురాసులుచేసి ।
మధ్యరాసియందు మదినినిల్పి॥ వ॥ అప్పుడు ముమ్మాఱు చెయ్యెత్తి
మ్రొక్కి మనంబున గంగాది పుణ్యతీర్థంబులను గాశీగయాప్రయాగ
ప్రముఖ పుణ్యక్షేత్రంబులను హరిహరబ్రహ్మాదిదేవతలను బరాశక్తి
ప్రముఖాద్యనేకశక్తులను దలంచి నిలిచి మ్రొక్కి మఱియు నిట్లనియె॥
క॥ వినుధరణీసతి యిచటికి । నెనువుగ దేవళ్లువచ్చి నిలచిరి నీవిం। కను
దక్షిణతాంబూలంబు నొసంగుము మొక్కగ గద్దె బుట్టకు తరుణీ॥ వ॥ అనిన
విని దక్షిణతాంబూలంబు పెట్టి గద్దెబుట్టకు మ్రొక్కి యెఱుకలసానితో
ధరణీదేవి యిట్లనియె॥ తే॥ కొమ్మ నామదిలో నేను గోరినట్టి । కోర్కె
నిజముగ జెప్పు నీకొడుకునకిట । వందలిచ్చెదనీకు దివ్యాంబరంబు ।
లిచ్చెదను దబ్బుకాదట్టో యెఱుకలమ్మ॥ క॥ అని పలికిన ధరణీసగనుఁ గొని
యెఱుకత యిట్టులనియె కొదువతా మదిలో । నవమానింపకుమిప్పుడు ।

ఘనముగ నీకోర్కె జెప్ప గలసేసుమిన్నా॥ వ॥ అని పలికి తన కెదురుగా
ధరణీదేవిని బసిడి గద్దెమీద గూర్చుండు మని తనచేతి ఛత్రంబు గొన
నయ్యింతిచేతికిచ్చి విఘ్నేశ్వరా వీరభద్రా మళయాళభగవతీ మధుర
మీనాక్షీ యామ్నాయాక్షీ కామాక్షీ కనకదుర్గాంబ చాడాంబ
జ్ఞానాంబ కొల్లాపురిలక్ష్మీ మీరందరువచ్చి వాక్కియ్యరే వాక్కియ్యరే
యని ప్రార్థించి మఱియు నిట్లనియె॥ క॥ దిక్కులుచూడక సతినా। దిక్కు
నీవిపుడుచూడు దేవరతోడే। నిక్కము జెప్పెదనీకని।మక్కువ నాయొఱుక
లమ్మ మఱి యిట్లనియెన్॥ వ॥ అవ్వోయవ్వ నీతలంచిన తలంపు మే
లౌతుందట దేవుళ్లు బలుకుతుండారు తలంచినతలం పేమంటావా చెప్పౌతా
వింటావంటమ్మ బిడ్డంటే కడుపునూపుదు తోడబుట్టంటె భుజంబు నూ
పుదు అట్ల తోడబుట్టు కడుగలేదు ఇట్లా బిడ్డ కడుగు తుండా నెదుండి
ఆబిడ్డ ఆడబిడ్డో మొగబిడ్డో అంట అడుతుండావె కొడకా యిది ఆడ
బిడ్డంటే చెవినూపుదు మొగబిడ్డంటె గడ్డంబు నూపుదు ఇదిగో అట్ల
మొగబిడ్డ కడుగలేదు యిట్లా ఆడబిడ్డ కడుగుతుండావె దుండమ్మా
అవ్వోయవ్వ యిప్పుడు నీ ఆడబిడ్డకొక్క చింతపుట్టి వుండాది ఆచింత
యేమంటే చెప్పే వినవే దుండి నిన్నటిదినం నీబిడ్డ పుష్పవనంబులో
నొక్క తురగారూఢుండైన నల్లనయ్యనుజూచి మోహించి యుండాదే
దుండి ఆ నల్లనయ్య యెక్కడ వుండాడు యేవూర వుండాడంటడుగవే
కొడకా యిదిగో యీమూల వుండాడంటె తెలియలేదంటె కొడకా
తెలియలేదంటే దుండి యిదిగో యిక్కడికి వాయవ్యభాగమందు పడగ
లతో మెఱయుచున్న బంగారు కొండమీదనే వుండాడే యవ్వ వా
డెవడంటె బొల్లినామంబులు పట్టుకొని బొల్లిపిట్టమీద నెక్కి కొల్ల
కాడై యెల్లదిక్కులు దిరిగే నల్లనయ్యె తల్లివాడు నిబద్ధిగాను శ్రీమన్నా
రాయణుండే వాడు నరుండుకాడె వోయమ్మ వాడు నీబిడ్డను పెండ్లియా
డవలెనంట వుండాడు నీబిడ్డయును వాని పెండ్లియాడవలెనంట వుండాది
కాగా వానికి దీనినిచ్చి పెండ్లి చేసితే నీబిడ్డ సుఖముగా వుంటుండాది
లేకుంటె దానికి బలుకష్టము వస్తుండాదని చెప్పిన విని ధరణీదేవి యెఱు
కతను జూచి యిట్లనియె॥ క॥ ఓయెఱుకత నీమాటలు। మాయగ దోచె
నది మనుజమానినులమనా। రాయుడు పెండ్లియాడిన। దీయిలలో
గలదె చూడ నచ్చటనైనన్॥ సీ॥ అనివింతగానవ్వ యానతిబల్కగా విని
యెఱుకలసాని వేడ్కననియె। నాస్వామిమదకరి నదలించితరుముదు వచ్చి
నీసుతయున్న వనముజేరి। కనకులగోత్రము ల్లడకొర్కె నీముద్దు చిన్నారి
బిడతకు జెప్పినాను। నీమాతు రది విని నిష్ఠురోక్తులంబల్కి యత డెక్కి

వచ్చిన హయముమీద। తాళ్లరువ్వింపనేల గుజ్జింబుపడియె। నతడు
మన్నింరచియా వేంకటాద్రిజేర।ముగ్ధకటుమీద ఘనకాకు మూర్ఛదా
క। విరహతాపజ్వరంబుచే వేగసాగ॥ తే॥ ఆజ్వరము మాన్ప వేఱొకే
దౌషధంబు। కమలనయనుమనుని మోము మీకన్య కిచట। జూపు దేవు
జూపినపుడె మీసుతకు వచ్చి। నట్టి తాపజ్వరంబు చల్లాఱిపోవు॥ తే॥ అ
నుచు బల్కిన కొఱవంజి నతివజూచి। కమలలోచను డేడ మాకన్య యేడ।
నతనిమాచుటయెడ మోహజ్వరంబు।పోవుటెడ నిదేమొ నీబూటకములు॥
వ॥ అన విని దప్పదు నామాట దప్ప దవ్వోయవ్వ॥

సీ॥ ఇక గొంతదడవున కిచటికి పెండ్లిపెత్తనము జేయుటకు మో
దంబుమీఱ। నా వేంకటేశ్వరు డంపగా నొక్క కన్యకవచ్చునప్పుడు నాని
జంబు। తెలియునీకిపుడెంత తెలియజెప్పినగాని తెలియలేదో ధరాదేవి
నీకు। తెలిసినప్పటికి నన్ బిలిపించిబహుమాన మిప్పించుమిప్పుడే మియ్య
వలదు। నాకిపుడు నీవు సెలవిమ్ము నీకొమార్తె। పెండ్లి కిచటికి వత్తునా
బిడ్డతోడ। మగువ నే నీకుజెప్పిన మాటనిజము। దబ్బరానేను నీముద్దు
తనయనడుగు॥ వ॥ అవ్వోయవ్వ కడుపుమాటికొఱకు దబ్బరాడితి నని
సంశయించినా విది కల్లగాదు తరకటబరకటముగాదు తబ్బిబ్బుగాదు తసు
కుగాదు బుసుకుగాదు టాటోటుగాదు ఆడంబరముగాదు నామాట నా
గద్దె బుట్టతోడ నాబుడుతనితోడ నిజమా నిదియని నమ్మజెప్పి దిగ్గున
లేచిపోయె పరమపురుషుండైన శ్రీనివాసుండు నిజరూపంబున వేంక
టాద్రిజేర నరిత ధరణీదేవి యాశ్చర్యంబు నొందుచు బద్మావతిచెంత జేరి
యిట్లనియె॥ ఉ॥ అమ్మ యిదేమి పద్మ యిపుడారట మొందుచు బవ్వళించి
బల్। సొమ్మసిలింతప్రొద్దునకు జోకగ లేవవు నిన్నుజూచి నే। నమ్మదిన
ట్టులుండు నిక నీమదిలోపల గల్గుచింత ని। క్కమ్ముగ దెల్పు నీకలికి కన్నుల
నీరిటు నుండనేటికిన్॥ క॥ నేవలదన్నను నిలువక। నావనమున కరిగి నిన్న
యాట్లాడగనిక। భావించుచు గనిరెవ్వరు। నీవెవరిని గంటి వదట నీరజ
నేత్రా॥ తే॥ నేను తల్లినిబిడ్డవు నీవు నాకు। గాన నఱమఱ వల దందు
గలిగినట్టి। వింతదాపక నికజెప్పు వెఱువనేల। ననిన గన్యక మాటాడ
కడలుచుండె॥ వ॥ ఆ కన్యక యివ్విధమున। శోకింపగ జూచి ధరణి చోద్య
పడుచునీ। కికరణిగ నతిదుఃఖము। రాకకు గతమేమిదెల్పు రా కేందుము
ఖి॥ తే॥ అమ్మ నిజముగ ధరమీద నాపుత్రిక। నాకెవరులేరు నాకన్న
నీకు లేరు। నన్ను నఱమఱజూడక యున్నమాట। దాపకను జెప్పు నాకు
మాతంద్రితోడ॥ చ॥ అనియిటు లానబెట్టి సుతనవ్వుడు మెల్లగ లేవనెత్తి
తా। ననుపమమైన ప్రేమను నిజాంకతలంబున నుంచి శీఘ్రము। నేన

రుస చేతదువ్వుచును నేర్పుగ లాలన మెంత జేసిరో । దనతలవంచి పల్కి
నిసుతన్ ధరణీసతి జూచి క్రమ్మఱన్ ॥ ఆ॥ పట్టి నీవు సేయు పాపంబుగాదిది।
పరగ నేను జేయు పాపమింత । జేయుచున్న దేమి సేయుదు ననుచుగ। న్నీరు
తానునింపు చూరకుండె॥ సీ॥ ఆరీతి తనకొంత కార్తిబొందినతల్లి నావశం
తుక చూచి తావమొంది । కనుల బాష్పములొల్క గానిట్టు లనియె నో
యమ్మపుష్పవనంబునందు నేను । సఖులతో నాట్లాడుసమయమ్మందచటికి
దివ్యపూరుషు డొక్క తేజిమీద । దగనెక్కి వచ్చిన న్నగదిగ చూడ
గా నేనుగోపించి మన్నింపకతని । ఱాళ్లరువ్వింప నేల గుఱ్ఱంబు పడియె।
నత డచట జేరినాడో నే నది యెఱుంగ । నతనిసుందర మైన దేహంబు
కనుల । గట్టినట్లిప్పు డున్నదే కన్నతల్లి॥ క॥ అని పద్మావతి పలుకగ । విని
ధరణీదేవి సుతను వీక్షించి మనంబున మోదము ఖేదము బెన । గొన
లజ్జించియును ముద్దు కూతురి కనియెన్॥ సీ॥ నాతల్లి యీచిన్న నాడు నీ
కిటువంటి బుద్ధియేల జనించె బువ్వుబోడి । వనమున కేగి యా వనపురుషుని
జూచి వలచెనందురు నిన్ను వనజపాణి । పుట్టిపుట్టక తొల్లి పురుషస్వరూ
పంబు నీకెట్లదెలిసెనే నీలవేణి । వానికులంబేమొ వానిపై నీకింత మరులేల
గలిగెనే మధురవాణి । కటకటా మానధనుడుని గన్నతండ్రి । నీమనో
వ్యథ నిజముగా నేడువినిన। జింతచే దలయెత్తలే కెంతమదిని । గుందునో
దీని కెటుసేతు గుందరదన॥ క॥ వనమున సుందరపురుషుని । గనుగొని
మదిలో వరించె గగనాధిపు బి । డ్డని లోకులు నిందించిన । వినవలసితి
మేమిసేతు విధియిటుచేసెన్॥ క॥ లోకం బంతయు మాయను । మూ
కుడు లే దతని నేల మోహించితివే । మాకును నీకును ధరపై । నేకర
ణిన గీర్తివచ్చు నిటువలె నైనన్॥ సీ॥ అనియిట్లు పలుకగా నపుడు పద్మా
వతి హరిపూర్వవృత్తాంత మాత్మయందు । దలచి యిట్లనియె నో తల్లి
మీకపకీర్తి వచ్చునె నడుచింత వలదతండు । మనుజమాత్రుడటంచు మది
దలంచినావేమొ మనుజుండుగాడు రమావిభుండు । పురుషోత్తముండు సం
పూర్ణప్రకాశుండు సర్వజ్ఞుడాద్యుండు శాశ్వతుండు। నానాస్వామియం
దునా మానసంబు । కుదిరి నిలిచినదిదినాకు గొదువగాదు । నాకొఱకు
భూమి నపకీర్తిమీకు లేదు । కావలసినట్టి పనియింక గాక పోదు॥ వ॥ జ
ననీ వినుమీమహామహునిన్ దివ్యచక్రంబు కౌరవబలంబుల ద్రుంచి కరి
నగరంబున ధర్మరాజును బట్టభద్రుం జేసి తత్పురసంరక్షణంబు సేయు
చుండు నే మహాత్ముని శంఖారావంబు దైత్యబృందంబునకు భయాస్ప
దంబై దేవతల కానందంబు నిచ్చుచుండునట్టి శంఖచక్రధరుండైన పరమ
పురుషుండు లీలామానుషవిగ్రహుండై నిన్న నవ్వనంబున నాకు ప్రత్య

క్షంబయ్యె నప్పుడు నేనిమ్మర్త్యలోకానుసారంబుగా నద్దేవుని ధిక్క-
రించి ఱాళ్లురువ్వించి తఱిమించితి నయ్యపచారంబేను జేసినందు కమ్మ
హావిష్ణుండు నన్ను రక్షించునో రక్షింపడో యను సంశయంబున భయంబు
నొంది కన్నీరునించుచుండు టేకాని కామవికారవ్యాపారంబెఱుంగ నా శ్రీని
వాసస్వామి దివ్యమంగళవిగ్రహంబు నాకు ప్రత్యక్షంబైన జీవిం
చుచుండెదగాక లేకపోయిన నిమ్మహియందు నిర్వహింపజాల నని పల్కి
బాష్పధారాపరిపూరితాక్షియై పూబాన్పుమీద మరల వ్రాలినం జూచి
ధరణీదేవి యిట్లనియె॥ సీ॥ అమ్మపద్మావతి హరిభక్తి నీచిత్త మందింతగా
నిలిచినందువలన । నీకోర్కి సిద్ధించు శోకింప వలదింక నాచక్రినిను బెండ్లి
యాడుననుచు। దేటగ్గా నాకధర్మదేవత నాకడ నెరుగ జెప్పినమాట లేలతప్పు
దప్పదిప్పుడు నీవు ధైర్యంబుతో నుండుమని చెప్పుచుండగా నంతనటకు ।
గ్రమముగా విప్రముఖ్యు లగస్త్యలింగ । మునకు రుద్రాభిషేక మింపుగ
నొనర్చి । పరగ నాతీర్థమును బూలు పత్రిపండ్లు । కోరి గైకొని రాజూచి
వారితోడ॥ తే॥ చెలులతో ముచ్చటాడుచు స్నేహమొప్ప । వకుళమాలి
క వేడ్కగా వచ్చె నపుడు । ద్విజులు రుద్రాభిషేక సత్తీర్థ మమర। బరగ
బద్మావతీదేవి పై నజల్లి॥ తే॥ పొసగు మంత్రాక్షతంబులు పూలుపండ్లు।
వెలయనా రాజసుతకు దీవించి యొసగి । వీడుకొనిచనిరటుమీద వేగవ
కుళ । మాలికలుజూచి సంతోషమగ్న యగుచు॥ క॥ ధరణీదేవి రయం
బున। బెరిమెను వకుళను సురత్నపీఠముమీదన్ । గరమర్థినునిచి పద
దములు । తూరియుచు దాగడిగి పూజ ముందుగ జేసెన్॥ సీ॥ అటుమీద
భక్తినిట్లనియె మహాదేవి యెందుండివచ్చితి విచటి కిపుడు । పచియింపు
మనగ నవ్వకుళమాలికయిట్టు లనియె నోయమ్మ శేషాద్రినుండి । వచ్చితి
ననగ నెవ్వరిదానవని ధరణీదేవియడుగగా నిరతమేను । ధర వేంకటేశ్వ
రుదాసినై యుందు నాస్వామి పంపించగా వచ్చి యిచట । జేరినానని
వకుళమచ్చికను బలుక । వినిమహీపతి సతి యేమిపనికి నీవు । వచ్చినావని
యడుగగా వకుళ పెండ్లి । పెత్తనముసేయ వచ్చితి ప్రేమమీఱ॥ క॥ అని
పలికిన వకుళను గను। గొని ధరణీదేవి యెవరికొఱ కిప్పుడు పె । త్తనమిచట
జేయవచ్చితి। వనియడుగగ వకుళ యిట్టులనియెను వేడ్కన్॥ సీ॥ వినుధరణీ
దేవి వేంకటేంద్రునకు మీ వరకన్యనడుగనే వచ్చితినిటు। తక్కక మీరి
య్యాతగు నన్న గులగోత్రములు దెల్పు తల్లిదండ్రుల దెల్పు । మనిధరణీ
దేవి యడుగగా వకుళ యిట్లనియె గులంబు శీతాంశుకులము । గోత్ర
ముప్పువసిష్ఠగోత్రంబు దేవకీజనని శూరసుతుండు జనకుడతడు । జెప్పి
ననునవ్వి వకుళ వీక్షించి ధరణి । పలికె నిట్లని సౌందర్యభాగ్యమునగుణ । శీల

ములచేటగా నీవు చెప్పుమనగ । వినిముదంబున వకుళయిట్లనియె మరల॥
సీ॥ పతినీవుమాస్వామి సౌందర్యమడిగిన మహినొప్పు మన్మథమన్మథుం
డె । పట్టుగా నమితసౌభాగ్యంబు నడిగిన జెప్పశక్యంబె లక్ష్మీవిభుండె ।
సుస్థిరంబైనట్టి సుగుణంబులడిగిన గురుతరానంతసద్గుణగణుండె । శీలం
బు నిపుడు మచ్చికను నీవడిగిన వేదోక్తసద్ధర్మవిహారుఁడుండె । కనుక
సౌందర్యమును సుభగత్వగుణము । లమలశీలము నామ్నాయసమితి
దెలిసి । చెప్పనేవందు రేనేమి సెప్పనేర్తు । నమ్మ మీకన్యకామణి
కబ్బెనతఁడు॥ మ॥ అని యాభామిని పల్కఁగా ధరణి నెయ్యంబు బొప్పగా
శ్రీరమా । వనితారత్నము చెంతనుండగను మావానూత్నినిం బెండ్లి
యా । డను విష్ణుండు దలంచెనంట విదియెట్లాసిశ్చయం బంచునా ।
కనుమానంబును దోచెవిన్న మనుజుల్ హాస్యంబుగా నెన్నరే॥ సీ॥ అని
ధరణీదేవి యనుమానముగ బల్క వకుళ యిట్లనియె నవ్వార్థితనయ ।
కొల్లాపురము జేరి యెల్లభక్తులను సంరక్షించుచున్నది వక్షమందు । క
మలయిప్పుడు లేదుగావున మీకన్యనీక్షించి చక్రిమోహించినాడు।మీరు
మీకన్యను నారాయణునకిచ్చి చెలగి వివాహంబు జేయుడనుచు । జెప్పి
కొల్లాపురము సిరి చేరినట్టి । పూర్వవృత్తాంత మతివకు బొసగ జెప్పి ।
వేదవతి పూర్వవృత్తాంత మాదరముగ । బట్టుగా జెప్పి సమ్మతిపఱచి
మరల॥ తే॥ పలికె నిట్లని వకుళ మీపట్టియైన । పద్మపద్మాలయాంశ సం
భవ యటంచు । నబ్జదళలోచనుడు పెండ్లియాడ వలచి । నాడు మది
సంశయింపక నేడుమీరు॥ గీ॥ పెండ్లిముచ్చటగా జేసి వేడ్కఁజూడు। డింత
భాగ్యంబు గలుగునే యెవరికైన । మీరు బహుపుణ్యములు చేసినారు
గనుక । నల్లుడయ్యెను మాధవుం డహహాయనుచు॥ తే॥ తాను సం
తోషమును బొంది ధరణి మదికి । సంతసంబును బుట్టించి సతిభయమున।
నేనువచ్చిన పనినీవు నృపతికిపుడె । మనవి సేయుము లెమ్మపొమ్మనగ న
పుడు॥ మ॥ ధరణీదేవిముదంబుతో నరిగిచింతంబొందుచున్నట్టి భూ।వరునా
నందమునిండజూచిశుభపద్వార్తల్ క్రమంబొప్పగా । మురిపంబుప్పతిలం
గ జెప్పివకుళ మ్ముఖ్యంబుగా జూపెనం । దఱలేకావకుళ న్నృపాలకుడుతా
ముందాదరించెన్ గృపన్॥ సీ॥ అప్పుడు వకుళ దానాకాశనృపవరు నీక్షించి
రాజనీయింటికేను । వచ్చి చెప్పినశుభవార్తలన్నియు ధరణీదేవి విని
వచ్చి తూదమెనగ । జెప్పగా దగవింటి రిప్పుడె పెండ్లిలగ్నంబు గ్రక్క
ననిశ్చయంబు జేయు । డనిపల్క శుభవార్తలాకాశనృపతిదా విని పర
మానందవనధి దేలి । పలికె నిట్లనివకుళ నాపట్టిజాతక । బుట్టినటువంటి
నాచింత బోదు నిన్న । బోలినటువంటి యావృత్తి భూతలమున । మాకె

వరులేదు నీమేలుమఱువశమె॥ వ॥ అనియివ్విధంబున వకుళమాలిక యనే
కవిధంబుల వినుతించి పద్మావతిచెంతకరిగి లేవనెత్తి తొడపై నిడికొని
శిరంబునివిరి చెక్కిలిముద్దువెట్టుకొని చుబుకంబుపుణుకుచు లాలించి
యిట్లనియె॥ క॥ వినుపద్మావతి నీమన । మున నిక జింతింపవలదు ముజ్జగ
ములపా । వనమొనరించుచు నుండెడి । వనజాక్షునకిచ్చి నినువివాహము
సేతుర్॥ వ॥ అని పద్మావతికి సంతోషంబుగా జెప్పి తదనంతరంబున నిజ
గురుండైన బృహస్పతిని ధ్యానింపగా నతండు వచ్చినంజూచి లేచి యత
నిని మణిపీఠంబునందుంచి యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి నమస్క
రించి కూర్చుండి వకుళమాలిక వేంకటాద్రినుండి వచ్చి నొప్పిన వివాహ
శుభవాక్యంబులు సవిస్తరంబుగా జెప్పిన విని గురుండు సంతసించి
యానృపతి నీక్షించి యిట్లనియె॥ సీ॥ అరయ నీపురికి నుత్తరభాగమందు
బంచక్రోశదూరాన జనహితముగ । బ్రహ్మానుసంధానపరుడైన శుక
యోగి యున్నా డతని నిట కుచితులైన । వారిచే బిలిపింపవలెనన్న విని
రాజు తమ్ముని బంపించి తడయక పుడె। శుకుని బిల్పింపగా నకలంకచిత్తుడై
యామహాత్ముడు రాగనపుడు నృపతి। లేచి రత్నాసనంబిచ్చి లెస్సపూజ ।
జేసి మ్రొక్కగ నృపుని నీక్షించి కరుణ । నతని గూర్చుండ నియమించి
యమరగురుని । జూచి ముదమంది వేడ్క నాశుకుడు పలికె॥ క॥ సుర
గురువర నన్నిచటికి । గరుణను బిలిపించినట్టి కార్యమునాతో । ద్వరగా
జెప్పుం డన విని। గురుడు ముదంబొదవ నాశుకున కిట్లనియెన్॥ సీ॥ విను
శుకయోగీంద్ర ఘనుడైన వేంకటేశ్వరుడు పద్మావతి వలచి తాను। బెండ్లి
యాడెద నను ప్రేమ రెట్టింపగా వకుళమాలికయను వనజముఖిని । దక్క
క పెండ్లిపెత్తనము జేయుటకు నేడంపించినాడు పన్నెండుకోటికో।నృపతి
పిల్పింపగా నేనువచ్చితి నీవు వచ్చితి విపుడు భూవరునకేమి । సెప్పవలె
నన్న గురుని వీక్షించి శుకుడు । పలికె నీరాజపుణ్యప్రభావమున నె । పద్మ
గల్గిన దిట్టి సౌభాగ్యవతికి । దగడు మనుజుండు శ్రీరమాధవుడె తగున॥
తే॥ అని నృపాలక నీవు మహాతపంబు । చేసి యీకన్య నిలను గాంచితివి
పుణ్య । ఫలము సిద్ధించె నిపుడ యీపద్మగంధి । బ్రేమమీఱగ హరికిచ్చి
పెండ్లిసేయు॥ చ॥ అని శుకయోగి పల్కఁగ మహాముదమొంది నృపాల
పుంగవుం । డనియె గురుండునీవు శుభదంబగులగ్నము నేర్పరించి పొం।
తనములు చూడుడన్న విని తక్కక నాశుకుడుం గురుండు పెం । పొన
రగ బొంతనంబులు మహోన్నతలగ్నమునందు జూచుచున్॥ వ॥ అప్పుడు
నక్షత్రాను గుణంబుగా యోనికూటంబు నాడీకూటంబును సూత్రయో
గంబును మొదలయిన దశవిధంబులగు పొంతనంబులుచూచి రాజు

నకు నమ్మతంబుగా జెప్పిరంత నానృపాలకుండు సభామధ్యంబున భుజంగ
భర్తయగు శ్రీనివాసస్వామివారికి పద్మావతినిచ్చి పెండ్లిజేసెద నని విశ్వ
యించి పలికి బృహస్పతిని జూచి మఱియు నిట్లనియె॥ సీ॥ హరికిం నమ
స్కారమనుచు వ్రాయించెద నన విని ధిషణు డిట్లనియెనృపతి। యాస్వా
మిమానవుండై నీసుతను బెండ్లి యాడదలంచి నాడందు వలన। మొనసి
నమస్కారమని వ్రాయగూడదు మేలుకాశీర్వాదమే యటంచు। శుభ
పత్రికవ్రాసి యంపించుమని సమ్మతంబుగబల్క నా ధరణివిభుడు। తనుజ
పుత్రకళత్రాదులైన బంధు। జనులు హర్షింపగా సభాస్థానమందు। త్రి
కటంబైన బంగారుతేకుమీద। మంచిలగ్నంబునందు వ్రాయించె నిట్లు॥
సీ॥ శ్రీమదఖండలక్ష్మీప్రసన్నేత్యనేకాలంకృతులై సదుల్లాసులైన। యఖి
లాండకోటి బ్రహ్మాండనాయకులైన సర్వజ్ఞులైన శ్రీస్వామివారి। కాకా
శనృపుడాయురారోగ్యపుత్రపౌత్రాభివృద్ధులు గల్గునట్లుగాను। నేను
దీవించితి నేటిదినంబున గుశలంబు మాకు మీ కుశలమరయ। వ్రాసి
పంపింపవలయు నావ్యాసనుతుడు। గురుడు జెప్పగ నీకు నాకూతురైన।
పద్మావతి నిచ్చిచేసెద బరిణయంబు। చిత్తగించు చిదుల్లాస శ్రీనివాస॥
వ॥ అని శుభపత్రిక వ్రాయించి హరిద్రాలేపనంబు జేయించి బృహస్పతి
చేతికిచ్చె నాలిఖితంబు చూచి గురుండు శుకయోగీంద్రుని చేతి కిచ్చిన
నతండు చిఱునవ్వునవ్వి యానందింపగని యాలిఖితంబు శ్రీనివాసస్వామి
వారికి సమర్పించి ప్రత్యుత్తరంబు దెచ్చుటకు మీరేయోగ్యులని పలికిన
శుకయోగీంద్రుండు పరమానందంబు నొంది యాలిఖితంబు చేకొని
వేంకటాచలరోహణంబుచేసె నప్పు డమ్మునిరాక కెదురు చూచుచున్న
శ్రీనివాసుం డెదురుగాబోయి శుకుం దోడ్కొనివచ్చి తింత్రిణీవృక్షమూ
లంబున దాను రచియించియున్న పుష్పపీఠంబునం దుంచి యిట్లనియె॥
క॥ ఓయోగీశ్వర సత్కృప। నీయెడకిటు మీరువచ్చుటిది మేలయ్యెన్।
మాయావిరహితనావని। కాయో పండో నిజంబుగా దెల్పుమయా॥
క॥ అనగా మందస్మితుడై। వినిశుకయోగీంద్రు డనియె విశ్వాత్మక మీ।
ఘనచిత్తమందు దలచిన। పని కాయగ నిలుపనేల పండైయొప్పెన్॥
చ॥ అని శుకయోగిపల్క నపుడబ్జదళాక్షుడు సంతసించి యమ్మునికిన
మస్కరించి తనముచ్చటలొప్పగ కొన్ని చెప్పగా। వినియుద మొందితాననుం
డు వేడ్కనుదాగొని వచ్చినట్టియా। ఘనశుభలేఖ మచ్చికను గంజదళా
క్షున్ని చేతికిచ్చెనన్॥ క॥ అప్పుడు హరియాపత్రిక। తప్పక తాజదివి దెలిసి
తద్దయుకయుపుడా। గొప్పనుగలితేకులపై। నొప్పగ గోవగోటలిఖిత
మొనరగ వ్రాసెన్॥ సీ॥ బాదరాయణసుతుండ బట్టుగా విను మని వారసి

రుహాక్షుండు చదివె నిట్లు। శ్రీపూర్ణరాజపూజితులైన ధర్మతత్పర
సుధర్మసుధర్మవరమతు లగు। సామ్రాజ్యకలితరాజశ్రీగగనరాజు వారికి శే
షాద్రివల్లభుండు। వందనంబులు నేటివఱకు మకుశుభంబు వసుధ మీకు
శలంబు వ్రాసిపంప। దగును వైశాఖమున శుక్లదశమినాటి। శుక్రవారంబు
రాతిరి శుభముహూర్తమునకు మాబంధుమిత్రుల మొనసికూడి। పత్తె
మచటికి పదివేలవందనములు॥ సీ॥ అని తానువ్రాసి యున్నటువంటి లిఖి
తంబు పొలుపొంద జదివి సత్పుష్పహార। ముసు శుభరేఖను మునిచేతికి
నొసంగి నవ్వుచు నాలింగనంబొనర్చి। వినుతించి హరిశుకు వీడ్కొల్పగిరి
డిగ్గి నరగనారాయణపురముజేరి। యాకాశరాజున కాలిఖితంబిచ్చి యత
నిచే సత్కృతుడై గురునకు। హరి వచించిన శుభవార్తలపుడు సెప్పి।
మహిమచేనొప్పునై జాశ్రమంబువేగ। జేరెనంతట నాకంబుజేరెగురుడు।
పురము గై సేయదలచి యాభూవరుండు॥ వ॥ పరిచారకుల నియమించె
నందు ధరణీదేవి వకుళమాలికకు దివ్యాంబరాభరణంబు లిచ్చి వీడ్కొ
ల్పిన శేషాద్రికివచ్చి శ్రీనివాసు నీక్షించి యాయింతి యిట్లనియె॥ సీ॥ నా
తండ్రి వేంకటనారాయణపురంబునకుబోయి వచ్చితి సకలశుభము।
లొదవె వివాహమహోత్సవంబునకు నే నేమిపనులుసేతు నిచటననిన। విని
హరిపల్కెనో జనని యీపెండ్లిపెత్తనము జేసితివింక ద్రవ్యమేది। దెచ్చె
దవే నేడ దెత్తు దీనికుపాయ మేమి నాకెఱిగింపు మిప్పుడనిన। వకుళమా
లికపల్కె సర్వనధితనయ। నిచ్చుటికి బిల్వనంపిన హెచ్చుగాను। ధనము
నీకిచ్చు ననిన మాధవుడువకుళ। మాలికనుజూచి పలికె నో మాతవినుము॥
సీ॥ వనజాలయను బాసి వచ్చి యిచ్చట బెండ్లి యాడెద ననిన నా శాప
ముగను। ధనమిచ్చునే సిరి యనిపల్క తలవాంచి చింతింపవకుళ శ్రీ శ్రీని
వాసు। సీక్షించి వారితో చెంతో భరమ్ముగా జెప్పివచ్చితిని నీవిప్పు డిట్లు।
చింతనొందిన నేమి సేయుదునీమాట లావరాహస్వామికైన జెప్పి। తక్క
కేమైన నొక ప్రయత్నంబుజేయ। వలయు నిపుడూరకుండి వివాహము
నకు। వారు పిలుపించినపుడు ద్రవ్యంబులేక। పెండ్లికేరీతి బోదమో
బిసరుహాక్ష॥ క॥ అనియావకుళమహాభయ। మున బలుకగ నవ్వి చక్రి
ముచ్చటగా నిట్లనియె వరాహస్వామిని। ధనమిపుడీ వడిగిరమ్ము తల్లి
రయమున॥ వ॥ అని హరివినోదంబుగా జెప్పినం జని వకుళమాలిక
వరాహస్వామిచెంత జేరి నమస్కరించి యిట్లనియె॥ సీ॥ శ్రీవరాహస్వామి
శ్రీనివాసుడు పెండ్లియాడదలంచినాడర్థమిచట। లేదువివాహము లీలగా
నగనిందు కేయుపాయముచేత మింక మీరు। బహుదు నిచ్చెదువారు
భాగ్యవంతులు వారితో సరిగా దులదూగవలయు। నదిమాని వేంకట

డామహీపతిగన్న కన్యకు మెడబొట్టు గట్టదలచి । నాడితండ్రుల్ల చేసిన వరులు
నవ్వి । పోదు రటుగాన నీవైన భూరిధనము । పొసగ నొడగూర్పు మనగ
నాభూవరాహ । దేవుడానతి నీక్షించి ధీరుడగుచు ॥ సీ॥ పలికె నోవకుళ ని
ర్భయముగా నీవుండు మా శ్రీనివాసున కర్థమిచుట । దక్కవగాదు మోదం
బుతో నూరక చూచుచునుండుము చోద్యములను । నీవు చెప్పక మున్నె
నేనామహాస్వామి యులఘుచరిత్రముల్ దెలిసినాడ । మొనసి నే నానంద
ముగ జూచుచున్నాడ నీకేల నీచింత నెమ్మదిగను । హరికడను నిల్చి
యుండు బ్రహ్మాదులిటకు । వచ్చినేతురు చక్రి వివాహమనుచు । జెప్పి
వీడ్కొల్పగా బోయి శ్రీనివాసు । జేరికిటియన్న మాటలు సెప్పె వకుళ॥
వ॥ అంత రమాకాంతుండు సంతసించి స్వాంతంబునం దనంత గరుడుల
స్మరించె నప్పుడుప్పొంగి యప్పన్నగేంద్రుండును బక్షినాయకుండును
వేంకటాద్రికివచ్చి చక్రికి దండప్రణామంబు లాచరించినం జూచి రెండు
శుభలిఖితంబులు వ్రాసి వారలకిచ్చి యిట్లనియె॥ ఆ॥ గరుడ నీవు వోయి
కంజసంభవునకు । లిఖితమిచ్చి నిజ నిఖిలబంధు । సహితముగ గుటుంబ
సంఘంబుతో వచ్చి । చెలగి నాకు బెండ్లి సేయుమనుము ॥ క॥ పొమ్మని యా
విహగేంద్రుని । సమ్మతిగా బనిచి శేషశర్వునిబిలువ౯ । బొమ్మ కుటుంబ
యుతమ్ముగ । రమ్మను నాపెండ్లిజూడ రయమున శివుని౯ ॥ మ॥ అని
నారాయణు డంపగా నపుడు శేషాఖ్యుండు శ్రీకంఠుబి ల్వనుబోయె౯
ఖగనాయకుం డెగసి యావాణీశ్వరుం జేరి నా । వ్వని యాపత్రిక చేతికిచ్చి
సనజుం దచ్చోటనుండె మహా । మును తెల్ల౯ వినదావచించె నిటు సమ్మో
దంబు దీపింపగ౯ ॥ సీ॥ శ్రీరస్తు బ్రహ్మకాశీర్వాద మహిగిరిమీద మాకు
శుభంబు మీకుశలము । వ్రాయించి పంపింపవలయును దత్రాత సురుచిర
వైశాఖశుక్లదశమి । శుక్రవారమునాటి శుభముహూర్తంబున గగనాధి
పతిసుత గ్రమముగాను । కలియుగంబున గరగ్రహణంబు చేసెద మీర
యగుటుంబ సమేతముగను । రాదగు నీవారి దోడ్కొని రయముగాను ।
వచ్చి సాగింపవలె నా వివాహమనుచు । వ్రాసియుండిన లేఖ యావనజ
భవుడు । చదివి శిరసావహించి యాశ్చర్యముగను ॥ వ॥ అప్పు డక్కమ
లాసనుండు శ్రీనివాసస్వామివారి వివాహమహోత్సవంబునకు సహకుటుం
బులై రావలె నని దిక్పాలక ప్రముఖులకు శుభలేఖలు వ్రాయించి
పంపించి తాను సకలదివ్యాభరణాలంకృతుండై సావిత్రీగాయత్రీసరస్వతీ
సమేతుండై హంసవాహనం బెక్కి చతుర్వేదపారాయణులైన మహా
ర్షులం దోడ్కొని మంగళవాద్యంబులు ఘోషింప ఖగేంద్రునితోడ వేంక
టాద్రికివచ్చె నప్పుడు శ్రీనివాసుండా వాద్యరవంబు విని లేచి బ్రహ్మ నెదు

రుగా బోయె నప్పుడు హంసవాహనంబుడిగ్గి విరించి చక్రికి నమస్కరించి
నం జూచి విష్ణుం డజునిమీద బుత్రస్నేహం బగ్గలింప ముహూర్తద్వ
యంబు గద్గదకంఠుండై మాట్లాడక నజునాలింగనంబు జేసి తోడ్కొని
వచ్చి తింత్రిణీ వృక్షమూలప్రదేశంబునం దుంచి సింహాసనంబుమీద
గూర్చుండి భృగుమునీంద్రుడు తన్ను దన్నినవ్యాజంబున లక్ష్మి కొల్హా
పురంబు చేరినది మొదలుకొని తా ననుభవించిన కష్టములును బద్మా
వతిని పరిణయం బొటకు బుట్టిన హేతువులును గ్రమంబుగా విరించితో
జెప్పుచున్న సమయంబున॥ సీ॥ శేషుండు కైలాసశిఖరికి జని చంద్రశేఖరు
నకు శుభలేఖయిచ్చె । నజునకు వ్రాసి యున్నటువలె వ్రాసినపత్రిక
గిరిజయు౯ బ్రమథగణము । లరుదుగా విన శివుండాజాబుజదివి గ్రక్కున
లేచి పార్వతిగూడి దివ్య । భూషణాంబరములు పొలుపుమీర ధరించి
వృషభవాహన మెక్కి వివిధవాద్య । రవములుప్పొంగగా ఫణిరాజుతోడ ।
బ్రమథగణములు గొల్వ శ్రీవన్నగాద్రి । జేరవచ్చుచు నుండగా శివుని
రాక । తెలిసి సమ్మోదమున వాసుదేవుడపుడు॥ వ॥ అందున్న బ్రహ్మ
తోడ లేచి శివుని కెదురుగా బోయినం జూచి నందివాహనంబు డిగ్గి
రుద్రుం డా చక్రికి నమస్కరించె నారాయణుం డా రుద్రునాలింగనంబు
చేసి యతని దోడ్కొనివచ్చి మణిపీఠంబునం దుంచి తన పూర్వవృత్తాం
తంబు శంకరునకు జెప్పుచుండె నంతలో సకుటుంబులై తమతమ పరి
వారంబులతోడ నిజవాహనారూఢులై యింద్రాదులువచ్చి శేషాద్రి
చేరి హరిబ్రహ్మలకు బ్రణామంబులు చేసిన వారు వారి నాశీర్వదించి
రంత శ్రీనివాసుండు శేషగరుడుల బిలిచి వారిచేత నింద్రాదులకు విహి
తాసనము లిప్పించి కుశలము లడిగి తెలిసి తదనంతరంబున నందఱి
జూచి యిట్లనియె॥ సీ॥ ఇంద్రాదులార నే నీకలియుగమందు గగనాధి
పతికన్యకను ముదమున । నతిలేక పాణిగ్రహణము జేసెద నిది మీకెల్ల
సమ్మతమే యటంచు । నడుగగా వారంతటజ్ఞాను నీక్షించి పరమ
సంతోషసంభరితు లగుచు । శ్రీకాంత యీపని మాకెల్ల సంతోష
మని రటుమీద దేవాధిపతిని । గాంచి హరి యింద్ర యీవిశ్వకర్మతోడ
రమ్య నారాయణాఖ్యపురంబు జేరి । భూరిభవనము నిర్మింపు పొమ్మ
టన్న । విని యతడు ఫణిగిరిడిగ్గి వేగబోయె॥ వ॥ తత్పట్టణసమీపంబున
విశ్వకర్మ చేత మరకతమణితోరణాలంకృతంబు గాగ నొకమందిరంబు
నిర్మాణంబు జేయించి యతనిం దోడ్కొని క్రమ్మఱ వేంకటాద్రికి వచ్చె
నప్పుడు శ్రీనివాసుండు పిలువ దగువారిని బిలుచుటకు మన్మథునకు
బ్రత్యుత్థానాదికృత్యంబు లాచరించుటకు వన్నథునకు స్వయంపాకంబు

చేయుటకు పావకునకు జలాకర్షణంబు జేయుటకు వరుణునకు గంధకస్తూరి
ప్రముఖపరిమళంబుల దెచ్చుటకు గంధవాహునకు ధనదానంబు జేయు
టకు కుబేరునకు దీపప్రకాశంబు నెఱపుటకు నిశాకరునకు గావలయు
పాత్ర లొసంగుటకు వస్తువులకు బనులజాగరూకతతో దండించి చేయిం
చుటకు దండధరునకును నియమించె, నంత వసిష్ఠుండు వరాహస్వామి
సాన్నిధ్యంబున యజుశ్శాఖోక్తక్రమంబుగా గృహయజ్ఞ ప్రయత్నంబు
జేయించె నంత బద్మసంభవుండు వివాహపీఠంబునిర్మించి పార్వతీప్రముఖ
సువాసినులచే సంపెంగతైలంబును బసుపు మొదలయిన మంగళ
ద్రవ్యంబులును బంగారుపళ్లెరంబులతో దెప్పించి యందుంచి హరిని
జూచి యభ్యంగనస్నానానంతరంబున బుణ్యాహవాచనంబును నిష్ట
దేవతాప్రార్థనంబులు మిగుల దేవప్రతిష్ఠయు సాంగంబుగా జేయ
వలయుం గావున శీఘ్రంబుగా నభ్యంగనోత్సవంబునకు రావలయు నని
ప్రార్థించిన హరి చింతాక్రాంతుండై బ్రహ్మతో నిట్లనియె॥ క॥ విను
పద్మజ కొల్లాపుర। మున శ్రీసతి యున్న దిపుడు ముచ్చటగాన। వ్వన
జాలయ రాకనునే। నొనరగ నభ్యంగనమున కొప్పందగునే॥ తే॥ కార
ణం బిట్టు లుండగా గార్యమేటుల। బుట్టనేటికి సిరి యల్గిపోయె నిపుడు।
ప్రీతితో నట్టి సఖిరాక పెండ్లియాడ। దగదు తనకంచు లక్ష్మినే తలచి
తలచి॥ సీ॥ హరిరోదనము సేయ నబ్జజాదులు భీతిచేత నుత్తరమును సెప్ప
లేక। చూచుచు నుండగా జోద్యమందుచు రుద్రు డిట్లని పలికెనో యింది
రేశ। శుభకాలమున నింత శోకింపదగ దిది లౌకికహాని యౌ లక్ష్మినిటకు।
ప్రేమతో దోడ్తెనే పిలిపింపవలె నది మాని సన్మంగళ స్నానవేళ। ధాత
ఖారీవిధమున రోదనము జేయు। చున్న వారింప శక్తులిం దొరలు గలరె।
మదిని ఖేదము విడిచి యీమంచిలగ్న। మందె గూర్చుండు పీఠ
మం దంబుజాక్ష॥ క॥ అని రుద్రుం డాలగ్నం। బున హరి కభ్యంగ
నంబు ముఖ్యముగా జే। యను హెచ్చరికగ లెమ్మన। విని శంభుని
జూచి యాదివిష్ణుం డనియెన్॥ సీ॥ శంకరబాలభాషలు పల్కెదిక వారి
వారి దుఃఖంబులు వారికెఱుక। పరులకు దెలియవా బ్రహ్మప్రళయవేళ
బరదేశినై వటపత్రమందు। నే నుండినపుడను నిత్యావపాయిని
యగుచు నాహృదయమం దంటియున్న। కమలాలయను గాల గతిచేత
నెడబాసి యేకాకినై యుంటి నిన్నినాళ్ళు। నాకపుడు మది నొక చింత
లేక యుండె। నిపుడు నేను వివాహేచ్ఛ నెసయుకతన। గలిగె రందయు
నిచ్చట క్రాంత యొకతె। తక్కువైనందుచేత ఖేదంబు వచ్చె॥ సీ॥
వనధిజరాక వివాహంబు కాగూడ దని యొప్పరైన నాతాత్రయముగను।

చెప్పుదు రని యుంటి జెప్పరై రెవరిందు గావున మదికి దుఃఖంబుపుట్టె। నని
హరి పల్క బ్రహ్మాదులు భీతిల్లి ముకుళితపాణులై ముందు నిలిచి। పలికి
రిట్లని రమా భామ రాకయ పెండ్లి యిప్పుడు సాగింప నొప్పు దనుచు। సిరిని
బిలుపింపు డని మీకు జెప్పవెఱచి। యుంటి మపచార మయ్యె నయ్యుదధి
కన్య। రాకయుండిన బెండ్లి గారా దటంచు। మీకుతోచిన దే మాకు మే
లుతండ్రి॥ చ॥ సిరినిపుడైన నిచ్చటికి శీఘ్రముగా దగబిల్వనంపుడం। దఱికి
ది సమ్మతంబనగ దామరసాక్షుడు సంతసించియిం। దిరనహిపర్వతంబు
నకు దెప్పున దోడ్కొనిరమ్ము పొమ్మనెహో। సరసిజమిత్రయన్న విని
చక్కగ మ్రొక్కి దివాకరుం డనెన్॥ సీ॥ హరి నేను గరవీరపురమునం
దుండెడి శ్రీరమా సతి కేమి జెప్పవలయు। నానీతు లెఱుగింపు డనవిని న
ష్టసైంధవుని వీక్షించి మాధవుడు నవ్వి। జలజాప్తవినుము మాజలధికన్య
కు మ్రొక్కి యబ్జనాభుడు వేంకటాద్రిమీద। నొదిగి యశక్తుడై యున్నా
డు నినుజూడ వాంఛింపుచున్నాడు వచ్చి మోము। జూడు మని మీకు జె
ప్పుచున్నాడటంచు। నిజముగా దెల్పు మిది విన్న నెనరుమీఱ। వచ్చు
నిచ్చటి కారమావనిత యనుచు। జెప్పి హరియంపగా భాను డప్పు డరిగె॥
తే॥ శ్రీసతికి మ్రొక్కి పల్కె నో సింధుపుత్రి। చక్రి యిప్పు డశక్తుడై జాలిబడు
చు। శేషగిరిమీద నున్నాడు శీఘ్రమునను। నేడు నినుజూడవలయు నన్నాడు
తల్లి॥ క॥ అనియానూర్యుడు వలుకగ। వినిభీతినిబొంది లక్ష్మి వేగరథముపై।
నొనరగ నెక్కి గగనపథ। మునజని శేషాద్రికరిగె మోహముమీఱన్॥ క॥ అ
ప్పుడు బ్రహ్మేంద్రాదులు। తప్పక సిరివచ్చుటెఱిగి తమవాద్యతతుల్। తె
ప్పున మొరయించుచు జని। రొప్పుగ నంతో మ మొదల నురువై యుండన్॥ సీ॥
శ్రీలక్ష్మి నీక్షించి చిరతరభక్తితో మ్రొక్కి తోడ్కొని వచ్చిరక్కరగను। బా
ర్వతీ భారతీ ప్రముఖాంగనామణు లాదిలక్ష్మికి మ్రొక్కి యాదరించి। రపు
డాదివిష్ణుండు కపటనాటకసూత్రకారుడు లక్ష్మిని గారవించి। యటుముహూ
ర్తద్వయ మాశచే లక్ష్మికంఠాలింగనము జేసి లాలనముగ। రత్నపీఠంబు
మీద శ్రీరమణినుంచి। తానుగూర్చుండి సిరికి వాదంబుగలుగు। నట్టిమాట
లుకొన్ని రహస్యముగను। జెప్పి మన్నించి పలికె మచ్చికనుమరల॥ క॥ శ్రీవ
నితామణినాపై। నీవలుగుట మొదలుగాను నేటిదనుకనిం। దే వేళ నిన్నతల
చుచు। నీవల్మీకంబులోన నిరవుగనుంటిన్॥ ఆ॥ గొల్లడిటకు వచ్చి గొడ్డంట
నడినెత్తి। పగలగొట్టినపుడు బాధపడుచు। నుంటినన్ను జాలనూరడించు
మనిందు। వకుళకన్నతల్లి వలెన బ్రోచె॥ సీ॥ వటుకుఠారముతలపైనా
టినావేళ బాధకు నేనోర్చి బ్రతికినట్టి। మహిమయేమనిన నీమంగళసూత్ర
సన్మహిమయే కాని నామహిమగాదు। వనజాక్షి నీపతివ్రతనిష్ఠచే నేను

జీవించితి న్నియు జెప్పనేల । నది యటులుండ నిమ్మాకాశనృపతి కన్యక
నన్ను మోహించె నందువలన । బ్రేమమీఱ నే దాని బెండ్లియాడ । మది
దలంచితి నీవు సమ్మతముగాను । బెండ్లియాడుమటన్న నే బెండ్లియాడు ।
వాడవలదన్న నేనా వివాహమొల్ల ॥ వ ॥ అని పద్మాక్షుడు పల్కగా మ
నములో నాశ్చర్యమున్ బొందుచున్ । వనజాతాలయ పల్కె నిట్లు హరి
యా వామాక్షి మోహంబు చే నిరుగామించెనో దాని నీవిపుడు మన్నింపవం
బ్రియుశ్నంబులిం దానరకె జేయుటజూచితిర్ మదిని నే నుపొంగితిం గేశ
వా ॥ సీ ॥ కమలాక్ష మంగళకరముగా బసపుజాభింపుగా దొలుత బంపింపకీవు ।
మొగినన త్తుడనని మోము జూచుటకు రమ్మని నన్ను బిలిపించినందువలన । భీతి
ల్లివచ్చితిఖ్యాతిగా నేవచ్చు రీతి రానైతి సంప్రీతి మిఱయ । నేదొత్తవచ్చి సకి
పెండ్లికిపుడొప్ప ననిసంశయించితివందు చేత । నింత పని చేసితివి మంచి దీవి
వాహ ! కారణముచేత నైన నిక్కడికి నన్ను । నేడు పిలిపించినందున నీము
ఖంబు । గంటినా కింతయే చాలు గమలనాభ ॥ గీ ॥ వసుధపై నీవు పెండ్లి కా
వలయుననిన । నేనువిఘ్నము సేతునే నీకు నేను । గలిగియును లేకయుండెడి
కారణంబు । చేవివాహేచ్చబుట్టె నీచిత్తమందు ॥ క ॥ నాకిది సమ్మతమైనది । నీ
కీసంశయమువలదు నెమ్మదిగా నిం । దాకన్యను జేపట్టుము । జోకగ నీసుఖమె
నాకు సుఖము మహాత్మా ॥ క ॥ నీవు మనుష్యునికై వడి । గా వేంకటశైలమె
క్కి గాయపడిన ని । న్నీ వకుళవచ్చి ప్రోవగ । జీవించితి వింతేచాలు జిన్న
యరూపా ॥ ఉ ॥ నాకిపు డేమి గావలయు నాడు భృగుం డెడబాపె నిన్ను న
న్నో కమలాక్ష నేనచటనుండిన నీ మహనీయరూప మే । జోకగ భావమందుని
చి చూచి సుఖించెదగాని వేడ్కగా । నాకలికి న్నివారించి ముఖులందఱు మె
చ్చగ బెండ్లియాడవే ॥ క ॥ అనికన్నీరొల్కగ సిరి । తనశిరమ ఱవాంచియున్న
దామరసాక్షుం । డనుమానించుచులక్ష్మిని । కనుగొని యిట్లనియె జాలగ నికర
మొప్పన్ ॥ సీ ॥ సిరి నీవు మదిలోన జింతింపవలదు నీకన్న నాకాప్తులెవ్వరైన లే
రు । నీవె నా దైవంబు నీవె నా ప్రాణంబు నీవె నా భాగ్యంబు నిశ్చయముగ । గా
వున నాపెండ్లి నీవిపుడొప్పి చేసిన మేలె చేయకుండిన నుమేలె । నాకేమిగా
వలె లోకహితంబనార్థంబుగా నీప్రయత్నంబునేడు । కాలకర్మానుగుణముగా
గల్గెననుచు । దానుగన్నీరు నించిన ధవుని జూచి । పల్కె నిటు సిరి దేవ యాప
మరంబు । నీకుదగదని చాలమన్నించి నగుచు ॥ సీ ॥ హరినాదరించి బ్రహ్మా
దుల నీక్షించి యిది యేమి యాలస్య మెల్లవారు । లేచి మీ మీ పనుల్ నూ
చి చేయుచు చక్రికళ్యాణ గనము జేయుడనుచు లక్ష్మి । యా నతియ్యగ నందఱ
న్నిపను ల్చేసి రుద్రుడబ్జజుండు ఖగాధివిభుడు । బన్నగేంద్రానిల ప్రముఖుల బం
పించి పుణ్యతీర్థముల నా భుజగగిరికి । గలశములదింప దెప్పించి క్రమముగా

ను । గుంకుమముగల్పి నాల్గుదిక్కులను బెట్టి । సూత్రములు దాని చుట్టును జు
ట్టుడనుచు । నతడు సెప్పగ గిరిజాముఖాంగనలును ॥ తే ॥ మంగళస్నానము
లు చేసి రంగు మీఱ । వస్త్రభూషణములు దాల్చి వచ్చి దీప । కలశముల్ మంగ
ళారతులక్కరములందు । బట్టి కల్యాణములు వేడ్క బాడిరందు ॥ ఉ ॥ పాడు
చు దొత్త బద్మజుడు పల్కిన రీతిగ నాల్గుదిక్కులన్ । జోడిమి కుంకుమంబిడిన
పుణ్యశుభోదక కుంభముల్తగన్ । వేడుక మీఱ నుంచి సరవిన్ వరసూత్ర
ము జుట్టి యైదువల్ । జోడుగ దానిమధ్యమున శోభితసన్మణిపీఠముంచగన్ ॥
ఆ ॥ అజుడు పెండ్లిపీఠమందు గూర్చుండుడో । స్వామి యనగ జక్రి జలధికన్య ।
దిక్కు చూడ వాసుదేవుని మోమెత్తి । చూడకాదిలక్ష్మి చోద్యముగను ॥
సీ ॥ చెక్కిట జెయి చేర్చి శిరము ఱవాంచి పదాంగుష్ఠమున సున్నలవని మీద ।
వ్రాయుచు మదిజింత జేయుచు నెమ్మోము చిన్న జేసికొని యందున్న వేడ్క ।
లైన జూడక యుండినట్టి రమాసతి దా జూచి హరియిట్లు దలచె మదిని । నే
బెండ్లియాడుటకీ పద్మముఖి చింత జేయుచున్నది యేమి సేతు నింక । నను
చు యోచించి వేసట నను సరించి । వారకన్నుల నారమావనిత మో
ము । సారెసారెకు జూచుచు జాలినొంది । పద్మసంభవు నీక్షించి వ
లికె జక్రి ॥ సీ ॥ ధాత యీ పెండ్లియత్నమునకు నేనొప్పినందుచే దప్పునా
యందుగలిగె । గాన నాకీ పెండ్లి గావలసినదేమి నేనొల్లమీ రెల్ల నేడు కద
లి । పోయి మీమీ పురంబులు చేరుడెప్పటివలెనిది వల్మీకగర్భంబునందె ।
నిలిచెద దల్లిదండ్రులు లేని పరదేశివానికి బెండ్లి గావలెనె యిపుడు । దిక్కులకు
నేను దిక్కునై దిక్కులేక । నొంటిగా నిల్చి తేరకామింటనుండి । మింటిపై
ప్రాలి పొట్టకై మానవులను । జేరి యాచించి బ్రతుకుటే సిద్ధమయ్యె ॥ తే ॥ ఇ
ట్టినాకు వివాహేచ్చ పుట్టదగదు । గనుక సభ్యంజనము నొల్లననిన బ్రహ్మ ।
దేవుడందరు శ్రీస్వామి దిక్కు జూచి । పాదపద్మములకు మ్రొక్కి పలికిరి
ట్లు ॥ వ ॥ దేవా మహాలక్ష్మి మీకు నిత్యానందదాయినియైన పత్నియై యుం
డి నేను మన్మథుండును బుత్రులమై తక్కిన రుద్రపవనేంద్రాదులు మనుమ
లై మునిమనుమలై వృద్ధిబొందుచుండగా నండజతికి నాధారభూతమై సూ
టస్థబ్రహ్మంబైన మీకు విచారంబేల యని సాభిప్రాయంబుగా బల్కిన విని
హరి యిట్లనియె ॥ సీ ॥ దయను నాచేతను దాంబూలమిపుడిచ్చి నన్ను దీవించు
మానందమెసగ । నాకిప్పుడభ్యంజనంబు జేసెడివార లెవరంచు జింతతో
వెనసికములు । నీరునింపగవారి నెమ్మోము సిరి వన్నె జూచుండగ దనుమ్మిన్న చూ
లిసంజ్ఞ । శనిరమ్మనగ నా శ్రీలక్ష్మి హరిచెంత జేరివచ్చుచు రెండు చేతు
లపుడు । పట్టి లేపగ దనమది బుట్టియున్న । చింతవిడిచి మనమున వసిష్ఠము
ఖ్య । మునులకప్పుడు మ్రొక్కి దీవనలనంది । యొనరపీఠంబు మీద గూర్చుం

డశౌరి॥ వ॥ అప్పు డరుంధతీప్రముఖసువాసినులు శోభనంబులు బాడు
చుండగా మంగళవాద్యంబులు మ్రోయుచుండగా నమ్మహాలక్ష్మితోడ
బార్వతియు సావిత్రియు సరస్వతియు గుంకుమోదకంబులు పైడివళ్లెరంబుల
నించి పాటబాడుచు నారతులిచ్చి రంత రమాదేవి మంగళాక్షతంబులు ల
లాటశీర్షంబుల రదుంచి కర్పూరతాంబూలంబా స్వామి చేతికందిచ్చి దీర్ఘనీల
కుంతలంబుల చిక్కు విడిపించి పైడిగిన్నెలోనినంపెంగ తైలంబు జేరనిండబట్టి
కొని దీర్ఘాయుష్మంతుడవై యష్టపుత్రవంతుడవై చతుర్దశభువనంబులకు నేక
ఛత్రాధీశ్వరుండవై వృద్ధిబొందుమీ మహాస్వామియని యాశీర్వదించి య
భ్యంగనంబు జేసి కర్పూరకస్తూరిహరిద్రాచూర్ణంబు పునుగు తైలంబులో గ
లిపి నలుగుపెట్టి పరిశుద్ధోదకంబుల నభిషేకంబు జేసి కృతార్థురాలనై తినని
సిరి మనంబున సంతసించె నంత బార్వతీసావిత్రి గాయత్రీసరస్వతి యానలు
గురు రాలుగు కలశంబుల గుంకుమోదకాభిషేకంబు జేసి లక్ష్మితోడ దత్తీ
ర్థంబు పుడిసిళ్ల బట్టి శ్రీరామరక్షయని దీర్ఘాయుష్మంతుడవు గమ్మని శిరంబునకు
చుట్టి చల్లిరంత॥ సీ॥ సావిత్రి దెచ్చి వస్త్రములియ్యగా సిరితడియొత్తియు స్తకస్థల
మునివిరి। చక్కగా జిగికురుల్ చిక్కు మెల్లగబట్టి విడిపించి జాఱుగా ముడియు
నర్చె। హరిదళములదాల్చె నటగౌరియొసగగ నంబుధికన్యధూపంబునిచ్చె।
శ్రీసరస్వతి దెచ్చి చేతికియ్యగ లక్ష్మివరరత్నభూషణావళుల దొడిగె। ము
కురము తమీద గాయత్రి మొనసిచూపె। రతియు శచియును వరచా
మరములువీవ। బవనసతి ఛత్రమొప్పగా బట్టి నిలిచె। గంగపాదుక లొసగె
శ్రీకాంతుడపుడు॥ తే॥ పాదుకలు మెట్టికొనుచు నాబ్రహ్మసభకు। నడచు
చును వచ్చి సింహాసనంబు మీద। నమరగూర్చుండి మునిముఖ్యుల లరిచూడ।
సొగసుగా విడెము ధరించుచుండె చక్రి॥ వ॥ బ్రహ్మను జూచి లక్ష్మి కభ్యంగన
మంగళస్నానంబును జేయింపుమనిన బద్మజుండు వోయి బార్వతీభారతీప్రము
ఖసువాసినుల బిలిచి మజ్జనని కభ్యంగనంబు జేయుండని నియమించిసిరిని
పీఠంబు పై గూర్చుండుమనిన శిరంబువంచి విరించితో రమాదేవి యిట్లనియె॥
క॥ వనరుహభవ నేనభ్యం। గన మొల్లను స్నానమిపుడు గ్రక్కున జేయం।
అనిసిరి పల్కిన వాక్యము। విని సంశయ మొంది యాదివిష్ణుండనియె॥ సీ॥ అబ్ధి
జనీవిప్పు డభ్యంగనస్నాన మొప్పకుండిన వివాహోత్సవంబు। నేనొల్లన
ని పల్కగా నవ్వికొని రమాసతి యూరకుండగా శైలకన్య। మొదలుగా నం
దున్నముత్తైదువలు సిరి కభ్యంగనము జేసి యపుడు వసులు। నలుదెవ్వ జె
ట్టి స్నానము వేగ చేయించి తడియొత్తి నవవస్త్రతతులనొసగి। కురులుకీల్గం
టుగా జేసి విరిసరములు। చుట్టి కుంకుమ తిలకంబు బెట్టి నుదుట। గనులగా
టుక దీర్చి శ్రీగంధమలది। వరుసగా రత్నభూషణావళులు దొడిగి॥

పెండ్లి పాటలు పాడినం బ్రీతిసిరిని। దోడుకొని వచ్చి యాచక్రిజోడుగాను।
వారు గూర్చుండ బెట్టిరవ్వేల ఫణీంద్ర। శైలపతియాసతిని జూచి సంధ్యవా
ర్చె॥ వ॥ ఆ సమయంబున వసిష్ఠాది మహామునులును సనకాదియోగివరు
లును నింద్రాది దేవతలును గరుడగంధర్వాదు లానందంబున లక్ష్మీనారా
యణుల నీక్షించుచుండగా నిదిశుభలగ్నం బంచు నందున్న జ్యోతిర్విదులు
సెప్పగా విని వకుళమాలిక పసుపు కుంకుమ మొదలైన మంగళద్రవ్యంబులు
పైడి వళ్లెరంబుతో దెచ్చి స్వామిసన్నిధియందుంచి హరి కలంకారంబు
జేయుమని సిరికి జెప్పిన విని లేచి నిజేశ్వరునకు శృంగారంబు జేసె నంత కుబే
రుండు దివ్యరత్నభూషణాంబరములు దెచ్చి లక్ష్మికందిచ్చె నప్పుడా భూష
ణాంబరంబు లా స్వామి కలంకరించి రమాదేవి సంతసించె నంత వసిష్ఠకశ్య
పాత్రి ప్రముఖమహామునులకు జక్రిలోకవిడంబనార్థముగా నమస్కరించె
నా సమయంబున వసిష్ఠుండు॥ తే॥ ముత్యములజతురశ్రమముగ వివాహ। వేది
కను వేగరచియించి వేంకటాద్రి। పతిని సతినుంచి తత్పూర్వభాగమందు। హో
మకుండము నిర్మించి నేమముగను॥ వ॥ యజుశ్శాఖానుక్రమంబుగా వైఖానస
సూత్రోక్తంబుగా బుణ్యాహవాచనాది శుభకృత్యంబు లాచరించి సభా
తాంబూలంబు లిప్పించి తదనంతరం బా హరి నిజూచి కులదేవత యెవ్వరని య
డిగిన బాంధవులకు మాకు శమీవృక్షంబే కులదేవతయని చక్రివచింపగా
విని వసిష్ఠుండు శమీవృక్షం బెందుండు నని యడిగిన గుమారధారాతీర్థ
సమీపంబున నందున్నదియని కుంభసంభవుండు చెప్పె నంత మంగళవాద్యం
బులు మొరయ బ్రాహ్మణులతోడ నరిగి హరి శమీవృక్షంబునకు బ్రదక్షిణ
నమస్కారంబులు చేసి పూజించి నిర్విఘ్నంబుగా వివాహము నెఱవేర్ప
మని ప్రార్థించి తద్వృక్షశాఖను గ్రహించి శిరసావహించికొని వచ్చి
మాకులదేవత నెచ్చట నుంచవలయునని యోజింపగా విని నారదుండు వరా
హస్వామిసాన్నిధ్యంబున నందుంచవచ్చుననిన సమ్మతించి వచ్చి కిటిదేవాను
మతంబున దత్సాన్నిధ్యమందు ముక్తాతండులరాశులమీద గులదేవతను
నిల్పి తదుపరి నూతనవస్త్రయుగ్మంబునుంచి పూజించి యఖండదీపం
బు బెట్టించి మ్రొక్కి క్రోధస్వామి నీక్షించి యిట్లనియె॥ సీ॥ శ్రీవరాహ
స్వామి నీవు భూదేవి రావలయు నిప్పుడు నా వివాహమునకు। బైనమైరమ్మ
న్న బలికె నిట్లని పోత్రి క్షేత్రమంతయు ఫలించినదిగనుక। రాదీరదిపుడు
నిర్ణయముగ నామారు వకుళయ పెండ్లికి వచ్చు బొమ్ము। మనవుడు నటులైన
నానతియ్యడు పోయివచ్చెదమని పల్కి మెచ్చికలర। నవల బ్రహ్మను జూచి
ప్రయాణభేరి। నీవు వేయింపుమని పల్కగా విరించి। నేడు సంతర్పణంబిక
నలిచి చేసి। పోవుదము తేపిపడుబాల ప్రొద్దుపోయె॥ వ॥ అని పలికిన య

జుంజూచి హరి యిట్లనియె॥ ఆ॥ దేశకాలను దెలియకీ యత్నంబు। నీవు
సేయబూని నావుతలచి। నపుడుదొరకునే పదార్థంబులద్రిపై। ననినజక్రి
కిట్టులనియె శివుడు॥ క॥ చేసినయత్నము పూర్తిగ। చేసిగదా మేలునిపుడు
చెందవలయునే। డీసంతర్పణ జేయక। గాసిలి యిపుడటకు పోవ
గారాదుహరీ॥ చ॥ అని యభవుండునుం దనకు నప్పుడు సెప్పగ నవ్విశోం
చున। వ్వనజదళాక్షు డర్థమును వార్ధిజనందడుగంగ బూని సిగ్గునమగ
వాడనై సతినిగోరి వరాలిపు డిమ్ము నాకటం। చును బతిమాలనే ననిన
శూలిని బ్రహ్మనుగూడి గ్రక్కునన్॥ వ॥ వల్మీక సమీపంబున బార్వతీ
భారతీ ప్రముఖ సువాసినుల మధ్యంబున గూర్చుండియున్న లక్ష్మితో
జెప్పకపోయి పుష్కరిణీతీర వరాశ్వత్థవృక్షచ్ఛాయయందు గూర్చుండి
కుబేరుని దగ్గఱికి బిలిచి యేకాంతంబుగా హరి యిట్లనియె॥ సీ॥ ధనదా
వివాహ యత్నము నేనుజేసితి విత్తంబు లేదిప్పు డబ్ధిసుతను। నాపెండ్లి
కిప్పుడు ధనం బిమ్మనుటకును నాకు సంకోశమైనది రయమున। నీవు ద్రవ్య
మునిమ్ము నేవడిపత్రంబు వ్రాసి యిచ్చెదను సంవత్సరమున। కొక
మాటువడ్డినీ కొప్పించుచుండుదు గలియుగాంతమున నిష్కర్ష గాను।
మొదలుదీర్చెద నీమాట మోసమనుచు। దలచి వేదనవలదు విధాతనా
కని। శంభు నొకనిలిఖిత మందుసాక్షి జేసి। వ్రాసియిచ్చెద నన ధననాథు
డపుడు॥ సీ॥ పలికెనిట్లనుచునో పద్మాక్షమీకృప నిపుడు గల్గిన ద్రవ్య
మెంతయైన। నిచ్చెదగాక వడ్డియ్యనేటికివివాహంబైనజాలు మాకందఱి
కిని। యిదిమహాసంతోష మింతకన్నను లాభమెక్కువేమనిన లక్ష్మీశ్వరుం
డు। నవ్వియిట్లనియెదానము నేనుగొనుటకుదగదని వడ్డిపత్రంబు వ్రాసి।
ప్రేమతోనింవాసంగెద రామకొంకి। నిష్కములు శీఘ్రముగనిమ్ము నిర్మ
లాత్మ। యనిహాసగజెప్పి శ్రీవేంకటాద్రి విభుడు। పద్మజనిశంభునీక్షించి
పలికెనిట్లు॥ చ॥ అజహరులార యీ కలియుగాంతము వచ్చెడుదాక ధనవ్య
మా। భుజగగిరీంద్రమందు బరిపూర్ణవిలాసము లద్భుతంబుగా। నుజ
నులకెల్ల మెచ్చుగనుజూపి వరంబులనిచ్చి విత్తమున్। నిజముగసంగ్రహిం
చియట నేను గుబేరునకప్పుదీర్చెదన్॥ తే॥ మీరు సాక్షిరులనిపల్కి భూరిక
నక। పత్రికప్పుడు దెప్పించి పంక్తులమర। దడయకప్పుడె వ్రాసివిధాతచేతి।
కిచ్చివచియింపు మన వజుం డిట్లు సదివె॥ సీ॥ శ్రీకరలీల స్వస్తిశ్రీజయా
భ్యుదయాష్టావశద్వాపరాంతమందు। గల కలినాది వేంకటనాయకుడు
ధనపతికొసంగిన వడ్డిపత్రమిట్లు। యనినను నా వివాహమునకు నీచేత
నప్పుగా గైకొని నట్టిరామ। టెంకినిష్కములు కోటియు జతుర్దశలక్ష
లందుకు వడ్డిసహస్రనిష్క। ములను ప్రతివత్సరముదీర్చి మొనయుకలి

యు। గాంతమున నేను గైకొనినంతవిత్త। మియ్యగల వార మజరుద్రు
లిందుకిపుడు। సాక్షులశ్వత్థుడిచ్చట సాక్షినిజము॥ తే॥ ఇట్లని మాసమ్మ
తిని వ్రాసియిచ్చినట్టి। స్వకరలిఖితంబుననుముచ్చటగను వ్రాసి। నట్టిపత్రంబు
పద్మజుండమరజదివి। శంకరునిచేతికియ్యగా సమ్మతించి॥ వ॥ అప్పుడాలి
ఖితంబాశివుండుగైకొని కుబేరునికిచ్చె నప్పుడా ధనేశ్వరుండు పత్రంబుచే
కొనిహరికానిష్కంబులెంచియిచ్చినగ్రహించియాహరిక్రమ్మఱగు బేరునివ
శంబుగానాధనంబునుంచికావలయుపదార్థంబుల దెప్పింపుమనియానతిచ్చి
నధనదుండాహరియాజ్ఞధారియై మంగళసూత్రాది భూషణాంబరంబును
దండులాదిపదార్థంబులనుదెప్పించె నంత స్వామివారుపావకునితో ద్వారగా
పాకప్రయత్నంబుజేయుమనిచెప్పుటకు షణ్ముఖునంపింపగా నరిగి పాకంబు
జేయుమని హరిసీతో జెప్పుమనెననవిని పాత్రలు లేక నెట్లుసేతుననిహుతా
శనుండువల్కగా మరలంజనిసేనాని శ్రీనివాసునకావార్తవిన్నవింపగానాల
కించి బ్రహ్మాదులు వినుచుండగా నవ్వి నారాయణుం డిట్లనియె॥ సీ॥ పర
దేశిపెండ్లికి బాత్రలెందుండు నిం దమరు పుష్కరిణి దివ్యాన్నపాత్ర।
పరిశోభితంబైన పాపవినాశమే శుద్ధోదకమునకు శుద్ధపాత్ర। యాకాశ
గంగయ యన్నపుపాత్ర గోగర్భంబ పరమాన్నగుప్తపాత్ర। గురుతరం
బైన తుంబురుకోన చిత్రాన్నపాత్ర శాకముల నేర్పరచి సేయ। బాత్రఘన
దేవతీర్థంబుభక్ష్యములను। గోరికావింప బాత్రకుమారధార। పచ్చడులు
సేయ నగుపాత్ర పాండుతీర్థ। మనుచు జెప్పుము హవ్యవాహనునకనఘ॥
వ॥ అనిహాస్యవినోదంబుగాబలికినవిని యాస్వామికి నమస్కరించి యష్టవసు
వు లతడుయపాత్రల దెప్పించి యొసంగి రందగ్ని దేవుండు శీఘ్రంబుగా పా
కంబు జేసి భోజనప్రయత్నంబు జేయింపుడనినవిని హరికార్తికేయునిబిలిచి
బ్రాహ్మణభోజనంబునకు బాండవతీర్థంబు మొదలుకొని శ్రీశైలపర్యంతం
బు జదరంబు జేయించి సభవారితో సాన్నంబులుచేయుండని చెప్పుమనగ న
తడాపనులు జేసె నప్పుడమ్మునిముఖ్యులు స్నాన సంధ్యాది సత్కృత్యంబు
లాచరించిపంక్తులుసాగి కూర్చుండగా వద్మాక్షుండజంబిల్చియనర్పితాన్నం
బు బ్రాహ్మణయోగ్యంబుగాదు కావున నహోబిలనారసింహులకు దేవ
తార్పణం జేయు మనగావిని పద్మజుండు శుచీభూతుండై నృసింహాదుల దేవు
నర్చించి ధూపదీపనైవేద్యంబులిచ్చి వైశ్వదేవబలిహరణాదినిత్యకర్మం
బు లాచరించె నప్పుడు శ్రీనివాసు డాజ్ఞాపింపగా బవనుండుకదలి పర్ణంబు
లుంచి పాత్రాభిఘారంబు జేసివచ్చె నానమయంబునందు గమలజుండేకో
విష్ణు ర్మహద్భూత మ్మనుమంత్రంబునం జేసె, దేవతలు కొందరు ధూపారా
త్రికలుచేకొని పంక్తిప్రదక్షిణంబు జేసివచ్చి రాసమయంబునందు గమల

జగ్గడేకోవిష్ణుర్మమధ్యాత్మను మంత్రంబుసాంగంబుగాఁ జెప్పి శుభాక్షతో
దకంబు విడిచి సర్వంబును శ్రీకృష్ణార్పణమస్తని యందఱికాపోశనంబు లి
య్యఁగాఁబుచ్చికొని గోవిందనామభజనంబు జేయుచు వరాహ భూదేవతల
తోడ నందఱుభుజించుచున్న వరుణదేవుండందఱికి నుదకంబొసంగె మన్మ
థుండు నాంజనేయుండుపంక్తులవెంబడిదిరుగుచు బ్రొద్దుపోయినది సావ
కాశముగా భోజనంబులుచేయుండని యుపచారంబులు చెప్పుచుండఁగా సభ
వారుభక్ష్యభోజ్య లేహ్యచోష్యపానీయంబులచే బరితృప్తిం బొంది యుత్త
నిచేనుత్తరాపోశనంబులు దీసికొని లేచి వదనపాణిపాదప్రక్షాళనాచమనం
బులుచేసివచ్చి తమస్థలంబునందుగూర్చుండి వారువేదఘోషణంబుచేయ
శ్రీనివాసుండుసభా తాంబూలంబులిప్పించి ద్విజులకొక్కొక్కనిష్కం
బును ఋషులకు రెండేసి నిష్కంబులు చొప్పున దక్షిణలిప్పించి సభా
నమస్కారంబులుచేసి యాశీర్వాద మంత్రాక్షతంబులుగైకొని పుత్రకళ
త్రాది పాత్రులతోడశిరసావహించె నంత హరిహరబ్రహ్మేంద్రాదులు ని
జభార్యాసమేతులై భుజించినపిమ్మట దక్కిన హవ్యవాహన వచచరప్రము
ఖులారగించి లేచిరి బర్హిష్యుండు పాకపాత్రలు పరిశుద్ధంబును చేసెనంత॥
తే॥ హరివివాహంబునకు వచ్చినట్టిబ్రహ్మ। ముఖ్యులందరు భోజనములను
జేసి। రింక నిచ్చట నాకుండ నేమిమేరు। భూధరంబున నాదిక్కుఁబోయివ
త్తు॥ తే॥ చంద్రదనీవింక వేంకటాచలముమీఁద। సకలసురముని ముఖ్యులుసం
తసించు। కొలఁదిగ వెన్నెల సంతతనెఱపుమనుచు। జెప్పిచనినట్ల నపరాద్రి
జేరెనినుడు॥ సీ॥ అబ్జబాంధవుఁ డిట్టులపరాబ్ధిఁ గ్రుంకఁగా నపుడహా గిరినుండు
నట్టిలక్ష్మి। మొదలైనసతులను ముచ్చటగాఁజూడ హేమాంబరము ధరి
యించిపద్మ। రాగభూషణములు రక్తచందనమును బనుపుకుంకుమదా
ల్చి భక్తిమెఱయు। బశ్చిమాశాకాంత పైనమైవచ్చెనో యనగసంధ్యారా
గమతిశయిల్లె। నందుచే పార్వతీప్రముఖాబ్జముఖులు। మణులభూషణముల
శక్తిమములుమించె। బత్తులారత్నములుసూది ఫలములనుచు। మొక్కుట
కుబొరచుగతి జెట్లమీఁద ప్రాలె॥ తే॥ విపులనీలాంబరము నిండవిమలమౌక్తి
కములగుమిగూర్చి శేమనగంటుపైన। గట్టినటువంటి చందురాకరణిదార। క
లనుగూడినభంబు ప్రకాశమునగె॥ సీ॥ జలధినుప్పొంగించి జలరుహావం
క్తులనీక్షించి నోళ్లుమూయించిబెంచి। కుముదసంతతులను ప్రమోదంబునొం
దించితొలఁగక శుభ్రకాంతులనుజెంచి। విరహులనలయించి విరసముల్గలి
గించి చక్రవాకులవేడ్క లాక్రమించి। చీకటిగబిరిచి దిగుబటాకులదీవ
ములమాడ్కి వెలిగించి మొనసిమించి। చలువచీరలు సాన్నదేశములనిండ।
బఱచినటువలె వెన్నెల బ్రబలఁజేసి। పూర్వదిక్సతి నీక్షియవముననయికరణి

నరగవచ్చుచుండెనా చంద్రుడంత॥ చ॥ వనగిరిసాను శృంగముల వారి
జసంభవుఁడాదిగామహా। మునులు శివుండు దిక్పతులు మోహములుప్పతి
లంగ గామినీ। జనముల గూడియుండగను శౌరిమహానియమంబుతో సిరిన్।
నెనరునవక్షమందిడక నేలరచించు జిగుళ్ళపాన్పులన్॥ ఆ॥ వకుళవద్దలక్ష్మి
వల్మీకవివరంబు। చెరతశౌరియు వసియించెయొక్క। రొకరినంటకుండుటుం
టవాగనికలం। కమునుబొంది రోషకలితుఁడగుచు॥ క॥ నాతోడబుట్టివెలసి
న। శ్రీతరుణీమణిని వేటుజేసినదనుజా। రాతికి నేనుపకారము। జేతునె
నేననుచు జలసిడిముడిపడుచున్॥ తే॥ చెలువమలరగ హరియురస్థలినిభోగ।
లీలవెలయగమునుపవ్వాళించులక్ష్మి। రాగవిరహితయై కొండరాతిమీఁద।
నిపుడుశయనించియున్నదే నెట్లసూతు॥ సీ॥ చెనటియై భృగుడుచేసినపనిక
లికిగొల్లాపురమందున్న లక్ష్మినిటకు। మొదటబిల్పింపక మోసంబుజే
సిమాయలువన్నితనకు దలంటువేళ। బిలిపించనికనైన ప్రేమమీరంగను
రమనుంచుకొని యుండుసరచునమ్మి। వచ్చితిశ్రీరమావనితనాహరి తెలి
జేసిన విధముజూచితిని గనులు। చల్లనాయెను నేను నాచలముదీఱ।
నేమిజేయుదునని క్రోధ మినుమడింప। శ్రీశునేత్రాబ్జముల నిండ శీతకిర
ణ। తతినిపుడు సొన్పిముకుళితములనుజేసి॥ తే॥ రెండుజాములదనుకనీరీతి
మేను। మఱచిశయనింపు మోహభావమఱదియుచు। హెచ్చిహిమకిరణు
డు శాపమిచ్చెనేమొ। యనగహరినిద్ర జెందా దేహంబుమఱచి॥ తే॥ తలిరు
బానుపుపై విశ్వతైజసులను। గడచిప్రాజ్ఞనిదాటి యఖండతుర్య। మందమ
రబొంది తదతీతమైన సుఖము। ననుభవించుచునుండె బద్మాక్షుఁడచట॥
క॥ అంతటవనరులపై శ్రీ। కాంతామణినిదుర జెందగా జూచిమహా। వింతల
వెలవెల్లఁబోవుచు। సంతోషము లేక చిక్కనగమగు పగిదిన్॥ సీ॥ శుక్లపక్ష
మినాటి సోము డాలోచించి తలచెనిట్లని రమాతరుణికిచట। నలుకదీరిచి
వక్షమందుంచి కొనియుండక ఱజేసిగగనరాజేంద్రసుతను। దా బెండ్లియాడ
నుదయ లేక విష్ణుండు దలచెదగా యావిధాతముఖులు। నిపుడైననురము
నంటిందిరనిడికొని యేలుచుండు వివాహమేలయనక। పెద్దలై శౌరికిక మీఁ
ద బెండ్లిచేయు। వచ్చినందున వీరిని వనములందు। జీకటినిద్రోసిపోయె
దగాక యనిన। చందమునబశ్చిమాబ్ధికి చనుచుచుండె॥ చ॥ తమవిటుడ
ల్లిపోవగను దారలువిన్నదనంబు నొందుచున్। గ్రమముగ జంద్రుతోడు
తనుగ్రక్కున బోవుచునుండెనప్పుడే। కుముదము లాప్తుడేగుటకు గ్రూరుడు
వచ్చుట కార్తిబొందుచున్। భ్రమరయుచు నప్పులందొడుగు భావముగా
ముకుళించె అన్నలన్॥ ఉ॥ అప్పుడు చంద్రుడేగ నికనంబుజ మిత్రుడుజాము
శేయికే + తెప్పనవచ్చువాడు చను దేరకమున్న విరించి ముఖ్యులన్। ద

ప్పక చూడవచ్చునని దామసి నల్లని చీరగట్టెతా। నొప్పుచుబోయెవోయ
నగనుబ్బుచు జీకటిం గ్రమ్మె కొండపై॥ సీ॥ ఆచీకటిని జూచియ ద్రిరూపము
దాల్చు పన్నగేంద్రుడు నిజఫణములెత్తి। హరిహరబ్రహ్మాదు లంగనలను
గూడి యుండగా జీకటిందుండదగునె। యనిఫణామణులమహాప్రకాశము
జేసి నాడో కోయనురీతినగముమీద। జ్యోతిర్లతావళుల్ చూపట్టెహే
మాద్రికీ వలదట్టమై హెచ్చియున్న। చీకటిని పట్టికొట్టెదగాక యనుచు
నలుక దీపింప నరుదెంచె ననినరీతి। మిహిరుడుదయగిరీంద్రసమీపమున
కు। వచ్చుచుండగ దిమిరంబు లెచ్చు వెలిచె॥ చ॥ జలరుహసంభవాదు
లను సంతసముప్పతిల్లంగ వేంకటా। చలమున జూచుచుంటినిదె సప్త
తురంగుడు వచ్చు నిచ్చటన్। నిలిచిన గొట్టునోయనుచు నీచతమంబపరా
ద్రిదారినే। కలగుచుబోయెనన్నిటుల గాంచన శైలముగాటుకొందగన్॥
గీ॥ హరని లేపి పెండ్లికంపించుటకు శుభ్ర। వస్త్రమును ధరించి వసుధపైకి।
ప్రజ్ఞకాబ్జనేత్ర భక్తితో వచ్చునో। యనగ దూర్పువెల్ల నాయెనంత॥ గీ॥
పసుపుసున్నము బంగారు పళ్లెమందు। జలముతో గల్పి వేంకటేశ్వరున
కార। తిచ్చుటకు ఛాయ యను భామ దెచ్చెననగ। నమరతూర్పున నరు
ణోదయంబునయ్యె॥ క॥ మక్కువతో హరి పెండ్లికి। గ్రక్కున బోవలయు
ననెడి కై వడినపుడే। చక్కనియుదయాచలమం। దెక్కి దివాకరుడు వేంక
టేశ్వరమొరమ్రున్॥ తే॥ జూడగా జంద్రకిరణవిస్ఫూర్తిచేత। నచట నా
రేయిముకుళించి నట్టినేత్ర। జలజములు సూర్యకిరణసంస్పర్శవలన। వి
కసితములయ్యె ననినట్లు విష్ణుడపుడు॥ తే॥ కనులు దెఱచి వినోదియై కమల
ముఖము। జూచి సంతోషచిత్తుడై లేచి యచట। నలినజాభవముఖుల
పైనములుచేయ। మనగవినిచని విహగేంద్రుడట్లజేసె॥ గీ॥ హెచ్చుమిత్రు
డు తముప్రోవవచ్చినపుడు। శత్రుడగుచంద్రుడలుకతో జనుటవలన। న
వ్వెనోయను విధముగా నళినసమితి। సరసమొప్పగవికసింప సాగెనంత॥
క॥ సరసిజములలో రాతిరి। చెఱలుండినయళులు లేచి జిరజిర మనియ।
త్తఱిగమలంబుల బొదలెడి। కరణినఝుంకృతులొనర్చికదియుచునుండెన్॥
తే॥ కలకలధ్వను లెసగ ఖగంబులెల్ల। శౌరి పెండ్లికి రమ్మందునరభసము
గ। బొసగదిగ్దేవతల బిల్వబోయినటుల। జెలగి కూయుచు సకలదిక్కు
లకుచనియె॥ ఉ॥ పీతనిజప్రకాశమును బెంచుచు వృక్షలతాదిదిక్పర।
వ్రాతములందు గప్పుచును వచ్చుదివాకరు జూచి లేచియా। ధాతృముఖా
మరార్యులను దావనులున్ హరియున్ శివుండు వి। ఖ్యాతిగనుండుపుష్క
రిణి గట్టున జేరి యథాక్రమంబుగన్॥ శా॥ స్నానార్ఘ్యాదిక నిత్యనిర్మల
విధుల్ జాగ్రత్తగా దీర్చిరం। దానారయణుడెండమించు నిశలెం డంచు

స్ప్రియాణంబులై। యానందంబున భార్యలన్ సుతుల నెయ్యంబొప్పతో
డ్కొంచురా। గానాగేంద్ర గిరీశుబేర్కొనుచు సత్కల్యాణముల్ పా
డుచున్॥ శా॥ ముత్తైదుల్పనుచుండగా ద్విజులు తాముల్ నాల్గువేదంబు
లె। త్తైత్తెంతోరభసంబుగా జదువ నందింద్రాణి దేవాంగనల్। ముత్తెం
బుల్విరులున్ శుభాక్షతములున్ ముఖ్యంబుగాబూనుచున్। జిత్తంబుల్మొద
మొంద సేసలిడిరా శ్రీస్వామిశీర్షంబునన్॥ ఆ॥ హేమరథముమీద నిందిర
పుష్పరథంబుమీద వకుళ తార్క్ష్యవాహ। నంబుమీద జక్రి నందిపైరు
ద్రుండు। హంసవాహనంబునందు బ్రహ్మ॥ సీ॥ ఎక్కి రిపునహూతు డిభ
మంద్రుడగరుపై ననలుండుమహిషంబునందు యముడు। నరునిపైనైరు
తుం డిరవొందు మకరంబుపై జలేశుడుజింకపై బవనుడు। హయముపై
ధనదుండు నవలతక్కినవారు వారివారికి దగు వాహనముల। యందుబత్నీ
యుక్తులగుచు గూర్చుండిర త్తరి హరిముందఱ ధాతచనగ। గుడినిరుద్రుం
డు శ్రీసతి యెడమదిక్కు। వెనుక శరజన్ము డరుదుగా వివిధవాద్య।
రవము లతిశయముగ నంబరంబునిండ। తగుబిరుదులెత్తి మాగధు ల్బొ
గడుచుండ॥ తే॥ గొడుగు శేషుడుబట్టగా గుడియెడమల। నమరిపవనుడు
ఘనచామరములు వీవ। భక్తిమెఱయగ సేనాధిపతిముదమున। నాల
వట్టము పట్ట శేషాద్రిడిగ్గి॥ వ॥ సేల యీనినచందంబున నెరసి కపిలతీర్థ
మార్గంబునం జనిచని శుకాశ్రమంబునకు బోవుచుండగా వ్యాసాత్మజుం
డాస్వామి కెదురుగా వచ్చి తోడ్కొనిపోయి సుస్థలంబునందుంచి నిజ
యోగప్రభావంబున సకలపదార్థాకర్షంబు జేసి హరిహర బ్రహ్మాదులకు
విందు సేయించి నయ్యష్టమినాటిరాత్రి హరి గంధర్వ యక్షకిన్నర గా
నంబు లాలకించుచు రంభాద్యప్సరస స్త్రీలనృత్యంబు లీక్షించుచు సామ
గానంబులు విని విని చొక్కి కుసుమశయ్యలయందు విశ్రమించి లేచి
యమ్మరుడు నారాయణవనపురసమీపంబున కేగ నాకాశరాజు హితమం
త్రి పురోహిత సహితంబుగా జతురంగబలములతోడ నాచక్రి కెదురుగా
వచ్చి పూజాలింగనాది సత్కృత్యంబు లాచరించి వీథిప్రదక్షిణంబుగా
దోడ్కొని వచ్చి విడిదియందుంచి హరితమంబున నిజమందిరంబు జేరి
తొండమానుని శౌరి సాన్నిధ్యంబునకు బంపింపగా నతం డరిగి యచ్చట
హరిహర బ్రహ్మాదులకు భోజనంబు చేయించి తాంబూలంబు లిప్పించి
నిజగృహంబున కరిగె నచ్చట గురువాక్యానుసరణంబుగా నాకాశనృపతి
మంగళస్నానంబు జేసి నాదినవగ్రహయజ్ఞము మొదలయిన వివాహ
కృత్యంబు లాచరించె నంత॥ సీ॥ అస్తమయము గాగ హరితోడ విడిదిలో
బ్రహ్మరుద్రాదులు భుజియించి। నిదురించి రావల నుదయపర్వతముపై

నరుణోదయం బయ్యె నపుడె లేచి । యందఱు స్నానసంధ్యాది కృత్యం
బులు నెఱవేర్చి రటుమీఁద హరియు స్నాన । సంధ్యాదు లొనరించి సం
తోష మొసగ వసిష్ఠ సంయమిని వీక్షించి పలికె । నేను లక్ష్మియు నజు
డును నీవు వకుళ । మాలికయు భుక్తిగొనక నేఁడుమువనుండ । వలెగడా
కన్య నొసగెడి వారియింట । గగననృపుడు ధరాదేవి కన్యకయును॥ తే॥
తొండమానుండును బురోహితుండు నైన । సురగురుండు భుజింప
కచ్చోటదగిన । నియమమున నుండవలెగాని నిలిచినట్టి । వారలందఱు
భుజియింపవచ్చు గనుక॥ వ॥ త్వరగా బ్రాహ్మణభోజనంబు జేయింపం
దగు ననిన విని వసిష్ఠుండు కుబేరున కావృత్తాంతంబంతయుం జెప్పి పంప
గా నతం డరిగి యుపవాస నియమ సంతర్పణ ప్రకారం బాకాశరాజునకు
జెప్ప నానృపాలుండు సమ్మతించి మధ్యాహ్నంబునకు బ్రాహ్మణ సంత
ర్పణంబు జేయించి యొక్కొక్క నిష్కంబు చొప్పున దక్షిణయు దాం
బూలంబు లిప్పించి ప్రొద్దుగ్రుంకిన పదుమూఁడుగడియలకు ముహూర్తం
బు గావలయు గనుక దగు మంగళద్రవ్యంబులు వివాహమంటపమం దుం
చుండని పరిచారకులకు నియమించి పురోహిత బంధుమిత్రానుజులతోడ
ధరణీదేవి సువాసినులతో దోడ్కొని సాయంకాలంబున హరి యున్న
విడిదికి బోయి నక్షత్ర సమూహ పరివృతుం డైన సుధాకరునిచందంబున
బ్రహ్మ రుద్రాదుల మధ్యంబున రత్నపీఠంబునందు గూర్చుండి యున్న
హరిని జూచి యానందించి వసిష్ఠాదిమునులం జూచి స్వామివారిం దో
డ్కొని మీరందఱును రావలయు నని ప్రార్థించె నప్పుడా వసిష్ఠుండు శ్రీ
స్వామివారిని బూజింపుమని చెప్పిన విని ధరణీదేవి సంకోచంబుతో సరుం
ధతిని మున్నిడికొని భయభక్తు లెసగ స్వామికి దివ్యవస్త్రాభరణ చందన
తాంబూలంబు లర్పించి పుష్పహారంబు కంఠమందునుంచి కృతార్థురాల
నైతినని సంతోషించె దొండమానుండు సభాతాంబూలంబు లిప్పించె
దదనంతరంబున॥ సీ॥ ఐరావతముమీఁద హరిని శ్రీసతినుంచికొని రాజవీ
థులం గోరిరాగ। వివిధంబు లగు చతుర్వేదఘోషణములు ఘనయక్షగం
ధర్వగానములును । మిన్నంది ఘోషింప మొఱయుచు రంభాది సతులునృ
త్తంబులు సల్పగాను । ఘనతర కరదీప గగనబాణంబులు పెక్కుదిక్కు
లను దీపింపగాను । సకలదిక్పతులును బద్మసంభవుఁడును । గొలువగాజ
క్రిసంతోషకలితుఁడగుచు । నిర్మలుం డగు నాకాశనృపతి నగరు। సేరు
టకు వచ్చి మందిరద్వారమందు॥ తే॥ నిలువ మంగళవాద్యము ల్మెరసి
మెఱయ । దొండమానునిభార్య సంతోష మొసగ । నైదువల [illegible]
ట్టి హరికి సిరికి నిష్టముగ మంగళారతులిచ్చి రపుడు॥ తనకును సిరి కార

తులి । చ్చినవారికి పీఁటములను జీనాంబరముల్ । ఘనమతి వరనిష్క
ములును । జెనుపుగ నిప్పించె నాకుబేరుని చేతన్॥ వ॥ అంత నా శ్రీనివా
సుండై రావతంబు డిగ్గి లక్ష్మికరంబు బట్టికొని బ్రహ్మరుద్రాదులతోడ నం
తఃపురంబులో బ్రవేశించి కల్యాణమంటపంబులో జతురస్రరత్న వేది
కలయం దున్న హేమసింహాసనంబుమీఁద లక్ష్మీసమేతంబుగా గూర్చుం
డగా శాస్త్రోక్తంబుగా నాకాశరాజు నిశ్చితార్థంబు జేయించె నంత॥
సీ॥ అమర పద్మావతి కనసూయ మొదలైన నైదువలెల్ల సన్మోద మొసగ।
భాసుర నూతనాభరణంబులును నవ్యచేల చందన పుష్పమాలికలును।
గాటుగ కుంకుమక్రమ మొప్పగా నలంకారంబు జేసి శ్రీ గౌరిచెంత ।
నుంచి పూజలను జేయించిరి ఋషులు కన్యావరణము జేసి రచట నవల ।
సుతను దీవించి మంగళసూత్రముఁ గుత। గట్టనా ధరణీదేవి కన్యతోడ। గూడ
నైదువలను దోడుకొని వివాహ । మంటపము జేర వచ్చి సమ్మదముగాను॥
తే॥ తూర్పుముఖముగ సుతనుంచె దోయజాక్షు। డచటఁ బశ్చిమముఖముగా
నలరుచుండె । నలఘుమంగళవాద్యంబు లన్నిదిశల । నురుతరంబుగ ఘో
షించుచుండె నంత॥ క॥ గడియారము చూచుచు నిప్పుడిదె శుభలగ్నమను
చుబురుహూతాదుల్ । తడయక చెప్పగ నృపుడ। క్కడ హరిసాన్నిధ్యమునకు
గ్రక్కున వచ్చెన్॥ సీ॥ అచ్చట దగు వివాహక్రియలు వసిష్ఠమౌని చేయింప
గ్రమముగ జేసియపుడు। నూతనధర్మయజ్ఞోపవీతముల్ ధరియించి కంకణ
ధారణంబు । జేయించికొనియున్న శ్రీహరిపాదపద్మముల బంగరుపళ్లెరము
ననుంచి । తపసులు పురుషసూక్తము పఠింపగ పుణ్యతీర్థ మానృపుభార్య
తెచ్చియొసగ। భూవరుడు శుభసంకల్పపూర్వకముగ । హరిపదంబులు గడి
గి యాయమలతీర్థ। మపుడు శిరసావహించి భార్యాత్మజాది। బంధుమిత్రుల
శిరములపై నజల్లి॥ సీ॥ ఆచక్రి కాచమనార్ఘ్యముల్మధుపర్క మిచ్చి పద్మా
వతి నల్లబిలిచి । జగదీశుడవలనుండగ నిరువురకుమధ్యమున దెరగట్టించి
మొదటనిల్చి । యనుమతంబున నృపు డత్రిగోత్రజను వీరసుమానాథపు
త్రిక సుధర్మ । రాజాత్మజుఁడ నభోరాజాఖ్యుడ మనేను నా కన్యనిచ్చెద నీకు
గరుణ। నగ్నిసాక్షిగ జేపట్టు మంబుజాక్ష। యనగ విని చక్రి సంతోష మతి
శయింప । సకలసురమునిముఖ్యులు సాక్షిగాగ । నా వసిష్ఠానుమతి నిట్టులని
యెనపుడు॥ వ॥ వసిష్ఠగోత్రోద్భవ సూరసేనాత్మజ వసుదేవపుత్రుండనై
వాసుదేవాభిధానంబునొంది శ్రీవేంకటేశ్వరుండనైన నీయత్రిగోత్రసం
జాతయైన పద్మావతి నగ్నిసాక్షిగా పాణిగ్రహణంబు జేసెద నని పల్కిన
విని [illegible] హరికిని వరదక్షిణకోటినిష్కంబులు సమర్పించి తదనంత
రంబున దివ్య[illegible]భ వస్త్రంబులు జీవరత్నకలిత శతభారకిరీటంబును

నూఱు బారువులదియు నేబది బారువులదియు నిరువదియైదు బారంబుల
దియు నీ ప్రకారంబుగా మూడుబంగారుకంచెలను నవరత్నఖచిత
పతకహారంబు లారునొక్కకటియు మఱియు నొక్క దివ్యమౌక్తికహారం
బును నింబఫలప్రమాణంబులైన ముత్యాలపోగులు రెండుజోళ్లును వెల
లేనిభుజకీర్తులును నాగాభరణంబులును నలువైనాలుగవరంజి నందిటి
తాయతులును వజ్రపద్మరాగకాంతుల నొప్పిన ద్వాత్రింశద్భారకంక
ణంబులును వీరముద్రాద్యంగుళ్యాభరణంబును బంచాశద్భారకనకకటి
సూత్రంబును గంఠాదిపాదపర్యంతం బావరించిన యేకాదశశతభారవజ్ర
కవచంబును నష్టాదశభార కనకమయ పాదుకాయుగ్మంబును పరిమళ
గంధ పారిజాతపుష్పహారంబులును శ్రీనివాసున కలంకారంబు జేసి
ఋషులు మంగళాష్టకంబులు చదువగా కుశపుష్ప హిరణ్యాక్షతోదకం
బులు చేపట్టి కనకరత్నాభరణభూషిత యైన కన్యకను హరికి ధారాదత్తం
బు జేసి యానందబాష్పపూరిత లోచనుండై ధర్మార్థ కామమోక్ష సంక
ల్పంబులయం దీ కన్యక ననువర్తించి రక్షింపవయ్యా యో స్వామీ యని
ప్రార్థింపగా నిని హరిమహాప్రసాదంబుగా తద్వాక్యంబు నంగీకరించె నంత
మాంగల్యకంకణధారణంబులును వతుతారోహణంబును బ్రధానహో
మంబును సప్తపదాతిక్రమంబును లాజహోమంబును నరుంధత్యాది
పతివ్రతావలోకంబును స్థాలీకనంబును నివి మొదలైన వివాహకృత్యం
బులను సురగురువసిష్ఠాత్రి ప్రముఖులు నెరవేర్చి రప్పుడు రాజేంద్రుండు
షోడశమహాదానంబులు చేసి గంధాక్షతపుష్పంబు లొసగి పూజచేసి
ఫలదక్షిణాతాంబూలంబులు సకలజనుల కిప్పించె నంత॥ సీ॥ బ్రహ్మ
రుద్రాదుల పంక్తులనడుముగా బేరైన నవరత్నపీఠముంచి । హేమవజ్ర
కలితదీపస్తంభములమీద బహుళమాణిక్యదీపముల బెట్టి । పైడిపళ్లెర
మందు భక్ష్యభోజ్యాదిపదార్థముల్వడ్డించి రపుడు శౌరి । పద్మజబద్మా
వతినిదానుభయపార్శ్వములనుంచికొనిముచ్చటలునుమీర । వందు విం
దులు ముదముతో నారగించె । నందరును తృప్తులై లేపహస్తపాత్ర ।
శుద్ధిగావించుకొని మహాసుఖముమీఱ । వీడెములు చేసి పవళించి రేడ్క
మెరయ॥ గీ॥ నిదుర జెంది సూర్యుదుదయింపగా లేచి । హరివారిపనులు హా
రువారు । చేసి రాజసుతకు సిరికిజక్రికి నగ్ని । లోనరబెట్టి రట్లు దివదినమున॥
సీ॥ నలుగులు నామితవంబులు బువ్వముల్ సంతర్పణాదులు సాంగ
ముగను । వడుపుచు మూడవనాడు హాళిజేసి నలుగు [illegible]
రాత్రి । చుండరితో శౌరి హరిబువ్వము భుజించి [illegible]
జామురాత్రి । తలదవగా [illegible]

హాంతవహానవతు । ప్రముఖులిడి తనచేతికి జిక్కినట్టి । కనకకలశముగొని
దొంగతనముగాను । బాకుగువారిల్లు సేరెనప్పుడు రయమున । నగజమొ
దలైన నైదువుల్నగుచు లేచి॥ గీ॥ అందఱునుగుమిగూడి యాయబ్జవతిని ।
దోడుకొనిపోయి మోహము దొడరజేంద । నంబు నలదించి పుష్ప
హారంబుగంఠమందు నిడజేసి తాంబూల మమరజేత॥ వ॥ పట్టుకొనుమని
లజ్జమానసాతోదరమ్ము కోపంబేలయని యడిగించి యుప్పించి రంతట
చ॥ అనవిని పెండ్లికూతురు మహాభయభక్తులు మానసంబునన్ । బెన॥
గొన హాసచంద్రికలు బింబనిభాధరమందు గ్రమ్మగా । గనుగవ బెళ్కు
ముద్దుగులుకంగ నిజేశుని మోముజూచి ల । జ్జయుదలవాంచి చిల్కవలె
జాణతనంబున నవ్వుచిట్లనన్॥ సీ॥ ఆత్మేశచోరుడవై నీవుమా చెంబుదెచ్చి
నావదియేమి చెప్పవోయి । మఱియజశివులముందఱ జిన్నవని నీవుచేసి
నదేచాలు చెప్పవోయి । అలలక్ష్మికిని నాకు దలవంపువని నీవు చేసిన
కతమేమి చెప్పవోయి । ఘననాకబలికాలమున దేఱ కీయల్కజేసివచ్చిన
దేల చెప్పవోయి॥ తే॥ దేవపెండ్లికి నీవప్పు దీసినట్టి । ద్రవ్యమున కీడుగా
దొంగతనముజేసి । తెచ్చితివిచెంబు దీనిచే దీఱదప్పు । రమ్ము మేమీయ
గలము వరాలుసామి॥ ఆ॥ గొల్లలిండ్ల నీవు గొల్లబెట్టుచు బాలు వెన్న
దొంగిలించుచున్న బుద్ధి । విడువకూరివారి వేశ్మమునందిట్లు । చెంబుదొంగ
లింప జెల్లదోయి॥ వ॥ అని యనేకవిధంబుల ప్రియవచనంబులు । పల్క
ప్రార్థించిన హరి చిఱునగవున బద్మావతికరంబు బట్టికొని తన తొడ
యందు గూర్చుండ బెట్టికొనిన నందలి జనులందఱు మందహాసంబు
లొనర్చి రంత హరి పద్మావతికరంబు పట్టికొనగ నందరు విభవంబున
వివాహమందిరంబునకుంగొనివచ్చిన నతండు మంగళస్నానపూర్వకంబు
గావస్త్రభూషణాలంకృతుండై రత్నపీఠంబుమీద లక్ష్మీపద్మావతిసమేతుం
డై కూర్చుండియుండె॥ సీ॥ అటనాకబలిదేవతార్చనంబులు నీలమణిభావ
ణంబును మధురఫలము । లార్యుల కొసగుటలై దువలకు శూర్పదానముల్
సేయుట తఱిని వేడ్క । లమర వసంతోత్సవము వధూవరులు మేళ్ళాన్సు
లై యుండి దంపతుల పేరు । లడిగి చెప్పగ వినివినోదము లిచ్చుటయు నచ్చట
నొప్పు నాందీవిసర్జనంబు । మొదలుగాగల శుభకృత్యములను దేవ ।
దేశికాత్రివసిష్ఠులుధీరమణులు । వరుసగా నడిపించి రావలనృపాలు । డందు
బ్రహ్మాదులకు ముఖం బతిశయింప॥ వ॥ దంపతులకు నభ్యంగనస్నానంబుల
ను జేయించి వస్త్రభూషణ చందన పుష్పంబుల చేదంపతిపూజలు సేయిం
చి వ్రస్తహితంబుగా నందఱికి భోజనంబు పెట్టించి తాంబూలంబులిప్పిం
చి నంత [illegible] యంబుగాగ నలంకారయుక్తంబగునైరావతంబుమీద

హరిని సిరిని బద్మావతిని నుంచి సకలోత్సవంబులతో వీథి ప్రదక్షిణంబు చే
యించికొని వచ్చి నిజమందిరంబున జేర్చి కృతార్థుండనై తిరని సంతోషించె
నమ్మఱునా డరుణోదయంబున హరి ప్రయాణోన్ముఖుండై పద్మావతినిబం
పు డనినవిని పత్నిసహితుండై గగనభూపాలుం డిట్లనియె॥
సీ॥ శ్రీశేషగిరివాస శ్రీసతితోడ మీరొక్కమాసరబై నసుండుడిచట । నను
చు బ్రార్థింపగా హరియిట్టులనియె నిందుండగూడదు పనులుండు నచట ।
ననగ బద్మావతి నంపించువిధమెట్లు పసిబిడ్డ యగుగాని ప్రౌఢగాదు । గాన
నేనిపుడంప లేనన్న విని చక్రి సిరిఁజూచికనుసన్న జేసెనపుడు చక్రిభావంబు
దెలిసి యాజలధికన్య । తాను గగనాధిపతిజూచి తండ్రియబ్జ । వతిని హరి
వెంటబంపింపవచ్చు నదియె । మాకు సంతోషమగు జింత మీకువలదు॥
సీ॥ వకుళమాలిక తల్లినలె బ్రోచు నచ్చోటనన్యులెవ్వారు లేరనియనేక ।
రీతులుగాసిరి ప్రీతితో జెప్ప నమ్మనుజేశ్వరుండు సమ్మతమునొంది । సిరి
కిని దనయకున్ మఱియు దివ్యాంబరాభరణంబు లిప్పించి భార్యచేత ।
గడువేడ్కముత్యాల నొడిబ్రాలుగట్టించి హేమాంబరము హరికిచ్చి వకు
ళమాలికకు భూషణంబులు చేలలిచ్చి యొప్పగాసిరి కాబిడ్డ నొప్పగించె ।
హరియు వసుధానుడనుభావమఱిదికచట । దాను గప్పిన దివ్యవస్త్రంబు
నొసగె॥ క॥ గగనాధీశ్వరుడంతట । జగధీశ్వరుచెంత నిలిచి సద్భక్తుండై । ని
గమాంతగుంభితోక్తుల । బొగడుచుమఱియిట్టులనియె బుణ్యాత్ముకుడై ॥సీ॥
పెద్దకాలమునుండి బిడ్డలులేకుండి కాంచితి తొలుత నీకమలనయన । మొన
సియాకన్యగల్గిన విశేషముచేత వసుధానుడుదయించెవానిమీరు । పాలింప
వలయు మాపద్మావతీదేవి నిచ్చితిగనుక మీరింకమీద । జిరకృపనీళ్ల ముం
చిన బాలముంచిన భారంబు మీదని బాష్పములను । గన్నులను నించి
మఱిపల్కకున్న జక్రి । గగనృపతినిజూచి సత్కరుణమీఱ । పలికె నిట్లని
మామ మీపట్టికొఱకు । జింతసేయకు డేను రక్షింపగలను॥ గీ॥ పెద్దలై
తిరి మీరుసంప్రీతి నపుడు । జాల నామీద నుంచి నిశ్చలత నొందు । డ
ఖలసౌఖ్యము గలుగు మీకనుచు గృపను । బలికె బద్మదళాక్షుండు పైన
మయ్యె॥ వ॥ అప్పు డాకాశరాజు శాలితండులంబు లిన్నూఱుభారంబులు
ను ముద్గఖండరంబులు ముప్పదిభారంబులును ఇక్షుత్రిణిఫలంబులు న
లువది భారంబులును సహస్రక్షీరభాండంబులును సహస్రాజ్యామృతభాం
డంబులును దివ్యనతశర్కరాఘటంబును అప జిల్కుర మెంతి యింగువ మి
రియాలు లవణంబును వార్తాకకదళీకూష్మాండకందమూలాది శాకంబు
లును జంబూత్రామలక ప్రముఖ ఫలంబులును దశమధుఘటంబులును వనే
కకదళీపర్ణంబులును హయగజవృషభంబుల పైనిడి శ్రీనివాసార్పితంబు

గావ త్రంబు జేసి దాసీజనశతంబును ద్విశతదాసజనంబును దశసహస్రధే
నువులును దివ్యాంబరాభరణ పర్యంక ద్రవ్యోపకరణంబు లనేకంబులు
త్రికరణంబుగా నిచ్చి హరి సాన్నిధ్యంబునకు గ్రమ్మఱవచ్చినంజూచి లేచి
శ్రీనివాసుండిట్లనియె॥సీ॥ అవనీశ మీసుత కరణంబు తగుమాత్రమీవలెనిం
త మాకేలననగ । నాకాశనృపు డిట్టు లనియె లక్ష్మీశ మీకేమి తక్కువ
గాదు హెచ్చుగాను । బూని మీకియ్యను నేనెంతవాడను గలుముల చెలి
మాకుగరుణ మెఱయ । నిచ్చినదిచ్చితి నింతమాత్రంబైన గైకొనుడని ప
ల్కికరము మోడ్చె । నపు డగస్త్యాశ్రమంబున కరుగవలయు । నబ్జవతినం
పుడనుచు బద్మాక్షుడనగ । విని నృపాలుడు తనసుత వేగబిలిచి । యమ్మ
నీపతితోడ నీవరుగు మిపుడు॥చ॥ అనితనతండ్రి బల్క నపుడంబనుదెప్పున
గాగలింపగా । ననరున బిడ్డనెత్తి ధరణీసతి కన్నుల నీరునింపుచున్ । మన
ముగరంగముద్దుగొని మచ్చికమీరగ గారవించి యి । ట్లనియె విచారమే
ల నిపుడబ్జవతీ సిరిచెంతనుండుమీ॥ సీ॥ నాకన్న నెక్కువగా కమలాదేవి ని
ను గారవించి మన్నించుచుండు । నదిగాక వకుళ నిన్నాదరించుచుభక్తి
చేగృపనచట బోషింపుచుండు । హరిసిరినిను నొక్కసరణిగా నీక్షించి యిం
పు సొంపెసగ బాలించుచుండు । బటిభక్తి నదనుంచి పద్మమందిరతోడ
వేంకటగిరిమీద వెలయుచుండు । మేమువచ్చెద మచటికి బ్రేమమీఱ । నీవు
వచ్చెద విచటికి నేడుచలము । చేయవల దని శ్రీలక్ష్మిచేతికిచ్చి । మఱియు
నిట్లని పల్కె నిందిరను జూచి॥ క॥ అమ్మాసిరి పద్మావతి । నిమ్మధుసూదను
నికిచట నిచ్చితి గనుకన్ । సమ్మతముగ నాసుత మీ । సొమ్మనది చాల
గరుణ జూడుము తల్లీ॥ సీ॥ ఆటలాడుచు నుండు నబల యౌవనిపాట లె
ఱుగదు తప్పొప్పు లెఱుగ దిపుడు । కావున మీరు చక్కని బుద్ధులిక
జెప్పి నరుపగా దీర్చికోవలయు దయను । నామఱుంగున నిన్నినాళ్లుం
డె నిపుడు నీవరుగున జేరె నేఱుక ప్రోవు । బిడ్డలు లేక నే బెద్దగాలం
బుండి కాంచితినీకన్యకసుధరిత్రి । బెంచినీచేతికిచ్చితిబిన్నసడుచు । నిట్లు ప్రో
చిననీభారమింక నేను । జెప్పవలసినదేమి నీచిత్తమనుచు । నపుడు కన్నీరునింపని
ట్లనియెలక్ష్మి ॥ మ॥ ధరణీదేవిముదంబునొందుమిపుడీతాపంబునీకేలనే । మఱి
కన్ నన్నును నీసుతన్ గరుణతో మన్నించుభారంబుయా । హరియందున్నది
చింతనీయ కిపుడీ యబ్జాక్షినంపించునన్ । న్నరగాజూడకుమేనునీకుసుత నేయం
చున్ దలంపందగున్॥ వ॥ అని మఱియు ననేకవిధంబుల నాదరించి సంత
సించి ధరణీదేవి పద్మావతితో నిట్లనియె॥ గీ॥ వినవె నాముద్దుపట్టి వివేక
యుక్తి । హరికి సిరికిని శ్రీవేంకటాద్రిమీద । గొంటకను సేవజేసినకీర్తి
బొందు । పొమ్ముసిరివెంటననిభాల బుజ్జగింప॥ క॥ అప్పద్మావతితల్లిని ।

దప్పకకనికనుల బాష్పధారలు వెడలఁగ। అప్పలకపడము సేయుచు। నప్పుడు సిరితోఁడవిభుని కభిముఖయయ్యెఁగ॥ వ॥ అంత శ్రీనివాసుండు సిరినిబద్మావతినిదోడ్కొని గరుడవాహనారూఢుండై బ్రహ్మాదులతోఁడ నగస్త్యాశ్రమంబునకుఁబోయి బ్రహ్మరుద్రాదుల కాదినంబందు విందు సేయించె నమ్మఱునాడు విధిశివప్రముఖులు శ్రీనివాసాజ్ఞాధారులై మ్రొక్కి తమతమ నివాసంబుల కరిగిరంత కొల్లాపురంబునకు సిరి బ్రయాణంబై హరి కిట్లనియె॥ తే॥ దేవకరవీరపురి జేరఁబోవలయు। గరుణతో సెలవిమ్ము శీఘ్రముగ ననిన। వినిశిరమువంచివిన్ననై విష్ణుడపుడు। పద్మమందిరకరముచే పట్టిపలికె॥ సీ॥ ఇందిర నన్ను నీ వెడబాసిపోను గాల్లాడునే నిన్ను బొమ్మననునాకు। నోరాడు నే నీవు నూతనబంధులవతె సెలవిమ్మంచు పలుకదగునె। పద్మావతిని నీ వెపాలింపవలయు నీచిఱుతను నేను పోషింపగలనె। యకట నీవిందుండ కరిగిన ధనదుచే దీసిన రుణమే నుదీర్చగలనె। నన్ను నరమ అగాజూడ కెన్నటికిని। గర్తవై యుండుమని పల్కగా సుధాబ్ధి। కన్య దరహాసితాస్యయై కమలనాభు। నింపుమీఱ గనీక్షించి యిట్టులనియె॥ మ॥ సకలజ్ఞత్వము దాచి దివ్యమహిమల్ చాలించి పద్మావతిఁ। బ్రకటాసక్తిని బెండ్లియాడితివి సౌభాగ్యంబు నీకిచ్చినే। నిక నెందుండిన జింత లేదు ననునీ విందుండు మంచుఁ వచిం। పకపంపింపుము వచ్చెదన్మరలనో ప్రాణేశ శీఘ్రంబుగన్॥ చ॥ అనవినివిష్ణుడిట్లనియె నంబుధికన్యక నే నురాముడై। జననము నొందియున్న తతిజానకివై ఘనలంకలోన ము న్నొనరుచునున్న వేదవతి నొప్పి వివాహము జేసికొమ్మ్ము నీ। వనిసరహాస్య సూక్తి హృదయంబుననున్నదొ లేదొ మానినీ॥ మ॥ అనలంబందు బలింపకన్ నిలిచి నీకార్తంబుగా మేలు చే। సినయా వేదవతీవధూమణియ రాజీవంబులోనుండగా। గనియాకాశనృపాలుడీసతిని బల్గారాముగా బెంచెనీ। వని యున్నట్టి విధంబు దప్పక వివాహంబై తిబద్మావతిన్॥ శా॥ నేనీవాక్యము మీఱరాదనుచు నీనీ రేజపత్రేక్షణే। యానందంబుగ బెండ్లియాడితిని సంకర్షోన్నభావంబుగా। దీనిన్ బాలన మొప్ప జేయుటకు నీ దేభారకర్తయుండగా। నైనం బైతివి తేరక త్తైవలె నాపై మోహముల్ నిల్పకన్॥ ఉ॥ పావనమూర్తియైన మునిపాదము నా యురమందు సోకగా। నీవపుడల్గిపోయితివి నిన్నెడబాసిన జాలిచేత నే। నావలనన్నియుం విడిచి యార్తిని బొందుచు వచ్చి పుట్టలో। నీవఱదాకనుంటి నిపుడిందు ముఖీ నిను గంటి గ్రమ్మఱన్॥ చ॥ ననువిడనాడి దూరముగ నాటివిధంబున నుండ నేల పెం। పున నురమందు భూషణము పోలిక నుండుము శేషపర్వతం। బున విహరించుచుండుటకు ముచ్చటలై యవధి గావ నో వని। య్యనునిలుమిచ్చటన్ మరల నావలపోవగ నేల భామినీ॥ మ॥ అనినారాముని దానతిచ్చిన మహా యానంబుతో లక్ష్మియు। ట్లనెనో స్వామి ముఖాంబుజుండు నీవురః

మునం బద్మానినై యతన్నినరు। దున నచ్చోటవసింపకన్ దొలగి బల్హారంబుగా నిల్చెనే। ననిశంబున్ మదిగుందు దానని క నేమందున్ ద్రిలోకేశ్వరా॥ శా॥ కాలం బేగతి జేసె నాభృగునినంగా గారణం బేమికన్। జాలా నాయెడ నత్కృపన్ నిలుపు మో స్వామీ ముదంబొప్ప నిం। దీలావణ్యవిలాసినిన్ గరుణతో నింపొందగా ముందున। న్నే లేరీతిగ నేలునామది కిదే యిష్టంబు ప్రాణేశ్వరా॥ క॥ శ్రీరాముడ వీవైనపు। డారయగా నేను సీతనై వేదవతిన్। గూరిమితో జేకొనుమని। గారవమున జెప్పియుంటి గావున వేడ్కన్॥ ఆ॥ వసుధయందు వేదవతి యబ్జవతిగాగ। నీవు పెండ్లియాడినావు గనుక। గొదువ లేదుమదిని గోరి యీలలితాంగి। యుందె సకలసుఖము లనుభవించు॥ వ॥ అని సమ్మతంబుగా బల్కి పద్మావతిని గారవించి హరికి సంతోషకరంబుగా సేవ జేయుచుండుమని యనేకప్రకారంబులుగా బుజ్జగించి చెప్పి వకుళమాలిక నీక్షించి బాలికామణి నాదరణంబుతో బోషింపుచుండుమని నియమించి హరికి మ్రొక్కి రమాదేవి కొల్లాపురంబు జేరి చక్రిని హృదయకమలమం దిడికొని సుఖస్థితినుండె నంత వేంకటేశ్వరుండగస్త్యునీక్షించి యిట్లనియె॥ తే॥ సంయమీశ్వర వేంకటాచలము జేర। మేముపోయెదమని బల్కగా మునీంద్రు। డనియె మాసపర్యంతమహీగిరీంద్ర। మెక్కుదురె పెండ్లి కొమరులో యింది రేశ॥ క॥ అనఘా మాసంబులు। జనునంతకునిచటనుండు సంతోషముగా। నన విని వేంకటగిరిపతి। దనసతితో నచటనుండె దద్దయు వేడ్కన్॥ వ॥ అంత గొన్ని మాసంబులకు గగవన్నృపాలుండు వైకుంఠంబున కరిగిన వసుధానుండు వైదిక కృత్యంబులు సాంగంబుగా నాచరించె నటుపిమ్మట మాతముఖంబున నవ్వార్తవిని నారాయణపురంబునకుం జనిన యచ్యుతుం జింతమున్న వసుధానుని తొండమానుని విచారించి దుఃఖోపశమనంబు జేసి యగస్త్యాశ్రమంబునకు వచ్చి తండ్రికొఱకు దుఃఖించుచున్న పద్మావతి నాదరించుచుండె నవిన మాతుం జూచి శౌనకాదు లిట్లనిరి॥ సీ॥ ఆకాశరాజు శ్రీహరిపదంబును జేర విమలుడై పోయిన వెనుక నతని। తమ్ముడును దనయుడిద్దఱునుండి రందుబట్టాభిషిక్తుండయ్యె నావిధంబు। జెప్పుమన్నను మాకుడప్పుడిట్లనియె నో మునులార నృపతితమ్ము ధరిత్రి। తనదైన దనన్నృపతనయుండు దమతండ్రి యేలిన రాజ్యమే నేలవలయు। నవగ విని తొండమానుండునాగ్రహించి। పలికె నిరువుర మును నీదుభాండ నంబు। జేయుదము నీవు మంచి గెల్చిన మ బుద్ధి। నీదినే హెచ్చి నిల్చిన వాదిభాస్థితి॥ క॥ అనియుభయ వీరులుంబు। కొనవముు గుదనమున జొప్పి ముఖ్యబలములన్। బ ను మానిచ్చి ఈర్చివ్వల। వసుధాధిపుని జేరి తొండమానుండు నిత్యా॥ సీ॥ వ

సుదేవ సుతనేను వసుధానుడీక్షితి కొఱకింక ఘోరసంగరము జేయ। వలె
నాకుదోడు రావలె గనవ్వి తనమదినిటు దాను దలచె శౌరి। తొండ
మానున కేను తోడుగా బోయితి నైనపద్మావతి కటుకపుట్టు। తనతమ్ము
డగు వసుధానుని తట్టునే నుండినసతి చాలనుత్సహించు। దొండమానుం
డు పరమభక్తుండునాకు। బరగ వసుధానుడన్యుడే బావమఱది। కనుక
నిరువురితోడ సఖ్యంబుపొసగ। జేయవలె దీనికిక నేమి సేతువకట॥ ఘ॥
అనియోజింపుచు దొండవానునపు డయ్యబ్జాక్షుడీక్షించియు। ల్లనెనో మా
మ మహాజియందిపుడుతోడై నేను నీదిక్కు వ। చ్చిన బద్మావతితోడ బు
ట్టువొఱకై చింతించుచుండుఁ మదిఁ। నినువీడంధగ దెట్టులై నజయమే
నీతట్టుగా నుంచెదఁ॥ సీ॥ అనిరహస్యంబుగా నతనికా ప్తత జెప్పి సమ్మతంబు
గ దనచక్రమిచ్చి। పంపించె నటుమీద బావ మఱదివచ్చి తనకు దోడడు
గగా వినిరయమున। లేచి యావకుళమాలికకు బద్మావతి సంతోషపుగిం
చి నెయ్యంబుమెఱయ। బావమఱదితోడ బైనమై నారాయణాఖ్యపు
రంబున కరగియచట। భండనము జేయ జతురంగబలములందు। గొలు
వగా బావమఱదిని గూడి సమర। భేరివేయించె నప్పుడా భూరిరవము।
తొండవానుండు విని మహోద్దండుడగుచు॥ క॥ శరచాపంబులు గైకొని
విరివిగ రణభేరి తాను వేయించుచునా। హరికిని వసుధానునకును। సరగు
న నెదురేగినిలిచె సరభసమతితోఁ॥ వ॥ అప్పుడు హరియును వసుధానుం
డును గనకరథంబులెక్కి వీరులై నిల్చియున్నంజూచి తొండవానుండు తన
రథంబుపై నుండి నిజచతురంగబలంబు లంబరబలంబుల్పై బురికొల్పె
నప్పు డుభయబలంబు లుప్పొంగి రథంబులమీద రథంబులును గజంబుల
మీద గజంబులును ఘోటకంబులమీద ఘోటకంబులును గాల్బలంబుల
మీద గాల్బలంబులును బడి నొండొరుల కరవాలంబుల ఝళిపించి నరు
కుచు ధనుష్టంకారంబులు సేయుచు జండకాండంబు లేయుచు ఛాయాను
గుదియులనదుముచు గుంతంబుల గ్రుచ్చుచు ముద్గరంబుల నొత్తుచు జక్రం
బుల దఱుగుచు న్నసలంబులెత్తి కొట్టుచు శూలమ్ముల గుమ్మచు నివ్వి
ధంబున విదుతక పూర్వపశ్చిమ సముద్రంబుల భంగి బొంగి పోరుచుండి
రందు దొండవానునిబలంబులు మునకు నిల్వక యుఱుకుచున్నం జూచి
యతండు విజృంభించి నిలునిలుండని నిలిపి తాను వసుధానుని రథంబుపై
ఘోరబాణంబులను వేసె నవ్వసుధానుం డతండేయు చండకాండంబుల
ఖండించె తొండవానుండు చండప్రచండుడై యనేకశిలీముఖంబు లేసి
వసుధానుని నొప్పించె నప్పుడా వసుధానుం డనేక ఘోరాంబ వృష్టి
తొండవానునిపై గురియంచుచుండగా నతండు రోషభీషణాకారుండై

హరి యొసంగిన చక్రంబవ్వసుధానునిపై నేసెనప్పుడా చక్రంబు ప్రళయా
ర్కబింబంబుచందంబున నతనిమీదికివచ్చుచున్నంజూచి హరియతనికడ్డం
బుగా నప్పు డాచక్రంబు శ్రీశ్రీనివాసునిపై బడిన మూర్ఛాక్రాం
తుండై యరదంబుపై నొరిగినజూచి భీతిల్లి తొండవానుండు శస్త్రాస్త్రం
బులువిడిచి నిజరథంబు డిగ్గిహరిరథంబు మీదికి జని పన్నీటగన్నులం దడు
పుచు దాలవృంతంబు బూనివిసరుచుండె నప్పుడావసుధానుండును బాష్ప
పూరితాక్షుండై యరదంబుడిగ్గి హరిరథంబుపైకరిగి కప్పురంబు పలు
కులు నమలి చెవులలో నూదుచుండగా శ్రీనివాసుండు పెద్దప్రొద్దునకు
మాయామూర్ఛ దెలిసి లేచి కూర్చుండినం జూచికరంబులు మొగిచితొండ
వానుం డిట్లనియె॥ క॥ హరినేవసుధానునిపై। నరిభీకరచక్రమేసి నపుడ
డ్డముగా। సరగుననిలిచితివందున। బోరిచక్రముదాకమూర్ఛ బొందితివ
కటా॥ క॥ నీకపకారముజేసిన। బ్రాకటపాపంబునన్ను బాయుటకొఱకై।
జోకంగాశికి బోవలె। నాకిప్పుడు సెలవొసంగు నలినదళాక్షా॥ క॥ వసు
ధానునికొగిపట్టము। వసమీరగ గట్టుజనుల బాలించుటకై। వసుమతినే
నికనొల్లను। వసుదేవాత్మజ యొసంగువైరాగ్యంబుఁ॥ క॥ అనవినిహరి
వసుధానుని। గనుగొని యిట్లనియెనిమ్న గాంచినజనకుం। డనఘుండై పర
లోకం। బునకేగెను బిన్నతండ్రిపుణ్యము కొఱకై॥ క॥ ఘనగంగానది
కరిగెద। ననుచున్నాడిందు కిప్పుడాలోచనయిం। పొనరగ జెప్పుమునీవన।
వినివసుధానుండు పలికెవినయము మీఱఁ॥ సీ॥ హరినీవునన్ను బ్రోవ నడ్డం
బుగారాగ నిరుపమచక్రంబు నిన్నుదాకె। నపుడుమూర్ఛిల్లితి వటువంటి
పాపంబు నికనీగనేను రామేశ్వరమున। కరిగెద నగ్రజుడై నట్టిమాతండ్రి
పట్టంబుపినతండ్రి కట్టుకొనుట। లోకసమ్మతమిది నాకునునంతోష మటు
వలెనేచేయు డనినశౌరి। వినియగస్త్యనిశుకుని వేవేగనటకు। బిలువనం
పించివీరు చెప్పినవిధములు। వారికెఱిగించి యెటుసేయవలయుననిన। నవ్వి
వారిట్టులనిరహో నలిననాభ॥ సీ॥ కాశిరామేశ్వరగతులువీరగుటేల యన్న
దమ్ములపాళ్లు నరసిమీరు। గగనాధిపునిపాలు తగబంచి యీవసుధానునకి
చ్చియు ధర్మముగను। బొండవానునిపాలు తొండవానునకిచ్చి సమ్మతపరుపు
డిచ్చటనటంచు। నమ్మునుల్ పల్కగా హరిసుధర్మునిసొమ్ము రెండుపాళ్లుగ జేసి
తొండవాను। నకుసగంబిచ్చినగము నిర్ణయముగాను। గగనపతిసుతునకొ
సంగి తగవుదీర్చి। హరివీడ్కొనియట నబ్జవతిని జేరి। హరిసుఖస్థితినుండగా
నంతనచట॥ గీ॥ అర్ధరాజ్యమును వసుధాను డమరనేలు। చుండగానర్ధరా
జ్యంబు తొండవాను। డేలగాబుణ్యపరిపాక కాలమొదవె। నప్పుడానృపు
డాత్మనిట్లు దలంచె॥ ఉ॥ వేంకటనాయకుండు ప్రభవిష్ణుడుగానినరుండుగా

డునే। మంకుగుణంబుచే మనుజమాత్రుడటంచు దలంచుచుంటినా। పంకజనేత్రుదివ్యపదపద్మములన్ నెఱనమ్మిభక్తితో। నింకనిజంబుగానతని హేమసుమంబుల బూజజేసెదన్॥ క॥ ఆపరమాత్ముడు మనుజుండై పద్మావతిని గూడి యల్లునివలెనే। కాపట్యముతో మెలగుట। లీపట్లన్ దెలిసెనిందిరేశ్వరుడతడే॥ సీ॥ అనియగస్త్యాశ్రమంబునకు వేగమెవచ్చి శేషాద్రిపతిచెంత జేరిభక్తి। తాత్పర్యమొప్పగా దండప్రణామంబు జేయగా నృపునిరీక్షించి చక్రి। నవ్వియిట్లనియెనో నరనాథనీకునే నల్లుడనైయుండి నపుడునాకు। మ్రొక్కుదురేయన్న ముకుళితహస్తుడై యానందమున దొండమానుడనియె। మాధవా నీవునాయందుమాయగప్పి। పలుకవలదింక మీపాదభక్తి నిచ్చి। ననుగృతార్థునిగాజేయు మనగనగుచు। ఫణిగిరీంద్రుడు విశ్వరూపంబుజూపె॥ వ॥ అట్టి విశ్వరూపంబుజూచి తొండమానుం డిట్లని నుతించె॥ దండకము॥ శ్రీమద్రమాధీశ జీమూతసంకాశ కాలత్రయాతీత కంజాతసంజాతతాతా జగత్రాత వేదార్థనిర్ణేత భూతాత్మ సీతాధిపా సద్గుణవ్రాత పూతావనీజాతనాథా శచీనాథదాతా మహాఘోరదైత్యాద్రిదంభోళిధారా సహస్రారసంచారభర్మాద్రిధీరా సుధాసింధుగంభీర మంధాచలోద్ధార నారాయణానంత నీపాదముల్భూడ బాతాళమై శీర్షభాగంబు నీక్షింపగా సత్యలోకంబునై మధ్యదేహాంగముల్మధ్యలోకంబులై నేత్రముల్సూర్యశీతాంశులై శ్రోత్రముల్దిక్కులై నాసికాగ్రంబు నాసత్యయుగ్మంబునై జిహ్వనీరప్రభుండై మహాకుక్షియంభోధిబృందంబునై నాడులెల్లన్ బ్రవాహంబులై రోమముల్వృక్షజాలంబులై శల్యముల్సర్వశైలంబులై కేశపాశంబులున్ మేఘజాలంబులై ప్రాణముల్గంధవాహుండునై బాహులింద్రాదులై దివ్యగుహ్యేంద్రియంబుం బ్రజానాథుడై వృష్ణిసద్వీర్యమై సుస్తనంబెన్నగాధర్మమార్గంబునై వెన్నుధర్మంబునై సారవాగింద్రియం బగ్నియై దంష్ట్రిలుం దండహస్తుండునై మించె నిత్యాదిచిత్రంబులీవేళ నీయందుగన్పింపగా మిక్కిలిన్ వేయుశీర్షంబులున్ వేయునేత్రంబులున్ వేయుఫాలంబులున్ గోటికోట్యర్కసంకాశపూర్ణప్రకాశంబుచే నొప్పు నీవిశ్వరూపంబు నేజూడశక్తుండనే దేవపూర్వస్థితి న్నీమహాసౌమ్యరూపంబునే జూపి రక్షింపుమీశా చిదాకాశ శేషాచలేశా తిరీగొండ సత్పట్టణాధీశ్వరా నారసింహప్రభూ శ్రీనివాసా నమస్తే నమస్తే నమస్తే నమః॥ వ॥ అనియనేకప్రకారంబులవినుతించినసంతసించి పరమపురుషుండైన శ్రీనివాసుండు విశ్వరూపంబును దిరోధానంబునొందించి క్రమ్మఱ సౌమ్యమనుష్యశరీరధరుండై తొండమానునిజూచినవ్వియిట్లనియె॥ క॥ మామా నేనువినోదము। గామనుజుడనగుచు వేడ్కగా మీకన్యక। బ్రేమమున బెండ్లియాడితి। నీమీదగృహస్థధర్మ

మేనువహింతున్॥ క॥ అమరగ వేంకటశైలా। గ్రమునందునయమునదివ్యకనకమయముగా। విమలంబగుమణిభవనము। క్రమముగగావింపువిశ్వకర్మకుశలతన్॥ సీ॥ దేవాలయముగాను తీర్పింపుమెట్లన్న గుదురుగా నొకరెండుగోపురములు। ద్వారసప్తకమును దగు వాస్తుశాస్త్రప్రకారంబుగాను వేంకటగిరీంద్ర। మందుగట్టించినన్నందుంచినీవు ప్రకాశునిజేయు మీకలియుగమున। ముఖపాసగంబుమీదనునీవుద్రవ్వినబావికట్టడమును బాగుమీఱ। బొనగగట్టించుమనగనద్భుతమునొంది। బావి నేనెన్నడాస్వర్ణపర్వతమున। ద్రవ్వలేదని నృపుడన్న నవ్వియతని। గాంచియిట్లనివలికె శ్రీకాంతుడపుడు॥ క॥ మనుజేశ్వరజన్మాంతర। మునసీవొనరించుధర్మములమఱచితివే। యనుమానించెదవదినే। వినుపించెద నిచటనీవు వేడుకమీఱన్॥ క॥ వినువైఖానసవంశం। బునసుద్భవమైన విప్రముఖ్యుడువిమలుం। డునుశాంతుడుసద్గుణగణుండనఘాత్ముడుగోపినాథుడనుఘనుడిలపై॥ తే॥ కృష్ణలీలల వినిచొక్కి గెంటకతని। కలియుగాదినిబూజింపదలచిచోళ। దేశమున కేగి యచ్చోటధీరుడగుచు। దపముజేయుటకై కుశస్థలినినిలిచి॥ సీ॥ శ్రీకృష్ణరూపంబుచిత్తమందుంచితపంబుజేయగనుగోపాలవేష। ములనేనుప్రత్యక్షముగనిల్చి వరమేమికావలెననిపల్కగానతండు। పరమాత్మకృష్ణరూపంబుతో మీరుండవలెనేను బూజింపవలయునట్టి। సద్వరంబియ్యుమో స్వామి యంచువచింప నతనికిట్లంటి శేషాద్రియందు। శ్రీనివాసుడననగాప్రసిద్ధి బొంది। యుందునన్నందు బూజింపుచుండుకృష్ణ। వేషమునబూజగొన నిదివేళగాదు। గాననికలేచి వేంకటగ్రామమునకు॥ చ॥ జనుమనిరంగదాసు డనుసజ్జనుడొక్కడుదారిలోపలన్। గనబడువానిదోడుకొని కాననభూముల దాటిపోవగా। గనకమయాద్రిముందర ప్రకాశముగాగనిపించుచుండు నీ। వునునతడేగనేనచటనుండి ప్రసన్నుడనయ్యెదన్ గృపన్॥ గీ॥ శూద్రుడైనట్టి రంగదాసుండు పుష్ప। తులసికాదళములను సంతోషమెసగన్। దెచ్చి నీచేతికిచ్చు సందేహమాత్మ। నుంచకవిగొని పూజించుచుండు నన్ను॥ ఉ॥ అచ్చట కృష్ణలీలల మహాముదమొప్పగ నీకు నిత్యమున్। మెచ్చగ జూపుచుండునటుమీదట నైనను నీకులస్థులే। యచ్చట జేరి నన్నపుడు నర్చనసేయుచునుండ సద్వరం। బిచ్చితి నమ్ము మంచు వచియించి యదృశ్యుడనైతి భూవరా॥ సీ॥ వరవిప్రుడందుండి వచ్చుచుండగ రంగదాసాభిధానుడు దారియందు। జతగూడగా శేషశైలమా యిరువురుచేరి నన్నచట నీక్షించి మ్రొక్కి। రారంగదాసుడే యచ్చట నొక బావి త్రవ్వి గట్టున బూలతోటవేసి। తాను శ్రీతులసికాదళసుమంబులొసంగు భూసురుండవిగొని పూజసేయు। నావిధంబుగ గొన్నియేండ్ల

రిగె నవల । సకలజనమోహనంబౌ వసంతఋతువు । వచ్చె నాదాసుడ
డవిలో వరసుమముల । బుట్టలోనుంచికొనివచ్చి పుష్కరిణిని॥ తే॥ జలక
మాడెడి గంధర్వసుతుల జూచె। నపుడు చిత్తంబు గలుగ వీర్యంబుజారె।
నందుకపవిత్రగాత్రుడ నైతివనుచు । బుష్కరిణిలోన గ్రుంకి తెప్పునను
బోయి॥ సీ॥ కుసుమముల్ క్రమ్మఱగోసి తెచ్చిన నందుగోపినాథుడుచూచి
కోపమెసగ । స్వామినిబూజించుసమయంబునకు బూలు తులసి దేవైతివి
దుష్టచిత్త।గర్వించి చెడితివిగావున నిందుండకరిగి యధోలోకమందుబుట్టు।
మనిశపింపగను వాడడరి శోకింపగా నే జాలినొంది మన్నించిపిలిచి। దోష
భోగ్యుడవేనీవు దుఃఖపడకు।రంగదాసరి నీమనోరాగమింత। జేసెబ్రాహ్మణ
శాపంబుసిద్ధముగను । నేనివారింప లేనట్లుగాన నిపుడు॥ గీ॥ పుష్కరిణి
లోనెమునిగి యీబొంది విడువు।మట సుధర్మమహీపతియందు జేరి। నాగ
కన్యకగర్భంబునం జనించి ; ధారుణిని దొండవానుడన్ పేరుగలిగి॥ సీ॥
వసుధ నేలుచును నావాడవయ్యెదవు సిద్ధముగ నాసేవ వ్యర్థంబుగాదు ।
చింతింప కిపుడు నేజెప్పిన పనిసేయు మన రంగదాసుడం దట్లచేసె । న
తడు నీవైపుట్టి హితము రెట్టింప నా భక్తుడవైతివి పార్థివేంద్ర। పూర్వ
జన్మమున నేర్పుగ నీవు ద్రవ్వించ బావి యిందున్నది భద్రముగను। జక్క
జేయింపు మికనది శాశ్వతముగ । నుండునే దాల్చి విడుచుచు నుండు పు
ష్ప।ముల ధరించుట కదిధర ముఖ్యముగను । జాగు శుభమూర్తి తొండ
వాన్ చక్రవర్తి॥ చ॥ అని హరియానతిచ్చిన మహాద్భుత మొంది నరాధి
నాథుడి । ట్లనియె మహానుభావ సకలాత్ములయాత్మవు నీవగాన నా । జ
ననము పూర్వజన్మగతి చాలుగ జెప్పితి వాదిదేవ నే । మనుజుడగాన నీ
త్రిగుణమాయ నెఱుంగుదునే పరాత్పరా॥ క॥ అని బహువిధములుగా
నిటు । వినుతులు గావించి హరిని వీడ్కొని యపుడా । జనపతి సంతో
షించుచు । ఘనభక్తి చెలంగ విశ్వకర్మను గొనుచున్॥ వ॥ వేంకటాద్రి
జేరి తాముమున్ను ద్రవ్వించ భావికి కట్టడము గట్టించి స్వామివారికి దేవాల
యంబునిర్మింపు మనిన విని యావిశ్వకర్మ శిల్పశాస్త్రప్రకారంబుగా బ్రా
కారత్రయంబును గోపురద్వయంబును సప్తద్వారంబులును నాస్థాన
మంటపంబును ముఖమంటపంబును గోశాలయును ధాన్యశాలయును
మహానసగృహంబును వస్త్రభూషణ పరిమళ ద్రవ్య గృహంబులును
వైవాహిక మంటపంబును దైలఘృతకూపంబులును భక్ష్యశాలయును
నైవేద్యశాల యను నన్నశాలాగ్రంబున భూతీర్థ కూపంబును నిర్మిం
చి యన్నిటికి మధ్యప్రదేశంబున దాళవృత్త ప్రమాణోన్నత విమానం
బు రచియించి తదుపరి శాతకుంభంబునుంచి విశాలవీథిత్రయంబుగా

వించి వేంకటాద్రికి వరుస వచ్చుటకు యోజనమార్గ సోపానంబులుం
నడుమ నడుమ మంటపంబులును నీరాగారంబులును నిర్మించి సకలప
దార్థాకర్షణంబు జేయించి యాయాగృహంబులం దుంచి గిరిడిగ్గి హరి
చెంతజేరి మ్రొక్కి యిట్లనియె॥ మ॥ హరి మీసత్కృపచేత వేంకటగిరీం
ద్రాగ్రంబునన్ మీకు మం । దిరమై యున్నది మీరు మీసతియునందే
నిల్చి యుండుండుమి । మ్మఱ లేకిప్పుడు కొల్చి కింకరుడనై యుం దుండె
దన్ నిత్యమో। పరమాత్మా యని తొండవాను డిటులన్ బ్రార్థింపగా వే
దుకన్॥ క॥ ఘనవైఖానసవంశం । బున నుద్భవుడైన విప్రముఖ్యునితో
డన్ । వనజాక్షుడు శుకకుంభజు । లనుదోడ్కొని వేంకటాచలము మా
ర్గమునన్॥ క॥ వచ్చుట కుద్యుక్తుండగు । టచ్చుట వసుధానుడెఱిగి యబ్జా
క్షునకున్ । హెచ్చుగ బద్మావతికిం । దిచ్చెద నని భూషణములు హే
మాంబరముల్॥ తే॥ తెచ్చి వారలకర్పించి దీనవదను । డగుచు నుండగ
జూచి యిట్లనియె జక్రి । చింత నీకేల సుధాన శేషగిరిని। నిలిచియుండె
దమని పల్కె నెనరుమీఱ॥ తే॥ మరల నిట్టు లనియె మచ్చిక నార్యుల ।
నాదరింపుచుండు మబ్జవతిని । జూచుకొనుచు దండశూకాద్రికెపుడైన।
వచ్చి పోవుచుండు వసుధనేలు॥ వ॥ అని సమ్మతంబుగా జెప్పి వానివీడ్కొ
ని పద్మావతీసమేతంబుగా దొండవానుం దోడ్కొని మంగళవాద్య
ములతోన వికృతినామసంవత్సరంబున బాడ్యమిదినంబునునశ్వినీనక్షత్రం
బుగురువాసరంబుగూడినశుభదినంబునాడుసాయంకాలంబున వేంకటాద్రి
ని వైఖానసబ్రాహ్మణునిచేతవైఖానసాగమోక్తంబుగాబుణ్యాహవాచనా
నన్యంబులాచరింపించి స్థిరలగ్నంబునస్థిరోభవయని బ్రహ్మఋషులు పల్కు
చుండగాశ్రీనివాసుండానందనిలయంబులోబ్రవేశించెనప్పుడుబ్రహ్మేంద్రా
దులుసుమవృష్టిగురియించిశ్రీనివాసుని చెంతజేరినుతించిరందువైఖానసద్వి
జులుసుమవృష్టిగురియించిశ్రీనివాసునిచెంతజేరినుతించిరందువైఖానససద్వి
జుండుద్వారపాలకులనిల్పి యథాక్రమంబుగా హరినిపూజించెనప్పుడు హరి
పద్మపీఠంబుమీద బాదంబును నిలిపి కటిప్రదేశంబున వామకరంబునుంచి
దక్షిణపాదప్రదేశంబును దక్షిణకరంబుతో జూపుచు బ్రహ్మాదులజూచియి
దిపరమపదంబని పలికె నంత బద్మజుం డాహరిసాన్నిధ్యంబున రెండఖండ
దీపంబులుంచి యింద్రాదులతో నిట్లనియె॥ సీ॥ ఎందాక గలిధర్మ సిద్ధా
త్రియందుండునందాక దీపద్వయంబునుండు। నెందాకదీపంబులిరవందునం
దాకమహనీయదివ్యవిమానముండు । గలియుగంబడగిన మలుగుదీపంబు
లు నపుడు విమానమీయవన్ని ద్రెల్లు । నవ్విమానమువడినప్పు డీవేంకటే
శ్వరుడు నావైకుంఠపురము జేరు । నంతగృతయుగ ముదయించు నవనిమీ

ద। ధర్మదేవతనాల్గుపాదములనడచు। మూడుయుగములు వైకుంఠమునవ
సించి। కలిని శేషాద్రి జేరు వేంకటవిభుండు॥ క॥ అని బ్రహ్మ పల్కు పల్కులు।
వినిముదమును జొందియాదివిష్ణుండిచటన్ । వనజజనాకు రథోత్సవ। మును
వందగ జేయుమరలననజుడంతన్॥ వ॥ అందాధ్యుండై యున్న తొండమాన్
చక్రవర్తిచేత వైఖానస సాగమోక్తంబుగా నుత్సవప్రయత్నంబులు సేయిం
చి పూర్వప్రకారంబుగా గన్యామాసంబునం దంకురార్పణధ్వజారోహణ
వివిధవాహన రథోత్సవతీర్థవారిప్రముఖకృత్యంబు లాచరింపంజేసి బహు
భక్ష్యబహువిధాన్న నైవేద్యంబుల రప్పింపనిర్ణయించి సర్వంబును శ్రీనివా
సార్పితంబనిమ్రొక్కి హరియాజ్ఞాధారియై యింద్రాదుల నిజస్థానంబులకం
పి తానును సత్యలోకంబు జేరె నంత తొండమానుండు హరికిసకలోత్సవంబు
లుసాగింపుచు నిజరాజ్యపాలనంబు జేయుచుండె నందొక్కనాడు॥ సీ॥ శ్రీకర
మతినివసిష్ఠగోత్రుడు కూర్ముడను బ్రాహ్మణోత్తము డటకువచ్చి । తొండ
మానుని జేరి తొలుతగా ర్యార్థియై యాశీర్వదించి యిట్లనియె రాజ । విను
భార్యతో జాహ్నవీయాత్రబోవగా భార్యకుగర్భంబు ప్రాప్తమయ్యె। బంధా
బ్ధములవాడు బాలుండు తల్లిని వీడినా వెంటరా లేడుగనుక । ధర్మసంకటమై
నది త్తతిని సతిని। సుతునినిందుంచిపోయెద సుస్థిరముగ। నిరువురకు సన్నమి
ప్పించియీస్థలమున । నీవు బాలించుచుండు మో భూవరేణ్య॥ మ॥ అనియావి
ప్రుడు పల్కగానృపుడు నీవారీతినిందుంచిపొ । మ్మనగా గూర్ముడు నమ్మి
యాత్రజనెనందా విప్రభార్యాసుతుల్ । మనుజేంద్రుండొక మూల గేహము
న నేమంబొప్పగానుంచి తె । ప్పునసార్నెల్లకు జీవనంబచట సంపూర్ణంబు
గానుంపగన్॥ ఆ॥ బహువిశాలమైన భవనంబులోనంత। విప్రభార్యయుం
డెవిధివశమున। వీథితలుపుచిలుకు వేసియుండెవ్వడో । యుఱికెనంతవిప్రత
రుణి లేచి॥ ఉ॥ వాకిలిలీయుడం చవలి వారినిబిల్చినవారిపీనులన్ । సోకకయుం
డెనప్పలుకు జోద్యమునొందుచు విప్రభామనే। నేకరణిందరింతు హృదయే
శ్వరు డిచ్చటనుంచె నంచుబల్। శోకమునొందుచున్ దిశలుచూచుచున
చ్చటనుండెనయ్యెడన్॥ ఆ॥ ఆఱునెలలవత్యమై పోయెనటుమీద । కూడు
లేకచాలగుందికుంది । బెండువడికృశించిబిడ్డలిద్దరుతాను । ప్రాణములను
విడిచిపడిరిధరను॥ చ॥ ఘనుడగు తొండమానుడిటు కర్మవశంబున విప్రకాం
తనం । దొనరగ నుంచుటన్ మఱచియుండగ గాశికిబోయి బ్రాహ్మణుం।
డునుదనుజేరి పుత్రిసుతుడున్ సతియేడనటంచు పల్కగా । వినిమదిభీతినొం
ది నృపవీరుడు చారులనంపెనత్తఱిన్॥ ఉ॥ చారులువోయి విప్రసతిసంతతి
తోడనశించుచందమున్ । భోరునజూచి వచ్చి నృపపుంగవు వీనులలోన జె
ప్పగా। నారటమొంది దుఃఖమువు డంతరమందొకమూలదాచియా। భూశ

ణుండు నొచ్చుచు దపోధను విప్రుని జూచియిట్లనెన్॥ సీ॥ విను బ్రాహ్మణోత్త
మ వేంకటేశ్వరుదర్శనార్థమై మాయింటి యాడువారు। చనగా పతివ్రతయన
కొప్పు మీభార్యవారితో శ్రీశ్రీనివాసుజూడ। బోయిన దికవచ్చు భోజనకృ
త్యంబు సాగింపుచుండు మిచ్చటనటంచు । సమ్మతిగా జెప్పిసామగ్రినిప్పించి
పంపించియచ్చట బగలుగడపి। రాత్రికాగానె బిలముమార్గమునబోయి। వేం
కటేశ్వరుచరణారవిందయుగళి । చెంతబాష్పము లొల్కగా నిల్చె నృపతి।
నిందిరాధీశ్వరుడు చూచి యిట్టులనియె॥ సీ॥ రాజేంద్ర నీవింత రాత్రికాల
మునవొక్కడ విందువచ్చిన కార్యమేమి। సెప్పుమేర్పడ నన్న శ్రీనివాసున కి
ట్టులనియె నృపాలకుండంబుజాక్ష । పాపాత్ముడై నేను బ్రాహ్మణస్త్రీవధ జే
సితి నన్ను రక్షింపవలయు। ననుచుదత్కృత్యము దుఃఖాక్రాంతుడై చెప్ప
గా హరిపల్కె భూనాథవినుము । మించిపోయిన పని కింక మిడుకనేల ।
యెండిపడియున్న దట్టంబు లిచటికిపుడె । నీవు దెప్పింపుమనగ నానృపుడు
భటుల। బట్టి తెప్పించె తత్కళేబరములటకు॥ వ॥ అంత శ్రీనివాసుండు తొండ
మానునితోడ నక్కళేబరంబుల బట్టించికొని స్వామి పుష్కరిణికి బూర్వది
గ్భాగంబునందున్న దివ్యసరోవరంబునకుబోయి తత్తీర్థంబునందా కళేబరం
బుల ముంచియెత్తినప్పుడమ్మువ్వురు పునర్జీవితులై లేచిరంత దేవతలుపుష్ప
వృష్టిగురియించి యప్పుణ్యతీర్థంబున కస్థితీర్థంబను నామంబిడి రందు తొం
డమానుండు సంతసించి హరినినుతించె నంత శ్రీనివాసుండు నిజస్థానంబు జేరి
కలియుగంబున జనులతో బ్రత్యక్షంబుగా మాట్లాడిన నిట్టి ధర్మసంకటం
బులు పుట్టుం గావున నింక మాట్లాడదగదు చెప్పదగుమాటలు స్వప్నంబు
లందు జెప్పెదగాక యని మౌనముద్రధరించె దొండమానుండు మృతులై
బ్రతికిన యమ్మువ్వురుని గూర్ముని కొప్పగించె నప్పు డవ్విప్రుడు భార్యా
పుత్రపుత్రికలంజూచి యెందుబోయితిరని యడుగగా నబ్భార్య యిట్లనియె॥
సీ॥ స్వామి నేనేమని చర్చించి చెప్పుదు మహనీయమగు విష్ణుమాయచేత ।
బుణ్యమార్గంబున బోయి బ్రహ్మాదు లున్నట్టిలోకంబుల నన్నిచూచి। వచ్చి
తిననియెనవ్వాల గుమారుండిట్టులనియె నో తండ్రి నే నద్భుతముగ । బోయి
సప్తద్వీపములను దోయధులను గైలాసగిరిని శంకరుని జూచి । యలరివ
చ్చితి ననియె నయ్యాడు శిశువు। పలికె నిట్లని దాత నే బర్వతముల। సకల
వనముల దేవతాతుసగణముల। వరుసగాజూచి వేడ్కతో వచ్చినాను॥ క॥
క॥ అని యాముగ్గురు తమతమ । యనుభవముల జెప్పి రప్పుడావాక్యము
లన్ । వినివెఱగున విప్రుండి । ట్లనియెన్ మీపుణ్య మతిశయంబై యొ
ప్పెన్॥ ఆ॥ అనుచువారితోడ నరుగ నుద్యుక్తుడై । యుండు రీతి దెలిసి
తొండమాను । డపుడు భూషణంబు లంబంబులు వారి । కిచ్చి ద్విజుడు

నృపుని మెచ్చి లేచి॥ తే॥ రాజు నాశీర్వదించి భూరమణ మేము। పోయి
వచ్చెద మని పల్కి సతిని। బాలకుల దోడుకొనిపోయి చాలముదిని। సంత
సించుచు నిజనివా సంబుజేరి॥ క॥ తోషించి సతిని బిడ్డల। పోషించుచు
దానుముక్తి బొందెడికోఱికై। శేషాచలపతి మహిమవి। శేషముగా
బ్రజకు దెలియజెప్పుచు నుండెన్॥ సీ॥ అనవిని మునులెల్ల నాశ్చర్యమును
బొంది యిట్లనిపలికి రిదేమివింత। యీకళేబరముల నిలమీదబడవైచిపోయి
లోకాంతరంబుల జరించి। గ్రమ్మరవచ్చి తద్ఘటములలో జొచ్చి యీకూర్మ
నకు వారలచటగనిన। వింతలు సెప్పిన విధము తేటగ జెప్పు మనవినిసూతు
డిట్లనియె వారు। స్థూలములను విసర్జించి సూక్ష్మతనువు। లందువెలుగుచు
నుండిలోకాంతరముల। స్వప్నముల గన్నవింతల చందముగను। కూర్మున
కు వారుసెప్పి రాగుణుతులెఱిగి॥ ఆ॥ బ్రహ్మమందు జీవపంక్తులు కర్మసం।
స్కారలింగదేహకలితు లగుచు। సంబరమున దిరుగునట్టి పక్షులలీల। స
కలలోకముల సంచరించి॥ వ॥ ఆవల దమ ఋణానుసంధానురాగంబుగా
గర్మసంస్కారంబులతోడం గూడి యరుణరూపులై గగనాంతర్గతవాయు
పథంబున బడి సూర్యకిరణోదిత మేఘబృందంబులం బొంది వృష్టిమా
ర్గంబున సకలౌషధీజాలంబులం జొచ్చియున్న రూపంబునొంది పురుషవీర్య
స్వరూపంబై స్త్రీగర్భంబులందు బ్రవేశించి స్థూలదేహంబులం ధరించి నవ
మాసంబులందుండి వెడలి బాల్యకౌమార యౌవనవార్ధకాంతరంబు లంద
నుభవించిన కష్టసుఖంబుల మరలం జెప్పుచుండి పోదు రటుగాక నీము
వ్వురు కాలపరిపాకంబు గాకనే యన్నంబు లేకయు నశించిన స్థూలదేహం
బులందుండక సూక్ష్మదేహంబుల నవలంబించికొని లోకాంతరంబులం
జరించి హరికటాక్షంబువలన నప్పుణ్యతీర్థంబునందు బ్రవేశించి పరిపూర్తి
నొంది పూర్వస్థూలదేహంబులందే మరలం జేరినందున వారికాలోకాంతర
వ్యాపారంబులు హృదయంబులందుండి నిద్రజెంది కలలంగని మేల్కాంచి
నరుల కాకలలు చెప్పినచందంబున వారాకూర్మునకు దమవిహారంబు చెప్పి
రిదియంతయు విష్ణుమాయావిలాసంబులని తెలియందగు నీయితిహాసంబు
విన్నవారి పాపంబులు నశించి పుణ్యాత్ము లగుదు రని చెప్పిన విని శౌన
కాదులు సూక్ష్మజ్ఞానదృష్టి చేత జీవతత్త్వానుభవప్రకారంబు తెలిసి సూ
తుంజూచి మరల నిట్లనిరి॥ సీ॥ నీవుసెప్పిన సూక్ష్మనిర్మలభావంబు తెలిసె
నో సూత సందియముదీరె। నదియటులుండ నిమ్మాకూర్మ దరిగిన వెనుక
నృపాలుండు వేంకటాద్రి। పతి నెవ్విధంబున భక్తుడై పూజించె నారీతిసె
ప్పుమింకనినమునుల। గనిసూతుడిట్లనె జననాయకుండు భూమి నేలుచు శ్రీ
వేంకటేశ్వరునకు। దాసుడై ప్రతిదినంబును దప్తహేమ। కమలములు

గొని బిలము మార్గమునబోయి। తులసికాదళహారపంక్తులసువర్ణ। పు
ష్పముల వేంకటేశ్వరు పూజచేసి॥ ఆ॥ అవల మరలి పోవునపుడు కుమ్మర
వాడు। మంటిపూలు తులసి యింటదీర్చి। దారుమూర్తియందు దానమ
ర్పింపగా। నట్టిమంటిపూలు హరిని జేరు॥ క॥ వనజాక్షుండాసుమముల। తన
యందేదాచుచుండుధరణీంద్రునకున్। గనబడనీకకులాలుని। తనమదిలో
మెచ్చుచుండుదద్దయు వేడ్కన్॥ సీ॥ రాజు జేసిన పూజ రాజసంబని మెచ్చ
కుండి మృత్కుసుమంబు లొక్కనాడు। భూనాయకుడుతనుబూజజేసెడి
వేళజూపెనాడామృత్ప్రసూనములను। గాంచి నేనితనిబంగరుపూలబూజిం
తునీమంటిపువ్వులిం దెవ్వ డుంచె। నని సంశయించుచు నబ్జాక్షునకు మ్రొ
క్కి పలికెనిట్లనుచు నోపరమపురుష। నేసమర్పించుసుమముల నేలద్రోసి।
మంటిపూలిందు బెట్టిన మనుజుడెవడు। దెలుపు మనినృపు డడుగ నద్దేవ
దేవు। డమ్మహీపతి కప్పుడిట్టు లనియె నగుచు॥ తే॥ అనఘ యిచటికి గ్రోశ
ద్వయార్ధమూర। మందొకడు కుర్వకగ్రామమందుకలడు। ధరగులాలుడు
భీమాభిధానుడధికభక్తుడిల బేదవా। డందు బ్రతిదినంబు॥ ఉ॥ కుండలు చే
సి చేసి యొకగూటను బెట్టుచునప్పుడప్పుడున్। రెండుకరంబులం బులిమి రేగిన
మృత్తికచేత బుష్పముల్। దండిగ జేసినావలెనె దారుకరూపము నేర్పరించి
తా। నిండినభక్తిధారగను నిత్యమునర్చన జేయుచుండగన్॥ సీ॥ ఆపుష్పముల
ను నేనంగీకరింతు నిట్లనుదినంబని పల్కనపుడు నృపతి। వెఱగునొందుచు హరివే
వేగబూజించి బిలము వెల్వడిపోయి భీముచెంత। జేరినరాజునీక్షించి కులాలు
డిట్టనె మహారాజ నీవద్భుతముగ। శూద్రగృహమునకు జొచ్చి వచ్చుట కేమి
పనియానతిండన్న జనవిభుండు। పలికె నిట్లని భీమ నీభక్తి శేష। శైలపతి మెచ్చి
నాడు నిశ్చయముగాను। నీవు చేసిన సద్భక్తి భావరీతి। తేటగా నాకిపుడు నీవు
తెలుపుమనఘ॥ చ॥ అనిన గులాలుడిట్లనియె నయ్య నృపాలక శూద్రజాతి
వాడను బహునీచకర్ముడ జడత్వమనస్కుడ నేను విష్ణుభా। వనిగని నీకు జెప్ప
గలవాడనె భూపవరేణ్య యంచున। య్యనఘుడు పల్కుచున్నతఱి నంబర
మార్గమునందు ధీరుడై॥ తే॥ గరుడవాహనమెక్కి వేంకటవిభుండు। భీము
డున్నట్టి చోటికి బ్రేమమీఱ। బోయి రావోయి నీవహో పుణ్యపురుష। నీకు
సాయుజ్యమిచ్చెద నేడటంచు॥ క॥ సరసిజనాభుడు పల్కగ। సరగున భీముండు
మ్రొక్కి సతితో నపుడే। హరిసాయుజ్యపదంబున। కరుగగ గని తొండమాను
డారటపడుచున్॥ సీ॥ హరికిట్టులనియె నో యబ్జాక్ష నీభక్తుడగు భీముజూచి
సేనార్తముగను। భాషించుచుండగా బరమపదము వానికిచ్చి పంపించితి వింత
తోనె। నాకు సాయుజ్యమెన్నటికిచ్చెదలచియున్నావన్న విష్ణుండు నవ్విపలి
కె। నతనిసాత్త్వికభక్తి నంగీకరించితి సాయుజ్యమిచ్చితి సజ్జనుండు। పూర్వమే

మోక్షమడుగనీపూజపరుల। కెఱుకరైచక్రవర్తి నీయింటికెపుడు। వచ్చున
ప్పుడునీకునీవనితకేను । మోక్షమిచ్చెదననియంటి నీక్షణమున॥ క॥ వానికి
మోక్షమునిచ్చితి। దీనికిజింతింపనేలధీరుడవగుచున్। నీనందనునకుబట్టము।
మానితముగగట్టియుంచు మానవనాథా॥ సీ॥ పట్టివిజ్ఞానసద్భక్తివైరాగ్య
ము ల్గలవాడవగుచు దుష్కామములను। విడిచినిర్మలుడవై విజనస్థలముజేరి
నన్నుధ్యానించుచున్ననురయమున । సారూప్యపదవినిశ్చయముగానిచ్చెద
ననియతనికిజెప్పి యంపెజక్రి । నిజనివాసము జేరి నిశ్చలుండై తొండమా
నుండు సుతుడైన శ్రీనివాసు । జేరి వేడ్కతో రాజ్యాభిషిక్తుజేసి । వేంక
టేశ్వరు చరణారవిందములను । క్రమముగా గొల్చి నిత్యోత్సవములు
సేయు।మనుచు సుతునకు నియమించె ననఘుడచట॥ ఆ॥ తొండమాను
డంత దుర్యభక్తిజ్ఞాన । యుక్తుడై మహావిరక్తుడగుచు । వేంకటాద్రిజేరి
విజనస్థలమునందు।నిలిచి ధ్యానయోగనిష్ఠ నొందె॥ ఉ॥ అంతట గొంత
కాలమున కంబుజలోచను డానృపాలకున్ । స్వాంతమునందు మెచ్చు
చును సత్కృపతో నటకేగినప్పుడున్ । వింతగజెంత నిల్చె నటవిన్ వసి
యించినభూవిభుండు శ్రీ।కాంతునిజూచి లేచి కరకంజములన్ ముకుళించిన
ప్రముడై॥ ఉ॥ సద్గుణమొప్పగా మదినచంచలభక్తిరసంబు నిండగా । గద్గ
దకంఠుడై నృపుడు కన్నులబాష్పములొల్క మ్రొక్కుచున్ । మద్గురుచం
ద్రనన్నిచటమానసమందుదలంచివచ్చితే । చిద్గగనాత్మ నీమహిమ శేషు
డుసన్నుతిసేయనేర్చునే॥ శా॥ నేనామానవమాత్రుడన్ జపలుడన్ నీచా
త్ముడన్ దుర్మతిన్।నేనిన్నెమినుతింపనేర్తు ననుమన్నింపన్ స్వభావంబుచే।
నేనిర్హేతుకజాయమానకరుణ న్నేడిందు వేంచేసినా । వానందంబొదవెన్
గృతార్థుడను నేనైతిన్ జగన్నాయకా॥ మ॥ మునునేజేసిన నేరముల్మరచి
నామూర్ఖత్వమున్ గర్వమొ।ల్లనుబోగొట్టుచు దండ్రిచందమునన్ లాలిం
చివిజ్ఞానమి । చ్చిననీదొడ్డరుణంబు దీర్చగలనే శ్రీస్వామినీసత్కృపా । ఘ
నతం బ్రోచితి విన్నినాళ్ళిపుడు మోక్షం బిచ్చి రక్షింపవే॥ చ॥ మతిసెడ
విప్రభార్యను గుమారునిబిడ్డల తేరకేనుజం । పితినటు వంటిపాపమిల భీ
కరవృత్తిని ముంచునంచునన్ । హితముగ బ్రోవ వారలకు హెచ్చుగదేహా
ము లిచ్చునట్టి నీ । యతిశయమెంచ శంభునకుహాటకగర్భునకైనశక్యమే॥
చ॥ సతిపతియేకమైనపుడు సారవివేకము లేక రాత్రివ । చ్చితి నలనాడు నే
నంబుల జేసినద్రోహము నెంచకింతబ్రో। చితివిటువంటి నైరణయుజిక్కనె
యెంతటివారికైనశ్రీ । పతి నినుబోలువేల్పులు ప్రపంచములోగలరే
పరాత్పరా॥ వ॥ అనియనేకప్రకారంబులవినుతించిననృపాలకున్ మెచ్చిహరి
యిట్లనియె॥ చ॥ విను నృప నీకుసాత్త్వికవివేకముపుట్టుటకై తపంబుజే।యు

నునియమించితిప్పుడు మహాపురుషోత్తమభక్తినిష్ఠనీ । మనమునసిల్చెగాన
ననుమానము లేదిక మోక్షమిచ్చెదన్। ననుబరమాత్ముడంచు నెఱినమ్మిన
నమ్మికరిత్తపోవునే॥ చ॥ జనవరయింకగొన్నిదివసంబులు భూతలమందు ని
ల్చెదో। ఘనభుజమోక్ష మిక్షణమె కావలెనో నిజమిప్పు సెప్పుమ । న్న
నుహరిజూచినవ్వి నరనాథుడు మోక్షమెనాకొసంగవే । యనిశరణాగతుం
డగుచు నంచున రాగని చక్రినవ్వుచున్॥ సీ॥ కరుణారసము నృపాగ్రణిమీ
దనిండించుచుండగా గగనమందుండిదివ్య। పుష్పకం బచటి కద్భుతముగా
వచ్చెనప్పుడు దొండమాను నాపుష్పకంబు । నందుంచి సారూప్య మతనికి
దానిచ్చి శ్రీవైకుంఠపురంబు చేరనంపి। తననివాసముజేరె తదనంతరమున
నాచక్రవర్తిసుతుండు సాంగములను । వేగదండ్రికి బరలోకవిధు లొన
ర్చి । శ్రీనివాసుని పాదరాజీవయుగళ। మందు భూభాగముంచుచు నచలు
డగుచు । దానువసుధానుడును రమాధవుని కచట॥ సీ॥ ప్రబల నిత్యోత్సవ
పక్షోత్సవములు మాసోత్సవ సంవత్సరోత్సవములు।నడిపించుచుండగా నా
రాయణుడుశిలావిగ్రహుడై మహావిభవమునను । సొంపుగా నంగీకరింపు
చువసుధాను నాశ్రీనివాసాఖ్యుడాదరముగ। బాలనసేయుచుభక్తిభావింపు
చుసకలకార్యములనుస్వప్నములను। దానెచెప్పుచు మౌనముద్రనుధరించి ।
కుదిరిపద్మావతినిగృహగూడివివిధ।వరములందరికిచ్చుచు వారిధనము।లాదరిం
చుచుశ్రీపన్నగాద్రిమీద॥ ఉ॥ వేంకటనాయకుండనగ విశ్వమునందుబ్రసిద్ధి
బొందుచున్।గొంకకభక్తివిత్తమును గూరిమితోగొనిగోర్కులిచ్చుచున్।
సంకరజాతిమర్త్యులకు చాలుగబైకము నొప్పగించుచున్ । బింకముజూ
పుచున్ ధరకుబేరునివడ్డికి రూకలిచ్చుచున్॥ క॥ లీలామానుషచర్యలు ।
చాలంజూపుచు సమస్తజనులకుహితుడై । మేలునొసంగుచు నీకలి ।
కాలము ఫణిశైలమందె కడపుచునుండున్॥ ఆ॥ కలియుగాంతమందు క్ర
మ్మఱవైకుంఠ । మందుజేరి కలియుగాదికాల। మవల వచ్చినప్పు డావేంక
టాద్రిపై । మరలజేరుచుండు మాధవుండు॥ క॥ అనిసూతుడు వేంకటపతి ।
ఘనచరితములొప్పజెప్పగామునులెల్లన్।వినిహాసభరితులయిమన।ములలో
వెఱగొందియనిరి మరియిట్లనుచున్॥ మ॥ అహహా సూతపరాత్పరుండు జల
జాతాక్షుండు నిత్యుండు శ్రీ। యహిరాట్పర్వతనాథు డవ్యయుడు సర్వా
త్ముండు లీలార్థమై । మహిమర్త్యాకృతి నొంది పిమ్మటమహామాహాత్మ్య శ్రీ
పాషాణవి।గ్రహుడై లోకులబ్రోచుసత్కథల మాకర్ణప్రమోదంబుగన్॥
క॥ చెప్పితి విచ్చట వరుసగ । దప్పకవింటిమి మహాముదం బొదవెను నీ ।
గొప్పతనం బింతింతని। యప్పప్పా పొగడశక్య మగునెమహాత్మా॥ చ॥ అని
ఘనశౌనకాదిమునులందఱు గౌరవమొప్పబ్రస్తుతిం । చినవిని సూతుడిట్ల

నియె సింధుసుతాధిపుడైన పద్మలో । చనుని చరిత్రముల్పొగడ శక్యము
గాదు విధాతకైన నే । నొనరగ మీకటాక్షమున నాహకుదోచినయంత
జెప్పితిఁ॥ సీ॥ అనుచుబల్కినరోమహర్షణునుతుజూచి మునులిట్టులనిరాది
మూలమైన । విష్ణుడే పాషాణవిగ్రహంబై యుంట హేతువేమన సూతు
డిట్టులనియె । ననఘాత్ములార శ్రీహరిస్వస్వరూపంబు నందరికినిజూప డం
దువలన। దనచిహ్నములు సర్వజనులుచూచి తరించుటకు గృపలోకవిడం
బనమున । ద్రామపాషాణమృత్తికతారుమూర్తు । లందుదీపించి భూలో
కమందువివిధ । పుణ్యనామంబులనుదాల్చి పూజగొనుచు । వారికిష్టార్థ
ములనిచ్చు భూరిదయను॥ వ॥ ఇవ్విధంబుగా నొప్పు నర్చావిగ్రహచిహ్నం
బులనీక్షించి యాచిహ్నంబులిట్టివని తెలిసి యాచర్మచక్షుస్సులతోజూచిన
విగ్రహంబులు మనోదృష్టికి బ్రత్యక్షంబు లగుచుండగా హరి వారి మనో
మాలిన్యనివారణంబుచేయుచుండుం గావున సర్వజనులుకడ తేరుటకు సర్వ
విగ్రహంబులు ప్రథమసాధనంబు లగుంగావున బ్రతిమార్చనంబులు చేసి
తద్వారా హరిసర్వాంతర్యామియగుటంజేసి రామకృష్ణాది విభవావతార
ధ్యానగుణానుభవంబులుచేయుచుండి దాన యనిరుద్ధప్రద్యుమ్న సంకర్షణ
వాసుదేవ వ్యూహప్రభావంబు నెఱింగి ధ్యానించి తన్నామజపంబులు
చేసి పరమగతిబొందుట కర్చారూపంబులు హేతువులగు నందు సకలజన
సంరక్షణంబుజేయుటకొఱకు శ్రీనివాసుండు స్వయంవ్యక్తార్చావిగ్రహం
డయ్యెనని చెప్పిసూతుండుమఱియునిట్లనియె॥ క॥ శృంగారాంగునకునుజయ।
మంగళమహిరాజశైలమందిరునకుశ్రీ । మంగాపతి కతిశయశుభ। మంగళ
మొనగూడవలయు మహియందెపుడున్॥ క॥ అనిసూతుడు వచియింపగ ।
వినిశౌనకముఖ్యమునులు వేంకటపతినే । గొనియాడుచు సూతునితో ।
నొనరగ శుభగోష్ఠి నచట నుండిరి వేడ్కన్॥ క॥ భావజజనక శుభాకర ।
భావజరిపుమిత్ర భూతభావన విలస। ద్భావాతీతజగన్మయ । శ్రీవేంకటగిరి
నివేశ చిదచిదధీశా॥ తురంగవృత్తము॥ వికటసురరిపుహరణ గురుతర విశ్వ
రక్షణకారణా। సకలమునిజనహృదయ కమలవిచారణాఘనివారణా । మ
కుటకలితవిలసిత మణిఘృణిమస్తకాఖిలపూరణా । ప్రకటకనకరుచిరశి
ఖరయుతపన్నగాద్రివిహారణా॥ మాలినీవృత్తభేదము॥ కర్మవిధాయకకర్మ
వినాశక కర్మఫలాశ్రితకాంతియుతా । ధర్మవివేచన ధర్మసుఖార్జన ధర్మ
మతవ్రతధర్మహితా । మర్మసుఖాస్పదమర్మఫలప్రద మర్మవిలక్షణ మర్మ
రతా। భర్మనగాత్మజ భర్మగిరీశ్వర భర్మమయాంబర బ్రహ్మమతా॥ విభూ
తివృత్తము॥ జ్ఞానమార్గదీపకా జ్ఞానదివ్యరూపకా। జ్ఞానయోగరక్షకా జ్ఞాన
విజ్ఞశిక్షకా । జ్ఞానసద్విధాయకా జ్ఞానశక్తి నాయకా । జ్ఞానకర్మసాధకా

జ్ఞానపూర్ణబోధకా॥ మాలిని॥ సురహృదయవికాస క్షుద్రరక్షోవినాశా ।
గురుతలనువిలాస కోటిసూర్యప్రకాశా। పరమపదనివాసా పాలితాచార్య
దాసా । సురుచిరదరహాసా సుందరశ్రీనివాసా॥

గద్య॥ ఇది శ్రీతరిగొండలక్ష్మీనృసింహ కరుణాకటాక్షకలితకవితా
విలాస వసిష్ఠగోత్రపవిత్ర కృష్ణయామాత్యతనూభవ వేంకమాంబాప్రణీ
తంబైన శ్రీవేంకటాచలమాహాత్మ్యంబను భవిష్యోత్తరపురాణంబునం
దెఱుకకథయును హరి ధరణీదేవి కెఱుక సెప్పుటయు ధరణీదేవిపద్మావతి నాద
రించుటయు బద్మావతి తల్లికి హరివృత్తాంతంబు జెప్పుటయు వకుళవచ్చిధర
ణీదేవితో సంభాషించుటయు నాకాశరాజుహరికి శుభలేఖపంపించుటయు
హరి యాకాశరాజునకు బ్రత్యుత్తరలిఖి పంపించుటయు వకుళ శేషాద్రికివ
చ్చిహరికివార్త తెఱిగించుటయు వివాహంబున కర్థంబులేదని వకుళవరా
హస్వామితో జెప్పుటయు హరిచే శుభలేఖంగైకొని గరుడుండుసత్యలోకం
బునకరుగుటయు జక్రిచే శుభపత్రికగొని చని శేషుండు శంకరునకిచ్చుటయు
శ్రీనివాసుడింద్రాదులతో సంభాషించుటయు సిరినిదలంచి హరిచింతించు
టయు గొల్లాపురవాసినియైన లక్ష్మిని సూర్యుండుదోడ్కొనివచ్చి హరిచెంత
నిల్పుటయు సిరితో హరి తనకష్టంబు జెప్పుటయు హరితో లక్ష్మి సంభా
షించుటయు గులదేవతార్చనంబును హరి కుబేరున కప్పుపత్రంబు వ్రాసి
యిచ్చుటయు సాయంకాలవర్ణనంబును సూర్యోదయవర్ణనంబును బ్రహ్మా
దులతో శ్రీనివాసుడు వివాహంబునకు దరలిపోవుటయు స్వామి కాకాశ
రాజు కన్యాధానంబు జేయుటయు వివాహానంతరంబున హరి యగస్త్యా
శ్రమంబునకు బోయిబ్రహ్మాదుల వీడ్కొల్పుటయు శ్రీలక్ష్మి క్రమ్మరగొల్లా
పురంబున కరుగుటయు వసుధాతొండవానులు యుద్ధసన్నద్ధు లగుటయు
దొండవాఁచక్రవర్తికి హరి విశ్వరూపంబు జూపుటయు శ్రీనివాసునకు
విశ్వకర్మ దివ్యాలయంబు నిర్మించుటయు బద్మావతిసమేతంబుగా హరి
శేషాద్రి జేరుటయు గూర్మని వృత్తాంతంబును శ్రీనివాసుండు భీమునకు
సాయుజ్య మిచ్చుటయు దొండవానునికి జక్రిసారూప్య మిచ్చుటయు నను
కథలంగల పంచమాశ్వాసము - సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీవేంకటాచలమాహాత్మ్యము - షష్ఠాశ్వాసము.

పద్మపురాణంబను వీరలక్ష్మీవిలాసము.

శా॥ శ్రీమత్కోమలనీలతోయదనిభం శృంగారపూర్ణేక్షణం। హే
మాభాంబర దివ్యభూషణధరం, హేలావతీఖేలనం । కౌమారీశ్వర సన్ను

తాంఘ్రికమలం కల్యాణలీలాగుణోద్దామం శ్రీతరిగొండ శేషశుధరాధ్యక్షం భజేహం సదా॥ క॥ శ్రీమద్గురు వరశుభకర। శ్రీమన్నరసింహదేవ చిన్మయభావా। శ్రీమహిళాధిప ఘనతర। శ్రీమద్వేంకటగిరీశ జితదనుజేశా॥ సీ॥ అని గురుదైవంబులనుదలంపుచు వేంకటాద్రిమాహాత్మ్యమంచనుచు ధరను। వెలయు వరాహభవిష్యోత్తరపురాణములయందు నలువదిమూడునైన। భాసురాధ్యాయము లపద్యకావ్యంబుగా మొనసి యైదాశ్వాసము లురచించి। హరికి సమర్పించియవల బద్మపురాణ మందువింతగ వేంకటాద్రివిభుడు। సిరినిగూరిచి దపమున్ జేసినట్టి। చరితములు కొన్ని దొరకగా సంగ్రహించి। సరవి నాశ్వాసమున కవి చాలవనుచు। వేఱుకల్పన కొంత గావింపవలసె॥ క॥ కావున నిపు డొకగతిగృతి। గా విరచించెద దప్పుగా జూడకన్। గావు డటంచును బెద్దల। సేవించెద నెల్లప్రొద్దు చిత్తంబలరన్॥ గీ॥ ఈకృతికి దగు నభిధాన మెద్ది యనిన। శ్రీకరం బగు వీరలక్ష్మీవిలాస। మనెడు నామంబు పెద్దల యనుమతమున। నిర్ణయించితి నన్ను మన్నింపవలయు॥ గీ॥ భారతిని జిహ్వయందుంచి నారసింహు। డేవిధంబున బలికించు నావిధమున। బలికెదను భాగవతులు నాబాలభాష। లందసహ్యత లేక నెయ్యమున వినుడి॥ వ॥ తత్కథాప్రారంభం బెట్టిదనిన భవిష్యోత్తరపురాణంబునందొప్పుచున్న శ్రీనివాసస్వామిచిత్రచారిత్రంబుల విని శౌనకాది మహామునులు మఱియు నొక్కనాడు ప్రాతఃకాలంబున స్నానసంధ్యాద్యనుష్ఠానానంతరంబున సూతుంజూచియిట్లనిరి॥ సీ॥ ఓసూత శ్రీశ్రీనివాసుచరిత్రంబు లెన్నివిన్ననుతృప్తి నెనయదాత్మ। కావుననీవు తత్కథలను క్రమ్మఱమనుజవేషమునరమావిభుండు। ధీరుడై పద్మావతిం బెండ్లియాడిన వెనుక మహాలక్ష్మి విశ్వసించి। హరివక్షమందుండ కరిగి కొల్లాపురమందున్న పిమ్మట నబ్ధిసుతను। దలచునో లేక శౌరి నిర్దయతచేత। దలపకాకాశపతిసుతన్ దానుగూడి। మఱచి యూఱకె యుండెనో మరలలక్ష్మి। నెదను జేర్చెనో లేదు మాకెఱుగ జెపుమ॥ క॥ అనివా రడుగగ సూతుడు। వినినవ్వుచు సంతసించి వేదవ్యాసున్। మనమున దలపుచు నపుడి। ట్లనియె న్మునులార వినుడి హరిచరితంబుల్॥ క॥ ననుమీ రడిగినవిధమున। మును దేవలు డడుగగా నుముచ్చట మఱలన్। ఘనుడైన దేవదర్శను। డనఘుం డిట్లనియె నతని కదియెట్లన్నన్॥ మ॥ వినుమో దేవల వేంకటేశ్వరుడు శ్రీవిష్ణుండు పద్మావతిన్। మనముప్పొంగగ గూడియుండియును వేమారున్ రమాదేవినే। తనచిత్తంబున జాలిచేదలపుచుం దద్రూపలావణ్యచిం। తనమేచేయుచు బన్నగాచలముమీదన్ సర్వభోగంబులన్॥ సీ॥ అనుభవింపుచునుండె నటుకొన్నియబ్దంబు లరిగిన వెనుక శేషాద్రివిభుడు। తనమది

లోదాను దలచెనిట్లనిసిరి నెడజేసి నరుడనై యున్నియేండ్లు। గడపుచునుంటి నింక నెడంబుగా నుంచియుండుట మేరగాదుదధిసుతను। వక్షమందుంచుకొవలెగాన నేరీతినయిన ప్రార్థించి నెయ్యమునునిటకు। నేనుదోడ్కొనిరాకున్న నిఖిలకార్య। ఘటనములుగావు కీర్తి దక్కదుకు బేరు। చేతదీసిన ఋణము దీర్చెడియుపాయ। మైనదోచదు నాకిప్పు డంచునెంచి॥ మత్తకోకిల॥ నిరతమున్మదిజింత జేయుచునీరజేక్షణుడార్తుడై। నరునిచందముగా విరక్తుడనంగ నొప్పుచు సర్వమున్। మఱచి తాదను జూచుచుండెడి మానిమాడ్కిని బద్మమం। దిరవిలాసగుణంబులెల్లమదిం దలంపుచునుండగాన్॥ సీ॥ అపుడు పద్మావతి హరిసర్వవైరాగ్యకలితుడై యున్నలక్షణములెల్ల। భావించి భావించి భయమొంది యొక్కనాడేకాంతసమయమందిట్టులనియె। శ్రీస్వామి యిపుడు మీచిత్తమందొకచింతబుట్టుట మీముఖాంబుజము నందు। గనిపించుచున్నదికాలమందరుదుగా నిటుచింతవొడమిన హేతువేమి। దాచకను జెప్పుడనుచు బాదములమీద। ఫాలమును జేర్చి విడువక బహువిధముల। వినుతి సేయుచు నడుగగా విడువదనుచు। సతిని గరములతో నెత్తి హితముమీఱ॥ క॥ లాలింపుచు బద్మావతి। నాలింగన మొనరజేసి యన్యోన్యముగా। శ్రీలక్ష్మీశ్వరుడపుడా। హేలావతి మోముజూచి యిట్లనిపలికెన్॥ సీ॥ వినవె పద్మావతి వివరంబుగా నీకు జెప్పెద నెట్లన్న సృష్టిలేని। కాలంబునందొంటిగానిర్వికారుండనయినిర్గుణబ్రహ్మమగుచునుంటి। నాయందనాదియై పాయకమూలప్రధానమై మాయాభిధానమొంది। చిద్రూపమైలక్ష్మిసద్రూపమైనన్ను బొందగానప్పు డానందమొదవెనందుమహదాదితత్త్వంబు లన్నివొడమె। వానిమేళనమున సృష్టివరుసగాను। బట్టుగను బుట్టె సర్వప్రపంచమయ్యె। నప్పుడంతటికిని గర్త నగుచునేను॥ క॥ అది మొదలుగ బ్రహ్మాదుల। పదపడి పుట్టింతు నీప్రపంచమునాలో। కుదురై యుండును వెలిబెం। పొదవ్పుచునీరీతివెలుగుచుండు మృగాక్షీ॥ క॥ ఇంతమహత్త్వం బాశ్రీ। కాంతకటాక్షమున నాకు గలిగెనదిపుడా। యింతి నెడబాసియుండుట। కెంతయు జింతింపుచుండు నిందునిభాస్యా॥ సీ॥ అద్వయబ్రహ్మంబునైని రాకారమై యచలమైనున్న నాయందుబొంది। ఘనసుందరాకారమును నాకు గల్పించి తగుసుందరాంగియై తాను నిలిచి। గురుతరకళ్యాణగుణములు నాకిచ్చి నను గొప్పజేసె నానాటనుండి। చంద్రునియందున్న చంద్రికవిధముగ వెలుగుచు నాయురస్స్థలిని నిలిచి। వేడ్కతో నుండగా నొకవేళభృగుడు। వచ్చి సిరియున్నయురముపై హెచ్చితన్నె। నందుచే లక్ష్మి నామీద నలుకజేసి। విరసములు వల్కి కరవీరపురమ[illegible]॥ క॥ అప్పుడు సర్వజ్ఞత్వము। తెప్పుననను విడిచిలక్ష్మి దేవిని

బొందర్ । నప్పొరపాటున మార్గము । దప్పక యీగిరికివచ్చి దైన్యము
చేతన్ ॥ సీ॥ విలసిల్లి తింత్రిణీవృక్షమూలమ్మునం దున్నవల్మీకమందుంటి
నపుడు। నాకు సర్వజ్ఞత లేకుండగా నిందు దేరకుగొల్లచేదెబ్బగలిగె। నిను
జూచి మోహింప నీసఖీజనముచే బలముగా ఱాళ్లవ్రేటులును గలిగె । సిరి
లేకయుండినతఱి వివాహేచ్ఛచే నాకు బేరునిచేత నప్పుగలిగె । వనిత మీ
తండ్రితమ్ములిచ్చినధనంబు । చేతఋణముదీరక నేమిసేతునసుచు । జింత
పుట్టిన దిపుడు నాచిత్తమందు।దీనికాలోచనం బేమిమీననయన॥ క॥ అన
నవినిపద్మావతి యిట్లనియె మహాస్వామి మీకు నమరగనాలో। చనమేను
జెప్పనేర్తునె। ననుమీరిట్లడుగురీతి నాయంబగునే॥ సీ॥ సృష్టిపూర్వమునం
దు చేపట్టిమిమ్మింత గొప్పచేసిన లక్ష్మి నిప్పుడిట్ల । నెడవాయ మేరగాదె
ట్లయినఁ బ్రార్థించి తోడ్కొనివచ్చినాతోడుగాను। మీచెంతనిడికొన్నమీ
కిర్వురకుదాసినై కొల్చి సేవింతు నంతెకాని । నామది కాలోచనంబింతక
న్నవే ఱిక నేమితోచలే దిందిరేశ। రయమునను ఘనకొల్లాపురమునకరిగి।
కమలమందిరమదిలోని కలతదీర్చి । యిరువురము దోడుకొనివత్త మిచటి
కనిన । జింతతో నిట్టులనియె నాశ్రీధరుండు॥ చ॥ వినుపద్మావతి యొంటి
కాపురము నీవే చేయుచున్ వేడ్కగా । సనునర్థక్షణమైన బాయక సదా
నందాత్మనై యుంటివా । వనజాతాలయవచ్చు సంతతము దా వక్షఃస్థలం
బందు నిల్చిననీ వప్పుడు చూచియోర్వగలవే చింతన్ మదింబొందకన్ ॥ క॥
నీవిచ్చట ననుగూడుట। కైవననిధితనయవచ్చినప్పుడుతిరుగా । నావక్షఃస్థ
లినిడికొన । కావేళనె పంచి తచటి కబ్జదళాక్షి॥ సీ॥ అనవిని చింతించి య
పుడుపద్మావతి పలికె నిట్లని రమాభామయిటకు । వచ్చియున్నపుడు మీవ
క్షఃస్థలంబునందిడికొన్నకొదువ నాకేలగలుగు । నాలక్ష్మిమీకునాకనో్య
న్యముగ జేసి యంతటికిని గర్తయగుచునుండు। శ్రీరమాకాంతయైసీతయై
ననుబెండ్లియాడు మటంచు మీకాప్తముగను । జెప్పినందున నేకదాచిత్త
గించి । నన్ను జేపట్టితిరి సదానందమొదవె । సింతభాగ్యంబుకృపను నాకి
చ్చినట్టి । సిరికి బ్రత్యుపకృతి నేను జేయగలనె॥ క॥ ఏరీతినైన నిచటికి ।
గూరిమితో సిరిని దోడుకొనవచ్చిననే। నారామామణిపదములు । గారవ
మున గొలిచియుందు గమలదళాక్షా॥ మ॥ నను గొల్లాపురమందు జేర్చుడ
చటన్ నానాప్రకారంబులన్ । వనజాతాలయ నొప్ప వేడికొని సర్వం
బున్ సమర్పించి ర । మ్మని నేడోడ్కొనివత్తునన్నగరహాసాస్యంబు దీపిం
పన । వ్వనజాతాక్షుడు సంతసంబొదవ నావామాక్షితో నిట్లనెన్॥ క॥
సతినీలలితోక్తికి నా । మతిసంతస మొందె వకుళమాలికచెంతన్ । హిత
ముగ నుండుము నేనిపు । డలి శ్రీఘుమతోడి తెత్తు నబ్ధిజ నిటకున్ ॥ వ॥ అని

శ్రీనివాసుండు నిశ్చయించె నట్టివృత్తాంతంబు లక్ష్మిభావించి తెలిసి తనలో
దానిట్లని వితర్కించె॥ సీ॥ శ్రీవేంకటేశుడా శ్రితజనావనుడింక నిందుండ
నీయక హేంద్రగిరికి । ననుసత్కృపనుదోడుకొని పోవుటకు వచ్చునపుడు
నేరానబొమ్మననునాకు । నోరాడదిప్పుడ గౌరవంబుగ దాగవలయునేనా
సామి వక్షమందు । బగలు రేలుండిన బద్మావతికి జింత గలుగ నాకేలనీగ
ర్మమనుచు । రయమునను లేచి కొల్లాపురంబువిడిచి । దారిదప్పక నగరి
పాతాళమందు। జేరి హరి యంశుడయ్యు విశేష యోగ। మహిమచేనొప్పు
కపిలాఖ్యమౌనిజేరె॥ క॥ అపుడాలక్ష్మినిగనుగొని। కపిలమునీంద్రుండుచాల
గౌరవముగన । వ్విపులాశ్రమతలమందా । చపలాక్షినినిల్పె మదిని సం
శయపడకన్ ॥ క॥ హరియంశము గలమునిపై । నరమరమది నుంచుకొనక
నంబుధిసుతయుం। దరవుగ నిలిచి నిజేశుని। స్థిరముగ హృదయమున బూజ
సేయుచునుండెన్ ॥ సీ॥ అటుమీద శ్రీవేంకటాద్రి నాయకుడు ప్రాతఃకా
లమున లేచితప్తహేమ । చేలభూషణములు సిస్తుమీరధరించి హరిగరుడా
ఖ్య తురంగమెక్కి । యటబోయి వచ్చెద ననుచు బద్మావతి కనుకూల
ముగ జెప్పి చనినకరణి। నందున్నవకుళతో నావరాహస్వామితో జెప్పి క
దలి యెంతో ముదమున । బోయి గ్రక్కున కరవీరపురమునందు । బద్మ
మందిర యున్నట్టి భవనమపుడె। చేరి యందందు వెదకి యాక్షీరవార్ధి । క
న్యకామణి లేకున్నగలతనొంది॥ శా॥ ఖిన్నుండై మదినేమిదోచ కచటంగ్లే
శాత్ముడై సారెకుం । గన్నీరూరకె నింపుచున్ వెదకుచుం గామాతురుం
డై మహా । విన్నుండై యకటా రమాతరుణినాపై మోహమేలేక నిం ।
దిన్నాళ్లుండిపు డెందుడాగినదొ నేనింకేడ శోధింపుదున్ ॥ సీ॥ అనిచింత
జేయుచునచట నుండకపోయి పర్వతాదులజూచి పలికె జక్రి। గిరులార తరు
లార కిన్నరాంగనలార కానరే మారమాకాంత నెచట । సురలారమును
లార నరులారమీరైన గానరే మారమాకాంత నెచట । పద్మాకరము
లార పద్మాలయనుజూచియుండినచో జెప్పు డుండుయునికి । నన్నుబొం
కించి యెచటనో యున్నదిపుడు। దానిజూడకనింకె నేదాళలేను। గానజూచి
నవారు శ్రీకాంతనిపుడు। చూపుడనవారు హరిమోముజూచియనిరి॥ మత్త
కోకిల॥ దేవదేవమహాత్మ మేచకదేహయిచ్చటలేదు శ్రీ । దేవియెచ్చటనుం
[illegible] తెలగాగన లేదు మీ । కేవిధంబునవిన్నవింతుమహేంద్రసద్గిరి
నాయకా । నావుడున్ వినిశౌరిచింతను నాల్గుదిక్కులజూచుచున్॥ వ॥ ఇ
ట్లు [illegible]ంబున గొంతదడవుండి చింతించి మరల గొల్లాపురంబు చేరియుండొక్క
చో లక్ష్మి [illegible] దీర్చి యుండి పూర్వంబునం దగస్త్యుండు
[illegible] లక్ష్మివిగ్రహంబున బూజింపుచు దశవత్సరంబు లందు ద

పంబు సేయుచుండె నంత నొక్కనాడు సిరినిదలంచి యతిచింతాక్రాంతు
డై యున్న సమయంబున నద్భుతంబుగా నశరీరియాహరినుద్దేశించి యిట్లని
యె॥ సీ॥ దేవయిచ్చట రమాదేవిమీకిప్పుడు పొడసూప దీతపంబునకుమెచ్చి।
గాననిచ్చటికి జక్కగ దక్షిణంబుగా గీర్తింపదగియున్న కృష్ణవేణి । యను
నది ప్రవహించు నటకు ద్వావింశతియోజనంబులకు నావలననధిక।ముఖ్య
మైనసువర్ణ ముఖరియన్నదికినుత్తరతటంబుననిల్చి తపసి వగుచు । గుంభ
సంభవుడున్నదిక్కునకుదూర్పు । గా ప్రకాశించు సిద్ధసౌఖ్యస్థలమున ।
స్వర్గమందున్నదివ్యసువర్ణకమల। మొకటిదెప్పించినాదియం దొనరనిలిచి॥
క॥ ఆకమలమునకుదూర్పుది। వాకరునిబ్రతిష్ఠచేసియర్చించిన దో। నాకమ
లముముకుళింపక। జోకగవికసించియుండుశోభనకరమై॥ శా॥ నీవాకంజ
మునందు దృష్టినిడుచు న్నిష్ఠాగరిష్ఠుండవై । భావంబందు రమాసతిందలచి
తత్పద్మాంతరాసీనగా । నేవేళన్గనుచున్సమార్చనమునం దింపొందగన్
జేయుమా। దేవింపొంది ప్రసన్నమై యురమునందే నిల్చు పొమ్మచ్యుతా॥
క॥ పదియును రెండబ్దంబులు। మదిశ్రీసతియందె నిల్పి మానముగానిం ।
పొదవినలక్ష్మీమంత్రము। చెదరనినిష్ఠనుజపంబు జేయుమహాత్మా॥ సీ॥ అని
భారతీదేవి యశరీరియై పల్క విని వింతగా జక్రికనులు దెఱచి। నాల్గుదిక్కు
లజూచి నను దేని కెవరందుగనిపింప కుండగా గగనవాణి । చెప్పినదీమాట
సిద్ధం బనుచు లేచి గరుడవాహనమెక్కి కదలిదారి। దప్పక శేషభూధరము
గ్రక్కున జేరి వేరెదా నొకరాజ వేషముచట। గ్రమముగాధరియించిపుష్క
రిణియందు।స్నానసంధ్యాదికృత్యముల్ సలుపుచున్న।గాంచిరారాజకుండ
నిగౌరవముగ। నెంచివైఖానసార్యులందిష్టులగుచు॥ తే॥ వేగ్రగతుభోక్త
యగుమహావిష్ణుదేవు।నతిథయనిపూజచేసిదివ్యాన్నమపుడు।పొసగనర్పించి
విడెమిచ్చిపుణ్యకథలు । చెప్పిదయనుండుమంచునాశీర్వదించి॥ క॥ తను వీ
డ్కొల్పగబర్వత । మునుడిగ్గియగస్త్యనామముఖ్యాశ్రమముం । గనుగొని
దానికి దూర్పుగ। జనిసిద్ధస్థలమునందు సరగున జేరెన్ ॥ వ॥ అప్పుడు విష్ణుదే
వుండు గరుడఘోటకంబుడిగ్గి యచ్చటనిలిచి వాయుదేవుని స్మరింపగా న
తండువచ్చి యాచక్రికిబ్రణమిల్లియిట్లనియె॥ క॥ దేవానన్నుదలంచుట।కీవే
శనుగార్యమేమియెరుగింపుడు విభో। సేవకుడనగుచు దేసెద। శ్రీవల్లభయనగ
జక్రిచిఱునవ్వొనగన్॥ సీ॥ పలికెనిట్లనివిను పవననీవాస్వర్గమున కేగి యచ్చట
ముఖ్యమైన । యలఘుమందాకిని యందున్నవరకాంచనాబ్జంబుసురరాజ
నడిగి తెమ్ము। పొమ్మనగా జక్రి కమ్మారుతుడునిట్టు లనియె హేమాబ్జం
బులమితములుగుచు। ముఖ్యంబుగాస్వర్ణముఖియందుగల్గగా వే[illegible]బ్జంబు
వెదుకనేల। ననగనశరీరి తనకు జెప్పినవిధంబు।లతనికెఱిగించి[illegible] నవ

లుడకెఱిగి। వరసహస్రదళములసువర్ణపద్మ। మమరపతిసెలవున దెచ్చి హరి
కొసంగి॥ క॥ నిలువగ మాధవు డిట్లని। పలికెను విను పవన నేతపంబిచ్చో
టన్ । సలిపెదనీకీగోప్యము। దెలిపితి నిది యెవరితోడ దెలుపకు మనఘా॥
గీ॥ అనినవిని పవనుండు మహాప్రసాద।మనుచుహరియాజ్ఞగైకొని యరిగెనం
త। గమలలోచనుడచటిపుష్కరిణినడుమ। కుంతముననగ్రుచ్చిగోకర్ణమంత
పైన॥ సీ॥ ఖాతంబు చేసియక్కడసువర్ణాంబుజనాళంబులోతుగానాటినీటి।
పైనబద్మమునుంచి భాస్కరు నాదూర్పునందుంచిపూజించియచలమతిని।
బద్మాకరమునకుపశ్చిమతటమందు జేరి పద్మాసనాసీనుడగుచు । నేకాగ్ర
మగుదృష్టి నాకాంచనాబ్జమం దుంచి శ్రీసతినిభావించి యచట । నిలిపి
మానసపూజదా నిత్య మొనర। ధీరుడై చేయుచునురమాదేవిమంత్ర। ము
నుజపింపుచు నచ్చోట ముఖ్యతపము। జేయుచుండెను విష్ణుండుసిరినిగూర్చి॥
క॥ హరి యిటు తప మొనరించుట। హరిహయు డెఱిగియునుమఱచి యవ
నీస్థలిపై । నరపతి యెవడో ఘనతప । మురునిష్ఠను నిలిచి చేయు చున్నా
డనుచున్॥ గీ॥ తలచి యతడు చేయు తపము పూర్ణంబైన। దనపదంబు జేరు
ననుభయంబు। వొడమ దపమునకును బుడమిపై విఘ్నంబు । జేతునంచు
నెంచిజిష్ణుడపుడు॥ చ॥ తనమదినిశ్చయింపుచును దక్కక నప్పుడెవారకామి
నీ।జనములబిల్చియిట్లనియె సాహసియొక్కడుమత్పదంబు జే। రనుదపమాచ
రించునలరాజునుమోసముచేసి తత్తపం।బునుజెఱుపందగన్ జనుడు పుష్ప
శరున్ జతగూడి వేడ్కగన్॥ మ॥ అనిరంభాదిసతీసమూహమును నెయ్యంబొ
ప్పబంపి పన।త్తనుమధ్యల్ మణిభూషణంబులును వస్త్రంబుల్ విరుల్ దివ్య
చం।దనముందాల్చి యొయ్యారముల్ చెలగగాదాంబూలముల్ చేయుచుం।
జనివిష్ణుండు తపంబొనర్చు ఘనసుస్థానంబునం జేరగన్॥ క॥ కలకంఠము
లళులును జిలు । కలుకలకలరవము జేయగా సూనశరుం । డులుక కమల
యానిలమును । జెలువలరగ గూడి యచటి చేడెల చెంతన్॥ క॥ చేరిన
మారునిగనియా । నారీమణులెల్ల ముఱిసి నగియచ్చటిశృం । గారవనము
లో జొరబడి । కోరికలుప్పొంగ బూలుగోయుచు వేడ్కన్॥ క॥ చిలుక
లపలె దగిజిలిబిలి । పలుకులు పలుకుచును జెలగి పక పకనగుచున్ । గ
లిబిలిగా నొండొరులను। బిలుచుచు నిట్లనిరి చాల ప్రేమ చెలంగన్॥ సీ॥ అ
క్కలారా కొమ్మలెక్కి బువ్వులుగోసి చక్కగా వనమెల్లజల్లరమ్మ । భువిని
వసంతమాధవుచెంతవనలక్ష్మి జేర్చి వివాహంబు జేయరమ్మ । మల్లె
పువ్వులు గోసి మగువలారా వేడ్క।దలబ్రాలువోయ రేదంపతులకు।గీరం
ఖులను చెంత జేరిపాటలుపాడ సెలవుమీరొసగ రే చేడెలార।యనుచుఘనతా
ళపద్ధతి నాడిపాడి । రభసముమీఱ చేయగా బరరాజవేష । ధారియై తప

మొనరించు దానవారి। నాకపతి సతి కాత్మలో నవ్వికొనుచు॥ చ॥
కనులు విరోధిపై తెఱచి కాంతులు దిక్కులబిక్కటిల్లగా। వనజశరాయు
తేక్షణుడు వారిని జూచి చలింప కాత్మలో। వనధిజనే తలంపుచు సువ
ర్ణమయాబ్జముదిక్కు చూడగా। ననిమిషకాంతలే భ్రమసి యాహరిపై
దమ మోహ ముంచుచుఁ॥ మ॥ అపుడంచంచకు బోయి పూలసరముల్
హాస్యంబుగా బూయ। తపనీయాంగుని శౌరివక్షముపయిఁ డామే
యుచుఁ నవ్వుచుఁ। గపటంబుల్ప్రచరించి నాట్యములుసద్గానంబులుం జే
సినఁ। జపలంబించుక లేకనచ్యుతుడునిష్ఠన్నిల్చిదీపింపగ॥ శా॥ వీణల్మీటుచు
బాడుచుఁ గుల్కుచుఁ వింతల్వినోదంబులుఁ। జాణల్హూనపుచునందుదా
ముతమలో జాపల్యభావోక్తులై। నాణెంబుప్పతిలంగబల్కుచును శ్రీనా
రాయణస్వామినే। యేణాంకాస్యలు చూచిచూచి తమలో హెచ్చైన
మోహంబునఁ॥ సీ॥ కరెగుచునుండగా గంధర్వపడలుకతోకోకిల కాహ
ళికూచిచేసి। మలయానిలునితోడమధుపాళిబలముచే జెలరేగిపురికొల్పిచిలు
కతేజి। పై నెక్కియిక్షుచాపంబెక్కువెట్టిబంభరమౌర్విసారించిప్రబలపుష్ప।
బాణంబులాచక్రిపై గాథ సేయుచునార్చివిజృంభించియలసినిలిచి। యతనిజలి
యింపసేయలేకవలనరిగె। జంతసేయుచురంభాదికాంతలబ్జ। లోచనునిజూచి
తమకేమితోచకితని। నేవిధంబునవలపింతుమింకననుచు॥ సీ॥ ఒకరొక్కరిని
జూచి యోయక్కలారయీనరపతితపమేఘనంబుచూడ। మొనసివిశ్వామి
త్రమునితపంబునకన్నదైవపాయనుడు సేయుతపముకన్న। నతిశయించినదీమ
హారాజునకు నేటికోడితిమింక బోవుదమటంచు। దలచుచుండగజక్రి తన
చెంత నొక విశ్వమోహినిదేవినిమ్ముగ సృజించె। దేవసతులట్టి మోహినీ
దేవినచట। గాంచి తమకన్న రూపరేఖావిలాస। విభ్రమంబుల భావించివే
ఱ్ఱుమిఱు। జూచి లజ్జించి తలవాంచి చోద్యమొంది॥ శా॥ ఈకాంతా
మణి నద్భుతక్రమముగా నీరాజు పుట్టించినా। డేకాలంబున నైనిట్టిమ
హిమంబెందైన గన్గొంటిమే। లోకాతీతుడుగాని యీపురుషు డీలోకంబు
లో వాడుగా। డేకాగ్రస్థితి నిట్లు నిల్వమనుజుం డెంతైన దానోపునే॥ సీ॥
అనుచు గొందఱు పల్కనట గొందఱిట్లని రహహ యీతపసి మహాగు
రుండు। కాకున్న నింత నిష్కాముడై యుండునే తనచెంత నధికసౌంద
ర్యవనిత। బుట్టించునే యీతపోధనుం డిల నొక్కమనుజమాత్రుడుగా
డు మాధవుండె। చెనకితి మూరక సిగ్గుపాల్లయ్యె నింకేమి సేయుదమం
చునింతులెల్ల। జింతసేయుచు నుండగా జిత్తజుండు। తలచె నిట్లని తండ్రి
మాతల్లిపొందు। కోరియుట సేయుతపముసు జెఱుపబూని। యేలవచ్చితినని
తినెగినంత॥ మ॥ దిగులుంబొందుచు నేమిదోచకపుడా దేవాదిపు [illegible]

జగధీశుంగనిభక్తిమీఱగనమస్కారంబులుం జేసిమెల్లగమాట్లాడుచుసద్ద
సేయకటశ్రీలక్ష్మీశ్వరుంబాసియా। మృగనేత్రల్సని నాకనాయకునిసాన్ని
ధ్యంబునం జేరగ॥ క॥ వారినిగనిపురుహూతుడు। నారీమణులారధరనునర
తితపముం। ధీరతజెఱచితిరేయన। గారంభాప్రముఖసతులు కళవళపడుచుఁ।
సీ॥ పలికిరిట్లనినీవు పంపింపగాపోయి నరపతేననుచు నానావిధముల। దలకొ
నినృత్తగీతములెంత జేసిన మాదిక్కు జూడకమహిమమీఱ। దనచెంతవిశ్వ
మోహినినిబుట్టించినా డాకాంతకన్న మేమందఱముసు। దక్కువైనందు
న దగ్గివచ్చితిమిల జిరతర తపము జేసెడు ఘనుండు। మనుజుడనియుంటి మ
తడేరమావిభుండు। గచుక చలియింపకున్నాడు కాముడతని। కదరిచనినా
డు తత్తరంబతిశయించి। యున్నదిదినిక్కమో పురుహూతయనిన॥ గీ॥ విని
సురేశ్వరుండు విస్మయస్వాంతుడై। చక్రి తపము సేయు సరణి మఱచి।
యేనుజేసి తిప్పు డిటువంటి యపచార। మనుచు హరికి మ్రొక్కి యళుకు
చుండె॥ సీ॥ దనుజారియచ్చట దనమాయచేబుట్టి నట్టిశక్తినిజూచి యచలు
డగుచు। బలికెనిట్లనినీవు ప్రజలచేనిందందు బూజలొందుచునుండు పొమ్మ
టంచు। దాదానిబంపించి తదనంతరంబున జిష్ణుండునేరక చేయుపనికి।
గోపింప నొల్లక కొడుకుతప్పులు తండ్రి గాచిరక్షించినకరణిబ్రోచి। శాంత
మనస్వాంతుడై హేమజలజమందె। పూర్వరీతిని మరల సంపూర్ణదృష్టి।
నిలిపిచలియింపకత్యంత నిష్ఠమెఱయ। శ్రీరమేశుండుతప మొప్పజేయుచుం
డె॥ గీ॥ అచటబద్మావతీదేవి హరినిబాసి। నదిమొదల్నిద్ర లేక నాహారమైన।
లేక నాచక్రధరునిపై వ్యాకులతను। విరహతాపజ్వరంబుచె ద్రవేగుచుండి॥
క॥ ఇరువదిరెండేండ్లాయెను। హరియిచటికిరాకపోయె ననుగొని చింతం।
బొరలుచు మరచుచు దెలివిఁ। దొరకొని యొకనాడువకుళతో నిట్లనియెఁ॥
మ॥ వకుళా విష్ణుడునన్ను శేషగిరిపై వర్తింప నేమించినా। డకలంకంబుగ
మాటలాడి చనిరాడయ్యెఁ మహాచింతచే। నొకనాడొక్క యుగంబుగా
గడపలేనో యమ్మ నాప్రాణనా। యకుడాలక్ష్మిని గూడియెందరిగినాడం
చుఁ విచారింపుడుఁ॥ గీ॥ నిలిచియున్నచోట నిలువసహింపదు। మఱచి
యుండుదనిన మఱపురాదు। కనులగట్టినట్లుగా తోచుచున్నాడు। మాట
లాడఁడిపుడు మానివలెను॥ సీ॥ కనుపింపుచున్నాడు కలలలోనిత్యంబు తపసి
వేషముదాల్చి దగ్గఱగను। ధ్యానయోగనునిష్ఠ బూనినట్లున్నాడు జోడులే
కొక్కడున్నాడిదేమొ। కమలయాస్వామికి గనుపించెనో లేదో నాకనుమా
నమైనది దినంబు। నీకానిస్వప్నముల్ రాగారణంబేమి తెలియలేదీమాయ
దేవుడెఱుగు। ననుచుగన్నీరునింప నయ్యబ్జముఖిని। జూచి జాలిని బొందుచు
లేచివకుళ। మాలికాదేవి యాశ్వాసనకంబు। నివిరి కన్నీరుదుడిచి

బల్కెనరు మీాఱ॥ గీ॥ పలికె నిట్లనితల్లి యీా పామరంబు। విడువు భయమేమి
శ్రీమహావిష్ణునీకు। గడగి మునిరీతి గలలలో గానుపించు। ననుచు జింతింప
కిదియె శుభావహంబు॥ క॥ అమ్మా సంతోషముతో। నెమ్మదిగా నుండు
కనులనీరిటు తేగా। దమ్మా ధవుడాలక్ష్మిని। సమ్మతిగా గూడి యిటకు సర
గున వచ్చున్॥ సీ॥ అని వకుళాదేవి యచట బద్మావతి నాదరింపుచునుండె
నంతలక్ష్మి। కపిలాశ్రమంబులోగానుండి పద్మావతీదేః చింతను దెలిసి
చక్రి। తనకొఱకై యేల తపముసేయగవలె నాకాంతగొండపై నడలనేల।
యని చింత సేయుచు నందున్నకపిల మునీశ్వరు నీక్షించి యిట్టులనియె।
మాని పద్మావతిని జక్రిమహిని బెండ్లి। యాడివిడనాడి నాకొఱకద్రిదిగువ।
దపముసేయుచు నున్నాడు దానికిప్పు। డేమిసేయుదు ననగ యోగీంద్రు
డనియె॥ క॥ హరి యురమున వసియింపక। సిరినీ వపు డలిగివచ్చు చిత్రం
బేమా। సరణిని ముందుగ దెలుపుము। వెరవుననే నవల నిన్నవించెద
నతివా॥ క॥ అని కపిలుండపు డడుగగ। విని శ్రీసతియిట్టులనియె విష్ణునియు
రమం। దొనరగ నే నుండిన భృగు। మునిహరియురమునను దన్నె మూఢా
త్మకుడై॥ క॥ పతుడగుపురుషుని పాదం। బసుమగ సోకిన యురంబునం
దుండిన సు। స్థిరపాతివ్రత్యబలం। బరిముగి జెడునంచు దూర మరిగితి నన
ఘా॥ చ॥ అనవిని మానియిట్లనియె నా భృగుడెవ్వడు నీసుతుండుము౯। గని
నకునూరుడన్యుడనగా దగ దెట్టులటన్న వాడునీ। మనుమడు పుత్రతుల్యు
డనుమానము నుంచకు మాత్మలోపల౯। దనుజవిరోధి యీాసరణిదా
చక చెప్పెనో లేదో మానినీ॥ చ॥ అనవుడు లక్ష్మి యిట్లనియె నంబుజ
నాభుడు నాకుమున్నచె। ప్పినవిధమీావు చెప్పితివి భేదము లే దిసుమంతయు
న్నన। మ్మునిసిరిజూచి నవ్వికొనిమూర్ఖత జేసిటు వర్తమానము౯। వినుకొని
నావునీవు కరవీరపురంబున కేల జేరగ౯॥ క॥ అని కపిలుడు పల్కగ విని।
వనజాలయ చింతనొంది వారక నపుడా। ఘనయోగీంద్రుని గనుగొని। విన
యంబున నిట్టులనియె విశ్వాసముతో౯॥ క॥ ఆవిప్రుండతిగర్వము। తో వి
ష్ణునిదన్ని నట్టిదుఃఖము చేత౯। నేవక్షఃస్థలినుండక। పోవలెనని తలచితవుడు
పుణ్యవిచారా॥ ఉ॥ నావుడు నవ్వికొంచు మునినాయకుడిట్లనియె న్నిజం
బుగా। నీవిభుడొప్పినట్టిపని నీమదికొప్పకనుండవచ్చునే। నీవు పతివ్రతా
మణివి నీమది దోచనిధర్మ మున్నదే। శ్రీవనితాలలామ హరిచిత్త మెఱుం
గకయిట్లసేతురే॥ సీ॥ సిరియెన్ని తపములో జేసి నీవాస్వామి యురమందు
వసియించి యుండి భృగుని। యందునేరము బెట్టి యలిగిపోవుటనీకు దగునె
భృగుండేమితప్పుసేసె। మూాడుమూర్తులగుణములబరీక్షించుటకై మునుల్
పంపగా నజుని జేరి। యతనిరజోగుణంబట బరీక్షించి శంకరునితవాగు

ణక్రమము దెలిసి। హరిమహాసత్త్వగుణము బ్రహ్మాదులకును। దెలియజేసెడి
కొఱకు భక్తినిమనమున। నుంచికొని తన్నినాడు గర్వించితన్నె। నను
చు మునిభావమెఱుగకిట్లలుగనగునె॥ సీ॥ స్వల్పదోషములకె జలజజుండు
నుగ్రుడు డలగిన యాదోషమతిశయముగ। దా జేసిచక్రినందఱిచేత మెప్పిం
పవలెనంచు తన్నినవాడెకాని। క్రోధంబు మదియుంచికొని తన్న లేదుగావు
న విష్ణుడాపని కనుమతించి। యతనిగొప్పగ నెంచి యంపించె నాహరియం
దు నా భృగుమునియందు దప్పు। లుంచి హరి నెడబాసి పోవుటనుచిదె। త
ప్పనుచు జెప్పవలయునంతటవిరోధ। మీావు చేయగ నద్దేవదేవుడచట। ని
లువకప్పుడె వేంకటాచలము జేరి॥ గీ॥ అచట గొన్నాళ్లుకష్టంబు లనుభవిం
చి। నట్లనటియించిపిదప నయ్యబ్జముఖిని। ప్రేమమీాఱగ వీక్షించి పెండ్లియా
డె। నతనికెందున్నగొదువలే దంబుజాక్షి॥ క॥ హరికరుణాసింధుఁడుతా। మరల
న్నిను బిలువవచ్చు మర్మము మదిలో। నెఱిగియు నరవిడువకనా। వరదుని
వంచించి యిటకు వచ్చుట తగునా॥ చ॥ పరమ పతివ్రతామణివి భర్తనుజి
క్కులబెట్టి చాలదొం। దర లొనరించి బాలకులు డాగురుమూాతలునాడు
రీతిగా। దిరుగుచు నుండుచందము పతివ్రతకొప్పునె యెందునైననీ। వెఱు
గని నీతులున్నవె యిదేమివిచిత్రము పుట్టె నంగనా॥ సీ॥ వనితాద్వివింశతివ
త్సరంబుల నుండి తలజడల్ గట్టిగా దపసి యగుచు। నాహారనిద్రాసుఖా
సక్తుల నుమాని నీకొఱకై సర్వలోకకర్త। మనుజుడై నీనామమంత్రజపంబును
జేయుచున్నాడుసుస్థిరముగాను। నీవుమంత్రాధీనవై వాను దేవుని జేరగాదగు
నిదిసిద్ధమిలను। నింకనీవేడదాగెదవిపుడ లేచి। యంబుజాక్షుడు నాటియున్నట్టి
పద్మ। నాళపథమ్మున నరిగి నీనాయకుండు। దృష్టిబెట్టినకమలమం దేముదము
న॥ గీ॥ నిలిచియచటనుండు నీరజాననముఖ్యు। లటకువత్తు రప్పు డందరుఱు
గ। వనితనీవుచక్రివక్షఃస్థలమునందు। జేరియుండు భూప్రసిద్ధముగను॥ క॥
అనికపిలుండాప్తముగా। వినుపించిన విమలతరవివేకోక్తులకా। వనధిజసం
తోషింపుచు। మనమలరగ నిట్టులనియె మానీంద్రునితో౯॥ సీ॥ నీవుచెప్పి
నమీాద నావల్లనేతప్పు గలదనితోచె నిష్కర్షగాను। నేనేమిసేయుదు నా
నాటికింగాల గతులీవిరోధంబు గలుగజేసె। నటుగాననాస్వామి కపచార
మునుజాల జేసితినికమీాద సిగ్గులేక। నేనువక్షమునందు నిలువబోయినజక్రి
నవ్వాడెభృగుడైన నవ్వికొనడె। కానసంకోచమైనది కాయమిచట। నుండి
నేనర్థకళతోడ ననుతపంబు। చేసిపతికపకారంబు జేసినట్టి। పాపమునునీగ
వలయునో పావనాత్మ॥ క॥ ఈదేహముతో నవకృతి। యాదేవున కాచరించి
నందుననిపుడే। యీాదేహముహరియెదపై। నాదరముగనిల్ప జెల్లదయ్యె
మహాత్మా॥ ఉ॥ కావున నవ్య దేహమును గైకొని విష్ణుదు పూజసేయురా

జీవములోననిల్చి హరిజేరి యురఃస్థలమందునిల్చెదర్. నీవిధిసమ్మతించుము మునిప్రవరాయని సన్నుతింప న। ద్దేవిముఖంబు దివ్యతరదృష్టినిజూచి మనంబులోపలన్॥ సీ॥ తలచెనిట్లనుచు నత్తాపసశ్రేష్ఠుడీ తెరవదేహంబు ప్రత్యేక పూజ। లందుకారణముండు ననుగొంచునిట్లనె దేవినీవిప్పుడిం దేవసించి। తపముజేయుచునుండు తదనంతరమున నావద్మసరోవరప్రాంతమునకు। జనిహంచరాత్రపూజలనందుగొనుచుండు వందుపైనీచిత్తమందుదలచి। నట్లనేచేయుమని లక్ష్మికానతిచ్చి। మరలనిట్లనియెను లోకమాతనీవు। హరికినిత్యానపాయిని వగుచుజక్రి। యెన్ని యవతారములనెత్తుచున్ననీవు॥ క॥ అన్నిశరీరములమరన్। బన్నగధరియించి భువినిబాయకకీర్తిన్। గన్నట్టినీప్రభావము। మున్నెఱుగుదునేను విశ్వమోహినిధరపై॥ క॥ నీవెత్తినదేహంబులు। నావిష్ణుం డెత్తినట్టి యవతారములిం। కా వేయుతలలశేషున। కావనజజశంకరులకు నగునెగణింపన్॥ క॥ మీరాదిమదంపతులై। భూరిజగత్త్రియము నిట్లఫుట్టించినవా। రారయనిపుడెడబాయను। గారణ మున్నందువలన గార్యముగలిగెన్॥ క॥ వేంకటగిరిపై మీరిపు। డంకితమునసుండ వలసినందున నాడా। శంకమనంబున బొడమెను బంకజముఖి నీకు భేదభావముగలదే॥ క॥ నిను నే దప్పనిపించితి। నని కోపము నుంచవలువ దాప్తుండనునా। మనమునందో-చినయర్థము। వినుపించితి గూర్మిచేత విమలేందుముఖి॥ గీ॥ అనగలక్ష్మియిట్లనియెనో మునినాథ। నీవుచెప్పినందుచే విరోధ। మడగెనిటకు వచ్చునప్పుడునాభావ। మిపుడువిన్నవింతునెట్టులనిన॥ క॥ అలపద్మావతిచక్రిని। కలిసిమెలంగుచునువేడ్కగా నుండగనా। జలజాక్షుని వక్షముపై। నెలమిన్నె నిల్చియుండు టెట్టులటంచున్॥ గీ॥ తలచి హరి నన్ను గరుణతో బిలువవచ్చు। నపుడువంచించివచ్చి నీయాశ్రమంబు। నందుజేరితి ననగ సంయమివరుండు। చిఱునగవునవ్వి లక్ష్మి నీక్షించిపలికె॥ గీ॥ వినుముఫిష్ణుడు కృష్ణుడై వేలసంఖ్యలైనకాంతలచేపట్టియుండతకిని। నన్నిరూపములై గూడునపుడునీవు। శౌరినెడబాసియుంటివే చంద్రవదన॥ క॥ మాయాశ్రమముపవిత్రము। జేయుటకిటువచ్చితివి విశేషంబయ్యెన్। నీయాత్మేశ్వరు నిక నెడ। బాయక శేషాచలంబుపై నందుసిరీ॥ క॥ అనియిట్లాథముని జెప్పగ। వినిసిరియాకపిలగురుని వీడ్కొనివేడ్కన్। దనయోగమహామహిమం। బునబెంచుచు లేచి లోకపూజ్యతగాఋక్షై॥ సీ॥ పూర్వాంగమునకు తపోనిష్ఠబుట్టించి యందుంచిదివ్యదేహంబుదాను। ప్రత్యేకముగధాల్చిపద్మనాళంబులో జొచ్చియాదారిలోవచ్చివచ్చి। పైనవెల్గుచునుండు బద్మకర్ణికయందుజేరి సుఖాసనాసీనయగుచు। గ్రొక్కుఅముఱువులుగుముగూడివిగ్రహంబై నిల్చినట్టులయ్యెబ్జమందు। శ్రీరమాదేవియున్ననీపం

చివిష్ణు। దేవుడానందజలధిలో దేలిసిరిని। జూడనాలేమహరిమోము జూచి సిగ్గు। చేతబల్కకతలవాంచిచింతనొంది॥ సీ॥ తనమదిలోదానుతలచె నిట్లనిలక్ష్మినాకతంబుననిందు నావిభుండు। తపసియైఘనజటాధారియై తానితాహరియై భోగంబు లన్నివిడిచి। యీరీతిగానుండు వైరాగ్యవిగ్రహం బిటు చూడవలసెనిం కేమిసేతు। ననుచుజింతింపగా నాలక్ష్మిభావంబు భావించి విలసితాభరణములను। గనకచేలముశంఖచక్రములుదాల్చి। నీలమేఘనిభాంగుండై నిలిచియున్న। హరినిశ్రీదేవిచాలమోహమునజూచు। చుండగా జక్రితలవాంచియూరకుండె॥ చ॥ సిరితనుజూచుచున్నపుడు శీర్షము నేలకు వంచిలజ్జతో। నరమరజేయుచున్నపతినంబుధికన్యకజూచి సిగ్గునన్। మఱిలశిరంబువంచియనుమానమునం దనుజూడకుండగా। హరికమలాలయాననమునప్పుడు మోహముమీఱజూడగన్॥ క॥ కందర్పుడు మదినిభయం। బొందకసిరినెదకు బిలువకున్నా డనిగో। విందుని మదిలో జొరబడి। సందడిసేయుచును బుష్పశరములగ్రుచ్చెన్॥ సీ॥ అప్పుడు గోవిందు డళికియునళుకకధీరుడై శ్రీరమాదేవితోలుత। దనుజూచిమాట్లాడినసుదాను మాట్లాడవలెనంచుశిరమరవాంచియుండె। హరిపిల్చినపుడుమాట్లాడెదననిలక్ష్మికమలంబుపయినిల్చి కదలకుండె। బ్రహ్మరుద్రాదు లాభావముల్ భావించి తమవాహనములెక్కి తరలివచ్చి। రమ్యతరమైనపద్మసరస్సుచెంత। జేసిశుభవాద్యములను ఘోషింపజేసి। పుష్పవర్షంబు గురియించి పొగడివారి। కిర్వురకు భక్తితో మ్రొక్కి యిట్టులనిరి॥ దండకము॥ శ్రీమత్పరంధామజీవావళిస్తోమ శ్రీభూనినీలోల శృంగారసల్లీలకందర్పలావణ్యకంజోద్భవాగణ్యసాద్గుణ్యసంపన్న సంరక్షితాపన్నసత్యవ్రతాచార సాధువ్రజోద్ధారనారాంబుదశ్యామ సంపూర్ణసత్కామ వేదాంతసంచారవిశ్వంభరాధార శ్రీవేంకటాద్రీశ సచ్చిత్ప్రకాశా పరాకాశలోకేశ వాగీశగౌరీశనాగేశవంద్యాంఘ్రిపద్మద్వయా నిత్యసత్యాద్వయాసద్దయాసాంద్ర యోగీంద్రహృత్పద్మభృంగాశుభాంగా సుచారిత్రమిత్రాబ్జనేత్రా ధరిత్రీమహోల్లాసదానస్థిరా శ్రీనివాసా మమున్ సత్కృపం జూడుమో తండ్రి తర్గొండవాసా మహావతారా నమస్తే నమస్తే నమస్తేనమః॥ క॥ అనిమ్రొక్కుచు హరిమి లె। వినుతింపుచు బద్మమందు వెలిగెడులక్ష్మిం। గనుగొని బ్రహ్మాదులు। వినయముతోనిట్టులనిరి విశ్వాసమునన్॥ సీ॥ క్షీరసాగరజాత తదాభవమాత ప్రథితగుణోపేత భాగ్యదాత। యమృతాంశుసోదరి దాల్లదోషవిదారి నవ్యసుందరి సదానందలహరి। బహుభక్తపరిపాల చాపలదోషాల హితసర్వసూాలసంతతసుశీల। కనకపంకజవాస కమనీయచేయుంచదనమనోల్లాసవరవిలాస। లక్ష్మినీస్వామివక్షఃస్థలంబునందు। జేరి

శేషాద్రిపై భూప్రసిద్ధముగను। వెలసి మామీఁదసత్కృప నిలుపవలయు।
ననుచుఁ బ్రార్థించి వారిట్టులనిరి హరిల॥ సీ॥ వరగఁగార్తికశుద్ధపంచమీభృగు
వార ముత్తరాషాఢ గావున దినంబు। మంచిశుభమైన మైత్రతారగుఁజక్రి
వక్షఃస్థలము జేరవలయు నిపుడు। తడవేలననుచు విధాతయురుద్రుండు విన్న
వించిన మహావిజయలక్ష్మి। పలుకకుండినఁజూచి బ్రహ్మదేవుడుభృగు సంయ
మీంద్రునికన్ను సన్నచేసె। నపుడుభృగుమునిసిరిదారికరిగిమ్రొక్కి। మా
తృదేవతనాతప్పు మఱచియిప్పు। డైన నేనీకుబుత్రుండ నంచునెంచి।
హరియురంబున నిల్వుమమ్మయనుచు॥ క॥ బహువిధముల వినుతింపగ।
సహజజ్ఞానమున నధికసంతసమునశ్రీ।మహిళామణి భృగుమానిని।విహితం
బుననాదరించి వేడ్కగ ననియెన్॥ క॥ముని నీదృఢతరభక్తియు। ననుపమ
ధైర్యమునుమెచ్చి నలనత్వగుణుం।డనదగు నాదేవునిపై। ననుమానము
నొందిదూర మరిగితినయ్యా॥ సీ॥ నారజోగుణమున కారీతికాఁగలగతిజత
గూడినకారణమున। బ్రాణేశునెడబాసి పరదేశినయ్యుండు టొక్కటివిభు
నిచే నుగ్రతపము। జేయించుటొక్కటి సిద్ధించె నందుచే గాలమెంతటి
వారు గడువలేరు। నీతప్పుగాదది నాతప్పుగాదది కపటనాటకసూత్ర
కరుఁడునైన। చక్రిసేయువినోదముల్ చక్రికెఱుక। యనుచు భృగుముని
నందు వీడ్కొని ముదమున। నవల హరిపాదపద్మంబులందు దృష్టి। బెట్టి
చూచుచు భక్తియుం బ్రేమమీఱ॥క॥ పుత్తడిబొమ్మవిధంబున। నత్తన్వి
సువర్ణపద్మమందుండి విభుం। డెత్తియురంబుననిడుకొను। నిత్తఱినని తలచి
కదలకిందిరయుండెన్॥ చ॥ వనజజశంభులిద్దరును వార్ధితనూభవ మోము
జూచితె। స్మనముననుండినట్టి యనుమానము తాముగ్రహించి పద్మలో।
చనునకు మ్రొక్కియిట్లనిరి సాగరకన్యక నెత్తివక్షమం। దొనరగ నుంచు
కోవలయు నో జగదీశ యటంచు బల్కగన్॥చ॥విని హరి నవ్వియిట్లనియె
వింతగఁజూచుచు నుండనేల న। వ్వనధిజ కెల్లకాలము నివాసముగా దగి
నట్టి నాయురం।బున నికనైననిల్వుమని పొందుగఁజెప్పుడు మీరలిప్పుడ।
న్ననువిధిరుద్రులిద్దరు మనంబున సంశయమొందివేడుకన్॥ తే॥ పలికిరి
దేవినీప్రాణవిభుని। వక్షమున జేరియుండగావలయునిపుడు। మంచిలగ్న
గనుక తామసము జేయ। వలవదనివిన్నవింప నవ్వనధికన్య॥ సీ॥ ఘలు
రనికాళ్ళ గజ్జెలందెలు మ్రోయ మొలనూలిఘంటలిమ్ముగనటింప।
గుబంగరంచుల నొప్పు తెల్లని చీరకుచ్చులు చాలసిస్తుమీఱ। ర
దురు కావిరవికెలో బంగారుగుండ్లచందమున బాలిండ్లుమెఱయ।
ప్పునబూల సరులు చిందులు ద్రొక్క ముంగురుల్ నుదుటిపై ముద్దు
గర్ణకంఠాభరణకరకంకణములు। వరశిరోభూషణంబులు నున

లైనసందిటిదండలు హారములును। విలసితాంగములను జాల వెలుఁగు
చుండ॥ సీ॥ భాసుర నాసికాభరణంబుతో గూడి బింబాధరముకాంతి
పిక్కటిల్ల। దిద్దినకస్తూరితిలకంబుతో గూడి నిటలతటద్యుతుల్ నివ్వటిల్ల।
నెలవంకబొమలును నేత్రాంజనము సరిగా సొగసైననీల కళలనీన। బరిమ
ళగంధలేపనముతో నెనసి సత్కృపమసౌరభము దిక్కులను నెఱయ।
హంసగతినొప్ప మథితదుగ్ధాబ్ధినుండి। వెడలి మునువచ్చి హరిజేరు విధ
ముగాను। రమ్యతరమైన పద్మసరస్సు వెడలి। శ్రీరమాసతి పతిచెంత
జేరినిలిచి॥ క॥ మునుతనకు నివాసంబై। ఘనమగు హరివక్షమందు గర
ములతోఁజం। దనమలది మహామోహం। బునరక్తియు బెనగొనంగము
చ్చటమీఱన్॥ సీ॥ తులసీదళంబులు దూర్వాంకురంబులు మల్లెపువ్వు
లును జేమంతిపూలు। మొదలైన విరులతో ముచ్చటగాగట్టి నటువంటి
ఘనపుష్పహారమొకటి। కరముతో నెత్తి కంకణములు మ్రోయగ హరి
కంఠమందుంచి యచటనిలిచి। యున్నలక్ష్మినిజూచి మన్నించి రెండుహ
స్తంబులనెత్తి వక్షంబుపైన। జక్రధరుఁడుంచికొనియె నాసమయమందు।
వారిశిరములపై పుష్పవర్షములను। దొడరిగురియించి దేవదుందుభులు
మొఱయ। జేసిజిష్ణుడుహరిచెంత జేరిమ్రొక్క॥ సీ॥ ఆడిరిరంభాదులంబ
రంబుననిల్చి పాడిరిగంధర్వపతులసతులు। తుంబురునారదాదులు వీణ
లనుమీటి గానముల్ జేసిరికశ్యపాది। మునులును దేవతల్ మొదలైనభ
క్తులు నిగమాంతసూక్తుల బొగడిరపుడు। శైలజయునుసరస్వతిమంగళార
తులిచ్చి సేసలుచల్లి రీశ్వరుండు।జలజజుండునుసంతోషకలితులగుచు। వేడ్క
గాదాపనులగూడి వేదఘోష।ణములుగావింపవిష్ణుడానందమొంది। గరుడ
వాహనమెక్కి శ్రీకాంతతోడ॥ వ॥అప్పుడా బ్రహ్మేంద్రాదులుమహాలక్ష్మియుద
యించినయాపద్మసరస్సులోనిట్టికార్తీకశుద్ధపంచమీదినమందుస్నానంబు
లు చేసినవారలు లక్ష్మీకటాక్షపాత్రులై సుఖంబు లనుభవించి ముక్తులగు
దురని తత్తీర్థంబు నంద అన్నివిధంబుల బ్రస్తుతించి మ్రొక్కి శిరంబులను
బ్రోక్షించుకొని తమ తమ వాహనంబు లెక్కి రప్పుడా లక్ష్మీనారాయ
ణులు వారలం దోడ్కొని వేంకటాచలారోహణంబు చేసి వరాహస్వా
మి యనుమతమున విష్వక్సేనాది పరమభాగవతు లలంకరించియున్న
నిజనివాసము జేరి రప్పుడు పద్మావతి సకలభూషణాంబరాలంకృతయయి
తదానందనిలయంబులో బ్రవేశించి హరికి సిరికినమస్కరించె నప్పు డప్ప
ద్మాలయ పద్మావతిని దీవించి చెంత నుంచికొని వకుళ నాదరించి యి
చ్ఛామాత్రంబున సకల పదార్థంబుల నాకర్షించి బ్రహ్మాదులకు విందు
జేయించిన వస్త్రాభరణ చందన పుష్పఫల తాంబూలంబు లందఱికి నిపిం

చి యాదరించె నప్పుడు వారలందఱు సంతుష్టాంతరంగులై వినుతించి
మ్రొక్కి లక్ష్మీనారాయణాజ్ఞాధారులై నిజనివాసంబుల కరిగి రంత వేం
కటేశ్వరుడు లక్ష్మీ పద్మావతీ సమేతుండై సుఖస్థితి నుండి యటనొక్క
నాడు వినోదంబుగా సిరిని జూచి యిట్లనియె॥ గీ॥ శ్రీరమాదేవి నీవువచ్చి
నకతమున । నాకుసంతోషమయ్యె నానాడు ధనదు । చేత దీసిన ఋణ
ముదీర్చెడియుపాయ। మేమినాకిప్పు డెఱుఁగించు మిందువదన॥ క॥ అనుచు
వినోదంబుగనా । వనజాక్షుం డడుగనపుడు వనజాలయయి । ట్లనె ఋణ
ము చేయునప్పుడు । ననునడిగితివే యటంచు నగి మఱి పలికెన్॥ మ॥ అ
నఘా పెండ్లికి నేనువచ్చినపుడిం దర్థంబు లేదంచు జె । ప్పినతప్పే మటు
చెప్పినన్ ధనమునే ప్రేమంబుతో నియ్యనే।నను నీవప్పుడు తేరజేసి ధన
దున్ నాపెండ్లి కీవర్థ మిమ్మని। యాచించి ఋణంబు జేయుపని కేమందున్
జగన్నాయకా॥ క॥ అపు డరమఱ జేయగగద । కపటాత్ముడ వనుచు
దెలిసి కరవీరపురం। బుపముగ జేరితినొగినే । జవలత బాతాళమునకు
జనటమహాత్మా॥ ఉ॥ నావుడు విష్ణు డిట్లనియె నన్నెడ బాసిన జాలిచేత
నే । నీవతి చింత నొందగను నేను ముదంబున బెండ్లికర్థమున్ । గావలె
నంచు నిన్నడిగి గైకొన బుద్ధెటు పుట్టు నోరమా । దేవిదితప్పుచేసినను దే
రగ జూడకుమంచు బల్కగన్॥ శా॥ ఆమాటల్ విని లక్ష్మి యిట్లనియె.
నాడారీతియయ్యెంగదా । యామీఁదం దడవైన వడ్డిబళువై యాపత్తురా
దేమినీ । కీమర్యాదను నిల్పు కోరినధనం బీవేళ నేనిచ్చెదన్ । స్వామీ
వాని ఋణంబు దీర్చు మనినన్ సంతోషనుస్వాంతుడై॥ సీ॥ హరి
యిట్టులనె నీమహా మహిమంబునే నెఱుగనే ముసురోత్తమే తలంప
విపుడు కుబేరున కీవర్థ మీనేల నానాటివడ్డి నిర్ణయముగాను । గ్రమ
ముగా నిచ్చుచు గలియుగాంతంబునం దంతయు దీర్చి విశ్రాంతి బొంది।
వైకుంఠపురి జేరవచ్చు నంతకు శేషశైల మందుండి భూజనులనెల్ల। బా
లనము జేసి వారిపాపముల నింక। బరిహరింపుచు రక్షించు పనులుచాల।
గలిగియున్నవి గనుక శీఘ్రముగనప్పు । తీర్చబని లేద దేలన్న దెలియవిను
ము॥ సీ॥ కలియుగంబున బాపకర్మంబు లొనరించు బ్రజకు రోగాదితాప
త్రయములు । కలుగగా వెఱచి తత్కాలంబుగా నన్ను జేర్కొంచుబలు
మొరల్ బెట్టునపుడు । వారియాపదల నివారించి బ్రోవకనే నూరకుండు
ట నీతిగాదు।కనుక నానరుల దుష్కర్మముల్ వారి ద్రవ్యంబుపై నాకర్ష
ణంబుచేసి। వచ్చు నాపదలను దీర్చి వారిధనము । నేనుగొండకు దెప్పించి
నిప్పగ్రహించ । నగుచు దత్పాపరూపమైనట్టి ద్రవ్య।మజ్ఞజనముల కిప్పిం
తు నచలమతిని॥ గీ॥ ఇలను బుణ్యాత్ములైన వారిచ్చినట్టి।ధనము నేగొం

తగైకొని ధనదునకును । గొంత వడ్డికి జెల్లించి వింతలీల । జేయుచుం
డెద ననుచు మచ్చికను బలికె॥ సీ॥ మరల నిట్లనె నోరమాదేవి ద్రవ్యంబు
నెల్ల వారికిని నీవిచ్చుచుండు । మాద్రవ్య మిచటికే నాకర్షణముచేసి సు
జన దుర్జనుల కిచ్చుచు గ్రమముగ। నాప్రభుత్వము నిందు నడపించికొను
చు నీకలికాల మీరీతి గడుపవలయు । నందుచే ధనపతి కప్పిప్పుడే తీర్చద
గదని కలియుగాంతంబు గడువు । పెట్టివ్రాసిన వ్రాత కుబేరుచెంత ।
జేరినది దాని నిప్పుడే చెఱుపదలప । నేలవానికి మొదలీయనేల ననుచు ।
దలచి తిపు డన్న శ్రీరమాతరుణి పలికె॥ క॥ దేవా మీచిత్తమునం । దీవి
ధమున దలచియుండి యీఋణమికనే। నేవిధమున దీరుతునని। యీవేళ
వినోదలీల నడిగినదేలా॥ క॥ అనుచు రమాసతి యడుగగ। విని హరి
యిట్లనియె నీవు విత్తము ప్రజకున్। ఘనముగ నిచ్చిన నదిగై। కొనియెద
నని నిన్ను వేడుకొంటిని లచ్చీ॥ వ॥ అనిన విని లక్ష్మి యిట్లనియె॥ క॥ మన
మలరగ నేద్రవ్యం । బనఘా నీకిత్తు దీర్చు మాఋణ మనినన్ । వినక
పరస్పరముగభూ। జనులకు నన్నియు మనెడి సరణిని జెపుమా॥ సీ॥ అను
చును మరల నిట్లనియె నోప్రాణేశ కలియందు నరు లతికఠినహృదయు ।
లగుచు దానములుసేయరుగాన జన్మజన్మాంతరంబులనుచంద్రాంశనొంది
నశియింతు రటువంటి నరులకు ధనమునీ వీయుమటన్న నేనీయలేను। వర
ద నీ కెంత ద్రవ్యంబైన నిచ్చెద నీవు వారల కిమ్ము నెనరుమీఱ। ననగ
హరి యిట్టు లనియె మోక్షార్థులైన । వారలకు ముక్తి కోరికల్ కోరిపు
ణ్య । కర్మములు చేయువారి కా కర్మఫలము। లిచ్చి రక్షించు పనులునా
కిష్టమతివ॥ సీ॥ కలుములచెలి నీవు గావున గలుము లిచ్చెదు పని నీవంతు
చెలగివారి । మెండుదూకల నాక్రమించి యాపదలనివారించి సంతాన
వరములిచ్చి । సంతసించుటకు నావంతని పల్కగా హరిని వీక్షించి యిట్ల
నియెలక్ష్మి । మనుజులు దానధర్మపరోపకారముల్ జేయరు వారికి సిరుల
నొసగు । టెల్లవారది దెచ్చినీకిచ్చుటెల్ల । ధనము గల్గగ దేదంభదర్ప
లోభ । ములను బెంచుదు రాద్రవ్యమును నిజముగ । నీకు దెచ్చిత్తురే
వారు నీరజాక్ష॥ వ॥ అనిన విని నవ్వి హరి యిట్లనియె, లక్ష్మి నీవు చెప్పి
నట్లు కలియందు బుట్టిననరు లట్లలోభులగుటకు సందియంబు లేదునిక్కం
బగు నందొక్క యుక్తిగల దది యెట్లంటేని నీజనులు పాపంబులు సేతురు
అందున రోగాదిబాధ లనుభవింతురు అట్టిసమయంబుల నన్ను దలంతు
రు అపుడు నేను వారిస్వప్నావేశంబులందు బ్రత్యక్షుండై వారికలిమికొ
ద్దిగా ముడుపు లెత్తించి యాస్వల్పవిత్తంబునకు విస్తారంబుగా వడ్డి పెరు
గనిచ్చి ప్రతివత్సరంబును ఘాతినిదండించి యావేంకటాద్రికి దోడ్కొని

వచ్చి వారు దెచ్చిన ద్రవ్యంబు నీక్షించి పుణ్యపాపవిత్తంబుల నేర్పరించి
సుజనదుర్జనులకు బంచిపెట్టించి నాకు సంతర్పణంబు జేయుండని యాజ్ఞ
యుంచి వారిచేతనన్నదానంబులును జేయింపుదు నందున వారు ద్రవ్యాన్న
దానంబులుచేసిన వారగుచుందురు గావున వారు చేసిన స్వల్పదానంబైన
నధికంబుగా నెంచి నీవు వారికి ధనధాన్యంబుల నిచ్చుచుండవలయు నేను
వారికి నయభయంబులజూపి తద్ద్రవ్యాన్నంబు లిచ్చుటకి దెప్పించి వారి
చేత దానంబులు చేయింపు చుండవలయు నీవేంకటాద్రియందు జేసిన
దానంబులు స్వల్పదానంబులైన నధికఫలంబుల నిచ్చునందుననే యుక్తి
జేసితి నీయుక్తి నీయకుండిన గలిపురుషుండు సకలధర్మంబుల జెఱిచి
ప్రజల ననేకవిధంబుల బాధించి రౌరవాది నరకంబులం ద్రోయించు గా
వున మంగళసంభవులైన జీవుల కలికాలంబునం దీప్రకారంబుగా రక్షిం
చుకొఱకై నే నీవేంకటాద్రియందునిలిచితి నీవును నాకును సాహాయ్యంబు
జేసి మదర్పణంబులు సేయుటకై ప్రజలకు భాగ్యంబుల నిచ్చుచుండు
మని నిన్ను బ్రార్థించితి నీవిప్పుడే కుబేరునియప్పు దీర్చితివేని నేనిందుని
రుద్యోగంబుగా నుండవలయు నట్లూరకుండుట నాకుసహింపదు గావున
నీవిట్టి యుద్యోగంబు నాకొసంగు మనిన విని నవ్వి లక్ష్మి యి ట్లనియె॥
సీ॥ ధన్యాత్మ నీతోడ దబ్బరాడగరాదు చెప్పెద నిప్పుడే సిద్ధముగను। మహి
యందు దానధర్మపరోపకారముల్ చేసి నీకర్పణ చేయుచున్న। వారికి
ధనధాన్యవరసంపదల నిత్తు నందులో లోభపాపాత్ములైన। నరులధనం
బులు నానాట నశియింప జేయుదునది వృద్ధిజేయ ననుచు। వారికి సమ్మత
ముగ జెప్పి నరులకెల్ల। సంపదల నిచ్చుచుండె నాసమయమందు। సకల
జనములు వేంకటాచలముజేర। వచ్చి ధనరాసు లాస్వామికిచ్చి మ్రొక్కి॥
వ॥ అదియునుం గాక నా శ్రీనివాసార్పితంబుగా ననేకబ్రహ్మణులకు సకల
దానంబులు చేసి యిహపర సౌఖ్యంబు లనుభవింపుచుండి రా శ్రీనివా
సుండు సకలజనుల సకలవిధంబుల రక్షింపు చుండె నని దేవదర్శనుండు
చెప్పిన విని సంతసించి క్రమ్మఱ దేవలుం డిట్లనియె॥ సీ॥ ఘనదేవదర్శన
ముని శుకాశ్రమ మందు దపనీయచేలుండు తపము జేయు। నప్పు డా
యోగీంద్రు డందుండెనో లేదో యనిన దేవలున కిట్లనియె నతడు। విను
విప్ర హరితపం బొనరింప కటకు మున్నె బ్రహ్మపదానందభరితు డగుచు।
శుకయోగిచంద్రుండు సూర్యమండలములో జొరబడిపోజూచి సూర్యు
డతని। నిలిపి యిట్లని పలికె నోనిర్మలాత్మ। నీకు గురుడైన వ్యాసుడీలో
కమందు। నిన్ను వెదకుచు నుండగా నీవు నింగి। కెగిరి పోవుట మెరగా
దెట్లయనిన॥ క॥ నీవాశ్రమధర్మములను బోవిడిచి మహావిరక్తి బొందుట

తగునే। దేవర్షి పితౄణంబుల। బావన మతి వగుచు దీర్చి పైకరుగు
మయా॥ సీ॥ ఆదియం దమరగా వేదముల్ చదివితి వందుచే ఋషిఋణం
బపుడె తీరె। సతి నింక చేపట్టి సవనముల్ గావించి ధీరుడవై తీర్పు దే
ఋణము। పుణ్యాత్ములగునట్టి పుత్రకులమునుగాంచి పెంచి గ్రక్కున
దీర్పు పితృఋణంబు। కొంకక ఋణవిముక్తుడవై విరక్తుండ వయి బ్ర
హ్మవేత్తవై యవల నిటకు। వచ్చి నామండలము దాటి హెచ్చి పైకి।
క్రమముగాబోయి మీదిలోకములు గడచి। పరమపదమును జెందుమో
పరమహాని। యనిన జెఱునవ్వు మెఱయ నిట్లనియె శుకుడు॥ వ॥ మా
ర్తాండ నీవు త్రిమూర్త్యాత్మకుండవై కర్మసాక్షివై జగచ్చక్షువై ప్రకా
శింపుచున్న నీచిత్తంబునకు నీకు దెలియనియర్థంబు లేదైన నామనంబున
దోచిన యర్థంబు విన్నవించెద నెట్లన్నను మాతృగర్భంబు సొచ్చి దేహ
ధారినై భూమియం దుదయించినదినంబు మొదలుకొని యుదయాస్తమ
యవ్యాజంబున బురుషాయువును గాలంబు వంచించికొని పోవుచుండు
గావున జలబుద్బుదంబున నిత్యంబుగాని దేహంబునం దుండి చతురాశ్ర
మంబుల నడపి దేవఋషిపితృసంబంధఋణంబుల దీర్చి జ్ఞానవైరాగ్యంబు
లభ్యసింపవలయు నంటి రిది వేదోక్తకర్మమర్యాదయగుం గావున నాచ
రింపందగు నైనను దేహం బనిత్యం బైనందున ముముక్షుం డైనవాడు
కర్మారణ్యంబునందు బ్రవేశింప డనిన శుకుం జూచి సూర్యుం డిట్లనియె॥
శా॥ ఆదిం విశ్వము వృద్ధిజేయుటకు బద్మాక్షుండు గల్పింపగా। వేదో
క్తాశ్రమధర్మకర్మతతి భూవిఖ్యాతమై యుండగా। గాదంచున్ విడనాడి
నీవెగరి పోగావచ్చునే యంచు న। య్యాదిత్యుండు వచింపగా శుకుడు
నెయ్యంబొప్పగా నిట్లనెన్॥ సీ॥ వనజాప్తవినుసర్వవర్ణాశ్రమాచారధర్మం
బులును మోక్షధర్మములును। మాతండ్రిబోధింపగా దత్త్వవిజ్ఞాన మాత్మ
యందుదయించె నపుడె గురుని। గాంచియిట్లంటి నిష్కర్షగా ప్రథమాశ్రమ
మునకాత్మవివేకమమరగలిగె। నట్టివాడావలియాశ్రమధర్మముల్ విడువగా
వచ్చునో విడువరాదో। తేటగానిశ్చయమునాకు దెలుపుడనుచు। నేను బ్రా
[illegible]గాజూచి నిశరుచేత। జెప్పజాలక మిథిలేశు జేరియడుగు। మనగ నేబోయి
[illegible]నట్లడుగ నతడు॥ సీ॥ ననుజూచి పలికె నో మునివరవిజ్ఞానమబ్బుటకై
[illegible]శ్రమములు। నడపింపగావలెనాటినజన్మజన్మాంతరవాసననంటిన
[illegible]ములవిజ్ఞానముదయించినప్పుడాశ్రమధర్మకర్మముల్ సల్పకవునె।
[illegible]స్వస్వరూపపరస్వరూపముల్ తెలిసివర్ణాశ్రమాతీతు డగుట। వి
[illegible]ంబనుచు జెప్పివీడుకొల్పె। నదిమొదల్ గాఢవైరాగ్యమందుబొం
[illegible]లున్న గృహస్థుడవగుటయెందు। నింతగానిందయేలా సతీయుదగ్గు

నె॥ చ॥ అనిశుకయోగి పల్కవిని యంబుజమిత్రుడునవ్వియిట్లనెన్। జన
కుడుజ్ఞానకర్మములసల్పుచు సర్వసమత్వమొందిభూ। మినివరిపాలనంబె
పుడుమెచ్చుగ జేయుచునుండిబిడ్డలన్। గనినటునంటివాడునినుగాఢవిరక్తి ని
బొందజెప్పెనే॥ సీ॥ హరియందుబ్రహ్మజుండజునియందువసిష్ఠుడామునినా
థునియందుశక్తి। శక్తియందటపరాశరుడాఘనునియందువ్యాసుడావ్యా
సునియందునీవు। పుట్టివిరక్తినిబొందియూరకపోక పుణ్యాత్ముడై వట్టిపుత్రు
నొకని। గాంచిధరిత్రిపైనుంచి వచ్చిననిన్నుబోనిత్తునందాకపోవనీయ।నను
చుసూర్యుడుపల్కగా నాశుకుండు।నమ్మతింపుచు నిజతనుచ్ఛాయనొక్క।
పుణ్యపురుషునిగాజేసిబుద్ధినిచ్చె। నప్పుడాపురుషుండుమహాత్ముడనుచు॥చ॥
శుకునకుబ్రహ్మమిత్రునకు సుస్థిరుడై ప్రణమిల్లిభక్తితో। ముకుళితహస్తుడై
నిలిచి ముందరనుండగ జూచి సూర్యుడా। శుకమునియోగసిద్ధికతిచోద్య
మునొందుచు సంతసించితా।నకుటిలచిత్తుడై జనితుడైన కుమారునిజూచి
యిట్లనెన్॥ క॥ మాయగశుకముని దేహచ్ఛాయనుబురుషుండవగుచు జని
యించిననీ।వీయవనీస్థలినరుదుగ। ఛాయాశుకుడనెడిపేరజరియించుమయా॥
క॥ అనిసూర్యుడానతిచ్చిన।వినిఛాయాశుకుడు చాలవినయముమీఱన్।వి
నుతించియవలనాశుకు। గనుగొనియిట్లనియె జాలగౌరవమొప్పన్॥క॥ జన
కానన్నుసృజించిన। పనియేమిపుడానతిచ్చి పంపుడటంచున్। వినయంబున
మ్రొక్కినగను। గొనిఛాయాశుకున కాశుకుండిట్లనియెన్॥ సీ॥ పుణ్యాత్మ
నీవింకభూలోకమునకేగి శ్రీవేంకటాద్రిదక్షిణముగను। ముఖ్యమైనసువ
ర్ణముఖరికినుత్తరతటమున వెల్గుసిద్ధస్థలమున। మహిమనొప్పు మదాశ్రమ
మునందు నీవుండుమదిగాక శ్రీగంగ కరిగి మాకు। తండ్రియైనట్టి వేదవ్యాస
మునినన్ను బేర్కొనినపుడతిప్రేమమీఱ। నీవునారీతిగానందునిలిచిపలికి।
చెలగి వారికిశుశ్రూష జేసివారి।యనుమతిని బెండ్లియాడినందనులగాంచి।
చెలగిసంతతి ధరవృద్ధిజేయుమయ్య॥ గీ॥ ఇప్పుడుముందుగ శ్రీకాశికేగి య
చట। నచలభక్తినిబాదరాయణునిగొన్ని। వత్సరంబులుగొలిచియువ్వాలమ
దాశ్రమ। మమస్థలంబున జేరుకుమారయనుచు॥సీ॥వానికినియమించివనజ్ఞ
బంపించి పంకజాప్తునిగాంచిపలికెనిట్లు। మార్తాండ నీకృపామహిమ
తుడుదయించె నన్నింకబోనియ్యుమనిన। నగిసూర్యుడిట్లనె నాన్వరు
గు జీవతత్త్వంబెద్ది జెప్పుమనగ। శుకుడిట్టులనె జగజ్జ్యోతిస్వరూపనే
త్రసత్త్వనే జెప్పగలన। నాకుదోచినయంతనిర్ణయముగాను। సద్గురు
టాక్షసన్నహిమచేత। విన్నవించెద మదినిభావించియనుచు। బద
వునకుమ్రొక్కిపలికెమరల॥ వ॥ మిహిరా చిత్తగింపుము ప్రకాశ
స్వరూప నారాయణపరబ్రహ్మంబను చిద్బిందువువల్ల బ్రణవ

బైనశబ్దంబుపుట్టె నాశబ్దంబువల్ల బయలైన నభంబునందు స్పర్శవలన వా
యువుపుట్టె నవ్వాయువు గగనసంబంధముచేత సూక్ష్మరూపమైన తేజస్సుగ
లిగె నందగ్నిపుట్టె నయ్యగ్నివిస్తారమైప్రకాశించితనలోవ్యాపింపగానబ్బిం
దువు రసాత్మకంబైన సారమునుమహాజలముగా సృజించి తేజోరూపంబగు
నప్పరమాత్మ తానా మహాజలమందు నిలిచెనదియే హిరణ్మయమైన తేజ
స్సై నేకాంతకాలంబునకు నారికేళవృక్షంబులు ఫలంబులబుట్టించు చందం
బున ననేకకోటిబ్రహ్మాండంబులసృజించి యాబ్రహ్మాండంబులలోనొక్కొ
క్క బీజమువృక్షఫలంబుల ననేక బీజరూపంబై నిల్చినట్టుగా మూలకార
ణంబయిన హిరణ్మయతేజస్సు సూర్యరూపమై స్థావరజంగమాత్మకం
బయిన జగత్తును దనరసాంశమువల్ల జీవమై పోషించును తేజోంశమువల్ల హ
రింపుచును వటబీజము భూజలసంబంధముచేత వృక్షాకృతియై వృక్షము
లో రసరూపమైనిలిచినట్లు హిరణ్మయతేజస్సు సప్తద్వీపసప్తసాగర సప్త
కులాచలాధారంబయిన బ్రహ్మాండముగా బరిణమించి సూర్యరూపమై నిలి
చియున్నది. ఆ స్వరూపమై సకలభూతములయందును రసరూపమైనజీవం
బగు నారసముందే తైలవర్తియందు జ్వాల వెలిగినట్టుగా దెలివివెలుగు
చుండు నా తెలివియే తన్నును చెవుల వినిన శబ్దంబులను జన్మంబువలన దెలి
యు స్పర్శంబులను గన్నులవలనజూచు రూపంబులను జిహ్వచేతగ్రహిం
చినరుచులను ఘ్రాణంబువలననాఘ్రాణించిన గంధంబులను గర్మేంద్రియవి
షయంబులైన వచనాదానగమనవిసర్జనానందంబులను మనోబుద్ధిచిత్త
హంకారవిషయంబులైన సంశయనిశ్చయవిచారకర్తృత్వంబులను దెలియు
నెటు కేచిన్మాత్రంబైనస్వరూపంబగునీశ్వరస్వరూపం బెద్దియన్నను వ్యష్టి
సమష్టిరూపంబులైనపిండాండబ్రహ్మాండంబులయందు నేకరూపంబై వ్యష్టిస
మష్టిరూపంబులయందు మేఘమండలమందలి జలమువర్షించిన భూమియం
దున్న వాపీకూపతటాకాదులయందు నిలిచినట్లుగా నీశ్వరచైతన్యం బనుమే
నుజలంబుజరాయుజాండజోద్భిజ్జస్వేదజలంబులను చతుర్విధభూతములు
యందునిల్చియుండుననిన భాస్కరుండిట్లనియె॥ గీ॥ ఆహిరణ్మయ తేజ [illegible]
[illegible] భూత। వితతులందేవిధమున బ్రవేశమగును। మరలనస్థానమందె క్రమ
మున జేరు। నాపరిణామెఱుంగ [illegible] ॥ వ॥ అనినశుకుండిట్లని
[illegible]॥ సీ॥ కమలజాండమును ప్రకాశింపజేయుచు [illegible] విశ్వకారణము
[illegible] మహిత [illegible] తేజోరసాత్మకమై విబుద్ధ [illegible]।
[illegible] రసాంశమే [illegible] నదికాలవశమున [illegible]।
[illegible] ఘమగుచు [illegible] రసాత్మకంబైన జలముచే [illegible]
[illegible] కలునిండిన వసుధ [illegible]। [illegible] వృద్ధిబొందు [illegible] యం

సారతరమైనఘనజీవసత్తునిలిచి। ధాన్యమై మర్త్యతతులకోదవమునగును॥
వ॥ మఱియు దృఢరూపమైపశువుల కన్నంబగు వివిధఫలరూపంబులనొంది
విహంగాదిజంతువులకన్నంబగు వాయురూపంబై సర్పాదులకన్నంబగు న
య్యన్నంబు తత్తద్భూతములయందున్న జఠరాగ్నివల్ల బచనమై పాలలో
ఘృతంబుపైకి దేలినచందంబునబిందురూపమై పురుషులయందునిలిచిస్త్రీ
గర్భంబులందుజొచ్చిపిండరూపంబగుతత్పిండంబులయందుజరాయుసం
బంధమువల్లనాఱునెలలకుపహ్నిదానియందుప్రకాశించుకరణిజై తన్యంబు
దీపించుదదనంతరంబునగాలకర్మపరిపూరితంబై నతఱినుదయించుమఱియు
నవ్వర్షజలంబేవృక్షాదులందురసాత్మకమైజీవనంబగునిదియుత్పత్తిప్రకారం
బింక లయప్రకారంబెట్లన్నను వాతపైత్యశ్లేష్మాదిరోగంబులవల్ల భూతం
బులు లోబడినప్పుడు పల్లములనిలిచిన వర్షజలంబుల సూర్యకిరణములు
పీల్చుకరణికాలస్వరూపమైన సూర్యుడుసర్వభూతములయందలి జీవరసంబు
బీల్చిపోవునప్పు డారసస్వరూపంబు సూర్యకిరణములలో మిళితమై వాయు
మండలమందేకంబైగగనమార్గంబున జంద్రమండలంబుజొచ్చి చంద్రుడు
సూర్యునియందేకీభవించి నప్పుడుసూర్యునియందు జెందుననిమద్గురుండుప
దేశించెననినవిని నవ్విశిరఃకంపంబుజేసిభానుండిట్లనియె॥ గీ॥ దేవరాతుసము
ఖులనుస్థితిలయముల। వరుసగాజెప్ప మనగ నవ్యాసనుతుడు। జలజబాంధ
వునీక్షించిసంతసించి। మరల నిట్లనిపలికె సమ్మతముగాను॥ వ॥ దేవా వట
బీజంబునకు వ్రీహిబీజంబునకు భూసంబంధంబొక్కటియైనగాని వ్రీహిపరి
ణామంబు షణ్మాసంబులును వటపరిణామంబు సహస్రసంవత్సరపర్యం
తంబు ?ల దా ప్రకారంబుగా। బ్రహ్మాదిదేవశరీరములకును మనుష్యశరీరం
బులకును గా... ...యతేజస్సుత్వాంశం బధికంబుగా
...ంబున్నది యాహిర... ...లుత్పత్తియై దీర్ఘాయుష్మం
గనిలావృతఖండాదిదేశములయందు దేవజా... ...సు నింద్రాదిలోక
తులైన ర్తింతురు సామాన్యదేవజాతులకు సుర్మావధి...
...లురకు మన్వంతరావధియు బ్రహ్మాదులకుబ్రహ్మాండప్రళయావధియుగ
...గయుండు సంతతికినాధారమై సచ్చిదానందనిత్యపరిపూర్ణుండై ...జ్ఞాన
సాతీతుండైన నారాయణుండు ప్రకాశించుదత్ప్రకాశంబునీవనినిశ్చయ
చియుండుననిమఱియు సకలవేదాంతసారనిశ్చితార్థామథప్రక్రమంబువి
...పవిని నార్యమునకు... ...యిట్లనియె॥ సీ॥ ...మహామునీంద్ర నీమ
...ర్ధ్యంబు యోగసిద్ధియు దెలియుటకు... ...మములు చేసి యుది
...టికన్నియు త్తరము లీవుమథవరుగు... ...చిత్తంబు రంజి
...రాజ్ఞసిద్ధులు మండలంబు। ... ...పైలోకంబులనుదాటి
...నుం... ...నయ్యబ్జబాంధవుడు। ...

శ్రీ వేంకటాచల మాహాత్మ్యము, ఆ-౬.

మన్నింపగాశుకసంయమీంద్రుడు। డతులితానందపరవశుగ్నుడగుచు లేచి। దిన
కరునిమండలంబుభేదించి వెడలి॥ వ॥ తదనంతరంబున నూర్ధ్వమండలంబు
లనూర్ధ్వలోకంబుల నతిక్రమించిశుకుండునిర్వాణపదంబునొందెనంతభా
యాశుకుండు కాశిజేరి వేదవ్యాసులకు వివిధశుశ్రూషలుచేయుచుండి కొ
న్నియుగంబుల కాకృష్ణద్వైపాయనునియనుమతంబున శుకాశ్రమస్థలంబు
నందుజేరి విప్రకన్యకను బాణిగ్రహణంబుచేసి సంతానంబువడసెననిదేవ
దర్శనుండు చెప్పినవిని దేవలుండిట్లనియె॥ గీ॥ శ్రీరమాదేవి పూర్వశరీరకలి
త। యైతపము కపిలాశ్రమమందుజేయు। చుండెనంటివిమరలనీయుర్విమీద।
జేరినటువంటికథనాకుజెప్పుమయ్య॥ మ॥ అనియాదేవల మౌనితానడుగగా
నాదివ్యయోగీంద్రుడి। ట్లనె నాదేవినుశీలయై హృదయమం దాచక్రి నర్చిం
పుచున్। మన మాస్వామిపదారవిందములపై మగ్నంబు గావింపు
చున్। దనదేహస్మరణంబు లేక జగమంతావిష్ణురూపంబుగన్॥ క॥ భా
వింపుచు గొన్నేండ్లా। శ్రీవనితామణితపంబు చేయగ నపుడీ। శ్రీవేంకట
గిరినిలయుం। డావెలదిని మెచ్చితలచె నపుడిట్లనుచున్॥ సీ॥ తనుగూర్చి
తొలుతన తప మాచరించితి నని నన్నుగూర్చి యయ్యాదిలక్ష్మి। పాతా
ళమందెతపం బాచరింపుచు ననుజిక్కబట్టి యున్నది ధరిత్రి। పైకినిచ్చుట
కేయుపాయంబుగావింతు ననివీరలక్ష్మిహృదబ్జమందు। వెలిగెడితనరూపము
లనునచ్చటతిరోధానమొందింపగధ్యాననిష్ఠ। చలనమొందకనప్పు డాశ్చర్య
మొంది। కన్నుగవవిప్పిచూచి పంకరుహనాభు। నచట గానక చింతించి
యపుడు లేచి। కపిలమునిపాలికరిగి శ్రీకాంత నిలిచె॥ క॥ అపు డాలక్ష్మిని
గనుగొని। కపిలమునీంద్రుండు చాల గరుణనుబలికెన్। జపలత్వరహిత
మగు నీ। తప మఫలంబై ఫలించె దామరసాక్షీ॥ క॥ ఇకనీవిందుండకచని।
ప్రకటిత శేషాద్రి దిగువ బద్మసరస్సుం। దకుటిలమతివై చేరుము। శుక
మునిపుత్రు డందునిన్ను జూచి ముదమునన్॥ సీ॥ ఘనపాంచరాత్రప్ర
కారంబుగా నిన్ను బూజించు నచటికే పొమ్మటంచు। బలికి పంపింపగా
బాతాళమం దున్న శేషుండు లక్ష్మి నీక్షించిమ్రొక్కి। బహురత్నవిలసి
తాభరణాంబరంబులు చందన సుమదామచయము లొసగి। రమణీయ
సదివ్యరథములో దగు సహస్రసార హేమాబ్జంబునందు వెలుగు। కర్ణికా
మున మంచిగజచతుష్టయంబుతో విడుకొల్ప నయ్యాదిలక్ష్మి। స
...పుచు మధ్యాహ్నసమయమునకు। ధరణి భేదించుకొనుచు మో
...నవచ్చి॥ గీ॥ మహిమతో నూటయెనిమిది మంది సేవ। కజనులును ...
...ర్వగా ఘనతమీఱ। శేషపర్వతమునకు దక్షిణముగాను। గలుగుస్వ
...ర్ణముఖరికి దక్షిణమందు॥ సీ॥ ఘనతరంగయుతంబు గంగోపమానం

నలినకైరవకోకనదయుతంబు । భాసురమకరందపానమత్తమిళింద పట
లవిహారంబు పావనంబు । మత్స్యకచ్ఛపభేకమకరకుళీరకవ్రాతనివా
సంబు శీతలాంబు । పరిపూర్ణ మలఘుసోపానావృతంబు సుస్వాదు గం
దాఢ్యమై జగతిమీఱ। రమ్యమైయున్న పద్మసరస్సునడుమ। వెలయునావీ
రలక్ష్మిదా వెడలిరాగ । పారిజాతము లాలక్ష్మిపై ననించి । చెలగిజయ
జయశబ్దముల్ చేసిసురలు॥ చ॥ పొగడుచునుండగా జలధిపుత్రిక దివ్యశరీర
కాంతులీ। జగతినినిండిదిక్కులను సాంద్రముగా బ్రసరించిపిమ్మటన్। గగన
మునావరింప నది గాంచి ఫణీంద్రగిరీశ్వరుండుదా । ఖగపతినెక్కి యచ్చ
టికి గ్రక్కునవచ్చె బ్రమోదచిత్తుడై ॥ క॥ అప్పుడు బ్రహ్మశివాదులు । త
ప్పక నక్కడికిబోయి తమవాక్యతతుల్ । గొప్పగ మొరయం జేయుచు।
నుప్పొంగుచు సిరిని లోచనోత్సవ మెసఁగన్ ॥ సీ॥ చూచుచుగార్తికశుద్ధపం
చమియుత్తరాషాఢ భృగువార మమరగూడి । యున్ననాడరుదుగావ్యూ
హమహాలక్ష్మిహరికి మున్బ్రత్యక్షమయ్యెనట్టి। విమలదినమునందవీరలక్ష్మి
ప్రసన్నమయ్యెనందరికి మహాదినంబు। ముఖ్యం బనుచు బ్రహ్మముఖ్యులా
లోచించి ఫణిగిరీంద్రునిజూచి పలికి రిట్లు । దేవ యీపుణ్య తీర్థమందే
ముదంబు । వెలయగా వ్యూహలక్ష్మియు వీరలక్ష్మి । వెడలివచ్చిరి గనుక
నీవిమలతోయ । మవనిపై బద్మదీర్ఘాఖ్య నమరియుండు॥ వ॥ అటుగావున
నీపుణ్యతీర్థంబులోనిట్టి శుభదినంబునందు స్నానంబుచేసినవారు పాపవిము
క్తులై భాగ్యంబులనుభవింతు రని నిర్ణయించి తామందఱు స్నానంబులు
చేసి యప్పద్మతీర్థంబున కాగ్నేయభాగంబున దివ్యాలయంబు విశ్వకర్మ
చేత నిర్మాణంబు చేయించి యావీరలక్ష్మిని బ్రార్థించి దోడ్కొనివచ్చి
సకలోత్సవంబులతో నాలయంబునం దుంచి ఛాయాశుకునిచేత బాంచ
రాత్రోక్తంబుగా సకలోపచారపూజలు జేయించి రందు చక్రి తనకంఠ
మందున్న పుష్పహారంబు నవ్వీరలక్ష్మికంఠంబునం దుంచి శుకాశ్ర
మంబు నగ్రహారంబు చేయించి ఛాయాశుకున కొప్పగించి బ్రహ్మాదులకు
విందు చేయించి వస్త్రతాంబూలంబు లిప్పించి సెలవిచ్చి వారి నంపించి
వీరలక్ష్మితో నిట్లనియె॥ సీ॥ పాలేటిపట్టి నీప్రథమశరీరంబు కనుగొ
గన్నుల కరువుదీరె। నీవ్యూహలక్ష్మితో నెనసి వేంకటశైలమందుండవ
చ్చి వచటికిపుడు। రమ్మన నారమారమణి చక్రికి మ్రొక్కి పటుభక్తి దీవిం
చికొనిట్లు। నాప్రాణనాయక నాకొఱకై నీవు తపముచేసినమహాస్థల
మక । శ్రీకరం బైన దీశుకక్షేత్రమందె। నిలిచెదను నాహృదయముల
[illegible] నిలిచి । వ్యూహలక్ష్మి నురంబుపై నుంచికొనుము । సన్నిచటనుం
[illegible]ంచు నలిననాభ॥ క॥ నా కిది సమ్మత మైనది। నీకనుమానంబువలద

[illegible]ఘునకరుణే । యీకాయమునం దుంచుచు। నాకనకాచలము జేరు మబ్జ
[illegible]శాతా॥ గీ॥ నేను రాలేదనుచు మది నీవుకొదువ। నుంచవల దింక నేనె
శ్రీ వ్యూహలక్ష్మి। రూపమును దాల్చి వచ్చి నీఱొమ్ముమీద। గుదురుగా
[illegible]ల్చితిక నీకు గొదువయేల॥ క॥ కరుణను బద్మావతినం । దరమరలేకేలు
మందు మహిగిరిపైకిన్ । బరులను రప్పించుచు ఘన । వరముల కృప
[illegible]చ్చుచుండు వార్ధిశయానా॥ సీ॥ సురుచిర కార్తికశుద్ధపంచమి వచ్చినప్పు
డు నీపుష్పహార మొకటి। ప్రియమైన వస్త్రంబు ప్రేమతో బంపించుచుం
డుము నిచట మహోత్సవములు। నంగీకరించి నాయాత్మలో వెలుగునీకన్ని
యు నర్పించి యచలమతిని । నిన్నుజూచుచు నిందె నేనుండెదను మీరు
శేషాద్రిమీద వసించి యుండు । డనుచు బాదంబులకు మ్రొక్కి నపుడు
చక్రి । వీరలక్ష్మిని వీడ్కొని వేంకటాద్రి । చెంత నావ్యూహలక్ష్మితో
స్నేహమెసగ । గలిసి క్రీడింపు చుండె నుత్కంఠ మెఱయ॥ చ॥ అపుడు
శుకాగ్రహారవరమందు శుకుం డతిభక్తిమీఱగా । నెపుడు మహో
త్సవక్రమము లిందిర కిచ్చట నాచరింపగా। నపరిమితంబుగా గలుములంద
ఱికిచ్చుచుబూజలందుచున్। విపులసుఖస్థితిన్నిలిచివీరరమాపతియుండెనచ్చ
టన్ ॥ సీ॥ అంతకుముందుగా నాదిశుకుండందు జేరినప్పుడ భూప్రసిద్ధముగను
బలకృష్ణమూర్తులభక్తితో భావింపయందుంచిపూజించియతడుచనిన। వెన
క ఛాయాశుకుండ నెడువిప్రుడుపాంచరాత్రోక్తముగరమారమణినిసచట। న
ర్చింపబర కాంతయగులచ్చిహరిచెంత జేరియుష్టకయిన్దుజేరినపుడు। నేనిచటని
ల్చియుండుటనీతిగాదు। తిన్నగా లేచి యిప్పుడెతీర్థయాత్ర। చనుదుననిసిరి లే
చెనాసమయమందు । బట్టికృష్ణుండుగూర్చుండ బెట్టెనతని॥ క॥ అప్పుడుకృష్ణు
నిగనిబలు । డప్పాకూర్చుండబెట్టనర్హంబగునే । గొప్పై ప్రవరసతి వేడ్కగని
ప్పుడుదానిందునిలిచెనింపుదలిర్పన్ ॥ సీ॥ కావున నేను వేంకటగిరిపై కేగి యా
దొకతీర్థంబునాశ్రయించి। యుండెద ననగ నన్నొంటిగానిందుంచి పో
యన్నపో నేలనుండుమిచట । ననినగృష్ణునిజూచి హాలపాణివల్కె నీపుర
మ్మున నా వెంటననగ కృష్ణ। దేవుడిట్లనె రమాదేవినిం దొంటిగానుంచి నేవచ్చ
టకుచితమగునె। యనుచుగృష్ణుడువలుకగా హలధరుండు। మరలనిట్ల [illegible]రపి
రపురము జేరి। యొంటిగానీమహాలక్ష్మి యుండినపుడు । నీవుదోడ్కొ[illegible]టి
వెనిర్మలాత్మ॥ చ॥ అనిహాలపాణిపల్కనపుడల్లనవ్వుచుగృష్ణదేవ[illegible]
సిరిదవ్వుగానిలిచి నప్పటిరీతిదలంపనేలనిం। దొనరగ జేరియున్న[illegible]
గనిచ్చటనుంచినేనుబో । యినజనులైననవ్వరె యహీంద్ర[illegible]
[illegible]మెచ్చునే॥ గీ॥ మనకుభయమేమియుచట రమాలలామ। విభ[illegible]చూచు[illegible] జెందిశ్రీ
చందము వేడ్కనిలిచి। యనినబలభద్రుడామాటవినిభయ[illegible]

కృష్ణదేవునీక్షించిపలికె॥సీ॥భృగుమునీంద్రుని పూర్వ మగడు సేయుచుబరవు
రుషుండనుచు మదిబెరికియుంచి। హరిబాసికరవీరపురిజేరి పాతాళమున కే
గివిభునిచేత నె తపంబు। చేయించితపముదా జేసియీస్థలమందు జేరియిచ్చ
టనిల్చెవీరలక్ష్మి।యనగాప్రసిద్ధమైహరివలెనే చతుర్భుజములతో మహాస్ఫు
రణమెఱయు।నిలిచినదిగాక నేనిందునిలువవెఱతు। ననినదరహాసితాస్యయై
యన్న మామ।గాంచికృష్ణుండు పలికెనోకామపాల। శ్రీతరుణిమీదకోదువ
లెంచేదిమేల॥ సీ॥ వైకుంఠపురమందువరమృదుతల్పమై యున్న తాకృతినినీ
వుండినపుడు।హరిగూడినీమీదనానందముగనుండునంతియ కానినిన్నసూయడ
నుచు। దలచు నెలక్ష్మి సీతాదేవియై నప్పు డిలను లక్ష్మణుడవై యెల్లయె
డల। చరియించునపుడైన బరుడంచునీమీద నరమరనుంచెనే యనినబ
లుడు। నవ్వియిట్లనిపలికెనానాడుసీత। యన్నమాటలుమఱపురాకున్నవి
పుడు। సిరిరజోగుణమును దలంచినభయంబు। నామదినిబుట్టుచుండునోనం
దతనయ॥ క॥ అనితాలాంకుడువలుకగ। వినికృష్ణుండిట్టులనియెవిశ్రవసుని
పు। త్రునిరామునిచేజంపిం। పనుబనిగలుగంగనట్లపలికె గదన్నా॥ క॥
ఆమాటలుమఱువకయువు। డీమాడ్కిని లక్ష్మితప్పులెన్నుచు మదిలో।
ప్రేమమునుంచకయరుగగ।నీమహితాశ్రమమువిడువనేమిటికనఘా॥గీ॥మిం
చిసిరిమీద నిటుతప్పలెంచకిపుడు।శాంతమునుబొందుమీశుకాశ్రమతలం
బు। విడిచిపోవగదనుచు వివేకసరణి। నన్నతో గృష్ణు డేకాంత మాడు
చుండె॥ సీ॥ ఛాయాశుకుడు తనజనకు దర్శించిన రామకృష్ణుని రమారమ
ణినచట।నర్చింపుచుండగా నపుడగన్యామాసమందు బ్రహ్మోత్సవం బంది
మీద।సాగగా నట కేగిఛాయాశుకుడు వీరలక్ష్మిసేవకులైన లలితమతుల।
మునసితా నొకమాట యెనుబదిమందిని హరియాజ్ఞ వడసివాహకుల జేసి।
పురము జేరి రామకృష్ణులనువీర। లక్ష్మినర్చింపుచుండె నలక్షణముగ।న
హరినిల్పి నటువంటి యబ్జసఖుని। జేరివైఖానసులుబూజ సేతురనుచు॥
ఇవ్విధంబున దేవదర్శనుండు దేవతులకు జెప్పెనని సూతుంజూచి శౌన
కులిట్లనిరి॥ సీ॥ ఓసూత శ్రీశ్రీనివాసుని శేషాద్రియం దెవ్వరెవరుమున్న
ములు। చేసిరాచందములె చెప్పగావలెనంచు నా శౌనకాదులిట్లడు
గ
డు। వినిసూతుడిట్లనె మునినాథులారమీ రతిశయప్రశ్న నన్నడిగినా
రి
కల్యంబుగాదిప్పుడా వ్యాసగురుండు నాదివ్యాయందుండిదయను।బ
రి
చినటుల నేబలుకవలయు। ననుచు వ్యాసునిధ్యానించి యచలుడ
చు గా నకాదిమునీశ్వరపుంఘములకు। జూచినంతోవచిత్తుడై సూతు
డని తా॥ వేంకటాచలమందు విధిరుద్రముఖులకు హరి తానుప్రత్యక్ష
మైనయపు। కమలాసనుడు వైఖానససూత్రక్రమంబుగ బూజనంబు జేసి ద

నసికన్యామాసమున రథోత్సవముగా వించెనా పిమ్మటవిఖసనుండు।
పంచెనమ్మునియాజ్ఞ చేత మరీచియర్చించెనటుమీదనత్రిపూజ। చేసెగశ్య
పవలనర్చించెభృగుడు।నంతబూజించెపుల్లమహామునీంద్రు। డవలనర్చిం
పట్టిసంయమికిశిష్యు। లైనయతులుస్వాయంభువాఖ్యమనువు॥ సీ॥ సమ
యంబునను సంధిసంవత్సరములతో మొనయుముప్పదికోటులెనుబదియు
। నాలుగులక్షలునలువదియెనిమిది వేలయింటికిబ్రహ్మవిశ్వసృష్టి। తా జే
సనూహించి ధ్యానకాలమును గోటియు డెబ్బదియు లక్షలనుచుబలుకు।
ఎనఱువది నాల్గువేలబ్దములు గాగ నిల్చినయేండ్లు గణింపసరవి। గుదిరి
యిరువదితొమ్మిదికోట్లపదియు। మూడులక్షలు నదిగాక మొనసిపైన।నెను
బదియునాలుగగువేల నెన్నిలెక్క। చేసిభాగించి చూడ విశేషముగుచు॥
తే.గీ॥ ఇన్నిముప్పదికోటులు నెనుబదియును। నాల్గులక్షలు నదిగాక నలువ
దెనిమి। దైనవేలేండ్లయింటికి నరసిచూడ। నందుబహుధాన్యవత్సరం
బాదిగాగ॥ వ॥ అఱువదియెనిమిదిచతుర్యుగంబులయింటి కిప్పటి యీశ్వ
రనామాబ్దంబువరకు జతుర్యుగ మొక్కింటికి సంవత్సరములు నలువది
మూడులక్ష లిరువదివేలలెక్కను మహాయుగములులో కడ జెప్పినక్రమ
ముగా నలువది యెనిమిదింటికి సంవత్సరములు యిరువదితొమ్మిదికోట్లు
ముప్పదియేడులక్షలఱువదివేలును వైఖానససూత్రక్రమముగా విఖనసబ్ర
హ్మకుశిష్యుడైన పుల్లమహామునికిశిష్యులైన యతులర్చించిరందు॥ సీ॥
నలువొప్ప బహుధాన్యనామసంవత్సరం బాదిగా వైఖానసాగమోక్త।
పద్ధతి విఖనసబ్రహ్మసంతతివారునట కోటినలువదియాఱులక్ష। లెన
బదియును మఱియెనిమిదివేలేండ్లు చిరభక్తులై పూజజేసిరవల। మహిం
స్వాయంభువు మనుకాల మిన్నియేండ్లయ్యె నీక్రమముగా నబ్దసంఖ్య
ననరస్వారోచిషుండు నుత్తముడు తామ। సుండురైవతుడును జాక్షు
షు ననెడు। పంచమనువులకాలమేర్పఱిచిసంధి। యబ్దములతోడ లెక్క
పవవనిమీద॥ తే.గీ॥ నలువుగా నూటయేబదినాల్గుకోట్లు। నిరువదియు
మూలక్షలునిదియుగాక। నొక్క నలువదివేలయేండ్లౌనరనయ్యె। నవల
వైవస్వతాఖ్యమన్వంతరమున॥ క॥ ఆవిధముగనే క్షితిపై। నావేంకట
కృత్తానందముగా। నావైఖానసు లిపుడును। సేవింపుచు నర్చ
సేతురుఘనులై॥ గీ॥ మరల నాలెక్క మనువులకందఱికిని। జరుగ
ఆరుభాచక్రమెల్ల। గ్రమమునప్పక దమతమకాలములను।
సేతురనితానుబలికెయవల॥ సీ॥ జగతిపై దివ్యవత్సరములు నాల్గు
యుగమునం దమరి నడచు।నదిగాక తత్సంధియగు నెనిమిదిన మునసి
తాయుగమునకు మూడు। వేలగు తత్సంధి

ద్వాపరంబునకరసిచూడ । నొకరెండు వేలయేం డ్లొనరగా దత్సంధి య
బ్దముల్ నన్నూఱు నవలవచ్చు । కలియుగమునకు వేయేండ్లుగాగదాని ।
సంధిసంవత్సరంబు లెంచంగ ద్విశత । మగు చతుర్యుగకాలంబు లవని
మీఁద । సార్వకాలంబు నీరీతిఁదిరుగుచుండు॥ గీ॥ భూమి నిటు నాల్గుయుగ
ములు బుట్టిపుట్టి । వేయుమారులు పోయిన విధికి నొక్క । దిన మగుఁ
రాత్రికాలమందే యటంచు। గుహతొకటి జెప్పి సూతుండు మరల ననియె॥
వ॥ వినుం డివ్విధంబున జతుర్యుగసహస్రంబులు గడచునంతకు బ్రహ్మ
సృష్టిం జేయుచుండు. నదిగడచినతుద నిద్రం జెందినప్పుడు లోకంబులడంగు
చుండు మేల్కాంచినప్పు డన్నియుం బుట్టుచుండు నట్టి బ్రహ్మదినంబు
న । దల [illegible] తుర్దశమనువు లివ్వసుంధరఁబాలింపుచుండు రట్టి మనుకాలం బెట్టి
దనిన స్వాయంభువు మొదలగుమనువులకొక్కరొక్కరికి దివ్యయుగంబు
లు డెబ్బదియొక్కమాఱుచనిననది యొక్కమనుకాలంబని చెప్పనొప్పు నొ
క్కొక్క దేవేంద్రుడు దేవతలు సప్తఋషులు రాజులు హరియంశంబులను
ధరియించిలోకంబులఁబాలింతురు నారాయణుండు దేవతిర్యఙ్మనుష్యరూపం
బులధరియించి సర్వంబుదానై సమర్థించి రక్షింపుచుండు శ్రీ వేంకటేశ్వరుం
డుమూడుయుగంబుల ముని యతీశాదులచేత బూజింపుచుండి ప్రతికలియు
గంబునందు మనుష్యపూజ లంగీకరించి భక్తుల రక్షింపుచుండునని చెప్పి
మఱి యిట్లనియె॥ సీ॥ మునివరులార మీరనఘులుసర్వజ్ఞులగుచు నుండియు
నన్ను నడుగగాను । భక్తితో శ్రీవ్యాసభట్టారకుల దయఁ విశదంబుగా
బది వేలసంఖ్య । నమరు బ్రహ్మపురాణ మందు ద్వాదశసహస్రములచే
బ్రహ్మాండమమర నొకటి।సరవి నెన్నగ బంచశతసంఖ్యనమరుచువలనొప్ప
బ్రహ్మకైవర్తనంబు । వెలయు నిరువదినాలుగు వేలసంఖ్య । నమర
విష్ణుపురాణంబు నదియు గాక । దశసహస్రకసంఖ్యతో దనరి ధరను ।
నామమగు వామనునిపురాణంబు మఱియు॥ సీ॥ అదిగాక నేఁబదియైదు వేల
సంఖ్య నెనయు పద్మపురాణమొనిమిదియును । పదివేలనగుసంఖ్య నొద
భాగవతంబు వెలయగాఁబది రెండు వేలసంఖ్య । నొనరు మత్స్యపురాణ
ముబదియేడు వే లయి కూర్మపురాణ మదియుగాక। వెలుఁగొప్ప నిరువ
[illegible]వేలగు లెక్కయమరువరాహమహాపురాణ। మిరువదియు నొక్క వే[illegible]
[illegible]సగాను । రచితమైనట్టిగరుడపురాణ మొకటి । పంచవింశతిసాహ[illegible]
[illegible]నార । దునిపురాణంబునదిగాక తొడరి మఱియు॥ గీ॥ గురుతరంబ[illegible]
[illegible]దకొండు వేల। నొదవులింగపురాణంబు నదియుగాక।వరయనిరువ[illegible]
[illegible]త్రదనర్చి । రమణ నెలుఁవొందు శివునిపురాణ మొకటి॥ గీ॥ ఎనుబ[illegible]
దియున్ వేలసంఖ్యనుఘనసముగ । రచితమా స్కాందనామపురాణ ము[illegible]

కటి । వింశతిసహస్రసంఖ్యతో వివిధకర్మ। రంజితాగ్నేయనామ పురాణ
మొకటి॥ సీ॥ వెలయగా నిరువదివేలగుసంఖ్యతో దనరుమార్కండేయ
మునిపురాణ । మదిగాక నిరువదియగు వేలసంఖ్యతో సారమై తగుభవిష్య
త్పురాణ। మెన్న ననిమిదిపదు ననిమిదియగుపురాణంబులుమీకున్నిర్ణయము
గాను । జెప్పితి నిదిగాక శ్రీవరాహపురాణమున భవిష్యోత్తరమునను మ
ఱియు। రమ్యతరమైనపద్మపురాణమునను। వింతలగుచు బ్రకాశించు వేంక
టాద్రి । పతిచరితములుకొన్ని యేర్పఱచిమీకు। జెప్పితిని నేను మోక్షం
బు జెందుకొఱకు॥ క॥ అనియాసూతుడుపలుకగ । విని శౌనకముఖ[illegible]మగుచు॥
నులు విశ్వాసముతో । గనుగొని యతనిముఖంబున । విన[illegible]తింపు[illegible]
లనిరి వేడుకమీఱఁ॥ చ॥ సురుచిర భక్తియుక్తులును సూనృతవాక్యము
లాత్మనిష్ఠయుం । బరమవివేకశీలములు పావన మోక్షవిచారధర్మముల్ ।
కరుణయు శాంతమున్ మొదలుగాగల సద్గుణముల్ దృఢంబుగా । నఱి
ముఱి నిల్చె నీహృదయమం దతిధన్యుడవైతి విద్ధరన్॥ శా॥ నీవాచక్రి
గుణంబులం దలపుచున్ నిర్వాణబోధస్థితిన్ । భావం బందు గ్రహించి
మాకొనర జెప్పన్ జాలయోగ్యుండవై । నావిబ్బంగిన కొంతు లేకనిచ
టన్ నానాపురాణార్థముల్ । ధీవిజ్ఞానుడవై వచించితివి సందేహంబు
లన్ దీర్చుచున్॥ ఉ॥ కావుననీవుధన్యుడవు కంజదళాక్షుడునీ హృదబ్జమం।
దేవసియించియుండి బహుదివ్యతరోక్తులనిల్చి సత్కృపం । బ్రోవగనీకసా
ధ్యములుపుట్టవటంచు మునీంద్రులందఱుం। దావిమలాదినూత నుగుణావ
ళి నెన్నుచు నాదరంబునన్॥ చ॥ పలుకగనూతుడిట్లనియె బహ్మదళాక్షుడు
బాదరాయణుం । డలశుకయోగిపుంగవుడు నార్యులునై తగు మీరలంద
ఱున్ । విలసితమైన సత్కరుణ వేడ్కగ నాయెడనుంచియుండగా। జెలువల
రంగ దోచినవిచెప్పితి నంచువచించిన ద్రముదై ॥ క॥ మునులను సన్నుతి సేయ
గ । వినవారల్ముచ్చి యతని వినయోత్కర్షం।బునకలరుచు క్రమ్మరని।
ట్లనిరింకొక ఘనరహస్య మడిగెద మనఘా॥ గీ॥ వినుమనేకమూర్త్య వితత
లలో మోక్ష । కాముల్తె నవారు కాయములను। విడిచి యెచట నెచట శ
మలుగా బొందుదు । రావిధంబు దెలుపుమయ్యసూత॥ క॥ అనవినిసూ
తుండప్పుడు । తనగురునిమనంబునందు దలచియచలుడై । కనుఁగవ ముకు
ళింపుచువిష్ణునిధ్యానముజేసి విమలసుస్థిరమతియై॥ సీ॥నూతుడిట్లనియె నొ

సూరిజనములార వివిధశ్రుతిన్నుతుల్ వినినమీకు । సకలంబు దెలియు
నాయందు సత్కృపనుంచి యతిరహస్య ప్రశ్నయడిగినపుడు । చెప్ప లేదన
నేలచెప్పెద దప్పొప్పులంగీకరించి యయ్యమున వినుడి । పాపకర్మములుపోయి
బహునారకములందుబడి పుట్టుచుందురు ప్రజ్ఞ లేక । పుణ్యకర్మములు పోయి
తత్పుణ్యఫలము । లనుభవించిన తుదభూమియందు ప్రాలి । క్రమ్మఱను
బుట్టుచుందురు కామముఖ్య । శత్రువుల గెల్చి గురుకటాక్షమును బొంది ।
నట్టివారుజనింప రీయవనిమీఁద ॥ సీ ॥ అట్టివా రెవరన్న నాచార్యభక్తులై
పరమవిరక్తులై పటువివేక । కలితులై శాంతులై గర్వవిముక్తులై హేయ
గుణంబుల నెఱగమీఁటి । గురుతర కల్యాణ గుణులై యచంచలచిత్తులై
విజ్ఞాన సిద్ధు లగుచు । హెచ్చుక తగ్గక నేకాంతనిష్ఠులై నారాయణధ్యాన
పూరితాత్మ । లయినఘనులంగములవిడి యఖిలలోక । ములనపుడె
దాటి మండలములనుగడచి । వరుసమహదాదులయిన యావరణములను ।
గడచిమూలప్రధానము గడచి మఱియు ॥ వ ॥ సహస్రశీర్షుండైన విరాట్పురు
షునతిక్రమించి యమృతవెల్లియనన్నొప్పు విరజానదియందు గ్రుంకి లింగ
దేహంబులనువిడిచి యప్రాకృతదివ్య దేహధరులయి శతసహస్ర దివ్యావర
ణామృతంబై యనేకకోటిసూర్యచంద్రప్రకాశమై యొప్పుచున్న పరమ
పదమందు ప్రకాశింపుచున్న నారాయణపరబ్రహ్మసాన్నిధ్యంబునం బొం
దుదురు మఱియు భక్తిజ్ఞానవైరాగ్యంబుల నభ్యసింపుచు నధ్యాత్మవి
ద్యానుభవులగు నాత్మవేత్తలు స్వరూపవిలక్షణంబు లేక నిరాకారప్రకా
శమైన కైవల్యపదమందు బొందుదురు విజ్ఞానంబ బ్రహ్మం బని అనుభవ
సిద్ధులైన జ్ఞానవేత్తలు అమృతసముద్రంబును విరజయుంబొందుదురు సహ
స్రశీర్షుండైన విరాట్పురుషుండె పరబ్రహ్మం బని నిశ్చయించి తద్ధ్యానా
రూఢులైన వా రావిరాట్పురుషుని శీర్షోపరిప్రదేశంబునందు జేరుదురు వీ
రందఱును బునరావృత్తిరహితులై యుందురు మఱియు నివ్విరాట్పురుషుని
భూమధ్యాధఃప్రదేశంబునందు త్రిగుణమిశ్రమై యున్న మూలప్రకృతినే
పరతత్త్వంబని తదనుష్ఠానమంత్రసిద్ధులైన వారు దుర్గధామంబునందు
నొందుదురు తత్ప్రకృతిజన్యంబు లయినమహదాది సప్తావరణంబుల నేప
రతత్వంబుగా జూచువార లయ్యావరణంబులందుదురు వాసుదేవద్వాద
శాక్షరీ నారాయణాష్టాక్షరీ నారసింహ గోపాలాది మహామంత్రసిద్ధు

లును సదానారాయణస్మరణ నేమరక జేయువారును వాసుదేవసంకర్షణ
ప్రద్యుమ్నానిరుద్ధవ్యూహంబులందు బొందుదురు విష్ణుం డొక్కడ
మహాద్భుతం బని మఱి యనేకభూతంబులు పృథగ్భూతంబులని విష్ణుండే
సాత్త్వికబ్రహ్మంబనినిశ్చయించివిష్ణుషడక్షరీమహామంత్రసిద్ధులయిన విష్ణు
పరాయణులు శ్రీవైకుంఠము జేరుదురు మఱియు సద్వ్రతనిష్ఠులయి జ్ఞాన
భక్తివైరాగ్యసంపన్నులయిన విష్ణుమతములవారు కారణవైకుంఠంబులం
దును బొందుదురు వీరలందఱును వటపత్రశయనుని నాభికమలమందు ప్రళ
యకాలంబులందు జొచ్చి వెడలుచుందురు బ్రహ్మపరతత్త్వ మని బ్రహ్మ
గాయత్రీమహామంత్ర సిద్ధులయినవారు బ్రహ్మలోకమందును దపసిద్ధు
లైన వారు తపోలోకమందును శమదమాదిసద్గుణసంపన్నులైనవారుజన
లోక మందును బొందుదురు ప్రళయజలము జనలోకంబున కెగదట్టినప్పు
డు జనలోకవాసులు మహర్లోకమందు జేరుదురు మఱియు యజ్ఞాది సత్క
ర్మసిద్ధులు సువర్లోకంబునందును దానధర్మపరోపకారు లయినవారు
భువర్లోకమందుదురు సూర్యమంత్రోపాసనాసిద్ధులైనవారు సూర్యలోక
మందును జంద్రమంత్రోపాసనాసిద్ధు లయినవారు చంద్రలోకమందును
జేరుదురు తత్తత్పుణ్యంబులు క్షీణించి నప్పుడు భూలోకంబున బుట్టువత్తు
రు మిక్కిలి పాపకర్మంబులు చేసినవారు భూత ప్రేత పిశాచ గ్రహమం
డలముల జేరి కాలాంతరములకు బాపంబులు క్షీణించినప్పుడు భూలోక
మున గ్రమ్మఱబుట్టి జన్మహేతు కర్మముల జేయుచుందు రనిన విని
శౌనకాదు లిట్లనిరి ॥ సీ ॥ వెలయగర్మము లెన్ని విధములై జీవుల కేయే
శరీరంబు లిచ్చుచుండు । బుణ్యాతిశయమును బుణ్యమధ్యమమును
బుణ్యసామాన్యంబు భూరిపాప । మును మధ్యపాపంబు మొనసిన
సామాన్యపాపంబు నరుల కే ఫలము లిచ్చు । మిశ్రకర్మాధిక్య మి
శ్రాధమము మిశ్ర. సామాన్యమే గతుల్ జనుల కొసగు । గామ్య
కర్మంబులును గతకాలకర్మ । ఫలము లేమార్గముల జూపు బ్రజలకనిన । విని
మనంబున భావించి మునివరులను । జూచి గురునిదలంచి సూతు డని
యె ॥ వ ॥ మహాత్ములారా వినుం డిట్టికర్మములచేతనే జీవులకు జన్మంబులు
గలుగుచుండు నట్టి కర్మంబు లెన్నివిధంబు లనిన పుణ్యపాపమిశ్రకర్మం
బులను మూడువిధంబులు తత్కర్మఫలానుభవంబు లెట్లనిన బుణ్యకర్మములు

దేవాదిశరీరంబులందును పాపకర్మ్మలు తిర్యగాదిశరీరంబులందును బుణ్య పాపమిశ్రకర్మ్మలు మనుష్యాదిశ శరీరంబులందును బొందుదురు మఱియును బుణ్యాతిశయులును హిరణ్యగర్భభావంబునందును పుణ్యమధ్యములిం ద్రాదిశరీరంబులందును సామాన్యపుణ్యులు యక్షరక్షఃప్రముఖ తామస దేహంబులందును బొందుదురు మఱియు నుత్కృష్టపాపంబులచే నవారు జనతాపకరంబులైన కంటకవృశ్చిక వనమక్షికాదిక్రూరజంతువులగుదురు, పాపమధ్యములు కదళీనారికేళాది వృక్షంబు లగుదురు సామాన్యపాపులు గోగజాదులగుదురు. మఱియు సామాన్యమిశ్రకర్మ్మలు వర్ణాశ్రమధర్మా ర్థకామ్యకర్మ్మలై యుదయింతురు, అత్యుత్కృష్ట పుణ్యపాపమిశ్రకర్మ్మలు నిష్కామసత్కర్మ్మలై పుట్టి యీశ్వరార్పిత పుణ్యకర్మ్మంబు లాచరించి యందువలన చిత్తశుద్ధిగలిగి యందువలన సాధనచతుష్టయసంపత్తి గలిగి యందువలన సద్గురుభక్తిగలిగి వారికి జతుర్విధశుశ్రూషలు జేసి మెప్పించి వారి కరుణకు బాత్రులై వేదాంతసిద్ధాంత రహస్యోపదేశంబు వడసి శ్రవణ మనన నిధిధ్యాసన పూర్వకంబుగా సంపూర్ణజ్ఞానము నవలంబించి యజ్ఞానకారణావరణ విక్షేపశక్తులం గెలిచి శబ్దానువిద్ధశ్యానువిద్ధస వికల్ప నిర్వికల్ప సమాధుల నభ్యసించి జ్ఞానజ్ఞాతృజ్ఞేయంబు లనెడి త్రిపుటిం దాటి సచ్చిదానంద నిత్యపరిపూర్ణబ్రహ్మంబునందు బొంది జీవన్ముక్తు లగుదురు కామ్యకర్మాచరణులైనవారు సుఖదుఃఖకారణంబు లయిన స్వర్గనరకము లందు బొంది క్రమ్మర బుట్టిగిట్టుచుందురని చెప్పిన విని శౌనకాదు లిట్లనిరి॥ క॥ చటులోగ్రప్రళయంబున। నటమటమయి విశ్వమడగి నపుడులయాబ్ధిన్। వటపత్రమునందాహరి। యెటువలె వర్తింపుచుండు నెఱిగింపవయా॥ గీ॥ అనిన విని సూతు డనియె లయాబ్ధిమీద। మహిమమీఱ గనంగుష్ఠమాత్రదేహుండై నిజాంగుష్ఠ మాస్యమం దమరనుంచి। లీల వటపత్రమున బవ్వళించునపుడు॥ సీ॥ పటుతరంగాహతిన్ వటపత్ర మటునిటు లుయ్యాలవలె నూగుచుండగాను। జిరజిర నెగరెడు సీకరమాలిక నుయ్యాలచేరు నల్లొప్పగాను। ఫేనంబుచుట్టు గప్పి విశాలమయ్యది యుయ్యాలతెరవలె నుండగాను। భువనమండలంబడ్డ దూలంబుకైవడి నుయ్యాలచెన్నుతో నొఱయగాను। బరమపదకాంతు లుప్పొంగి పద్మరాగ। ముఖ్యమణిజాలములరీతి ముద్దుగుల్క। జెండ్లవలె జాడ్కి కెదురుగా నుండ

దాని। జూచుచును బాలు డాత్మలో జొక్కుచుండ॥ గీ॥ బాలకుండు దాని బట్టనుత్సుకుడై। ముఱిసిముఱిసి పట్టిపట్టిముఖమునాది। పట్టకొందుననుచు నట్టిట్టునునుగుచు। నుబ్బినాట్యలీల నొప్పుచుండు॥ క॥ ఘనపద్మజాండ కోటులు। దనునూత్న్యోదరము నంపదాచిముఱియుచుర్ । వనరాశిమీ ద దేలుచు। నొనరగ డోలోత్సవంబు నొంది సుఖించున్॥ క॥ వనజనిభా కారుండై। వననిధిలో దేలుచున్న వటపత్రముపై। దనుదానెచూచిచూ క్కుచు। నెనవుగనానందయోగనిద్రం జెందున్॥ వ॥ ఇవ్విధంబున యోగనిద్రం జెందియుండి బహుకాలంబునకు గ్రమ్మరమేల్కాంచి నిజగర్భగతప్రపంచంబును వెలిపూర్వప్రకారంబును నిర్మించునప్పుడు ముక్తజీవులుదక్క దక్కినకర్మ్మజీవులు యథాప్రకారంబుగా బుట్టిగిట్టుచుందురని చెప్పి క్రమ్మర సూతుండిట్లనియె॥ సీ॥ పుట్టిగిట్టుచునున్న భూలోకవాసుల రక్షించుటకు రమారమణితోడ। వేంకటాచలమందు విఖ్యాతిగానుండి నరులచే గోవిందనామభజన। మొనరజేయింపుచు ఘనపాపములనైన క్షీణింపజేయుచు సిరులనిచ్చి। పాలింపుచున్నట్టి ఫణిగిరీశ్వరునకా పూర్వమహాలక్ష్మి కుర్విమీద। వెలయునావీరలక్ష్మికి విమలహృదయ। యిద్దఱచును నలమేలుమంగాఖ్య నద్భుతముగ। నమరె బద్మావతికి వేంకటాద్రికిలను। వెలయు శుభమంగళము గల్గవలయుననగ॥ గీ॥ అప్పుడామునుసు లెల్లద థాస్తటంచు। బలికి శ్రీవేంకటేశ్వరభక్తికథలు। సూతుడెఱిగింప వినుచు మెచ్చుచునువార। లందఱందుండి రానందమతిశయింప॥ క॥ ధరణీశ్రీనీళాధిప। కరుణారసపూరితాత్మ కామితఫలదా। వరవేంకటగిరినాయక। తరిగొండనృసింహ దురితదళనశుభాహ్వ॥

మాలిని.

సులలితమణిభూషా సూరిచిత్తాబ్జపూషా
కలుషజలధిశోషా కంజగర్భాండవేషా
కలిరుషజలదోషా క్రాంతజీవాళిపోషా
విలసితనవిశేషా వేదవేదాంగభాషా॥

[illegible] ఆశ్వాసము. [illegible]

ఇది శ్రీతరిగొండ లక్ష్మీనృసింహ కరుణాకటాక్ష కలిత విద్యా వసిష్ఠ గోత్ర పవిత్ర కృష్ణయామాత్యతనూభవ వేంగమాంబాప్రణీతంబైన శ్రీ వీరలక్ష్మీవిలాసం బను వేంకటేశ్వరమాహాత్మ్యంబునందు లక్ష్మి సిరి కొల్లాపురంబున తపంబు జేయుటయు శుకాశ్రమంబున తపంబు జేయుమని చక్రికి శరీరవాణి బోధించుటయు నాస్వామి పద్మసరోవరతీరంబున జేరి దివాకరప్రతిష్ఠ జేసి లక్ష్మిని గూర్చి తపంబు జేయుటయు దత్తపో విఘ్నంబు జేయుట కింద్రానుమతంబున రంభాదులు వచ్చి హరిని జయింప నేరక నోడి జనుటయు హరినిదలంచి పద్మావతి చింత నొందుటయు లక్ష్మీ కపిలమునిసంవాదమును వ్యూహలక్ష్మి హరికి ప్రసన్నం బగుటయు రమా సహితుండై బ్రహ్మాదులతోడ జక్రి శేషాద్రి జేరుటయు లక్ష్మీనారాయ ణులు వినోదంబుగా భాషించుటయు శుకమార్తాండసంవాదంబును ఛా యాశుకోత్పత్తియు వీరలక్ష్మి శుకాశ్రమంబు జేరి యుండుటయు బలకృష్ణ సంవాదంబును శ్రీనివాసుని బ్రహ్మాదు లర్చించినకాలక్రమంబును కాల నిర్ణయంబును అష్టాదశపురాణప్రశంసయు బుణ్యజీవులు పొందు సద్గతి క్రమంబులును నను కథలం గల శ్రీవేంకటేశ్వరమాహాత్మ్యంబునందు వీరలక్ష్మీవిలాసం బను షష్ఠాశ్వాసము సంపూర్ణము.

శ్రీకృష్ణార్పణ మస్తు.

అమెరికన్ డైమండు ముద్రాక్షరశాల, చెన్నపురి. 1928.

END OF
TITLE